శ్రీరస్తు

రామరాజభూషణ ప్రణీతనుగు

హరిశ్చంద్రనలోపాఖ్యానము

నాటక



3-వ కూర్పు.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము

1957

All Rights Reserved.]

[Price Rs. 5-0-0

Ci

శ్రీరస్తు.

హరిశ్చంద్రనలోపాఖ్యానము

రామరాజభూషణప్రణీతము

సటీకము



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్‌సన్స్ వారిచే

ప్రకటితము.

1953

All Rights Reserved.

PRINTED BY

V. VENKATESWARA SASTRULU

OF V. RAMASWAMY SASTRULU & SONS,

at the 'Vavilla' Press, Madras.—1953.

శ్రీ రస్తు.

హరిశ్చంద్రనలోపాఖ్యాన విమర్శనము

కళా ప్రపూర్ణ

శ్రీ వజ్ఝుల చినసీతారామస్వామిశాస్త్రిగారిచే

విరచితము.

మ. ధనమే పాఠనమంచు నెంచ కధికద్రవ్యంబు వెచ్చించి జీ
వనముం గూర్చుచు సత్కవీంద్రులకు గీర్వాణాంధ్రసద్వాజ్మయం
బును దా నెంచుచు దాని నుస్థిరముగా ముద్రించు వావిళ్లకం
ట్య వధీరాగము వేంకటేశ్వరుని బ్రోచుం గాక శ్రీకుం డిలన్.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1953

All Rights Reserved.

ఉపోద్ఘాతము

శ్రీపాసుప్రాసచక్రవర్తియు సాహిత్యరసపోషణుఁడును నగురామ రాజభూషణుని యీాదృశ్యర్థిప్రబంధరాజమునకు విమర్శనము వ్రాయుమని నన్ను సన్మానపురస్సరముగఁ బ్రేరించిన శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులవారి యెడల నెంతయుఁ గృతజ్ఞుఁడ నయియున్నాఁడను.

గ్రంథవిస్తరభీతిచే నిందుఁ గొన్ని ముఖ్యవిషయములుమాత్ర మే విమర్శింపఁబడిన వని గ్రహింపఁ జదువరులను బ్రార్థించుచున్నాను.

గుణగ్రహణపారీణు లగుపండితు లిందలి గుణలేశములను గ్రహించి నన్నుఁ గృతార్థునిజేయఁ బ్రార్థించుచున్నాను.

విజయనగరము.
14-1-1918

ఇట్లు,
వజ్ఝుల చినసీతారామస్వామిశాస్త్రి.

సుందరీవృత్తము.

సుధియా పరిపూతమానసా, కలకేఽహం జగతః ప్రియంకరా;
పితరా మమ వేంకటాంబికా, ముకులిం గేశ్వరజంపతీ వ్యాది.

ఉపజాతివృత్తము.

పితామహభ్రాతృసుతం స్వవిద్యా, గురుం చ చింతామణిసత్సమాఖ్యం
శ్రీవత్సగోత్రోద్ధరణప్రశస్తిం, నమామినారాయణసత్కవీంద్రమ్.

చ. "చను దుస్సహకళింకపంకము హరిశ్చంద్ర ప్రశంసం దొలం
గు నలశ్లాఘఁ గలిప్రపీడనముఁ దత్ క్షోణీశయుగ్మైకకీ
ర్తన మత్యంతఫలప్రదం బగుట చిత్రంబే భవత్పుణ్యవా
సన నేతాదృశకావ్యరాజరచనోత్సాహంబు గల్గెఁ గదిన్." (హ.న.అవ. 13.)

హరిశ్చంద్రనలోపాఖ్యానవిమర్శన

విషయసూచిక

విషయము.			పుట.
1-వ ప్రకరణము			
బట్టుమూర్తియే రామరాజభూషణుఁడు	...	...	8
బట్టుమూర్తి జీవితము	...	...	15
2-వ ప్రకరణము			
హరిశ్చంద్రనలోపాఖ్యాన నామ విమర్శనము	...	...	26
హరిశ్చంద్రనలకథల జోడింపులోని సారము	...	...	27
పైకథలకు మూలగ్రంథము లెవ్వి?	...	...	40
"తరుణమెఱుంగు" అనుపద్యము రామరాజభూషణ విరచితము		...	45
3-వ ప్రకరణము			
మిశ్రకథస్వరూపమును, మూలకథమార్పులకు బీజములును		...	51
వక్తృశ్రోత లెవ్వరు?	...	...	53
ఐతరేయ బ్రాహ్మణ హరిశ్చంద్రకథ	...	...	54
హరిశ్చంద్రుని రాజసూయ మాతనికిఁ గళంకోపాదక మనుచున్నారు.			56
బమ్మెరపోతరాజకృతాంధ్రీకరణములోని ప్రమాదము	...	...	62
హరిశ్చంద్రసుతుఁడు లోహితుఁడా?	...	...	,,
హరిశ్చంద్రునిభార్య చంద్రమతియగునా	...	...	65
రెండుకథలయందును గలమార్పులు	...	...	67
రాఘవపాండవీయకథలలోని మార్పులు	...	...	76
4-వ ప్రకరణము			
ఛందోయతి ప్రాసశ్లేషాదిస్థలములె యాంధ్రభాషకు నియామకములు		...	78-91
ప్రాచీనలేఖనపద్ధతి	...	...	81
సంస్కర్తల సవరణములు	...	...	82
శ్లేషకావ్యోపయోగము	...	...	87
వ్యా. న. 1 ఆ. 52 చేయుచున్న నియమములు	...	...	91
తక్కినగ్రంథములచే నియమితము లగువిశేషములు	...	...	,,
గ స డ ద వాదేశము - ప్రయోగములు	...	...	92
యడాగమసంధి	...	...	94
తద్ధర్మోకారాకారసంధులు	...	...	95-98
దార = భార్య	...	...	99
దైవము = దేవుఁడు	...	...	101

విషయము.			పుట.
భాలము = ఫాలము	...	...	108
బాహుకుఁడా, బాహుకుఁడా	...	...	,,
త్రికపూర్వకసంయుక్తాక్షరద్విత్వము "అప్పరిమద"	...	...	104
పరసవర్ణశాస్త్రము	...	...	107
'వేగ' ద్రుతప్రకృతికమా ?	...	...	111
అలరుఁబోఁడి	...	...	112
లోపద్వయమైత్రి	...	...	,,
ఖండాఖండమైత్రి, ద్రుతముమోఁదిద్రుతము	...	...	113
సంపుధాతువు	...	...	,,
ఆడ, ఏడ, బ్రావడము	...	...	114
పత్వశాస్త్రము	...	...	115
'చాల' కళయు, విశేషమును	...	...	117
౬-వ ప్రకరణము			
శ్లేషకావ్యములు, శ్లేషభేదములు	...	...	118
భూషణుఁడు శ్లేషకావ్య మేలచేసెను ?	...	...	119
రాఘవపాండవీయము దీనికన్న ముందుఁబుట్టినది	...	...	124
శ్లేషకావ్య మగు నీగ్రంథమును ధ్వనికావ్యమై	...	...	128
"అలరు" అను (హ. న. 1 ఆ. 53) వానిలోని ధ్వనులు	...	...	129
అష్టాదశవర్ణనోదాహృతి ద్వ్యర్థిపద్యములు	...	...	130-136
హంసయాకృతిని జిత్రించుటలోని నేర్పు	...	...	132
ఉభయార్థసమపద్యములలోని వర్ణనములు	...	...	137
రామరాజభూషణుని కవితాస్వభావము	...	...	143
శబ్దాలంకారపరత్వము	...	...	,,
శ్లేషతోఁజోడించి యర్థాలంకారములను జిత్రించుట	...	...	148-153
'శ్రీవైదేహనుతన్' అనుదానిలోని (హ. న. 1 ఆ. 1) యలంకార ములును, ధ్వనులును	...	...	152
నైషధానుస్మృతి	...	...	153
పంచనదీవర్ణనలోని చాతురి	...	...	156
సంగీతాభిరుచి	...	...	162
స్వగ్రంథములలోని పూర్వపూర్వకల్పనముల నుత్తరోత్తరగ్రంథ ములలో సవరించుట	...	...	163
ఇతరుల వర్ణనములను జమత్కరించుట	...	...	164

పీఠిక

ప్రథమప్రకరణము.

బట్టుమూర్తియే రామరాజభూషణుఁడు.

బట్టుమూర్తి రామరాజభూషణు లొక్కరే యనునాయభిప్రాయమును నేను రచించిన వసుచరిత్రవిమర్శనమున ౭, ౮ భాగములందు విపులముగాఁ జర్చించి చూపియున్నాను. కావున మరల దాని నంతను నిచట వ్రాయ నేల? అని తలఁచి యిందుఁ దత్సారమునుమాత్రము పొందుపఱిచెదను.

సీ. "శతలేఖినీపద్యసంధానధౌరేయు, ఘటికాశతగ్రంథకరణధుర్యు
నాశుప్రబంధబంధాభిజ్ఞు నోష్ఠ్యని, రోష్ఠ్యజ్ఞు నచలజిహ్వోక్తినిపుణుఁ
దర్కమభాషావితానజ్ఞు బహుపద్య, పాధితవ్యస్తాక్షరీధురీణు
నేకసంధోచితశ్లోకభాషాకృత్య, చతురునోష్ఠ్యనిరోష్ఠ్యసంకరజ్ఞు
తే. నమితయమకాశుధీప్రబంధాంకసింగ, రాజసుతతిమ్మరాజపుత్రప్రసిద్ధ
సరసవేంకటరాయభూషణసుపుత్రు, ననుఁ బుధవిధేయు శుభమూర్తినామధేయు." (నరస. ఆ. 1. 13.)

సీ. "వసుధిలంఘనకృపా వర్ధితోభయకవి...మనఘభక్తి. (హ. న. అవతారిక.53)

పై పద్యములనుబట్టి నరసభూపాలీయ హరిశ్చంద్రనలోపాఖ్యాన కృతికర్తలు పినతండ్రి పెదతండ్రికొడుకులని సామాన్యముగా గోచరించును.

ప్రబంధాంకసింగరాజు.

ప్రబంధాంకతిమ్మరాజు.

ప్రబంధాంక వేంకటరాయభూషణుఁడు.

ప్రబంధాంక సూరపరాజు.

ప్రబంధాంక బట్టుమూర్తి. (నరసభూపాలీయకర్త.)

ప్రబంధాంక రామరాజభూషణుఁడు. (హరిశ్చంద్రనలోపాఖ్యానకర్త.)

హరిశ్చంద్రనలోపాఖ్యానకర్త తాను వసుచరిత్రమును జెప్పినట్లు చెప్పికొనియున్నందున వసుచరిత్రము రామరాజభూషణవిరచిత మనుటలో సందేహము లేదు.

పయి నుదాహరించిన నరసభూపాలీయ హరిశ్చంద్రనలోపాఖ్యానములలోని పద్యముల కనుకూలముగా నరసభూపాలీయాశ్వాసాంత గద్యము లొకవిధముగాను, వసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానాశ్వాసాంతగద్యము లొకవిధముగాను వెలయుచున్నవి.

"శ్రీహనుమత్ప్రసాద లబ్ధకవితాసారసారస్వతాలంకారనిరంకుశ ప్రతిభాబంధుర ప్రబంధపఠనరచనాధురంధర ప్రబంధాంక వేంకటరాయ భూషణ సుపుత్ర, తిమ్మరాజపౌత్ర, సకలభాషావిశేష నిరుపమావధాన శారదామూర్తి మూర్తిప్రణీతంబు....."

(నరసభూపాలీయాశ్వాసాంత గద్య)

" శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందన ప్రసాదసమాసాదిత సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసత్వంకషచతుర్విధకవితానిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ ప్రణీతంబు"

(వసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానముల గద్య)

పయిరీతి నాశ్వాసాంతగద్యములును, గవినామపిత్రునామములును, బట్టుమూర్తి రామరాజభూషణులు చెప్పికొనిన ప్రజ్ఞలును విభిన్నములుగ నుండుటచేత వీరిద్దఱుకవులు నొక్కరే యనుట సరికాదని కొందఱ యాశయము:—

"ఉభయుల కవిత్వపుజాడలు నేకజాతిగ నుండుటచేతను (వసు. విమ. 54, 55 పు.) నరసభూపాలీయములోని పెక్కుపద్యముల కల్పనములు వసుచరిత్రమునఁ జమత్కరింపఁబడి యుండుటచేతను, (వసు. విమ. 66-70 పు.) నరసభూపాలీయములోని పద్యములే రెండు వసుచరిత్రమునందును నుపయోగించుకొనఁబడుటచేతను (వసు. విమ. 55-71 పు.) నరసభూపాలీయ వసుచరిత్రములలోని గ్రంథారంభసందర్భమొక్కరీతిగనే యుండుటచేతను (వసు. విమ. 66, 67, 68 పు.) నుభయకవులును హనుమత్ప్రసాదలబ్ధకవితావైభవులే యగుటచేతను, గవికృతగ్రంథత్రయమునందును గవియొక్క సంగీతకళారహస్యనిధిత్వమును వెల్లడించు

సంగీతశాస్త్రవిషయకవర్ణనములు వెలయుచుండుటచేతను (చూ. పు. 278) నుభయులుచెప్పిన ప్రజ్ఞలయందును వైధర్మ్య మగపడకుండుటచేతను, వీరిద్దఱు నొక్కరే యనుపండితవ్యవహార మనుశ్రుతముగాఁ బ్రసిద్ధమై యుండుటచేతను, గొన్ని లక్షణగ్రంథములందు వసుచరిత్రములోని పద్యముల నుదాహరించునపు డవి బట్టుమూర్తికవికృతము లని యందు వ్రాయఁబడియుండుటచేతను, (వసు. విమ. 56, 57 పు.) సోమనాథకవి కృతమగు వసుచరిత్రటీకయొక్క యారంభమున వసుచరిత్ర బట్టుమూర్తి విరచితమని వ్రాయఁబడియుండుటచేతను, (వసు. విమ. 56,57; 75-76 పు.) గ్రంథత్రయమునందలి కవితారీతి యేకరీతినే యుండుటచేతను, (చూ. 244 పు.) వసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానములకుఁ గర్త యొక్కఁడే యని కొందఱి యభిప్రాయము.

ఈయభేదవాదులకుఁ దమవాదము నిల్చుటకై కవినామపిత్రనామ భేదములకుఁ గారణమును జూపవలసినయావశ్యకత యున్నందున వారిలో నొకరగు మ-రా-రా-శ్రీ, రాయబహద్దరు కం. వీరేశలింగంపంతులవారు బట్టుమూర్తి వేంకటరాయభూషణునకు దత్తపుత్రుఁడనియు, సూరప రాజున కౌరసుఁడనియు, బట్టుమూర్తి యనునదియే కవినామ మనియు, 'రామరాజభూషణ' అనునది "రామరాజసభ కలంకారమువంటివాఁడు" అనుటర్థము గలవిశేషణమనియు, నిట్లు నామభేదములకు సమాధాన మునుజెప్పిరి. మఱియు నైక్యవాదము బలపడునట్లుగ హరిశ్చంద్ర నలోపాఖ్యానమున "రామవిభుదత్త శుభచిహ్నవిభవయుతుఁడ" అను దానినిబట్టి యాతనికి రామరాజదత్తబిరుదము 'శుభ'అనునదియే యనియు, నది యే నరసభూపాలీయమున 'శుభమూర్తి నామధేయు' అనుదానిచే నుగ్గడింపఁబడె ననియు నొకకల్పనమును జేసిరి. ఇక్కల్పనలననే 'రామ రాజభూషణ' అనునది బిరుదనామము కాగనియు నది విశేషణ మాత్రమే యనియుఁ జెప్పనలసినచిక్కు వీరికి సంభవించెను. మఱియు వీరిట్లు వాదించుటలో "వసుచరిత్రాదికావ్యప్రీత బహుజ్ఞపు..." అను మొదలగు హరిశ్చంద్రనలోపాఖ్యానవాక్యమునుబట్టి వసుచరిత్రము ప్రథమమనియు, నరసభూపాలీయము ద్వితీయగ్రంథమనియు నంగీక రించిరి. (చూ. వసు. విమ. 56 పు.) ఇట్టి యంగీకారమే వీరి ద్వైక్యవాద మునకు బాధకమయ్యెను.

'శుభ' బిరుదమువల్ల వచ్చుఘనత యేమిగలు నగపడకుండుటచే నట్టిదాని నొకరాజు పండితుల కిచ్చుటగాని పండితుఁ డద్దానిని సంపాదించియుండుటగాని యసంగత మనియు, "రామరాజభూషణ" అనునది నామముగాక విశేషణమే యైయున్నయెడల వసుచరిత్ర హరిశ్చంద్ర నలోపాఖ్యానములలో విశేష్యభూత మగుతనవేరిని గవి చెప్పికొన కుండుట యసంభవ మనఁదగియుండుననియుఁ, బ్రథమతృతీయగ్రంథము లగు వసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానములం దొకరీతిగాను వాని నడుమఁబుట్టిన ద్వితీయగ్రంథ మగునరసభూపాలీయమున వేఱొకరీతి గాను గవి స్వనామపితృనామములను జెప్పికొనుటగాని యట్లె యాశ్వా సాంత గద్యములను విభిన్నరీతిని వ్రాయుటగాని యసంగతమనియు, వసు చరిత్రమువంటి ప్రౌఢగ్రంథమును రచించినవెనుక నక్కవి యంతకన్న నప్రౌఢ మనఁదగు నరసభూపాలీయమును రచించియుండుట యసంభవ మనియు, శ్రీవీరేశలింగముపంతులవారు కల్పించినదత్తత నిరాధార మనియు, దత్తత సుస్థిరపఱచుటకై వీ రుదాహరించిన—

తే. గీ. తారచించిన వసుచరిత్రమునఁ గన్న
తండ్రి శూరన వెలయించి తలఁపఁ డయ్యె
ననను మనశారదామూర్తి నాఫలంబె
దత్తుఁ డగువానిఁ జేపట్టఁదరమె నాకు"

అను పద్యమునందుఁ జేరొక్కనఁబడినట్లు వసుచరిత్రమున సూచనను గవి చెప్పికొనియుండనందున నీ వేంకటరాయభూషణునిమొఱ్ఱి వట్టి మిథ్య యనియు, నప్పద్యమునైత మక్కారణముననే నిరాధారముగఁ గల్పింపఁ బడినదే యని చెప్పనగుననియు, మ-రా-శ్రీ, పూండ్ల రామకృష్ణయ్య పంతులవారు తాము రచించిన హరిశ్చంద్రనలోపాఖ్యానపీఠికయందు శ్రీవీరేశలింగముపంతులవారివాదమును ఖండించియున్నారు. (చూ. వసు. విమ. 73, 74, 75, పు.)

ఈగ్రంథములలో వసుచరిత్ర ముత్కృష్ట మైనదగుటచే "వసు చరిత్రాదికావ్య" మని యిట్లు హరిశ్చంద్రనలోపాఖ్యానమునఁ గవి యుగ్గడించెను. అంతమాత్రమున నది ప్రథమగ్రంథ మనవలయునా? "నైషధాదిమహాకావ్యములు పెక్కు చెప్పినాఁడవు" అను కాశీఖండపు వాక్యమునుబట్టి నైషధకావ్యమే శ్రీనాథునిగ్రంథములలో మొదటి

దనుటసరియా? వసుచరిత్రమును నరసభూపాలీయమునకు మున్నే రచించి యున్నయెడల నావఱికే యిట్టి వసుచరిత్రమును గృతినంది తన కగ్రహా రాది మహాసత్కారములను జేసియున్న తిరుమలదేవరాయలను, నరస భూపాలీయమున వర్ణింపవలసి వచ్చినపుడు వసుచరిత్రమునందువలెనే యాకాలమునఁ గిరీటధారి కుచితమగు 'దేవరాయ' అను బిరుదముతోఁ జేర్చి 'తిరుమలదేవరాయ' అని పేరొకానక 'ఎఱుతిమ్మ' అని పేరొకాని యుండునా? మఱియు నాతఁడు తన్ను సత్కరించిన సత్కారవిషయమును స్మరింపకుండునా? కావున నరసభూపాలీయము ద్వితీయగ్రంథ మనుట కల్ల. వేయేల? వసుచరిత్రమునందలి—

పీ. " ... ...
జీర్ణకర్ణాటలక్ష్మీపునస్సృష్టి నె,వ్వాని లోకేశ్వరత్వముపాసంగుఁ?
జటులకార్వరమగ్నసర్వవర్ణోద్ధార, పటిమ నెవ్వనిరాజభావ మెసఁగు?
గీ. ... ... తిరుమలరాయకౌరి." (వసు. 1-13)

క. "ధీరవివిధారిగిరిపవి, ధారికిఁ గర్ణాటకాంధ్రధరణీపురం
ద్ధారికిఁ దిరుమలదేవమ, హారాయాగ్రణికి విదితరణామరమణికిఁ." (వసు.1-90)

క. "ఆరామశౌరిపిమ్మట, ధీరామరభాభి వీరతిరుమలరాయం
డు ... ..." (వసు. 1-55)

తే. " ... ... జౌర వీరప్రతాప రాజాధిరాజ
రాజదేవేంద్ర! తిరుమలరాయచంద్ర! పాంద్రపట్టాభిషేకాంబుసముదయమున."
(వసు. 1-62)

పయిపద్యములచేఁ జరిత్రకారులు వ్రాసియున్న (చూ. వసు. విమ. 129-134 పు.) 1565-వ సంవత్సరమున మహమ్మదీయులతో జరిగిన తల్లికోటయుద్ధమునందు సంభవించిన యళియరామరాజు మృతియుఁ, గర్ణాట రాజ్యశీర్ణతయుఁ, దదనంతరమందలి తిరుమలదేవరాయల పట్టాభిషేక మును, గర్ణాటరాజ్యపునరుద్ధరణమును, దురుష్కులబారిలోఁ బడి వర్ణ సాంకర్యము నొందుచున్న సర్వవర్ణములవారిని మరలఁ దిరుమలదేవరా యలుఁ గాపాడుటయు మున్నగువిషయములు వసుచరిత్రకృతి ప్రధానము నకుఁ బూర్వభావు లని యంగీకరింపక తప్పదు. మఱియు నిట్లే—

చ. "తిరుమలరాయశేఖరుని ధీరచమూభటరాజి యాజిలీ
లరయవశేష్వరప్రహితఖానబలంబులఁ జిక్కఁ జేయ ని

ధరఁ బెనుఁగొండ కొండలు మదద్విపచర్మకపాలమాలికా
పరికరభూషితంబు లయి బల్విడిఁ గాంచెఁ గిరీశభావమున్.'' (వసు. 1-59)

అను వసుచరిత్రపద్యముచే 1577-వ సంవత్సరమున ముస్తాఫా ఖానుసనితో జరిగిన పెనుఁగొండయుద్ధము సయితము (వసు.విమ. 136పు.) సూచింపఁబడియుండుటం జేసి యదియు వసుచరిత్రకృతిప్రదానమునకుఁ బూర్వమే జరిగిన దని యెన్నవలసియున్నది.

ఇఁక నరసభూపాలీయమునం దన్నినో యట్టి విజయనగరరాజ్య జ్ఞ్నత వర్ణింపఁబడనేలేదు. తిరుమల దేవరాయలు పట్టాభిషిక్తుఁ డయినట్లు వసుచరిత్రమునందువలె వర్ణింపఁబడఁ డయ్యె. మీఁదుమిక్కిలి తిరుమల రాయలనుటకు మాఱుగా నాతఁ డెఱుతిమ్మపార్థివుఁ డని వర్ణింపఁబడెను. (నర. 1-82) అట్టినామ మాతని పట్టాభిషేకపూర్వావస్థను వెల్లడింపఁ గలదు.

సీ. ''ఖలు నతిద్రోహి సల్కాయతిమ్మని హరించి, సకలకర్ణాటదేశంబు నిలిపె
నతుని వర్ధితునిఁ దత్సుతుని బట్టము కట్టి, కుతుపనమల్కాన క్షోణినిలిపెఁ
బదిలుఁ డై రాచూరు ముడిగల్లు కప్పంబు, చేయఁ గాంచి సపాదు సీమనిలిపె
శరణన్నమల్కానిజాముని కభయం బొ, సంగి తదీయరాజ్యంబు నిలిపె
తే. నవనియంతయు రామరాజ్యంబు చేసెఁ. దనగుణంబులు కవికల్పితములు గాఁగ
నలవియె వచింప సత్కార్యములను వెలయ, భూమి నొకరాజమాత్రుఁడే రామ
[విభుఁడు.'' (నరస. 1-80)

సలకము తిమ్మయమూలమునఁ గర్ణాటరాజ్యము తురకలచేతిలోఁ బడఁటకు సిద్ధమయియుండఁగా, నళియరామరాజు 1542-వ సంవత్సరమున సలకము తిమ్మయను వధించి కృష్ణదేవరాయల సవతితల్లికుమారుఁ డగు రంగఱాతీంద్రుని పుత్రుఁడైన సదాశివదేవరాయలకుఁ బట్టాభిషేకముచేసి కర్ణాటరాజ్యమును నిల్పినవృత్తాంతమును, మఱియు నాతఁడు తనయాశ్రితుఁడగు ''నిబ్రహీమ్‌కుతుప్‌షాను'' 1550-వ సంవత్సరమున రాజ్యమునందు నిల్పినచరిత్రయును, మఱియు 1550-వ సంవత్సరమున రాజ్యమునకు వచ్చిన ''ఆలీఅదిల్‌షా''కుఁ గల్యాణపురము నిప్పించుటకయి ''హుస్సేను'' ''నిజాంషా''ను ''ఇబ్రహాంకుతుప్‌షా''ను నోడించి ''హుస్సేను'' శరణు దూఱఁగా వానిఁ గాపాడి వానిరాజ్యమును వాని కొసంగినచరిత్రమును (పయిచరిత్రములు నా రచించిన వసుచరిత్ర విమర్శనమున విపులముగా

వ్రాయఁబడినవి 122—125 పు. ఫర్ గాటనెంపైరు. 180—200 పు.) బయి నరసభూపాలీయపద్యమున వర్ణింపఁబడుటచేఁ బత్కృతిప్రదానము 15:7-వ సంవత్సరమునకుఁ బిమ్మట జరిగినదని విశదముఁ కాఁగలదు.

వసుచరిత్రమునం దన్నచో పై నుదాహరించిన 1:57-వ సంవత్సరమునఁకు జరిగిన చరిత్రాంశములేకాక (వసు. వివ. 124—126 పు.) తదనంతరమున జరిగిన కర్ణాటరాజ్యజీర్ణతయు, నళియరామరాజమృతియుఁ, దిరుమలదేవరాయల పట్టాభిషేకమును మున్నగునవి సైతము వర్ణింపఁబడినవి. నరసభూపాలీయమున నట్టి యనంతరవృత్తాంతములను గవి వర్ణించి యుండనందున నదియే ప్రథమగ్రంథమనుట యుక్తము. మఱియు నరసభూపాలీయకాలమునకు రామరాజు జీవించియుండెననియు నూహింపనగును. అప్పటి కన్నయగు నళియరామరాజు మృతిసందక జీవించియుండుటచేతనే తిరుమలదేవరాయల యభిషేకాదికము వర్ణింపఁబడలేదని యూహింపనగును. సలకము తిమ్మయవలనఁ గల్గినచిక్కులను మాపి యప్పటికిఁ గర్ణాటరాజ్యమును వృద్ధిలోనికిఁ దెచ్చినవాఁడు 'అళియరామరాజే' యని "ఖలు నతిద్రోహి సల్కయతిమ్మన హరించి, సకలకర్ణాటదేశంబు నిలిపె." (నర. 1-౮0) అను రామరాజవర్ణనమే వ్యక్తపఱుపఁజాలును. (వసు. నివ. 131 పు) పై వానినిబట్టి యప్పటికిఁ గర్ణాటరాజ్యస్థాపకుఁడు రామరాజేకాని 'ఎట్టతిమ్మ' అనఁబడిన తిరుమలదేవరాయఁడు కాఁడనుట స్పష్టము. మఱియు నప్పటికి సలకము తిమ్మయమూలమునఁ గర్ణాటరాజ్యము తురకలచేతిలోఁ బడకుండ నళియరామరాజు కాపాడుటమాత్రమే సంభవించె ననువిషయమును "కర్ణాటదేశంబు నిల్పె" అనునది స్ఫురింపఁజేయును; గాని యిది వసుచరిత్రములోని "జీర్ణకర్ణాట" పదమువలెఁ గర్ణాటరాజ్యజీర్ణతను వ్యక్తపఱుపఁజాలదుగదా! అళియరామరాజు బ్రదికియుండుకాలమునఁ గర్ణాటరాజ్యమునకు జీర్ణతయెట్లు? అళియ రామరాజుతోడనేకదా కర్ణాటసామ్రాజ్యలక్ష్మి యస్తమించినది!

పయి నుదాహరించిన నిదర్శనములను బట్టియేకాక కవిత్వపురీతిని బట్టిచూచినను నరసభూపాలీయ మప్రౌఢదశయందును వసుచరిత్ర మంతకంటెఁ బ్రౌఢదశయందును రచింపఁబడెనని స్ఫురింపకపోదు. (వసు. వివ. 66-70 పు.) కావున నరసభూపాలీయము మొదటిగ్రంథమనియు; వసు

చరిత్రము ద్వితీయగ్రంథ మనియుఁ జెప్పుట యుక్తము. అట్లు గ్రహించి నపుడు ప్రథమగ్రంథ మగు నరసభూపాలీయమునందలి కవినామ పితృ నామములకును నాశ్వాసాంతగద్యమునకును, భిన్నముగా ద్వితీయ తృతీయగ్రంథము లగువసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానములరీతులఁ డుట విరోధింపనేరదు. ఆవిషయమునే యీఁదిగువను జూపుచున్నాఁడను.

తిరుమలదేవరాయల యాశ్రయమేకాక యాతని యన్నయగు నళియరామరాజు నాశ్రయమును గొనపుడు బట్టుమూర్తి యారాజులకు మేనల్లుఁడగు నౌబళనరసరాజు నాశ్రయించి తన కావ్యాలంకారసంగ్ర హమున కాతనిఁ గృతినాయకునిఁగాఁజేసి తన్మూలమున నళియరామరాజు నాశ్రయమును సంపాదించి యాతనిదయకుఁ బాత్రుఁడై యనన్యసాధా రణ మగు 'రామరాజభూషణ' అను బిరుదముం గాంచెననియు, నక్కా రణమునసే తదనంతరభావు లగువసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యాన ములలో నట్టి తనలోకోత్తరబిరుదనామమునే పేర్కొనెననియు హరి శ్చంద్రనలోపాఖ్యానమున 'రామవిభుదత్త' మనికవి చెప్పికొనిన బిరుద మిదియేయనియు గ్రహించుట సమంజసముగానుండును.

బట్టుమూర్తికిఁ 'రామరాజభూషణ' అనునది రామరాజదత్త మగు బిరుదనామమైనట్లే, యాతని తండ్రియగు సూరపరాజునకును 'వేంకటరామభూషణ' అనునది వేంకటరాయలచే నీయఁబడిన బిరుద నామమైయుండును. ఆకాలమున నట్టి 'భూషణ' బిరుదములుండుట యాచారమైయున్నట్లు 'పైఁడిమఱ్ఱి వేంకటపతికిఁ బూర్వుఁడగు, చంద్రాం గదచరిత్రమందు వర్ణింపఁబడిన (కవులచరిత్ర - ప్రథమముద్రణము, భా. 3. పు. 24). కృష్ణదేవరాయభూషణుఁడే వ్యక్తపఱుపఁగలఁడు. ఈ వేంకటరాయ లచ్యుతదేవరాయలకుమారుఁడై యుండునని యూహింప నగును. ఆతఁడు కొందఅనుకొనుచున్నట్లు బాలుఁడై చనిపోలేదు. ఆతఁడు విద్వన్నిధియైయుండెను. (చూ. వసు. విమ. 115 పు.) పైరీతిని నామభేదములకు సమాధానము నంగీకరించి వీరిద్దఱును నొక్కరే యని గ్రహించుట యుచితము.

అట్లైన ద్వితీయ తృతీయగ్రంథములయందుఁ గవి తన ప్రథమ గ్రంథ మగునరసభూపాలీయమును, దనతొంటిపే రగుమూర్తినామమును, దన తండ్రిబిరుద మగువేంకటరాయభూషణనామమును, బేర్కొన

కుండుటకుఁ గారణ మే మని శంకింపఁబడదు. వసుచరిత్రము వంటిమహా ప్రబంధమును రచించి యందుఁ దనకవితయొక్క యప్రౌఢదశను సూచించు నరసభూపాలీయమును జెప్పికొనకుండఁటగాని, చక్రవర్తిప్రతినిధి యగు రామరాజుమూలమున లభించిన యనన్యసాధారణ మగురామ రాజభూషణనామమును జెప్పికొనుచున్నపుడు బట్టుకొలమును వెల్ల డించుతొంటి నిజనామ పితృనామములను విశదపఱుపకుండుట గాని వింతకాదు. మఱియు, హరిశ్చంద్రనలోపాఖ్యానములోని "వనధిలం ఘన....." (ఆ 1-53) అను పద్యమునఁ దండ్రిపేరు చెప్పినపుడు, పితామహప్రపితామహనామములందువలెనే యందును బట్టువారి కుచిత మగురాజపదమునుజేర్చి "సూరపరాజు" అని యైనఁ జెప్పుటకుఁ జోటు చాలక "సూరపాత్రజుఁడ" అని చెప్పికొనియున్నాఁడు. అక్కా రణమున సయితము తనయొక్కయుఁ దండ్రియొక్కయు నామాంతర ముల నెల్లను నందు నిల్పఁజాలకపోయె ననియు నెన్నఁదగును. మఱియుఁ దాను రచించినగ్రంథమునం దెల్ల దస్తావేజునందువలె, నురఫునామము లతోఁ బేరుల నుదాహరింపక తీరదని కాని, తనపూర్వపూర్వగ్రంథముల నెల్ల నుత్తరోత్తరగ్రంథములందుఁ బేర్కొనక తప్ప దని కాని, నియ మము లేదు గదా! బహుగ్రంథకర్త లగుశ్రీనాథాదు లట్లు పేర్కొని యుండలేదనుట యెల్లరకును విదితమే. (చూ. 13 పు). ఇంతియగాక సుప్రసిద్ధుఁడై యుండిన రామరాజభూషణుఁడు తనవిషయమునం దిట్టి వికల్పములు వచ్చునని తలఁచి యుండఁ డయ్యె. అట్లే తలఁచియున్నచో నొక్కరీతినే గ్రంథత్రయమునందు నిజనామాదికమునుఁ బేర్కొని పూర్వగ్రంథములను రచించియుండునా? ఇంకను వానిని రిజిస్టరు చేయించునా?

భేదవాదులలో నొకరగు శ్రీపూండ్ల రామకృష్ణయ్యపంతులవారు నరసభూపాలీయకర్తకు శారదామూర్తి అనునది నిజనామమనియు, నట్లే వసుచరిత్రకర్తకు రామరాజభూషణుఁ డనునది బిరుదనామము కాదనియు, నదియే నిజనామ మనియు, నందలిరాజపదము బట్టుకొలము వారికిని, భూషణపదము ప్రబంధాంకమువారికిని గ్రమాగతముగవచ్చు బిరుదనామములనియు వ్రాసియున్నారు; కాని వేంకటరాయభూషణ పదములో 'రాయ' శబ్దమున్నదిగాని 'రాజ' పదము లేదు. శారదా

మూర్తినామమందును గవిపితామహప్రపితామహుల పేరులయందును భూషణపదమును లేదు. వివాదస్థ వేంకటరాయభూషణనామమున నొక్క భూషణపద మున్నంతమాత్రమున వారివాదము బలపడనేరదు. కావున నప్పుడు కిరీటధారు లగురాజులకు నియతముగా నున్న 'రాయ' పదమును బట్టి 'వేంకటరాయభూషణ' అను నది కృష్ణరాయభూషణ బిరుదము వలనే వేంకటరాయదత్తమగు బిరుదనామ మని చెప్పుటయే యుక్తము. అళియరామరాజు కిరీటధారి కాక సదాశివదేవరాయలనే కిరీటధారిని జేసి తాను కర్ణాటరాజ్యధురంధరుడై యుండుటచే నాతనికి 'రామదేవ రాయ' అను పేరు రాలేదు. (వసు. విమ. 134 పు.) కావుననే యాతని మూలమున లభించిన రాపురాజభూషణ బిరుదమునందును భూషణపద మున్నను, రాయపదము లేకయున్న దనియు, రామరాజపదములోని రాజపదమే నిల్చిన దనియు గ్రహింపవలెను.

పయి నుదాహరించిన రీతిని నామభేదములు శంకాస్పదములు కానట్లే యాశ్వాసాంతగద్యముల విభిన్నప్రవృత్తియు శంకాస్పదము కానేరదు. రామరాజభూషణుడు తనవిద్యావైభవమునకును మూలము హనుమంతుని ప్రసాదమని తలంచుచున్నవాడగుటచే గ్రంథత్రయము నందును నాంజనేయుని బ్రశంసించియున్నాడు.

"జగత్ప్రీణనందనకారుణ్యకటాక్షలబ్ధకవితా (వసు. 1-16)

అను వసుచరిత్రపద్యభాగమునందును

"వనధిలంఘనకృపాపార్థితోభయకవితాకలారత్నరత్నాకరుండ" (హ.న.అవ.53)

అను పద్యభాగమునందును స్పష్టముగానే చెప్పికొనియుండెను. పైపద్య భాగముల యభిప్రాయమునే "ఇది శ్రీహనుమత్ప్రసాదలబ్ధకవితాసార సారస్వతాలంకార..."అను నరసభూపాలీయాశ్వాసాంతగద్యము సైత ము విశదపఱుచుచున్నది. "ఇది శ్రీరామచంద్ర చరణారవిందవందనపవన నందన ప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాసామ్రాజ్య" అను వసు చరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానములలోని గద్యములును బై యభిప్రా యమునే యుగ్గడించుచున్నవి. కాని వీనియందు "శ్రీరామచంద్రచర ణారవిందవందన" అనునది యధికమైయున్న దనుమాట నిజమే. అట్లైనను నరసభూపాలీయాసంతరకాలమున గవికి ముదిరిన రామభక్త్యతిశయ మున నయ్యది సంభవించెనని గ్రహింపవలసియున్నది.

పద్యరీతిని గవినామతత్పితృనామభేదములును, నాశ్వాసాంతగద్య లభేదములును, బట్టుమూర్తి నరసరాజభూషణులయైక్యమును భేదింపఁ జాల వని యెన్ననగును. అట్లే మొదటిపద్యములోఁ గవి చెప్పికొనిన 'శత లేఖినీ పద్యసంధానాదిప్రజ్ఞలు (నరసభూపాలీయమునఁ జెప్పికొనినవి) వసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానములలోఁ జెప్పికొనిన 'చతుర్విధ కవితానిర్వాహక' రూపప్రజ్ఞచేతనే గతార్థము లగుచున్నవి గాన నదియు శంకాస్పదము కానేరదు. వేయేల? తిక్కన శ్రీనాథాదుల గ్రంథములందును నిట్టిభేదములు గొన్ని యగపడుచున్నవి. నిర్వచనోత్తర రామాయణమునందలి 'తిక్కన' భారతమునఁ 'దిక్కనసోమయాజి'యై యున్నాఁడు. నైషధమున శ్రీనాథుఁడు 'సకలవిద్యాసనాథశ్రీనాథభ'ట్టయి యుండియు, హరవిలాసములో 'వినయవిధేయ శ్రీనాథనామధేయుఁ'డై యున్నాఁడు. ఈతనికిఁ బ్రసిద్ధము లైయున్న 'కవిరాజు' 'కవిసార్వభౌ ముఁడు' అను బిరుదము లాతని గ్రంథములం దెందును గానరావు. కూచి మంచి తిమ్మకవి తన మొదటిగ్రంథమందు లేని 'సకలసంస్కృతాంధ్రకళా కౌశలాభిరామ' అను బిరుదమును రసికజనమనోభిరామాదులలో వేసి కొనియున్నాఁడు.

ఇంత యేల? బట్టుమూర్తియే వసుచరిత్రమును వ్రాసెనని లిఖిం చిన వసుచరిత్రవ్యాఖ్యాత యగునసోమనాథకవిగాని, యితరలాక్షణికులు గాని, తిక్కన పండితలోకముగాని యీయాశ్వాసాంతగద్యములను, గవినామపితృనామబోధకము లగుపద్యములను, గవుల ప్రభావములను వర్ణించుపద్యములను జూచియుండలే దనికాని, యథ్థము చేసికొనియుండ లేదనికాని చెప్పఁజాలము గదా! ఇట్టి భేదము లున్నపుడు నిజముగాఁ గవియొక్కఁడే యైనను విభిన్న లనుసభిప్రాయము పుట్టుట సహజము కాని వేఱైయుండునపుడు భిన్నులను నభిప్రాయముపుట్టుట సహజము కాదు. కాఁబట్టి ప్రసిద్ధుఁడగు రామరాజభూషణుఁడే బట్టుమూర్తియై యుండుటచేత స్థూలదృష్టిని గ్రంథమును చదువునపుడు సామాన్యము గాఁ గలుగవలసిన (కవుల) విభిన్నులను నభిప్రాయ మడుగంటి నిజ మగు నభేదాభిప్రాయమే ప్రసిద్ధిలోనికి వచ్చిన దనుట లెస్సయై యున్నదిగదా! నిపుణముగాఁ బరికించినచో గ్రంథములందలి కృత్యాదిస్తుతియు తద్గ్రంథ కర్తృక్యమును వెల్లడింపఁజాలియున్నది. ఎట్లనఁగా: నరసరాజు రామ

రాజులయాశ్రయము దొరకునప్పటి కీతనికి వేంకటేశ్వరుఁ డిష్టదైవతమై యుండెను. కావుననే యావేంకటేశ్వరరూపహరిని దద్భార్యయగు లక్ష్మిని నరసభూపాలీయకృత్యాదిని స్తుతించియున్నాఁడు. ఆ వేంకటేశ్వరుఁడే యట్టి రాజాశ్రయములను గల్పించి యట్టి గొప్ప యైశ్వర్యమును బ్రసాదించెనని కవి తలంచుచుండె నని "శాశ్వత శ్రీవేంకటేశ్వరానుగ్రహ, నిరుపాధికైశ్వర్యనిత్యయశుఁడ" (హ.న. 1-53) అను హరిశ్చంద్రనలోపాఖ్యానపద్యభాగము సూచించుచున్నది. పయి నుదాహరించిన సందర్భము నరసభూపాలీయ వసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానముల యేకకర్తృత్వమునకుఁ గొంత నిదర్శనము కాఁగలదు. ఇంతియకాక కవియే తనచేత నరసభూపాలీయకృత్యాదిని వర్ణితు లగు శ్రీరాముఁడును సీతయు నభిన్నులని వర్ణించి తన్మూలమున గ్రంథకర్త్రైక్యమును సూచించియున్నాఁడు.

"శా. శ్రీలీలావతిఁ దా సరోమణిసభాసింహాసనత్కౌస్తుభా
వేలాభాప్రతిబింబితాంఘ్రి యయినన్ వేడ్కొక్కతం దాల్చినాఁ
డౌ లే యంచు దలంచునో యని యమందానందుఁడై లక్ష్మి నే
వేళం గౌఁగిటఁ జేర్చు శౌరి నరసోర్వీనాథునిం బ్రోచుతన్." (నరస. 1-1.)

"శా. శ్రీభూపుత్రివివాహవేళ నిజమంజీరాగ్రరత్నస్థలీ
లాభివ్యక్తివరాంఘ్రిరేణుభవకన్యాలీల యంచున్ మదిం
దా భావింప శుభక్రమాకలనచేఁ దద్రత్నముం గప్పు సీ
తాభామాపతి ప్రోచుతం దిరుమలేంద్రశ్రీమహారాయనిన్." (వసు. ఆ. 1-1.)

"సీ. ఏలేమ కడలిరాచూలి యా పెంపెసఁగించుఁ, గళితవలీతరంగములరంగు
ఏమానినీరత్న మిందుసోదరి యాటఁ, బ్రకటించు మెఱుఁగుపోలిక తెఱంగు
ఏతన్వి కందర్పమాత యా పెంపెసఁగించుఁ, గరగృహీతాంభోజకాండకలన
ఏసాధ్వి దనుజారియిల్లా లవుటఁ దెల్పు, నలి వినీలాబ్జజిన్నయనగరిమ
తే. గీ. అట్టి శ్రీదేవి సుకవివాగమృతదంబు, నఖిలభువనోన్నతము నైననౌబళేంద్ర
నరసవిభుమందిరం బాత్మశరణ మనుచు, నుండి యేకాలమును బాయకుండుఁ
[గాత." (నరస. 1-2)

"సీ. సకలలోకాభినంద్యకలాకలాపంబు, దొరయు నెమ్మోము చందురునితోడ
బహుదివ్యఫలపరిపాకసౌభాగ్యంబు, నెరపు కెమ్మోవిమానికముతోడ
నవవయశ్శ్రీనిధానంబులై తగునురో, భవసుధాపూర్ణకుంభములతోడ
సమ్లానసుమమాలికాభిరూప్యముఁ దాల్చు, లలితభుజాకల్పలతలతోడ

తే. గీ. నడరి జనకాబ్ధిసీమ రామాభిధాన, హరి కపీనగుణప్రాతహర్శరాస
గిరిమథనయత్నమునఁ దోఁచు సిరి యశేష, రాజ్యములొసంగుఁ దిరుమలరాయ
[మణికి." (శకు. 1-2)

"సీ. నిఖిలలోకానందనీయస్థిరోద్భూతిఁ.....గరుణించుఁగాత." (హ. న. 1-2)

కొన్ని వాడుకలు సైత మీ ఐక్యవాదమునకు సాధనములయి యున్నవి.

"ఉ. పాటున కింతు లోర్తురె కృపారహితాత్మక! నీవు ద్రోవ ని
చ్చోట భవన్నఖాంశురము సోఁక గనుంగొను మంచుఁ జూపి య
ప్పాటలగంధి వేదన నెపంబిడి యేడ్చెఁ గలస్వనంబులో
మీటినవిచ్చుగుబ్బచనుమిట్టల నశ్రులు చిందువందఁగాన్." (మను. 2-70.)

"ఉ. ఈసునఁ బుట్టి డెందమున హెచ్చినశోకదవానలంబునఁ
గాసిలి యేడ్చెఁ బ్రాణవిభుకట్టెదుటఁ లలితాంగి పంకజ
శ్రీసఖు మైనమోమునపయిఁ జేలచెఱం గిడి బాలపల్లవ
గ్రాసకషాయకంఠకలకంఠవధూకలకాకలీధ్వనిన్." (పారి. 1-133.)

"శా. ఆజాబిల్లివెలుంగువెల్లికల డాయఁ లేక రాకానిశా
రాజశ్రీసఖు మైనమోమునఁ జటాగ్రం బొత్తి యెల్లెత్తి యా
రాజీవాసన యేడ్చెఁ గిన్నరవధూరాజత్కరాంభోజకాం
భోజీమేళవిపంచికారవసుధాపూరంబు తోరంబుగన్." (వసు. 4-52)

అను పద్యములను విని తెనాలిరామకృష్ణకవి "అల్లసాని పెద్దన యల్లనల్లన నేడ్చెను, ముక్కుతిమ్మన్న ముద్దుముద్దుగా నేడ్చెను, బట్టు మూర్తి బావురుమని యేడ్చెను" అని పల్కినట్లుగ నొకవాడుక కలదు. ఆయేడ్పుపద్యములలో బట్టుమూర్తి తనదగు మూఁడవ పద్యము వసు చరిత్రమునిదగుటచేత బట్టుమూర్తియే వసుచరిత్రకర్త యగురామ రాజభూషణుఁ డను నభిప్రాయమును బయివాడుక బలపఱచుచున్నది. ఇంకను నిట్టిచారిత్రాయములు పెక్కు గలవుగాని విస్తరభీతిచే నుదాహరింప లేదిని.

బట్టుమూర్తి జీవితము

ఈ మహాకవిజీవితములోని కొన్నివిషయములకు జనశ్రుతులు మున్నగునవి మాత్రమే యాధారము లయియున్నవి. కొన్నియెడల నిం దట్టిపుక్కిటిపురాణముల నాధారముగాఁ జూపియు గొన్నివిషయము

లూహించియు వ్రాసియున్నాను. అయ్యవి కేవలము సత్యము లని రూఢిగా నమ్ముటకుఁ దగిన నిదర్శనములు కాకున్నను నవి కేవల మసత్యము లనియు నిర్ణయించుటకుఁ దగిన యాధారము లగపడవు. కాన జనరంజకము లై ప్రసిద్ధము లై యందఱిచేతను జెప్పికొనఁబడుచున్న యట్టివిషయముల నాతని జీవితసందర్భమునఁ జదువరులకుఁ జూపకుండ నేల యని యెంచి వానిని గొన్నిటి నిందుఁ బొందుపఱిచియున్నాను. అట్టివాని సత్యాసత్యములను నిర్ణయించుకొనుభారము వివిమర్శకు లగు చదువరులే వహింతురుగాక!

"ఉ. లొట్ట! యిదేటిమాట వెనులోభులతో మొగమోటయేల? తాఁ
గుట్టకయున్న వృశ్చికముఁ గుమ్మరపు ర్వనియందుఁ కదా
పట్టపురాజుపట్టి సరిపల్లె సరాసరి యీయకున్న నేఁ
దిట్టకమాన నామతము తీవ్రమహోగ్రభయంకరంబుగాఁ
దిట్టితినా మహాగ్రహమతిక మకరగ్రహజర్జరీభవత్
పట్టపుధట్టఫాలఫణిభర్తృజుహూకృతపర్జటస్ఫుటా
ఘట్టనధట్టనాలకవిఘట్టకనిర్గళరాజభృత్యకీ
చట్టచటార్ఘటీనయనజర్జరకీలలు రాలఁగా వలెక
జొట్టతికంబునక బొగడఁ జూచితినా రజతాద్రిధిత్యకా
పట్టణమధ్యరంగగతభవ్యవధూవదనానుషంగసం
ఘట్టశిరస్థనాంగరుచిరహల్లకజాలసుధాతరంగముల్
చుట్టుకొనవ్వలెక భువనచోద్యముగా భయదంబుగా మతిక
దిట్టితినా సభాభవనధీంకృతభీమనృసింహరాడ్ద్విజా
తాట్టమహాట్టహాసచతురాస్యసముద్భవకుటీతటినటీ
కోట్టణరోషజాలహృతికుంఠితకంఠగభీరనాదసం
ఘట్టవిజృంభమాణగతిఁ గావలె దీవనపద్య మిచ్చి చే
పట్టితినా మణీకనకభాజనభూషణభానురాంబరా
రట్టతురంగగంధగజరాజదమూల్యఘనాతపత్రభూ
పట్టణభర్మహర్మ్యభటపంక్తిచిరాయు వనామయంబు నై
గట్టిగఁ దోడుతోఁ వెలయఁ గావలె నెక్కువతీవిఁ జూడుఁడీ
యట్టిటుమండెమేలముల నందఱినింబలెఁ జూచి యే
పట్టున నైనఁ గేరడము వల్కకుఁడీ పయివచ్చు నందులక

గొట్టుదు దువ్వ-విద్వారదకోటులఁ బంచముఖోద్భటాకృతిఁ
బెట్టుదు దండముల్ సుకవిబృందము కే నతిభక్తి సారెకుఁ
గట్టితి మ్రొక్కె లేఁబదియుఁ గాఁగలనూటపదాలు లెయ్యెడఁ
బట్టడి భట్టుమూర్తికవిరాయనిమార్గ మెఱుంగఁ జెప్పితిన్."

దీనిసబట్టి చూడఁగా బట్టుమూర్తి నెవ్వరో కేకడము లాడి నిఁ సించినట్లును, నందుల కాతఁడు కినిసి తిట్టుపద్యములఁ జెప్పెద ననిభయ పెట్టినట్లును స్ఫురించుచున్నది. ఈయుత్పలమాలికకుఁ బ్రతిభటముగా నల్లసాని పెద్దనార్యుని యుత్పలమాలిక రచింపఁబడినట్లు తోఁచుచున్నది. పయిబట్టుమూర్తి యుత్పలమాలికకుఁ గృష్ణదేవరాయలు మెచ్చుకొనఁగా నల్లసాని పెద్దనార్యుఁ డాశుకవనమున నంతకన్న నతిమనోహర మగు నీ క్రింది యుత్పలమాలికను జెప్పి రాజును మెప్పించి కవిగండపెండేరము నందె నని చెప్పుదురు.

"ఉ. పూఁతమెఱుంగులుం బసరుపూఁపబెడంగులు నూపునట్టివా
కైతలు జగ్గునిగ్గు నెనఁగావలెఁ గమ్మనఁ గమ్మనవ్వలెఁ
రాతిరియుఁ బవల్ మఱపు రానిహొయల్ చెలియారజంపుని
ద్దారితీపులం బలెను దారసిల న్వలె లోఁదలంచినఁ
బాఁతిగఁ బైకొనవలెను బైదలికుత్తుకలోనిపల్లటీ
పూఁత లనవలెఁ సొగసుకోర్కులురావలె నాలకించినఁ
జేతికొలందిఁ గోఁగిటను జేర్చినకన్నియచిన్నిపొన్నిమే
ల్పూఁతలచన్నుదోయివలెఁ బూచ్చట గావలెఁ బట్టిచూచినఁ
డాతొడ నున్నమిన్నుల మిటారపుముద్దులగుమ్మకమ్మనౌ
వాతెఱదొండపండువలె వాచవి గావలెఁ బంటనూదినఁ
గాతలఁ దమ్మిచూలిదొరకైవసపుంజవరాలిసిబ్బెపు
న్నేతెలియబ్బులంపుజిగినిఁ బరపుబ్బగుగబ్బిగుబ్బపాం
బూఁతల నున్నకాయసరిపోఁడిమి కిన్నెర మెట్లబంతిసం
గాతపుసన్నబంతి బయకారపుఁగన్నడగాళిపంతుకా
సాతతతానతానలపసందివుటాడెడుగోటమీటులీ
మ్రోఁతలునుంబలెఁ హారువు మొల్లముగావలె నచ్చతెన్గునీ
రీతిగ సంస్కృతంబు పచరించెడుపట్టుల భారతీవధూ
టీతపనీయగర్భనికటీభవదానవపర్వసాహితీ
ఖ్యాతికనాటకప్రకరభారతభారతసమ్మతప్రభా

శీతనగాత్ర జాగిరిశ శేఖరశీతమయూఖ రేఖికా
పాతసుధా ప్రపూరబహుభంగఘుమంఘుమఘుంఘుమార్భటీ
జాతకతాళయుగ్మలయసంగతిచుంచువిపంచికామృదం
గాతత తేహిత త్తహితహాధితధంధణుధాణుధిందిమి
వ్రాతనయానుకూలపదవారకుహూద్వహారికింకిణీ
నూతనఘుళ్ఘు ళాచరణనూపురఝూళఝుళీమరందసం
ఘాతవియద్ధునీచకచకద్వికచోత్పలసారసంగ్రహా
యాతకుమారగంధవహహారిసుగంధవిలాసయుక్తమై
చేతము చల్లఁజేయవలెఁ జిల్లునజల్లువలె న్మనోహర
ద్యోతక గోస్తనీఫలమధూద్రవగోఘృతపాయసప్రసా
రాతిరసప్రసారరుచిరప్రసరంబుగ సారెసారెకున్."

బట్టుమూర్తి యుత్పలమాలికవలెఁ గాక యిది సగమచ్చ తెనుఁగు గను, సగము సంస్కృతప్రచురముగను వెలయుచున్నయది. పెద్దనార్యుని యీయుత్పలమాలికలోని యాచ్ఛికభాగము ముద్దులమురియుచున్న దనియు, సంస్కృతభాగమున భారతి తాండవమాడుచున్న ట్లున్నదనియు నందలిసొంపు వర్ణనాతీత మైయున్నదనియుఁ జెప్పుటకు సందేహము లేదు. "అల్లసానివాని యల్లికజిగిబిగి" అనునట్లు కేవలపదసంఘటనాచాతురియే కాక యీయుత్పలమాలికయందలి యభిప్రాయములును మిక్కిలి మనోహరములుగా నున్నవి.

రామరాజభూషణుని యుత్పలమాలికయందలి 'రాలఁగావలెఁ', 'చుట్టుకొనఁవలెఁ', 'కావలెఁ', 'వెలయఁగావలెఁ' అనువాని నందుకొని పెద్దనార్యుఁడు "అటువలెఁగాదు కవితారచన యిటులుండవలెను" అని యుపదేశించినవాఁడుపోలె 'జగ్గునిగ్గునెనఁ గావలెఁ', 'కమ్మనఁగమ్మనన్వలెఁ', 'పల్లటీకూఁతలనన్వలెఁ', 'సొగసుకోర్కులు రావలెఁ', 'ముచ్చటగావలెఁ', 'వాచవిగావలెఁ', 'హరువు మొల్లముగావలెఁ', 'చేతము చల్లఁజేయవలెఁ', 'చిల్లునఁ జల్లునవలెఁ' అని యిట్లు సంస్కృతాంధ్రరచనాపద్ధతిని జూపి బట్టుమూర్తి యుత్పలమాలికలోని కొంతను బ్రశంసించియున్నాఁడనియుఁ దోఁచుచున్నది. పయి సందర్భమునుబట్టిఁ పయిరెండుత్పలమాలికలును సమకాలికములనియు, నందు బట్టుమూర్తి మాలిక మొదటి దనియు స్ఫురించుచున్నది.

పయి నుదాహరించిన నిదర్శనములంబట్టియు బట్టుమూర్తి కృష్ణ దేవరాయలయాస్థానములోని యష్టదిగ్గజములలోనివాఁడను పండిత జన వ్యవహారమునుబట్టియు "ముప్రత్యయాభావ స్యాల్లసానిపెద్దనార్య శిష్యేణ బట్టుమూర్తిమహాకవినావిరచితే వసుచరిత్రే" అను (ఆంధ్రకవుల చరిత్రము, ద్వితీయభాగానుబంధము, 197 పు.) నాంధ్రకౌముదీ వాక్య మును బట్టియు, బట్టుమూర్తి కృష్ణదేవరాయలకాలమునకే బాలకవియై యున్నట్లు విశదపడుచున్నది.

మ. రా. శ్రీ. చిలుకూరి వీరభద్రరావుగారు జీర్ణకర్ణాటరాజ్య చరిత్రములో (212 పు.) రామరాజభూషణుఁడు కృష్ణదేవరాయల కాలములోనివాఁడు కాఁడని స్పష్టముగా వ్రాసియున్నారు. రామరాజ భూషణ కృతమగు వసుచరిత్రమునందలి "తిరుమల రాయశేఖర..." (చూ. 7 పు.) అనుపద్యముచే క్రీ. శ. 1577 వ సంవత్సరమున జరిగిన పెనుఁగొండ యుద్ధము సూచింపఁబడుచున్నందున (ఫెరిస్తా 3 వ పుస్తకము, 141 పు.) నంతకుఁ బయిగా రామరాజభూషణుఁడు జీవించియుండెనని యంగీకరింపవలసియున్నది గాన 1530-వ సంవత్సరమునకే చనిపోయిన కృష్ణదేవరాయలసభలో నాతఁడు పండితుఁడై యుండుట యెట్లు పొసఁగును? అని వారియాశయ మయియుండవచ్చును. కాని బట్టు మూర్తి 1510 వ సంవత్సరప్రాంతమునఁ బుట్టియున్నను 153) వఱకు రాజ్యము చేసిన కృష్ణదేవరాయలయాస్థానిలోఁ బండితుఁడై యుండుట గాని 1580-వ సంవత్సరమునకుఁ బయిగా జీవించియుండుట గాని యసం భవము కానేరదు. సుమారు 20 సంవత్సరముల ప్రాయమునఁ బండితు లయియుండుటయు 70 సంవత్సరములకుఁ బయిగా జీవించియుండుటయు నిప్పుడుఁను నగపడుచుండుటచే నవి యసంభవము లనుట సరికాదు. బట్టు మూర్తికి రామరాజభూషణుఁ డనఁబిరుదము నిచ్చిన యళియరామరాజు కృష్ణదేవరాయల యల్లుఁడగుట సుప్రసిద్ధము. (అళియ = అల్లుఁడు. కన్నడము.)

ఉ. ఆపటుకీర్తి రామవసుధాధిపచంద్రుఁడు కృష్ణరాయధా
త్రీపతిసార్వభౌమదుహితృప్రియుఁ డై విలసత్ప్రతాపసం
తాపితశత్రుఁ డై యల సదాశివరాయనిరంతరాయవి
ద్యాపురరాజ్యలక్ష్మికి నిదానము తా నయి మించె నెంతయున్.(రామా.అ.1.)

అట్టి యళియరామరాజు కృష్ణదేవరాయలకాలమునందును నంతకు ముందును వీరుఁడై సేనలను నడిపించియున్నట్లు జీర్ణకర్ణాటరాజ్యచరిత్ర మున (250 పు.) మ. రా. శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారే వ్రాసియు న్నారు. ఆయళియరామరాజు 1565 వ సంవత్సరపు దల్లికోట యుద్ధము నకు సయితము మహాసమర్థుఁడై యున్నట్లు చరిత్రకారు లందఱును వ్రాసినారు. ఆట్టిస్థితిలో నాతనికాలపువాఁడగురామరాజభూషణుఁడు మాత్రము కృష్ణదేవరాయలకాలము నాఁటికిఁ బండితుఁడగుటయు 1530 వ సంవత్సరమునకుఁ బయిగా జీవించి యుండుటయు నసంభవము లనుట సరియా?

పై నుదాహరించినరీతిని బట్టుమూర్తి కృష్ణదేవరాయల సభలోని యష్టదిగ్గజములలోఁ దా నొకఁడై యుండెనని గ్రహించుట విరుద్ధము కానేరదు. ఆతఁడప్పటికి బాలకవియై యుండి యింకను విద్యాభ్యాస మునే చేయుచుండుటచే నేగ్రంథమును నప్పటికి రచింపలే దనియుఁ గేవలము చతుర్విధకవిత్వములను చెప్పుచు నవధానతంత్రములను జేయుచు నుండెడివాఁడనియుఁ దోఁచుచున్నది. పయి నుదాహరించిన యాతని యుత్పలమాలిక కొంతవఱకు నిదర్శనము కాఁగలదు.

పై నుదాహరించినరీతిని కృష్ణదేవరాయలకాలమునకే, కవియై యుండియుఁ గొంతకాలమువఱకు నేకృతియు రచింపకుండుట కాతని సంగీతకళారహస్యనిధిబిరుదసంపాదక మగుసంగీతవ్యాసంగమును, శత లేఖినీసహస్రసంధానాద్యవధానకృషియుఁ గారణము లై యుండ వోపును. లేదా తత్కృతకృతులు రామరాజును మెప్పించితి నని కవి వసుచరిత్రలోఁ జెప్పికొనిన కృతులవలె నంతరించి యుండిపను నుండ వచ్చును. రామరాజభూషణుఁడు సంగీతశాస్త్రమునం దెక్కుడు వ్యా సంగము చేసినవాఁ డనుటకును, నందెక్కు డగునభిరుచి గలవాఁ డనుటకును, నాతఁడు 'సంగీతకళారహస్యనిధి' యని స్వయముగాఁ జెప్పి కొనుటయు నాతని గ్రంథత్రయమునందును ననేక పద్యములు సంగీత శాస్త్రప్రచురము లయియుండుటయు నిదర్శనములు కాఁగలవు. "ఇఁక దక్షిణదేశములోని వీణె నచలటాటు (అనఁగా నచలమేళనము) చేయుపని నవలంబించవలసివచ్చినది.....రామరాజభూషణుఁ డట్టి కార్యముఁ జేయంబూనికొనియెను.....కావున సరస్వతివీణె యగు

కచ్ఛపి పండ్రెండేసి మెట్లు గల రెండుస్థాయులు గలదిగా, రామరాజ భూషణకవివలనఁ జేయఁబడినది." అని గురుజాడ శ్రీరామమూర్తి పంతులవారు వ్రాసియున్నారు. (కవిజీవితములు 374 పు.)

పయిరీతిని కృష్ణదేవరాయలయనంతరమందుఁ గొంతకాలమువఱకు రామరాజభూషణుఁడు సంగీతసాహిత్యవ్యాసంగములతోను, నవధాన కరణాభిరుచితోను గాలము నడపిన ట్లగపడుచున్నది.

అట్లు చిరకాలము విద్యాభ్యాసముచేసి సంగీతసాహిత్యములం దసమానుఁడయి రామరాజభూషణుఁడు నరసభూపాలీయమును రచించి యౌబళనరసరాజును గృతినాయకునిగాఁ జేసి, తన్మూలమున నాతనిమేన మామయు నప్పటికి విజయనగరసామ్రాజ్యధురంధరుఁడును చక్రవర్తి ప్రతినిధియు నయియున్న యళియరామరాజు నాశ్రయము సంపాదించి, యాతనిసభ కలంకారమై యలరి రామరాజభూషణబిరుదముం గాంచె ననియు ననేకసంస్కృతాంధ్రకృతులచే నాతని మెప్పించి గొప్ప సన్మా నముల నొందె ననియు గ్రహింపవలయును. అందుల కీక్రిందిపద్యములు నిదర్శనములు కాఁగలవు.

"శా. శ్రీరామక్షితిపుత్ర మద్గురు...ధన్యుండ వీ వన్నిట." (వసు. 1-17)

"సీ. వనధిలంఘనకృపావర్ధితోభయకవితాకళారత్నరత్నాకరుండ
సకలకర్ణాటరక్షాధురంధరరామ, విభుదత్తశుభచిహ్నవిభవయుతుఁడ."(హ.న. 1-53)

పయి నుదాహరించిన వసుచరిత్రపద్యమునందుఁ బేర్కొనఁబడిన 'బహుసంస్కృతాంధ్రకృతు' లిప్పు డగపడకున్నవి. అయ్యవి యంతరించియుండు ననికొందఅయూహయము. అయ్యవి సంగీతానుకూలకృతులే యనియుఁ, బ్రబంధములు కావనియును, నళియరామరాజు సన్నిధి నున్నకాలమున రామరాజభూషణుఁ డేగ్రంథమును రచింపలే దనియు, రామరాజు గాననాట్యవిప్రియుం డై యుండుటంజేసి యట్టి సమయమున కుచితము లగుకృతులను రచించి యట్టివినోదముతో నాతని మెప్పించుచు వచ్చె ననియుఁ గొందఱు తలంచుచున్నారు. అక్కాలమునకు వసుచరిత్రరచన యారంభింపఁ బడియుండిన నుండ వచ్చును.

అళియరామరాజు 1565-వ సంవత్సరమున జరిగిన తల్లికోట యుద్ధములోఁ జనిపోయినందున, నాతనిసోదరుఁడును పెనుగొండ

రాజ్యాధిపతి గాని కిరీటమును ధరించి తల్లికోటయుద్ధమున జీర్ణించిన కర్ణాట రాజ్యమును మరల వృద్ధిలోనికిఁ దెచ్చినవాఁడును నగుతిరుమలదేవరాయల నాశ్రయించి, రామరాజభూషణుఁ డావలికుఁ దాను రచించియున్న వసుచరిత్రము నాతనికిఁ గృతి యిచ్చియున్నాఁడు.

ముస్తాఫాఖానునితో 1577-వ సంవత్సరమున జరిగిన పెనుగొండ యుద్ధము వసుచరిత్రమున "తిరుమలరాయ శేఖరుని..." అనువెనుక నుదాహరించిన (8 పుట.) పద్యముచే సూచింపఁబడియుండుటచేతను, 1580-వ సంవత్సరమున మహమ్మద్ కూలీకుతుబ్ షాతో జరిగినయుద్ధము (వసు. విమ. 136—139 పు.) వర్ణింపఁబడకుండుటచేతను, వసుచరిత్ర కృతిప్రదానము 1577-వ సంవత్సరమునకుఁ బిమ్మటను 1580-వ సంవత్సరమునకుఁ బూర్వమునను జరిగియుండు నని చెప్పనగును.

అట్టివసుచరిత్రపుఁగృతిప్రదానమున మెచ్చి తిరుమలదేవరాయలు తనకు రత్నాభిషేకము చేసినట్లు హరిశ్చంద్రనలోపాఖ్యానములోని "వసు చరిత్రాదికావ్యప్రీతబహున్నృపప్రాపితానేకరత్నాప్లవుండ" అనుపద్య భాగమునఁ గవి చెప్పికొనియుండుటచే హరిశ్చంద్రనలోపాఖ్యానమును శ్రీరామాంకితముం జేయుట 1580 వ సంవత్సరమునకుఁ బరమందే జరిగె నని గ్రహింపవలసియున్నది.

కొందఱు పయి హరిశ్చంద్రనలోపాఖ్యానపద్యభాగమునుబట్టి హరిశ్చంద్రనలోపాఖ్యానగ్రంథరచనము 1580 సంవత్సరమునకుఁ బిమ్మట జరిగె ననియు, నట్లే వసుచరిత్ర గ్రంథరచనయు 1577-వ సంవత్సరమునకుఁ బరమున జరిగినదనియుఁ జెప్పుదురు.

పయి నుదాహరించిన వసుచరిత్రహరిశ్చంద్రనలోపాఖ్యానముల లోని చరిత్రబోధకపద్యములెల్లఁ గృతాద్యవసందర్భములోనివియు నాద్యా సాద్యంతపద్యముల లోనివియు నయియే యున్నవి. కావున వాని వలనఁ దద్గ్రంథముల కృతిప్రదానకాల మిది యని విశదమగును గాని తద్గ్రంథరచనాకాల మిది యని విశదము కాఁజాలదు. కావున "1560-వ సంవత్సరప్రాంతమున జరిగిన నరసభూపాలీయకృతిప్రదానమునకుఁ బిమ్మట బట్టుమూర్తి రామరాజభూషణుఁ డై యట్టిరామరాజున కంకితముచేయుటకే వసుచరిత్ర గ్రంథరచనము నారంభించియుండినను నుండవచ్చును. అంతలో విజయనగరరాజ్యవిప్లవము జరిగియుండును.

ఆవెనుకఁ దిరుమలదేవరాయలు రాజ్యము నారంభించి దేశము స్వాస్థ్య మునొందినపిదపఁ దదాశ్రయమును సంపాదించి యద్దాని నాతనికిఁ గృతిచేసియుండును. అట్లే వసుచరిత్రకృతిప్రదానమునకుఁ బూర్వమే హరిశ్చంద్రనలోపాఖ్యానగ్రంథరచనయు ముగిసియుండును" అని యూహింపనగును.

వసుచరిత్ర కృతిప్రదానానంతరకాలమునకు రామరాజభూషణుఁడు గొప్పయైశ్వర్యముగలవాఁ డై తానే సప్తసంతానములను నందఁదగినస్థితిలోనికి వచ్చియుండెను. అక్కారణమున సంపదలవిషయమున నత్యంతమూ తృప్తినందినవాఁ డై పారలౌకికసుఖముల సాధించుతలంపున శ్రీరామచంద్రు నారాధించుచు సగ్రహారము చేసియు దేవాలయమునుఁ గట్టించియు దేవతాప్రతిష్ఠ చేసియుఁ దటాకముఁ ద్రవ్వించియు నట్టివాని నెల్ల నిష్టదైవత మగుశ్రీరామచంద్రునకుఁ గృతిచేసియుండె ననిగ్రహింపవలసియున్నది. (25 పు.) పై విషయములకు వసుచరిత్రహరిశ్చంద్రనలోపాఖ్యానములలోని యీక్రిందిపద్యములు నిదర్శనములు కాఁగలవు.

శా. శ్రీరామక్షితిపుత్ర మదగ్రజు జయశ్రీలోలు నానాకళా
పారీణుం బహుసంస్కృతాంధ్రకృతులం బల్మారు మెప్పించి త
త్కారుణ్యంబున రత్నహారమయ వేదండాగ్రహారాదిస
త్కారం బందితి రామభూషణకవీ ! ధన్యుండ వీ వన్నిటన్. (వసు. 1-17.)

దీనినిఁబట్టి వసుచరిత్రకృతిప్రదానమునఁ బే యీతఁడు గొప్పయైశ్వర్యము గలిగియున్నట్లు విశద మగును. సామాన్యముగా సంపదల విషయమున నెంతో తృప్తి లేనప్పుడు తన్నుఁ దాను ధన్యుఁ డనితలంపఁడుగదా !

సీ. ...వసుచరిత్రాది కావ్యప్రీతబహునృప, ప్రాపితానేకరత్నాప్లవుండ
శాశ్వత శ్రీ వేంకటేశ్వరానుగ్రహ, నిరుపాధికైశ్వర్యనిత్యయశుఁడ
(హ. న. 1-53.)

అని యిట్లు కవి తనకుఁ గల యైహికవైభవతృప్తిని జూపియున్నాఁడు. పయి హరిశ్చంద్రనలోపాఖ్యానసీసపాదమును బట్టియుఁ గవి ప్రథమగ్రంథమగు నరభూపాలీయమునందలి కృతాద్యవస్థితినిబట్టియు (చూ. 14-15 పు.) నీతని కిష్టదైవము వేంకటేశ్వరుఁ డని విశదమగుచున్నది. అటుపయి నాతఁ డాంజనేయు నారాధించెననియుఁ దన్మూలమున

నిరుపమానపాండిత్యములు తన కలవడెనని కవి తలంచుచుండెననియుఁ గవికృతగ్రంథములలోని యీ క్రిందివిషయములు వ్యక్తపఱుపఁ జాలి యున్నవి.

I. కవికృతగ్రంథములు మూఁడిటియందును నాంజనేయస్తుతి నియమముగాఁ జేయఁబడెను.

II. "హనుమత్ప్రసాదలబ్ధకవితాసారస్వతాలంకార" అని నరసభూపాలీయాశ్వాసాంతగద్యములందును "పవననందనప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసర్వంకషచతుర్విధ కవితానిర్వాహక" అని వసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానాశ్వాసాంత గద్యములందును గవి స్పష్టముగాఁ జెప్పికొనియున్నాఁడు.

III. "మ. ... ... జగత్ప్రీణనం
దనకారుణ్యకటాక్షలబ్ధ కవితాధారాసుధారాశి....." అని యిట్లు (వసు. 1-1క) వసుచరిత్రగ్రంథమునందును "వనధిలంఘనకృపావర్ధితోభయకవితాకళారత్నరత్నాకరుండ" (1-5ఫ) అని హరిశ్చంద్రనలోపాఖ్యానమునందును గవి చెప్పికొనియున్నాఁడు.

IV. ఆంజనేయుఁడు కలలోఁ దనకుఁ బ్రత్యక్షమయి తన హరిశ్చంద్రనలోపాఖ్యానమును శ్రీరామచంద్రునకుఁ గృతి యిమ్మని సదుపదేశము చేసినట్లు సైతము కని చెప్పియున్నాఁడు. (హ. న. 1-10 మొ. 18-వ.)

గీ. తాదృశకవిత్వనిధిలాభధన్యుఁ జేసి, నన్ను బ్రోచినయంజనానందనునకుఁ
దగఁ కాద తదర్పాముద్రాహితోప, దేశభావం బని నుతించి కాశలమున.

(హ. న. 1-17.)

పైసందర్భమునుబట్టి రామరాజభూషణుఁడు తొలుదొల్తఁ గృష్ణదేవరాయలసభలోనుండి క్రమక్రమముగ నరసరాజు నాశ్రయించి తన్మూలమునఁ దదధీశుఁడగురామరాజు దయకుఁ బాత్రుఁడై యైహిక వైభవముల నందినట్లు, వేంకటేశ్వరు నిష్ప్రత్యవముగ నారాధించుచుఁ గ్రమక్రమముగా నాంజనేయుని సేవించి తన్మూలమునఁ దదధీశుఁడగు శ్రీరామచంద్రునికృపకుఁ బాత్రుఁడై పారలౌకికవైభవముల నందఁదలంచె నని యూహింపవలసియున్నది.

" మ. ననుఁ శ్రీరామపదారవిందభజనానందుం జగత్ప్రాణనం
దనకారుణ్యకటాక్షలబ్ధకవితాధారాసుధారాశిసం
జనితైకైకదినప్రబంధఘటికాసద్యశ్శతగ్రంథక
ల్పను సంగీతకళారహస్యనిధిఁ బిల్వం బంచి పల్కెం గృపన్" (వసు. 1-18)

పయిపద్యమునుబట్టి వసుచరిత్రకృతిప్రదానకాలమునకే రామరాజభూషణునకు రామభక్తి యతిశయించియుండెనని విశదమగుచున్నది. కావునదే ప్రథమగ్రంథ మగు నరసభూపాలీయమునయొక్క- యాశ్వాసాంతగద్యమునందు లేని "శ్రీరామచంద్రచరణారవిందనంద" అను క్రొత్తవిషయము వసుచరిత్రహరిశ్చంద్రకలాపాఖ్యానముల యాశ్వాసాంతగద్యములలోఁ జేర్పఁబడెను. అట్లు వసుచరిత్రగ్రంథాదియందు నరసభూపాలీయగ్రంథాదియందువలె వేంకటేశ్వరస్తుతులను జేయక శ్రీరామజానకులను స్తుతించియున్నాఁడు. అట్లే హరిశ్చంద్రకలాపాఖ్యాన కృతిప్రదానకాలమునకు రామభక్తి యింకను నతిశయించె నని గ్రహింప వలసియున్నది.

"సీ. సుతులఁ బెక్కండ్రఁ ... ... నొదవు నీకు." (హ. న. అవ. 14.)

పయిహరిశ్చంద్రకలాపాఖ్యానపద్యముచే రామరాజభూషణుని రామభక్త్యతిశయమును, సప్తసంతానవైభవమును వెల్లడియగుచున్నవి. సుతులను రామనామమధున్యాలను జేసి పిలిచె ననియున్నంత మాత్రమున నాశ్వకట్టివృద్ధదశలోనే సంతతిగల్గెనా? యని శంకించుట సంగతము కాబోదు. పయిపద్యముచేతనేకాక హరిశ్చంద్రకలాపాఖ్యానములోని యిష్టదేవతాస్తుతి శ్రీహనుమత్సీతాలక్ష్మణభరతశత్రుఘ్న సమేత శ్రీరామచంద్రమాత్రపరమే యయియుండుటచేతను, దుదకు సుకవిస్తుతియు రామభక్తవర్ణనారూపమునసనే వెలయుచుండుటచేతను, గ్రంథమును శ్రీరామచంద్రునకే కృతిచేసి కృతిపతివర్ణనామిషంబున రామాయణకథాసారమును గ్రంథాదిని వర్ణించియుండుటచేతను, గవియగు రామరాజభూషణుఁడు తనయవసానదశయందు రామచంద్రైకభక్తుఁడై కాలము గడపుచుండె నని విశదమగుచున్నది.

"సీ. రామభక్తునకు ... ... నభినుతింతు." (హ. న. అవ. 6.)

అని యిట్లాంజనేయుని వర్ణనమును సందర్భోచితముగా రామభక్తమాత్రుఁడు సంసారసాగరమును దాటి మాయాతీతుఁడై ముక్తికాంతాప్రసాదమునందు నసియు, సిద్ధాసనగర్భబంధమును వీడి

శీతోష్ణాదిద్వంద్వములను గణింపక తాపత్రయపీడ నందక యరిషడ్వర్గము నోర్చి ననియు ధ్వనింపఁజేసిన రామైకభక్తుఁ డగురామరాజభూషణుని సాభిప్రాయసూక్తిచాతురి యెంతయు నుతింపఁ దగియున్నది.

హరిశ్చంద్రనలోపాఖ్యానకృతికాలమునకు రామరాజభూషణుఁడు రామైకభక్తుఁ డై సదా తదారాధనతత్పరుఁ డై యుండె ననియు నవ్విషయమునే మార్కండేయుని మిషపెట్టి సూచించి యున్నాఁడనియు నీ క్రిందిహరిశ్చంద్రనలోపాఖ్యానపద్యము వ్యక్తపఱుపఁ జాలియున్నది.

"ఉ. వారిచరిత్రముల్ ... ... నిట్లనుఁ." (1-5)

2-వ ప్రకరణము.

హరిశ్చంద్రనలకథలను జోడించి హరిశ్చంద్రనలోపాఖ్యాన మను పేర నాంధ్రభాషామయ మగు నీద్వ్యర్థిప్రబంధము ప్రబంధాంకరామరాజభూషణమహాకవి రచించెను.

"అల్పాచ్ఛ్వరం పూర్వమ్" అనునియమమునుబట్టి కొందఱు 'నలహరిశ్చంద్రోపాఖ్యాన' మనునది కవిప్రయుక్తమై యుండునని తలంచుచున్నారు. అట్లయినను నీప్రబంధమున వర్ణింపఁబడిన చరిత్రములనుబట్టి నలునకంటె హరిశ్చంద్రుఁడె యభ్యర్హితుండని చెప్ప నొప్పును గాన "అభ్యర్హితం పూర్వమ్" అను నియమముచొప్పున హరిశ్చంద్రనలోపాఖ్యానమనుటయె సమంజసము. కాలమునుబట్టియు ఋగ్వేదప్రసిద్ధుఁడగుటచే హరిశ్చంద్రుఁడె పురాతనుఁ డని యెన్నఁదగియున్నది. రామరాజభూషణుఁడును "హరిశ్చంద్రనలోపాఖ్యాన" మనియే యాశ్వాసాంతగద్యములందుఁ బేర్కొనియున్నాఁడు.

"హరిశ్చంద్రో నలోరాజా పురుకుత్సః పురూరవాః,
సగరః కార్తవీర్యశ్చ షడేతే చక్రవర్తినః."

అనుదానిలో హరిశ్చంద్రుఁడే మొదట గణింపఁబడెను.

"అతఁడు విశ్రుతబలుం డై చక్రవర్తులయం దాదివినుతుఁ డై" (హ.న. 1-16)

అని కవియుఁ బయియంశము నుచ్ఛాటించియున్నాఁడు.

"మ. చను దుస్స్పర్శకళింకపంకము ... గర్గైక మదిక్."(హ. న. అవ. 1.3)
"శా. కాంతేయాగ్రజ! యింత...సంప్రాప్తసామ్రాజ్యు లై." (హ. న. 1-3.)

అను పద్యములలోని వరుసనుబట్టియు హరిశ్చంద్రనలోపాఖ్యాన మనుపేరే రామరాజభూషణకవిచే నుద్దేశింపఁబడె ననివిశదమగుచున్నది. మఱియు ననిత్య మగుపూర్వనిపాతశాస్త్రము నాధారముగాఁ జేసికొని యంతగా శంకింపఁ బనిలేదు.

ఇక్కావ్యమునఁ గవి, హరిశ్చంద్రనలకథలను జోడించిన రీతితోఁ దత్కథలసారము నిచటఁ జూపుచున్నాను.

	హరిశ్చంద్రకథ.	నలకథ.
ఆ.	1. 15. అయోధ్యానగరము నకు రాజు.	నిషధనగరమునకు రాజు.
,,	6. 14. (పురవర్ణనము) హరిశ్చం	(పురవర్ణనము) నలుఁడు. అతనితండ్రి
,,	17. ద్రుఁడు; అతనికి మంత్రి సత్యకీర్తి. తండ్రిత్రిశంకుఁడు.	వీరసేనుఁడు.
,,	18. 22. (రాజవర్ణనము.) భార్య చంద్రమతి; కుమారుఁడు లో హితుఁడు; ఆహరిశ్చంద్రుఁడు నిశ్శాత్రవముగా మహావైభవ ముతో రాజ్య మేలుచుండెను.	(రాజవర్ణనము.) ఆనలుఁడు దమయంతి యం దనురక్తుఁ డై యుండెను.
,,	23. 27. ...సత్యవాది యెవ్వఁడని సుధర్మలో నింద్రుఁడు మునుల నడుగఁగా వసిష్ఠుఁడు హరి శ్చంద్రుని జేరొక్కనిందున విశ్వామిత్రుఁడు లోకములో నసేకు లగుమహాపురుషు లుం డనీనరు నుగ్గడింప నేల యని యల్లి యారాజుచే నసత్యమా డించెద నని ప్రతిజ్ఞపట్టెను.	కుండినపురమున కధీశ్వరుఁ డయిన భీముఁడు తనకూఁతు రగుదమయంతికిఁ దగినవరుఁ డెవ్వఁడని మునుల నడుగు టయూ, నామునిపంక్తి నలుని వర్ణించి యాతఁడే యర్హుఁ డని చెప్ప దమయంతి విని నలునం దనురక్త కాఁగాఁ జంద్రుఁ డు, తాను మున్నగుచక్కనివార లసేకు లుండ, దమయంతి నలునిఁ బ్రేమింప నేల యనిమదనుఁడు నలదమయంతులపై వత్స రించి వారల కప్రియము చేయ నెంచెను.
,,	29. అపుడు వసిష్ఠుఁడు విశ్వా మిత్రుని దిరర్కరించుచు హరి శ్చంద్రుఁడు భార్యారాజ్యాది	అ ట్లెంచి దమయంతి తారుణ్యము నాధారముగాఁ జేసికొని నలునిబీడింపఁగా నాతండు చలించి లక్ష్మిని బాయుటపై న

హరిశ్చంద్రకథ.	నలకథ.
వియోగమున కయిన నోర్చును గాని యసత్యమునకోర్వకుండు నని దృఢముగాఁ జెప్పినప్పటి యాయిరువురికలహమున నద్దేవ సభ చలించెను.	నోర్వనగును గాని యీమదనతాపము నో ర్వరాదని పలుకుచు నీతాప మిట్లు స్థిరము గానే యున్నయెడల నుద్యానమున నెట్లు నిలువఁగలను. శరీరత్యాగముం జేయుదుఁ గాక యని సాహసమునకు లోనయ్యెను. నలానురక్తయగు దమయంతియు మద నార్తయయ్యె.
ఆ. 1. 32. (వసంతఋతువర్ణనము.)	(వసంతఋతువర్ణనము.)
ఆ. 2. 1-10. ,, ,,	,, ,,
,, 11. హరిశ్చంద్రుఁడు వసంతర్తు వున నొకప్పుడు యజ్ఞదీక్ష వహించియుండఁగా పశ్చా మిత్రుఁ డాతని వంచింపఁ జెంచి యమిత మగుధనమును యజ్ఞ మునకయి యిమ్మని యాచిం	
,, 12. చెను. రాజు సమర్పింపఁబోవ యజ్ఞావసరమునఁ దీసికొంగు నని చెప్పి యాముని వెడలెను.	
,, 13. నట్లు వెడలి యాతఁడు క్రూరమృగములనుసృజించిహ రిశ్చంద్రుని రాష్ట్రమును జెఱు పఁగా సేనాపతులు రాజుతో నా మృగములచర్యలు వర్ణించి చెప్పిరి.	మఱియు నాతఁడు దమయంతిని వశ పఱచుకొనుటకొఱకుఁ జిత్తరువులతో నిం డిన గొప్పసౌధములను గట్టింప జెంచెను. ఆతఁటిని వనపాలురు వచ్చియుద్యానవనము లోని ఫలపుష్పాదులను జూపి వర్ణించిరి.
,, 16. (క్రూరమృగములవర్ణనము.) అట్టి మృగముల బాధ నడంపఁ గోరి లోహితచంద్రమతీసహి తముగా రాజువేఁటకు బయలు వెడలి	(వసంతర్తువిలసితోద్యానవర్ణనము.) అది విని నలుఁడుత్సుకుఁడై యుద్యానవిహార మునకు బయలువెడలి
,, 19. (సైనికుల వర్ణనము.)	(సైనికుల వర్ణనము.)
,, 20. (అడవి వర్ణనము.)	(అడవి వర్ణనము.)
21. 30. పలువిధములగుమృగములను వేఁటాడి, వసిష్ఠునియాశ్రమము న కేఁగి యాతనికి నమస్కరింప నాతఁడు రాజున కిట్లనెను.	అచట నానావిధము లగువృక్షములను దిలకించుచు విహరించి తుద కొకక్రీడాస రోవరముదరి కేఁగి యచట నున్నయొకహం సమును బట్టుకొన నదిరాజున కిట్లనెను.

	హరిశ్చంద్రకథ.	నలకథ.
ఆ. 2, 30.	(వసిష్ఠాశ్రమవర్ణనము.)	(సరోవరవర్ణనము.)
,, 31.	(ఋషులవర్ణనము.)	(జలపక్షులవర్ణనము.)
,, 32.	(వసిష్ఠఋషివర్ణనము.)	(హంసవర్ణనము.)
,, 35.40.	"క్రూరమగునీవేటను మాని పురమునకు మరలుము. దురభిమాని యగువిశ్వామిత్రు నాశ్రమమున కెంతమాత్రమునుబోకుము" అనువసిష్ఠునివాక్యములను శిరసావహించి కృతజ్ఞతచూపు నాటవికులనంపివేసి రాజు భార్యాపుత్రమంత్రిసహితముగా నొకచోవిశ్రమించియుండెను.	"నాకుటుంబమునకు దిక్కులేదు.దీనములగుజలపక్షులను వేటాడుట శౌర్యము కాదు. నన్ను దయతో విడువుము" అనుదాని పలుకులకుఁ గరుణించి నలుఁడు విడువఁగా నది భార్యాపుత్రాగులతోఁ గూడి యానందించి కృతజ్ఞతతో నలునొద్దకు మఱలవచ్చి "నీకు దమయంతిని గూర్చెద"నని పలుకుటయు,నాతఁడుత్సుకుఁడై దాని నాదరించెను.
,, 40.47.	అట్టియెడ విశ్వామిత్రుఁడొకమాయలేడినంపఁగా నది హరిశ్చంద్రునివంచించి యాతఁడు పట్టఁబోవ దొరకక, యాతని విశ్వామిత్ర నాశ్రమమునకు లాగికొనివచ్చి యాతఁడు ప్రయోగించిన బాణమునకు లొంగక యామునిదరి కేఁగెను.	నలుఁడాహంసను బొగడి దమయంతిని గూర్చుమని బోధచేసి పంపఁగా నది దమయంతిదరి కేఁగి యామె పట్టఁబోయినను దొరకక వనాంతరమునకు లాగికొనిపోయి తుద కొకపొన్నచె ట్టెక్కిపోయెను.
,, 48.54.	రాజు విశ్వామిత్ర నాశ్రమమునకు వచ్చినంగులకుఁ జింతింప సత్యకీర్తి ఋషుల యోగ్యతను వర్ణించి యూరడింపఁగా రాజూరడిలి నిద్రించి యొకదుస్స్వప్నమును గాంచి లేచి "తనొక్కవిప్రుఁడు తలఁదన్ని రాజ్యమును లాగికొనుట" మొదలగునాస్వప్నవృత్తమును జెప్పెను.	దమయంతి వనాంతరమునకు వచ్చినందులకు విచారించుచుండ హంస "నన్నుఁబట్టలేవు. ఏల తిరిగెదవు?" అని చెప్పి, తన్ను వర్ణించుకొని "నిన్ను నలునితోఁ గూర్చెదను"అనిపల్కుటయు దమయంతి సంతసించి యట్లు కరుణింపు మని వేఁడుకొనెను.
,, 55-58.	"మహానుభావుఁడ వగునీవును భయపడ నగునాశి తప్పక విశ్వామిత్రుఁడే రాజ్యము నపహరించును." అని చంద్రమతి పల్కెను.	"త్రిలోకసుందరి వగునీకు నలప్రాప్తి విషయమున భయమేల?"అనిచెప్పి హంస నలునొద్దకుఁ బోయెను.

హరిశ్చంద్రకథ.

ఆ. 2. 62. అట విశ్వామిత్రుఁడు లేడి వల్ల సర్వము నెఱింగి తన ప్రతిజ్ఞ నుదలంచి యిద్దఱుమాతంగస్త్రీలను సృజించి వారికి గాన లాస్యములు మప్పి రాజును బీడింపఁ బంపెను.

,, 61.63. (మాతంగస్త్రీవర్ణనము).

,, 62-70. అట్లు విశ్వామిత్రప్రేరితలై యాకన్యలు హరిశ్చంద్రునొద్ద కేఁగి యాతనిఁదమ గానలాస్యముల మెప్పింప నాతఁడు కొన్నాళ్ళు సంగుటయు, నిరాకరించి వారుచత్రమును వేఁడిరి.

,, 73-79. ''రాజచిహ్నములను గోరనునాశివేఱొకటి గోరుఁడు' అని రాజు పల్కుటయు వారు తమ్మును బరిగ్రహింపు మని రాజుపయిం బడఁగా,నతఁడువారిని దండించెను. విశ్వామిత్రుఁడదివిని కోపావేశముతో నొక వేత్రమును ధరించి యనేకములు తోడరాఁగా వచ్చి రాజుం గాంచెను.

,, 80-87 కాంచి రాజు నమస్కరించి నను మన్నింపక తలఁదన్ని లేడిని బీడించుట, మాతంగకన్యలను శిక్షించుట మున్నగునాతనిచర్య లుగ్గడింప రాజు రక్షింపు మని ప్రార్థించుటయు, నాతఁడు''నాకూఁతులగు మాతంగకన్యలనువరింపుము.నీకు నరకభీతి లేకుండ స్వర్గము నిచ్చెదను;అట్లయిన నిన్ను మన్నించెదను''అని పలుకఁగా రాజు నిశ్చేష్టుఁడయ్యెను.

నలకథ.

నలుఁడాహంసమువల్ల సర్వము నెఱింగి యనురాగముతో నుండ దమయంతియు నలానురక్తయై గానలాస్యాదివినోదములుజ్జగించి విరహార్తయై యుండెను.

(దమయంతీవిరహవర్ణనము.)

అట్టి దమయంతిచేఁ బ్రేరితలై చెలులామె యవస్థను భీమునికిఁ దెల్పుటయు, నాతఁడు వారికిఁ గానుక లొసఁగి స్వయంవరము చాటింప ననేకులు రాజులు తరుండినపురి కేఁగుదెంచిరి.

అట్లు వచ్చువారిం గని పురజనులు ''దమయంతిని గోరుట కెవ్వరు రాకుందురు?''అని పల్కిరి. భీముఁడావచ్చినవారికి సదుపాయములు చేసి యాదరించెను. ఆ సమయమున నారదునికలన నావృత్తాంతమును విని యింద్రుఁడు మోహావేశముతో నగ్నియమవరుణులు తోడరా బయలుదేఱి వచ్చి తమవలెనే వచ్చుచున్న నలుని గాంచెను.

కాంచి యాతఁడు నమస్కరింప దీవించి తమ్ముఁదెలిపి''దమయంతీప్రాప్తికై మాకు దూత్యము చేయుము. భీమరాజు నంతఃపురమునఁ బ్రవేశించు నిన్నెవరును గుర్తెఱుఁగకుండఁ జేసెదను'' అని యింద్రుఁడు పలుకఁగా రాజు నిశ్చేష్టుఁడయ్యెను.

హరిశ్చంద్రకథ.

ఆ. 2. 8-103. అపుడు "గాలియు నెండ
యుఁ జొరరాని నాయాశ్ర
మము నెట్లు నిర్భయముగాఁ
జొచ్చితివిగి ని న్నేమననగునుఁ?
ఎంతచేసినను నామాటవినినచో
నిన్నుఁగాచెదను. సశరీరస్వర్గ
సుఖ మనుభవింపుము" అని
మునిపలుకఁగా "నీమాహాత్మ్య
మెక్కడఁ? నేనెక్కడఁ? క్షమిం
పుము. రాజ్యమునైన విడిచె
దను గాని కులభ్రష్టుఁడను గాఁ
జాలను. ఏకపత్నివ్రతమును
విడువఁజాలను" అని రాజు
బదులుపలుకుటయుఁ దన ప్ర
తిన నెఱవేఱె నని సంతసించి
యట్లె రాజ్యము నిచ్చివేయు
మనెను. అందుల కులికి రాజు
వెనుకముందు కాఁగా "నీవు
సత్యవంతుఁడవుగదా! ఇట్లు
వెనుదీయనగునా?" యని
యుద్ఘాటించెను.

,, 104-114. అపుడు చంద్రమతి రాజు
తో "ఏల సంకోచించెదవు?
బ్రహ్మతలఁపు దప్పునా? నీ
యోగ్యతను దేవతలు మెత్తురు.
రాజ్యమును దానము చేయు
ము." అని పలుకఁగా హరి
శ్చంద్రుఁడట్లిచ్చివేయుటకు
సన్నద్ధుఁడయ్యెను. ఆపు డా
కాశమును దేవతి లావరించిరి.
ఆకాశవాణి హరిశ్చంద్రుని
వర్ణించి స్తుతించెను. హరిశ్చం
ద్రుఁడు దేవభూదేవమాన్యము
లను దప్పించి యెల్లపృథివిని
దానము చేయఁగా దేవదుందు

నలకథ.

తుదకు రాజు వారియాజ్ఞ చొప్పునను,
నాయింద్రునిమాయమూలమున భీముని
కన్యాంతఃపురమునకుఁ బోవఁగా "గాలి
యు నెండయుఁ జొరరాని యిచ్చటికెట్లు
వచ్చితివిగి? నీ వెవ్వఁడవుగి?" అని దమ
యంతి యడుగుటయు "నే నొకరాజును;
దేవదూతను; ఇంద్రాగ్ని యమవరుణులలో
నొక్కరిని వరించి సశరీరస్వర్గసుఖము నను
భవింపుము" అని నలుఁడు పలుకఁగా
"నే నెక్కడఁ? ఇంద్రాదు లెక్కడఁ?
వారిసేవకురాలను. లభింపనిచోఁ బ్రా ణ
త్యాగము చేసెదను గాని నలునిఁ దక్క
నన్యుల వరింపను" అని యామె బదులు
చెప్పెను. అపుడు రాజు మైమఱచి నే నే
నలుండ ననుటయు, నామె తెరచాటున
నిలిచి ప్రసంగింపఁగా నలుఁ డొడలు
తెలిసి దేవకార్యవిధ్వంసమునకు వగచి
ఖిన్నుఁడై వెనుకముం దగుచు దమయంతి
యెన్నివిధములఁ బ్రార్థించినను మన్నింప
కుండెను.

అప్పుడు తొల్లిటిహంస వచ్చి నలుని
బ్రబోధించి "ఏల సంకోచించెదవు?
బ్రహ్మతలంపు తప్పునా? నీమనళ్ళుద్ధికి దేవ
తలు మెత్తురు. స్వయంవరసభలో దమ
యంతి నిన్ను వరింపఁగలదు. పొమ్ము" అని
పలుకఁగా నలుఁడు లజ్జతో వెడలిపోయి
దమయంతీమనోనిశ్చయము నింద్రాదులకుఁ
దెల్పెను. అది విని దమయంతి నలు నెట్లు
వరించునో చూతమని నలుగురు దేవతలును
నలురూపముతోడనే స్వయంవరసభకు
విచ్చేసిరి. సరస్వతివచ్చి స్వయంవరాగతుల
నెల్లవర్ణించి పంచనళిని మిక్కిలిప్రౌఢముగా
వర్ణించెను. దమయంతి మొదటఁ బోల్చు
కొనలేక దేవతలను బ్రార్థించి బుద్ధివైశద్య

హరిశ్చంద్రకథ.	నలకథ.
భులు మొరసెను. పువ్వులవాన గురిసెను.	మునంది సరస్వతీవాక్యములను విమర్శింపఁ గల్గి నలు నేర్చికొని వరింప దేవదుందుభులు మొరసె. పువ్వులవాన గురిసెను.
ఆ. 2. 110-111. ఆకాశవాణి హరిశ్చంద్రుని స్తుతించుట.	(స్వయంవరాగతరాజులను బంచవరిని వాణి వర్ణించుట.)
,, 3. 3-8. పిమ్మట దేవతలు మున్నగువారు వారిస్థానములకుఁ బోయిరి. విశ్వామిత్రుఁడు రాజును స్తుతించి వెడలిపోయెను. హరిశ్చంద్రుఁడింటికి వెడలెను. పిదప విశ్వామిత్రుఁడు తన ప్రతిజ్ఞ నెఱవేర్చుటకై చింతించి హరిశ్చంద్రుని రాజ్యమపహరించి వెనుక నాతఁడిచ్చెద నన్న యజ్ఞదక్షిణ నడిగి పీడింప నెంచెను.	నలదమయంతుల వివాహకాలమున నింద్రాదులు నలునకు నిచ్ఛావశమున స్వసాక్షాత్కారాదికము లగువరము లొసంగి వెడలిపోవుచుండఁ,గలి యెదురుపడి దమయంతీ స్వయంవరవృత్తాంతము వారివల్ల విని మత్సరించి నలుఁ బీడింప నెంచి ధర్మాత్ముఁడగు నాతనియం దావేశించుటకు సందు లేక వేచియుండి యొక్కనాఁ డాతఁడు పాద ప్రక్షాళనము చేసికొనక సంధ్యోపాసనము చేయుతఱి సందుచేసికొని యాతనియం దావేశించెను. ద్యూతప్రియుఁడగు నలుని పాచికలందు ద్వాపరు నావేశింపఁజేసెను.
,, 9-13. అ ట్లెంచి రాజ్యము లాగికొని యాతని నడవికిఁ బొమ్మన నారా జట్లు పోనుద్యోగించుటయు, జనులు దీనులై నిరోధింపఁ జంద్రమతి బోధచేసి వారల మరలించి తానును రాజును వెంబడించెను.	కలిప్రేరణమున జూదమునకు వచ్చిన పుష్కరునితోఁ జూదమాడి నలుఁడు రాజ్యమెల్ల నాతనికోడి యాతఁడు పొమ్మనఁగా నడవికిఁ బోనుద్యోగించుటయుఁ బ్రజలు నిరోధింప వారికి బోధచేసి నలుఁడు ప్రయాణమయ్యెను. దమయంతియుఁ దన సంతానమును జనకునింటి కంపి నలుని వెంబడించెను.
,, 18-37. హరిశ్చంద్రుఁడు భార్యపడు శ్రమకుదుఃఖించుచుఁ గొడుకు నాఁకలి కోర్వఁజాలక ఖిన్నుఁడగుచునుండ విశ్వామిత్రుఁడు ప్రత్యక్ష మై యాగదక్షిణ నిమ్మని పీడించుటయు, నాతఁడొక నెలలోపున నిచ్చివేసెద ననిచెప్పఁగా నతఁడ్రక్కుఁ డను తనశిష్యుని హవాలా చేసి తన ప్రతిజ్ఞావిధమును వాని కెఱిం	నలుఁడు దమయంతిపడుశ్రమకు దుఃఖించుచు నాఁకలికోర్వఁజాలక తనయెదుట నెగురుచున్న పక్షులపైఁ గట్టుబట్టను విసరఁగా నవి "మేము నీరాజ్యము నపహరించిన పాచికలము" అనిచెప్పుచు నాబట్టతోఁబాఱిపోవుటయు,దమయంతి రాజైశ్వర్యమును జూచి తన పైఁటకొన చించియిచ్చి "మనము కుండినపురమునకుఁ బోవుదము రమ్ము" అని బోధింపఁగా "నేను స్త్రీధనమును దిని జీవింతునాఁ" యని చెప్పుచు

హరిశ్చంద్రకథ.	నలకథ.
గించి మనదేశమున ముష్టినెత్త నీయవలదని చెప్పుచుండ రాజు "నే నాచులుతనిపని చేయను. మీరు వేఱుగఁ జెప్పనేల?" అని పలికి యడవియందే సంచ రించుచుఁ జంద్రమతి పదుశ్ర మకు దుఃఖించుచు నుండెను.	నడవియందే సంచరించుచు దమయంతి పదుశ్రమలకు మిగుల దుఃఖించుచు నుండెను.
ఆ. 3. 34-36. (వనదేవతాదివర్ణనము. వృక్షదోహదవర్ణనము.)	(వనదేవతాది వర్ణనము. వృక్షదోహ దాదివర్ణనము.)
,, 37-45. అప్పుడు నక్షత్రకుఁడు దప్పి చేయుచున్న దనుటచే రాజు నీటిని వెదకుచుండ విశ్వా మిత్రకల్పితుఁ డగునంతఘా తుఁడనురాక్షసుఁడు మునివేష మున నెదురుపడి తప్పుదారిఁ జూప నట్లేఁగి చేతాళుఁడున్న వటమునుదరిసి యట నక్షత్ర కునితో నందఱు నీరు త్రాగి రాత్రిపడినందునఁ జంద్రమ త్యాదులు నిద్రించిరి. అత్తఱి చేతాళుఁడు పైఁబడ రాజు వానిని వధించెను. మునిమాయ చే గాలివాన వారినిబీడించెను.	అపుడు రాజు దమయంతిని బుట్టినిం టికిఁబొమ్మని తుద కామె ప్రార్థనము చొప్పున నామెను వీడకయుండ నంగీక రించి కలిప్రేరణమునఁ దప్పుదారులఁ జరించి తాళివనమును జేరి నీరుత్రాగి వి శ్ర మించియుండ రాత్రిపడినందున దమ యింతి నిద్రించెను.
,, 41-48. 'సూర్యాస్తమయము, గాలి, వాన, పరిశ్రాంత చంద్రమతి' అను వాని వర్ణనములు.	'సూర్యాస్తమయము, చీఁకటి, చంద్రో దయము, వెన్నెల, పరిశ్రాంతదమయంతి' మున్నగువాని వర్ణనములు.
,, 49. (చంద్రాస్తమయము.)	అట్లు నిద్రించుచున్న దమయంతి వస్త్రము నుత్తరీయమునకై చించికొని యామెనువిడిచి కలిప్రేరణమున నలుఁడు వనాంతరమున కేఁగెను.
,, 50-57. పిమ్మట విశ్వామిత్రుని మాయావశమున నొకదవాగ్ని యెదురుపడఁగాఁ జంద్రమతి దుఃఖించి తాను ముందుగనేఁగి యందుఁ బ్రవేశింప నది చల్లా	(సూర్యోదయము) పిమ్మట దమయంతి మేల్కాంచి నలుఁడు లేమికి దుఃఖించి నలువైపులందిరుగుచు నొకసర్పముచే మ్రిం గఁబడుచు మొఱవెట్టి, నొకబోయవాఁడు వచ్చి కాపాడి యామెనుమోహించితత్పా

హరిశ్చంద్రకథ.	నలకథ.
రుటయుఁ జంద్రమతి మరలి భర్తృసన్నిధిం జేరెను.	తివ్రత్యమహిమచే దగ్గుఁడయ్యెను. తద నంతరమున నామె యాయటవిం బోవుచు నొక బుషిపాటీకం గాంచెను.
ఆ.3. 58. 63. అత్తఱి విశ్వామిత్రప్రేరణ మున నక్షత్రకుఁడు చంద్రమతికిదురోభధలుచేసియు నామె చిత్తమునుగదల్పలేకయామెను మెచ్చుకొనుచుండ జంద్రమతీప్రభృతులు కాశికిఁ బోవు మార్గస్థులవెంటఁబడి గంగాతీరముంజేరి శ్రమపడియున్నం దున నచట విశ్రమించిరి.	అట్లుగపడినబుషులు నలుని సాహసమును ధిక్కరించి, దమయంతి నూరార్చి యామెకు నలప్రాప్తిరూపభావిశుభవార్త నెఱిఁగించి యంతర్ధాన మగుటయు, నామె సుబాహుపురికిఁబోవుచున్న శుచిమున్నగు మార్గస్థులవెంటఁ బడి వారితో నొక సెల యేటియొడ్డున బసచేసి రాత్రిపడినందున నట విశ్రమించెను.
64. (గంగావదీవర్ణనము.)	(సెలయేటివర్ణనము.)
ఆ. 4. 1-21. సూర్యోదయాస్తమయములు, సంధ్యాకాలము, చక్రవాకములు, పద్మముకుళినము, చీఁకటి, నక్షత్రములు, చంద్రకాంతి మున్నగువాని వర్ణనములు.	సూర్యోదయాస్తమయములు, సంధ్య, చక్రవాకములు, పద్మముకుళినము, చీఁకటి, నక్షత్రములు, చంద్రకాంతి మున్నగువాని వర్ణనములు.
,, 22-23. అట్లు గంగాతీరమున విశ్రమించి నిద్రించుచున్న హరిశ్చంద్రాదులపైఁ జల్లనిగాలులు వీచి వారిశ్రమ నపనయించెను.	అట్లా సెలయేటియొడ్డున విశ్రమించి నిద్రించుచున్నవారినందఱను నొక మదపు టేనుఁగులగుంపు వచ్చి పీడించెను.
,, 24-33. వేగుఁజుక్క, కోడికూఁత, దీపములు, పద్మవికాసము, కుముదనిమీలనము, లోకముల యానందము, ఉదయించుచున్నసూర్యచంద్రబింబములు, సూర్యకాంతులు మున్నగువాని వర్ణనము.	వేగుఁజుక్క, కోడికూఁత, దీపములు, పద్మవికాసము, కుముదనిమీలనము, లోకములయానందము, ఉదయించుచున్న రవిచంద్రబింబములు, సూర్యకాంతులు మున్నగువాని వర్ణనము.
,, 8 -39. హరిశ్చంద్రాదులట్లు సుఖనిద్ర చేసి సూర్యోదయమగుడుఁ గాశీపురముఁ జేరిరి. రాజు విశ్వేశ్వరాలయముఁ గాంచి యాదేవుని స్తుతించి	ఆట్టి యుపద్రవమునుండి యెట్టులో తప్పి దమయంతి సుబాహుపురముం జేరి రాచనగరింగాంచి దానివైభవమునువర్ణించి యచ్చెరు వందుచుండునంతలో, దీనుఁడై యడవిలోఁ దిరుగునలుఁడు స్మరణకు

హరిశ్చంద్రకథ.	నలకథ.
యుండునంతలో నక్షత్రకుఁడు పీడించుటయు, జంద్రమతి తన్నమ్మి ఋణవిముక్తి నొందుమని రాజునకు బోధచేయుట చే నాతఁడు మిగుల వగలం బొగుల సాగెను.	వచ్చినందున నామె మిగుల వగలం బొగుల సాగెను.
ఆ. 4. 35 (కాశీపురవర్ణనము.)	(సుబాహుపురవర్ణనము.)
,, 40-42. ఆరీతిని బరిపరివిధముల దుఃఖించి గత్యంతము లేనందున నెట్టకేల కల్లె చేయుట కంగీకరించి హరిశ్చంద్రుఁడుచంద్రమతి నమ్మఁ జూపఁగాఁ, బుర పురంధ్రీ లామెం గాంచి చంచలలక్ష్మివలె నున్న యామె నమ్మనగునా యనుచు నామెను వర్ణించిరి.	ఆరీతిని బరిపరివిధములనుఃఖించి యామె రాజభవనద్వారమును దటీయునంతఁ బుర పురంధ్రు లామెంజూచి "ఈమె సార్వభౌముని భార్య కానోపును. చంచల యగు లక్ష్మిని నమ్మనగునాఁ" యని పల్కుచు నామెను వర్ణించిరి.
,, 42-54 ఆకేశనఖపర్యంతము చంద్రమతి వర్ణనము.	ఆకేశనఖపర్యంతము దమయంతి వర్ణనము.
,, 54-65 ఆసమయమున విశ్వామిత్ర ప్రేరితుఁడయి కలిపురుషుఁడు కాలకాశికనామ బ్రాహ్మణవేషమునవచ్చి "భార్యనమ్మకానగునాఁ వ్యవసాయముచేసికొనరాదాఁ?" అని చెప్పి మరలించుటయు నా హరిశ్చంద్రుఁడందుల కంగీకరింపక "మహారాజ నగునేను వ్యవసాయము చేయుదునా?" అని బదులుచెప్పి గత్యంతరము లేక కరుణించి సాయపడు మని ప్రార్థింప నావిప్రుఁడు ధనరాశినిచ్చి చంద్రమతిని గొనిపోవనుద్యమించెను. అప్పుడు లోహితుఁడు దుఃఖింపఁగా నావు తోడిదే పెయ్యయునని తగవు	ఆసమయమున రాజమాత మేడమీఁదినుండి దమయంతినిఁజూచి తీసికొనిరమ్మని యొకదాదినంప నదివచ్చి "ఈదుఃఖము పోవు నుపాయము చేసికొనరాదాఁ? ఏల దుఃఖించెదవుఁ? ఈసుబాహుని తల్లిని సేవింపుము". అని బోధనచేయఁగా, నామె "మహారాజపత్ని నగునేను దాస్యము చేయుదునాఁ?" అని పలికి గత్యంతరములేక తుదకుఁ గరుణించి సాయపడుమని దాదిని వేఁడుకొనుటయు, నాదాదియామెకుఁదగి నట్లు సైరంధ్రిగా నుండ బోధచేసి రాజమాతదరికిఁ దీసికొనిపోయెను. రాజమాతయు నామె నాదరించి తనకూఁతున కప్పగింప దమయంతి యారాజమాత మెచ్చునట్లుగ సంచరించుచుండెను.

పెట్టి వానినిఁగూడఁ దీసికొని పోయెను. చంద్రమతి యూఁగాలకాశికునింట నాతనిభార్య కలహకంఠిక మెచ్చునట్లుఁ బనులు చేయుచుండెను.

ఆ.4.66-73. అట హరిశ్చంద్రుఁడాధనమును నక్షత్రకునకర్పింప నాతఁడు "నాకేతనమందినదిగాని నాగురువుగారిసొమ్ము నిచ్చివేయుము" అనిపల్కెను. అందులకు రాజు చలించియూఁజేయునది లేక తన్ను నమ్మికొమ్మనుటయు, నాతఁడు రాజును బాధించి విశ్వామిత్రప్రేరణమున మాలనిరూపమున నున్న వీరబాహునియొద్దకుంగొనిపోయి వాని కమఁజూపఁగా రాజు దుఃఖితుఁడై యా మాలనిం గాంచెను.

" 78. (వీరబాహుని వర్ణనము.)

వీరబాహుఁడు రాజుం గాంచి "నీవెవ్వఁడవు? నన్ను సరిగా సేవించెదవా? బలసిన ధనము నిచ్చెదను." అని పలుకఁగా, రాజు సత్యమునకులోఁబడి యందుల కంగీకరించుటయు నామాలఁడు నక్షత్రకునకుఁ గోరినంతధన మిచ్చి యా రాజుం గొని తోడ్కొనిపోయెను.

ఆ.5.1-10. నక్షత్రకుఁడాసొమ్ముఁ బట్టుకొని పోయి విశ్వామిత్రునకు సమర్పించెను. హరిశ్చంద్రుఁడును దేవతాప్రసాదమున నాఁకలిదప్పులులేనివాఁడైయా

అట నలుఁడరణ్యమునఁ బోవుచు దవాగ్నిలోఁబడియున్నకర్కోటకునిం గాపాడి పైకిఁదీయఁగా, నాసర్ప మాతనినిగఱచి విరూపిని జేసెను. అందులకు రాజు సంభ్రమింపఁగా "నీవుబయలుపడకుండుట కిట్లు నేసితిని. నీరూపమువలసినపు డీవస్త్రమును ధరింపుము!" అని యొక బట్టనిచ్చి "ఈదరినున్నబుతుపర్ణుని సేవించి నీయశ్వహృదయము వాని కుపదేశించి వానియశ్వహృదయమును నీవు సంపాదింపుము. నీకు మేలయ్యెడు." అని చెప్పి పోయెను. నలుఁడును సంతసించి బుతుపర్ణునొద్దకేఁగి

(బుతుపర్ణుని వర్ణనము.)

బుతుపర్ణుఁడును నలునిం జూచి "నీవెవ్వఁడవు? నన్ను సేవించెదవా? నీయక్కఱ తీర్చెదను." అని పలుకఁగా రాజు "నే నశ్వహృదయము నెఱుఁగుదును. పాకవిద్యలోఁ గుశలుఁడను. నిన్ను సేవించెదను." అని పలుకుటయు బుతుపర్ణుఁడు సంతసించి యాతని నాదరించెను.

నలుఁడు బాహుకుఁడను పేరితో బుతుపర్ణుని సేవించుచు నాతనిదయచే నాఁకలిబాధయు నడుగఁ దనసేవకు మెచ్చి యాతఁడశ్వాధిపత్యము నొసంగిన, నశ్వములను వశపఱుచు కొనుచు, నశ్వ

మాలని సేవించుచు నట్టిసేవకు
మెచ్చి యాతఁడు శ్మశానాధి
పత్యము నీయఁగా భూతప్రేత
పిశాచములను వశపఱుచుకొని,
శవములపన్నులు రాఁబట్టుచుఁ
బ్రేతభూమియందు నివసించి
ప్రియావియోగమునకు దుఃఖించుచుండెను.

ఆ. 5-6. (శ్మశానవర్ణనము.)

,, 11-13. అపుడు విశ్వామిత్రుఁడా చంద్రమతీ హరిశ్చంద్రుల నింకను బీడింప నెంచి కౌల కాశికునిఁ బ్రేరింప నాతఁడు హోమ మారంభించి లోహితు నిసమిధలకై యడవికి వెళ్లుమని పీడించుటయుఁ దల్లి చంద్రమతి దుఃఖించి రక్ష కట్టి యనుప విప్రబాలకులు తోడరా నాబాలుఁ డరణ్యమున కేఁగెను.

,, 15 (చంద్రమతి దుఃఖము)

,, 18. (అటవీవర్ణనము)

,, 11-24. ఏఁగి యట భీతుఁడై యాకులను దర్భలను వెదకుచుండ విశ్వామిత్రప్రేరితుఁడై తక్షకుఁ డా బాలకుని గఱవఁగా నాతఁడు మూర్ఛిల్లుటయుఁ దోడిబాలురు పోయి కౌలకాశికునితో నావృత్తాంతమును జెప్పుచున్నపుడు విని చంద్రమతి మూర్ఛిలి తెలిసి పలువిధములఁ దుఃఖించి యడవికిఁ బోనుజ్ఞయిమ్మని యావిప్రుని వేఁడెను. కాని యాతఁడునిర్దయుఁడై యామెను నిరాకరించి

శాలయందుండి ప్రియావియోగమునకు దుఃఖించుచు నుండెను.

అపుడు భీముఁడు తనకూఁతురు నల్లుఁడు పడిన కష్టములను విని దుఃఖించి వారి నన్వేషింప సుదేవుఁ డనువాని నంపఁగా నాతఁడు తిరిగి తిరిగి సుబాహుపురి కేఁగి పౌరోహితులతో రాజాంతఃపురమున్ బ్రవేశించి యచట దమయంతిం గాంచి తన్నెఱింగింప నామె తనయవస్థ నాతనికిఁ దెలుపుచుండ విని రాజమాత మిక్కిలి దుఃఖించి తా నామెకుఁ బినతల్లి యగుట నెఱింగించి తగుసాయ మిచ్చి కొన్నఁ లతో నంపుటయు నామె బయలువెడలి యెదుటఁ గుండినపురమును గాంచెను.

(రాజమాత దుఃఖము.)

(కుండినపురవర్ణనము)

కొంచి జనకునిల్లుచేరి యావస్తార్థము తోడనే యుండి వసరుచుండ భీముఁడు కూఁతుదుర్దశనుగాంచి పర్ణాదుఁడనువిప్రుని నలు నన్వేషింపఁ బంచి "భార్యనునట్టడవిలో విడిచిన యవాచ్యుఁడు" అనువాక్యమున కుత్తరమొసఁగినవానిం గని రమ్మన నాతఁడు పోయి యయోధ్యలో నశ్వశాలయందు విరూపియై యున్న బాహుకుఁ గాంచి భీముఁ డుపదేశించిన రీతిని బలికి యాతఁడు దుఃఖముతో నిచ్చిన "రాజ్యభ్రష్టుఁడై మతిచెడి యుండువాని నిట్లు పీడించుట కులకాంతకుఁ గీర్తికర మగునా?" అనుప్రత్యుత్తరమును విని యచటు

రించి యింటిపనులెల్లం దీర్చినం
గాని పోరాదని పలుక నామె
దుఃఖము నడంచికొని యట్లే
చేసి యాతని యనుమతంబున
నరణ్యమున కేగుచో ననూ
రుని సారథ్యవశమున సూర్య
రథ మస్తాచలశిఖరము నధిరో
హింప సూర్యుఁ డస్తమించు
టయు నంధకారబంధుర మగు
నాయరణ్యమున సర్పదష్టుఁ
డగు లోహితుం గాంచి దుఃఖించి వానియందే తనహృదయమును నిల్పియుండి దుఃఖించెను.

వాసి భీమున కెఱిఁగించుటయు దమయంతి మూర్ఛిల్లి తెలిసి దుఃఖించుచుఁ దను మును వెదకితెచ్చిన సుదేవునిరావించి నలుని దరికేఁగవలయు ననివేఁడికొనెను. ఆతండు దుల కియ్యకొని యయోధ్యకేఁగి దమయంతీ ద్వితీయస్వయంవర మచిరకాలమున నగు నని బుతుపర్ణునకుఁ దెలుపఁగా నాతఁ డాసుదేవుఁడు చెప్పినకాలము దాఁటకుండఁ గుండినపురిం జేరఁదలంచి బాహుకుని సారథిఁగాఁ జేసికొని రథాధిరూఢుఁ డై పోవుచు నరణ్యమున రథవేగవశమున నుత్తరీయ మెగిరిపోవుతఱి నాబాహుకుఁడు రథవేగమును వర్ణించుటంజేసి మత్సరించి తనయక్షహృదయజ్ఞు తంజూపుచు నొక తాండ్రచెట్టుపర్ణంబుల సంఖ్యచెప్పఁగా బాహుకుఁడచ్చెరువొంది యాతనికిఁ దనయశ్వహృదయము నిచ్చెద నని వాగ్దానముచేసి యాతనివలన నాయక్ష హృదయము నుపదేశమందెను.

(తాండ్రచెట్టు వర్ణనము.)

అట్లుపదేశమందిన యాయక్షవిద్యామహిమచేఁ గలి యాతని విడిచిపోవఁగా నలుఁ డచిరకాలమున బుతుపర్ణుని గుండినపుర మును జేర్చుటయు నారథఘోషము నలుని దిగాఁ దలఁచి దమయంతి తనయుక్తినెఱి వేతినందులకుప్పొంగుచు మేడమీదనుండి నలేతరులనుజూచి విఫలమనోరథయై దుఃఖించుచుండ నాబుతుపర్ణుఁడు భీముఁ డిచ్చినవిడిదిలోదిగి రాజులెవ్వరును నావఱకు రాకుండుటకుఁజింతించుచుండె. దమయంతియు నాబుతుపర్ణుని సారథి యెవ్వరో యనుసందేహము వాపికొనుటకై యాతనితో వచ్చినవారిని శోధింపఁ దలంచెను.

అట్లు తలంచి కేశిని యనుదానితోఁ దనపుత్రుని బెట్టి పంప నాతఁడు వానిని

ఆ.5.30-32. (అంధకారవర్ణనము)
,, 33-39. అట్లు దుఃఖించి యామె యెట్టకేలకు ధైర్యము నూని యాబాలుని స్నానవాటికనుం జేర్చి దుఃఖించుచుండ నచటఁ గాపైయొకమంచెపైఁగూర్చుండి యావఱకెవ్వరును రానందులకువిచారించుచుండి యారాజు రోదనమునువిని యెవ్వరువచ్చిరో యని వెదకఁ దలఁచెను.
,, 40-55. అట్లుతలంచి యాచోటికేఁగి పన్ను చెల్లింపుమని పీడింపఁగా నామె యాబాలునిఁ జూపి యాతని కగ్నిదానము చేయు మని ప్రార్థించుటలో నాతఁ డాపిల్లని దనపుత్రునిఁగా గుర్తె

హరిశ్చంద్రకథ.	నలకథ.
ఱేగియు నాకారగోపనముచేసి	గుర్తెఱింగియు నాకారగోపనము చేసికొని
కొని యామె మెడలోనున్న	దాని నటనుండి పొమ్మనఁగా నదియాతఁడు
మంగళసూత్రముఁ బన్ను	వంటచేయునపు డప్రయత్న సిద్ధము లై
్రిందనిమ్ననుటయు, నామె	సాక్షాత్కరించి యున్న యగ్నిజలములఁ
యాతఁడు తనభర్తయే యని	జూచి పోయి దమయంతికిఁ దెలుపఁగా
గ్రహించి యాతని తొంటి	నామె యాతఁడు తనభర్తయే యని
వైభవమును వర్ణించి యిప్పటి	గ్రహించి తనతండ్రిమూలమున నాతని
దురవస్థకు దుఃఖింపసాగెను.	రావించి యాతనితొంటివైభవమునువర్ణించి
	యప్పటిదురవస్థకు దుఃఖింపసాగెను.

ఆ. 5. 51. (హరిశ్చంద్రుని తొంటి వైభవము.)

(నలుని తొంటివైభవము.)

హరిశ్చంద్రుఁ డట్లు దుఃఖించు	నలుఁ డట్లు దుఃఖించు దమయంతి
చంద్రమతి నూరార్చి "పలు	నూరార్చి "పలుదేశము లొంటరిగఁ దిరిగిన
దేశములు నాతోఁ దిరిగిన పర	నిన్నెట్లు నమ్మి గ్రహింపనగునే?" అని
మోపకారిణివగునిన్ను నమ్మివేసి	దుఃఖముతోఁ బలుకఁగా నామె పాతివ్ర
నేనెట్లు నీయెదుట నిలుచువాఁ	త్యము నెఱిఁగినవాయుదేవుఁ డచట నిలిచి
డనుఁ?" అని దుఃఖముతోఁబలు	"నీ వట్లనఁజనునా? నీభార్య పాతివ్రత్య
కఁగాఁ జంద్రమతి "మహాను	మునకు భూమ్యాగులు సాక్షు లయియు
భావా! అట్లనఁదగునా? నీ	న్నవి" అని పలుకుటయు నలుఁ డామెను
సచ్చరిత్రమునకు భూమ్యా	గూడి కరోకటకుఁ డిచ్చిన వస్త్రమును
దులు సాక్షులై యున్నవి."	ధరించి తనతొంటిరూపము నంది తన్ను
అని పల్కుచు వనరుచుండ	సేవకునిఁ జేసినందులకుఁ బరితపించుచున్న
నామెతోఁ గలిసి లోహితు	ఋతుపర్ణుని దేర్చి యాతని కశ్వహృద
నిపై కన్నీటిధారలు పాఱుచు	యమునుపదేశించి పంపివేసెను, వెండియు
ట్లాతఁడును మొఱవెట్టి తుదకు	నతఁడు తన కుటుంబమును భీమునొద్దనుంచి
ధైర్యమునూని సదుపదేశముచేసి	పుష్కరునిపాలికింబోయి దమయంతినొడ్డి
పన్ననకై సొమ్ము లెమ్మనఁగా	జూదమాడి వానియధీనములోనున్న తన
నామె యందులకై యూరి	రాజ్యమును గెలిచికొనెను.
లోనికేఁగుటయు, విశ్వామిత్ర	
కల్పితుఁ డగుచోరుఁ డొకఁ	
డాయూరిరాజపుత్రుని జంపి	
నగలం దోచికొని తెచ్చి కప	
టముచేసి యామెకిచ్చెను. ఆ	
కారణమున వామె యా	
వస్తువులతో రాజభటులకు	

హరిశ్చంద్రకథ.

దొరకి రాజదండనకర్హాయె వీర
బాహున కప్పగింపఁబడెను.

ఆ. 5. 61-70. వీరబాహుఁడును నా
మెను వధ్యశఠకుఁ డగు హరి
శ్చంద్రునొద్దకుఁ బంపఁగా
నాతఁడు ధైర్యముతోఁ బశ్వా
మిత్రుఁ డాపఁ జూచినను
నాఁగకయామెతలనఱికొటకై
కత్తిని దీసియుండ దేవతా
గణముతో నీశ్వరుఁడు ప్రత్య
క్షమై "ఓరాజా! నీ నీతికిని
నీభార్యపాతివ్రత్యము నకును
మెచ్చితిని" అని పలుకుచు
లోహితుని గాశిరాజపుత్రుని
బ్రతికించి పరసేవావైలక్ష్య
ము పోఁబలుకుటయునాతఁడు
పుత్రుని గలిసియాపరమేశ్వరుని
స్తుతించి విశ్వామిత్ర దత్తరా
జ్యమెట్టకేలకుగ్రహించి రాజ
పూజితుఁ డై బంధుజనరక్ష
కుఁ డై రాజ్యమును బాలిం
చుచు ధరాపురంధ్రితోఁ జం
ద్రమతిని సుఖింపఁజేసెను.

నలకథ.

ఆవెనుకఁ గానుకలతో భీమరాజుచే
నంపఁబడిన తనకుటుంబము నాదరించి
నలుఁడు శత్రుల నణంచుచు దానధర్మము
లం జేయుచునుండి దమయంతితో నొక
యజ్ఞముచేయఁగా, నింద్రుఁడు దేవతాగణ
ముతోఁ సాక్షాత్కరించి "ఓరాజా! నీ
నీతికిని భార్యపాతివ్రత్యమునకును మెచ్చి
తిని" అని పల్కుచు వరముల నొసంగి
వారికిఁ బరసేవావైలక్ష్యము పోఁబలు
కుటయు నాతఁడు భార్యతోఁ గూడి
యామహాత్ముని స్తుతించి యింద్రదత్త
రాజ్యపాలనావైభవము నంది రాజ
పూజితుఁ డై బంధుజనరక్షకుఁ డై రాజ్య
మును బాలించుచు ధరాపురంధ్రితో దమ
యంతిని సుఖింపఁజేసెను.

ఆ. 5. 66. (వివస్తుతి.) (ఇంద్రస్తుతి.)

పయిరీతిగ జోడింపఁబడిన హరిశ్చంద్రనలకథలు కవిచే నే గ్రంథ
మునుండి సంగ్రహింపఁబడినవో యనువిషయము విచారింపవలసియు
న్నది. నలకథ మహాభారతమునఁ గలదు. హరిశ్చంద్రకథ ఋగ్వేదము
నందును. మార్కండేయపురాణమునందును, భాగవతమునందును, దేవీ
భాగవతమునందును నగపడుచున్నది.

భారతమునన్న నలకథలో "నలుఁడు స్వయంవరమున దమ
యంతిని బరిణయ మయి మహావైభవముతో రాజ్యము నేలుచుండె"
అను కథాభాగమాత్రమే శ్రీహర్షకవిచే స్వీకరింపఁబడి నైషధ
కావ్యమున వర్ణింపఁబడెను. నలుఁడయుత్తరకథయం దాతఁడు పడినకష్ట

ములుమాత్ర మున్నవి గాని యాతనికి ఘనతను సంపాదించువిషయము లెవ్వియు లేవు. మఱియుఁ బూర్వకథతోడనే "అంగవంతో ముఖాదర్శిరా విప్రకీర్ణా యథాయథమ్, ఏకార్థ ముపనీయంతే యత్ర నిర్వహణం హి తత్" అనులక్షణము గల నిర్వహణసంధి ముగిసి కావ్యోపసంహారా వస్థ సంభవించుటఁజేసి యుత్తరకథారంభము వేఱొకకావ్యము నాఁ భమువలె నుండు సని కావలయు శ్రీహర్షమహాకవి నలుని యుత్తర కథను వర్ణింపలేదు. అట్టి శ్రీహర్షుని సంస్కృతనైషధకావ్యమునకే శృంగారనైషధకావ్య మాంధ్రీకరణ మైయున్నది. సంస్కృతాంధ్రభారతములును, సంస్కృతాంధ్రనైషధములును రామరాజభూషణునకుఁ బూర్వములే యయిసను హరిశ్చంద్రనలోపాఖ్యానమునందలి నలకథ చాలవఱకు సంస్కృతభారతమునను సంస్కృతనైషధమును మాత్రమే యాదరించినట్లున్నదిగాని వాని యాంధ్రీకరణముల నాదరించినట్లగ పడదు. కొన్నియలంతిస్థలములందు నర్థవ్యయసంఘటనయోగ్యత మొదలగు కొన్నికారణములచే నట్టి సంస్కృతగ్రంథములలోని కథాభాగములు సైతము రామరాజభూషణునిచే మార్పఁబడినవి.

హరిశ్చంద్రకథ లనేకగ్రంథములం దనేకరీతుల నున్నవి. వానిలో నెల్ల మొదటిది ఋగ్వేదభాగ మగునైతరేయబ్రాహ్మణస్థకథయే యనఁ దగును. అట్లయినను నాహరిశ్చంద్రునికథ సత్యవ్రతోపస్తుతియోగ్యముగ మార్కండేయపురాణమున సవరింపఁబడినది. అట్లు సవరించుటలో నం దైతరేయబ్రాహ్మణస్థకథాసారమును మాత్రము సూచించి యీ కథను వర్ణింపక వేఱొకకథను గల్పించియున్నాఁడు. అట్టి మార్కండేయ పురాణకథయే దేవీభాగవతమున సవరింపఁబడినది. అట్లు సవరింపఁబడు టలో మార్కండేయపురాణమున వర్ణింపని యైతరేయ బ్రాహ్మణకథసయి తము వర్ణింపఁబడెను. ఆకథయే మార్కండేయపురాణమునుండి గ్రహించినకథకుఁ బీఠిక యగునట్లు సందర్భపఱుపఁబడెను. ఈదేవీభాగవతకథయే యాంధ్రప్రబంధవర్ణితకథకు మూలమనఁదగినంత సంబంధము గల్గియున్నది.

రామరాజభూషణుని హరిశ్చంద్రనలోపాఖ్యానమేకాక మల్లారెడ్డి షట్చక్రవర్తిచరిత్రమును, గౌరనమంత్రి హరిశ్చంద్రద్విపదయును, శంకర కవి హరిశ్చంద్రోపాఖ్యానమును, కంచివీరశరభకవి హరిశ్చంద్రోపాఖ్యాన

మును నాంధ్రభాషలో హరిశ్చంద్రకథను వర్ణించిన ప్రాచీనప్రబంధము లగపడుచున్నవి. దేవీభాగవతస్థితహరిశ్చంద్రకథయే కొంతవఱకు మార్పఁ బడి వీనియందు వెలయుచున్నది. కొన్ని పేరులును మార్పఁబడినవి. 11-వ శతాబ్దమువాఁ డగునార్యశ్రేమేంద్రునిచే రచిత మగుచండకౌశిక నాటకమందుసయిత మీమార్పు లగపడవు. ఆనాటకము కేవలము మార్కండేయపురాణము ననుసరించియే రచింపఁబడె నని చెప్పవచ్చును. మారనకవి మార్కండేయపురాణకథను సరిగాఁ దెనిఁగించెను గాన నందును నిట్టికల్పనము లగపడవు. కావున నాంధ్రకవులు చేసినమార్పులు గలకథకు మూలగ్రంథ మేదో! లేక, యాంధ్రకవులలో నొక్క రట్టి మార్పులను జేసియున్నయెడల వారిలో నెవ్వరు మొదటివారో యను విషయము నిర్ణయించుకొనవలసియున్నది. సామాన్యముగా వీ రెల్ల నొక్కశతాబ్దములోనివారే యయియున్న ట్లగపడుచుండుటచే, వీరి గ్రంథముల పౌర్వాపర్యము నిర్ణయించుట యశక్య మని చెప్పవచ్చును. దేవీభాగవతమున లేని కొన్నికల్పనములును, బేరులమార్పులును మున్నగునవి వీసియన్నిటియందును జూలవఱకుఁ దుల్యము లేనైయుండు టచే నట్టిమార్పులు కల యేదోయొకగ్రంథము దేవీభాగవతమునకును వీనికిని నడుమనుండి యుండవలె ననికాని, లేదా యా యాంధ్రప్రబంధ కర్తలలోనే యొక రామార్పులను జేసియుండఁ దద్గ్రంథ మితరుల కెల్ల మూలమయి యుండియుండవలె ననికాని చెప్పకతప్పదు.

> "చెలఁగి ఋగ్వేదప్రసిద్ధుఁ డై జగతి, వెలయు హరిశ్చంద్ర విభుపుణ్యచరితఁ
> గవితాచమత్కృతిఁ గాంచి హర్షించి, కవు లందఱును శిరఃకంపంబు సేయఁ
> బచరించి వీనుల పండువుగాక, రచియింతు....."

అని యిట్లు ఋగ్వేదప్రసిద్ధహరిశ్చంద్రకథను దాను జమత్కారముగాఁ గల్పించి వర్ణించెద ననిగౌరనమంత్రి చెప్పికొనియుండుటచేతను, నాతనికావ్యము ద్విపదకావ్య మగుటచేతను గొందఱు చరిత్రకారులు గౌరన కృష్ణదేవరాయల కాలమునకును గ్రిందటివాఁడే యనియభిప్రాయ పడుచుండుటచేతను, నీగ్రంథమే తక్కిన యాంధ్రప్రబంధములందలి హరిశ్చంద్రకథలకు మూల మని కొంద అభిప్రాయపడుచున్నారు.

గౌరన వర్ణించినకథలోని కొన్ని విషయములు రామరాజభూషణుని హరిశ్చంద్రనలోపాఖ్యానమునందును, మల్లారెడ్డి • షట్చక్రవర్తి

చరిత్రలోని హరిశ్చంద్రకథయందును నగపడకుండుటచే నవియే మొదటి వని గ్రహించుట యుక్తము. అందును హరిశ్చంద్రనలోపాఖ్యానమున శ్లేషప్రతిబంధముచేఁ గొన్నికల్పనములు విడువఁబడిన వనుకొంద మన్నను నేకార్థియగుమల్లారెడ్డి గ్రంథమునం దట్లులేకుండుటకుఁ గారణ ముండదు గదా! మఱియు ఋగ్వేదప్రసిద్ధ హరిశ్చంద్రకథయందు గౌరన చేసిన మార్పు లనేకములు పురాణములయందే యుండుటచే నాతఁడు పురాణములలోని కథలను సవరించెద నన్నచోఁ గొంతవఱకు సత్యముగా నుండును గాని ఋగ్వేదప్రసిద్ధ హరిశ్చంద్రకథను మార్చి చెప్పె ననుట సత్యమైయుండఁజాలదు. హరిశ్చంద్రద్విపద వ్రాసిన గౌరనమంత్రి 1600 ప్రాంతమునం దుండెడివాఁ డని బ్రౌనువారవా రభిప్రాయపడియున్నారు. గౌరనమంత్రి కృష్ణదేవరాయలకును బూర్వుఁ డనుటకుఁ దగినప్రమాణము లగపడవు. గౌరనహరిశ్చంద్రోపాఖ్యానాదిని జెప్పినమాధవనృపాలుఁడు (గౌరనపెదతండ్రి) ఈమాధవనృపాలునియొద్ద మంత్రి యని గౌరన చెప్పియున్నాఁడు (చూ.గౌ. హ. ద్వి. పూ. 40పు.) కవులచరిత్ర ద్వితీయ ముద్రణమున శ్రీవీరేశలింగముపంతులవారు వ్రాసినరీతిని 1427-వ సంవత్సరమున నున్న రేచర్లమాధవనృపాలుఁడే యనుటకుఁ దగినయాధార మగపడదు. రామరాజభూషణుఁడే యీకథను గల్పింపఁగా నయ్యది శ్లేషనిర్బంధమున నంతరసవంతముగా నుండనందున గౌరన ప్రతిబంధ శూన్య మగుపాటవంటిద్విపదతో మిక్కిలిమనోహరముగా వర్ణించెననుట విరుద్ధము కానేరదు. మఱియు నాంధ్రప్రబంధములం దగపడుచున్న పయిమార్పులు కొన్నిరసౌచిత్యపోషణోపయోగులు గాక యనావశ్యకము లయి కేవలము నర్థాంతరానుసంధానానుకూల్యమునకై కల్పింపఁబడిన ట్లగపడుచున్నవి.

"అట్లర్థాంతరఘటనానుకూల్యమునకై కల్పింపఁబడినవే యని తోఁచినవానిని గొన్నింటిని మల్లారెడ్డి విడిచిపెట్టియుండవచ్చును. అట్లు విడువఁబడినవానిలోఁ గొన్ని సందర్భయోగ్యములుగా వర్ణించుటకు వీలు పడియుండుటచే వానిలోఁ గొన్నిటిని గౌరన తనగ్రంథమునఁ జేర్చి యుండవచ్చును. అట్లే మఱికొన్ని నూతనకల్పనములసయిత మాతఁ డొచి త్యానుసారముగాఁ గల్పించియుండవచ్చును" అని యిట్లు మఱికొంద అభిప్రాయపడుచున్నారు.

వీరు చెప్పినరీతినే కొన్నికథపట్టి లగపడుచున్నను రామరాజభూషణుఁడు హరిశ్చంద్రనలోపాఖ్యానమున వర్ణించినట్టియుఁ, బురాణములందు లేనట్టియు బేతాళవృత్తాంతము మున్నగు కొన్నిభాగము లర్థాంతరమందును నప్రసిద్ధమగు వర్ణనములను గల్పించుకొనవలసిన యావశ్యకతను గూర్చుచుండుటచే (చూ. హ. న. 3, 37-43) నట్టి కల్పనము లంతకుముందే యుండియుండునని యంగీకరించుట యుచితము. ఇప్పటికట్టి మూలగ్రంథము వేఱొకటి యగపడనందున నట్టిది గౌరనగ్రంథమే యని నేను దలంచెదను. మఱియును శ్లేషార్థఘటనకై యప్రసిద్ధార్థములను గల్పించెననుటకన్ననవి యావశ్యకముఁ బ్రసిద్ధములైయున్నవనియుఁ, గవితన సామర్థ్యవిశేషమున నట్లద్భుతముగా సందర్భపఱిచెననియు నంగీకరించుటయే రామరాజభూషణుని కవితాపాటవమునకుఁ దగియుండునని నాయభిప్రాయము.

పైవిషయమున మ-రా-రా-శ్రీ పూండ్ల రామకృష్ణయ్యపంతులు గారు తామురచించిన హరిశ్చంద్రనలోపాఖ్యానపీఠికయం దిట్లు వ్రాసియున్నారు. "రామరాజభూషణకవి శంకరకవికృత మగు హరిశ్చంద్రోపాఖ్యానమును, శ్రీనాథకవివిరచిత మగుశృంగారనైషధమును ముందిడుకొని యీశ్లేషకావ్యమును వ్రాసియున్నాఁడు" అను నీవ్రాత సరిగా నున్నట్లగపడదు. శ్రీనాథుని తెలుఁగునైషధమునను మూలమగు శ్రీహర్షుని సంస్కృతనైషధము రామరాజభూషణునిచే నాదరింపఁ బడినదిగాని శ్రీనాథుని యాంధ్రీకరణ మాదరింపఁబడలేదు. శ్రీనాథుఁడు విడుచుకొనినట్టియు, సంస్కృతనైషధమున నున్నట్టియుఁ గొన్నిమార్గములు రామరాజభూషణునిచేఁ జూపఁబడినవి. మఱియు శ్రీనాథుఁడు విడుచుకొనినకొన్ని యద్భుతమార్గములు రామరాజభూషణునిచే వసుచరిత్రమున సంగ్రహింపఁబడినవి. (చూ. నారచించిన వసుచరిత్ర విమర్శనము.) పై కారణములచే రామరాజభూషణుఁడు శ్రీహర్షుని సంస్కృతనైషధమును జదివినవాఁడని స్పష్టపడుచున్నది. కావున నీగ్రంథమునం దున్న నైషధకల్పనములు సంస్కృతనైషధమూలకములే యనుట సరిగాని శ్రీపూండ్ల రామకృష్ణయ్యపంతులుగారు వ్రాసినట్లు శ్రీనాథకవి రచిత శృంగారనైషధమూలకము లనుట సరిగా దని గ్రహింపనగును. అయినను నలకథలో "నలుఁడు దమయంతిని వివాహ మయి సుఖ

ముండె" అనునంతవఱకుఁ గలకథ మాత్రమే నైషధకావ్యస్థమగుట చేతను, భారతస్థమగునలకథయెల్ల హరిశ్చంద్రనలోపాఖ్యానముననుండుట చేతను దానిలోని నలకథను గని నైషధమును ముందిడుకొని వ్రాసె నని వ్రాయుట బొత్తిగా నసంగతముగ నుండును.

అట్లే శంకరుని హరిశ్చంద్రోపాఖ్యానము దీనికి మూల మను టయు సరికాదు. గౌరనరచననెల్లను నిర్వహించుచు నతోధికకల్పనను రచించిన శంకరునిరచన గౌరనకుఁ దర్వాతిదే యని స్పష్టపడుచున్నది. శంకరకవికృతగ్రంథమంతయు గౌరనగ్రంథము ననుసరించియు, దానిని సవరించియు వెలయుచున్న దనుటకు సందేహము లేదు. కాఁగా గౌరన గ్రంథమున లేనిశంకరకవికృత నూతనకల్పనము లెవ్వియు నిం దగపడవు. కాన గౌరనగ్రంథమును మూలముగాఁ జేసికొని వ్రాసినశంకరకవిగ్రం థము దీనికి మూల మనుటకంటె గౌరనగ్రంథమే దీనికిని మూల మనుట యుచితము.

"చ. తుదురు మెఱుంగునిబ్బరపుగుబ్బలపై నయనాంబుపూరముల్
చెదరఁగ నేల మోడ్చెదవు చెల్వ! దురంతవిషాదవేదనా
విదళితమానసాబ్జ వయి వేమఱు నాయువు శాశ్వతంబె సం
పదలు స్థిరంబులే విధివిపాకము దాఁటఁ దరంబె యేరికిన్?"

(హ. న. 5. 54.) (శంకర. హరి. 5. 87.)

ఈపద్య మున్నసందర్భమున హరిశ్చంద్రనలోపాఖ్యానమున నొక నాల్గు పద్యములు సుగమార్థకము లై యుండుటచే వాని వ్యాఖ్యాన మనావశ్యక మని తలంచి చిత్రకవి యనంతకవి "పై నాల్గుపద్యములును సుగమములు" అని వ్రాసియున్నాఁడు. ఇట్లు ముద్రితగ్రంథమునందేకాక నేను జూచినతాళపత్రగ్రంథములందెల్ల వ్రాయఁబడియున్నది. పయి పద్యమును విడిచినయెడల నచట వ్యాఖ్యానము లేనివి మూఁడుపద్య ములుమాత్రమే యగును. చిత్రకవి యనంతకవి రామరాజభూషణునికిఁ దరువాత మిక్కి-లి సమీపకాలములోనివాఁ డగుటచే నీపద్య మిగ్రం థమునందు రామరాజభూషణునిచే నిలువఁబడినదే యని యంగీకరింపక తప్పదు. ఇఁక శంకరకవి హరిశ్చంద్రోపాఖ్యానమునందు సయిత మీ పద్యమును దీసివేసినయెడల నీపద్యమునకుఁ దరువాత నున్న "అనినఁ జంద్రమతి యిట్లనియె" (5. 83) అను గద్యము మున్నగునవి సందర్భింప నేరవు గాన నందును నీపద్యము ప్రామాదికముగఁ బ్రక్షిప్త మయ్యె

ననుటకు వలనుపడదు. పైకారణములచే నం దొకగ్రంథకర్త వేరొకకవి గ్రంథమునుండి యాపద్యమును గ్రహించె నని కాని యిటీవలివా రెవ్వ రేని యట్లు దృఢముగాఁ జొనిపి రనికాని యంగీకరింపక తప్పదు.

ఇఁక నాపద్యముయొక్క యదుకుబడినిబట్టి యదీ యే గ్రంథమున మిక్కిలి సరిగా నదుకుకొనియున్నదో విచారింపవలసియున్నది. వీడ్చుచున్న యామె చంద్రమతి యని తెలిసినపిదప హరిశ్చంద్రుఁ డీపద్యార్థమును బల్కినట్లు రామరాజభూషణుఁడు సందర్భపఱిచియున్నాఁడు.వీడ్చుచున్న యామె చంద్రమతి యని తెలియకమునుపు హరిశ్చంద్రుఁ డట్లామెతోఁ బలికె నని శంకగకవి సందర్భపఱిచియున్నాఁడు. కావున హరిశ్చంద్రుని వంటి మహాపురుషుఁ డామె తనభార్య యని గ్రహింపనపుడు—

"కుదురు మెఱుంగునిబ్బరపుగుబ్బలపై నయనాంబుపూరముల్
చెదరఁగ..."

అని యిట్లామెతోఁ బల్కె నని చెప్పుట యనుచితము గాన నీ పద్యము రామరాజభూషణుని గ్రంథమునుండియే శంకరకవిగాని వే ఱొకరుగాని సంగ్రహించియుండఁదగు నని తోఁచుచున్నది. మఱియు—

"మ. అకటా! చేరఁడు నేలకుం దగఁడె సప్తాంభోధివేష్టిభవ
త్సకలద్వీపకలాపభూపమకుటాంచత్పద్మరాగోజ్జ్వల
ప్రకటానర్ఘనిర్ఘతిక్రమణకుంభత్వాదుఁ డైనట్టిరా
జకుమారుం డని యేడ్చెఁ గన్నులఁగవ న్నశ్రుల్ గాల్వ లై పారఁగాన్.
(శంకర. హరి. 5. 86.)

అనుదానివెనుక నున్నపయినుదాహరించిన "కుదురు మెఱుంగు" అనుపద్యమునందు "ఆయువు శాశ్వతంబె" అనువాక్యమునకుఁ (శంకరుని గ్రంథమునందు) బ్రసక్తి యగపడదు "సప్తద్వీపముల నేలురాజు కొడుకునను దహనస్థలమునైతము లేకపోవలయునా?" అని యేడ్చినపుడు సంపదలు స్థిరములు గావనియు, విధివిపాకము దాఁటరాని దనియు మాత్రమె చెప్పుటకుఁ బ్రసక్తి యుండును. రామరాజభూషణుని గ్రంథమునం చన్ననో చంద్రమతి హరిశ్చంద్రుని గుఱుతించి యాతనిదీనదశను, బుత్రమృతిని, దనదురవస్థను నుగ్గడించి (చూ. హ. న. 5. 51-52) యేడ్చి నని చెప్పినవెనుక నీపద్యము వెలయుచున్నది. ఇందు "...ఆ యువు శాశ్వతంబె సంపదలు స్థిరంబుఁ జే విధివిపాకము చాఁటఁ దరంబె

యేరికిఁ” అనువాక్యముల కన్నిటికిఁ బ్రస్తి యగపడుచున్నది. అట్లే నలకథాపక్షమునందును దన్నుగుఱుతించి తనదురవస్థకయి యేడ్చుచున్న దమయంతినిఁజూచి యామె యీవఱి కొంటరిగ నితరులతోఁ గలసి విజన ప్రదేశములలో సంచరించిన దనుకారణమున నామెను బరిగ్రహించుట నింద్య మని తలఁచుచున్నవాఁడు గావున “ఆయుర్భాగ్యము లశాశ్వతములు; విధివిపాకము దుర్లంఘ్యము; వీమిచేయ నగును?; అట్టి యనిత్య వస్తువులకై యకృత్యము చేయరాదు గదా! ఏకాకినివై సంచరించిన నిన్నెట్లు పరిగ్రహింప నగును? కావున నీవీజన్మమున విధివశమున వచ్చిన యీకష్టములకు దుఃఖింపఁబనిలేదు.” అని యిట్లు నలుఁడాశ్వాసించె ననిచెప్పుట మిక్కిలి సందర్భపడియున్నదనుటకు సందేహము లేదుగదా! ఇంతియకాక వివాదస్థమగు “కుదురుమెఱుంగు” అను పద్యముయొక్కభావమే కల వేఱొకపద్యముసయితము శంకరకవిగ్రంథములో నీసందర్భమునసే కొన్నిపద్యములతర్వాత వెలయుచున్నది.

“చ. సరసిజనేత్ర! జీనితము సత్యముగాదు శరీరధారికిఁ
మరణము నిశ్చయంబు పలుమాఱు కుమారునిఁ జూచి యేడ్చినఁ
మరలునె వీనిప్రాణములు మంగళసూత్రసువర్ణ మిచ్చి నీ
కరసుతునిం దహింపు మగువా! యన మూర్ఛిలి శోకమగ్నవై.”

(శంకర. హరి. పం. 96.)

దీనినిఁబట్టి చూడఁగా “కుదురుమెఱుంగు” అను పద్యము రామరాజభూషణుని గ్రంథములోనిదే యనియు, శంకరకవిగాని యితరులు గాని యద్దానిని శంకరకవి హరిశ్చంద్రోపాఖ్యానమున నదికియుండవచ్చు ననియు నూహింపఁ దగియున్నది.

మ-రా-రా-శ్రీ, రా. బ. కందుకూరి వీరేశలింగముపంతులవారు మనయాంధ్రకవులు వర్ణించిన హరిశ్చంద్రకథ మార్కండేయపురాణము నుండి గ్రహింపఁబడిన దని యాంధ్రకవుల చరిత్రము మొదటిముద్రణమున వ్రాయఁగా మ-రా-రా-శ్రీ వూండ్ల రామకృష్ణయ్యపంతులవారామాటనునిరసించి యాంధ్రకవుల హరిశ్చంద్రకథకు మూలము స్కాందపురాణముగాని మార్కండేయపురాణము కాదని వ్రాసియున్నారు.

“స్కాందపురాణమునుండి పూర్వహరిశ్చంద్రకథకు మూలమగు సంస్కృతభాగమునంతయు బెంగుళూరుపట్టణమునందు 1882-వ

సంవత్సరము మార్చి 27-వ తేదీన ముద్రింపఁబడియున్నది. శంకరకవి విరచితమగు తెలుఁగుకావ్యములో నగపడుచున్న కథయంతయు నం దగపడుచున్నది. మార్కండేయపురాణమునందలి హరిశ్చంద్రకథయు నందలిపేరులును సాంతముగాఁ జదివిన స్కాందమునందలి హరిశ్చంద్ర కథంబోలి జనానురంజక మయియుండలేదు గాన మనదేశమున వాడఁ బడు హరిశ్చంద్రకథ శ్రీవీరేశలింగముగారు ప్రకటించినరీతిని మార్కం డేయపురాణాంతర్గతము కాదని స్కాందపురాణాంతర్గత మనియు నొక్క వక్కాణించుచున్నారము" అని యిట్లు హరిశ్చంద్రనలోపాఖ్యానపీఠిక యందు వ్రాసిరి.

పైవాక్యములలో "తేదీన" అనుచో నున్నయవధారణార్థకా కారము వారు చూచినగ్రంథములోఁ దేదీసంఖ్య వ్రాయఁబడలే దనియు, భోగటాచేసి వారు వ్రాసి రనియు సూచించుచున్నది. అందు లకు సరిగా నిపు డొక నిర్మూలహరిశ్చంద్రోపాఖ్యానము సంస్కృతభా షామయ మగపడుచున్నది. అం దది యేతేదీని ముద్రింపఁబడినదో, యే ముద్రాలయమున ముద్రిత మయినదో వ్రాయఁబడలే దని వేఱ చెప్ప నేల? దానికి ముఖపత్ర మే లేదు; కాని పంతులవారు చెప్పినట్లు దాని యందు మనయాంధ్రకవులు వర్ణించిన హరిశ్చంద్రకథయెల్ల వెలయు చున్నది. గ్రంథమునుబట్టి సయిత మది యేపురాణమునుండి తీసి వ్రాయఁబడినదియుఁ దెలియుట కాధారములు లేవు. బ్రహ్మనారదసంవాద మనిమాత్రము దానివల్లఁ దెలియవచ్చుచున్నది. దానికాల మిది యని తెలియకున్నందున నద్దానిని మూలముగా గ్రహించుట సరికా దని తోఁచుచున్నది. రామకృష్టయ్యపంతులవారు చిత్తగించినగ్రంథమదియే యైయుండు నేమో యనుసందేహము పొడమచున్నది. నిజముగా వీరు స్కాందపురాణభాగమునే చిత్తగించియున్నయెడల నక్కథ యాపురా ణమునం దేఖండములోనిదో, నేసందర్భమున నే యధ్యాయమున నున్నదో వ్రాయఁజాలకుందురా ? కావున వీరు చిత్తగించినది నిజముగ స్కాందపురాణభాగముకాదని తోఁచుచున్నది. ఈవఱకు నాకు లభిం చిన స్కాందపురాణభాగములయందు హరిశ్చంద్రకథ యగపడనందున నం దాకథ యున్న దనికాని, లే దనికాని, యీరీతిగా నున్న దనికాని చెప్పఁజాలను. ఒకప్పు డట్లు స్కాందమున నున్నపు డదియే రామరాజ

భూషణుని గ్రంథమునకు మూల మనక శంకరకవి గ్రంథము మూల మనుట కేమియాధార మున్నదో తెలియకున్నది. మఱియు నిట్టి యీ దుర్బల మగువిమర్శనమును జూచి మ-రా-శ్రీ, కందుకూరి వీరేశలింగము పంతులవారు సయితము తమయాంధ్రకవులచరిత్రము ద్వితీయముద్రణ మునఁ దమతొంటి యభిప్రాయమును మార్చుకొనుట మిక్కిలి వింతగా నున్నది. మ-రా-శ్రీ, పూండ్ల రామకృష్ణయ్యపంతులవారు స్కాందపురాణభాగ మనుకొనిరని వెనుక నుదాహరించిన బ్రహ్మనారదసంవాద రూప మగు గీర్వాణభాషామయ నిర్మూలహరిశ్చంద్రోపాఖ్యానమునుం డియే సంగ్రహించి వీరును గౌరనకవిచరిత్రమునఁ గొన్నిశ్లోకములను వ్రాసిరనుట సాహసముకాదు. వీరు నిజముగా స్కాందపురాణము నుండియే యెత్తి వ్రాసినయెడల నాయాశ్లోకములదిగువ నవి యేఖండము లోని యే యధ్యాయములోనివో స్పష్టముగా వ్రాయక "స్కాందము" అని మాత్రము వ్రాసియుందురా? *

ఈవఱకు నాకు లభించినపురాణములలో మార్కండేయపురాణ దేవీభాగవతములలోనికథయే మనయాంధ్రకవులు చెప్పిన హరిశ్చంద్ర కథకు సంబంధించియున్నది. కావున నవియే దీనికి మూల మని నేను దలంచుచున్నాఁడను. అందును మార్కండేయపురాణస్థహరిశ్చంద్రకథా గ్రంథమే సవరింపఁబడి దేవీభాగవతమున వ్రాయఁబడినది. కావున దేవీభాగవతము దీనికి మూల మైనపుడు దానికి మూల మగు మార్కండేయపురాణము దీనికి మూల మనుట విరుద్ధము కానేరదు. కావున శ్రీ వీరేశలింగముపంతులవారాంధ్రకవులచరిత్రము ప్రథమముద్రణమున వ్రాసినవ్రాతయే సరియయిన దని చెప్పవలసియున్నది. ఇచట మార్కండేయస్థ కథాభాగమే సవరింపఁబడి దేవీభాగవతమున నెత్తివ్రాయఁబడిన దని విశదపడుటకై యొక్కసందర్భములోని చిన్నభాగములను రెండిటి నుండియుఁ దీసి చూపుచున్నాను.

"దేవరాజాననుజ్ఞాత స్సన్వమినా శ్వపచేన వై,
అగత్వా నిష్కృతిం తస్య నారోక్ష్యేఽహం సురాలయమ్.

---

* శ్రీవీరేశలింగముపంతులవా రొకవేళ స్కాందపురాణభాగమును జిత్తగించి రేమో యని శంకించుకొని వారిపేర రెండుజాబులు వ్రాసికొంటినిగాని వా రందులకు జవాబును బ్రసాదింపరైరి. నామొదటియుత్తరమునకు జవాబుగా వారికవులచరిత్ర పూర్వభాగమును (ద్వితీయముద్రణము) నాకు దయతోఁ బంపిరి.

ధర్మ ఉవాచ:—

త్వ వైవంభావినం క్లేశ మవగ మ్యాత్మ మాయయా,
ఆత్మా శ్వపాకతాం నీతో దర్శితం తచ్చ చాపలమ్.

ఇంద్ర ఉవాచ:—

"ప్రార్థ్యతే య త్పరం స్థానం సమస్తై ర్మనుజై ర్భువి,
త దారోహ హరిశ్చంద్ర స్థానం పుణ్యకృతాం నృణామ్."
(మార్క్. 8. 56-68.)

హరిశ్చంద్ర ఉవాచ:—

"దేవరాజాననుజ్ఞాత స్స్వామినా శ్వపచేన వా,
అకృత్వా నిష్కృతిం తస్య నారోక్ష్యేఽహం సురాలయమ్."

ధర్మ ఉవాచ:—

"త వైవంభావినం క్లేశ మవగమ్యాత్మ మాయయా,
ఆత్మా శ్వపాకతాం నీతో దర్శితం తచ్చ పక్కణమ్."

ఇంద్ర ఉవాచ:—

"ప్రార్థ్యతే య త్పరం స్థానం సమస్తైర్మనుజై ర్భువి
త దారోహ హరిశ్చంద్ర స్థానం పుణ్యకృతాం నృణామ్."
(దేవీభా. స్క్. 7. అ. 27.)

గ్రంథవిస్తరభీతిచే నుదాహరింప నైతినిగాని రెండుగ్రంథముల కును నీసందర్భమున శ్లోకసామ్య మిరీతిగనే సామాన్యముగా నంత టను వెలయుచున్నది. ఇట్టి గ్రంథసామ్య మాగ్రంథముల యేకకర్తృ కత్వమునుగాని పరస్పర సంబంధమునుగాని సాధింపఁజాలియుండదును గదా. *

---

* "మద్వ్యయం భద్వ్యయం చైవ బ్రత్రయం వచతుష్టయమ్,
అనాపలింగకూస్కాని పురాణాని పృథక్పృథక్.
అష్టాదశపురాణాని కృత్వా సత్యవతీసుతః,
భారతాఖ్యాన మతులం చక్రే తదుపబృంహితమ్." (స్కాం. మానస. అ. 1.)

(మద్వ్యయము = మాత్స్యమార్కండేయములు, భద్వ్యయము=భవిష్యభాగవత ములు, బ్రత్రయము = బ్రహ్మాండ, బ్రాహ్మ, బ్రహ్మకైవర్తములు, వచతుష్టయము = వామన, వాయవ్య, వైష్ణవ, వారాహములు, అనాపలింగకూస్కములు = అగ్ని, నారద, పద్మ, లింగ, గరుడ, కూర్మ, స్కాందములు.)

3-వ ప్రకరణము.

శ్రుతిసిద్ధము లగుకథలను మూలముగాఁ జేసికొని యొక్కొక్క ప్పుడు దానియం దావశ్యకము లగుకొన్నిమార్పులను జేసియుఁ గొన్ని యెడల నూతనము లగుకథలను గల్పించియు నేదో యొకనీతిని బోధిం చుట పురాణములకు స్వభావము. ఏదో యొకకథను శ్రుతిపురాణముల నుండి గ్రహించి తత్కథానాయకునికి లోపము లేకుండఁగను, నందును ముఖ్యముగా రసమునకును నౌచిత్యమునకును భంగము లేకుండఁగను, శ్రుతిపురాణస్థకథలను మార్చియు నూతనకల్పనములను జేర్చియు వర్ణిం చుట కావ్యములకు స్వభావము..

పురాణములయందు సత్యవ్రతస్థాపనమును బ్రధానముగాఁ జేసి కొని హరిశ్చంద్రకథ వర్ణింపఁబడినది. కావునఁ బౌరాణికులచేఁ దదుప యోగకరము లగుమార్పులే శ్రుతిప్రసిద్ధకథయందుఁ జేయఁబడెను. ప్రబంధములందు హరిశ్చంద్రుఁడు నాయకుఁడుగను వీరరసము ప్రధాన రసముగను వర్ణింపఁబడెను. కావున వానియందుఁ దదుపయోగకరము లగుమార్పులు శ్రుతిప్రసిద్ధకథలలోఁ జేయఁబడినవి. అట్లే పురా ణములయందు నలకథ పాతివ్రత్యమును బ్రధానముగాఁ జేసికొని వర్ణింపఁ బడినది. ప్రబంధములయందు నలుఁడు నాయకుఁడుగను శృంగారము ప్రధానరసముగను వర్ణన చేయఁబడెను. కావున వానివానియందుఁ దత్త దనుకూలము లగుమార్పులు చేయఁబడినవి.

"ప్రఖ్యాతోత్పాద్యమిశ్రత్వభేదా త్తత్త్రివిధం మతమ్"
ఇ-హాసనిబంధనం ప్రఖ్యాతమ్, కవికల్పిత ముత్పాద్యం,
సంకరాయత్తం మిశ్రంచేతి" (ప్రతాపరుద్రీయము. నాటకప్రకరణము.)

పయి మూఁడువిధములలో మిశ్రకావ్యమే ప్రాచీనాంధ్రకవులచేఁ దఱచుగ నాదరింపఁబడినది. రామరాజభూషణుఁడే యీవిషయమున నిట్లు వ్రాసియున్నాఁడు.

"ఉ. కేవలకల్పనాకథలు కృత్రిమరత్నము లాద్యసత్కథల్
నావిరిపుట్టురత్నము లవారితసత్కవికల్పనావిధూ
పావహపూర్వవృత్తములు సానలఁ దీఱినజాతిరత్నముల్
గావున నిట్టిమిశ్రకథగా నొనరింపుము నేర్పు పెంపునన్." (వసు. 1, 91.)

"యత్ స్యా దనుచితం వస్తు నాయకస్య రసస్య వా,
విరుద్ధం త త్పరిత్యాజ్య మన్యథా వా ప్రకల్పయేత్."(సాహిత్యదర్పణము.)

అనుసూక్తిచొప్పునఁ గవులు చేయుమార్పులు రసపోషణమునకుఁ గాని యనౌచితినిరాసమునకుఁ గాని యౌచిత్యసంపాదనమునకుఁగాని చేసిన వై యుండవలయును. అట్లయినను హరిశ్చంద్రనలోపాఖ్యానము ద్వ్యర్థికావ్య మగుటచే నిం దర్థాంతరసంఘటనమునకు సయితము కొన్ని యెడలఁ గవి కొన్నియలంతిమార్పులను జేయవలసివచ్చెను.

"ప్రఖ్యాతవంశో రాజర్షి ర్ధీరోదాత్తః ప్రతాపవాన్,
ఏక ఏవ భవే దంగీ శృంగారో వీర ఏవ వా.
అంగ మన్యే రసా స్సర్వే." (సాహిత్యదర్పణము.)

అనుసూక్తులచొప్పున నొకపట్టమున హరిశ్చంద్రుఁడును, బహుతరమున నలుఁడును నిందు నాయకులుగ వర్ణింపఁబడిరి. హరిశ్చంద్రపట్టమున వీరరసమును, నలపట్టమున శృంగారరసమును ప్రధానరసములుగ గ్రహింపఁబడెను.

"ఉత్తమప్రకృతి ర్వీర ఉత్సాహస్థాయిభావకః"
"స చ దానధర్మయుద్ధై ర్దయయా చ సమన్వితశ్చతుర్ధా స్యాత్"
"సచ వీరో దానవీరో, ధర్మవీరో, యుద్ధవీరో, దయావీరశ్చేతి
చతుర్విధః" (సాహిత్యదర్పణము. 3. పరి.)

అను చొప్పున నిందు హరిశ్చంద్రుఁడు సర్వస్వదానముచేసినట్లు వర్ణింపఁబడుటచే దానవీరుఁడును, నెన్నియిక్కట్టులువచ్చినను సత్యపాలనరూపధర్మమును వీడకున్నట్లు వర్ణింపఁబడుటచే ధర్మవీరుఁడును ననఁ దగును.

"వంశవీర్యప్రతాపాదీ స్వర్ణయిత్వా రిపో రపి,
తజ్జయా న్నాయతోత్కర్షకథనం చ ధినోతి యః"

అనునాలంకారికసూక్తిచొప్పునఁ బ్రతినాయఁకుఁడును వాని సామగ్రియుఁ బ్రతాపవంతులయి యుండినంగాని నాయకునకు నుత్కర్షము సిద్ధింపదు. కావున నిందు హరిశ్చంద్రకథాపట్టమున మహాప్రభావశాలియగువిశ్వామిత్రమహర్షి ప్రతినాయకుఁడుగను, గలితకథార్థాదు లాతనికి సహాయకారులుగను వర్ణింపఁబడిరి. అట్లే నాయకుఁడగుహరిశ్చంద్రుని ఘనతకును, గావ్యాంగీభూత వీరరసమునకును బోషకముగ విశ్వా

మిత్రుని యందును నాతనిసహాయులందును నత్యంతక్రౌర్యాదులు కల్పితము లయ్యేను.

పురాణములలోనికథలతాత్పర్యమును గ్రహించునపు డాయా సందర్భములం దేయేనీతు లుపదేశింపఁబడునో వానినిమాత్రమే గ్రహింపవలయునుగాని, వాని కుపష్టంభకముగ వర్ణింపఁబడిన యితరవిషయములను గ్రహింపరా దని పండితులసిద్ధాంతము. అట్లే కావ్యములందును గావ్యాంగీభూతరసమును బోషించుట కయి యౌచిత్యానుసారముగఁ గల్పితము లగునితరవిషయములను సత్యములుగ గ్రహింపరా దని యాలంకారికసమయము. అట్టి సంప్రదాయము గ్రహింపక హరిశ్చంద్ర కథలోఁ బ్రతినాయకుఁడుగ వర్ణింపఁబడిన విశ్వామిత్రునియందుఁ గావ్యాంగీభూతవీరరసపోషణమునకయి కల్పింపఁబడిన క్రౌర్యము సత్యమే యని గ్రహించుట యజ్ఞానవిలసితము.

పయి నుదాహరించినరీతిని రసౌచిత్యపోషణమునకును, నర్థాంతరసంఘటనానుకూల్యమునకును నొనరింపఁబడిన శ్రుతిపురాణాదిప్రసిద్ధ కథలందు లేనినూతనకల్పనముల నీసందర్భమునఁ జూపుచున్నాను.

ఆంధ్రప్రబంధములలో హరిశ్చంద్రకథకు మార్కండేయధర్మ రాజులే వక్తృశ్రోతలుగఁ జెప్పఁబడిరి. శ్రుతిపురాణములం దెచ్చటను నట్లు చెప్పఁబడి యుండలేదు. అట్లయినను ధర్మరాజు * ద్వైతవనమునం

---

*కామ్యకవనములో నున్నధర్మజునితో బృహదశ్వుఁడు హరిశ్చంద్రనలకథ లను జెప్పినట్లు కొన్ని సంస్కృతభారతపుఁబ్రతులం దగపడుచున్నది. ఒక్క నలకథ మాత్రమే చెప్పఁబడిన ట్లనేకము లగు భారతపుఁ బ్రతులయందు వెలయుచున్నది. ఆంధ్రభారతము నందును నాసందర్భమున నొక్క నలకథయే యగపడుచున్నది. కాన నన్నయభట్టు వలెనే తక్కిన యాంధ్రప్రబంధకర్తలును భారతములోని యాహరిశ్చంద్రకథను జూచియుండలే దనియే తోఁచుచున్నది. అట్లు చూచియేయున్నచొడల నందలి వక్తృశ్రోతల నుగ్గడింపకుండుటకుఁగాని, కామ్యకవనములోఁ జెప్పఁబడినట్లు చెప్పక ద్వైతవనములోనని చెప్పుటకుఁగాని కారణము లేదుగదా! మఱియు నెల్లప్రతుల యందును నిక్కథ యగపటకుండుటచేతను, నాంధ్రభారతమున నిది యాంధ్రీకరింపఁబడకుండుటచేతను, నున్న సంస్కృతభారతపుఁ బ్రతులయందుసయిత మిక్కథ పూర్తిగా లేక యతిసంక్షిప్తముగా నుండుటచేతను, నిది యందుఁ బ్రక్షిప్తమని కొంద ఱభిప్రాయపడుచున్నారు. వసిష్ఠుఁడింద్రసభలో హరిశ్చంద్రుని స్తుతింపఁగా విశ్వామిత్రుఁడు ప్రతిఘటించి యాతనినసత్య వాదినిఁ జేసెద నని ప్రతిజ్ఞచేసి పలుబాధలు

దుండఁగా మార్కఁండేయుఁడు వచ్చినట్లును నిట్టికష్టముల నందినసత్పు రుషులను గొందఱు నుగ్గడించి ధర్మరాజు నూరార్చినట్లును మహాభారత మున నగపడుచున్నది. (చూ. ఆం. మ. భారతము. ఆర. 1, 201-204.) అట్టిదాని నాధారముగాఁ జేసికొని యాంధ్రప్రబంధకర్త లిట్లు వర్ణించి యుండిన నుండవచ్చు ననితోఁచుచున్నది.

ఐతరేయబ్రాహ్మణభాగవత దేవీభాగవతములందు వర్ణింపఁబడిన హరిశ్చంద్రుని నరమేధవృత్తాంతము ప్రతినాయకునికి యోగ్యతఁ గూర్చు నదియు, నాయకునకు నయోగ్యతఁ గూర్చునదియు నని తలఁచియేకా వలయు నాంధ్రప్రబంధకర్త లెవ్వరు నద్దానిని వర్ణింప రైరి. పైవిష యము విశదపడుటకై యైతరేయనరమేధవృత్తాంతము నిట వ్రాయు చున్నాను.

* "ఇక్ష్వాకువంశజుఁ డగు హరిశ్చంద్రునకు నూఱుగురు భార్య లుండిరి. ఆతఁ డపుత్రకుఁడై నారదునుపదేశమున వరుణు నారాధించి "నాకుఁ బుత్రు నొసంగినచో వానినే పశువుగాఁ జేసి నరమేధము చేసి నీకుఁ బ్రియ మొనర్చెదను" అని యొప్పుకొనఁగా నావరుణుఁ డాతనికిఁ బుత్రుఁడు కలుగునట్లు వర మొసంగెను. అట్టి వరుణునిప్రసాదమున రోహితుఁ డనుపుత్రుఁడు గల్గినపిమ్మట హరిశ్చంద్రుఁడు తనంతట తాను నర మేధమును జేయకుండుటయే కాక వరుణుఁడు వచ్చి యాయజ్ఞము చేయ

పెట్టినను హరిశ్చంద్రుఁడు చలింపఁడయ్యెనని యిట్లతిసంక్షిప్తముగ నలోపాఖ్యానాం తమున నొక్క యరపేజీతోఁ జెప్పఁబడియున్నది. విశ్వామిత్రుఁ డెట్లు రాజ్య మపహరించెనో? యేరీతుల బాధలనందించెనో యను మొదలగువిషయము లెవ్వియు నందు లేనేలేవు.

"పునరేవ తు వక్ష్యామి యస్త్వత్తో దుఃఖితో నృపః,
తం శ్రుణుష్వ మహారాజ! సర్వదుఃఖాపనుత్తయే"

{ మహాభారతము. వన. నలోపాఖ్యానపర్వ. 77 అధ్యా. బొంబాయి నాగరపుఁబ్రతి. 1908. }

*హరిశ్చంద్రో హ వైధస ఇక్ష్వాకో రాజాఽపుత్ర ఆస; తస్యహ శతం జాయా బభూవుః. తాను పుత్రం నలేభే. తస్యహ పర్వతనారదౌ గృహమూషతుః. (ఐతరేయ 33. అధ్యా. 1 ఖండము)

తథేతి స వరుణం రాజాన ముపససార; పుత్రో మే జాయతాం తేన త్వాయజా ఇతి; తథేతి, తస్య పుత్రోజజ్ఞే రోహితో నామ.....తంహోవాచా జనిష్టా తే

నిరోధించినను నేవేవో యుక్తులు పన్ని పుత్రమోహమున నాపిల్లనికి ధనుర్విద్య వచ్చువఱకును గడువులు పెట్టెను. పిమ్మట వరుణుఁడు శపించెద నని నిర్బంధింపఁగా హరిశ్చంద్రుఁడు "నిన్నుఁ బశువుగాఁజేసి వరుణప్రీతిగ నరమేధము చేయు నిర్ణయముపై నాతఁడు నిన్ను నాకుఁ బ్రసాదించెను. కాన నే నట్లు చేసెదను" అని పుత్రునితోఁ బల్కఁగా నాతఁ డంగీకరింపక ధనువును గ్రహించి యడవికిఁ బోయెను. అట్లు వంచితుఁ డగువరుణుని యాగ్రహమున హరిశ్చంద్రుఁడు జలోదరరోగ గ్రస్తుఁ డయ్యెను. అదివిని యాతనిపుత్రుఁ డరణ్యమునుండి రాఁజూచియు నింద్రునిచే నిలుపఁబడి యాఱుసంవత్సరములు గతించిన పిమ్మట నజీగర్తుఁ డను బ్రాహ్మణునికుమారుఁ డగు శునఃశేపుని విలిచి తెచ్చి తండ్రికి సమర్పింపఁగా, నాతఁడు వరుణు ననుమతి నంది యాశునఃశేపుని యజ్ఞపశువుగాఁ జేసి రాజసూయము చేయఁబూనెను. ఆయజ్ఞమున విశ్వామిత్రుఁడు హోతగను, జమదగ్ని యధ్వర్యుఁడుగను, వసిష్ఠుఁడు బ్రహ్మ

పుత్రో యజస్వామా నేనేతి;స హోవాచ యదా వై పశు ర్నిర్దశో భవత్యథ సమేధ్యో భవతి.....సన్నాహంను ప్రాప్నోద్యజస్వ మా మనేనేతి;స తథేత్యుక్త్వా పుత్రమామంత్ర్య తా స్వ మదా ద్ధంత ర్వయా ఽహ మిమం యజా. ఇతి సహానేత్యుక్త్యా ధను రాదా యారణ్య ముపాతస్థా. (33. అధ్యా. 2 ఖండము. ఐతరేయ)

అథ హైహాక్ష్వాకం వరుణో జగ్రాహ.తస్యమ హోదరం జజ్ఞే. తదు హ రోహిత శ్చుశ్రావ; సోఽరణ్యాద్గ్రామ మేయాయ.తమింద్రఃపురుషరూపేణ పర్యే త్యోవాచ. షష్ఠం సంవత్సర మరణ్యేచచార;సోఽజీగర్తం శౌయవసి మృషి మశనాయాపరీత మరణ్య ఉపేయాయ.....శునశ్శేపే తస్య హ శతం దత్వా సతమాదాయ సోఽరణ్యాద్గ్రామ మేయాయ.....భూయా నైవ క్షత్రియా దితి వరుణ ఉవాచ; తస్తా ఏతం రాజ సూయం యజ్ఞక్రతుం ప్రోవాచ. తమేత మభిషేచనీయే పురుషంపశు మాలేభే. (ఐతరేయ 33-3)

తస్య హ విశ్వామిత్రో హోతా సీ జ్జమదగ్ని రధ్వర్యుఃవసిష్ఠో బ్రహ్మాఽయాస్య ఉద్గాతా..... అథహ శునశ్శేపఈక్షాంచక్రే. అనుమానుష మివ వై మా విశిష్యంతి. హంతాహం దేవతా ఉపధావామి. తస్యస్తుత్యుక్తాయాం విపాశో ముముచేఽగద ఐక్ష్వాకఆస. (ఐతరేయ. 33-4).

(పయిసందర్భమును బట్టి రోహితుఁడు ధనుర్విద్య నేర్చిన పిమ్మట నాఱుసంవత్సరము లడవిలో నున్నట్లు తేలుచున్నందున హరిశ్చంద్రుని నరమేధకాలమునకు రోహితుఁడు రమారమి యిరువదిసంవత్సరములవాఁ డైయుండు నని గ్రహింపవలసియున్నది.

గను, నాయాస్యుఁ డుద్గాతగను నియమింపఁబడిరి. అందు శునఃశేఫుఁడు మిక్కిలి దుఃఖించి యాత్మరక్షకై దేవతల నారాధించినందున దేవతా ప్రసాదమున వానిపాశములు విడిపోయెను. హరిశ్చంద్రునికి యాగఫల మగు జలోదరనివృత్తియుఁ గల్గెను." అనునది మొట్టమొదటిహరిశ్చంద్రకథయై యున్నది. సంస్కృతభాగవతమునందును బయిదైతరేయబ్రాహ్మణస్థ కథయే వ్రాయఁబడెను. (భాగ. 9. స్కం. 7. అ.) అద్దానిని దెనిఁగించుచు బమ్మెరపోతరాజు పయి నశ్వమేధవృత్తాంతమునందు హరిశ్చంద్రునిలోప మున్నట్లే యభిప్రాయపడియున్నాఁడు.

సీ. పురిటి లోపల వచ్చి పుత్త్రు వేలుపుమన్నఁ బురుడు పోయినఁగాని పోల దనియెఁ
బలురాకమును వచ్చి బాలు వేలుపుమన్నఁ బండ్లు లేకుంట నభావ్యుఁ డనియెఁ
బండ్లు రాఁజూచి డింభకుని వేలుపుమన్నఁ బడిపండ్లు రామి నభావ్యుఁ డనియెఁ
బడిపండ్లు వొడమినఁ గొడుకు వేలుపుమన్నఁ బోరుల కొదవక పోవ దనియె

ఆ.వె. తొడరి యిట్లు కొడుకు తోడి మోహంబునఁ, బ్రొద్దు గడపుచుండె భూవరుండు
తండ్రి తలఁపుకొలఁది దనలోనఁ జింతించి, యింట నుండ కడవి కేఁగెఁగొడుకు.
(భా. 9. స్కం. 196)

ఆటుపయిని గొంతకాలమునకు విశ్వామిత్రుఁడు హరిశ్చంద్రరోహితచంద్రమతులఁ బీడించియుండెను. అట్టిస్థితిలో నట్లు పీడింపఁబడినకాలమునకు రోహితుఁడు బాలకుఁడని పురాణములలో వర్ణింపఁబడుట వింతగనున్నది.

"స్వపత్న్యా శైబ్యయా పార్థం బాలకే నాత్మజేన చ
త మాగతం ద్విజం క్రోధా ద్బాల మభ్యాహన త్పదా."
"అథా జగామస్వసుతం మృత మాదాయ లాపినీ
భార్యాతస్య నరేంద్రస్య సర్వదష్టం హి బాలకమ్." (మార్క. 7, 8. అధ్యా)
"శిశు ర్దష్టస్య తథావిష్టః ప్రాహ వాక్యం సుదుఃఖితః,
తాత తాత ప్రదేహ్యన్నం మాతర్మే దేహి భోజనమ్.
తు న్నే బలవతీ జాతా జిహ్వాగ్రే మేఽతి శుష్యతి." (దేవీభాగ. 20 అధ్యా)
"తత స్స బాల స్సహసా దృష్ట్వా కష్టాం తు మాతరమ్,
సమభ్యధావ దం బేతి వదన్ పాశ్రువిలోచనః.
వస్త్రే వస్త్రం సమాకర్ష న్ కాకపక్షధర శ్శిలన్." (దేవీభాగ. 22 అధ్యా)

వీనినిఁబట్టియే కావలయు నాంధ్రకవులును నిట్లే వర్ణించిరి. (హ. న. 3. 42.)

అద్వైతనులు కొందఱుసయిత మీవిషయమున హరిశ్చంద్రుని నిరసించియే యున్నారు."హరిశ్చంద్రుఁడు తనపుత్రునికి బదులుగ మఱియొక పాఱుని యాగపశువుగఁ జేయుటయుఁ ద్రిశంకుపట్టి నెట్టులేనియు బొంకింప సమకట్టి చలపట్టినగాధిపట్టి యట్టి యజ్ఞమునకు హోతగా నుండి సంతసించి ముఖ్యజ్ఞానంబు కృపసేసె ననుట యంతకన్న మిగుల నబ్బురముగా నున్న యదిగదా!మఱియుం జూడుఁడు. పోకల శేషాచలమునాయని గారి షట్చక్రవర్తులయింద్రజాలపుఁగథలలో భాగవతమునందుఁ బ్రాయఁబడినవిధముగఁ బుత్రునివిషయమై వరుణదేవునితో బొంకినకారణముచేత నీవు సత్యశీలుండవు గా వనియు, నసత్యవేణిదర్శనము నీకుఁ గలుగునే కాని సత్యవేణిదర్శనము నీకుఁ గలుగనేర దనియుఁ గుండలిశక్తి ప్రత్యక్షుంబై హరిశ్చంద్రునితోఁ జెప్పినట్లుగ ప్రాయఁబడియున్నది." అని యిట్లు మ. రా. శ్రీ పూండ్ల రామకృష్ణయ్యపంతులవా రుత్తరహరిశ్చంద్రోపాఖ్యానపీఠికయందు వ్రాసియున్నారు. ఈవిషయమునే యుద్ఘాటించుచు హరిశ్చంద్రనలోపాఖ్యాన పీఠికయందుసయితము వీరు; "..... హరిశ్చంద్రుని సత్యవాచాధురీణతకు భంగముగల్గినవిధమునుగూర్చియు మాఁచేఁ బ్రకటింపఁబడిన "ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యాన" మనుపద్యకావ్యపీఠికలోఁ జర్చించి ప్రాయఁబడియున్నందునఁ బీఠికావిస్తర భీతిచే నిచట వ్రాయ విరమించితిమి."అని వ్రాసిరి. "వరుణదేవునితోఁ దా నన్న ప్రకారము జరుపక పుత్రమోహమున వరుణుని వంచించి సుతు నడవికిఁ జల్లఁగా జూఁచిపిడుచుటయుఁ, దుదకు వరుణునికోపమునఁ దనకు సంభవించినరోగమును బోఁగొట్టుకొనుటకుఁ గొడుకును విడిచి వేఱొక నిరపరాధియగుదీనుఁడైన బ్రాహ్మణునిజంపి యానరమేధమును బూర్తిచేయుటకుఁ డలపడుటయు హరిశ్చంద్రుఁడు సత్యవాచాధురీణుఁ డన్నప్రసిద్ధికిఁ బ్రతిభటము లయియున్నవి." అని యిట్లు వేఱొకరు వ్రాసియున్నారు.

మార్కండేయపురాణ దేవీభాగవతములందలి కథానములు సైతము హరిశ్చంద్రునినరమేధచరితమునందుఁ గళంకమునే యుపపాదించుచున్నవి. "విశ్వామిత్రుఁడు భవాదివిద్యలను వశపఱుచుకొనుటకయి ఘోరతప మాచరించుచుండ నవి స్త్రీరూపమున నాక్రోశింపఁగా దీనరక్షకుఁ డగు హరిశ్చంద్రుఁడు తద్రక్షణార్థై విశ్వామిత్రుని తపోభంగముసు జేసినట్లును నందుల కాఁబుషి కోపించి దీనరక్షువలెనే రాజులకు

దానమును గర్తవ్యమని రాజుచేఁ బలికించి తనకు దానముఁజేయవలెనని కోరినట్లును, రా జందుల కనుమతింప నాతనిసర్వస్వమును గోరి విశ్వా మిత్రుఁడు ప్రతిగ్రహించినట్లును, బిదప విశ్వామిత్రుఁడు లోగడఁ దాను జేసియున్న హరిశ్చంద్రకృత (నరమేధరూప) రాజసూయార్త్విజ్యపుదక్షి ణను దెమ్మని పీడించినట్లును, నెన్నికష్టములకైనను నోర్చి సత్యమునువీడక భార్యాపుత్రులను దన్నును నమ్మికొని యారాజు ఋణవిముక్తినిగాంచి నట్లును, నట్టియారాజు సత్యమునకును నీతికిని మెచ్చి విశ్వామిత్రుఁ డింద్రాదులతో వచ్చి యాతని కుత్తమగతిని, దత్పుత్రునకు సార్వభౌమత్వ మును బ్రసాదించినట్లును, నటపయిఁ దనయాజ్ఞని బీడించినందులకుఁ గోపించి సమాధినుండి లేచివచ్చిన వసిష్ఠుఁడు విశ్వామిత్రునితోఁ గలహిం పఁగా వారిరువురు నొండొరులను బక్షిరూపు లగునట్లు శపించుకొని చిర కాలము యుద్ధముచేసినట్లును, బిదప బ్రహ్మదేవుఁడు వచ్చి వారి కా యాది బకరూపశాపవిముక్తిని జేసి నరమేధరూపరాజసూయయాగపు ఫలమును హరిశ్చంద్రుఁ డనుభవించెనని యు, విశ్వామిత్రుఁ డారాజున కుత్తమగతి నిచ్చినయుపకారి యై యున్నాఁ డనియుఁ జెప్పి వారియుద్ధ మును మాన్పినట్లును *మార్కండేయపురాణమునఁ గథాకల్పనము చేయఁబడెను. (చూ. మార్కం. 7-9 అధ్యాయములు) ఇయ్యది సత్య వ్రతోపస్తుతికయి గ్రంథకర్తచే గల్పిత మని కొందఱును, ఋగ్వేదకథా శేష మిందు వర్ణింపఁబడె నని మఱికొందఱును జెప్పుదురు. ఎట్లయినను దీని సందర్భమును విమర్శించునప్పుడు హరిశ్చంద్రుఁడు నరమేధవిషయ మున గొప్పపాపము చేసినట్లును, తద్దానికిఁ బ్రతిఫలనుగ విశ్వామిత్ర కృతము లగుమహాదుఃఖములను, నత్యధికములగుస్వప్నానుభూతద్వాదశ వార్షికదుఃఖములను నిహమునందే యనుభవించునట్లును బురాణకర్తచే వర్ణింపఁబడెనని తేలకమానదు.

---

*"రాజసూయవిపాకోఽయం హరిశ్చంద్రస్య భూపతేః, యువయో ర్విగ్ర హాశ్చాయం పృథివీక్షయకారకః. నచాపి కౌశికశ్రేష్ఠ స్తస్య రాజ్ఞోఽపరాధ్యతి, స్వర్గప్రాప్తికరో బ్రహ్మ న్నుపకారపదే స్థితః," (మార్క్. 9. అ.)

"తత్రాపి శయనీయే స దృష్టవా నద్భుతం మహత్, వ్యతీతో ద్వాదశే వర్షే దుఃఖస్యాంతే నరాధిపః. స్వప్నే దృష్టా మయా యత్తు కింతు మే ద్వాదశీ స్సమాః" (మార్క్. 8 అధ్యా.)

* స్వశరీరరక్షకై యన్యాయ్యముగా దీనుఁ డగుశున శ్శేఫుని బలు వుగాఁ జేయరా దని యానరమేధమున హోతగా నున్నవిశ్వామిత్రుఁడు హరిశ్చంద్రునకు బోధచేసెననియు, నట్లెంతబోధించినను నాతఁడు మన్నింపక స్వోపయోగమునే చూచుకొనఁగా విశ్వామిత్రుఁడు కినిసి శున శ్శేఫున కొకమంత్రమునుపదేశించె ననియు, దానినిజపించి యాతఁడు వరుణునిచే రక్షితుఁ డయ్యెననియు, నటపయి నొకనాఁడు వసిష్ఠుఁ డింద్రసభలోఁ దనయాజ్యుఁ డగు హరిశ్చంద్రుఁడే సత్యవంతుఁ డని యుగ్గడింపఁగా

---

* "రాజన్! ముంచ శునశ్శేఫం రుదంతం భృశదుఃఖితమ్,
ఆత్మదేహస్య రక్షార్థం పరదేహనికృంతనమ్.
నకర్తవ్యం మహారాజ సర్వత శ్శుభ మిచ్ఛతా,
ఆత్మవత్సర్వభూతేషు చింతనీయం నృపోత్తమ.
మోచనా న్మునిపుత్రస్య కరణా ద్వచనస్య మే,
తవ దేహే సుఖం రాజన్! భవిష్య త్యవిచారణాత్.
పితా తే శాపయోగేన చండాలత్వముపాగతః,
మాయాఽసౌ తేన దేహేన స్వర్లోకం ప్రాపితః కిల.
తే నైవ ప్రీతియోగేన కురుమే వచనం నృప,
ముంచైనం బాలకం దీనం రుదంతం భృశ మాతురమ్.
యాచితోఽసి మయా నూనం యజ్ఞేఽస్మిన్ రాజసూయకే,
తపా న్మోచయా మ్యేన మన్య శ్శ్వార్థయ కాఙ్క్షిక!.
త చ్ఛ్రుత్వా వచనం రాజ్ఞో విశ్వామిత్రోఽతికోపితః,
(దేవీభాగ. స్కం. 7. అ. 16.)
మంత్రం ప్రచేతసః పుత్ర! మయోక్తం మనసా స్మర,
జపత స్తవ కల్యాణం భవిష్యతి మ మాజ్ఞయా.
ముంచ రాజన్! శునశ్శేఫం స్తువంతం మాం భృశాతురమ్,
యజ్ఞోఽయం పరిపూర్ణస్తే రోగముక్తో భ వాత్మనా.
వసిష్ఠ ఉవాచ. హరిశ్చంద్రసమో రాజా న భూతో న భవిష్యతి,
సత్యవాదీ తథా దాతా నూరః పరమధార్మికః,
... ...
ఏవం స్తోషి నృపం మిథ్యానాదినం కపటప్రియమ్,
వంచితో వరుణో యేన ప్రతిశ్రుత్య వరం పున:—
(దేవీభాగ. 7 స్క. 17. అధ్యా)

విశ్వామిత్రుఁడు నిరసించి గతించిన నరమేథములోని యాహరిశ్చంద్రుని వ్యాపారము నెల్ల నుద్ఘాటించె ననియు,నామూలమున నామును లిద్దఱును గలహించిరనిఁయు, విశ్వామిత్రుఁడు హరిశ్చంద్రునిచే నసత్య మాడించి యనుచిత కార్యములఁ జేయింతు నని ప్రతిజ్ఞ పట్టెననియు, నక్కారమున నాతఁడు హరిశ్చంద్రుని సర్వస్వమును హరించి పలుఁబాములం బెట్టెననియు, నట్లయినను నాహరిశ్చంద్రుఁడు చలింపక యసత్య మాడక తన్నును దన పత్నీపుత్త్రులను నమ్మి యాతని ఋణముం దీర్చె ననియు, నందులకు విశ్వామిత్రుఁడు మెచ్చి ప్రసన్నుఁడయ్యె ననియు, నిట్లు దేవీభాగవతమున మార్కండేయపురాణకథ సవరింపఁబడెను.

(దేవీ. 7 స్క. 14—25. అ.)

వసిష్ఠవిశ్వామిత్రులకుఁ దుట్టతుదిని జరిగినకలహమును మొదటికి మార్చుటయు, శ్రుతిసిద్ధ మగునర.మేథవృత్తాంతమును వీడక దానినే విశ్వామిత్రుఁడు హరిశ్చంద్రుని బీడించుటకు మూలముగాఁ జేయుటయు నింవలిముఖ్యము లగుమార్పులు. తక్కినవి యాయాసందర్భములలో నౌచిత్యమును బట్టి చేయుఁబడినయలంతిమార్పులు. *

---

*ఇట్టి మార్పులుగలిగి వివిధములుగా నున్న పురాణగాథలను నిష్పక్షపాతబుద్ధితోఁ బరిశీలించునపుడుగాని యందలి యసంభావ్యవర్ణనలను వినినపుడుగాని యవి సత్యవ్రతము మొదలగు విషయములనుబోధించుటకై యథాసందర్భముగాఁ బురాణ సంప్రదాయాను సారమునఁ (దృశ్యకావ్యములందువలెనే) గల్పింపఁబడిన వని స్ఫురింపకపోదు గదా!

తక్కిన్లపాటి లింగనామాత్యవిరచితమగు నుత్తరహరిశ్చంద్రోపాఖ్యానమునందుఁ బయిరీతిని హరిశ్చంద్రునికష్టముల కాతనిరాజనీయము కారణ మని చెప్పుటకు మారుగఁ జంద్రమతీ హరిశ్చంద్రులు పూర్వజన్మమున మహాపాతకములను జేయుటచే నట్టికష్టములు వారికి సంభవించె నని చెప్పఁబడియున్నది.

తే. గీ ... ...

చంద్రమతి తెఱంగును వింటి సతియుఁ బతియు
నిలను నట్లూర్తిఁ జెందఁగ హేతువేమొ? (ఉ. హ. 3. 160)

అని యిట్లు శంకించుకొని "హరిశ్చంద్రుండు పూర్వజన్మవలన నీలలోహితుఁ డనురాజుగ నుండె ననియుఁ, జంద్రమతి పూర్వజన్మమునఁ గలకంధర యను శూద్రస్త్రీ యై యుండి కులట యై యానీలలోహితుని మరఁగిన దనియు, నీలలోహితుఁడును నాకు లటయందలియనురాగమున నా మె సాంగత్యమునకడ్డువచ్చుచున్నయా మె శ్వశురకులమును

పయినుదాహరించినరీతి ననేకు లనేకవిధములుగ హరిశ్చంద్రుని నరమేథరూపరాజనూయయాగవృత్తాంత మాతనికిఁ గళంకసంపాదక మని యభిప్రాయపడియున్నారు. అక్కారణమునఁనే గౌరనాదు లగు నాంధ్రప్రబంధకర్త లక్కథను విడిచిపెట్టి రని తోఁచుచున్నది.

"య త్స్యాదనుచితం వస్తు నాయకస్య రసస్య వా,
విరుద్ధం త త్పరిత్యజ్య మన్యథావా ప్రకల్పయేత్"

అను నాలంకారికసూక్తిఁబోప్పున నాయకుని ఘనతకు లోపమును గూర్చు నక్కథాభాగము విడిచివేయుట యుక్తమేగదా!

నశింపఁజేసె ననియుఁ దుదకుఁ గలకంధర కేదారగౌరీవ్రతము చేయుటచే నాదంపతులు చంద్రమతీహరిశ్చంద్రు లై పుట్టియుఁ బయినుదాహరించిన పూర్వజన్మపుఁబాతకముల వలన నట్టిదురంతము లగుకష్టముల ననుభవించి రనియు నిట్లు కథ కల్పించి వర్ణించియున్నాఁడు. ఇట్లే యాంధ్రకవుల పూర్వహరిశ్చంద్రకథలోని యసంభావ్యము లగునితర విషయములకును మఱికొన్ని శంకలురాఁగా వానికిని బయిరీతినే కొట్టివెట్టిహేత్వాభాసములు వర్ణితము లయియున్నవి. అప్రసక్తము లనియుఁ, గ్రంథవిస్తర మగుననియు వాని నెల్ల నిట నుదాహరింప నైతినిగాని వానిలోని కొన్నిప్రశ్నములనుమాత్ర ముదాహరించుచున్నాఁడను.

తే. గీ. చాల భువి రట్టుపడి హరిశ్చంద్రుచేత
లీల భూచక్ర మెల్ల నేలించుటకును
నిలఁ దనదుపుణ్య మటు పంచి యిచ్చుటకును
గారణం బేమి గాధికుమారునకును. (ఉ. వా.)

చ. ... ...
... ... నిజాధినాథునకైగాని.
మఱి గయి యీశుభాంగి గళమంగళసూత్రము చిత్రవైఖరిఁ
బరులకు నేరికైనఁ గనుపట్టక యుండుట కేమి హేతువో. (ఆ. 2-13.)

చ. అదియునుగాక తత్కుఁడవుకృతి నేటికి లోహితాస్యునిఁ
రదములఁ జెక్కఁ బ్రీతమతి నై చ్యకులప్రభవాధిపాకృతిం
గొదగక యాన్నపాలు వెలకుం గొనఁ గారణ మేమి దాసిగా
నుదతిని బ్రాహ్మణుండయి యనూయ శనైశ్చరుఁడేలు టేమొకో.

(ఆ. 2-19)

శంకరకవికృతియందువలె నిందు శనైశ్చరుఁడు కొలకంటుఁ డయినట్లు వర్ణితమ యెయ్యెను. (చూ. పు. 116)

సంస్కృతభాగవతమును దద్వ్యాఖ్యానములోని విశేషాంశములను దెనిఁగించుచు బమ్మెరపోతనామాత్యుఁడీసందర్భమున నజాగ్రత్తతో వానినిఁ జూచి యాంధ్రీకరించినందునఁ గావలయు హరిశ్చంద్రుఁడు నరమేధమును జేసి పుత్రుని గాంచుటకు ముందే యాతఁడు విశ్వామిత్రుని మూలమునఁ గులహీనసేవనాదికష్టముల నందినట్లుగ వ్రాసియుండెను. అట్టివ్రాఁత సకల గ్రంథవిరుద్ధమయి యుండుటయే గాక విశ్వామిత్రుఁడు నపుత్రుఁడగు హరిశ్చంద్రుని గదా పీడించెను. మూలభూత సంస్కృతభాగవతమునకును విరుద్ధమయియే యున్నదనుటకు సందేహము లేదు.

(చూ. ఆంధ్రభాగ. 9. స్కం 192-201.)

హరిశ్చంద్రుని నరమేధమునందు విశ్వామిత్రుఁడు హోతగానుండి యారాజుయొక్కసత్యసార మగుధృతికిమెచ్చి యాతని కుత్తమగతి గలుగునట్లు ప్రసాదించె ననియుఁ, బిమ్మటఁ గొండొకకాలమునకు హరిశ్చంద్రుని పైస్వతపోభంజనకారణమునఁ గోపము వచ్చునపు డాతని సర్వస్వమును వారించి వెనుకటి రాజసూయమునందలి తన యార్త్విజ్యదక్షిణం దెమ్మని పీడించె ననియు, నందులకై వసిష్ఠవిశ్వామిత్రులకుఁ గలహము సంభవించె ననియు సంస్కృతభాగవతాభిప్రాయమును మార్కండేయ పురాణాను సారముగ గ్రహింపవలసియున్నది.

పోతనార్యుని యీప్రమాదమునకు వ్యాఖ్యాతవ్రాతయుఁ గొంతకారణ మని చెప్పనగును.

హరిశ్చంద్రునికుమారుఁడురోహితుఁడని యైతరేయబ్రాహ్మణ దేవీ భాగవత భాగవత వాయు శివ సౌర కూర్మబ్రహ్మపురాణములయందును, హరివంశమునందును వ్రాయఁబడియున్నది. మార్కండేయపురాణమున రోహితాస్యుఁడని యున్నది. అగ్నివిష్ణుపురాణములయందును, జండకౌశికనాటకమునందును శబ్దరత్నాకరకోశమునందును సర్వశబ్దసంబోధినీకో

"త్రైశంకవో హరిశ్చంద్రో విశ్వామిత్రవసిష్ఠయోః,
యన్నిమిత్తమభూద్యుద్ధం పక్షిణోర్బహువార్షికమ్.
తతః పురుషమేధేన హరిశ్చంద్రో మహాయశాః,
ముక్తోదరోఽజయద్దేవాఁస్తరుణాదీన్మహాయశా,
సత్యసారాంధృతిందృష్ట్వా సభార్యస్యచ భూపతేః.
విశ్వామిత్రోభృశంప్రీతోదదావవిహతాంగతిమ్." (భాగ. 9. అ. 7.)

శమునందును రోహితాశ్వుఁడని యున్నది. * లోఁగడ వ్రాసినభారతము లోనిప్రతిష్ఠ హరిశ్చంద్రచరిత్రమున లోహితాశ్వుఁడని యున్నది* వెనుకవ్రాసిసనిర్వాల మగు సంస్కృతభాషామయ మయిన బ్రహ్మనారద సంవాదరూపహరిశ్చంద్రోపాఖ్యానమునఁ బయి నుదాహరించినవేరు లన్నియు వెలయుచున్నది.

రామరాజభూషణుని హరిశ్చంద్రనలోపాఖ్యానమునందును నన్ని యెడలను రోహిత శబ్దమే వాడఁబడినది. ఒక్కచోటమాత్రము 'రోహి తాశ్వ' శబ్ద ముపయోగింపఁబడెను. "కం. క్షితిభర్తకుమారుఁడు రో,హి తుఁడన"(హన. I. 67.;)ఇట్లు యెల్లయెడలను రోహితుఁ డనియేయున్నది. పయి పద్యమునందు హరిశ్చంద్రకథాపక్షమున రోహితుఁడు అనఁ అని యర్థము. నలకథాపక్షమున లోఁ=లోపల, హితుఁడు; అనఁ అని యర్థము. ఇట రలల కభేదమును గ్రహింపవలసియున్నది.

"యమకాదౌ భవే ద్వైక్యం డలో ర్వబో ర్లలో సథా' అని యిట్లు సాహిత్యదర్పణమున వ్రాయఁబడియున్నది. అనేక కవులచే శ్లేష యమకాదులం దిట్టియభేద మంగీకరింపఁబడియున్నది. వేయేల రామ రాజభూషణుఁడే స్థలాంతరములయం దీయభేదము నంగీకరించియు న్నాఁడు. తదాఖ్యలం దనంతకవియు రలల కభేద మని వ్రాసియున్నాఁడు. (హ. న. ఆ 2, రం, 3, 31, 60,) ఇట్లే యీక్రింది పద్యమునం దును, 'రోహితాశ్వ' అనియే కవి ప్రయోగించె నని గ్రహింపవలసి యున్నది.

సీ. ... ...

ఇది నా కెఱింగింపవే సద్గుణాప్తకుతూహలవిశ్వకారోహితాశ్వ;

తే. గీ. హృదయమొనఁగూర్చు నీయందు ... ... (హ. న. ఆ. 5. 32.)

ఈపద్యమునందు సయితము హరిశ్చంద్రకథాపక్షమున 'రోహి తాశ్వ' అని ఛేదము, నల కథాపక్షమునందు "విశ్వకాల+ఢోహిత+

---

*ఐతరేయ. 33 అ. 2 ఖం; దేవీభాగ. 7స్కం. 15 అ; భాగవత. 9 స్కం. 7 అ; వాయు. 26అ; శివ, ధర్మసంహిత,61అ; సౌర, 30అ; కూర్మ. 19అ; బ్రహ్మ. 8అధ్యా; హరిశంవము. త్రిశంకుచరిత్రము. 13అ. మార్కం 8అ; అగ్ని. 273అ; విష్ణు 4అంశము; 3 అధ్యా మహాభార అరణ్య; నలోపాఖ్యానపర్వ. 77 అధ్యా. (బొంబాయి నాగరపుఁ బ్రతి 1908 సం.)

అశ్వహృదయము" అని ఛేదము. కాఁబట్టి యీపద్యమునందును 'ర'ల కభేదము నంగీకరింపక తప్పదు.

"సప్తాశ్వుఁడు హరిదశ్వుఁడు నగుసూర్యుని వంశమున జన్మించిన యీ ఈరాజకుటుంబమునందలి నామముల తుదనశ్వశబ్దము తటుచుగా నగపడుచున్నది. సూర్యునంశపురాజులలో యువనాశ్వ, బృహదశ్వ, కువలయాశ్వ, దృఢాశ్వ, హర్యశ్వ, బర్హణాశ్వ, కృశాశ్వ, యౌవనాశ్వాదులుండుట సుప్రసిద్ధము (చూ. దేవీ భాగ. 7 స్కం. 9 అ.). అట్లే శ్రుతి ప్రసిద్ధరోహితనామమును నశ్వశబ్దాంత మయి'రోహితాశ్వ, అని యిట్లు విష్ణ్వగ్నిపురాణానుసారముగ నుండఁదగు నని చెప్పనగును" అని కొంద అభిప్రాయ పడుచున్నారు.

రోహితుని రోహితాస్యుఁ డనుట విరుద్ధము కాకుండుటచేతఁ గాని, యుచ్చారణమున శవర్ణవకారసంయోగము సకారసంయోగమునకు విదూరము కాకుండుటచేతఁగా'ని మార్కండేయపురాణమునందలి 'రోహితాస్య'శబ్దము వెలసె నని యూహింపఁ దగియున్నది. అట్లే రోహిత లోహితశబ్దములు పర్యాయము లగుటచేతను, రేఫలకారములకుచ్చారణ సాన్నిధ్య ముండుటచేతను, లోహితాశ్వ లోహితాస్య శబ్దములును నవిరుద్ధములై కవులచే వాడఁబడిన ననియు, రామరాజభూషణుఁడును గౌరన ననుసరించి లోహితశబ్దమునే వాడుకచేసియుండుటచే నట'ర'ల కభేదము నంగీకరించి సవరించుకొనవలసినప్రయాస మనావశ్యక మనియు, నొక్కచోటమాత్రము (5.32)శ్లేషోపయోగమున కయి విష్ణ్వగ్ని పురాణాన సారముగా నశ్వశబ్దమును జేర్చి యుపయోగించె ననియు గ్రహింప నగును. రామరాజభూషణుని గ్రంథమునందు'ర'లకభేదము నంగీకరించి సవరించుటకు వలనుపడినట్లు గౌరనాదుల గ్రంథములలోని లకారము ప్రాసస్థలగత మగుటచే నందు సవరింప వలనుపడదు. యమకశ్లేషాద్యలంకారవిషయమున నాలంకారికసిద్ధాంతముచొప్పున'ర'ల కభేదము నంగీకరించిన నంగీకరింప నగును గాని యాంధ్రలాక్షణికు లెవ్వరిచేతను నంగీకరింపఁబడని రలల ప్రాసము నంగీకరించుటకు వలనుపడదు గదా !

"హాలోహితాస్య ! వంశైకవిస్తార !
లాలితసౌభాగ్యలక్షణాకార!"

(గౌరన. హరి. ద్విపద. ఉ. 1987)

"చేరి యోలోహిత చెలఁగి యేప్రొద్దు" (హ. ద్వి. ఉ. 1707)
"ఉన్న యాలోహితాస్యుని జూచి ప్రాణ." (హ. ద్వి. ఉ. 1977)

పయిప్రయోగములచే గౌరనమంత్రి 'లోహిత లోహితాస్య' శబ్దములనే యుపయోగించె ననక తీరదు. *హరిశ్చంద్రునిభార్య 'శైబ్య' అనియే పురాణములం దెల్లెడలను నగపడుచున్నది. తుదకు క్షేమేం ద్రుఁడు రచించినచండకౌశికనాటకమునందును నట్లే యున్నది. అట్లయి నను నయ్యది తద్ధితాంతనామముగాని సంజ్ఞానామము కాదు. కావున నామెకు "చంద్రమతి" అనుసంజ్ఞానామ ముండిన నుండవచ్చును. పురాణములం దెచ్చటను నగపడకుండుటచే నయ్యది కల్పిత మయినను గావచ్చును. చంద్రశీతల మగుమతి కల దని గాని, నామైక దేశన్యాయ మునఁ జంద్రశబ్దవాచ్యుఁ డగుహరిశ్చంద్రునియందు మాత్రమే మతి గలదని గాని యాపేరికి సార్థక్య మూహించునది. గౌరనాదులు చంద్ర మతి నామమును వాడుక చేసిరి.

"తిలకించి చంద్రమతీదేవితొడలు" (గౌ. హ. ద్వి. పు. 779)
"మానినీమణి చంద్రమతీ సంభ్రమమున." (గౌ. హ. ద్వి. పు. 830)

అనుప్రయోగములనుబట్టి గౌరనమంత్రి చంద్రుఁడు(హరిశ్చంద్రుఁడు)కలది యను నర్థము నంగీకరించి యస్త్యర్థకమతుబంతముగా గ్రహించిన ట్లగ పడుచున్నది. మతిశబ్దము క్తిన్నంత మగుటచే దానికి జోష్ ప్రత్యయము కాదు గాన నయ్యది మతుబంత మనుకొనక తీరదు; కాని యద్దానిని మతుబంతముగా నంగీకరించునపు డచ్చట మకారస్థానమున వకారము రాకతీరదు గావున "చంద్రవతీ" అని యుండవలయును. మకారమతో సంస్కృతమహాకవులప్రయోగములం దగపడనందున దీని నాకృతిగణ మగుయవాదిగణములోఁ జేర్చుటయు సరికాదు. కావుననే మహాభారత విషయానుక్రమణి యనుగ్రంథమందు (తుకారాంజవాజి నిర్ణయసాగర ముద్రాయంత్రాలయము. బొంబాయి) హరిశ్చంద్రపదమునొద్ద 'చంద్ర వతీ' యనిన్రాయఁబడెను. చంద్రమతీ శబ్దములోని మకారమును యతి స్థానమునఁ బ్రయోగించుటచే గౌరనగ్రంథములోని మకారము ముద్ర

---

* "తస్య భార్యా శతం పూర్ణం బభూ వాతిమనోహరమ్,
పట్టరాజ్ఞీ శుభా శైబ్యా." (దేవీభాగ. 7 స్కం. 14 అ)
"స్వపత్న్యా శైబ్యయా సార్థం బాలకే నాత్మజేనచ" (మార్క్. 7. అ.)

ణాదిప్రమాదకృత మనుటకు వలపడదు. కావున ప్రాస్వాంత మగుచంధ్ర మతిశబ్దమే వెనుక నుదాహరించినరీతిని సమంజస మయియుండుటచే రామరాజభూషణుఁ డట్లె ప్రయోగించె నని గ్రహింపవలసియున్నది. శేషప్రతిబంధముచే నచ్చటి మకారమును మాప్పరాదుగదా! రామరాజభూషణుని గ్రంథమునం దెచ్చటను నది జ్యంత మనక తీరదను నిశ్చయమును గలిగించు ప్రయోగములు లేకుండుటచే (హ. న. 1-18, 24; 2-54, 104.) నందు దోషశంకయంకురింప నేరదు" అని యిట్లు కొంద అభిప్రాయపడుచున్నారు.

సంజ్ఞానామవిషయమున వ్యుత్పత్తిని బరిగణింపవలసిననిర్బంధము లేకుండుటచేతను, నొకప్పుడు పరిగణించినను నాకృతిగణ మగుయవాది గణములోఁ జేర్చి యా "చంద్రమతి" శబ్దమును సాధించుట కవకాశ ముండుటచేతను, సంస్కృతమహాకవిప్రయోగమే కావలయు ననుట యుక్తముకాకుండుటచేతను, 'ప్రమిత' మగు సర్వశబ్దసంబోధినియం దిది జ్యంతముగను మకారవిశిష్టముగనే వ్రాయఁబడియుండుటచేతను, గౌరనకవిప్రయోగ మసాధు వనుటకు వలను పడదు. రామరాజభూష ణునిగ్రంథమునం దెచ్చటను నది జ్యంత మగునో కాదో నిర్ణయించు ప్రయోగము లేదు. కాఁబట్టి స్థలాంతరములందువలెనే యిచ్చటను రామ రాజభూషణుఁడు గౌరనమంత్రి ననుసరించె ననుటయే యుక్త మగు నని చెప్పనగును.

ప్రతిష్ఠ మని కొంద అభిప్రాయపడుచున్నమహాభారతస్థసంతిష్ఠ హరిశ్చంద్రకథయందు హరిశ్చంద్రునిభార్య యుశీనరదేశపురాజు పుత్రి యని యున్నది. శిబి యనువాఁడుశీనరాపత్య మని భారతమున వేఱొక చోటఁ జెప్పఁబడియుండుటచేఁ బురాణప్రసిద్ధ మగు 'శైబ్య' అను దానికి మాఱుగ "ఔశీనరి" అనుట విరుద్ధము గానేరదు. *

దేవీభాగవతప్రభృతులలోని హరిశ్చంద్రుని నక్షత్రమేధవృత్తాంతమును వర్ణింపనందున వసిష్ఠవిశ్వామిత్రుల కలహమునకుఁ బస్తూలకత్వము సుప పాదించుట కాంధ్రప్రబంధకర్తలకు వలనుపడ దయ్యె. అక్కారణమున

---

* "ఉశీనరస్యరాజర్షే ర్దుహితా పుణ్యలక్షణా."
(భార. అర. అ. 77. బొంబాయిప్రతి.)
"రాజాన మౌశీనరిం శిబిం దదర్శ" (భార. అర. అ. 197. ,,)

నింద్రసభలో హరిశ్చంద్రుని వసిష్ఠుఁడు పొగడఁగా నూరకయే మత్సరించి విశ్వామిత్రుఁ డారాజుసత్యవ్రతభ్రష్టతను జూపెదనని ప్రతినచేసినట్లు వర్ణించిరి.

హరిశ్చంద్రకథాపక్రమునందలి యట్టి యింద్రసభలోని ప్రసంగమును వర్ణించినభాగము జతపడుటకయి నలకథాపక్రమున భీముఁడు సభ చేసి దమయంతికిఁ దగినవరుఁ డెవఁ డని మునులనడిగినట్లును, వారు నలుడర్హుఁడని పేరొక్కనఁగా మన్మథుఁడు మత్సరించి నలదమయంతులను బీడించి నట్లును భారతమున లేనిభాగ మిందుఁ గల్పింపఁబడెను. *

హరిశ్చంద్రుని సత్యవ్రతభ్రష్టుని జేయఁ బ్రతిజ్ఞచేసినవిశ్వామిత్రుఁ డొకమాయాసూకరమును సృజించి హరిశ్చంద్రుని దేశమును జెఱుపనంపి తన్మూలమున మృగయాపరుఁ డగుహరిశ్చంద్రునిఁ దనయాశ్రమోపాంతమునకు రప్పించె నని దేవీభాగవతమున నున్నది.(దేవీ. 7 స్కం. అ. 14.) ఆసందర్భమును వర్ణించుటలో గౌరన ననుసరించి రామరాజభూషణుఁడును జమత్కారాతిశయమునకుఁ గావలయు విశ్వామిత్రసృష్టక్రూరమృగములబాధ నడఁచుటకు హరిశ్చంద్రుఁడు వేఁటకేఁగి యట వసిష్ఠుని దర్శించినట్లును, నాతఁడు శాంతికహేతుఁడగు విశ్వామిత్రునాశ్రమమునకుఁ బోరాదని యుపదేశించినట్లును, నటపయి విశ్వామిత్రసృష్టమాయాకురంగముచే రాజు విశ్వామిత్రాశ్రమమునకు లాగికొనిపోఁబడినట్లును వర్ణించెను. హరిశ్చంద్రుఁ డొంటరిగా వేఁటకేఁగినట్లును, నచ్చటఁ జంద్రమత్యాదుల యుపదేశము లక్ష్యలేకయే విశ్వామిత్రునకు సర్వస్వమును నాతఁడు దానముచేసినట్లును, దేవీభాగవతమునందును మార్కండేయపురాణమునందును వర్ణింపఁబడియున్నను (మార్కం. 7. అధ్యా.) గౌరన ననుసరించి కవి యిందుఁ జంద్రమత్యాదులతో హరిశ్చంద్రుఁడు వేఁటకేఁగినట్లును దొలుత సర్వస్వదానమునకు వెనుదీసియుఁ జంద్రమతియుప

---

* "ఉపాసనామేత్య పితుస్మ రజ్యతే, దినే దినే సాఽవసక్షు వందినామ్,
పఠత్సు తేషు ప్రతి భూపతీ నలం, వినిద్రరోమాజినశ్రుత్యాతీ నలమ్"
"తమేవ లబ్ధ్వాఽవసరం తతస్మర, శ్శరీరశోభాజయజాతమత్సరః,
అమోఘశక్త్యానిజ యేవ మూర్తయా, తయావినిర్జేతు మియేష నైషధమ్."
(నైష. 1. 34, 43)

అను శ్రీహర్షనినైషధవర్ణనము పయికల్పనమునకు బీజ మయినను గావచ్చును.

దేశముపైని విశ్వామిత్రునకు సర్వస్వమును దానము చేసినట్లును హరిశ్చంద్ర నాకాశవాణి స్తుతించినట్లును వర్ణించెను.

(1) హరిశ్చంద్రుఁ డొంటరిగా వేటకేఁగి దారి తెలియక తిరుగుచుండఁగా విశ్వామిత్రుఁ డొకవిప్రరూపమున వచ్చి దారిచూపినందున నాతనికి యజ్ఞము నిమిత్తము ధన మిచ్చెదనని రాజు వాగ్దానము చేసినట్లును బదపఁ గన్యాదానము మిషపెట్టి వరదక్షిణక్రింద రాజు సర్వస్వమును విశ్వామిత్రుఁ డపహరించి యాదానమునకు దక్షిణను నాతనివాగ్దానము చొప్పున యజ్ఞధనమును నిమ్మని పీడించినట్లును (దేవీభాగ. 18, 19, అ.) దేవీభాగవతమును వర్ణింపఁబడినను జమత్కారముగను స్వాభావికముగను నుండు నని కావలయు గౌరన ననుసరించి రామరాజభూషణుఁడును మాతంగకన్యలవృత్తాంతమును వర్ణించెను. ఇట మాతంగకన్యలఁ బరిగ్రహింపక తిరస్కరించిన యారాజునకుఁ బురాణకథలోని మాతంగసంపర్కము విశ్వామిత్రుఁడు గల్పించె ననుట మిక్కిలి యుక్తియుక్తముగా నున్నయది.

(2) మాయలేఁడి విశ్వామిత్రుని దరి కేఁగెనను హరిశ్చంద్రకథానిర్వాహణమునకై నలకథాపక్షమున హంస పొన్నచె క్కెక్కిపోయినట్లును భారతనైషధములలో లేనిది కల్పింపఁబడెను. దమయంతికి దొరకకుండ నామెతో హంస ప్రసంగించుట యసంభావ్య మని తలఁచి, రామరాజభూషణుఁ డిట్లు నైషధరచనను సవరించె నని తోఁచుచున్నది.

(3) నలుఁ డింద్రదత్తతిరస్కరిణీవిద్యచే నెవ్వరికిని నగపడకుండ భీము నంతఃపురమునఁ బ్రవేశించె ననుటకు మాఱుగ శ్లేషోపయోగము నకై యిందు నింద్రుని శాంబరిచే నట్లు ప్రవేశించెనని వర్ణితమయ్యెను.

భీము నంతఃపురమున నట్టితిరస్కరిణీ ప్రభావమున నితరుల కగపడని నలుని పరాంగనాలింగనాదికమును, దమయంతీసమాలింగనాదికమును మున్నగునైషధకావ్యవర్ణితవిషయము లంగీభూతశృంగారరసపోషకములె యైనను దూతయగునల నివిషయమున ననుచితము లగుటచేఁ గావలయు నిం దుపేక్షింపఁబడెను. నలుని బంపినవెనుక మరల దూతికల నంపుట నలునియం దపనమ్మికను సూచించుచున్న దగుటచేఁ గావలయు నైషధకావ్యవర్ణితదేవదూతిప్రేషణాదిసంవర్భ మిం దుపేక్షింపఁబడెను: నలునిపారిశుద్ధ్యమును గ్రహించుటకై దూతీప్రేషణ మావశ్యక మంద

మన్న సర్వాంతర్యామి లగుసురులకు నలుని నిష్కాపట్యము విశదము కాకుండుననుట సరికాదుగదా! అందును దూత్యమున కేగి నలుఁడు దమయంతియొద్దనుండుసమయమునసే దేవదూతు లచ్చటకి వచ్చుట కేవల మనుచిత మనుట సాహసము కాదు.

ఇంద్రాదులు వరము లిచ్చుపట్టున సంస్కృతభారతములో నొ క్కొక్కదేవత రెండేసివరముల చొప్పున నలుగురును నెనిమిదివరముల నిచ్చిన ట్లున్నది. *- వానిలో నగ్నిజలసాక్షికాత్కారాదు లిహాము నందును నుత్తమగతిప్రభృతులు పరమునందును నుపయోగించునవై యున్నవి. అం దైహికములలోఁ గొన్ని బాహ్యకరూపముతోనున్న నలుని దమయంతి పరీక్షించుటలో నుపయోగింపఁబడినవి. సంస్కృత నైషధమునందును నట్లె యెనిమిదివరములె వర్ణింపఁబడినను నం దొ చిత్యానుసారము లగునలంతిమార్పులు గలవు. నలుని యుత్తరకథ వర్ణింపఁబడినందున నైషధములోని యైహికవరములలోఁ గొన్ని నిష్ఫల ములు కాఁగా వానికిఁ జమత్కారముగా నందు ఫలాంతరములు కల్పింపఁబడెను (14. స. నైష.) రామరాజభూషణుఁ డాయైహికవరము లనుమాత్రమె వర్ణించి వానిలో నగ్ని జలసాక్షికాత్కారరూపవరములకు నలు నుత్తరకథ యందు సంస్కృతభారతమునందువలెనే వినియోగము చూపియున్నాఁడు. (3. ఆ. 3; 5. ఆ. 48.హ.న.)పాకశుద్ధిరూపవరముచే నగ్నిసాక్షికాత్కారమును సంగ్రహించెను. వంటవాఁడగు నలునిఁ బరీ క్షించు సందర్భమునఁ బువ్వుల నాతఁడు నలుపుట యసంభావ్యముగాన నైహికమే యైనను వినియోగము లేకుండుటచేఁ గావలె వరుణదత్త

---

* "ప్రకృష్టమనస స్సర్వే నలా యాష్టౌ వరాన్ దదుః,
ప్రత్యక్షదర్శనం యజ్ఞే గతిం చానుత్తమాం శుభామ్.
నైషధాయ దదౌ శక్రః ప్రీయమాణ శ్శచీపతిః,
అగ్నిరాత్మభవం ప్రాదా త్యత్ర వాంఛతి నైషధః.
లోకా నాత్మప్రభాంశ్చైవ దదౌ తస్మై హుతాశనః,
యమ స్త్వ న్నరసంప్రాదా ద్ధర్మే చ పరమాం స్థితిమ్.
అపాంపతి రపాం భావం యత్ర వాంఛతినైషధః,
ప్రజళోత్తమగంధాఢ్యాః సర్వేచ మిథునం దదుః." (భార. ఆర. అ. 54)
"మిథునం=కుమారం, కుమారీంచ" (57. అధ్యా. 20 శ్లోకపు వ్యాఖ్య.)

- దీనిని గల్పినఁ దొమ్మిదివరము లగును.

మగు నన్లూనకుసుమితారూపవరమిం దుపేక్షింపఁబడెను * ధర్మబుద్ధి రూప యమదత్తవర వినియోగము నలు నుత్తరకథయందును, నందును నలకేళినీసంవాదసందర్భమందును స్పష్టముగా నగపడుచునే యున్నం దున నిక గొఱవడియున్న యింద్రసాక్షాత్కారరూపవరమునకు వినియోగము చూపుటకయి సంస్కృతభారతమున లేకున్నను నిందుఁ గథాంతగమున నలుఁడు యజ్ఞము చేసినట్లును నం దింద్రుఁడు ప్రత్యక్ష మైనట్లును వర్ణింపఁబడెను. (హ. న. 5-61, 62.)

ఆంధ్రభారతమున నీసందర్భమునఁ బాఠభేదము లున్నట్లును, గొన్నిటియందు సంస్కృతభారతభాగమున కవిరుద్ధముగనే యున్నట్లు 1915-వ సంవత్సరమున ముద్రితమగు శ్రీ వావిళ్లవారి ప్రతిలోనున్నది. కావునఁ గొన్నిప్రతులయందున్న "ధనదుఁడు స్వయంవరసభకు వచ్చుట" మున్నగు సంస్కృతభారతవిష్ణువిషయములను దెలుపు పాఠ భేదములు ప్రక్షిప్తము లని యెన్నఁదగును.

ఆ. వె. నలునకాని నలినదళనేత్ర వరియింప, దట్టె చూత మనుచు నమగవరులు
నలుగురును గడంగి నలరూపమున వచ్చి, రాస్వయంవరమున కతిరయమున.
(భార. అర. ఆ 2-53)

అనియిట్లుగ నన్నిప్రతులయందును నలుగురమరు దేవతలు మాత్ర మె వచ్చిన ట్లగపడుచున్నందున నయిదుగురు వచ్చి రని తెలుపునట్టియు సంస్కృత భారతవిరుద్ధము లయినట్టియుఁ బాఠభేదములు ప్రక్షిప్తము లనుటకు సందియ ముండదుగదా!

(5) దమయంతి తనప్రజను (సంతానమును) బుట్టినింటి కంపె నను నలకథాపక్షమునందలి యర్థమును నిర్వహించుటకయి రామరాజ భూషణుఁ డిందు హరిశ్చంద్రకథాపక్షమునఁ జంద్రమతి తమవెంట వచ్చు(పుర)ప్రజలను మరలించె నని గౌరనగ్రంథములోలేనిరీతిని వర్ణించి యున్నాఁడు. (హ.న. ఆ. 3-18)

---

*ఆ. వె. అతనికరతలద్వ్యానమర్దితములై, కందియును మహాసుగంధికుసుమ
తతులు తొంటియట్ల తమకంపు విడువక, యుండు నతనితేజ మున్నతంబు.
(భార. అర. 2-197)

కేశిని వచ్చినప్రఁదు నలుఁడు పువ్వుల నట్లు నలిపివేయుటకుఁ గారణమేమో తెలి యకున్నది.

హరిశ్చంద్రుని సర్వస్వమును స్వీకరించి విశ్వామిత్రుడు దక్షిణ తెమ్మన్నప్పు డప్పటికి ధనము లేదనియు నొకనెలలోపల నిచ్చెదననియు రాజు చెప్పినట్లుగ దేవీభాగవతమున నున్నది. (దేవీ. 7. స్కం. అ. 19-20)

అట్లయినను గౌరన ననుసరించి యిందు రామరాజభూషణుడు విశ్వామిత్ర క్రౌర్యప్రకటనమునకును స్వభావవర్ణనమునకును గావలయు హరిశ్చంద్రుడీసందర్భమున విశ్వామిత్రుని బరుషోక్తులాడినట్లు వర్ణించెను. దేవీభాగవతమునందును మార్కండేయపురాణమునందును దక్షిణాధనము నిమ్మని విశ్వామిత్రుడే పలుమాఱువచ్చి పీడించుచుండెనని వర్ణింపఁబడి యున్నది. అట్లయినను గౌరన ననుసరించి రామరాజభూషణుడును జమత్కారాతిశయమునకుఁ గావలయు విశ్వామిత్రుడు నక్షత్రకుని హవాలాచేసినట్లు నిర్ణించెను.

హరిశ్చంద్రునకు మాయామునియగపడి భంగింప యత్నించుటయు, బేతాళదవాగ్నిప్రభృతుల వృత్తాంతమును, దేవీభాగవతాదులలో లేకున్నను నట్టివానిని గౌరన ననుసరించి కథావస్తుపోషణమునకుఁ గావలయు రామరాజభూషణుఁడును వర్ణించియున్నాఁడు.

(6) హరిశ్చంద్రకథాపక్షమున గౌరన చెప్పిన బేతాళవృత్తాంతము సుఘటిత మగుటకు నలకథాపక్షమున నలుఁడు తాళవనమునఁ దిరుగులాడె ననుభారతమున లేనివిషయ మిందుఁ గల్పింపఁ బడెను.

(7) దమయంతి సుబాహుపురి కేగుమార్గస్థులతో నేఁగె ననునలకథాభాగము నిర్వహించుటకయి హరిశ్చంద్రకథాపక్షమునఁ జంద్రమతి మున్నగువారు కాశికిఁ బోవుమార్గస్థులతో నేఁగి రనువిషయము రామరాజభూషణునిచే నిందుఁ గల్పింపఁబడినది.

(8) హరిశ్చంద్రకథాపక్షమునఁనున్న నక్షత్రకపీడయుఁ, జంద్రమతి తన్నమ్ము మని రాజుతోఁ జెప్పుటయు మున్నగువిషయములు నిర్వహించుటకై భారతమున లేకున్నను దమయంతికి దీనుఁ డగుభర్తస్మరణమునకు వచ్చుట మున్నగువిషయములు (హ. న. 4-37.) నలకథాపక్షమున రామరాజభూషణునిచేఁ గల్పితము లయ్యెను.

మార్కండేయపురాణమునఁ జెప్పఁబడినరీతి నెవఁడో యొక విప్రుఁడు వచ్చి యంతధనము నిచ్చి చంద్రమతిని గొనుటగాని, పిదప నామె నంతక్రూరముగాఁ బీడించుటగాని సంభవించియుండ నేరదని కావలయు నావిప్రుఁడు కౌశికుఁడే యని దేవీభాగవతమున సవరింపఁ బడెను. * దాస్యదూషణము లేకుండుటకై ధర్మదేవత వీరబాహుఁ డయ్యె ననునట్లు పార్వతీపరమేశ్వరులే యాకాలకౌశిక కలహాకంతు లై రనుట యుచిత మని కావలయును. జండకౌశికనాటకమునందు వారు పార్వతీపరమేశ్వరులని కల్పింపఁబడెను. అట్లయినను గ్రౌర్యాతిశయసిద్ధికై గౌరన ననుసరించి కవి యిందును నాకాలకౌశికుఁడు కలిపురుషుఁడేయని చెప్పెను. శంకరకవిమాత్ర మొకచోఁ గలిపురుషుఁ డనియు, నొకచోఁ శని యనియుఁ జెప్పుట వింతగనున్నది. (శంకర. హరి. 5-183, 4-99).

పురాణములలో లేకున్నను జమత్కారాతిశయమునకును, స్వభావవర్ణనమునకును గావలయుఁ గాలకౌశికుఁడు హరిశ్చంద్రునకు దురుపదేశములను జేయుట, వ్యవసాయముఁ జేసికొమ్మనుట నక్షత్ర కుఁడు పుస్తకపుత్రాటితో రాజును బంధించి యమ్మఁ జూపుట మున్నగు నవి గౌరన ననుసరించి కవిచే నిందును వర్ణింపఁబడినవి.

చండాలరూపమున నున్నయమునికిఁ బ్రవీరుఁ డనియు వీరబా హుఁ డనియుఁ, దద్దాస్యకాలమున హరిశ్చంద్రునకు వీరదాసుఁ డనియుఁ బేరులు పురాణప్రసిద్ధములు యుక్తిసిద్ధములు నై యున్నవి. †

---

* "అథ వృద్ధో ద్విజః కశ్చి దాగత్యాహ నరాధిపమ్,
సమర్పయస్వ మే దాసీ మహం క్రేతా ధనప్రదః." (మార్క్. అ. 8.)
"శ్లో. ... ... కాశికో విశ్వరూపధృత్,
వృద్ధరూపం సమాస్థాయ హరిశ్చంద్రమభాషత,
సమర్పయస్వ మే దాసీ మహం క్రేతా ధనప్రదః." (దేవీభాగ.7.స్కం.22అ)

†"అ థాజగామ త్వరితో ధర్మ శ్చండాలరూపధృత్,
చండాలో2హ మిహ ఖ్యాతః ప్రవీ రేతి పురోత్తమే." (మార్క్. అ 8)
(ప్రవీరదానుఁడు వీరదానుఁ డనుఁ బడునుగదా!)
"ఇమం చ జర్జరం దండం గృహీత్వా యాహి మా చిరమ్,
వీరబాహో రయం దండ ఇతి ఘోషస్వ సర్వతః."(దేవీభాగ. 7స్కం 24. అ.)

ద్వాదశవర్ష పరిమిత మగుమిక్కిలి దుష్టమైనస్వప్నము ననుభవించి హరిశ్చంద్రుఁడు పరితపించుచు శ్మశానవాటియం దుండఁగా నచ్చటికి సర్పదష్టుఁ డగుపుత్త్రు నెత్తుకొని చంద్రమతి వచ్చి రోదనముచేయుటలో నామె దీనాలాపములం దాత్మకథలను విని హరిశ్చంద్రుఁ డామెనుబోల్చి కొని దుఃఖించి చితి వేర్చి దారపుత్త్రులతోఁగూడ నాచితిలోఁబడి దుఃఖ పారమునందుటకు సంసిద్ధుఁడై యుండ నింద్రాదులును విశ్వామిత్రుఁడును వచ్చి కాపాడి యాతని మన్నించిరని మార్కండేయపురాణమున వర్ణిత మయ్యెను. (మార్క్ం. 8. అ.)

విశ్వామిత్రప్రేరణమునఁ గాలకౌశికునిచే రోహితుం డడవికిఁ బంపఁబడినట్లును, నాముని యాజ్ఞ చేతనే యొకకృష్ణసర్ప మాబాలునిఁ గఱచినట్లును, బుత్త్రునివృత్తాంతము విన్న వెంటనే చంద్రమతి నడవికిం బోనీక కాలకౌశికుఁడు గృహకృత్యములు తీర్చి వెడలుమని యామె కాజ్ఞ యిచ్చినట్లును, నట్లామె వెళ్లఁగా నాయర్ధరాత్రమున నామెసు జారులు బాలఘాతిని యగునొకరాక్షసినిగా నెంచి వధ్యవధకుఁ డగువీరబాహుని కప్పగించి నట్లును, వాఁడు వీరదాసున కప్పగింపఁగా నతఁడు స్వామ్యాజ్ఞ దేశముచొప్పునఁ జంప సిద్ధుఁడై నట్లును, నప్పుడు చంద్రమతి తనమృత పుత్త్రుని దెచ్చి దాహసంస్కారము చేయువఱకు గడు విమ్మని ప్రార్థించి యాతనిసమ్మతిపై నేఁగి యామృతపుత్త్రునిఁ దెచ్చి రోదనము చేసినట్లును దేవీభాగవతమున మార్కండేయపురాణకథ సవరించి వర్ణింపఁబడెను. (దేవీ 7-స్కం. 25-26 అ.) (రాజసూయవిపాకరూపదుస్స్వప్నవృత్తాంత మిందులేదు.) అందు విశ్వామిత్రుఁడు ప్రార్థించినసమ్మము తఱుకుఁ డని సవరించి గౌరన ననుసరించి కవి యిందును వర్ణించెను. అట్లు హరిశ్చంద్ర చంద్రమతు లొండొరులను బోల్చుకొనుటలో మంగళసూత్రదర్శన వృత్తాంతమును జంద్రమతి వధ్యవధకునొద్దకుఁ బంపఁబడుటకుఁ దస్కర వృత్తాంతమును గౌరన ననుసరించి యిందును రామరాజభూషణునిచే నౌచిత్యానుసారముగను గథావస్తుపోషకముగను వర్ణింపఁబడెను.

క. "భూవినుత నిన్నుఁ ద్రిభువన, పావను నళుఁ చి వని యెట్లు పలుకఁగ నగు న
ద్దేవి పవిత్ర పతివ్రత, గావున నళుచులకుఁ గానఁగా దనవద్యా !"

(భార: ఆది. 1-97)

అనుభారతములోని యుదంకునిభార్య పోష్యనకుఁ గానరాని

వృత్తాంతమె యిట్లుగ నాంధ్రప్రబంధకర్తలచే సవరింపఁబడి గ్రహింపఁ బడెనా యని యాలోచింప వలసియున్నది.

మార్కండేయపురాణము నందును, దేవీభాగవతమునందును హరిశ్చంద్రుఁడు చంద్రమతిని బోల్పలేకుండె ననియే వర్ణింపఁబడెను. (మార్క. 8 అ; దేవీభాగ. 7 స్కం. అ. 26) అట్లయినను నాయకుని ధీరోదాత్తతను జూపుటకుఁ గావలయు గౌరనమంత్రి ననుసరించి రామరాజభూషణుఁడును హరిశ్చంద్రుఁడు పోల్పియు నాకారగోపనము చేసికొని ప్రసంగించినట్లు వర్ణించెను. మృతబాలకుని జూచునపుడు రాజునకు లోహితుఁడు స్మరణకు వచ్చెనని మాత్రము పయిపురాణములం దున్నవి.

చంద్రమతి రోదనమువలన వారు తన దాసపుత్త్రు లని హరిశ్చంద్రునకుఁ దెలిసినపిదప నాతఁడు దుఃఖము నోర్వఁజాలక స్వామికార్యభంగమును దనసత్యవ్రతభంగమును బరిగణింపక భార్యాపుత్త్రులతోఁ గలిసి చచ్చుటకు సన్నద్ధుఁడయ్యె ననని పయిపురాణములం దున్నది.

అట్లయినను నాయకుని ఘనతకు లోపమును గూర్చునట్టి యను చితవిషయమును విడిచి గౌరనవలెనే రామరాజభూషణుఁడును, హరిశ్చంద్రుఁడు తనభార్య యని తెలిసినపిమ్మటసైతము మహాధైర్యముతోఁ జంద్రమతిని వధింప నుద్యుక్తుఁడయ్యె ననివర్ణించెను. అట్లే హరిశ్చంద్రుఁడు శ్మశానములోని పిండమ.లను దిని క్షున్నివారణము చేసికొనినట్లు పురాణములం దున్నను * నట్టివర్ణమున నాయకునిఘనత చెడు ననికావలయుఁ గవియు నిందు గౌరనవలెనె యౌచిత్యపోషకముగా నక్కాలమున హరిశ్చంద్రున కాఁకలిదప్పులు లేకుండు నట్లు దేవతలు ప్రసాదించి రని వర్ణించెను. (హ. న. 5-4)

?. నలకథా నిర్వాహణానురోధమున హరిశ్చంద్రకథాపద్ధతిమునఁ జంద్రమతిని దగాచేసిన దొంగపేరు పుష్కరుఁడని యిందు రామరాజ భూషణుఁడు కల్పించియున్నాఁడు. ఎందును వీనిపేరు పేర్కొనఁబడనం దున నిది విరుద్ధము కానేరదు.

---

* " నానాశ్మశానదహనక్షుత్క్షామవృత్తి పరాయణః "

(మార్కం. 7. అ; దేవీభాగ. 7. స్కం. 24.)

రోహితునకుఁ బట్టాభిషేకము జరిగినట్లును, హరిశ్చంద్రుఁడు భార్యతో స్వర్గమున కేఁగినట్లును, హరిశ్చంద్రునిదయవలన నయోధ్యా పురజనులకెల్ల నొకదినము స్వర్గసౌఖ్యము లభించినట్లును బురాణములం దున్నది. అట్లయినను నయ్యది నాయకలక్షణవిరుద్ధ మయి నాయకుని భూలోకవియోగమును జెప్పున దగుటచేతను, రసమునకును భంగము కలిగించున దగుటచేతను గావలయు గౌరన ననుసరించి రామరాజ భూషణుఁడును దానిని మార్చి హరిశ్చంద్రుఁడే రాజ్యము నంది సుఖించె నని వర్ణించెను. పురాణములలో హరిశ్చంద్ర నింద్రుఁడు కాపాడిన ట్లున్నను గాశీక్షేత్రమున నట్లు కాపాడినదైవతము పరమేశ్వరుఁడే యనుట యుచిత మని కావలయు నీశ్వరుఁడు ప్రత్యక్ష మయినట్లుగ గౌరనవలెనే రామరాజభూషణుఁడును వర్ణించియున్నాఁడు.

రామరాజభూషణుఁ డించుఁ గొన్నియెడల నొకపక్షమునందుఁ గావ్యములలో వర్ణింపవలసిన యష్టాదశవర్ణనములలోనివానిని వర్ణించుచు నన్యకథాపక్షమునఁ గథాభాగమును నడపుచు వచ్చెను. హరిశ్చంద్రకథాపక్షమునందలి బేతాళవధ (3 ఆ. 44, ప.) గాలివాన (3-46) దవాగ్ని (3-50) మున్నగు వానివర్ణనములును, నలకథాపక్షమున నలుఁడు దమయంతి నడవిలో విడిచి పోవుట (3-49), శుచి మున్నగు వారిని మదగజములు పీడించుట (4-23), బాహుకుఁడు ఋతుపర్ణుని రథమును ద్రోలుట (5-28),ఋతుపర్ణు నుత్తరీయ మెగిరిపోవుట (5-29), తాండ్రచెట్టు (5-30) మున్నగువాని వర్ణనములును బయి నుదాహరించిన రీతిని నడపినవే నైయున్నవి.

10. గౌరనమంత్రి హరిశ్చంద్రద్విపదలో వర్ణించినవానిలో హరిశ్చంద్రుఁడు కాశికిఁ బోవుమార్గమున మాయావసిష్ఠుఁ డడగపడినవృత్తాంతమును, సర్పవృశ్చిక శరభాదిపీడలును, గాలకౌశికుఁడు చంద్రమతి నింటికిఁ దీసికొనిపోయిన సందర్భమునఁ బురములోని బాలకులు కాలకౌశికుని బీడించినవృత్తాంతమును, గాలకౌశికశిష్యుఁ డడుగుకగోకటకుఁడు కాలకౌశికునకును నాతనిభార్య యగుకలహాకంఠికిని గలహాము పెట్టిన వృత్తాంతమును మున్నగునవి కథావస్తువున కంతగా సంబంధింపని వగుటచేతను, నంత యావశ్యకములుగ నగపడకుండుటచేతను గావలయు రామరాజభూషణుఁడు విడిచియున్నాఁడు.

వెనుక నుదాహరించిన రీతిని గొన్నియలంతిస్థలములుతక్కఁ దక్కిన గౌరనవర్ణించినకథపట్టుల నెల్లను విడువక మహాసమర్థతతో రామరాజ భూషణుఁ డీద్వ్యర్థికావ్యమునఁ గథాంతరముతో జోడించియున్నాఁడు. అట్లురామరాజభూషణుఁడు జోడించినజోడింపులు స్వభావసిద్ధములును రసౌచిత్యపోషకములును నైయున్నవనుటకుఁ గొంద ఱీగ్రంథమే గౌరనకును మూల మని తలంచుచుండుటయే నిదర్శనము. (చూ.పు. 44.)ఇఁక రామరాజభూషణుఁడు కథాద్వయమునందును జేసినమార్పులు పదింటిలోను గొన్ని రసౌచిత్యపోషకములును, మూలరచనములకుసయితము వన్నె నీయఁదగినవియును నైయున్నవి. కావున నట్టివి రామరాజ భూషణునకుఁ గొఱంతను గల్పింపఁజాలవు. రసౌచిత్యపోషణమునకై మూలమున లేకున్నను నవిరుద్ధము లైనసహజము లగుకల్పనములను గల్పించుటయును, జంద్రసూర్యోదయాదివర్ణనములను జేర్చుటయును, రసౌచిత్యభంజకము లగుననుచితకథాభాగములను విడుచుటయును సామాన్యముగాఁ బ్రబంధములకు సహజమే. ఇంకను ద్వ్యర్థికావ్యము లయం దర్థద్వయానుసంధానానుకూల్యమునకై మఱికొన్నియవిరుద్ధము లగునలంతిమార్పులను జేయుటయు విరుద్ధము కానేరదు. పింగళసూర నార్యుని రాఘవపాండవీయమున నిట్టిమార్పులు పెక్కుగలవు.

దశరథునకు సరయూతీరమున శాపము సంభవించినట్లు రామా యణమున నుండఁగా, రాఘవపాండవీయమునఁ దమసానదీతీరమునం దని మార్పఁబడెను. (రా.పా. 1-17-13.) రామాయణమున లేకున్నను భారత కథాపద్ధతిని గుంతీపాండుసంపాదము సుఘటిత మగుటకయి వసిష్ఠదశ రథసంవాదము కల్పితమయ్యెను (రా.పా. 139-50). అయ్యది దశర థుఁడు స్వయముగనే యశ్వమేధమును జేయ నెంచినట్లును, నాకాలమున సుమంత్రుఁడు తాను మును విన్నసనత్కుమారోక్తభావివృత్తాంతమును గ్రడించి తదనుసారముగాఋష్యశృంగుని దోడ్తెమ్మని చెప్పినట్లును నున్న రామాయణకథాభాగమునకు విలక్షణముగ నున్నది. భారతకథాపద్ధ తిని గలనారదాగమనము సుఘటిత మగుటకై రామ పరశురామ సంవాదఘట్టమున రామాయణమున లేనినారదాగమనముకల్పింపఁబడెను. (రాఘు. 2.65,66) ద్రౌపదీసమాగమవిషయమున నారదుఁడు పాండవులకు జేసిననియమపుసందర్భము మొదలుగ నర్జునుఁడుఖాండవదహనము

ఖాండవదహనము చేయించినసందర్భమునఅకుఁ గలభారతకథను నడపు టకై రామపరశురామసంవాదము రామాయణమునకు విలక్షణముగను మిక్కిలి పిచ్చిగను రామాయణకథాపక్షమునఁ బెంచి వ్రాయఁబడెను. (రాఘు.270-95)అందును రాముఁడు తనకుఁ దగినధనువు లేదనియనఁగాఁ బరశురాముఁడు నారాయణధనుస్సు నిచ్చె ననునది బొత్తిగా నసంగతమై యున్నది. (రాఘు. 2, 93-94)పయిరీతి ననేకస్థలములందు నూతనకల్పన ములు చేయఁబడెను. ఇఁక విడిచిపెట్టినభాగములును మార్చినభాగము లును మఱింత మేరమీఱి యున్నవి. సామాన్యవిషయము లటుండఁగా రామాయణార్థమునందలి సేతుబంధనవర్ణనము రామాభిషేకకథనము సైతము విడువఁబడినవి. అట్లే భారతార్థమునఁ గర్ణశాపాదులు, శల్య సారథ్యాదులు, సంజయురాయబారము మున్నగునవి ముఖ్యవిషయము లనేకములు విడువఁబడినవి. రామాయణార్థములోని హరి యగుసంగ దుని రాయబారము నాధారముగాఁ జేసికొని హరి యగుశ్రీకృష్ణుని రాయబారమాత్ర మే వర్ణితమయ్యెను. మహాసముద్రములవంటి రామాయణభారతకథలలోఁ బయిరీతిని జోడింపరానివానిఁ విడుచుచు వీలుపడిన కథాభాగమునుమాత్రము జోడించుచుఁ గథాభాగములను గవి నడిపించియున్నాఁడు.

భారతార్థము సుఘటిత మగుటకై సీతారాములరహస్యవృత్తాంత మైనట్టియు హనుమంతునకు సీత యొక యూనవాఁగ లంకలోఁ జెప్పి నట్టియుఁ గాకాసురవృత్తాంతము హనుమంతుఁడు రామసుగ్రీవులకు మైత్రిఁ గూర్చుసందర్భమున సుగ్రీవునితోఁ వర్ణించిచెప్పినట్లుగ మార్చి వర్ణింపఁబడెను (రాఘు. 3, 105-106). మహాభారతమునందు ధర్మరాజ పరాజయానంతరము దుశ్శాసనవధ వర్ణింపఁబడియుండఁగా, నిం దర్థాంత రానుకూల్యమునకై తద్విపరీతముఁగ వర్ణితమయ్యెను. (రాఘు. 4-18).

ద్రోణసేనాధిపత్యము మొదలు కర్ణుఁడు యుద్ధ మారంభించియు న్నట్లు భారతమునందుఁ జెప్పఁబడియుండఁగా, నిందు రామాయణార్థము లోని కుంభకర్ణయుద్ధారంభవర్ణనము సుఘటిత మగుట కయి సైంధవ వధానంతరమునఁ గర్ణుఁడు యుద్ధమున కారంభించినట్లు వర్ణింపఁబడెను. (రాఘు.4.164)ధర్మరాజు తమ్ములబలమును బ్రాపుగాఁ జేసికొని శల్యు నెదరించె ననుభారతార్థము సుఘటిత మగుటకయి శ్రీరాముఁడు సుగ్రీ

వుని బ్రాహ్మణుఁ జేసికొని రావణు నెదరించె నని రామాయణార్థమున వర్ణింపఁబడెను. (రాఘు. 4. 192.)

గ్రంథవిస్తరభీతిచే విరమించితినిగాని యిట్టిమార్పులు పెక్కులు రాఘవపాండవీయమున నగపడుచున్నవి. దుష్కరమగుద్వ్యర్థికావ్యకల్పనమున నిట్టివి దోషములఁగ నెన్నుట యుక్తము కాదు; కాన వెనుక నుదాహరించినహరిశ్చంద్రనలోపాఖ్యానము లోని యలంతిమార్పులును రామరాజభూషణుని కేమాత్రము లోపమును గూర్పఁజాల వని యెన్నఁదగును.

ఇఁకొకవిశేషము గలదు. రాఘవపాండవీయకర్త తనగ్రంథమునకు మూలగ్రంథములు రామాయణభారతము లని చెప్పియు వాని లోనికథలందు మార్పు లనేకములను జేసియుండెను.

"శా. లోకత్రాణరతిం దదాదిమమహీలోకప్రవేశోక్తభా
షాక్షుప్తప్రథమద్వితీయపదగుంజన్మంజుమంజీరగ
ర్జాకల్పామలరామభారతకథాసర్గంబుల న్నించువా
ల్మీకివ్యాసులఁ గొల్చెదం దదుభయశ్లేషార్థసంసిద్ధికిన్." (రాఘు. 1-8)

రామరాజభూషణుఁ డన్ననో మూలగ్రంథములలో లేనట్టియు శ్లేషోపయోగమునకయి కల్పించిన వనఁదగినట్టియు విషయములు లోక ప్రసిద్ధము లని స్పష్టముగా సూచించియున్నాఁడు—

ఉ. వారిచరిత్రముల్ ..... నేర్పు దలిర్ప నిట్లనున్. (హ. న. 1-5)

ఆంధ్రవ్యాకరణప్రకరణము.

ఆంధ్రపండితులు బాగుగ నెఱిఁగియుండుభాషాంతరము సంస్కృతముమాత్రమే యని సామాన్యముగాఁ జెప్పవచ్చును. అయ్యది వ్యవహారభ్రష్టమగుటచేతను, దుదికి నిలిచినభాషను శోధించి పండితు లనేకులు దానిని నియమించియుండుటచేతను, నట్లు నియమించువ్యాకరణము లనేకము లతిభూయిష్ఠము లయియుండుటచేతను, నాభాషయందు వ్యాకరణముల కసాధారణ మయినయధికారము గలదు. సామాన్యముగా వ్యాకరణమునకు లొంగనిపద మెల్ల దుష్టమే యని యందలి సిద్ధాంతము. ఇట్టి సిద్ధాంతముచేఁ గ్రమముగా వ్యాకరణమే భాషకు మూల మనువెఱిఁగియభిప్రాయముకూడఁ గొందఱకుఁ గలిగియున్నది.

అట్టిసంస్కృతములు మాత్రము బాగుగ నెఱిఁగియుండుటచే మనవారు తెనుఁగుభాషసైతము సంస్కృతమువలెనే వ్యాకరణములకు లొంగవలెననియు వ్యాకరణమునకు లొంగనిభాష గ్రాహ్యముకాదనియు నభిప్రాయపడుచున్నారు; కాని యాంధ్రభాష సంస్కృతభాషవలె వ్యవహారభ్రష్టమయి యేదోయొకయవస్థలో నిలఁబడియుండుదశకు రాలేదు. సంస్కృతమువలేఁ గాక యాంధ్రము వ్యవహారస్థ మగుటచేఁ దత్తత్కాలములలోనికవులు తత్తత్కాలములలోని వ్యావహారికపుఁబదములను వాడుకలను గ్రంథములయం దుపయోగించుచు వచ్చుచున్నారు. (చూ. మదీయవసు. విమ. 7 ప్ర) అట్టికవుల ప్రయోగముల నాధారముగాఁ జేసికొని తత్తదుత్తరకాలికు లగుపండితులు లక్షణ గ్రంథములను జేయుచు వచ్చిరి; కాని భాష స్థిరపడక పెరుఁగుచున్నదగుటచేతను, నట్టి లక్షణగ్రంథము లత్యల్పవిషయకములగుటచేతను, నట్టివానిలోఁగూడఁ గొన్నియల్పసంఖ్యాక గ్రంథమలె వెల్లడియయియుండుటచేతను నాంధ్రభాష సంస్కృతమువలె నియమింపఁబడఁ జాలనిదై యున్నది.

పయిరీతిని లక్షణము కొఱఁతపడి యుండుటచేతను, లక్ష్యగ్రంథములుసయితము కొన్నిమాత్రమే బయల్పడియుండుటచేతను, బయల్పడినవి సయితము ముద్రణాదులులేనికాలమున నపండితు లగులేఖకులు వ్రాసియుండుటచేఁ బ్రమాదభూయిష్టములై యుండుటచేతను, నిటీవలి వారు భాషను బాగుగఁబరిశోధింపఁజాలక యేదో యొకచిన్నలక్షణగ్రంథము నాధారముగాఁ జేసికొనియు, లేదా ఏదో కొన్నిప్రయోగములను జూచి వాని నాధారముగాఁ జేసికొనియు వానికి విరుద్ధమ్ములైయుండు ప్రయోగము లన్నియు దుష్టములే యనుకొనుచు వానిని దమతమ జ్ఞానమునుబట్టి యథేష్టముగా దిద్దివేయుచున్నారు. అట్లే కొన్నియెడల నర్థము చేసికొనలేక దిద్దుటయుఁ గలదు.

మఱియు ముద్రణములు లేనికాలమున గ్రంథములను వ్రాయువా రుచ్చారణస్థధ్వన్యనుకూలముగవ్రాయుచుండుట సంప్రదాయమై యున్నట్లగపడుచున్నది. ఆకారణముననే "ఉండ్డి చేనేనూ, చాతను, వయ్యాకరణులు, శేనాపతి, డౌవ్వారిక,గరియ్య,పాత్రుఁడు,కరుణతోడా" అను మొదలగు రీతులతోఁ బండితులను వ్రాసియుండుటచేతను, నర్థానుస్వార శకటరేఫసకళాదేశాదులను బాటింపక వ్రాసియుండుటచేతను,

మనవా రంగీకరింపనియగ్రాహ్యపదములను మఱికొన్నిటిని వ్యావహా రికభాషావాసనాబలమున వ్రాసియుండుటచేతను, లిఖితగ్రంథములను యథాస్థితముగఁ బ్రమాణీకరించుటకు మనవా రంగీకరింపకున్నారు. అక్కారణమున వెనుక నుదాహరించిన సవరణము చేయునాచార మావశ్యకతలోనికి వచ్చి యంతకంతకును బలపడినది.

పయి నుదాహరించిన కారణములచేత నాంధ్రభాషను నియమించుటయే దుర్ఘట మయియున్న దని చెప్పవచ్చును. సంస్కృతమువలె నదియు వ్యాకరణములకు లొంగియుండవలె నందమా! ప్రాచీనవ్యాకరణము లత్యల్పవిషయకములగుటచేతను భాష వ్యవహారస్థమై పెరుగుచుండుటచేతను నవి భాషలోని యేకదేశమును సయితము నియమింపఁజాలకున్నవి. మహాకవులకావ్యములలోనిప్రయోగములను బట్టి నియమించుకొనవలె నందమా! అవి తప్పులతో నిండియున్నందున వానియందు లేఖకాదులప్రమాదమునఁ బడినతప్పు లేవో, లేఖకాదిప్రమాదజనితములని భ్రమించి పయినుదాహరింవినరీతి నత్యల్పములై యసంపూర్ణములైయున్నచిన్నవ్యాకరణముల నాధారముగాఁ జేసికొని యిటీవలిలాక్షణికులును బండితులును దిద్దివేసిన భాగము లేవో, నిజమయినకవిప్రయోగము లేవో తెలిసికొనుట దుర్ఘట మయియున్నది. ఈసందర్భమునఁ బయియంశములను బుజువుచేయుట కయి దిజ్మాత్రముగా నట్టి వ్రాతలను వానిసవరణములను జూపుచున్నాను.

సామాన్యముగావచనగ్రంథములందును వ్యాఖ్యానము లందును వ్యావహారికపదములు వేలవేలుగఁ దాళపత్రగ్రంథములలో నగపడుచున్నవి.ఆవిషయమున నితరగ్రంథముల నుదాహరించుట కన్నఁ బ్రస్తుతమగుహరిశ్చంద్రనలోపాఖ్యానవ్యాఖ్యానమునఁ గలపదముల నుదాహరించుటయే యుక్తమని తోఁచి యవ్వానినే యుదాహరించుచున్నాను.

హరిచ్చంద్రనలోపాఖ్యానమునకు వ్యాఖ్యానము చేసినచిత్రకవి యనంతకవి కవులచరిత్రములో వ్రాసినచొప్పున రామరాజభూషణునకుఁ బయి నేఁబదిసంవత్సరములలోపలివాఁడే కావుటంజేసియు నాతఁడును బండితుఁడే యయియుండుటంజేసియు నాతని ప్రయోగములును రామరాజభూషణుని ప్రయోగములవలె మనకుఁ బ్రమాణములె యనకతప్పదు. ఇఁక నట్టివ్యాఖ్యానము కవులచరిత్రములోఁ జేర్కొనఁబడిన

కాకరప ర్తికృష్ణకవి స్వయముగా వ్రాసినప్రతి నాకు లభించియున్నది. దానినుండి తీసి యుదాహరించెదను,అందును నెక్కడిదో తీసి చూపినచో నెంచిచూపి నట్లుండునేమో యని తలఁచి మొట్టమొదటిపద్యము నంతటిని, రెండుమూఁడు పద్యములటీకలలోని కొన్ని భాగములను జూపెదను.

"శ్రీవైదేహసుతన్ = సీతనున్ను భృగూద్వహజయశ్రీ=భార్గవ జయలక్ష్మినిన్ని, అబ్జభృచ్చాప = శివవిష్ణుచాపాలయొక్క, లీలావా ప్తి చాతను, అబ్జ శ్మంఖశశాంకౌచ, అమరఃవరియించుటకు సరిగాఁ జేసి వరి యించి యనుట.సత్ =లెస్సైన, కుశలవ త్త్వ=కుశలవులుగలుగుటచాతను, కుశలము గలుచుటచేతనున్ను, అమూల్యమైన మాంగళ్యదీక్షకు, ఆవా లంబగు, ఆపరి గ్రహయుగంబు = అపత్నీద్వయంబు, పత్నీ పరిజనాదాన మూలశాపాః పరిగ్రహాఃు, అమరఃు. అన్యోన్యస్నేహ్దంబునన్=అన్యోన్యస్నే హముచాతను, సేవింపన్, సత్కుశలవ త్త్వము సరిగా వున్నది గనుక వారుయిద్దరు అన్యోన్యస్నేహము చాతను సేవింపఁగా ననుట. తగు వొప్పుచున్న రామచంద్రుడు, శుభశ్రీ లిచ్చు మా కెప్పుడునూ. "సీ. నిఖిల=నీఖిలలో కానందనియ్య మైన, స్థిరా=భూమియందలి,ఉదూ్భతి= పుట్టువుచాతను, ఇట్లనిచప్పంగానే, స్థిరమైనఉదూ్భతిచాతనె, తో స్తున్నది. పొలుచు= వొప్పుచున్నది.

"ఉ. అంచిత...చరింపగా, చెరించేటట్టుగాదు, యిందుకు ధ్వని తార్థము, ఆరణ్యానకు బోయేరాముని పాదుకలు తీసుకున్నాడుగనుక, అకంటక = కంపలులేని, కోమలతాయుతమైన సరణియందు, రాముని నడపించెను. భరతుండు ఉచితజ్ఞుడనిన్ని, నిరంతరధ్యానము చేసే, భ్రమరకీటన్యాయాన సారూప్యము వహించె ననిన్ని తోఁచుచున్నది.

గ్రంథాంతమున లేఖకుం డగుకృష్ణకవి యిట్లువ్రాసియున్నాఁడు.

"క. సౌఖ్యముగ వ్రాసుకొన భూ, రిఖ్యాతపదార్థయుత వారిశ్చంద్రనలో
పాఖ్యానము కొంకరప, ర్త్యాఖ్యకులోద్భవుఁడు కృష్ణయాంవ్యాయుఁడు వడిక.
క. ఘనదుర్మతి వత్సరమం, దున పంతులసాంబశివునితోను వారిశ్చం
ద్రనలోపాఖ్యానము మే, లన కొంకరప ర్తికృష్ణయాఖ్యుఁడు వ్రాసెను."

పండితకవి యగుకృష్ణకవి పయిరీతిని వ్రాయుటనుబట్టి యాలో చింపఁగాఁ బూర్వకాలమున నట్లు. వ్రాయుచుండుటయే నిజమయిన సంప్రదాయ మని విశదమగుచున్నది. కృష్ణకవి వ్యాకరణజ్ఞానము లేని వాఁడనిగాని మాతృకకు సరిగా వ్రాయలేనివాఁ డనిగాని, తాను వ్రాయుచున్నది వ్యావహారికభాష యని తెలిసికొనలేనివాఁ డనిగాని చెప్పఁజాలము గదా!

ఒకప్పుడు బియే పరీక్షకుఁ బఠనీయగ్రంథముగా నెన్నఁబడి ముద్రింపఁబడుటలో శ్రీపూండ్లరామకృష్ణయ్య పంతులవారిచే నది యిప్పటివ్యాకరణములచొప్పున సవరింపఁబడెను గాని యందును వ్యావహారికపువాసనాబలమున వారియభిప్రాయము పూర్తిగా నెఱవేఱ దయ్యె.ఆవిషయము చూపుటకై వెనుక నధోరేఖాంకితములుగ వ్రాసిన వానికి వీరుచేసిన సవరణముల నిటఁ జూపుచున్నాను.

వ్రాతప్రతి. పూ. రా ॥ గారి ముద్రణము.		వ్రాతప్రతి. పూ. కా. గారి ముద్రణము.	
సీతనున్న	సీతను	ఎప్పుడునూ	ఎప్పుడుఁ
లక్ష్మినిన్న	లక్ష్మిని	ఆనందనియ్య	ఆనందనీయ
చాపాలయొక్క	ధనస్సులయొక్క	ఇట్లని చెప్పంగాని	ఇట్లుచెప్పఁగా
లీలావాప్తిచాతను	విలాసప్రాప్తిచేత	తోస్తున్నది	తోఁచుచున్నయది
అమరః	అమరము	చెరించేటట్లుగాను	సంచరించునట్లుగాను
సరిగాజేసి	సరిగాఁజేసి	యిందుకు	ఇందు
గలుగుటచేతనున్న	గలుగుటచేతను	అరణ్యానకుబోయే	అరణ్యమునకుఁబోయి
స్నేహంచాతను	స్నేహముచేత	తీసుకున్నాఁడుగనక	తీసుకొనెఁగావున
సరిగావున్నది	సరిగానున్నది	చేశే	చేసి
గన్క	గనుక	న్యాయాన	న్యాయముగా
వారుయిద్దరుఅన్యోన్య	వారిద్దఅన్యోన్య	వహించెననిన్ని	వహించెననియు
వొప్పుచున్న	ఒప్పుచున్న	తోంచుచున్నది.	స్ఫురింపుచున్నది.
రామచంద్రుడు	రామచంద్రుఁడు		

అని యీరీతిగా సవరించియున్నారు. వీరు మంచిజాగ్రత్తను దీసికొనకపోవుటచేతనో మఱియేకారణము చేతనో వీరు సవరించిన టీక యందును బాలవ్యాకరణవిరుద్ధప్రయోగము లనేకము లగపడుచున్నవి. అట్టివానిని బయిసవరణపట్టికలో నధోరేఖాంకితములనుగాఁ జూపియున్నాను. "తిరస్కరించలేని (2 పుట.) తోఁచేఅర్థము (3 పుట.)

రామునిగుణమున్ను (4 పుట.) అర్థవైభవమున్ను, కాంతిసమాధు లనే కావ్యగుణములయొక్క ఆయతిన్ని, శబ్దశక్తు లనేమూటి యొక్కధురం ధరిత్వమున్ను లేకనే, కన్నులెట్టి జేసినట్టయిన = కోపముపచ్చిన యనుట, ద్రవ్యవైభవమున్ను, ఆయతిన్ని. (6 పుట) అనుమొదలగు నవి యందు లెక్కకు మిక్కిలిగ నున్నవి. విస్తరభీతి నుదాహరింపలేదు.

ఇక నిటీవలిలాక్షణికులును బండితులును మఱికొన్ని గ్రంథ ములం దన్యాయ్యముగా దిద్దినస్థలములను గొన్నిటిని జూపెదను.

" గేయవిశారదఁ జేసె కూఁతురిఁ " అను వసుచరిత్రములోని 'కూతురిఁ' అనునది బాలవ్యాకరణముచే గ్రామ్యమగును (బా. ఆచ్చి. 2 సూ.)గాన నచ్చో 'కూఁతున్ఁ' అని సవరించిరి. పరిశీలించి నచో "కూఁతురిఁ" అనునది యసాధువు కానేరదు.

"గీ పరగ 'కూఁతురు' శబ్దంబుపైరుకార, మెక్కపలుకునపైనను నుండుఁబాయు
పెక్కపలుకుల పైనను దక్కిపోవు, గూతురు బడశెగూతుగా గోర ననగ."
"క. కూతులచేగూతురిచే." (కావ్యా. చూడా. 8ఆ. 79 తాళపత్రము.)
"సీ. పంటతామరకంటిదంట గూఁతురిమోవి." (అహోబల. 518 పేజీ.)

కావ్యాలంకారచూడామణి మొదలగు ప్రాచీన వ్యాకరణములు 'రక్షించుట, రక్షింపుట, అని యిట్లిల్లయెడలను 'ప' కారరూప ముండుట కంగీకరించుచున్నవి:

"క కోపింపుట కోపించుట, కాపింపుట పనుల నొప్పఁ గాపించుట నా
నేపారునిట్టిపలుకులు, లోపుగ బహుళములు జగతిలో నెఱుఁగఁ దగున్."
(కావ్యా. చూడా. ఆ. 8. తాళ. 83)

ఆంధ్రశబ్దచింతామణి యహోబలపండితీయము మున్నగునవి రక్షింపుచున్నాఁడు.' అనుమొలగు స్థలములందును, అనఁగా బాల వ్యాకరణములోఁ జెప్పిన ముత్తుపరము కానపుడు సయితము పత్వమె నిత్యముగా రావలయు ననికూడ నంగీకరించుచున్నవి.

"అనుబంధప్రార్థనయో ర్ణా వ్యఞ్ శేకాదికే న చోఃపస్స్యాత్" (చింతామణి. క్రియాపరిచ్ఛేదము) నుతింపుచున్నాఁడు, పోషింపుచున్నాఁడు.
(అహోబల. 468 పుట.)

క. కావించుట కావింపుట, భావింపుట నతీయు దీని భావించు టనం
గా వెలయుఁ గృతులఁ దుహిన, గ్రావనుతాప్రాణనాథ ప్రమథసనాథా!
(కావింపుట సులభమే. కావించుటకు,) (సర్వలక్షణసార. ఆ. 2. 205 ప.)

అని యిట్లు కూచిమంచితిమ్మకవి పయి నుదాహరించిన కావ్యాలంకారచూడామణిలోని రీతినే చెప్పి తాను జూచినపుస్తకముల యందుఁ దటుచుగ "పకార" విశిష్టరూపములే యగపడుచుంటను బట్టి పత్వారూపము సులభ మనియు 'నికార' విశిష్టరూపమున నుదాహరించె దనసింము వ్రాసియున్నాఁడఁ. తాళపత్రగ్రంథములందును ప్రాచీన ముద్రణములందును సీపత్వారూపము తటుచుగ నగపడుచునే యున్నది.

"సీ. ... ... పెంపుదీపింపఁ బాలింపుచుండ" (శంక. హరి. 1-21.)

"ఈ. చంపక...సొంపగు...భా, షింపుచు." (ఏనుఁగులక్ష్మణకవి. రామవిలాసము.4.)

"సీ. కనకంపుననసొంపుకడనుంపురుచిపెంపు, పనిఁడితీఁగెలగుంపు మెసఁగలేదొ?"

(వసు. 8-69.)

"సీ. కనకంపురుచి పెంపుకడనుంపు బలితంపు." (హ. న. 2-40.)

"ఘనర్పుదురు" (హ. న. 2-51.)

"సీ. పితరులబుణము తీర్పెడునూనుఁ డెందని." (రా. పాం. 1-42.)

అని యిట్లు మహాకవుల గ్రంథములయందు కదల్పరాని ప్రాసాదినిబద్ధస్థలములందును 'పకార' విశిష్టరూపము లిప్పటికిని నగపడుచునే యున్నవి. కావునే ప్రౌఢవ్యాకరణకర్తకు మగల 'ప' త్వావిధానము చేసికొనవలసివచ్చెను. (ప్రౌఢక్రియా. 17 సూ.) అట్లయినను బాల వ్యాకరణమున నాగమచకారమునకు ముత్తు పరమగునపుడు పత్వము నిత్య మనియుఁ దదితరస్థలములయందు రానేరదనియుఁ, దుక్కుపరమగు నపుడు మాత్రము నెఱసున్న మీఁది యాగమచకారమునకు 'ప'త్వము విభాషను రావచ్చుననియుఁ జెప్పఁబడియున్నఁదున (బాల. క్రియా. 57 సూ.) నిట్లటిపండితులచేఁ బరిష్కృతములై ముద్రింపఁబడిన గ్రంథములందుఁ బయిబాలవ్యాకరణనియమములకు లోఁబడనిస్థలములందటి 'ప' కారవిశిష్టరూపములెల్ల 'చ'కారవిశిష్టములుగ సవరింపఁబడినవి. ప్రాచీన వ్యాకరణసమ్మతము లైనను నిపుడు ప్రసిద్ధిలోనున్న బాలవ్యాకరణము నకు లోఁబడనందున నట్టి'ప'కారవిశిష్టము లెల్ల నిపుడు మచ్చునకైన నగపడకున్నవి.విస్తరభీతిని విరమించితినిగాని పైరీతిసనరణములు పెక్కుగలవు.

ఆంధ్రభాష వ్యవహారస్థమగుటచే నాయాకాలములందు సద్వ్యవహారములోనికి వచ్చి పూర్వస్థితినుండి మాఱినపదములను గవులు

ప్రయోగించుచుండుటయు, నట్టివానినిఁ జూచి యాయా కాలములలాక్షణికులు వానికి లక్షణముల నొనరించుచుండుటయు, నట్టియపూర్వలక్షణములనుబట్టి యిటీవలివారు పూర్వగ్రంథస్థప్రయోగములను లేఖకాదుల ప్రమాదము లని మిషగల్పించుకొని దిద్దివేయుచుండుటయు జరుగుచువచ్చెను. మఱియు నాయాకాలపులాక్షణికులు స్వస్వపూర్వకాలస్థలక్ష్యలక్షణములను బరిశీలించుట కవకాశము లేక తమకు లభించిన గ్రంథముల కును దమకాలమున నున్నయాధ్యవ్యవహారమునకును ననుకూలముగా లక్షణములను వ్రాయుచుండుటయు, నట్టిలక్షణముల నాధారముగాఁ గొని యుత్తరోత్తర కవు లక్లేప్రయోగించుచుండుటయు, నుత్తరోత్తర లాక్షణికులు వానినిబట్టి లక్షణముల నొనరించుచుండుటయు సంభవించుచు వచ్చెను. కొందఱు లాక్షణికులు గ్రామ్యములని చెప్పినపదములు వారికంటెఁ బ్రాచీను లగుకవులగ్రంథములలోఁ నగపడుచుండుటయుఁ గలదు. ఆంధ్రభాషాభూషణాదులలో గ్రామ్యములని చెప్పఁబడిన 'ఆడ', 'ఏడ' మొదలగుపెక్కు పదములు తిక్కనాదులు ప్రయోగించి యుండుటచే నవి సాధువులే యని కూచిమంచితిమ్మనాదు లుదాహరించియున్నారు. లక్షణగ్రంథములకు మూలభూతము లగులక్ష్యగ్రంథము లెల్ల తప్పులతడకలై యున్నవని యంగీకరింపక తీరకుండుటచేతను, బయిరీతి నసమగ్రము లయిన లక్షణగ్రంథములు సయితము ప్రమాదభూయిష్ఠము లయియుండుటచేతను సామాన్యముగాఁ బ్రాచీనాంధ్రభాషను నియమించుటకుఁ దగినయాధారములు చాల వని చెప్పక తప్పదు.

ఒక్కొక్కగ్రంథమున కనేకములగు పలుదేశములలోని మాతృకలను సంగ్రహించుకొని యట్టివాని నెల్ల జాగ్రత్తతోఁ బరిశోధించి సందిగ్ధస్థలములయం దనేకమాతృకలయందు సంవాదముగా నుండునది గ్రాహ్య మని యెన్నఁదగు నని కొందఱు విమర్శకు లభిప్రాయపడుచున్నారు. అట్టియభిప్రాయ మనుసరింపుబడివాట్లను సవరించుకొని యర్థము కానిపద్యములనర్థముచేసికొనుటయందు బాగుగ నుపచరించునుగాని లేఖకాదులు దిద్దినవానిని నిర్ణయించుటయం దంతగా నుపచరింప దని తోఁచుచున్నది. మఱియు నట్లనేకములగు ప్రతులను బ్రతిగ్రంథమునకు జతపెట్టుకొనుటయు సామాన్యముగా దుర్ఘటమని చెప్పవచ్చును. ఇంతియగాక లేఖకాదులు పయిరీతిని యథేష్టముగా సవరించుచు వచ్చినందున సామా

న్యాయముగా ననేకస్థలములం దట్టిసంవాదమును సంభవింపనేరదు. ఒకప్పుడు కొన్నియెడల సంభవించిన సంభవింపవచ్చును గాని, పెక్కు-స్థాలిత్యముల తోడను దిద్దుబాటులతోడను నిండియుండునట్టిమాత్రకలను సందేహ నిర్ణాయకములనుగా గ్రహించుట సరికాదని చెప్పుట సాహసముకాదు. యథాస్థితిగా గ్రహింపఁదగిన నిర్దుష్టమగుమాత్రక యొకటియైనఁ గల దని యెవ్వరును జెప్పఁజాలరుగదా! ఈవిషయమును వెనుక నే నుదా హరించి చూపియేయున్నాను. ఇంతియకాక యాయాకాలములందుఁ బ్రసిద్ధములయి వాడుకలోనికి వచ్చియుండు వ్యాకరణములయైక్యమును బట్టియు, నాయాకాలములవ్యావహారికాంధ్రముయొక్క యైక్యమును బట్టియు, సవరణములలో నట్టిసంవాదములు లభించినను లభింపవచ్చును. అంతమాత్రమున నట్టి సంవాదము కవిప్రయుక్తతను దృఢముగా స్థాపింపఁజాలదుగదా! మఱియు మనకు దొరకు మాత్రకలెల్ల సుమారు రెండుమూఁడువందల సంవత్సరములలోపలివేగదా! తఱచుగా వాని లోనిసవరణము లాంధ్రశబ్దచింతామణ్యాప్పకవీయాదుల ననుసరించియే యుండును. 'వర్తింపుచున్నాఁడు' మున్నగుచోటులందలి పత్వరూపము చింతామణ్యాదులకు సమ్మతమైయుండుటచే సామాన్యముగా వ్రాత ప్రతులందెల్లఁ బత్వరూపమే వెలయుచుండుటలేదా? ఇటీవల వాడుక లోనికి వచ్చిన బాలవ్యాకరణమున కట్టిప్రయోగము సమ్మతము కాకుం డుటచే నట్టిప్రయోగము లిపు డంతటను నంతరించియుండలేదా? ఇట్టి కారణములచేఁ గల్గు సంవాదములు ప్రమాణము లని గ్రహించుట సరియా? అప్పకవికాలమునకే లాక్షణికులు తమతమమతములకు విలక్షణ ములుగా నుండువాని నంగీకరింపక సవరించుచు వచ్చిరని యాతఁడు చెప్పిన "నన్నయముఖ్యసత్కవి....." అను పద్యము (చూ. పు.88.) వలన స్పష్టపడుచున్నదిగదా!

అగదఱ్ఱ-అందఱ్ఱ, పటుచు-పఱచు, తఱచు-తటుచు, నడచు -నడుచు, త్రాగు-తాగు, ప్రోగు-పోగు, క్రాగు-కాగు, పగుల్చి-పగిల్చి, కనుపెట్టు-కనిపెట్టు, ఉదుకుట-ఉతుగుట, బ్రదుకుట-బ్రతుగుట, పురు టిల్లు-పురిటిల్లు, లోఁబడు-లోపడు, చక్కఁబాటు-చక్కపాటు, అను మొద లగు ద్వైరూప్యములలో నేవి సాధువులో నిర్ణయించుట కాధారములు బొత్తిగాఁ జాలకున్న వని చెప్పకతీరదు.

కావుననే వ్యవహారస్థభాషల సాధుత్వాసాధుత్వములను నిర్ణయించుటకుఁ దత్తత్కాలస్థమగుసద్వ్యవహారమునే ప్రమాణముగ గ్రహింపవలయు నని భాషాశాస్త్రజ్ఞులగుప్రామాణికులు సిద్ధాంతము చేసియున్నారు. మనశబ్దరత్నాకరాది కోశములలో నున్నపదములలో నర్థాధికపదముల కీసిద్ధాంతమే గతి యనక తప్పదు గదా!

ఏరీతిని దత్తత్కాలస్థ సద్వ్యవహారములు తత్తత్కాలస్థ ప్రయోగముల సాధుత్వాసాధుత్వములకు నిర్ణాయకములైయున్నను పూర్వకాలస్థప్రయోగముల సాధుత్వాసాధుత్వములకు నిర్ణాయకములు కాఁజాలవిం జేసిఁను నట్టివానిని నియమించు తత్తత్కాలరచితవ్యాకరణములు సంపూర్ణసామర్థ్యము గల్గియుండవిం జేసియు, లక్ష్యగ్రంథములు వెనుకనుదాహరించిన రీతిని బ్రమాదభూయిష్ఠము లయి యుండుటం జేసియుఁ, గొన్నివిషయములందుఁ బ్రాచీనకవుల ప్రయోగము లెవ్వియో తత్తద్విషయములందు వారివారి యభిప్రాయము లెట్టివో యని నిర్ణయించుట దుష్కర మని చెప్పక తీరకున్నది.

పయి నుదాహరించిన చిక్కులను బరిశీలించియే కావలయును మన లాక్షణికు లీక్రిందిసిద్ధాంతము నంగీకరించియున్నారు ఆంధ్రభాషలోనిప్రాచీనవాఙ్మయమెల్ల సామాన్యముగా ఛందోయతిప్రాసములతోఁ గూడినదే యయియుండుటచేతను, నట్లే యమకశ్లేషకవన మనేక కవులచే నాదరింపఁబడియుండుటచేతను ఛందోయతిప్రాసశ్లేషయమకాదులచే నిబద్ధము లయి సామాన్యముగా మార్పవలనుపడక యుండుస్థలములే సందిగ్ధవిషయనిర్ణాయకము లగునని సిద్ధాంతము చేసికొనిరి. కావుననే సామాన్యముగా లక్షణకర్తలు తాముచెప్పిన లక్షణములను జూపునపు డట్లు సామాన్యముగా మార్పరాని ఛందోయతిప్రాసశ్లేషాది నిబద్ధస్థలములను జూపుటయే సంప్రదాయమై యున్నది. ఆయాకాలముల కవులెల్లరును నియమముగా వానిని బాటించుటచే వా రట్టిస్థలములందుఁ బ్రయోగించినప్రయోగములు వారికి సమ్మతము లని గ్రహించుటయుచితముగాని, యతిప్రాసశ్లేషాదినిర్బంధములచే నట్లుకవులు ప్రయోగించి రనియును వానిని గ్రహింపరా దనియును దలఁచుట యుచితముకాదు. దిద్దుటకు వీలుపడినస్థలములు లేఖకప్రమాదజనితము లనియు దిద్దుటకు వలను పడనిస్థలములు యతిప్రాసాది ప్రతిబంధజనితము లనియుఁ

జెప్పి యథేష్టముగా సవరించుచుండుట యెంత యసంగతమో యర యుఁడు. అట్లయినచో నీక నెద్ది సందిగ్ధస్థలమును నిర్ణయించుటకు వీరి కాధారమగునో తెలియ రాకున్నది.

ఛందోయతిప్రాస శ్లేషాదులచే నిబద్ధములగు మహాకవి ప్రయోగము లను మన్నింపక తీరకుండుటచేతనేగదా యప్పకవి తనకు సమ్మతము కాని ప్రయోగములు లేఖకాదిప్రమాదజనితములని చెప్పి దిద్దనారంభించెను.

ఉ. "నన్నయముఖ్య సత్కవిజనంబుల కావ్యములందు లేఖకుల్
గొన్నియుఁ బాఠకాధములు గొన్నియుఁ బోకడపెట్టఁ దక్కువై
యున్నెడఁ జూచి జానపదులోడక దిద్దినతప్పులెల్ల నె
ల్ల న్నిజ మందుఁ గైకొనిన లక్షణవేత్తలు సమ్మతింతురే? (అప్ప. 3. 207)

ఈ సందర్భమునఁ జెప్పినయప్పకవి వాక్యము కొంతవఱకు సంభ వింపఁదగిన దైనం గావచ్చును గాని యాతఁడు చేసిన దిద్దుబాటులు మాత్ర మసంభావితము లని చెప్పక తప్పదు.

"ఏ, మన్నఁగొఱంత లేదు మణిమండనముఖ్యము లైనకాను కల" అను సులక్షణసారోదాహృత ప్రయోగము లేఖకప్రమాదజనిత మనియు "ఏ, మన్నఁగొఱంత లేదు మణిహారము లాదిగఁ బెక్కుకాను కల" అనునది నిజమయినపాఠ మనియు వ్రాసియున్నాఁడు. లాక్షణికో దాహృతము లగునిట్టివి లేఖకాదిప్రమాదజనితము లనుట యసంగత మనుటకు సందేహము లేదు గదా!

పయిరీతినే యప్పకవి 'ఱల' ల యతి తన కిష్టము లేనందున "రో లంబొలక యోర్తు గ్రుంకి బిసవల్లు ల్దున్ని" అను సహజ మగుపాఠము రామరాజభూషణకవిప్రయుక్తము కాదనియు నందు "లోలంబొలక" అనునది నిజమయినపాఠ మనియువ్రాసియున్నాఁడు. (చూ. ఆ. 3. 278) పైపాఠములయర్థమును బాగుగఁ బరిశీలించినపుడు 'రోలంబొలక' అను పాఠమే కవిప్రయుక్తమని యెట్టివారికిని స్ఫురింపకపోదు. మఱియు "రా యంచ కాళ్లఁ దొలకయమున్న" అని రామరాజభూషణుఁడు వేఱొక చోట 'ఱల' లకు యతిని ప్రయోగించియుండఁగా, నిట 'ఱల' ల యతికి వెఱచి సహజ మగుపాఠమును విడుచుకొనుట యసంగతము కదా! అప్పకవి చేయమఱచినను వసుచరిత్రటీకాకారుఁడు మాత్రము మఱవక పై "రాయంచకాళ్లఁ దొలకయమున్న" అనుదానినిసైతము సవరిం

చెను. అచ్చట 'ర్ల'ల యతియే గాక 'తవ్వులు' అనుదానికి 'తౌలు' అను రూపాంతరము లేనందున నపశబ్దముగూడ నంగీకరింపవలసివచ్చు ననిచర్చించి "కలహంసకాళ్లఁ దవ్వులయమున్న" అని దిద్దివేసియున్నాఁడు. (వసు. 3-163-వ పద్యవ్యాఖ్య.) కాని, "సు,స్థిరు నిను మాధవుం డను మతి న్వానుదౌలెద మాడఁగంబునక" అని 'తౌలు' అనునది పింగళసూరనచేఁ గూడఁ బ్రయోగింపఁబడియున్నది.

"ఏతేన 'రాయంచకాళ్లఁదౌలకయమున్న" ఇత్యాదికపిప్రయోగాణాం నకించి దప్యసామంజస్య మితి ధ్యేయమ్."అని యహోబలపతి వ్రాసియున్నాఁడు (అహోబల. 138. పుట)

"భా, రమునంబుచ్చుచు వగమానవిపహగ్లానిక మఁది గుందుచుక"అని పిల్లలమర్తిపినవీరభద్రుఁడుసయితము'ర్ల'లయతిని శాకుంతలా పరిణయమునఁ బ్రయోగించియున్నాఁడు. కావున వ్యాఖ్యాతచేసినపయి సవరణము సాహసమూలక మని యెన్నఁదగియున్నది.

ఇట్లే యప్పకవి "ఱురు"లకు యతిని జెప్పియుండనందున సులక్షణసారమున నుదాహరింపఁబడిన యనంతుని ఛందోదర్పణములోని "విలసద్ర్పకారమును వ,ట్రులు విరమణ మొందు శౌరి ఋషులకు" అను చోట "విలస ద్రి కారమును మఱి,రిలవి విరమ మొందు శౌరిఋషులకు" అని యిట్లధునాతనులు నిశ్శంకముగా సవరించిరి. ".....సహస్రా, క్షోహిణు లట్లగుట మీరు చూడరె యెందుక "అని తిక్కన ప్రయోగించి యుండఁగా నక్షోహిణి యసునది తప్పనుకొని, యచ్చో నిటీవల ముద్రిత మగు శ్రీవీరేశలింగము పంతులు వారు సవరించిన భారతమున "సహస్రాక్షౌహిణు లట్లగుట మీరు గానరె యెందుక" అని సవరింపఁబడెను; కాని,

క. "పూనుకొనియక్షశబ్దము, నైనూహినిశబ్దమున్నఁ బటువృద్ధియగుక,
మానుగ గుణముం జెల్లును, దాన నఖండంబు స్వరము దనరుంగృతులక."

అను సులక్షణసారోదాహృతలక్షణము అక్షోహిణి అను పాఠమును సాధించుచున్నది. కూచిమంచి తిమ్మకవి తనసర్వలక్షణ సారంసంగ్రహమునందు.

క. "అక్షౌహిణి యనఁగా మతి, యక్షోహిణి యనఁగఁ గృతుల నాత్వోత్వంబుల్
లాక్షణికులు యతులిడుదురు, దక్షాధ్వరభంగ పాణితలసారంగా ! (ఆ. 2. 180)

అని లక్షణము చేసి పై నుదాహరించిన ప్రయోగమునే 'అఱో హిణి' అనునోకారవిశిష్టరూపమునకుఁ బ్రమాణముగాఁజూపెను. పయి కారణములచే నిటీవలివారు చేసినసవరణము సాహసమూలక మనియుఁ గవిసమ్మతము కా దనియు విశదమగుచున్నదిగదా!

గ్రంథవిస్తభీతి నుదాహరింప నైతిని గాని యిట్లు మనవారు చేసినట్టియుఁ జేయుచున్నట్టియు సాహసైకమూలము లగుసవరణములు వేసవేలు గలవు. ఇట్లు సవరణముచేయుట యసంగతమె యయినను నిట్టి పని ఛందోయతిప్రాసశ్లేషానులచే నిబద్ధ మగుప్రయోగ మున్నపుడు దాని ననుగోధింపకతీరదనియు, నది యతిప్రాసశ్లేషాదినిబ్బంధజనిత మగుటచేఁ బ్రమాణము కాదనిచెప్పుట యాంధ్రలాక్షణికసంప్రదాయ విరుద్ధ మనియుఁ జెప్పుటలో మాత్రము ప్రబలసాక్ష్యము నిచ్చుచున్న దనుటకు సందేహము లేదు. కావున భాషానియమనవిషయమున నీ ఛందోయతిప్రాసనిర్బంధమును శ్లేషకవనమును మిక్కిలి యుపకారకము లనుట నిర్వివాదాంశము.

ఈసందర్భమున నింకొక్కవిషయమునుగూడ గ్రహింపవలసి యున్నది. ఛందోయతిప్రాసశ్లేషయమకాదులచే నిబద్ధము లగుస్థలము లందలిప్రయోగములకు సాధుత్వము నంగీకరించుట మాత్ర మేగాక వానిచే సాధింపఁదగినజాతుల యితరరూపములకు సయితము సాధుత్వము నంగీకరించుట యాంధ్రలాక్షణికులసిద్ధాంత మనిచెప్పవచ్చును. వేయేల? సామాన్యముగా నాంధ్రవాఙ్మయములోని లక్షణగ్రంథము లెల్ల నిట్టి సిద్ధాంతము నాధారముగాఁ జేసికొనియే యుత్పన్నము లయిన వని చెప్పుట సాహసము కాదు. అందును లాక్షణికు లర్థానుస్వార శకటరేఫ సరళాదేశాదినియమములను ఛందోయతిప్రాసశ్లేషాదుల నాధారముగాఁ జేసికొనియే కల్పించి రని నొక్కిచెప్ప నగును. ఇట్లు గానిచో ముద్రణ ములకు మూలభూతము లగు వ్రాతప్రతులయందు సామాన్యముగా నెచ్చటను నియమము గనపడని యర్థానుస్వార శకటరేఫ సరళాదేశాదు లను జెప్పుటలో లాక్షణికుల కున్నయాధార మేమి? ఈవిషయ మీ ప్రకరణమున ముందు వివరింపఁబోవు వ్యాకరణవిశేషముల విమర్శన మున విశదము కాఁగలదు. కావున రసవిషయమున నంతగా నుత్కృష్ట మనఁ దగని దైనను బయిరీతిని భాషానియామక మయి యాంధ్రభాష

కత్యంతోపయుక్తము లగుగ్రంథములలో నొకటి యనఁదగు ద్వ్యర్థికావ్యము సర్వవిధములను బండితాదరణపాత్ర మని చెప్పనటకు సందేహము లేదు.

సామాన్యముగా నిట్టికావ్యములందలి ప్రతిపద్యమును నేవో కొన్నిపదములను నియమించుచునే యుండును. తమమతమున కనుకూలించినను ననుకూలింపకున్నను జోహారుచేయవలయునే గాని యితరకావ్యములండువలె నిందు నిప్పటిపండితులు సాధారణముగా స్వాతంత్ర్యము చూపి దిద్దఁజాలరు గదా!

పయికారణములచే నిట్టిగ్రంథము లాంధ్రవాఙ్మయమున కలంకారమువంటి వనియు, నిట్టివి వ్యాకరణాదులకన్న నెక్కుడుగఁ బండితులచే నాదరింపఁదగిన వనియుఁ జెప్పుట యతిశయోక్తి కానేరదు.

శ్లేషప్రబంధములందలి ప్రతిపద్యమును నేవో కొన్నినియమములను స్థిరపఱుచుచునేయుండు నని యీవఱకుఁ దెలిపియేయున్నాను. ఆవిషయమును విశదపఱుచు నిట్టిగ్రంథమునుండి వ్యాకరణనియమన విషయములను గ్రహించుమార్గమును జూపఁదలఁచి కథారంభములోని మొదటిపద్యమును దీసి యుదాహరించుచున్నాను.

తే. అలరు మణివప్రవిలిత హేమాద్రినిషధ, నగరమవతంసమఖిలభూనగరములకు
లలితజయసంపదలఁ బొల్చునిలు పయోధ్య, లఘుగభీరాంబుపరిఖాకలాప మగుచు.

(హ. న. 1. 6.)

ఇందు 'అలరును' 'నగరములకును' 'అగుచును' అనుచోటులందలి ద్రుతలోపమును, 'నగరమవతంసము' అను మొదలగు స్థలములందలి యుకారసంధియు, ఛందోగణనియమమున మార్పరానివై వెలయుచున్నవి.

"వష్టిభాగురిరల్లోప, మవాపోరుషసర్గయోఃి" అనుసంస్కృత వ్యాకరణనియమమునకు 'వతంసము, అవతంసము' అనునవి శ్లేషమున నిబద్ధములై మార్పరాని లక్ష్యము లగుచున్నవి.

'అయోధ్య' అనుదానికి 'లఘుగభీరాంబుపరిఖాకలాపము' అనునది విశేషణ మగుటచే "మహతీతరంబు లగుస్త్రీలింగంబుల విశేషణంబులకుఁ గ్లీబత్వంబు విభాషనగు." (బాల. తత్స. 86. సూ.) అను సూత్రము రూఢమూల మగుచున్నది. ఇందు శ్లేషప్రతిబంధముచే 'కలాప' యగుచు అని సవరించుటకు వలనుపడదు.

ఇందలి చందస్సేషప్రతిబంధములచే 'ఇల్లు' శబ్దములోని లకార లోపము మార్పరానిదై "ఉకారంబుక్రింది ఉకారంబునకుం దుది నులులక్రింది నలలకు లోపంబు బహుళంబుగ నగు" (బాల. ప్రకీ. 7 సూ) అనుసూత్రములోని లకారలోపవిధానమునకుఁ బ్రమాణ మగుచున్నది.

'పాల్చు + ఇలు' అనుపదములనడుమ నకారము నిల్చు నను తద్ధర్మోకారసంధినియమము నిందలిస్లేషనియమము స్థాపించుచున్నది.

'ఇలు + పదోధి' అనుపదములసంధియందు వకారాదేశా భావ మిందలిస్లేషచే స్థిరపఱుపఁబడుచున్నందున, "న వికృతిశబ్దాత్పర తస్సాంస్కృతికానాం భవతి గసడదవాఃు" అను నియమము బలపడు చున్నది. (ఇట విశేషముగలదు. చూ. పు. 94)

పయిరీతినే ప్రతిపద్యమును ననేకము లగువ్యాకరణవిషయము లను స్థిరపఱుచుచుండును. విస్తరభీతి నట్టివానినెల్ల నుదాహరింపక ముఖ్యము లగుకొన్నిస్థలములను మాత్ర మిటఁ జూపుచున్నాను.

గసడదవాదేశము.

నిండుసున్నమీఁది గజడదబాదేశమువలెనే గసడదవాదేశము సయితము ప్రాసాదిస్థలములం దగపడుటచే నయ్యదియు నాగజడదబా దేశమువలెనె నిత్యముగా వచ్చుననియె ప్రాచీను లభిప్రాయపడిరి.

క. "పాసఁగం బల్కెడుచోఁ బొ, ల్పెసఁగిన ప్రథమాంతములపయిం గదిసి కడుఁ
బస నగుకచటతపల మును, గసడదవల్ ద్రోచి నిల్చుఁ గవిజనమిత్రా!

(ఆంధ్రభాషా. 62. ప.)

అట్టి యాదేశము కొన్నియెడల నగపడకుండుటచేఁ గావలయు నాంధ్రశబ్దచింతామణికర్త ద్రుతప్రకృతికప్రథమాంతములగు 'నేను' 'తాను' శబ్దములమీఁద నున్నపరుషములకును, నచ్చుతెనుఁగు శబ్దముల మీఁదనున్న సంస్కృత పదాదిస్థ పరుషములకును నట్టిగసడదవా దేశము రానేరదని చెప్పియున్నాఁడు. ఆస్థలములు తప్పఁ దక్కినయెడల నాయాదేశమును నిత్యముగానే విధించెను.

"గసడదవాస్స్యుఃు ప్రథమా, మాత్రాదాత్తాస్తదోర్వ్యైవై తే,
న వికృతిశబ్దా త్పరత, స్సాంస్కృతికానాం భవంతిగసడదవాఃు"

(ఆంధ్ర. చింతా. సంధి.)

ఈయాదేశము సమాసగతపదములకు కానేరదను గ్రంథకర్తృభి ప్రాయమును "గసడదవాస్వ్యాః పదాద్వాం ద్వే" అను పునర్విధానము వ్యక్తపఱచుచున్నది.

పయి నుదాహరించినరీతి నీయాదేశము నిత్య మని ప్రాచీను లభి ప్రాయపడి యుండుటచేతనే 'పతి+త్రాణము' (హ. న. 3. 43.) అనుచోట 'ద' కారాదేశమును జేసినయెడల నర్థాంతరమునకు భంగము గలుగును గాన నచట నాదేశాభావమునకు సాధుత్వ మెట్లని శంకించుకొని వ్యాఖ్యాత 'సమదాటోపారిపంక్తిరథుఁడు' అను మొదలగు రాఘవపాండవీయప్రయోగముల నాపిషయమునఁ జూపియున్నాఁడు. కావునఁ బయిరామరాజభూషణుని ప్రయోగము గసడదవాదేశము యొక్క యనిత్యతను స్థాపించుచున్నది.

మఱియు గసడదవాదేశవిషయమునఁ బయినుదాహరించిన ప్రాచీ నుల లక్షణము చాలదనియు, నాయాదేశము కళలమీఁద నున్న పురుషములకు సయితము రావచ్చుననియు 'ఒనర్చెదము, దమ్ము' (హ. న. 2. 38.) 'ఇపుడు, దమ, యంతికావాస్తి' (హ. న. 2.31.) అను ప్రయో గములు నిర్ణయించుచున్నవి.

ఇంతియకాక చింతామణికారుని యభిప్రాయము నొప్పున వ్యస్త పదములయందే గాక కర్మధారయాది సమాసములయందును నీయా దేశము రావచ్చునని "పలు, వగతుర" (హ. న. 1-53) అను ప్రయో గము సాధించుచున్నది. అయ్యది శ్లేషప్రతిబంధమున మార్పరానిదయి యున్నది.

'ఇలు+పదొంది' (హ. న. 1-53) అను స్థలమునందలి వకారా దేశాభావమున, "న వికృతిశబ్దా త్వరత స్సాంస్కృతికానాం భవంతి గసడదవాః" అను చింతామణి సూత్రము బలపడుచున్నదని వ్రాసియు న్నాను. (చూ. పేజీ. 92). అరయ నరయ నాచింతామణి సూత్రము "చ. జగము.....ఎం, తగుమఱుల్లైన" (భార. ఉద్యో. 1-286.) అను మొదలగు తిక్కయజ్వాది ప్రయోగములకు విరుద్ధమగుటచే

"పరుషా వా స్వరూపేణ ప్రథమాంతోపరి స్థితాః,
కాకా సంబోధనే చాపి వ్యవ్యయే కర్మధారయే.
అచేతనార్థకే శబ్దే ఇతి శృంగారభూషణః."

అను నధర్వణోక్తనియమమే బలపడుచున్నదనుట లెస్స. ఈ యధర్వణోక్తికిఁ గూచిమంచి తిమ్మకవి తనసర్వలక్షణసారసంగ్రహమున విపులముగా నుదాహరణములను జూపియున్నాఁడు. (1-98 మొ-118 వఱకు.)

పైవిషయముల కనుకూలముగా బాలవ్యాకరణమున నీవిధి బాహుళకముగాఁ జెప్పఁబడినను బయిన "విక్రతిశబ్దాత్ ....." అను నదియు నాంధ్రీకరింపఁబడుటమాత్రము వింతగనున్నది.

ఈ గసడదవాదేశమువలెనే గజడదబాదేశమును ద్రుతస్వత్వ ప్రభృతిస్థలములందు రాకుంటయుఁ బ్రాచీనలక్ష్యలక్షణ సమ్మతమైయున్నట్లగపడుచున్నది; కాని తద్విషయమును నిర్ణయించు ప్రయోగము లీ గ్రంథమున నాకు దొరకమిం జేసి యావిషయము లప్రస్తుతము లని యించుఁ జిన్నింపనైతిని.

◆ యడాగమసంధి ◆

"యశ్రుతి మార్ష్యా లఘుయం ప్రవదంతి ప్రాణతః పరంప్రాణమ్" అను చింతామణిలక్షణమున నున్నశ్రుతి శబ్దస్వారస్యమును బట్టి యీ లఘుయకార ముచ్చారణమునందు మాత్రమే వినఁబడుననియు నచట యకారమునఁ బ్రాయ నక్కఱలే దనియు నిచట స్వరమాత్రమునే ప్రాయవలయు ననియుఁ గొందఱు పండితు (అద్యతను) లభిప్రాయ పడుచున్నారు.

1. సీ. "పటుమహారంభేశభావంబు గని యతఁ, పదరూఢి నెఱపు గీర్వాణుఁడుండ" (హ. న. 1-80)

2. క. "వినుమయ్యశమధనాగ్రణి" (హ. న. 2-36. స.)

3. "ఆయతి వసుగుణై కాలంబనమూర్తి." (హ. న. 4-56.)

4. "ఎయ్యది.....ఇయ్యెడ కెయ్యెడం గలిగె" (హ. న. 4 57.)

అను మొదలగు నిందలిప్రయోగములు పై యభిప్రాయము సరియైనది కాదని నిర్ణయించుచున్నవి. స్వరమాత్ర లేఖనమున గురుయకార విశిష్టపదోపస్థితి కలుగక పయిస్థలములం దర్థాంతరమునకు భంగము గలుగును. మఱియు 2, 4 స్థలములయందలి ద్విత్వానుమాపకస్వరలేఖ

నము దుర్ఘటము. అట్టి స్వరలేఖన మర్థాంతరస్థగురుయకారద్విత్వాను మాపక మెట్లగును? 4-వ స్థలమునందలి ప్రాసగతి యేమగును?

తద్ధర్మోకారసంధి

"సీ. ... ...

ఉరుసత్వభయ మెల్లనుడిపితి వీయుప, క్రియకుమా టే మొనర్చెద, ముదమ్మునఁ
తే. గీ. గలుగఁ జేసితి ... దొరయఁజేయు, దే,వర రాజ్యంబు సిర ఫలింప."
(హ. న. 2-38).

ఈపద్యమునందు నలపరార్థమున 'దొరయఁజేయుదును+వీను' అనుచోఁ దద్ధర్మోకారసంధి యగపడుచున్నది. వ్యాఖ్యాతయగు చిత్ర కవియనంతకవియు నద్దాని నంగీకరించియే వ్యాఖ్యానము చేసియున్నాఁడు. కావున నీప్రయోగము "నస్యాత్తద్ధర్మోతః" అను చింతామణి నియమమున కనిత్యతను స్థాపించుచున్నది.

ఒకపక్షమున నట్టి వ్యాకరణవైరుధ్యమును మాపికొనుటకయి 'నీకు, దమయంతియనఁదగు కీర్తికాంతను. దేవర = దేవుఁడు, దొరయఁ జేయుఁగాక' అని యిట్లర్థము చేయుట కవకాశము గలదు గాని యది కవిహృదయము కాదు. "నీవు నన్నుఁ జంపెద వని భయపడుచుండఁగా నట్టిభీతిని బాపి నన్ను విడిచితివి. ఇట్టినీకు నేనేమి ప్రత్యుపకారము చేయుదును? అయినను నీకు దమయంతిని గూర్చెదను" అనునర్థమే కవిహృదయమై హృదయంగమముగా నుండును. హంస యాశీర్వచనము చేసెనను యసంగతము. ఆసందర్భమున హంస తాను ప్రత్యుపకారమును జేసెద ననునర్థమే సందర్భించియుండును. వేఱేల? దీనికి మూల మగు శ్రీహర్షుని నైషధమున నట్లె యున్నది.

"శ్లో. మృగయా న విగీయతే నృపైః రపి ధర్మాగమమర్మపారగైః,
స్మరసుందర మాం యదత్యజ స్తవ ధర్మ స్సదయోదయోజ్వలః.
శ్లో. పతగేన మయా జగత్పతే రుపకృత్యై తవ కిం ప్రభూయతే
ఇతి వేద్మి న తు త్యజంతి మాం త దపి ప్రత్యుపకర్తు మార్తయః.
శ్లో. త దహం విదధే తథాతథా దమయంత్యా స్సవిధే తవ స్తవమ్
హృదయే నిహిత స్తయా భవా నపినేంద్రేణ యథాపనీయతే.
(నైష. 2. 9, 13, 47.)

ఈసందర్భమున రామరాజభూషణుఁడు సంస్కృతనైషధభాగము నాంధ్రీకరించినవాఁడపోలె మిక్కిలిసరిగా వర్ణించియున్నాఁడు. విస్తరభీతి

సాభాగమెల్ల నుదాహరింపనైతిని. కాఁబట్టి హంసి "నేను నీకు దమయంతిని గూర్చెదను" అని చెప్పె ననుటయే కవిహృదయ మనవచ్చును. కవి కట్టిప్రయోగమం దభిప్రాయముగలదా? లేదా? యనువిషయము విచారింపఁదగినది కాని, యది దిద్దదగియున్నదా లేదా యని విచారించుట సరికాదుగదా! ఇంతకును నీతద్ధర్మోకారసంధిని గవి యిచ్చటనే గాక స్థలాంతరములందును ప్రయోగించియున్నాఁడు. ఇక్కవియే కాక మఱి కొందఱు మహాకవులును ప్రయోగించియున్నారు. అయ్యవి వరుసగాఁ జూపుచున్నాను.

సీ. తే. గీ. ... ... నే, మించి, నెయ్యంబుఁ బ్రభులయెడ నొ,

నర్పుదు, రుమహిమనలగుణంబులరసి

కరము ముదమందుదురు చిరగౌరవమున." (హ. న. 2-51.)

అను పద్యమునందును నలకథాపక్షమునఁ బయిరీతినె తద్ధర్మోకారసంధి యగపడుచున్నది. "ఏఁ=నేను, మించియొనర్పుదు"; అని యనంతకవియు వ్యాఖ్యానమును జేసియున్నాఁడు.

"దమయంతి! నీవు ప్రభులయెడ నెయ్యం బొనర్పుదువు" అని యిట్లిచ్చటసయితము వ్యాకరణాభిమానమున నసంగతముగ నర్థము చేయఁ గడఁగుట పరిహాసనీయము గదా! ఈసందర్భమునకు మూలమును శ్రీహర్షనైషధమునందలి మూఁడవసర్గమున (15 మొ. 20 శ్లో. వఱకు) జూడ నగును.

"కన నయ్యెడనఘు" (హ. న. 4-58) అను పద్యమునందును, కన నయ్యెడుఁ, అనఘు, అని యిట్లు ఛేదము గాన నందును దద్ధర్మోకార సంధి వెలయుచున్నది. అనంతకవియు నట్టిసంధి నంగీకరించియే వ్యాఖ్యానమును జేసియున్నాఁడు. ఇచట 'కన నయ్యె ననఘు' అని యిట్లు సవరించుటకును వలనుపడదు. అట్టిభూతార్థక్రియ యీసందర్భమున వర్తమానకాలబోధకక్రియవలె సందర్భించియుండలేదు. "నీయందు నానావనితల నేలి వర్తించుపిధ మగపడుచున్న"దనునర్థమె యిచట కవిహృదయ మనఁదగును,

"క. దును దరు లొరులకు.....వర్తమానార్థంబుల్"

క. అడిగెదు నడిగెద రనఁగా.....వరుసలో నుదాహరణంబుల్.

(ఆంధ్ర. భూష. 142, 148.)

"ఎఱుఁగు దఖిలంబు" (హ. న. 4-60.) అనుచోట సయితము హరిశ్చంద్రకథాపక్షమునఁ దద్ధర్మోకారసంధి యగపడుచున్నది. "ఎఱుఁగుదుఁ అఖిలంబు" అనియే ఛేదముచేసి యనంతకవి వాఖ్యానమును జేసియున్నాఁడు. ఇచ్చట "నీవఖిలమును నెఱుంగుదువు" అనునర్థము సందర్భింపనేరదు.

"చ. ఘనతరఘూర్జరీకుచయుగక్రియ గూఢము గాక ద్రావిడీ
స్తనగతిఁ దేటగాక యఱచా టగునాంధ్రవధూటిచొక్కపుం
జనుఁగవఁ బోలి తేటయును జాటుదనంబును గాక యుండఁజె
ప్పినయదె పో కవిత్వ మనిపించు నగిం చటుగాక యుండినఁ."

(బైచరాజు వేంకటపతి. పంచతంత్రము)

అనుపద్యమునందును "నగించుఁ + అటుగాక=నగించటుగాక" అని యిట్లు తద్ధర్మార్థకోకారసంధి ప్రయోగింపఁబడినది.

చ. ... ... చీడపుర్వు దాఁ
జెడఁగొఱు కింతెగాక పుడిసెండు జలం బిడి పెంప నేర్చునే? (భాస్కర. 18 ప)

అను భాస్కరశతకపద్యమునందును "చెడఁగొఱుకుఁ + ఇంతె = చెడఁగొఱుకింతె" అని యిట్లు తద్ధర్మార్థకోకారసంధి ప్రయోగింపఁబడినది.

మఱియు 'న స్యా త్తద్ధర్మోతః' అనుసూత్రముచేఁ దద్ధర్మోకారసామాన్యమునకు సంధి నిషేధింపఁబడియుండఁగాఁ బ్రయోగములను బట్టియే కదా యది ద్రుతాంతోకారమాత్రవిషయ మని యహోబల పతిచే వ్యాఖ్యానము చేయఁబడెను.

"సలుపుద మీనిదాఘుదివసంబులు" ఇత్యాది వచనాత్ 'న స్యా త్తద్ధర్మోతః ఇతి నిషేధో నాంతమాత్రవిషయ ఇతి జ్ఞాయతే" (అహో. 483. పు.) ఇట్టిస్థితిలోఁ బయి నుదాహరించిన ప్రయోగములను బట్టి యాసూత్రము నాంతసమీపక్రియాపదవిషయమునందు నైతము వైభాషిక మగుననుట యెట్లు విరుద్ధ మగును? విశేషణ విషయమున నీవఱకుఁ బ్రయోగములు నాకు లభింపలేదు. పూర్వలాక్షణికులు పూర్వ ప్రయోగములను వెదకుటలోఁ గొఱఁతపడి కొన్నిసామాన్యనియమములను జేయఁజుండటయు నుత్తరోత్తరులకుఁ దద్విలక్షణప్రమిత ప్రయోగములు దొరకినపు డాసామాన్యలక్షణములు సవరింపఁబడు

చుండుటయు లాక్షణికసంప్రదాయములే గదా ! వేయేల ? మొన్న మొన్నటిబాలవ్యాకరణకర్త ప్రయోగాన్వేషణము చాలక ధ్రుతాంత మగుభూతార్థకేకారసంధిని సంగ్రహింపఁజాలం డయ్యె! "చేసితి నచ్యు తార్చనము, చేసితచ్యుతార్చనము" (అహోబల. 190. పు.), "కొలిచితి నబ్ధిజ, కొలిచితబ్ధిజ" (అహోబల. 194. పు.) అని యిట్లుదాహా రించి యహోబలపండితీయమున నట్టిసంధి యంగీకరింపఁబడియున్నది.

"ఉ. గాండివి నొవ్వఁ బల్కితిటు" (భార. శాంతి. 1 ఆ. 1.)
"ఉనిచి తిపుడు" (భార. కర్ణ. 2.329.)
"చిక్కితని" (జై మి 8-131)
"పొందితనేక" (కుచేలో. 1-70.)

అని యీవిషయమున ననేకప్రయోగములను వెదకి మ-రా-శ్రీ గిడుగురామమూర్తిపంతులవారు ప్రచురించియున్నారు. పైరీతిప్రయో గములను.—

"అచాం సంధా ద్రుతోఽదృశ్యస్థితోఽపి చ భవేత్సదా"

అను నథర్వణవచనము సాధింపఁజాలియున్నది.

తద్ధర్థాకారసంధి

"ఉదంత తద్ధర్థకవిశేషణమున కచ్చు పరమగునపుడు నుగా గమం బగు." అనుసూత్రము చాలదనియు, నౌదంతతద్ధర్థకవిశేషణ మున కచ్చు పరమగునపుడును వానినడుమ నకారము నిల్చు ననియు సూత్రింప వలసియున్నదనియు, "సీ. ప్రబలమౌనీశ నిర్దయవృత్తి ..." (హ. న. 3-26) (ప్రబలమౌ + ఈశ = ప్రబల + మౌనీశ అనిచ్ఛేదము.) అనుపద్యములోని "ప్రబలమౌనీశ" అనుప్రయోగము వ్యక్త పఱుచుచున్నది. అహోబలపతి తద్ధర్థకవిశేషణములును ద్రుతప్రకృతిక ములే యని చెప్పి తద్ధర్థక ప్రథమపురుషైకవచనములకువలెనే వీనికిని సంధి నిషేధించినంతమాత్రమునచే నకాగవిధాన మక్కఱలేకయే యీసంధిలో నకారము నిల్చునని యభిప్రాయపడియున్నాఁడు. (అహో బల. 192 పు). చిన్నయసూరిగారు "నస్యాస్తద్ధర్తోతఃఁ"అనుసూత్రము లోని నకారమును జూచి భ్రమించియో లేక కారణాంతరమునచో తద్ధర్థకములుకళ లని తలఁచి వానిసంధిలో నకారమును గ్రొత్తగా

విధించిరి. ఒకపక్షమున బాలవ్యాకరణ కర్తయుఁ దద్ధర్తృకవిశేషణము లను ద్రుతప్రకృతికములుగానే తలఁచియున్నాఁడనియు, నచట సమాస మును విపక్షించి సామాసికద్రుతలోపమును జేయునప్పుడు నకారము నిల్చుటకయి యట్లు పునర్వ్యాధానము చేసె ననియుఁ జెప్ప నగును గాని "తృవర్ణకార్థంబునందెడి యెడువన్నియలకు" "వానికి లోపంబు బహుళంబుగా నగు" (బాల. క్రియా. 44, 45) అను బాలవ్యాకరణ సూత్రములచే సాధింపఁబడిన తద్ధర్తృకవిశేషణములు ద్రుతప్రకృతి కము లని చెప్పుటకు వలనుపడదుగదా!

← దార = భార్య. →

"దారాః పుంసి చ భూమ్న్యేవ"అను నమరకోశోక్తిని బట్టియుఁ, దదనుసారి యగు "దార...సం. వి. అ. పు. బ. అగ్నిసాక్షిగా పెండ్లాడిన పెండ్లామ" అనుశబ్దరత్నాకరగ్రంథమును బట్టియు 'దారములు' అనియే యుండవలయు నని తేలుచున్నది. అట్లయినను నద్దాని నేకవచన ముగఁ బ్రయోగింప నగుననియు నట్టియెడ ముపర్ణకవిగహితముగ 'దార'అని యుండవలయు ననియు.

"చ. ... ... ఈ

ద్ధతగతిఁ దద్ద్విజాధిపతిదారఁ దమిం గూడఁ బెం..." (హ. న. 4-30.)

అను రామరాజభూషణుని ప్రయోగము వ్యక్తపఱచుచున్నది.

"చ. ... ... సద్గుణై

కనిధినిజాగ్రదారహితకార్యభరాత్తత నుండఁ జూచి..." (రా. పాం. 1-39.)

('నిజాగ్రదార + హిత అనియు, సద్గుణైకనిధిని, జాగ్రత్ + రహిత, అనియు నుభయపక్షములందును భేదము) అని యిట్లు పింగళ సూరనా ర్యుఁడును నట్లే ప్రయోగించియున్నాడు.

దారశబ్దము స్త్రీవాచకమేయైనను స్త్రీలింగము కామించేసి "స్త్రీ లింగములప్రథమైకవచనంబునకు లోపంబగు" (బాల. తత్స. 57. సూ) సూత్రముచొప్పున లోపము రానేరదు గానఁ బుల్లింగ మగు నీదారశబ్ద మున కేకవచనప్రయోగము నంగీకరించినను నట్టియెడ'దారము'అనియె యుండవలయు నని బాలవ్యాకరణమువలనఁ దేలుచున్నది. అట్లే దాని టీకయందు బ్ర. శ్రీ. కల్లూరివేంకటరామశాస్త్రులవారు స్త్రీలింగశబ్దమునకు

స్త్రీవాచకపరముగా నర్థము చేసిరి; గాన నిచటి ప్రథమైకవచనలోపమును బాలవ్యాకరణము సయితము సాధింపఁగల దని యందమన్న నది సరి కాదు. సంస్కృతవ్యాకరణములందు స్త్రీలింగ స్త్రీవాచకశబ్దములు పర్యాయముగ వ్యవహరింపఁబడు సంప్రదాయమున్నను నాంధ్రవ్యాకరణము లందట్లు వలసుపడదు. కార్యభేదమునుబట్టి మహతీవాచకముల విషయమున స్త్రీవాచకశబ్దమును, సంస్కృతవ్యాకరణప్రసిద్ధ పారిభాషిక స్త్రీలింగ విషయమున స్త్రీలింగశబ్దమును వాడుట యాంధ్రవైయాకరణసిద్ధాంత మయియున్నది. కాన బాలవ్యాకరణసూత్రములోని స్త్రీలింగశబ్దమునకు స్త్రీవాచక మనియర్థము వ్రాయుట ప్రామాదిక మనఁదగును. "స్త్రీలింగ త్వేఒపి స్త్రీవాచకత్వాభావాత్" అని యహోబలపండితుఁడు స్త్రీలింగ స్త్రీవాచకశబ్దములు పర్యాయములు గావని విశదపఱిచి యున్నాఁడు.

"అస్త్రియా మి త్యధర్వణవచనే స్త్రీవాచకవ్యతిరిక్తానామితి వ్యాఖ్యానా న్న తన్వాదిభ్యో వువర్ణకవికల్పో విరుద్ధః"

స్త్రీలింగ మగుతనుశబ్దము స్త్రీవాచకము కాదు. కాన దానికి వువర్ణకవికల్ప ముండనగు ననియు స్త్రీవాచకములగు వధ్వాదిశబ్దముల కట్లుండ వనియు భావము. అని వేఱొకచోట సయితము స్త్రీలింగ స్త్రీవాచక శబ్దములు పర్యాయములు గావని (అహోబల. 296. పు.) యహోబలపతి వ్రాసియున్నాఁడు. వేఱొకచోటసయితము "సవస్త్వాత్వా తు "మిన్నేఱు శివజటావాసిని" ఇత్యుదాహృతం. తత్ర న కేవలం స్త్రీసమత్వం కింతు స్త్రీవాచకత్వ మప్యవ్యాహత మేవేతి త ద్రూప మపి సాధ్వేవ; 'ధరాపరాగపటలాక్రాంతంబు మిన్నేఱు'ఇతి రూపం తూభయేతి సూత్రేణ సమంజస మితి జ్ఞేయమ్" అను వాక్యములచే (అహోబల 320పు)శివజటావాసినియగు మిన్నేఱు గంగాదేవి గాన నచటి మిన్నేఱు శబ్దము స్త్రీవాచకమును స్త్రీలింగసమము నగుననియు ధరాపరాగ పటలా క్రాంతం బగుమిన్నేఱు ప్రవాహరూప మగునదీసామాన్యముగాన నది స్త్రీ వాచకేతర స్త్రీలింగసమ మనియు నహోబలపండితుఁడు వివరించి యుం డుటచేత నైతము స్త్రీలింగ స్త్రీవాచకపదములు పర్యాయములు కావని స్పష్టపడుచున్నది. అతివిస్తరమగు ననియు నప్రస్తుతమనియు నుదాహరింప విరమించితిని గాని, ప్రమితము లగునాంధ్రవ్యాకరణములం

దెచ్చుటఁ జూచినను స్త్రీలింగ స్త్రీవాచక శబ్దములు పర్యాయములు కావనియే విశద మగుచుండును.

కానఁ బయి నుదాహరించిన గుప్తార్థప్రకాశికావివరణము చొప్పునఁ బ్రథమైకవచనలోపము స్త్రీవాచకముల కగు నని యంగీకరించి నచో కళత్రము అను రూపము మహతీనపుంసక మగుకళత్రశబ్దమునకు సంభవింపనేరదు. అట్లే మహతీపుంలింగ మగుదారశబ్దమునకును, నహో బలపండితీయశబ్దరత్నాకరసమ్మత మగు 'దారములు' అను రూపమును నసాధువు కావలసివచ్చును. మఱియు స్త్రీవాచకేతర స్త్రీలింగములగు లతావిద్యాదిశబ్దములకుఁ బ్రథమైకవచనలోపము రాకపోవలసి వచ్చును. కాన గుప్తార్థప్రకాశిక చొప్పున నీసందర్భమున లక్ష్యసిద్ధి గలుగనేరదు.

ఇఁక "బహుత్వ మేవ దారశబ్దస్య పుంస్త్వమ్. ఏకత్వేతు స్త్రీత్వమేవ. తేన 'నిజాగ్రదార' నిత్యాదిరూప మపి సాధ్వేవ" అను నహో బలపతి వాక్యము చొప్పున దారశబ్దమున కేకత్వమున టాబంతత్వమునే యంగీకరించి 'దార' అనురూపమును సాధించుకొనుట వైయాకరణ హృదయమైయున్న ట్లగపడుచున్నది. ఏకత్వమునఁ బుంస్త్వము దార శబ్దమునకు శాసింపఁబడనందునఁ బయి యహోబలపతి సిద్ధాంతము విరుద్ధము కానేరదు. సర్వశబ్దసంబోధినీ కోశమునం దిది యాకారాంత స్త్రీలింగముగను వ్రాయఁబడియున్నది.

◆ దైవము = దేవుఁడు ◆

శా. ... ... హరి కాకుత్థాన్వయుం డై యితం
డే దైవం బని కల్పకప్రసవవృష్టిం బూజ గావించి రిం,ద్రాదుల్. (హ. వ. 1-22.)

అనుపద్యములోని 'దైవంబు' అను ప్రయోగము "దైవం దిష్టం భాగధేయం" అను నమరకోశోక్తిచొప్పున నదృష్టవాచకమాత్ర మే కాక దేవతావాచకము సైతము గావచ్చు నని వ్యక్తపఱచుచున్నది. కొందఱట 'దైవం బని' అనుచో 'దేవుండని' అని యిట్లు దిద్దినేయుట కును సాహసింతురు గాని యట్లు చేయుట సరికాదు. పింగళిసూరన సైతము—

"తే. గీ. ... పెదవేంకటాద్రిభూవరుఁడు సేయు
సేవ లింపుగఁ గైకొనుదైవమునకు. (రా. పాం...పీఠిక. 1-38.)

అని దైవశబ్దమును దేవతావాచకముగ వాడియున్నాఁడు.

"క. ఏలినవానిని దైవము, నాలిని బంధులను సముచితారాధనసం
శీలతఁ బ్రీతులఁ జేయని, పాలనుఁ డాఫలము లాసపడు మనుజేంద్రా!"
(భార. ఉద్యో. ఆ. 2.)

అని యిట్లు తిక్కయజ్వయుఁ బ్రయోగించియున్నాఁడు. "అమహన్నపుంసకముల కదంతములకు మువర్ణకం బగు" (బాల. తత్స. 39 సూ.) అను సూత్రమునకు బ్ర. శ్రీ. కల్లూరి వేంకటరామశాస్త్రులవారు "అమహత్తు లయిన నపుంసకలింగములకు మువర్ణకము వచ్చును" అని టీక వ్రాసియుండుటచే దేవతావాచక మగుదైవశబ్దము మహన్నపుంసకము గాన దానికి మువర్ణకము సిద్ధింపనేఁగ దని సందేహింపఁజనదు. 'అమహత్తులకును నపుంసకలింగములకును మువర్ణకము వచ్చు' నని సూరిగారి యభిప్రాయము గాన నిట దైవశబ్దము మహత్తైనను నపుంసకలింగ మగుటచే దానికి మువర్ణకము వచ్చుట నిర్బాధము. ప్రామాదిక మగు గుప్తాకృప్రకాశికావివరణమునుబట్టి సూరిగారికి లేనిపోనిదోషము లను గల్పించుట యుక్తముకాదుగదా! సూరిగారే 'దైవము' అని యా సూత్రమునకే లక్ష్యమును జూపియున్నారు. బ్రహ్మశ్రీ, వేంకటరామ శాస్త్రులవారి కర్తృకారయము నంగీకరించినయెడల సూత్రకర్తృ యుదాహరించిన దైవము అనునదియేగాక యమహత్పుంలింగము లగువృక్షము మున్నగునవియు నసాధువులు కావలసివచ్చును. మఱియు సూత్రకర్తకు సమ్మతము లగు 'మిత్రము, శరణము, పాత్రము, ప్రధానము, (బాల. తత్సమ. 19-39) దైవతము మున్నగు ననేక మహన్నపుంసకశబ్దము లసాధువులు కావలసివచ్చును.

"వ. సర్వోత్కృష్టంబు లగుతీర్థక్షేత్రదైవతంబులమహాప్రభావంబు."
(పాండురంగ. 1-207.)

"సీ. అత్యుత్కటప్రభావంబుల దీప్రమైన,
దైవతంబును గూడి ... ... (పాండురంగ. 1-195.)

అను మొదలగుకవిప్రయోగములలో నమహత్పుంలింగంబులకును మహన్నపుంసకములకును వానివిశేషణములకును వచ్చియున్నమువర్ణక మసాధువు కావలసివచ్చును.

భాలము = ఫాలము.

"సీ. పస మీఱు నేపేల్పు భాలసన్నుతహేతి" (హ. న. 5. 62.)

అనుచో నొకయర్థమున 'భా × లసత్ + నుత + హేతి' అనియు వేఱొకయర్థమున 'భాల (=ఫాల) సన్నుతహేతి' అనియు ఛేదము గాన దీనిచే ఫాలశబ్దపర్యాయ మగుభాలశబ్దము గల దని వ్యక్తపడుచున్నది. అయ్యది వాచస్పత్యాదికోశ ప్రసిద్ధమును నై యున్నది.

బాహకుఁడా? బాహ్లకుఁడా?

క. "భూరితరశాంతివాహకుఁ, డై రాజిలునయ్యలాబలారి కుడిగ నా
హారజలచింత లంత ను,దారతరాదిత్యకులదయాసంపత్తిఁ."' (హ. న. 5-5)

చ. "అతులిత...ఆ, ఖ్యతబహుదీప్తి వాహకుఁడు." (హ. న. 5-28.)

అను పద్యములందు 'బవ'ల యభేదము నాశ్రయించి హరిశ్చంద్ర కథాపక్షమున 'వాహకుఁడు' అనియుఁ, నలకథాపక్షమున 'బాహకుఁడు' అనియుఁ బదములను ఛేదముచేసి గ్రహింపవలసియున్నది. ఋతుపర్ణని దాస్యమున నున్న నలునకు నుకారమధ్య మగుబాహ్లకశబ్దమే సంజ్ఞ యై యున్నట్లు సర్వశబ్దసంబోధినీ వాచస్పత్యాది కోశములందు వ్రాయఁ బడియున్నది.

చ. "సకలగుణప్రసిద్ధుఁ డగు సర్వహితుం డగుఁజూవె యంచు బా
హ్లకునకుఁ బ్రీతితోడ విధియుక్తముగా నుపదేశ మిచ్చె." (భార.అర.2-177)

అని ఇట్లుకారమధ్యముగనే వాగనుశాసనుఁడును యతిస్థానమునఁ బ్రయోగించియున్నాఁడు. కావున నిచటి రామరాజభూషణుని ప్రయోగము సరిగా లేదని చెప్పవలసియున్నది. అట్లయినను సంజ్ఞానామముల విషయమున నిట్టి యలంతిమార్పులు కవి సమయసిద్ధము లై యుండుటచే నిది యొకవిరోధము కానేరదు. "ఎట్రాప్రెగడ, ఎట్రప్రెగడ, ఎట్రాప్రెగడ, ఎట్రతిరుమల, ఎట్రతిరుమల, ఎట్రతిమ్మ, ఎట్రతిరుమల, తిర్మల మున్నగు నామములలోని మార్పులు కవిప్రయోగప్రసిద్ధములే గదా.

లేదా? నలకథాపక్షమున 'బాహ్లక' అను నుకారమధ్యనామమునే గ్రహించి హరిశ్చంద్రకథాపక్షమున 'వాహక' శబ్దపర్యాయముగా వాహ్లక శబ్దమును సాధించుకొననగును.

శ్లో. "కృత్తద్ధితసమాసానా మభిధానం నియామకమ్,
లక్షణం త్వనభిజ్ఞానాం తదభిజ్ఞానసూచకమ్.

సంజ్ఞాను ధాతుదూపాణి ప్రత్యయా శ్చ తతః పరే,
కార్యా ద్విద్యా దనూబంధ మేత చ్ఛాస్త్ర ముణాదిషు."

అను వైయాకరణసిద్ధాంతములచొప్పున 'వహ' ధాతువునుండి ణుకారమధ్యవాహకశబ్దమును గల్పించుకొనుట విరుద్ధము కానేరదు.

ఇంక వ్యాకరణములయందుఁ జూపఁబడిన ప్రక్రియనే యవేక్షింప వలయు నన్నయాగ్రహ మున్నచో "మృగయ్వాదయ శ్చ" (ఉణాది ప్రథమపాదము.) "ఏతే కుప్రత్యయాంతా నిపాత్యన్తే మృగం యాతీతి మృగయు ర్వ్యాధః, దేవయుర్ధార్మికః, మిత్రయు ర్లోకయాత్రాభిజ్ఞః ఆకృతిగణోఽయమ్" అను సిద్ధాంతకౌముదీగ్రంథము ననుసరించి యాకృతిగణ మగు మృగయ్వాదులలోఁ జేరిన దనఁదగు. ణ్యంత మగు 'వహ' ధాతువునకు 'కు' ప్రత్యయముచేసి వాహ్యశబ్దమును సాధించి దానినుండి స్వార్థికక ప్రత్యయాంత మగు వాహ్యకశబ్దమును సాధించుకొన నగును! "ద్రాసనిజనిచరిచటిభ్యోఽణ్" అను నౌణాదిక సూత్రమునొద్ద "మృగయ్వాదిత్వా త్కుప్రత్యయే 'చటు' ఇత్యపి" అని యిట్లు వేఱొకచోట్ల సయితము భట్టోజీదీక్షితుఁడు మృగయ్వాదిగణము నాకృతిగణత్వమును విశదీకరించియున్నాఁడు.

పైరీతిని సాధింపనగు 'వాహ్యక' శబ్దమే కవిహృదయమై యుండ నోపు ననియు నద్దానిని సుప్రసిద్ధ మగు 'వాహక' శబ్దమునుగా లేఖక పాఠకాదులు భ్రమించి యట్లు వ్రాసియుందు రనియుఁ దోఁచుచున్నది.

అప్పయ్యమద, అక్కత్రకులసితప్రకాశుని.

వెనుకటిహల్లు ద్విత్వము నొందినపుడు తత్పూర్వస్థ మగుదీర్ఘము తఱిచుగా హ్రస్వ మగుచుండును. అచటి దీర్ఘపుగౌరవము ద్విత్వపరతా నిమిత్తకగౌరవరూపముగఁ బరిణమించుట సహజముగనుండును. "తీయం గాను=తియ్యంగాను; పోయేరు=పొయ్యేరు; వైయాకరణులు=వయ్యాకరణులు; యౌవనము=యవ్వనము; మున్నగువ్యావహారికాంధ్రప్రయోగములయందుఁ బయినియము మగపడుచున్నది. అట్టి పద్ధతి ననుసరించిన వానిలో మహాకవి వాడినప్రాసాదిస్థలములలోని మూర్ఖరాని ప్రయోగముల నాధారముగాఁజేసికొని లాక్షణికు లావిషయమునఁ గొన్ని నియమములను జేసిరి. "త్రికంబుమీఁది యసంయుక్తవాల్లునకు ద్విత్వంబు

బహుళంబుగా నగు" (బాల. సమా 14, చూ) అనునది యిట్టి నియమములలో నొకటి.

"ఇదమదసే ఈ ద్యత్తచ్ఛబ్దాశ్ఛబ్దాంతరాన్వయే బహుళమ్,
హ్రస్వం ప్రపద్య దీర్ఘా ద్వివ్వ ముపర్యుత్తరస్య జనయంతి."

అని యిట్లు చింతామణిలో నయ్యది వ్రాయఁబడెను. అందలి బహుళశబ్దమహిమచే రేఫబుకారములకును శషసహాలకును ద్విత్వము రానేర దని యహోబలపండితుఁడు వివరించెను. (అహో. 40-1. పు) అట్టివాని ద్విత్వము శ్రుతిగంజకము కావించేసి యెచ్చటను గవులు ప్రయోగింపకుండుటయు, నకారణమున వైయాకరణు లట్టివానికి ద్విత్వమును నిషేధించుటయు సంభవించియుండును. అట్లే సంయుక్తా త్తరద్విత్వమునకును లాక్షణికులు ప్రయోగములం గానక యద్ధానికిని ద్విత్వనిషేధమును జేసియున్నారు.

"ఊష్మ రేఫా న్వినా ద్విత్వ మయుక్తస్య హలో మతమ్." అని యథర్వణాచార్యుఁడు చెప్పియున్నాఁడు. అట్లయినను రామరాజభూషణుని హరిశ్చంద్రనలోపాఖ్యానములోని యీక్రిందిప్రయోగము లట్టి సంయుక్తోత్తరద్విత్వముసైతము సాధువే యని నిర్ణయించుచున్నవి.

చ. " ... ... ఆ
చ్చెరువుగఁబూని యప్ప్రమద శీర్ణమహాయతి యయ్యెనెంతయున్."(హ.న.1-69)

సీ. " ... ...
మానసాధ్వులమిన్న మహనీయభక్తినక్షత్రకులసితప్రకాశుఁ బ్రాణ"
(హ. న. 3-26)

పైవానిలో మొదటిపద్యమునందు "ఆ ప్రమద" అని యిట్టిచ్ఛేదముగల త్రికపూర్వకకర్మధారయసమాస మొకపక్షమునందును, న × ప్రమద 'నఞ్' సమాస మొకపక్షమునందును గ్రహింపవలసియున్నది. కర్మధారయపక్షమునఁ బయి నుదాహరించినరీతిగల హ్రస్వద్విత్వములు గల వనకున్నచో ద్వితీయార్థమునకు భంగము గల్గును. ఇఁక ద్వితీయార్థము 'నఞ్' సమాసమున 'ప్ర' అనుదానిలోని పకారమునకు 'అనచిచ' అనుపాణినీయసూత్రమువలన ద్విత్వమును సంపాందిచుకొనవలయును. అట్లే రెండవపద్యమునందును నొకట 'ఆ × క్షత్రకుల' అను త్రికపూర్వ

పదకర్మధారయమును వేఱొకట 'నక్షత్రకు' అను పదమును వెలయు చున్నవి. అందును గర్మధారయపక్షమునఁ బయిసుదాహరించిన రీతిని సంయుక్తమగు 'క్ష' కారములోని 'క' కారమునకు ద్విత్వమునుఁ ద్రికమలోని దగు 'ఆ' అను దానికి హ్రస్వమును వచ్చిన వనకున్నచో ద్వితీయార్థమున విశ్వామిత్రశిష్యుఁడు నాక్షత్రకుఁ డనవలసివచ్చును. కాన నచట "నక్షత్రకుఁ" డను పదము సిద్ధించుటకై నలపరార్థమునఁ ద్రికపూర్వకసంయుక్తాక్షరమునకు ద్విత్వము సంగీకరింపక తీరదు. అట్టి క్షకారములోని కకార ద్విత్వమును హరిశ్చంద్రకథాపక్షమున 'అనచిచ' అను పాణినీయసూత్రమున సంపాదించుకొనవలయును.

త్రికపూర్వపదకర్మధారయమున నిట్లు సంయుక్తాక్షరమునకు ద్విత్వ మును రామరాజభూషణుఁడే గాక పింగళిసూరనాచ్యుఁడును రాఘవ పాండవీయమునఁ బ్రయోగించియున్నాఁడు.

తే.గీ. "వలులు నచ్యుత సఖ్యాతి వర్ణితాతు, లప్ప్రిదీప్తి నిట్లలరు నీ విప్ప్రిభావ
మెందుఁ బెట్టని కోటగా వెసఁగుచుఁ గడ, చేర్చు వస్తన్మహారాజితనిరూఢి"
(రా. పాం. 2. 91.)

ఇందు రామాయణార్థమున 'విప్ప్రిభావ' అనుపదమును భార తార్థమున 'ఈ + ప్రభావము' అనువిగ్రహముగల త్రికపూర్వపదకర్మ ధారయసమాసమును గ్రహింపకతీరదు. 'విప్రభావము' అను పదము నందును దానికిఁ బ్రాసస్థలమున నున్న 'అతులప్ప్రిదీప్తి' అను పదము నందును 'ప్ప్రి' అను చోటి ద్విత్వమును 'అనచిచ' అను దానిమూల మునఁనే సంపాదింపవలయును. పయిరీతిని సవరింపరాని మహాకవి ప్రయో గము లుండుటచే నాంధ్రవైయాకరణులు నిషేధించిన సంయుక్తాక్షరద్వి త్వముసయితము సాధువే యని గ్రహింపక తీరదు.

ఉచ్చారణమునందు భేద మగపడదు గాన ద్విత్వశాస్త్రమునకుఁ బ్రయోజనము లే దని చెప్పుచు మహాభాష్యకర్త 'అనచిచ' మున్నగు ద్విత్వశాస్త్రములను బ్రత్యాఖ్యానము చేసియుండఁగా నద్దాని నాధార ముగాఁ జేసికొనక తీరనిపై ప్రయోగము లెట్లు సాధువు లగు నని శంకిం పఁజనదు. మహాకవిప్రయోగములం దగపడునీద్విత్వశాస్త్రమును నిర్వ హించుపాణిన్యాచార్యులవారి మతమే యీవిషయమున లక్ష్యసాధక

మగుటంబట్టి గ్రహింపఁదగియున్నది. స్థలాంతరములందును నీద్విత్వము నంగీకరింపక తప్పదు.

హరిశ్చంద్రనలోపాఖ్యానమున (1-16, 2.109, 3-25, 43, 58) ననేకపద్యములందును, నట్లే రాఘవపాండవీయమున 'దేవరన్యాయము (1-43) మున్నగు ననేకస్థలములందును ('దేవర+న్యాయము' అని యొకపక్షమునందును, 'దేవరణ్+న్యాయము' అని యొకపక్షమునందును గ్రహింపవలయును.) 'అనచిచ' అనుద్విత్వమును గ్రహింపకతీరదు.

''శ్లో.రుచిం రచయితుం కచే రుచిరపుష్పవర్గై స్సమం

సదా వహతి భూషణం సహ సుధాంశునాపూషణమ్

ఉభా వభవతస్తతోజనని పుష్పవంతా మిమా

తయో ర్ఘటనయోత్తమ శ్రియ ముపైషి తత్రార్థికీమ్.'' (లక్ష్మీసహస్రము.)

అను మొదలగు సంస్కృత మహాకవిప్రయోగములందును నట్టి ద్విత్వమున కుపయోగ మగపడుచున్నది. పైశ్లోకమునందు 'ఉత్తమ శ్శ్రియమ్' అనుచో 'ఉత్తమ+శ్రియమ్, అనియు 'ఉత్+తమస్+శ్రియమ్' అనియు శ్లేష నాశ్రయించి ఛేదముచేయక తప్పదు. అందొక పక్షమున శవర్ణద్విత్వమును సాధించుటకు 'అనచిచ' అను ద్విత్వశాస్త్ర ముపయోగించుకొనకతీరదు.

పరసవర్ణశాస్త్రవైకల్పికత్వము

'అమ్లందగమన' (హ. న. 4-40.) అనుచో 'మంద' అను సంస్కృతపదమునందు ''అనుస్వారస్యయి పరసవర్ణః'' అను పాణిని సూత్రముచొప్పున నకారదకారసంయోగమును గ్రహింపవచ్చును. ఆ పక్షమున 'అమ్ల+తగ' అని యర్థాంతరమున ఛేదముగాన నందు ద్రుతమునకు సంశ్లేషమును, బరుష మగుతకారమునకు సరళ మగు దకారాదేశమును గ్రహింపవలయును. లేదా సంస్కృతమునఁ బదాంతమందు వలెనే తెనుఁగున సంస్కృతపదమధ్యమునందును నీపరసవర్ణాదేశము వికల్పముగాఁ జెల్లు ననునాంధ్రలాక్షణికులసిద్ధాంతముచొప్పున 'మంద గమన' శబ్దమున నిండుసున్నయే యున్నదనియు నచటఁ బరసవర్ణాదేశము రాలేదనియును గ్రహింపవచ్చును. ఆపక్షమున నర్థాంతరమునందలి 'అమ్ల+తగ' అనుఛేదమున ద్రుతమునకుఁ బూర్ణానుస్వార

మునుఁ బరుషమగుతకారమునకు సరళ మగుదకారాదేశమును గ్రహింప వలయును. పయిరీతిని బయిప్రయోగము పరసవర్ణాదేశవైకల్పికత్వమున కనుకూలించియే యున్నది.

పదమధ్యమునందు సంస్కృతభాషలోఁ బరసవర్ణము నిత్యము గానే వచ్చును. అట్లయినను నట్టిపదములు తెనుఁగునఁ దత్సమము లైన వుడు వానియం దీపరసవర్ణములు సంస్కృతమునఁ బదాంతమునందు వలెనే వికల్పముగా నిలుచు ననియే ప్రాచీను లగునాంధ్రలాక్షణికు లంగీకరించినట్లు విశదమగుచున్నది.

రామరాజభూషణుఁ డీహరిశ్చంద్రనలోపాఖ్యానములో "పంచమ" "చంచల" "అభ్యంచిత" "విజృంభించు" అను వానిలోని బిందు పూర్వకచకారములను బ్రాసస్థలములయం దొకపద్యమునఁ (2-3) బ్రయోగించియున్నాఁడు. 'విజృంభించు' అనుదానిలోని యించుగాగమ మున బిందువే గలదని సకలాంధ్రలాక్షణికసిద్ధాంత మగుట సుప్రసిద్ధము గదా! అట్లే 'బంగరు', 'ముష్టింగొని' 'భంగవిహారముల్' 'ఉత్తుంగ' అనుపదములలోని బిందుపూర్వకగకారములనొకచోఁ (1-20) బ్రాసముల నుగాఁ బ్రయోగించెను. ఇందు 'ముష్టిఁగొని' అను సరళాదేశసంధిలో ద్రుతమునకు బిందువు విధింపఁబడు ననుటయందును 'బంగరు' అను నాచ్చికపదమునందు బిందువేగాని జకారం ముండదనుటయందును సందేహము లేదుగదా! పైస్థలములయం దున్న సంస్కృతశబ్దములలో వర్గ పంచమములను గ్రహించినచో బిందువునకును వర్గపంచమములకును బ్రాసము నంగీకరింపవలసివచ్చును. ఆంధ్రలాక్షణికు లెవ్వరును నట్లంగీకరించి చెప్పియుండలేదు. మీఁదుమిక్కిలిగ నప్పకవి—

తే. గీ. జ్ఞానవేద్యాయ తప్తకాంచనవిభూష
ణాయ మేచకవర్ణకంఠ ప్రియాయ
నగధరాయ నమోఽస్తు సౌందర్యవిజిత
మనసిజాతాయ గోపడింభాయ యనఁగ." (అప్ప. 3-53.)

అని యిట్లనుకృతిచేసి శుద్ధసంస్కృతపదములను ప్రయోగించు నపుడును, 'కాంచన, కంఠ, సౌందర్య, డింభ' శబ్దములలో ననుస్వారము కల దనునభిప్రాయముతో వానిని బిందుయతి కుదాహరించియున్నాఁడు.

'కల శమంబు మగ్నముగఁ జేయుచప్పుడు. (రాఘవపాం. 1-19.)

ఇండు రామాయణార్థమున జలవాచక మగు "అంబు" శబ్దమును భారతార్థమున 'శమంబు' అను తత్సమపదమును గ్రహింపవలసి యున్నది. అందు శమంబు అను ప్రథమావిభక్తిరూపమున బిందుపూర్వక బువర్ణకమే గల దని యాంధ్రలాక్షణికులసిద్ధాంతము. "మువర్ణకము నకు మాముడియేని బిందుపూర్వకంబువర్ణంబేని విభాషనగు" (బాల. తత్స. 42) కాబట్టి పింగళిసూరన సంస్కృతపద మగు 'అంబు' శబ్దము నడుమను బిందువు నంగీకరించె ననియు, నచట బరసవర్ణశాస్త్రము నుపేక్షించె ననియు విశద మగుచున్నది.

పైయాధారములనుబట్టి సంస్కృతపదమధ్యమునసైతము పరస వర్ణాదేశము రాకపోవచ్చు ననియు, నచట బిందువు నిలిచియుండవచ్చు ననియు నాంధ్రలాక్షణికులును గవులును తలఁచినట్లు విశద మగుచుం డఁగాఁ బ్రాసస్థలములయం దట్టివైషమ్య ముండవచ్చు ననియుఁ, బరసవర్ణ శాస్త్రముచొప్పునఁ దత్సమపదములందు వర్గపంచమములే నిత్యముగా నున్నవనుకొనినను ఱుతి లేదనియు, బాలవ్యాకరణగుప్తార్థప్రకాశిక యందు బ్ర. శ్రీ. కల్లూరి. వేంకటరామశాస్త్రులవారు వ్రాయుట వింతగ నున్నది. "అనఁగా నేకానునాసిక్యంబును ద్విగుణకంత్యత్వంబును గల 'జ' అనుశబ్దముకంటె నేకానునాసిక్యంబును నేకకంత్యత్వోభర్మంబునఁ దక్కువ యగుట స్పష్టపడుచుండుఁ గాన నిట నెట్లు ప్రాసంబు చెల్లు నని యాధునికు లగుకొందఱితాత్పర్యము; కాని యిచటఁ గంత్యద్విత్వం బులో నొక్కటి తగ్గినంతమాత్రమునఁ బ్రాసభంగము రానేర దనియే పూర్వుల యభిప్రాయము. (ఆపూర్వు లెవరో?) (బా. వ్యా. గు. ప్ర. 362 పు.)" అని యిట్లు వ్రాసియున్నారు. వీరి యీయభిప్రాయము లాక్షణి కులమతమునకు విలక్షణ మగుటచే నది గ్రాహ్యము కాదు. కేవల ప్రాచీనులకును నట్టియెడల బిందువు గల దనుసభిప్రాయమే యున్న దని విశదపఱచుటకై మఱికొన్ని ప్రాచీనప్రమాణములం జూపుచున్నాను.

"తే. టతపకర్ణాక్షరములకు డాపలించి, యొనర నూఁదినబిందువు లుండె నేని
వరుస ణనమలవళులగు వాని కెల్ల, నవసిఁగొందఱు నుకవులయనుమతమున"

చ. కినుకఁ జఱుక్యవిశ్వనృపకేసరి యేసినచోఁ గృపాణదం
డనమునఁ గల్గుఁబో సురగణత్వము తత్పదవారిజాతవం

దనమునఁ గల్గుఁబో మనుజనాథత తద్భటధర్మనావలం
బనమునఁ గల్గుఁబో గవానమధ్యనివాసము వైరికోటికిఁ.

(కావ్యా. చూడా. 1 ఉల్లా. 57-58.)

పయిపద్యమునం దున్న 'దండనము' 'వందనము' 'అవలంబనము' అను సంస్కృతపదములం దూఁదినబిందువు లనఁగా నిండుసున్న లున్నవని ప్రాచీనుఁ డగు విన్నకోట పెద్దన యభిప్రాయపడియున్నాఁడు.

"భువి ననుస్వారయతి బిందుపూర్వకముగ
ణాకు నిట నాల్గుఁ జెల్లుఁ బాండవసహాయ
నాకు నిట నాల్గుఁ జెల్లుఁ గందర్పజనక
మాకు నిట నాల్గుఁ జెల్లు సంపదలరాజ"

(అనం. ఛం. 1 ఆ.)

పయిపద్యమునందలి 'పాండవ' 'కందర్ప' 'సంపద' అనుసంస్కృత శబ్దములందు బిందువులె యున్నవని ప్రాచీనుఁ డగుననంతకవియు నభిప్రాయపడియున్నాఁడు. సామాన్యముగాఁ బ్రాచీను లెల్ల నిట్లే యభిప్రాయపడియుండి రని చెప్పవచ్చును. విస్తరభీతి నెల్లరపద్యములను నిట నుదాహరింపలేదు. ఇట్టిసితిలో బ్ర. శ్రీ. వేంకటరామశాస్త్రులవారే పూర్వుల యభిప్రాయమునుబట్టి ప్రాసవిషయమున నట్టివైషమ్య ముండవచ్చు నను నూతనసిద్ధాంతమును జేసిరో తెలియరాకున్నది. మఱియు వీరి యీనూతన సిద్ధాంతమునుబట్టి 'శంకు దొంగ' అనుపదములలోన "ంక=ంగ అనువానియం దానునాసిక్యకంఠ్యత్వములకు శ్రీ శాస్త్రులవా రంగీకరించిన వైషమ్యమాత్రమె యుండుటచే వానికిసయితము ప్రాసము చెల్లవచ్చు నని తేలఁగలదు. అది సరికాదుగదా! కాఁబట్టి ప్రాస విషయమున నానునాసిక్యకంఠ్యత్వాదులసామ్యమును బరిగణించుట యసంగతము. ప్రాసవిషయమున స్థానసామ్యమును బ్రాచీను లెవ్వరును బాటింపలేదు. ఉచ్చారణసామ్యమును మాత్రమె ప్రాసవిషయమునఁ బ్రాచీనులు లంగీకరించిరి. కాన నం దెచ్చటనైన సంయోగాక్షరములలో నొకహల్లుయొక్కద్విత్వ ముచ్చారణమున భేదింపదు గాన నట్టి ద్విత్వా ద్విత్వములకుఁ బ్రాసమైత్రి క్వాచిత్కముగాఁ గొంద అంగీకరించిన నంగీకరించిరేమో యని యొకపక్షమునఁ జెప్పిన బాగుగ నుండును. విస్తరభీతి నావిషయము నిచట విపులముగాఁ జర్చింపలేదు.

ఇంక శ్రీశాస్త్రులవా రట్లుచేసిన తమయూవర్గపంచమూదేశవాద మం దరుచి పూని తుదకుఁ బరసవర్ణశాస్త్రమును నిరాకరించి సంస్కృత పదమధ్యమును బిందువే నిత్యముగా నిలుచు నని చర్చించిరి. అట్టిబిందు వునకుఁ బాణినీయులు విధించునర్గపంచమవర్ణములు 'పంచమవర్ణములే యనియుఁ బలుపుట్టువులేయనియు'నిట్లు ద్వ్యర్థిగా నేమేమో గొప్పగొప్ప యుక్తులు చెప్పి వానిని బహిష్కరించిరి; కాని బిందువు గలదనుటకు మనకు లభించియున్న ప్రమాణములు తత్సమ పదమధ్యమున నిత్యముగ వర్గపంచమములే యుండవలసిన నియమము లేదని నిరూపింపఁ జాలియున్న విగాని సంస్కృతభాషాసిద్ధము లగునట్టిపంచమాక్షరము లుండనేకూడదని నిరూపింపఁ జాలియుండలేదు. మఱియు శ్రీ చిన్నయసూరిగారు జకారోదాహృతికయి 'పజ్జిక' శబ్దము నుదాహరించియున్నారు. (చూ. బాలసంజ్ఞా. 4 సూ.) మఱిచిరేమోగాని శ్రీశాస్త్రులవారుసైత మచట సుంకరి. రంతయ్యగారింకూడ "ఈశబ్దమును "పంక్తి" అని సబిందువుగా వాడుకలో వ్రాయుట తప్పు" అని వివరించిరి. అహోబలపండితుండు సైతము "అక్కన్దళి"తేత్యత్ర "అనుస్వారస్యయయి పరసవర్ణ" ఇతి సాధుత్వమూహ్యం" అని యిట్లు వర్గపంచమాక్షరాదేశము నంగీకరించియే యున్నాఁడు. (అహో. 213 పు.)

'వేగ' కళ యగునా? ద్రుతప్రకృతిక మగునా?

"క. ఆవేళ సరిగె నాకుల, జీవాతువు వేగ..." (హ. న. 3. 49.)

అనుపద్యమందు హరిశ్చంద్రకథాపక్షమున "వేగన్ = తెల్లవాఱఁగా" అనియు, నలకథాపక్షమున "వేగక్=వేగముగాక" అనియు వ్యాఖ్యాతయర్థము చేసియున్నాఁడు. ఇట "వేగము" అను మువర్ణకాంతప్రథమావిభక్తిరూపమునకు సంక్షిప్తరూపమయియున్న 'వేగ' అనుపదము ద్రుతప్రకృతికమనుట విరుద్ధముగ నున్నది. "మ...థ్మృతరాష్ట్రం డవినీతి ...వేగ తెగంబొఱకు..." (భార. ఉద్యో. ఆ.) అని తిక్కయజ్వయు దీనిని గళ యని నిర్వహించుచు 'తకార' ప్రాసపూర్వస్థానమునఁ బ్రయోగించియున్నాఁడు. కావునఁ బయి రామరాజభూషణుని పద్యమునందును నలకథాపక్షమునందు సైతము "వేగక్=తెల్లవాఱుజాముకాఁగా" అనియే యర్థము చేయవలెను. అట్టి యర్థమే యచట మిక్కిలి సందర్భపడియున్నది. లేదా! 'వేగ' శబ్దార్థకమగు 'వే' అనుదానికి అగుధాతువు

నుజ్యంతరూప మనుప్రయుక్తము కాఁగా 'వేగ' అను ద్రుతప్రకృతిక రూపము సిద్ధించు ననియైన గ్రహింపనగును.

సీ. "ప్రకటితోత్సేష కీపద్మ నికనకర, కాతుకావాప్తి వేగనె ఘటించు"(వసు. 2-89).

అనుపద్యమునందును బయిరీతినె వ్యాఖ్యాత 'వేగ'అనుదానిని శీఘ్రార్థమున ద్రుతప్రకృతికముగా గ్రహించె నని చెప్పవచ్చును; గాని యాపద్యమందుఁ దక్కినమూఁడుచరణములందును లేనిశ్లేష మాచరణ ములందును ననావశ్యకముకాన నచట నట్లు గ్రహింపవలసినపని లేదు.

అలరుఁబోఁడి.

సీ. "మతిచియైనను నల మానవపతి యన్నపలుకు దప్పకలరుఁబోఁడి, మితోదరాత్త"
(హ. న. 1. 80.)

అను పద్యమునం దొకపక్షమున 'అలరుఁ + బోడిమితో' అనియు వేఱొకపక్షమున 'అలరుఁబోఁడి + మితోదరాత్త' అనియు ఛేదముగాన 'అలరుబోడి'అనుస్థలమున 'రు'వర్ణమునకుఁ దర్వాత నర్థాను స్వార మున్నదని యంగీకరింపక తప్పదు. అక్కారణమున "బహువ్రీహిని స్త్రీవాచ్యం బగుచో నుపమానంబుమీఁది మేన నకు బోఁడి యగు" (బాల సమా. 23 సూ.) అను సూరిగారిరచన ప్రామాదిక మనియు నట ప్రౌఢవ్యాకరణరచనయే సరియైన దనియు (ప్రౌఢ. సమా. 19 సూ.) స్పష్టపడుచున్నది. ఇట్టిచిక్కును గనిపెట్టియే కావలయు నిటీవలి మహాను భావులు పయిసూత్రమునందు "మేనునకు బోఁడి" యనుచో "మేను నకుఁ బోఁడి" అని దిద్ది ముద్రించిరి. అద్దానికి సరిగ సూరిగా రిచ్చిన యుదాహరణములలో లేనియరసున్నలను సైత మాయాస్థలములందు నిలిపివేసిరి; కాని యట్లుదిద్దినను సూరిగారి రచనవలన అలరు బోణి మున్నగు రూపములు సిద్ధింపఁజాల వని వీరు గ్రహించిరో లేదో తెలియ కున్నది.

రేఫద్వయమైత్రి.

సీ. "అనురక్తి తేఁచు నూతనసారసాటోపము." (హ. న. 2-30.)

అనుచోట "తేఁచు = శునకము" అని యొకపక్షమునందును "రేఁచు = రేఁగఁజేయు" అని యొకపక్షమునందును ఛేదముగాన దీనిచే

రేఫద్వయమైత్రి దుష్టముకానేర దనువిషయము వ్యక్త మగుచున్నది. ఇయ్యాది సుప్రసిద్ధమును సర్వలక్షణసంగ్రహాదులలో విపులముగాఁ జర్చింపఁబడియున్నదియు నగుటచే నీవిషయమున నుదాహరణాంతర ములను జూపనయితిని.

సఖండాఖండమైత్రి.

"ఆదర నలపంది బలువిడి నడఁచె నతఁడు" (హ.న.2-2)అనుచోఁ నొకయర్థమున'నడచె'అనియు నొకయర్థమున 'అడఁచె'అనియు గ్రహింప వలసియుండుటచే సఖండాఖండములమైత్రి గ్రాహ్య మనువిషయము స్థిరపడుచున్నది. "న్లోపే సఖండగర్భిందోర్వా శ్లేషనం కుత్రచి న్మతమ్" అని యధర్వణుఁడును నంగీకరించియున్నాఁడు.

ద్రుతముమీఁదద్రుతము.

"సీ. మఱచియైనను నలమానవపతి" (హ.న.1-23.) అనుచోట హరి శ్చంద్రకథాపఠమున "ఐననున్ × అలమానవపతి" అని పదచ్ఛేదము చేయవలయును. కాన దీనిచే సముచ్చయాదులందుఁ గొన్నియెడల ద్రుతముమీఁద ద్రుతమువచ్చుటయుఁ గల దని విశద మగుచున్నది. ఇదియే వ్యవహారములో నున్న 'న్ను'అనుదానికి (రాముసకునును=రాము నకున్ను) మూలమని యెఱుంగునది. "ద్రుతా ద్ద్రుతిః క్వచి చ్చాత్ర దృశ్యతే కవిభాషితే"అని యధర్వణుఁడును దీని నంగీకరించియున్నాఁడు.

సంపు=చంపు:

"క. ...సారంగా, హితముఁ సంపెఁగన హ్ల మేపునఁ బొదలఁ" (హ.న.2-23)అనుచో నొకట "సంపెఁగను"అనియు వేఱొకచో"సంపెఁ × కనఁ"అనియు ఛేదముగాన వ్యవహారములోని "సంపు=చంపు" అను ధాతువు రామరాజభూషణునిచే నంగీకరింపఁబడె నని గ్రహింపవలసి యున్నది. వ్యావహారికపదములలో సద్వ్యవహారములకు రానివి నింద్య గ్రామ్యములనియు నట్టివానిని గ్రహింపరా దనియు నాంధ్రవైయాకరణ సిద్ధాంతము; (వసు. వివ. 7 భాగము.) కాన నియ్యది యగ్రాహ్య మని యంచమన్న నిది ప్రాచీనకవుల కాలమున నిప్పటివలె సద్వ్యవహారవిదూర మై యుండె ననుటకు నాధారములు లేవుగదా! మహాకవుల ప్రయోగ ములుమాత్రమే తత్తత్కాలస్థితసద్వ్యవహారములను దెలుపుసాధ

నము లయియుండఁగా నిది యాకాలమున సద్వ్యవహారమున లేదని గాని, యగ్రాహ్య మనిగాని నిర్ణయించుట కెట్లు వలనుపడును? భారతాదు లలోఁ బ్రయోగింపఁబడియున్న 'లచ్చిని బమ్మ, కత, రోసము, దోసము, బాస, ససి, మద్దెము, కైత' మొదలగు ననేకపదము లిట్టివే యనక తీరదుగదా! వేయేల? 'అతఁడు సంపెను? 'ఇతఁడు నేసెను.' అను మొదలగు గ్రాంథికభాషాప్రయోగము లసాధువు లని యనఁజాలము గదా! ఒకప్పు డిప్పటి ప్రామాణికు లట్టిసద్వ్యవహారవిధూప్రసంగము లను విడిచిన విడుచుకొందురుగాక!

ఆడ - వీడ:

'ఆడ - ఏడ' అనుపదములు రామరాజభూషణుఁడు తటుచుగా (4.38-57.) ప్రయోగించి యున్నాఁడు. ఆంధ్రభాషాభూషణమున నివి గ్రామ్యములనియుఁ బ్రయోగార్హ్యాములు గావనియుఁ జెప్పఁబడియున్నది. ఆంధ్రభా. 25 ప.) రామరాజభూషణుఁడేగాక యనేకకవులు వీనినిఁ బ్రయోగించియున్నారు. అట్టివాని నుదాహరించి కూచిమంచితిమ్మకవి కేతనవాక్య ముపేక్షణీయ మని వ్రాసియున్నాఁడు. (సర్వలక్షణ. 1. 5)

అడాంతరూపము:

"తరుణిచూపులు నెలత్రావడంబులఁబ్రోచు" (హ. వ. 4-43.)

అని యిట్లు రామరాజభూషణుఁడు 'అడాంత'రూపమును బ్రయోగించియున్నాఁడు. 'త్రావడము అనునది త్రావుధాతువునుండి పుట్టిన భావార్థక మగువ్యావహారికరూప మనియు నయ్యది గ్రాహ్యము కాదనియుఁ దలఁచియే కావలయు శబ్దరత్నాకరకర్త యద్దానిని వ్రాయక 'నెలత్రావడము=చకోరపక్షి' అని యేకముగా నొకదేశ్యపద మని వ్రాసి పయి రామరాజభూషణప్రయోగమునే యుదాహరణముగ నిచ్చియున్నాఁడు. ఇచ్చే కేరడము, ప్రేలడము, చెక్కడము, ముట్టడము, వ్రాయడము మున్నగుపదములు కవులు ప్రయోగించి యుండుటచే, శబ్దరత్నాకరమున సుదాహరింపఁబడినవి. పైశబ్దము లేవో యవ్యుత్పన్నము లగు దేశ్యశబ్దము లని యంగీకరించుటకన్న నాయాధాతువులయొక్క 'అడ' ప్రత్యయాంతరూపము లసియు, నవి వ్యావహారికభాషసుండి యేర్చి కవులచేఁ బ్రయోగింపఁబడిన వనియు గ్రహించుట యుచితము.

"ప్రతిక్రియ మడాంతత్వం ప్రతీతం తు నగీయతే,
క్వచి దింప్యంతతాం కేచి దూచిరే నహి మే రుచిః"

అనునధర్వణసూక్తినిబట్టి యప్పటి కీ 'ఆడ' ప్రత్యయాంతరూప మిప్పటి వలెఁ బ్రతిక్రియకును బ్రసిద్ధమైనవాడుకలోనికి రా లేదనియు; (ప్రతీతం= ప్రసిద్ధముగా; న గీయతే = భాషింపఁబడ లేదు.) నక్కారణమునఁనే యాతఁడు తన కాప్రయోగములందు రుచి లేదని చెప్పెననియు,మఱియు నవిగాని యట్టియితరపదములుగాని ప్రతీతముగా వాడుకలోనికి వచ్చిన యెడల గ్రాహ్యము లే యనియు వ్యక్తమగుచున్నది. ఇంతియకాక యాతని నాఁటికిని గొన్ని ప్రతీతము లై వాడుకలోనికి వచ్చినవనియు నట్టి వాత నికి సమ్మతము లే యనియు విశదపడుచున్నది.

ఆగమచకారపుఁబత్వము.

"మ. సహకారంబు లనేకలీల సమయించఁ సాగెనచోట్ల, (హ. న. 2-24,) అనుప్రయోగము "అనుబంధప్రాథనయో ర్ణా వ్యతిరేకాదికే చ చో పః స్యాత్" (చింతామణి;)" ఆగమాన్యచకారంబుల కద్విరుక్తం బులకు ముత్తు పరుబగునపుడు పవ లగు" (బాల. క్రియా. 83 సూ;) అను విధి నతిక్రమించి వ్యవహారస్థ మగుచకారస్థితికిఁ బ్రమాణమగు చున్నది.

ప్రాచీనవైయాకరణులు క్రియారూపములందు సామాన్యముగా 'ప'త్వమును 'చ'త్వమునఁ నంగీకరించియున్నా రనువిషయము నీవఱకు వ్రాసియేయున్నాను. (చూ.8వ.పు.) అట్టి ప్రాచీనులనియమమును మీఱి యధునాతనులు కొన్నిరూపములందు 'ప'త్వము, కొన్నిరూపములందు 'చ'త్వము నంగీకరించుటచే నిప్పుడు తద్విలక్షణప్రయోగములు చూప వలసివచ్చెను. "సీ... తే. గీ...ఁ, నర్పుదురు" (హ. న. 2-51) అను మార్పరానిప్రయోగము "చువర్ణంబుతోడ దుగ్దకారంబు తకారం బగు" (బాల. క్రియా. 103. సూ.) అనుసూత్రముచొప్పున 'ఒనర్తురు' అనియే యుండవలయు ననునియమ ముపేక్షణీయ మని వ్యక్తపఱచు చున్నది.

బాలవ్యాకరణకర్త పైప్రయోగమును సాధింపకున్నను "ఆకర్ణం పుదురు పెద్ద లతిహర్షమునఁ" అను మొదలగువానిలోని "ఆకర్ణంపు దురు" అనురీతిప్రయోగములను, "ఆగమచకారంబునకు నెఱసున్న

మీఁదిదానికి దుక్కు పరంబగునపుడు పకారంబు విభాషనగు" (బాల. క్రియా. ?0. సూ.) అను విధానముచే సాధించియున్నాఁడు. సంస్కృత వ్యాకరణవాసనావాసితుఁ డగు నహోబలపండితుఁడు చింతామణి యసంపూర్ణగ్రంథ మని తలంపకయుఁ బ్రాచీనవైయాకరణుల యభిప్రాయముల నన్వేషింపకయు స్వతంత్రించి—'బిందుపరస్య తకారో దోస్నాత్' అను చింతామణిసూత్రపు వ్యాఖ్యానావసరమున "ఆకర్ణింపుదురు పెద్ద లతిహర్షమునఁ" అనునది సరికాదనుకొని "ఆకర్ణింతురు మహాత్ము లతిహర్షమునఁ" అని యిట్లు సవరించెను. బాలవ్యాకరణమంగీకరించుచున్న సున్నమీఁది పత్వరూపమునే సాధింపఁజాలని చింతామణి మనరామరాజభూషణుని 'ఒనర్పుదురు' అను ప్రయోగమును సాధింపఁజాల దని వేఱుగ వ్రాయ నక్కరలేదుగదా!

ప్రాచీనవైయాకరణులు ప్రతిక్రియకును 'చ'త్వ'ప'త్వరూపములు రెండును నుండఁ నని యంగీకరించిన వారు గాన దుక్కుపరంబగునపుడు సైత మేకవచనమున నట్లే యుండునని యు, బహువచనమున 'చుదు' అనుదానికి బదులుగా 'తు' అనునది సయితము వచ్చునని యుఁ జెప్పి యున్నారు. అక్కారణమున బహువచనమున మూఁడు రూపములును సాధువులే యని యుఁ జెప్పియున్నాను.

"క. కారయిత సేయుకృతి పే, రారు నజంతంబు దానికాదేశంబుల్,
ధారుణి నింపునునించున, సారసముగ నేకవచనసరణికి నయ్యెన్."
"క. తుద బహువచనములకు నిం, పుదురును నింతురును ననుట పుడమియొడల నిం
చుదురును గలుగుఁ బ్రయోగా, స్పదములు దేశీయసరణిఁ జనుఁ దెలియంగాన్."
"సీ. శ్రీవిశ్వభూపతి సేయించుక్రతువులు; సేవింపుదురు తదాశ్రితులు నురలు
బంధువు లింద్రుండు పరగించు వానలు, హాలికుల్ పరగింతు రర్థచయము
నెసఁగి యుద్ధశ్రీల నెవ్వారు తద్వృద్ధి, భరభటు లెతిఁగించుదురు జయంబు."
(కావ్యా.చూడా;83.తాళపత్రము)

అని యిట్లు విన్నకోట పెద్దనార్యుఁడు 'ఆకర్ణింపుదురు, ఆకర్ణించుదురు, ఆకర్ణింతురు' అను మూఁడువిధములగు ప్రయోగములను నంగీకరించి యున్నాఁడు. అక్కారణమున నట్టి యించుక్కునకు రూపాంతర మగు చుక్కునకుసైత మట్టిరూపత్రయముండుట నిరాబాధ మని సైరామ

రాజభూషణకవి ప్రయోగము నిర్ణయించుచున్నది. పై కారణములచే రామరాజభూషణునిపద్యముద 'ఒనర్పుదురు' అనిగాని, 'ఒనర్చుదురు' అనిగాని ప్రయోగింపఁబడె ననియు నూహింపవచ్చును. "క. బాణుఁ డని సతులు దలఁపుదు, రేణాంక" అని నరసభూపాలీయమునఁ (5-62) ప్రయోగింపఁబడియున్నది.

బాలవ్యాకరణమునఁ జెప్పఁబడినరీతిని ముత్తుపరమగునపుడేగాక యితరస్థలములందును పత్వముండు ననియు,

"కనకంపుననసొంపుకడ నుంపురుచిపెంపు, పసిఁడితీగెలగుంపు మెసఁగలేదో?"

(వసు. 3. 9)

"కనకంపురుచిపెంపుఁ గడ నుంపుబలితంపు" (హ. న. 2-40)

అను రామరాజభూషణునిపద్యముల 'ఉంపు' అనుపాఠము లే కవి హృదయము లనియు నీవఱకు వ్రాసియే యున్నాను. (చూ. పు. 84) ముత్తు పరమగుట మొదలగు బాలవ్యాకరణనియమములు లేనపుడు సయితము మహాకవులు 'ప'త్వము నంగీకరించి ప్రయోగించియున్నారు.

"సీ. పితరులబుణము తీర్చెదుననుఁ జెందని" (రా. పాం. 1-42)

"సీ... పెంపు దీపింపఁ బాలింపుచుండ"(శంకరకవిహరిశ్చంద్రోపాఖ్యానము. 1-213)

"ఉ. చంపక..., సొంపగు...భాషింపుచు...,,

(ఏనుగు లక్ష్మణకవి. రామవిలాసము)

చ. ... మోవిమోవిఁ జేరుపుచును...(కళాపూర్ణోదయము)

ఉ. ... గర్జింపుచు ...,, (జై మి. 2. ఆ.)

పై ప్రయోగములు యతిప్రాసాదిస్థలనిబద్ధములు గాన మార్పు రానివై యున్నవి.

—: 'చాల' అనునది విశేషణము:—

'దరియఁజాల, దురాగతత్వమునఁజేసి' (హ. న. 2-61) అనుచో 'దరియ్ + చాలదు × రాగతత్వమునఁ జేసి'అనియొకపక్షమునందును, దరియ్ + చాల + దురాగతత్వమునఁజేసి" అని యొకపక్షమునందును ఛేదముగాన దీనిచే'చాల' అనునది విశేషణమై యుండవచ్చు ననిస్థిరపడుచున్నది.

"ళా.ఉన్నా రెన్నిక ... ... చాల సంపన్నుల్"(శకుం.1-ఆ.)
"కం. ... ... ఒకరునిసారంబ చాలనుత్కృష్ట మగుఁ"(భార.ఉద్యో.2-315)
"తే.గీ. ...చాలదినములనుండియుఁ మైలవడిన, బడుగు గావునవాఁ డన్నపానకాంక్ష"
(పాండు. 3-44)

అని యిట్లు మహాకవి ప్రయోగములును గలవు.

చాబుధాతునుజ్యంతరూప మగు 'చాలఁ' అనునది యవ్యయ మనియు దానికి విశేషణపర మగునర్థము దుర్ఘటమనియుఁ దలఁచియే కావలయు లక్ష్మీనారాయణీయకోశమున 'చాల' 'చాలా' అనునవి విశేషణము లని వేఱుగఁ గ్రాయఁబడెను. అట్లయినను 'కూడు' ధాతును జ్యంతరూపము వ్యవహారవశమున సముచ్చయార్థక మయినట్లును (అది యును గూడ నున్నది. దానివల్లఁగూడ నిది సిద్ధించును)'దగ్గఱు' ధాతును జ్యంతరూప మగు 'దగ్గఱఁ' అనునది వ్యవహారవశమున లుప్తప్రతిక మయి విశేష్య మయినట్లును (దగ్గఱకు) నిదియు వ్యవహారవశమున విశేషణము నయ్యె ననిగ్రహించుటయె యుచితము. విస్తరభీతి నుదాహరింప నైతిని గాని పయిరీతి ననేకవిషయముల నీద్వ్యర్థిప్రబంధము నిర్ణయించుచున్నది.

౯-వ ప్రకరణము.

శ్లేషకావ్యములు.

భీమకవి రాఘవపాండవీయ మనునొకద్వ్యర్థికావ్యమును జేసినట్లు ప్రతీతి కలదఁ; కాని యది యిప్పటికిని నెచ్చటను బయల్పడిన ట్లగపడదు.

"ఉ. భీమన తొల్లి చెప్పె ననుపెద్దలమాటయె కాని యందు నొం
జేమియు నేయెడ న్నిలుచు నెవ్వరుఁ గాన రటుండనిమ్ము నా
నామహితప్రబంధరచనాఘనవిశ్రుతి నీకుఁగల్గుటఁ
నామదిఁదద్వ్యర్థకృతినై పుణియింగలదంచు నెంచెదఁ?"(రా.పాం1-11)

అని యిట్లు పింగళసూరకవియుఁ బైరీతినె రాఘవపాండవీయ మునఁ బేర్కొనియున్నాఁడు. మఱియుఁ దిక్కయజ్వకు నించుమించుగా సమకాలికుఁ డనఁదగు నథర్వణాచార్యుఁడు "శ్లేషే సఖండ నిర్బింద్వో శ్లేషనం కుత్ర చిన్నతమ్" అనివ్రాయుటనుబట్టి చూడఁగా నాతనికిముందు శ్లేషకావ్య మొకటియయిన నుండియుండు నని యూహింపనగును.

మ. రా. శ్రీ. జయంతి. రామయ్యపంతులవారు వ్రాసినరీతిని (చూ. కవిజ నాశ్రయపీఠిక.) భీమకవి తిక్కయజ్వాదులకన్నఁ బ్రాచీనుఁ డనఁ దగియు న్నాఁడు. కాఁగా పింగళిసూరకవి వేరొకనిభీమనరాఘవపాండవీయ మకాకలమున నుండియుండవచ్చు ననియు నెట్లో యది యంతరించి యుండవచ్చు ననియు నూహించిన నూహింపవచ్చును. ఎట్లయినను నిప్ప టికి బయల్పడియున్న శ్లేషకావ్యములలోఁ బింగళిసూరనార్యుని రాఘవ పాండవీయమె మొదటి దనియు, నదియే యిటీవలఁ బుట్టిన శ్లేషకావ్యము లకు మార్గదర్శక మయ్యె ననియుఁ జెప్పక తీరదు. సూరనార్యుని రాఘవ పాండవీయమునకుఁ దర్వాతఁ బ్రస్తుత మగురామరాజభూషణుని హరిశ్చం ద్రనలోపాఖ్యానము జనించినది. అంతకంతకు నీద్వ్యర్థికావ్యముల యం దభిరుచి మెండై సమర్థులగు మహాపురుషులచేత ననేకములగు ద్వ్యర్థి కావ్యములును, నింకను త్ర్యర్థికావ్యములును రచింపఁబడినవి. పోడూరి వెదరామామాత్యుని శివరామాభ్యుదయము, పిండిప్రోలి లక్ష్మణకవిరావణ దమ్మీయము, మంత్రిప్రెగడ సూర్యప్రకాశముగారి కృష్ణార్జునచరిత్రము, మృత్యుంజయకవిధరాత్మజాపరిణయము మున్నగు ద్వ్యర్థికావ్యములును, నెలకూచి బాలసరస్వతి రాఘవయాదవపాండవీయము, నెల్లూరివీర రాఘవ కవి యాదవరాఘవపాండవీయము, ఓరుగంటి సోమనాథకవి రామ కృష్ణార్జునరూపనారాయణీయము మున్నగు త్ర్యర్థికావ్యములును గవుల చరిత్రము మొదలగువానియం దుదాహరింపఁబడియున్నవి.

పైనుదాహరించిన శ్లేషకావ్యములకు మార్గదర్శకుఁడై పింగళ సూరనార్యుఁ డనేకమార్గములను ద్రొక్కియున్నాఁడు. కథపట్టులను సరిపెట్టుకొని తఱచుగా నర్థాన్వయశ్లేషముల నుపయోగించుకొనుచుం డుట, తఱచుగా శ్లేషస్థలములం దుపయోగించు నానార్థకపదముల నేర్చుకొనుట, నిపుణముగ సంభంగశ్లేషములను నిల్పఁజాలుట, 'అనచిచ' 'ఖష్ఫహేశరి వా విసర్గలోపో వక్తవ్యః' అను మొదలగు పాణినిసూత్రముల నాధారముగాఁజేసికొని ద్విత్వాద్విత్వస్థలములను నిర్వహించుకొనుట, (దేవర × న్యాయము=దేవరన్యాయము అని యొకపక్షమున 'దేవర+ × న్యాయము = దేవరన్యాయము అని యొకపక్షమున 'పుఃస × స్కార్తి= పురస్కార్తి' అని యొకపక్షమున 'పుర + స్కార్తి=పురస్కార్తి అని యొకపక్షమున) మున్నగు ననేకమార్గములకు సూరనార్యుఁడే మార్గ

దర్శియయియున్నాఁడని చెప్పవచ్చును. గ్రంథవిస్తరభీతిచే నట్టిశ్లేషరచన
ములోని బండుకట్లను నానార్థకపదములయు, సభంగశ్లేషానుకూలపద
ములయుఁ బట్టికలను, వానియుత్తరోత్తరానుసరణములను నిట విపుల
ముగాఁ జూపక యట్టిశ్లేషలభేదములను మాత్రము చూపుచున్నాను.

"శబ్దైస్స్వభావా దేకార్థే శ్లేషోఽనేకార్థవాచనమ్"
(సాహిత్యదర్పణము. 10. పరి. 704. కారి)

"శ్లిష్టైఃపదై రనేకార్థాభిధానే శ్లేష ఇష్యతే,
వర్ణప్రత్యయలింగానాం ప్రకృత్యోశ్చ పదయోరపి.
శ్లేషో ద్విభక్తివచనభాషాణా మష్టధా చ సః". (సాహి. 10. 643.)
"పుల స్త్రిధా సభంగోఽథాభంగ స్తదుభయాత్మకః" (సాహి. 10-644.)

అని యిట్లు శ్లేషభేదములు సాహిత్యదర్పణమునఁ జెప్పఁబడియున్నవి.

"ప్రకృతాప్రకృతోభయగత ముక్తం చే చ్ఛబ్ద మాత్రసాధర్మ్యమ్,
శ్లేషోఽయం శ్లిష్టత్వం సర్వత్రాద్యద్వయే నాంత్యే"
(ప్రతాపరుద్రీయము. 8 ప్రక. 59. కారి.)

అని యిట్లు ప్రతాపరుద్రీయమునందును

"నానార్థ సంశ్రయ శ్లేషో వర్ణ్యావర్ణ్యోభయాత్మకః." (26. అలం.)

అని యిట్లు చంద్రాలోకమునందును వేఱొకరీతిని శ్లేషభేదము లుదా
హరింపఁబడినవి. పైనుదాహరించిన శ్లేషభేదములకెల్ల నుదాహరణములు
చూపిన గ్రంథవిస్తర మగు నని తలఁచియు, నాయా యుదాహరణ
ములు తత్తద్గ్రంథములం దుదాహరింపఁబడి యుండుటచే నవి సుప్రసి
ద్ధములని తలఁచియు నిట నుదాహరింపనైతిని.

ఇంక రాఘవపాండవీయమునఁ బింగళసూరన యీశ్లేషభేదము
లను వేఱొకరీతిని బేరొక్కనియున్నాఁడు. వాని నిట నుదాహరించెదను.

"సీ ఆంధ్రభాషాసంస్కృతాభిభాషాశ్లేష, యొకొక్కచోట నొకొక్కచోట
నుచితశబ్దశ్లేష యొకొక్కచోట నర్థశ్లేష యొకొక్కతఱిని ముఖ్య
గౌణవృత్తిశ్లేష ఘటన యొకొకతఱి, నర్థాన్వయము వేఱై యగుచు నునికి
శబ్దాన్వయవిభేదసంగతి యొకొక, తఱి నివి యొకొక్కతఱిని రెండు
మూఁడు గూడుటయు ననసమోజ్జ్వలముగ, నాకుఁ దోఁచినగతిఁబెకు్కపోక లమర
రామభారతకథలు పర్యాయదృష్టిఁ, జూచుమతుల కేర్పడ నాచరింతు"
(రాఘ. పాం. 1-17.)

ఆంధ్రభాషాసంస్కృతాభిభాషాశ్లేషః

"తే. గీ. ...పుణ్యజనపాళి, కాసమసనంబు...." (హ. న. 5, 6.)

ఇందు 'పుణ్యజనపాళికి=రాక్షసపంక్తికి; ఆస = ఆశ; మసనంబు = స్థానము' అను హరిశ్చంద్రకథాపద్యమున 'ఆస మసనంబు' అను నాచ్చికములును 'పుణ్యజనపాళికా=పవిత్రజనసమూహాముయొక్క, సమసనంబు=ఏకత్రావస్థానముగలదానిని' అను నలకథాపద్యములో 'సమసనంబు' అను సంస్కృతపదమును నొక్కచో విఱుగుచుండుటంజేసి యట సంస్కృతాంధ్రశ్లేష యనఁదగును.

శబ్దశ్లేష

పయి యుదాహరణస్థలమునందె 'సమసనంబు'అని యొకపద్యమునందును, 'ఆ సమసనఁబు' అనియొక పద్యమునందును విఱుగుటచేనందు శబ్దశ్లేష మనఁదగును. అట్టిదానినే యాలంకారికులు సభంగశ్లేష మని వ్యవహరింతురు.

అర్థశ్లేష

పయి యుదాహరణమునందె 'పుణ్యజనపాళికా' అనుచో శబ్ద భేదము లేక రెండుపద్యములందును నొక్కశబ్దమే నిలిచి యర్థద్వయము గలిగియుండుటచే నది యర్థశ్లేషము. దానినే యాలంకారికు లభంగశ్లేష మని వ్యవహరింతురు.

పయి నుదాహరించిన శబ్దార్థశ్లేషస్థలములు రెండిటను శబ్దశ్లేషమే యని దగ్ఫణకారాదులమతము. ఆ రెండును నర్థశ్లేషములే యని చంద్రా లోకకువలయానందకారాదుల యభిప్రాయము.

ముఖ్యగౌణవృత్తిశ్లేష.

"చ. ... ... తదంతరసంతతరక్షణోన్మిష
త్తరులఁ బరాభవించిన యుదగ్రబలోద్ధతి కేమి చెప్పుదున్." (హ. న. 2-89)

ఇందు నలకథాపద్యమున 'రక్షణోన్మిషత్తరుల=రక్షకభటులను; పరాభవించిన=వంచించిన' అని యిట్లు 'పరాభవించిన' అనుదానికి ముఖ్యార్థము వెలయుచుండఁగా హరిశ్చంద్రకథాపద్యమున 'తరుల=చెట్లను' పరాభవించిన=చెఱచిన" అని యిట్లు గౌణార్థమును గ్రహింప వలసియున్నది గాన నియ్యది ముఖ్యగౌణవృత్తి యనఁదగును.

అర్థాన్వయము వేఱే యగుచు నుసికి

అర్థాన్వయభేదశ్లేష.

"మ. భవదీయానుచరుండఁ దావకకృపాపాత్రుండ మీమోర్మిల ని
ట్లవుఁ గా దంచు వచింపనేర్తునె..." (హ. న. 2-83.)

పయివాక్యమునందలి పదములకు బదులుగ వానివానిపర్యాయ పదములకు నిల్పినను శ్లేషకు భంగము లేదు. అందలియర్థము రెండు కథలపక్షములందును వేర్వేఱుగా నన్వయించుచున్నది. కావున నిది యర్థాన్వయశ్లేష యనఁదగియున్నది. వెనుక నుదాహరించిన శబ్దార్థశ్లేష స్థలములు రెండిటను శబ్దశ్లేషమే యని సిద్ధాంతము చేసినవాఁడగుటచే దర్పణకారుఁ డీయర్థాన్వయశ్లేషమునర్థశ్లేష మనియే వ్యవహరించెను.

"యత్ర శబ్దప్రవృత్తేఽపి న శ్లేషత్వఖండనా తత్రై వార్థశ్లేషః" అని యిట్లు శబ్దశ్లేషాలంకారఘట్టమున సిద్ధాంతము చేసి యర్థాలంకార ప్రకరణములో "శబ్దై స్స్వభావా దేకార్థై శ్శ్లేషోఽనేకార్థవాచనమ్" అని యద్దానికి లక్షణము చేసియున్నాఁడు. "స్వభావాదేకార్థైరితి శబ్ద శ్లేషా వ్యవచ్ఛేదః" అని యిట్లు స్వారస్యము వ్రాసియున్నాఁడు. ఇట్టి శ్లేషమును ఘటించుట కొంతవఱకు సుసాధ్యముగాన సామాన్యముగా నియ్యది ద్వ్యర్థికావ్యములందుఁ దటుచుగా వ్యాపించియుండును. ఇట్టి స్థితిలో "కవి కల్పించిన యితరభేదకల్పనలలో దేనిలోనైనం గలయని యర్థాన్వయభేదకల్పన కుదాహరణము మృగ్యమని యూహించు చున్నాఁడను" అని యిట్లు శతఘంటము వేంకటరంగశాస్త్రులవారు రాఘవపాండవీయోపోద్ఘాతమున వ్రాయుట (1910 సం. వావిళ్లవారి ప్రతి) మిక్కిలి వింతగా నున్నది.

శబ్దాన్వయ విభేదశ్లేష.

"చ. తనరఁగఁ జిత్రభానుఁడును దండధరుండుఁ బ్రచేతసుండు నై
కనలి నరోపతాపకరగాఢతరాంబకలోలవృత్తి దక్
షెనుఁకొని రాఁ దపోధనులు విస్మయ మంద మహోచితప్రచా
రు నలవసుంధరాధిపునిమోర్మిలఁ గనుంగొనియెన్ రయంబునన్."

(హ. న. 2-79)

ఇందు 'తపోధనులు వెసుకొనిరా' అని యొక పక్షమునందును 'తపోధనులు విస్మయమందగ' అని యొకపక్షమునందును నిట్లు శబ్దముల యన్వయము భేదించియుండుటచే నియ్యది శబ్దాన్వయవిభేదశ్లేష మనఁదగును.

పయి నుదాహరించిన జాతులశ్లేషలు రెండుమూఁడేసి యొక్కొక్కపద్యమునందే యుండుటయు ననేకస్థలములందుఁ గలదు; గాని విస్తరభీతిచే నుదాహరింపలేదు. ఇంకను వానిలో నవాంతరభేదకల్పనము జేయ నగును గాని తలవెంట్రుకలను జీల్చినట్లుగా నిట్టి సూక్ష్మభేద శతకల్పనము చేయుటవల్లఁ బ్రయోజనవిశేష మఁగపడకుండుటచే నింతతో విరమించుచున్నాఁడను.

"శా. రెండర్థంబుల పద్య మొక్కటియు నిర్మింపఁ శక్యంబు గా
కుండుం దద్గతిఁ గావ్య మెల్ల నగునే నోహో యనం జేయదే
పాండిత్యంబున నందునుం దెనుఁగుఁగబ్బం బద్భుతంబంద్రు ద
క్షుం డెవ్వాఁ డిల రామభారతికథల్ జోడింప భాషాకృతిన్.

(రాఘ. పాం. 1-10)

అను (పింగళసూరనార్యుఁడు చెప్పిన) రీతిని ద్వ్యర్థి కావ్యరచనము మిక్కిలి యద్భుతకార్య మనుటకు సందేహము లేదు; కాని యిందుఁ బ్రతిబంధాతిరేకముచే స్వేచ్ఛగాఁ బ్రాబంధికరీతులను జూపుట గాని రసౌచిత్యాదులను సరిగాఁ బాటించుటగాని కవికి దుష్కరమే యని చెప్పక తీరదు.


"స్యాతా మదోషాశ్లేషాదా నిహతార్థా ప్రయుక్తత్తే" అను నాలంకారికాభ్యనుజ్ఞయు శ్లేషకవనమున సుప్రసిద్ధార్థక పదాదులను ప్రయోగించుట దుష్కర మనువిషయమునే వెల్లడించుచున్నది. అక్కారణమున శ్లేషకావ్య మొకవిధ మగు గరడివంటి చిత్రప్రదర్శన విశేష మని చెప్పనొప్పును. ప్రతాపరుద్రీయమున కపరావతార మగుపరసభూపాలీయ మను నలంకారశాస్త్రమును, ప్రాబంధికమార్గములకుఁ బ్రథమోదాహరణమును రసమున కునికిపట్టును నవఁదగు వసుచరిత్రమును నావఱకు రచించి యీచిత్రప్రదర్శనమును మాత్రమేలచూపరాదని తలఁచి కవి దీనినిరచించియుండు నని తోఁచుచున్నది. ఇంతియకాక తనకు సమకాలికుఁడగు పింగళసూరన పలికిన—

"శా. రెండర్థంబులపద్య మొక్కటియు నిర్మింపఁగ శక్యంబు గా
కుండుం దద్గతిఁ గావ్య మెల్ల నగునే నోహో యనం జేయదే
పాండిత్యంబున నందునుం దెనుఁగుఁగబ్బం బద్భుతం బంద్రు ద
ట్టుం డెవ్వాఁ డిల రామభారతకథల్ జోడింప భాషాకృతిక్.
ఉ. భీమన తొల్లి చెప్పె నని పెద్దలమాటయె కాని యందు నొం
జేమియు నేయెడ న్నిలుచు టెవ్వరుఁగాన రటుండనిమ్ము నా
రామహితప్రబంధరచనాఘనవిశ్రుతి నీకుఁ గల్గుటన్
రామదిఁ దద్ద్వ్యర్థకృతిన్ పుణియుం గల దంచు నెంచెదన్."

(రా. పాం. 1-10, 11.)

అను ప్రగల్భములకు శ్లేషానుప్రాసచక్రవర్తి యగు రామరాజ భూషణునివంటి మహాసమర్థుఁ డెట్లన్న క్తునిరితిని సైఁచి యుండఁగల్గును? మఱియు భాషానియమనవిషయమున నిట్టికావ్యములు మిక్కిలిగ నుపయోగించునని యీవఱకు సోదాహరణముగఁ జూపియున్నాను.
(చూ. 4. ప్ర.)

బ్ర.శ్రీ.కాశీభట్లబ్రహ్మయ్యశాస్త్రులవారు కళాపూర్ణోదయమును గుఱించి వ్రాయుచు రాఘవపాండవీయము, హరిశ్చంద్రనలోపాఖ్యాన మునకుఁ దర్వాతి దని యభిప్రాయపడి "రామరాజభూషణుఁడు హరిశ్చం ద్రనలోపాఖ్యాన మనుద్వ్యర్థికావ్యము నిదివఱకే వ్రాసియున్నాఁడు. దానినిజూచియే సూరకవి యీగ్రంథమును (రాఘవపాండవీయమును) రచించియున్నాఁడు" అని యిట్లు వ్రాసియున్నారు. అట్లె "వసుచరి త్రము తిరుమలదేవరాయనికాలమునందు విరచింపఁబడి యుండఁగాఁ గళాపూర్ణోదయము తిరుమలదేవరాయని తరువాతివాఁ డగు శ్రీరంగ రాయలకుఁ దరువాతివాఁ డగు వేంకటపతిరాయలకాలమునకుఁ జివర విరచింపఁబడినది. వసుచరిత్రకృతిపతి యార్వీటిబుక్కరాజునకు నాలవ పురుషుఁ డైయుండఁ గళాపూర్ణోదయకృతిపతి యాఱవపురుషుఁ డై యున్నాఁడు. కానఁ గళాపూర్ణోదయము వసుచరిత్రముతరువాత గఁచింపఁబడిన దనుట నిర్వివాదాంశము" అనియు నిట్లు వీరు తమవాదమున కుపష్టంభకముగా వ్రాసి కృష్ణరాజతిరుమలరాజుల వంశవృక్షము నీ క్రిందిరీతిని వ్రాసియున్నారు.



పయి వంశవృక్షమువలననార్వీటిబుక్క-రాజునకిద్దఱుభార్య లనియుఁ గళాపూర్ణోదయకృతిపతి యుం దొక్క-తె ర్గోవలోనివాఁడనియు, వసు చరిత్ర కృతిపతి వేఱొక్క-తెకోవలోనివాఁడనియు విశదమగుచున్నది గదా! బుక్క-రాజు మొదటిభార్య సంతతిలో మనుమనిఁగాంచినవెనుక రెండవభార్యను బెండ్లియాడియుండిన నుండవచ్చును. అక్కా-రణమున మొదటిభార్యవంశములోని యాఁఅవపురుషుఁడును రెండవభార్యవంశము లోని నాల్గవపురుషుఁడును సమకాలికులు కావచ్చును. ఇంతియగాక యానడుమ నున్నతరములతోఁగూడ సంతతులు గలుగుటలోఁ గాల వ్యత్యాసము సంభవించుటచే నట్టివైషమ్యము రావచ్చును. ఇప్పు డును నాపాటితరముల వెంచుతగ్గులు గలకుటుంబము లనేకము లగ పడుచున్నందున నయ్యది యొకయసంభావ్యవిషయము కానేరదు. వేయేల? ఆర్వీటిబుక్క-రాజున కాఁఅవపురుషుఁడగుకళాపూర్ణోదయకృతి పతికిసవతితల్లికొడు కగు తిమ్మరాజు తిరుమలరాజుకాలమగు 1565వసంవత్స రమున రాజ్యము నేలుచుండె నని శ్రీబ్రహ్మయ్యశాస్త్రులవారును నంగీ కరించి "కళాపూర్ణోదయకృతిపతి యగుకృష్ణరాయలయన్న యగుతిమ్మ రాజుశాలివాహనశకము 1490 అనఁగా క్రీస్తుశ. 1568వ సంవత్సరమునఁ

బరిపాలనము చేయుచున్నట్లు తెలియవచ్చుచున్నది." అని యిట్లు వ్రాసి యున్నారు. కాన వారు తలఁచినట్లు తనములవ్యాఖ్యాసము కృష్ణరాజ తిరుమలరాజులసమకాలికత్వమునకు బాధకము కానేరదు. తిరుమలరాజు నకు సమకాలికుఁ డగుతిమ్మరాజునకు సవతితల్లికొడు కగుకళాపూర్ణోదయ కృతిపతియు నక్కాలమునకుఁ బెద్దవాఁడె యయియుండవచ్చు ననుటయు విరుద్ధము కానేరదు. మఱియుఁ గృష్ణరాజునకుఁ గృతిఁయిచ్చిన పింగళిసూరనార్యుఁడును గృష్ణరాజునకు సమానవయస్కుఁడే యై యుండవలయు ననునియమము లేదు. అతఁ డావఅకే కళాపూర్ణోదయమును జేసియుండిన నుండవచ్చును. ఇంతియకాక కృష్ణరాజు తనయన్న యగు తిమ్మరాజురాజ్యకాలములోనే కళాపూర్ణోదయమును గృతిపొందినను బొందియుండవచ్చును. ఈవిషయమునకు శ్రీబ్రహ్మయ్యశాస్త్రులవారు వ్రాసిన, "కళాపూర్ణోదయములోఁ గృష్ణమరాజున్నయగుతిమ్మరాజు విశే షముగా వర్ణింపఁబడియున్నాఁడు"అను వ్రాతయు సహకారి కాఁగలదు.

ఇఁక దిరుమలతాతాచార్యులు వసుచరిత్రకృతిపతి యగుతిరుమల దేవరాయలకుమారుఁ డగు వీరవేంకటపతిరాయలకాలములోనివాఁడగు టచేతను, నాతాతాచార్యులవంశములోఁ బుట్టినసుదర్శనాచార్యునిపుత్రు డగుశ్రీనివాసాచార్యుఁడు కళాపూర్ణోదయకృతిపతి యగుకృష్ణరాజునకు గురు వని కళాపూర్ణోదయమునఁ జెప్పఁబడియుండుటచేతను నీకృష్ణరాజు వీరవేంకటపతిరాయలకును నంతిమదశలోనివాఁ డనక తీరదని వీరువేఱొక యుపపత్తిని జూపియున్నారు. అదియు నంతప్రబలప్రమాణముగ నగ పడదు. వృద్ధుఁ డగుతాతాచార్యుఁడు వీరవేంకటపతిరాయల యాస్థాన ములో నున్నపు డాతని మనుమఁడు కృష్ణరాజునకు గురువయియున్నంత మాత్రమున వీరవేంకటపతిరాయలకంటెఁ గృష్ణరాజు చిన్నవాఁ డని యంగీకరింపవలయునా ? అరయ నరయ నాకప్పు డాతనికంటె నితఁడు పెద్దవాఁడే యయినం గావచ్చు ననుటకు బాధక మగపడదు. తాత చిన్న వానివద్ద నుండఁగూడదా? మనుమఁడు పెద్దవానికిగురువు కాఁగూడదా? ఇఁక

"క. విశ్రుతతిరుమల తాతా,ర్యశ్రేష్ఠాన్వయసుదర్శనాచార్యతనూ
జ శ్రీనివాసగురుచర, ణాశ్రయణసమార్జి తాఖిలాభ్యుదయునకున్.

అను కళాపూర్ణోదయ పద్యములోని 'తాతార్యాన్వయ' శబ్దము శ్రీనివాసశబ్దమునకు విశేషణ మనఁదగియుండఁగా సుదర్శనాచార్య

శబ్దమునకు విశేషణము చేసి వీరు మఱింతదీర్ఘ కాలవ్యవధానమును జూపఁ దలఁచిరి గాని యట్లు యయినచో వీ రంగీకరించినరీతిని వీరవేంకటపతి యంతిమదశయందును గృష్ణరా జుండుట దుర్ఘటమగును.

వేయేల? కళాపూర్ణోదయమునకుఁ బూర్వగ్రంథ మగురాఘవ పాండవీయకృతిరచనయే గాక తత్కృతి ప్రదానముసయితము తల్లికోట యుద్ధమున (1564 క్రీ. శ.) జరిగిన విజయనగరవిధ్వంసమునకుఁ బూర్వ కాలికమే యని రాఘవపాండవీయములోని యీ క్రిందిపద్యము సూచిం పఁ గలదు.

క. పడిగలతానా నీగిని, విడిముడిపసఁ బ్రాభవమున విజయనగరిలోఁ
గడు నెన్న నేర్వఁ గల మే, ల్నడకల పెదవేంకటాద్రినరవరుఁ డొప్పున్"
(రాఘ. పాం. 1-95)

ఇఁక వసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానకృతులు విజయనగర విధ్వంసానంతరభావు లనియు, వానియందు రాఘవపాండవీయమునందు వలె విజయనగరము తడపఁబడకుండుటయే గాక విజయనగరవిధ్వంసము సయితము సూచింపఁబడియున్న దనియు నీవఱకు నేను (చూ. పు.7-11) రుజువుచేసియే యున్నాను. కావున హరిశ్చంద్రనలోపాఖ్యానము రాఘవ పాండవీయమునకుఁ బరకాలిక మనుటకు సందేహము లేదు.

మఱియు వెనుక నుదాహరించియున్న (చూ. 124. పు) రాఘవ పాండవీయములోని

"శా రెండర్థంబుల...
"ఉ భీమన ... ...} (రా. పా. 1-10-11.)

అను నీరెండుపద్యములును రాఘవపాండవీయప్రాథమికత్వమును వెల్లడింపఁజాలియున్నవి. సమకాలికుఁడును, సుప్రసిద్ధుఁడును నగురామ రాజభూషణుని హరిశ్చంద్రనలోపాఖ్యాన మావఱకే యుండియుండిన యెడలఁ బింగళిసూరన పయిరీతిని నీవఱ కెక్కడను ద్వ్యర్థికావ్యము లేనే లే దనియుఁ దానే దానిరచనకు సమర్థుఁ డనియుఁ జెప్ప సాహసించునా?

ఇంతియకాక వర్ణనాంశము లంతగా లేని రాఘవపాండవీయము నం గలకొఱఁతలను దీర్చుచు రామరాజభూషణుఁ డష్టాదశవర్ణనలతో భూషిత మగుహరిశ్చంద్రనలోపాఖ్యానమును రచించె ననియు మున్ముందు నేను రుజువుచేయుచున్నాను. ఆవిషయము సయితము హరిశ్చంద్రనలో

పాఖ్యానముయొక్క రాఘవపాండవీయానంతరభావిత్వమును వెల్లడింపఁ జాలియున్నది. మార్గదర్శకగ్రంథముకన్నఁ దదుత్తరగ్రంథము కొన్ని మెఱుఁగులతోఁ గూడియుండుట సహజముగదా!

శ్లేషకావ్య ముత్తమకావ్యద్వయ మనఁ దగు.

"ఉ. వారిచరిత్రములో. (హ.న.1-52.)

అనుపదమ్ముచొప్పున హరిశ్చంద్రనలోపాఖ్యానములోని యర్థమును రెండును సమబలములే గాన నవి శ్లేషార్థములే యనఁదగును. శ్లేషకును ధ్వనికిని గలభేదము నారచించిన వసుచరిత్రవిమర్శనమున విపులముగాఁ జూపియున్నాను. (చూ. వసు. విమ. 5 ప్ర. 84పు) కావ్యములలో ధ్వనిప్రధానకావ్య ముత్తమకావ్య మనియు, శ్లేషకావ్యము చిత్రకావ్య మగుటచే ననుత్తమ మనఁదగు ననియుఁ గొంద అభిప్రాయపడుచున్నారు. నిపుణముగాఁ బరికించినచో శ్లేషకావ్యమునందలియర్థద్వయమునందును స్ఫురించుధ్వనులచే నక్కావ్యము ధ్వనిప్రధానకావ్యద్వయరూపమై యొప్పు నని నాయభిప్రాయము.

హరిశ్చంద్రనలోపాఖ్యానములోని హరిశ్చంద్ర నలపరార్థముల యందు వేర్వేఱ నున్నశబ్దార్థశక్తిమూలకధ్వనులును వీరశృంగారాదిరసములును శ్లేషమహిమచే స్ఫురించు నుపమాధ్వనులును దాని కనన్యసాధారణోత్తమకావ్యత్వమును బ్రసాదింపఁజాలియుండును. అట్లే హరిశ్చంద్రనలకథారూపకావ్యద్వయమందును—

"నగరార్ణవశైలర్తుచంద్రార్కోదయ వర్ణనమ్,
ఉద్యానసలిలక్రీడా మధుపానరతోత్సవాః.
విప్రలంభో వివాహ శ్చ కుమారోదయవర్ణనమ్,
మంత్రద్యూతప్రయాణాజినాయకాభ్యుదయా అపి.
ఏతాని యత్రవర్ణ్యన్తే తన్మహాకావ్య ముచ్యతే,
ఏషా మష్టాదశానాం యైఃకైశ్చి దూన మపీష్యతే"

(ప్రతాప. కావ్య. 65. కారి.)

అను నష్టాదశవర్ణనములును యథాయోగముగాఁ దక్కిన రాఘవపాండవీయాదిద్వ్యర్థి కావ్యములందువలెఁ గాక యిం దేకార్థిప్రబంధమునందు బలె విపులముగను మనోహరముగను వర్ణింపఁబడియున్నవి.

కావున శ్లేషార్థద్వయత్వ ముత్తమకావ్యతాసంపాదకము కాకపోయినను నట్టి యర్థద్వయమునందును నుండు పై నుదాహరించిన రీతులుగల ధ్వనిప్రభృతులు దీని నుత్తమకావ్యత్వమును సంపాదింపఁ జాలియుండుననుటకు సందేహము లేదు. ఈసందర్భమున నిందుఁ గల యుత్తమకావ్యలక్షణము లగు ధ్వనిప్రభృతులను దిఙ్మాత్రముగ నుదాహరింపఁదలఁచి సామాన్యముగ నిక్కావ్య మెల్ల ధ్వనిప్రచుర మైయున్నదని రుజువుపఱుట కై మొట్టమొదటిపద్యమునే ముందుగ నుదాహరించున్నాను.

"తే.గీ. అలరు మణి ... ... మగుచు" (హ. న. 1-53)

ఇందుఁ గథాద్వయమునందును వప్రోన్నత్యాతిశయము వ్యక్త మగుచున్నది. అట్లె పద్మద్వయమునందును గలశిరోభూషణత్వారోపము భూమియందు నాయికాత్వమును భూగతపురములందుఁ దన్నాయికా ధృతభూషణత్వమును ధ్వనింపఁజేయుచున్నది. పై ధ్వనులవలన వర్ణ్యపురికి భూగతసకలనగరశ్రేష్ఠత్వము ధ్వనితమగుచున్నది. వర్ణ్యపురము జయసంపదల కునికిపట్టనిచెప్పుటచే జయసంపదలు తక్కినపురములందువలెఁ జంచలములుగాక వర్ణ్యనగరమున శాశ్వతములై (స్థిరములయి) నెలకొనియుండు ననుపమయము ధ్వనిత మగుచున్నది. దానిచేఁ బురమందలి వీరభటులయొక్కయు, పురాధిపతులయొక్కయు సనాతన మగునిరుపమానపరాక్రమము ధ్వనిత మగుచున్నది. మఱియు వర్ణ్యనగరమునకు నగడిత భూషణమువంటి దనుటచే నగడితయందు రశనారూపభూషణత్వము ధ్వనించుచున్నది. పై పద్యమునందలి ప్రకృతశ్లేషాలంకారము మహిమచే వర్ణ్యనగరములకుఁ బరస్పరౌపమ్యము ధ్వనిత మగుచున్నది.పయిరీతిగలధ్వను లిక్కావ్యమున నసంఖ్యము లయి యలరారుచున్నవి. ఇతరవ్యుత్పత్తికావ్యకర్తలవలెఁ గథాద్వయనిర్వహణమాత్రపరతంత్రుఁడు గాక శ్లేషానుప్రాసచక్రవర్తి యగురామరాజభూషణుఁడు సునాయాసముగాఁ గథాద్వయమును నిర్వహించుచుఁ దత్తదుచితస్థలములం దెల్ల నేకార్థమహాకావ్యమునందువలెనే యష్టాదశవర్ణనాదికమును సయిత మతిమనోహరముగాఁ జేయుచువచ్చెను. అట్టివర్ణనములను నిర్వహించుటలోఁ గవి కథాద్వయమునందును గొన్నియెడల వస్త్వైక్యమును సంఘటించుకొని వర్ణించుటయుఁ గొన్నిచోట్లఁ బరస్పరసామ్య

ముగల విభిన్నవస్తువులను జతపెట్టి వర్ణించుటయుఁ, గొన్నిస్థలములం దేమాత్రమును సంబంధములేని విజాతీయవస్తుద్వయమును నింకను బర స్పరవిభిన్నధర్మములు గలవస్తుద్వయమును గథపట్టులను (హ. న. 2-54, 74, 5-23, 32, 50 పద్యములను జూచునది.) దన్మైషకవితాపాట వమున జోడించి వర్ణించుటయుఁ జపలుచు వచ్చెను. అట్టివర్ణనములలోఁ గొన్ని యేకార్థకావ్యమునందలి వర్ణనములవలె మనోహరముగను గొన్ని యతోధికమనోహరముగను నున్న వనిచెప్పుటకు సందేహములేదు. అట్టి వానిలోఁ గొన్నిటి నిటఁ జూపుచున్నాను.

వేటవేషము.

హరిశ్చంద్రునివేటసందర్భమును నలునియుద్యానవిహారపుసంద ర్భమును జోడించి కవి యిందు మిక్కిలిచమత్కారముగా వర్ణించియు న్నాఁడు. ఈసందర్భమున నలుఁడు వాహావాహోచితవేషమును ధరించె ననిమాత్రము నైషధమునఁ జెప్పఁబడియున్నది.

"శ్లో. చల న్నలంకృత్య మహారయం వాయం, స వాహావాహోచితవేషపేశలః,
ప్రమోదనిష్పందతలాటిపట్టభి, ర్వ్యలోకి లోకై ర్నగరాలయై ర్నలః"
(నైష. 1-26)

"తే.గీ. ప్రమదనిష్పందతరనేత్రపద్ము లగుచుఁ, బౌరజనులు విలోకింపఁ బ్రమదలీల
సముచితానల్పపరివారసహితుఁ డగుచు, నవనినాథసుతుండు వాహ్యాళివెడలె"
(శృం. నై. 1-88)

పయి నైషధశ్లోకమున కాంధ్రీకరణ మగు పయిశృంగాగనైషధ పద్యమున 'వాహావాహోచితవేషపేశలః' అనుదానిని శ్రీనాథుఁడు స్పృ శించియే యుండలేదు. అట్లే హరిశ్చంద్రకథాపట్టమునందును హరి శ్చంద్రుఁడు వేఁటకేఁగునపు డాతఁ డట్టివేఁట కుచిత మగు వేషమును ధరించె ననిమాత్రమే గౌరనకవియుఁ జెప్పియున్నాఁడు.

"ద్వి. పాటించి కన్నులపండువు గాగ
వేఁటసింగారంబు వెలయఁ గావించి" (గౌ. హ. ద్వి. పూ. 558)

రామరాజభూషణుఁ డన్ననో మూలభూతము లగు గౌరనశ్రీహర్షుల వాక్యములకు వన్నెవచ్చునట్లుగా హరిశ్చంద్రకథాపట్టమున వన్యమృగ ములు విశ్వసించి సమీపస్థితి నంగీకరించునట్లుగ వన్యమృగాద్యవయవ చిహ్నలుగలవేషమును హరిశ్చంద్రుఁడు ధరించెననియు నలకథాపట్ట

మున విరహాకులుఁ డై వినోదార్థ ముద్యానమున కేఁగువాఁడుగాన నలుఁడు తన్ను బీడించుమన్మథునిసామగ్రిని నిరసించు వేషమును ధరించె ననియు మిక్కిలి చమత్కారముగను సహజముగను వర్ణించియున్నాఁడు.

"సీ. కొదమతుమ్మెదకప్పుఁ ... సైన్యములు గొలువ." (హ. న. 2-18)

రాఘవపాండవీయమునఁ బొండు దశరథులు వేఁట కేఁగినసంద ర్భమున నిట్టివర్ణనము లగపడవు. అట్లే వారి వేఁటరీతియు నందు వర్ణిం పఁబడలేదు.

హరిశ్చంద్రనలోపాఖ్యానము దన్నినో యట్లుగాక హరిశ్చం ద్రుని వేఁటవర్ణనమును నలకథలోని నలునుద్యానవిహారవర్ణనముతో జోడించి మిక్కిలి చమత్కారముగాఁ గని వర్ణించియున్నాఁడు (చూ. హ. న. 1 ఆ. 21 మొ 30 వ.)

హరిశ్చంద్రుఁడు వసిష్ఠునిదర్శనముచేయు సందర్భమునందలి వసి ష్ఠాశ్రమవర్ణనముతో నలకథలోని క్రీడాసరోవర్ణనమును జోడించి రామ రాజభూషణుఁడు మిక్కిలి మనోహరముగా వర్ణించియున్నాఁడు.

"సీ. అతిబహులహరి ... ... మనుజవిభుఁడు." (హ. న. 2-30)

ఈసందర్భమునందు హరిశ్చంద్రుఁడు వర్ణించినవసిష్ఠుని వర్ణనమును, నలుఁడు చూచిన సువర్ణపక్షిరాజహంస వర్ణనమును జోడించి కవి మిక్కిలిమనోహరముగా వర్ణించెను. గౌరనకవి యీసందర్భములో వసి ష్ఠుని వర్ణింపనేలేదు.

"అమ్మునివరుఁ గాంచి యడుగుల కెఱఁగి" (గౌ.హ.ద్వి.పూ.647.)

అని మాత్ర మే చెప్పియున్నాఁడు. శంకరకవి యీస్థలమునందు వర్ణించినవసిష్ఠునివర్ణనమును మచ్చునకై యిట నుదాహరించెదను.

"మహాప్రభావ. వరయుద్రాక్ష ... ... వసిష్ఠుఁ." (శం. హ. 2-32.)

ఈసందర్భములో శ్రీహర్షుఁడు వర్ణించిన రాజహంసవర్ణనమును దానికి శ్రీనాథుఁడు చేసిన యాంధ్రీకరణము నుదాహరించి పైవర్ణనల కును రామరాజభూషణుని ద్వ్యర్థివర్ణనమునకును గలతారతమ్యమును జర్చించి చూపుచున్నాఁడను.

"శ్లో. పయోధిలక్ష్మీముషి కేళిపల్వలే రిరంసుహంసీకలనాదసాదరమ్,
స తత్ర చిత్రం విచరంత మంతికే హిరణ్మయం హంస మబోధి నైషధః."
(నై. 11-17.)

"శ్లో. అ థావలంబ్య తృణ మేకపాదికాం తదా నిదద్రా వుపపల్వలం ఖగః,
స తిర్యగావర్జితకంధర శ్శిరః పిధాయ పక్షేణ రతిక్లమాలసః."(నై. 1-121)

"శ్లో. సనాళ మాత్మాననిర్జితప్రభం ప్రియా నతం కాంచన మంబుజన్మ కిమ్,
అబుద్ధ తం విద్రుమదండమండితం స పీత మంభః ప్రభుచామరం చ కిమ్"
(నై. 1-122)

"సీ. విలసితజంబాలపులినభాగమునను, ద్దండపద్మాతపత్రంబునీడఁ
గమలకాండకఠోరకంటకాంకురపంక్తి, నొయ్యన కంధరం బొరసికొనుచు
నొంటికాలనె నిల్చి యూర్ధ్వమారుతములఁ,జిగురుటాకుల తేకు లెగయుచుండ
విశద మై పక్షతిద్వితయంబు వెడ జాఱఁ, జంచు లొకించు కాకుంచితముగ
తే.గీ. వరుణరాజున కిడినచామరమువోలెఁ, జూడవుమిగిలిన వెలిదమ్మిపుప్పుఁబోలె
నిబిడనిద్రాభిముద్రితనేత్ర మైన, రాజహంసంబుఁ గాంచె నారాజసుతుఁడు."
(శృం. నై. 1-98)

"సీ. పరమాత్మ వాసనా ... ... నాచక్రవర్తిఁ గనియె('(హ.న.2-32.)
నిమీలితాక్షుఁడై తప మొసరించుచున్న వసిష్ఠునియాకృతిని
జిత్రించుటయందును, బదముల పొందికయందును నేకార్థి యగుశంకర
కవిపద్యము రామరాజభూషణుని ద్వ్యర్థిపద్యమునకు బొత్తిగాఁ దీసి
పోయియున్న దనుట స్పష్టముగా నుండుటచే నావిషయము నిట విశ
దీకరింపలేదు.

ఇఁక రాజహంసవర్ణనవిషయమును విమర్శింపవలసియున్నది. సనాళ మగు కనకపద్మముతోడను విద్రుమదండమండిత మగు (రాజ హంసకా లెఱ్ఱగా నుండను.) పీతచామరముతోడను (వర్ణ్యమగునీరాజ హంస సువర్ణపక్షములు గలది) నౌపమ్యము సిద్ధించుటకై శ్రీహర్షుఁడు కనకపక్షములు గలయారాజహంస మేకపాదికనవలంబించి నిద్రించె ననియుఁ, బద్మమువంటియుఁ జామరమువంటియు నాకారము సిద్ధించుట కై శిరము ముడుచుకొని దానిని తొక్కలతోఁ గప్పికొనియుండె ననియు వర్ణించియున్నాఁడు. మఱియు విరజిల్లికొని వ్రేలుచు నుండు చామరము పోలిక సిద్ధించుటకై యాహంసము రతిక్లమాలస మై నిద్రించుచు ముడిచికొనిన శిరస్సును గప్పికొనుటలో తొక్కలను జూఱవిడిచికొని యుండె నని హంసాకారమును జిత్రించెను. అట్లే యట్టియాకారమును జూపు టలో నుదాహరించిన యుపమానాంతర మగుసనాళపద్మము నై తము

నలముఖవిజిత మగుటంజేసి లజ్జావనత మైనదివోలె నొరగియుండె నని సరిపెట్టుకొనెను.

శ్రీనాథుని యాంధ్రీకరణమునం దిట్టిచాతుర్య మగపడదు. మీఁదుమిక్కిలిగఁ బయిహంసాకారస్ఫురణకు భంగము గల్గునట్లు పద్మాత పత్రమునీడను గమలకాండమునోఁ గంధర యొరసికొనుచుండె నని చెప్పియున్నాఁడు. మఱియు నాహంసము పైనుదాహరించినరీతి నొరగి యున్న బంగారపుఁ బద్మమువలె నున్నదని సంస్కృతగ్రంథమున నుండఁ గా శ్రీనాథుఁ డట్టియభిప్రాయమును స్పృశింపకుండుటయే గాక యందు "పాండవుమిగిలిన" "పాండవు=ఔన్నత్యము, మిగిలిన=అతిశయించిన" అని విరుద్ధముగా నిలిపియున్నాఁడు. అరయ నీసందర్భమున శ్రీనాథుఁడు శ్రీహర్షునికల్పనమును జిత్రించుటకు యత్నించినట్లే యగపడదు. ఇంతి యగాక శ్రీనాథుఁడు "ఔచిత్యం బొదరించియు, ననౌచిత్యంబు పరిహరించియు" (శృం. నై. 8-201) అని తాను జేసిన ప్రతిజ్ఞచొప్పునఁ జామరము తెల్లగా నుండును గానఁ బీతచామరోపమానము సరికాదని తలఁచి కావలయును హంసతెక్కలను విశదపక్షములని మూలవిరుద్ధముగాఁ జెప్పియున్నాఁడు. అందులకు సరిగా నుపమానాంతరమగు పద్మము సయితము తెల్లనిదే యని చెప్పఁదలఁచి "వెలిదమ్మిపువ్వోబోలె"అని చెప్పియున్నాఁడు. అరయ నరయ నీసందర్భమున నిజముగాఁ దెలుపురంగును నర్ణించుటయె యుచితముగను స్వాభావికముగను నుండును గాని పెక్కుచోటులం దద్దానిని గనకపత్ర మని వర్ణించియుండుటచే నిచ్చటమాత్రము వేఱొకరీతిని జెప్పుట సరికా దనితలఁచి శ్రీహర్షకవి పీతచామరముతోఁ బోల్చి యభూతోపమ ననుసంధించియున్నాఁడని గ్రహింపవలసియున్నది.

కొందఱందు మూలములోని 'వెలిదమ్మి' అనుచో 'పొందమ్మి' యనియు 'విశద' అనుచో 'విరళ' అనియుఁ బాఠాంతరములను గ్రహించియున్నారు; కాని యాపాఠము లమాయికము లగుప్రాచీనముద్రణములందును నేను జూచిన తాళపత్రగ్రంథములందును నగపడకున్నవి. మఱియు హంసమును బొందమ్మితోఁ బోల్చుటకే కవి యుద్దేశించియున్న యెడల నట్టియాపమ్యము సరిపడున ట్లుపమానాంతర మగుచామరము నందలి సుప్రసిద్ధమగు తెలుపుస్ఫురింపకుండుటకును, బసుపురంగు భాసిల్లు

టకును మూలమున శ్రీహర్షుఁడు నిలిపియున్న పీతత్వవిశేషణము చామర మునకు సైతము నిలుపకుండునా ? పయిసంస్కృతలక్షణానిని సైత మేల సవగింపకుండిరో తెలియరాకున్నది. మఱియు వీరు పద్యమునే మార్చి క్రొత్తగఁ గవిత్వముచెప్పినఁ గుదురునేమో కాని యిట్టిచిన్నసవరణము వలనశ్రీహర్షుని కల్పనము శ్రీనాథునిపద్యమునుండి వ్యక్తపడదుగదా ? శ్రీనాథునివలెఁ గాక రామరాజభూషణుఁడు సంస్కృతనైషధములోని హంసమునె చిత్రించె ననుటకు సందేహములేదు. కాని శ్లేషప్రతిబంధ మున నట్టిహంసము నలముఖవిజితలజ్జావనతపద్మముఁ బోలెనున్నది యను నుపమానాంతరవాక్యమునుమాత్రము నిలఎఁజాలక యొక్కవరుణచా మఁగాపమ్యమునుమాత్రమె వచించెను. అట్లయినను బద్మోపమ్యము సైతము స్ఫురింపఁజేయుచు నద్దానినే యాధారముగాఁ జేసికొని హంసా కారమునుజిత్రించి దానికిఁ జామరోపమ్యమును సరిపెట్టెను. ఈపట్టున వ్యాఖ్యాతచేసిన యర్థముమాత్రము సరిపడదు. "పద్మాసనంబునఁ-పద్మ= (సనాళ)పద్మమువంటి, ఆసనంబునఁ=ఉనికితో" అని యర్థముచేయవల వలయును. అట్లయినఁ బద్మాకారము గలిగిన దనుటచే హంస యేకపాదిక నవలంబించి ముడిచికొనిన శిరమును తొక్కలతోఁ గప్పికొనియుండె నను నభిప్రాయము లభించును. హంసమును జామరముతో నుపమించుటచేతనే రామరాజభూషణున కిట్టియభిప్రాయము గలదనియు నట్టి యభిప్రాయ మును "పద్మాసనంబునఁ"అనుదానిచే వ్యక్తపఱిచె ననియు విశదమగు చున్నది. మఱియు నాహంసము 'కల్యాణ (బంగారు) దీప్తి' నొప్పు చుండె నని చెప్పి చామరమును 'హరివర్ణతాళాలి' యని చెప్పియుండు టచే శ్రీహర్షుఁడు కల్పించిన పీతచామరరూపాభూతోపమయే రామ రాజభూషణునిచేత సైత ముద్దేశింపఁబడె నని స్పష్టపడుచున్నది. ఈ పట్టున సైతము వ్యాఖ్యాత వ్రాసిన యర్థము సరిగాలేదు. "అమరు విధిని (హరి=) బంగారురంగు గలవర్ణనీయమగు నతిలబ్ధమయినవర్ణము గలది" అని యర్థము చేయవలసియున్నది. వ్యాఖ్యాతవ్రాసిన యర్థ మునుబట్టి చామరమునొక్కరం గేదో విశదపడనేలేదు. కవి హంసము బంగారురంగుగల దని విశేషించి చెప్పియుండఁగా నిచ్చట హరిశబ్ద మును వేఱువిధముగ నన్వయించుట సరికాదుగదా! మఱియును నిందు రామరాజభూషణుఁడు హంసతొక్కల వెండ్రుకలు సామాన్యముగా

నడఁగియుండునపు డవి చామరోపమ్యమును గాని కింజల్కాదియుత వికసితపద్మోపమ్యమును గాని పొందనేరవని తలఁచి, హంసము రోమ హర్షము నందియుండె నని చెప్పి తన్మూలమున "రతిక్లమాలసః" అను శ్రీహర్షవచనములోని గంభీరాభిప్రాయమును వెల్లడించియున్నాఁడు.

పయిరీతిని రామరాజభూషణుఁడు దుస్తర మగుశ్లేషప్రతిబంధము నేమాత్రమును లక్ష్యపెట్టక యేకార్థిప్రౌఢకావ్యములందువలెనే సామాన్యముగా నెల్లయెడలను దత్తదుచితప్రాబంధికవర్ణనములను జేయుచు వచ్చెను. అట్టివానినెల్లఁ జూపియు వానిలోని కవిచాతుర్యములను బయి రీతిని వివరించియు వ్రాసినచో గ్రంథవిస్తర మగునని తలఁచి కొన్నిస్థల ములలోని మనోహరము లగుపద్యములనుమాత్ర మిట నుదాహరించు చున్నాను.

◆ మునులను జలపక్షులనుజోడించి వర్ణించుట. ◆

"చ. వనరుహాకంద ... ... మానసాబ్జుఁ డై. (హ. న. 2-31)

◆ లేడిని రాజహంసమును జోడించి వరించుట. ◆

"సీ. కురువిందములచంద ... ... లాలించి యిట్లుపలికె." (హ.న. 2-40)

◆ హంసకురంగముల మాయాగతివర్ణనము. ◆

"చ. కలయఁగ నిచ్చ ... ... బెట్టుగాక." (హ. న. 2-45.)

నిజముగాఁ బయివర్ణనములు రామాయణములోని మాయా కురంగవర్ణనమును స్మరింపఁజేయుచున్న వనిచెప్పవచ్చును. ఇట్టివర్ణనము సయితము రాఘవార్థమున రాఘవపాండవీయమున వర్ణింపఁ బడలేదు. అదియే యన నేల? అందు రెండుమూఁడుస్థలములందక్క వర్ణనములే మృగ్యము లై యున్న వని చెప్పవచ్చును.

◆ మునివర్ణనమును హంసవర్ణనమును జోడించుట. ◆

"సీ. అలఘుగతిప్రౌఢి నాత్మభూ ... ... గౌరవమున." (హ. న. 2-51.)

◆ మాతంగీవిరహిణులవర్ణనములను జోడించుట. ◆

"సీ. సుకరాజ ... ... తత్వమునఁజేసి." (హ. న. 2-61.)

◆ మాతంగీ విరహిణీహారవర్ణనముల జోడించుట. ◆

"ఈ. ఆరమణీలలామ ... ... ధురంధరంబు లై." (హ. న. 2-63.)

→ మదనావస్థలను సంగీతమును జోడించి వర్ణించుట. ←

"సీ. పాలుపొంద ... ... రాదరమున". (హ. న. 2-68.)

→ { హరిశ్చంద్ర తాడితమాతంగస్త్రీలవర్ణనమును నారద వర్ణనమును జోడించుట. } ←

"సీ. మనుజపకాండ ... ... సెఱింగింపఁ గాశికుండు." (హ. న. 2-76)

"ద్వి. పలుగాలియును జండభానురశ్మియును, బొలయ లోఁగెడుమత్తపోవనంబునకు
నోపి నీ వెక్కడనుండి వచ్చితివొ, ధూపకీటమ వేరుపురుఁగ వై తీవు!"
(గా. హ. ద్వి. పూ. 1219.)

అను హరిశ్చంద్రకథలో విశ్వామిత్రవాక్యమును—

"సీ. ఏదేశ ... ... , రక్షాధికృతజనవ్రాతపాలిత మైన
శుద్ధాంత మెబ్భంగిఁ జూచ్చి తిపుడు"
... ...
"ఆఖిలదోవారి కాంధంకరణ మైన, శక్తినీ కేవిద్య సంభవించె." (శృం. నై. 4-8)

అను నైషధములోని దమయంతీవాక్యమును జోడించి కవి యీ క్రిందిరీతిని వర్ణించి యున్నాఁడు.

"చ. ఖరకిరణా ... ... కేమిచెప్పుదుఁ" (హ. న. 2-89)

"ద్వి. పెరికి బ్రహ్మాస్త్రంబు పిచ్చుక మీఁద, నురవడి సంధింప నుచితమే యకట!
ఖేదంబు మనమునఁ గీల్కొన్న వేళ, నీదృష్టిపథమున నిల్చి భాషింపఁ
గమలారిధరుఁడనో కమలనేత్రుఁడనొ, కమల సంభవుఁడనో..."
(గా. హ. ద్వి. పూ. 1290.)

అను హరిశ్చంద్రకథాభాగమును.

"శ్లో. ఆనంద యేంద్ర మథ మన్మథ మగ్న మగ్నం, కోభిరుద్ధర తనూదరి నూతనాభిః,
ఆసాత యోదితదయం శమ నేమనో వా, నో వా యదీత్థమధతద్వ్యరుణం వృణీథాః."
(నైష. 8-108)

అను నైషధకథాభాగమును గవి యీ క్రింది రీతిని జోడించి యున్నాఁడు.

"చ. హరిపద ... ... న్నరమాత్ర లర్హ్యా లే." (హ. న. 2-93.

1. పయిరీతినె వేతాళాంధకారవర్ణనములను జోడించి పరస్పరా పమ్యమును ధ్వనింపఁజేయుట (హ. న. 3-44); 2. వేతాళవధ-చంద్రికా వర్ణనములను జోడించుట, (హ.న. 3-45); 3. వానవెన్నెలలవర్ణనములను

జోడించుట (హ.న.3-46), 4.వనపతనపీడిత లగుచంద్రమతీదమయంత్తుల వర్ణనములను జోడించుట (హ.న.3-48), 5. సూర్యోదయదవాగ్ని వర్ణనమును జోడించుట (హ.న.3-50.). 6. గంగానదితో నొకనెలయేటిని జోడించి వర్ణించి యుపమ్యమును ధ్వనింపఁజేయుట (హ. న. 3-64), 7. కాశీపురముతో సుబాహుపురమును జోడించి వర్ణించి యద్దానిసామ్యమును ధ్వనింపఁజేయుట (హ.న.4-35), 8. ఋతుపర్ణవీరబాహులవర్ణనములను జోడించుట (హ. న. 4-73), 9. శ్మశానవర్ణనమును బుధవర్ణనమును జోడించుట (హ. న. 5-6), 10. అశ్వపిశాచవర్ణనములను జోడించుట (హ.న.5-3), 11. పురవనవర్ణనములను జోడించుట (హ.న.5-13), 12. సూర్యాస్తమయవర్ణనమును బాహుకకృతసారథ్య వర్ణనమును జోడిరిచుట (హ. న. 5-29), 13. తాండ్రచెట్టును జీఁకటిని జోడించి వర్ణించుట (హ.న. 5-30), 14. ఇంద్రేశ్వర వర్ణనములను జోడించుట (హ.న.5-62), మున్నగునవి యతిప్రౌఢిమతో వర్ణింపఁబడినవి. పయి రీతిని వస్తుద్వయమును జోడించిన వర్ణనములే మిక్కిలి చమత్కారముగా వెలయుచున్నపు డిక నుభయపక్షములకును చుల్యముగ నొక్క వస్తువునే వర్ణించునపు డావర్ణనములు లోకోత్తరచమత్కారశాలు లై యుండుననుటకు సందియము లేదుగదా !

రాఘవపాండవీయాదులందువలెఁ గాక యిం దుభయపక్షసాధారణములగునట్లు సందర్భపటిచికొని రామరాజభూషణుఁడు పురచంద్రోదయాదివర్ణనముల నేకార్థప్రబంధములందువలెనే విపులముగా వర్ణించియున్నాఁడు. అట్టివర్ణనములనెల్ల నిటఁ జూపినచో గ్రంథవిస్తరమగు నని తలఁచి కొన్నిటినిమాత్ర ముదాహరించుచున్నాను. సాకల్యముగఁ జూడఁగోరువారు వెనుకవ్రాసిన కథాసారపుఁబట్టికను బట్టి (చూ. పు. 41) యాయావర్ణనము లుండు పద్యములను దెలిసికొనిచూచెదరు గాక !

వసంతర్తు వర్ణనము.

"చ. * చిగురు ... ... పథికాంగనాళికిఁ." (హ. న. 2-9.)

---

*"నృపాయ తస్మై హిమితం వనాని లై, స్సుధీకృతం పుష్పరసై రహర్ముఖైఃన,
విని ర్మితం కేతకరేణుభి స్సితం, వియోగినే ఽధత్త న కౌముదీ ముదఃన"
(నైష.1-99)అనుశ్రీహర్షకల్పనముపై పద్యమునకు మూలమైయున్నట్లగపడుచున్నది.

ఈ వన్యవస్తువు లయత్నసిద్ధము లగు రాజోపచారముల నొనర్చుట ఱ

*"సీ. ప్రచ్ఛాయవన ... ... పంక్తు లయ్యె." (హ. న. 3-20.)

†"ఉ. కమ్మనిపువ్వు ... ... వనింజరింపఁగఁ" (హ. న. 3-35.)

---

*" యః పూరయఁ కీచకరంధ్ర భాగాఁ, దరీముఖోత్థేన సమీరణేన,
ఉద్దాస్యతా మిచ్ఛతి కిన్నరాణాం, తానప్రదాయిత్వ మివోపగంతుమ్."
(కుమా. 1. స.)

"శ్లో. రణద్భి రాఘట్టనయా సభస్వతః, పృథగ్వి భిన్నశ్రుతిమండలై స్స్వరైః,
స్ఫుటీభవద్గ్రామవిశేషమూర్ఛనా,మవేక్ష్యమాణం మహతీం ముహుర్సభుః."

రామరాజభూషణుఁడు స్థలాంతరమునందు దీని నుపయోగించుకొని యున్నాఁడు.

"సీ. సముదితానంతశ్వసనఘట్టనంబునఁ, బాణిపీణాగుణప్రతతి మెఱయ." హ.న.2-76.

అల్లసాని పెద్దనార్యుఁడును నీజాతికల్పనము నుపయోగించుకొనియున్నాఁడు.

"శా. వాలాయంగొనగోళ్ల నీ వలసతో న్యాయించుచో నాటకున్
మేళం బైనవిపంచి నిన్న మొదలు నీవంటమిం జేసి యా
యాలాపంబ యటేళఁ బల్కెడుఁ బ్రభాతాయాతవాతాహతా
లోలత్తంత్రుల మేళగింపఁగదవే లోలాక్షి ! దేవాక్షికిన్." (మను 3-57.)

†"శ్లో. విలాసవాపీతటవీచివాదనాత్, పికాళిగీతే శ్శిఖిలాస్యలాఘవాత్,
వనేఽపి తౌర్యత్రిక మారరాధ తం, క్వ భోగ మాప్నోతి న భాగ్యభాగ్జనః.
తదర్థ మధ్యాప్య జనేన తద్వనే, శుకా.విసృష్టాః పటవ స్తమస్తువన్,
స్వరామృతే నోపజగు శ్చ శారికా, స్తథైవ తత్పౌరుషగాయనీకృతాః"
(నైష. 1. 102-103.)

ఇట్టి జాతులకల్పనములను రామరాజభూషణుఁడు వసుచరిత్రమున నీక్రిందరీతి నలంకరించియున్నాఁడు.

"సీ. నృపమౌళిభవసువర్ణపరాగములు నువ, ర్ణపరాగములు నభిన్నత వహించెఁ
గమనీయతపనీయకదళికాపవనంబు, కదళికాపవనంబు గలసి మెలఁగ,
లలితమాగధలోకకలకంఠగానంబు, కలకంఠగానంబు నలమికొనియెఁ,
దతవాదకసమీరహతకిన్నరీరుతుల్, కిన్నరీరుతులు నేకీభవించె.
తే.గీ. నపుడు సేరంగవచ్చినయవనిజాని, కవనిజానీక మచట సాష్టాంగ మెఱఁగెఁ
గేళివనబహిరంగణాక్షీణమధుర, మధురసఝురానుబింబసంభావనమున." (వసు. 1-149)

"మ. అలచై త్రాంచిత సత్రశాలికల నిష్టాహారతృప్తిం గుతూ
హలము ల్గాంచుద్విజావళుల్ శ్రుతిహితావ్యాజానులాపంబులో
నలఘుశ్రీకరశాఖికాంచలవినిర్యత్కోసరార్ద్రాక్షతం
బులు రాల్చెఁ నరదేవరత్నమకుటీభూషావిశేషంబుగఁ." (వసు. 1-183,)

సూర్యాతపతప్తస్త్రీవర్ణనము.

"సీ. కట్టెండ తాకున ... ... వేదండగమన!" (హ.న.3-34.)

* "సీ. బాలికబడలిక ... ... రసోద్భేదకరము గాదె."(హ. న.3-36)

"వా. కట్టెండఁ వదనంబు ... ... నం దయ్యెడఁ." (హ.న. 3-37)

వానకుఁ దడిసినస్త్రీని వర్ణించుట.

"సీ. కచభృంగములు ... ... దద్దర్శనంబు." (హ. న. 3-48)

చక్రవాకీవిరహవర్ణనము.

"సీ. పతి చన్నదిక్కు ... ... జక్కవవెలంది." (హ. న. -47)

పయిరీతిని గవిసమయసిద్ధము లగువిషయములనే గాక మహాకవు లిట్టివర్ణనములందుఁ బౌరాణికవిషయములను, లౌకికవిషయములను గూడ గ్రహించి చమత్కరించుచుందురు.

సూర్యాస్తమయము.

"మ. దివికిం ధాత్రికిఁ ... ... పయిం బర్వఁగఁ." (హన. 4-9)

అంధకారవర్ణనము.

"సీ. వల్లవీరతిఁ దేవి ... ... బొదివికొనియె." (హ.న. 4-11)

"జారతతులు పొగడ" అనువాక్యమునుబట్టి "అహల్యాయై జార" అనుమొదలగు శ్రుతిప్రస్తుతవిషయములు సైతము నింద్యము లగుటచే నవి జారులు పొగడఁదగిన వని నిరసించుట యుచిత మనుకవి యౌచిత్యపోషణలాలసత్వము వెల్లడియగుచున్నది.

ఇట్టివి వసుచరిత్రమున నసేకములు గలవు. ఇట్టివాని నెల్లఁ బయివారిశ్చంద్రనలో పాఖ్యాన మలంకరించుచున్న కారణమున వీని నిటఁజూపవలసెను.

* తరుదోహదకల్పనముల నీరీతిని జమత్కరించి చెప్పుటయం దీకవి కభిరుచి మెండనితోఁచుచున్నది. వసుచరిత్రమున (1-158, 159; 3-143-147) నిట్టివి పెక్కులుగలవు, (హ. న. 2-8) పయి వారిశ్చంద్రనలోపాఖ్యానపద్య మట్టివానికి శిరోభూషణ మనఁదగియున్నది.

"సీ. చిగురుకేంగేలు సాచె రసాలవల్లరి, తేఁటిచూపులఁ జూచెఁ దిలకలతిక
పికగీతిఁ బాడి చూపెఁ బ్రియాళులత పల్కఁ, గీరభాషలఁ గర్ణికారశాఖ
ముఖరక్తినింపె నింపుగల సంపఁగిబొమ్మ, వన్నెగా నగి యేలెఁబొన్నతీఁగె
సురభిశ్వసనంబు నెరపె సిందుకవల్లి, గ్రుచ్చెఁ దావులు సోకఁ గ్రోవిరెమ్మ
తే.గీ. యాత్తరుచిరోపచారంబు లధిపకల్ప, కంబునకుఁ దత్తదామోదగరిమఁ బెనుప
నంగనానిత్యకలిత దోహదవిశేష, సన్నుతాచారములసడిసన్నకతన.(వసు. 1-158)

చంద్రోదయవర్ణనము.

"చ. అపరపయోధిఁ ... ... సేసఁబ్రాలనఁ." (హ. న. 4-12)

ఇందు హిందూవివాహపద్ధతియు నప్పటికాలమునఁ గాలనివేదనము చేయుఘటీయంత్రపద్ధతియు వ్యక్తపఱుపఁబడెను. ఒకచిన్నపాత్రమునకు సన్ననిరంధ్రము పొడిచి యద్దానిని జలపూరిత మగునొక పెద్దపాత్రలో నుంచుటయు, నాచిన్నపాత్ర మాసందుమూలమున వచ్చిననీటిచే నిండి మునుఁగుటయే కొన్నియెడల జాములకును, గొన్నియెడల ముహూర్తములకును, గొన్నియెడల ఘటికలకును నిట్లుకల్పకునియిచ్చానుసారముగా నివేదక మగుచుండుటయుఁ బూర్వకాలనులలందు జరుగుచుండెడిది. అట్టిదానినే ఘటీయంత్ర మందురు. ఇప్పటి క్రైమ్వాసులు మున్నగువానికి బదులుగ నదియె పూర్వకాలములందు వాడఁబడెడి దని పయికల్పనలోని "అపరపయోధిఁ బ్రొద్దుగడియారము గ్రుంక" అను వాక్యమువల్ల విశదమగుచున్నది.

నక్షత్రవర్ణనము.

"గీ. ఇనుఁబాసి ... ... ప్రతతు లలరె." (హ. న. 4-13)

ఇందు విరహిణీప్రభృతినాయికావ్యాపారములు మున్నగునవి సూచింపఁబడినవి. మఱియు నప్పటికాలమునందు సయితము బోర్డుబల్లలపై సుద్దముక్కలతో బోధనీయాంశములను వ్రాసి బడులలో బోధించుచుండెడివా రనియు, నప్పుడుసయితము బాలికాపాఠశాల లుండెడివనియు దీనిఁబలన వ్యక్తపడుచున్నది. కావున "మీకు నల్లపలకలు మొదలైనవి ఉన్నవా ? వీధిబళ్లలో నల్లపలకలు, వ్రాఁతబల్లలు, పటములు, అచ్చుపుస్తకములు ఉండవు" అనఁ నిప్పటివారి (E. Marsden B. A., First Reader) పూర్వచరిత్రానభిజ్ఞతయుఁ, గుశలంమన్యతయుఁ బరిహాసనీయము లగుచున్న వని చెప్పవచ్చును.

వేగుఁజుక్కవర్ణనము.

"ఉ. దీపితతారమౌక్తిక ... ... నయ్యెడఁ." (హ.న. 4-24)

కవికాలమునందలి మౌక్తికవాణిజ్యవిషయమును, వణిజు లక్కాలమునందలి రాజాపగమమందుఁ బడుచిక్కులును సూచితము లగుచున్నవి.

ఘంటామాఘమును జనుత్కరించుట.

"శ్లో. ఉదయతి వితతోర్ధ్వరశ్మిరజ్జా వహిమకరే హిమధామ్ని యాతి చాస్తమ్,
వహతిగిరిరయంవిలంభిఘంటా,ద్వ్యయపరివారితతారణేంద్రలీలామ్."(మాఘ4-21)

అనుమాఘకవికల్పనమును వేఱువిధముగ మార్చి చమత్కరించి యున్నాఁడు.

"శా. ఆశాద్వైన్యదశా ... ... దత్తద్దిశాంతంబులక్."(హ. న. 4. 31)

ఇందు గజములపయి మంగళోదకపూర్ణకలశముల నుంచునప్పటి యాచారము వర్ణింపఁబడినది.

వసంతవర్ణనము.

"ఉ. పూని మహోదనీ ... ... నభీప్సితార్థముల్."(హ. న. 2-4)

ఇం దనంతరకథనీయ మగుహరిశ్చంద్రునియాగమును విశ్వామిత్రాభీప్సితావాప్తియు ననునవి సూచితము లగుటచే నిందు సూచ్యార్థసూచనము వెలయుచున్నది. మఱియు నిందుఁ గవికాలమునందు జరిగిన విజయనగరరాజ్యవిప్లవానంతరభావు లగుతురుష్కకృతవర్ణసాంకర్యాదిబాధలను మాన్పి తిరుమలదేవరాయతత్పుత్రాదులు చేసినకర్ణాట రాజ్యపునరుద్ధరణమునైతము సూచితమగుచున్నది. తిరుమలదేవరాయలు తురకల నణఁచి వర్ణసంకరములను బాపినట్లు—

"సీ. చటులశార్వరమగ్నసర్వవర్ణోద్ధార,పటిమనెవ్వనిరాజభావమెసఁగు."(వసు. 1-13)

అనువసుచరిత్రములోని కవిరచిత మగుసీసపాదమువల్ల స్పష్టపడుచున్నది.

అట్లె యీహరిశ్చంద్ర నలోపాఖ్యానము తుదిని "నృపదేశాది శాన్తి స్తు ప్రశస్తి రభిధీయతే" అనునిర్వహణ సంధ్యంగరూపమున వెలయు నీక్రిందిపద్యమునుదు నైతము కవి తనకాలమందు జరిగినవిజయనగరరాజ్యవిప్లవమును దదనంతరమునఁ దిరుమలదేవరాయ తత్పుత్రాదులు చేసిన కర్ణాటకాంధ్రధరణీపునరుద్ధరణమును ధ్వనింపఁజేసియున్నాఁడు.

"సీ.అతనుపావక ... ... ఖరరాజకరజాతకాతరత్వ మడంగ
గీ. ... ... ధవునిఁ జేజోరవిందబాంధవునిఁ బాసి
... ... నిలువ." (హ. న. 5-70)

హరిశ్చంద్రనలోపాఖ్యానరచనాకాలమునకుఁ దక్కిన తురక రాజ్యములకంటె నదిల్‌షాహియుఁ గుతుఁబ్‌షాహియు మిక్కిలి యభివృద్ధిలో నుండినవి. అందుఁ గుతుఁబ్‌షాహి పూర్వదిక్కునందుండెడిది. అద్దాని ఘనతను నప్పటియుద్ధపుగడబిడలను గని యందఁదు సూచించియుండెను. అట్టివాని నిటఁ జూపుచున్నాను.

◆ బాలార్కకిరణప్రసారవర్ణనము. ◆

"సీ. తొలిమిన్కు ... ...
మును గట్టునురతానిమోర్లిఁ బట్టినయింద్ర ... ...
గీ. ... ... నభముఁ బ్రాఁకె." (హ.న. 4-33)

◆ వసంతర్తువర్ణనము. ◆

"సీ. సరసధారావి ... ... బ్రద్యుమ్నచక్రవర్తి." (హ.న. 2-6)

పయిపద్యద్వయమునుబట్టి కృతికాలపుయుద్ధములయందు రథగజ తురగపదాతులె విజయసామగ్రు లనియుఁ, గత్తులు కటారులు చిల్లకోలలుమాత్ర మె యప్పటియాయుధము లనియు, దండెత్తివెడలినరాజులు గుడారములను వేసికొని శత్రుపురములయొద్ద విడిసి శత్రుపురములను ముట్టడించెదువా రనియు, నిప్పటిసిరంగులు మున్నగు నగ్నియాయుధములు కప్పుడు ప్రాచుర్యము లే దనియు విశదమగుచున్నది.

చతుర్థాశ్వాసమున నాకేశనఖపర్యంతము స్త్రీవర్ణనము మిక్కిలి మనోహరముగఁ జేయఁబడెను. వానిలో నొకటిరెండు పద్యములను మాత్ర మిటఁ జూపుచున్నాను.

* "చ. మెలఁత ముఖ ... ... ధారణ నిల్చునే." (హ. న. 4-46)

---

* సీ. "వంచనామతిఁ బ్రాడ్వివాకు లై పటువు లొ, జ్జల కప్పగించిరి చదువు లెల్ల" (మను. 3-126)

అని యిట్లొజ్జల కప్పగించుట యనునది యల్లసాని పెద్దనార్యుఁడును నుపయోగించి యున్నాఁడు. బింబరుచిశాలికి ధారణశక్తియుండ దనువిషయమును గవి వసుచరిత్రమునందును దడవియున్నాఁడు.

"మ. ఆలినీలాలక ! కంటె చిల్క భవదీయాలాపలీలాప్తి నిం
పలరం గోరి విపక్వదాడిమతరువ్యాలంబిశాఖాఫల
జ్వలనావాఙ్ముఖ మై తపంబు సవరింపక సాగ నే లచ్చెడిం
దలక్రిం దైన ననూనవాగ్గ్రహణమేధాశక్తి బింబాకిక." (వసు. 3-143)

"చ. నలువ నవారవిందములు ... సంస్మరించుచుక్క." (హ. న. 4. 52)
"చ. అనఁటులజన్మమెత్తి ... మరలింపఁగంటిమే." (హ. న. 4. 51.)

ఇం దెక్కువవానికిని దక్కువనవానికిని వివాదము గల్గినపుడు న్యాయసభలయందుఁ దక్కువవాని న్యాయము బయల్పడనేర దసు దురాచారమును గవి యుద్ఘాటించియున్నాఁడు.

గ్రంథవిస్తరభీతి నుదాహరింప నైతిని గాని యిట్టి నిరుపమాన వర్ణనములు పెక్కు హరిశ్చంద్రనలోపాఖ్యానమునందుఁ గలవు. పయి రీతిని వ్యంగ్యప్రధానముగను, గల్పనాభాసురముగను, ప్రసాదగుణ భూషితముగను, వెలయునట్లుగ నీద్వ్యర్థికావ్యము నేకార్థి కావ్యమువలెను గొన్నియెడల నంతకంటె మనోహరముగను గవి నడిపించియున్నాఁడు. శ్లేషార్థఘటన మాతని కొకలీలవంటి దగుటచే దానియనురోధమున నితరద్వ్యర్థికావ్యకర్తలవలె నాతఁ డిందుఁ బ్రాబంధికమార్గములను జూపుటలో వెనుదీసియుండలేదు. వేయేల? అర్థద్వ్యాలంకృతముగనే కవిత్వము చెప్పుట యాతని కొకస్వభావ మని చెప్పవచ్చును. హరిశ్చంద్ర నలోపాఖ్యానమున నుభయార్థసమములగు పద్యములనుసైత మర్థాంతరాలంకృతములుగ నుండునట్లు తఱచుగ రచించుటయే యందులకు నిదర్శనము. ఇట్టిరీతి యితరద్వ్యర్థికావ్యములం దగపడదు.

రామరాజభూషణునికవిత్వపుస్వభావములు.

1. శబ్దాలంకారపరత్వము.

రామరాజభూషణుఁడు మొదటిదశలో వ్యస్తాక్షరి మున్నగు నవధానతంత్రములందును నాశుబంధగర్భకవిత్వములయందును నిరోష్ఠ్యాది సచిత్రకవిత్వములందును నాసక్తుఁడై యుండెడివాఁడని నరసభూపాలీయములోని యీక్రిందిపద్యమువల్ల విశదమగుచున్నది.

"సీ శతలేఖినీపద్యసంధానధారేయు ... ..." (నర. 1-13. చూ. పు. 1)

ఓష్ఠ్యము.

"కం. భూమినుమనో ... ..." (నర. 2. 175.)

కవి "శతలేఖినీపద్యసంధానధారేయు" (నరసభూపాలీయము 1-13) అని చెప్పుకొనినరీతిని నవధానతంత్రజ్ఞుఁడు గాన ధారణాశక్తి లేని సమకాలికులగు కొందఱి నిట్లు పరిహసించి తన ధారణ శక్తిని సూచించుచు వచ్చె నని తోఁచుచున్నది.

ఇందుఁ బ్రత్యక్షరమందును నజ్ఝల్లులు రెండునుగాని, వానిలో నొకటిగాని నియమముగా నోష్ఠ్య మయియుండును.

ఓష్ఠ్యనిరోష్ఠ్యసంకరము.

"శా. భూనాథోత్తమజంభజంధన ... ..." (నర. 4 90.)

పయిరీతినె యొకయక్షరమున నోష్ఠ్యసంబంధ ముండుటయు దానివెనుకటియక్షరమున నేమాత్రము నోష్ఠ్యసంబంధము లేకుండుటయు ననునీనియమము తుదిదాఁక నిందుఁ బొటింపఁబడెను.

అచలజిహ్వాము.

"కం. భోగాంబువాహ ... ..." (నరస. 3. 160.)

కంఠ్యములు నోష్ఠ్యములు నగు హల్లులయుత్పత్తిలో జిహ్వాచలన మనావశ్యకముగాన నట్టిహల్లులతోమాత్ర మే పద్యమును నడుపు నియమమిందుఁగలదు.

వర్గపంచకరహితసుగంధి.

"హారహీరసారసారి ... ..." (నర. 5. 46.)

అంతస్థములతోడను నూష్మములతోడను మాత్రమె యీపద్యము నడుపఁబడెను.

వృత్తకంద గర్భసీసము.

"సీ. మహితవిద్వజ్జనమండలీవినుత సా,హిత్యప్రియంభావు కౌద్యుదార

... ...

తే. గీ. నిరుపమదయాపయోనిధి నిరతభరిత, చారుచరితనిర్మలతరసత్యరుచిర

తరణికులమణి నరసింహధరణిరమణ, ఘనతరగుణనిధీ మను జనులు పొగడ." (నర. 4. 89.)

ఇందు సీసచరణములు నాల్గిటిలోను బాదాదివర్ణము నొకటిని బాదాంతవర్ణత్రయంబును విడిచినయెడల మత్తేభవృత్తము లభించును.

"గర్భము. హితవిద్వజ్జనమండలీవినుతసాహిత్యప్రియంభావుకా"

అట్లె గీతపద్యమును మొదటినుండియుఁ గందపద్యపువరుసను గ్రహించి తుదివర్ణాష్టకమును విడిచినచోఁ గందము లభించును.

"గర్భకం. నిరుపమదయాపయోనిధి, నిరతభరితచారుచరిత నిర్మలతరస

త్యరుచిర ... ..."

* పద్మబంధము.

"స్రగ్ధరా. రామాకశ్రీసమగ్రారణకృతభయముద్రాససక్తారమారా
రామారక్తాససద్రాష్ట్రీభరణపటిమాత్రాసకుస్తీకుమారా
రామాకుస్తీకుసత్రాప్రకటితరవిచిత్రాపవిత్రాసమారా
రామాసత్రావివత్రాశ్రియనరసరుచి గ్రామసశ్రీకమారా!" (నర. 4.86.)

కవినామపతినామగర్భిత *చక్రబంధము.

"శా. రక్షానాకపమూర్తి భాసురగభీరా విక్ర మోహాస్పదా
రక్షారమ్యమతిస్థిరాభరణ విద్యాకృత్యశంకీస్వనా
వక్షస్సింధుపకన్యకా నరసభవ్యా తిగ్మధీతంత్రదా
దాక్షిణ్యారతనాదవైభవవినోదాహేమనాగాశ్వదా!" (నరస. 4-88)

తృతీయవలయమున "నారసింహాంకితమ్మె" అనియు షష్ఠవలయ మున "మూర్తికవిక్మతి" అనియు నిం దిముడ్పఁబడెను.

"కావ్యాన్తర్గడుభూతా యా సా తు నేహ ప్రపంచ్యతే,
రసస్య పరిపంథిత్వా న్నాలంకారప్రహేలికా.
ఉక్తివైచిత్ర్యమాత్ర సా చ్యుతదత్తాక్షరాదికా."

"ఆదిశబ్దా త్క్రియాకారకగుప్త్యాదయః" అను సాహిత్యదర్పణ సూక్తివొప్పున రసభంజకము లగుటంజేసి యట్టివానిని విపులముగా నన్ని గ్రంథములందును రచింపక యొక్కనరసభూపాలీయము నందుమాత్రము జాతి కొకొక్కటిసిమాత్ర మే కవి చూపియున్నాఁడు. అందును నాశ్వా సాంతములఁ గృతిపతి సంబోధనపద్యములందె వానిని జొనిపియున్నాఁడు. అందును నరసభూపాలీయము ప్రథమగ్రంథమును గథాసందర్భము లేక యలంకారశాస్త్రతదుదాహరమును నై యున్నదియుఁ గాన నందు మాత్ర మే చూపి యంతతో విరమించెను. వసుచరిత్ర హరిశ్చంద్రనలో పాఖ్యానములు కథాసందర్భములు గల మహాప్రబంధములును గవితా పరిపాకావస్థలో రచింపఁబడినవియు నగుటచే వానియం దీపుండువంటి రచనములను నిలుపఁడయ్యె. తుదకుఁ దన్నుఁగూర్చి చెప్పికొను సందర్భ మునందు నైతము నరసభూపాలీయమునందువలెఁ బయిశక్తులను జెప్పి

---

* ఈపద్మబంధ చక్రబంధముల యుద్ధారమును అప్పకవీయము (1918-వ సంవత్స రము ద్వితీయముద్రణము) 4-వ యాశ్వాసములో చూడవలయును.

కొనక యమృతము లొలుకునట్లుగా ధారాకవనమున జెప్పఁగలవాఁడ నని మాత్ర మె చెప్పికొనెను.

"చ. నను శ్రీరామపదారవిందభజనా ... ..." (వసు. 1-17)

అట్లయినను రామరాజభూషణుఁడు నరసభూపాలీయమునఁ జెప్పి కొనిన తనశక్తుల నెల్ల నేర్పుతో వసుచరిత్ర హరిశ్చంద్ర నలోపాఖ్యాన ములందలి యాశ్వాసాంత గద్యములలోని "చతుర్విధకవితానిర్వాహక" అనువిశేషణమూలమున సూచించియే యున్నాఁడు. అట్లే గ్రంథద్వయ మునందును—

"... ... ... ఏలబ్బెడిం

దలక్రిందైన ననూనవాగ్గ్రహణమేధాశక్తి బింబాళికిఁ." (వసు. 3. 143)

అనియు,

"బింబరుచిజాలికి ధారణశక్తి నిల్చునే. ... ..." (హ.న. 4-46)

అనియు ధారణాశక్తిసూన్యుల నుద్ఘాటించి తన యవధానతంత్ర దక్షతను సూచించియున్నాఁడు.

కవిత్వము పరిపాకదశకు వచ్చుకొలఁదిని రసౌచిత్యపోషణపరత్వ ము బలపడుచుండును గాన నట్టి తనయపేక్షను వసుచరిత్ర హరిశ్చంద్ర నలోపాఖ్యానములలోని "సాహిత్యరసపోషణ" అను నాశ్వాసాంత గద్యలమూలమున సూచించియున్నాఁడు. అట్లే హరిశ్చంద్రనలోపాఖ్యా నమునందు—

"కం. శ్రీరామభూషణవచ, శ్శీరసపోషణ భళీ... ..."

అని యిట్లాంజనేయుఁడు తనతోఁ బల్కినట్లు చెప్పియున్నాఁడు. పయి రీతిని వసుచరిత్ర హరిశ్చంద్రనలోపాఖ్యానములందు రసభంజకములు కాని యనుప్రాసాది శబ్దాలంకారములనుమాత్ర మే నిలుప నారంభిం చెను. నిష్పక్షపాతబుద్ధితోఁ జెప్పవలసివచ్చినపుడు రసౌచిత్యపోషణ ముగ మనోహరము లగు శబ్దాలంకారములను నిలుపునేర్పు రామరాజ భూషణునికి మాత్ర మే యుండె నని చెప్పనగును. అట్టి నేర్పు నరసభూ పాలీయకాలమునకే యలవడి యంతకంతకుఁ బరసీమ నధిరోహించె ననియుఁ జెప్ప నొప్పును. వెనుక నుదాహరించినపద్యములందే కవి యొక్క యట్టినేర్పు విశదపడుచున్నది. అట్లయినను గవికృతగ్రంథ

త్రయమునుండియు నిట మరల నొకొక్కపద్యమునుమాత్రముదాహా
రించుచున్నాను.

"సీ. నెలవంకతోడి వెన్నెలవంజగల మేటి, నెలవంక రహితాంశునియతిఁ దగడి
ననయమ్మువానిఁ గన్ననయమ్ముగలయింతి, ననయమ్ముఁ దాల్చుఁ దా నన్నఁ జెనకి
కడలేక తరిగొండకడలేకడలఁ ద్రోయు, కడ లేక మైన మీఁగడల గాల్చి
కపురాలవన్నెచొక్కపురాలనగు మేని, కపురాలపోతు బింకంబు నణఁచి

తే.గీ. తనరుచులు లోకములు నిండఁ దనరుచుండు
లాటకరహాటలలనాలలాట ఫలక
మలయజము లైనసీదునిర్మలయశంబు
లమితగుణసాంద్ర! నారసింహక్షితీంద్ర! (నర. 4. 68.)

"సీ. లలనాజనాపాంగ వలనావసదనంగ, తులనాభికాభంగదోఃప్రసంగ
మలసానిలవిలోలదళసాసవరసాల, ఫలసాదరశుకాలపనవిశాల
మళినీగరుదనీకమలినీవృతధునీక, మలినీసుఖితకోకకులవధూక
మతికాంతసలతాంతలతికాంతరనితాంత, రతికాంతరణతాంతసుతనుకాంత

తే.గీ. మకృతకామోదకురవకావికలవకుళ, ముకుళసకలవనాంతప్రమోదచలిత
కలితకలకంఠకులకంఠకాకలీవి, భానురము వొల్చు మధుమాసవాసరంబు."
(వసు. 1 126.)

"సీ. సనకాదిమునిమోహ జనకాహిరిపుగేహ, కనకాసనారోహగౌరవంబు
నవనానుగుణమందపవనానుగతనంద, నవనాధికానందవిలసనంబు
ఘనదీధితికలాపఘనదీజలఘుగాప, ఘనదీపితద్వీపగతివిభూతి
యమరీభుజవిచాలి చమరీజవికచాలి, సమరీతికకచాలి చారుమహిమ

తే.గీ. నరతనువుతోన సురవరనగరమహిత, బహుతరైశ్వర్యధుర్యులు ప్రస్తుతింపఁ
గాంచు టొప్పదె నామాట మించెడేని, నీకు నీవైభవము నిల్చుటే కడింది".
(హా. న. 2. 96.)

పయిరీతి నంతటను స్థానవర్ణాదినియమములు దప్పకుండ స్వర్ణ
కారుఁడు నగిషీపని చేయురీతిని, చిత్రకారుఁడు చిత్తరువులఁ జిత్రించు
రీతిని శబ్దాలంకారములతోఁ బద్యములను రచించుట యిక్కవి కొక
సహజ మగుస్వభావ మైయున్నది. అట్లై యాశ్వాసాంతకృతిపతిసంబో
ధనపద్యములకుఁ గథావస్తువుతోఁగాని రసముతోఁగాని యంతగా
సంబంధ ముండదు గాన నందు శబ్దాలంకారభూయిష్ఠతను జూపుచుం

డును. అట్టి యాశ్వాసాంతపద్యములలో మొదటి పద్యను ముక్తపద గ్రస్తమై యుండుటయు నప్పద్యము మత్తేభశార్దూలములలో నొకటి యై యుండుటయు నీతని గ్రంథత్రయమునందును నియమముగా నగపడు చున్నవి. శార్దూలమత్తేభములనడక వెనుకతూగునఁ గులుకుచు సవిలా సముగ వెలయుచుండు నని తలఁచియేకావలయు సాభిప్రాయముగాఁ గవి యట్టిముక్తపదగ్రస్తపద్యములను నియమముగా మత్తేభశార్దూ లములతోఁ జెప్పుచుపచ్చె నని తోఁచుచున్నది. నరసభూపాలీయము ప్రథమగ్రంథ మగుటచేతనో, లేక చతుర్థాశ్వాసమున ముక్తపదగ్రస్తో దాహరణములు రెండుండుటచేతనో యందుఁ జతుర్థపంచమాశ్వాస ములతుదినిమాత్రము ముక్తపదగ్రస్తపద్యములు లేవు. మఱియుఁ జతుర్థాశ్వాసములోని యుదాహరణపద్యములు రెండుసయితము కంద పద్యము లయియున్నవి. అచ్చటఁ దప్పఁ దక్కిన నరసభూపాలీయ ప్రథమ ద్వితీయ తృతీయాశ్వాసాంతములందును, వసుచరిత్రహరిశ్చంద్రనలోపా ఖ్యానముల యాశ్వాసాంతము లన్నిటియందును నవ్యభిచరితముగాఁ బయి నుదాహరించిన నియమము వెలయుచున్నది. మనుచరిత్రమున నొక్క పంచమాశ్వాసాంతమునమాత్ర మొకముక్తపదగ్రస్తపద్య మగపడుచున్నది. అట్టియీనియమ మితరప్రబంధములందును నగ పడదు.

2. పయిరీతిని శబ్దాలంకారములను జత్రించుటయేగాక యర్థా లంకారములను జత్రించుటయు నందును సమతాదినియమములను బా టించుటయు నీతనికి సహజ మగుగుణ మని గ్రహింపవలసియున్నది. అలంకారశాస్త్రాలంకృతకృతులను గవి యీక్రిందిరీతిని వర్ణించియు న్నాఁడు.

"సీ. నిజరూపమునకు వన్నియఁ దెచ్చుచేఁజొక్క, బెరుకొందుధ్వని హీరకళిక లమర
ఛాయాంతరాలక్ష్యసహజతేజము లైన, లక్షణావైదూర్యలక్ష లమర
రతులతోఁ దులదూఁగురమణీయరసవిశే, షములను గారుత్తమములు మెఱయ
గురుసువర్ణగుణైకగుంభితస్థితిఁ దాల్చు, నాయకనాయకోన్నతులు సెలఁగ
తే. గీ. నిల నలంకారనికరంబు లిరవుకొలిపి, కమలభవగేహినీపరిష్కరణకరణ
యోగ్యములుగా నొనర్చినభాగ్యనిధుల, భామహాదుల ననిశంబుఁ బ్రస్తుతింతు.
(నర. 1-18)

పయి నుదాహరించినరీతి నిక్కువికిఁ గలశబ్దార్థాలంకారాభిరుచిని బట్టి యప్పకవి వేరొక్కనిన సప్తవిధకవులలో నితఁడు విశేషించి వాచకుఁడును, భూషణార్థియు ననఁదగియున్నాఁడు.

"సీ. గణవర్ణశబ్దార్థగుణదోషనికరంబు, పరికించి కూర్చుఁ గబ్బము వివేకి
బహుతరానుప్రాసపదబంధనియమంబు, వదలక కృతిసేయు వాచకుండు
మృదుమధురోక్తులు వెదకి కావ్యం బెల్ల, రచియించుఁబదపడి రాచికుండు
మితశబ్దములలోన నతివిపులార్థంబు, నిమిడించు నర్థాఖ్య నెసఁగు నతఁడు
తే.గీ. సెప్పు యమకంబు లెప్పట్లశిల్పకుండు,పొందుపఱుచు నలంకృతుల్ భూషణార్థి
సరళపదవిరళార్థవిన్యారణముగను, జూపు రస మెందు మార్దవస్ఫుటకరుండు."
(అప్ప. 1. 210)

ఈభూషణార్థితాబిరుదముసయితము రామరాజభూషణుని బిరుదమునకు ("రామభక్త్యతిశయమువలెనే" చూ. పు. 25.) సార్థక్యమును సంపాదించుచున్నది. శబ్దార్థాలంకారరచనావిషయమున నీతఁడితరమహాకవుల నతిక్రమించి నిరుపమాన మగునై పుణ్యముతో నెసఁగుచుండు వాఁడు గావున నీతనిని విశేషించి వాచకుఁడు, భూషణార్థియు నగు ననివ్రాసితిని. అట్లయినను నీతఁడితరమహాకవి సాధారణముగా వివేకి రాచికార్థికశిల్పకమార్దవానుగతరూపబిరుదములకును సర్వుఁడే యని చెప్పుటకు సందేహము లేదు. * ఈతని యలంకారరచనానైపుణ్య మనన్య

---

* రామరాజభూషణుఁడే తన కట్టిశక్తులు గల వని కృతిపతి పలికినట్లు చెప్పికొనెను.

"సీ. బాణుదేగంబును భవభూతినుకుమార,తయు మాఘుశైత్యంబు దండిసమత
యలమయూరునువర్ణకలన చోరునియర్థ, సంగ్రహంబు మురారిశయ్య నేర్పు
సోముప్రసాదంబు సోమయాజులనియ,మంబు భాస్కరునిసన్నార్ధఘటన
శ్రీనాథునిపదప్రసిద్ధధారాశుద్ధి, యమచేశ్వరునిసహస్రముఖదృష్టి
తే.గీ. నీక కలదటుగాన ననేకవదన, సదనసంచారఖేదంబు సడలుపఱచి
భారతీదేవి నీజిహ్వఁ బాదుకొనియె, మూర్తికవిచంద్ర! విఖ్యాతకీర్తిసాంద్ర"
(నర. 1-15.)

పయివానికి హరిశ్చంద్రనలోపాఖ్యానమునుండి యొకొక్క పద్యము నుదాహరణముఁ జూపుచున్నాను.

సాధారణ మనుతలంపుననే గణపవరపు వేంకటకవి తనప్రబంధరాజ వేంక టేశ్వరవిజయవిలాసమునం దీక్రిందిరీతిని బేరొక్కానియున్నాఁడు.

"సీ. అల విన్నకోటవెద్దనలక్షణజ్ఞత, శబ్దశాసనకవిశబ్దబుద్ధి
ప్రాబంధికపరమేశ్వరునర్థమహిమంబు, భయకవిమిత్రునిపదలలితత
శ్రీనాథువార్తాప్రసిద్ధి నాచనసోము, భూరికావిన్యంబు పోతరాజు
యమకవిధము మల్ల యమనీషిచిత్రంబు, పింగళినూరకవివరుశ్లేష

తే.గీ. మాంధ్రకవితాపితామహునల్లికబిగ్గిముక్కు తిమ్మనతేటయు భూషణునియ
లంకృతియు నీకె కలదౌఁ దలంప లక్షణకవి యప్పయ వేంకటసుకవిచంద్ర!

---

1 సుకుమారత.	సీ. కురువిందముల.	2-40.
2 శ్లేష్యము.	ఈ. కమ్మనిపువ్వు.	3-35.
3 సమత.	సీ. చిలికినచోనెల్ల.	3-30.
4 సుగర్ణకలన.	ఈ. బంగరుగట్టు.	అవ-20.
5 అర్థసంగ్రహము.	సీ. వలిజక్కవకెకాదు.	4-21.
6 శయ్యానేర్పు.	క. అనియనిమిష.	4-55.
7 ప్రసాదము.	సీ. పతిచన్నదిక్కు.	4-7.
8 నియమము.	చ. అన వినిరిచ్చపాటు.	3-24.
9 సన్నార్ఘటన.	శా. కట్టెండవదనంబు.	3-37.
10 పదప్రసిద్ధధారాశుద్ధి.	మ. క్షితికన్యా.	అవ-33.
11 సహస్రముఖదృష్టి.	సీ. పరమహంసాన్వయ.	2-87.

"ఆ.వె. అల్లసానివానియల్లికబిగిబిగి, ముక్కుతిమ్మనార్యముద్దుపలుకు,
పాండురంగవిభుని పదగుంభనంబును, గాకమానురాయ నీకుఁ దగురఁ"

అని యిట్లు తెనాలిరామకృష్ణుఁడు బట్టుమూర్తితోఁబల్కె ననియొకగాథగలదు. నిజమునారయ నట్టి కవితావిలాసములు రామరాజభూషణున కుండుటచేతను, నతనికి మూర్తినామ ముండుటచేతను, గాకమానిమూర్తి యనుకవి వేఱొకఁ డనువిషయము తెలియనివారెవ్వరో పైపద్యమును గల్పించి ప్రబంధాంకమూర్తిరాయని గాకమాని మూర్తిరాయనిగా భ్రమించి రని గ్రహించునది. పయిపద్యమునను దాహరించినయల్లిక జిగిబిగిమున్నగుగుణము లీవఱ కుదాహరింపఁబడియున్న గుణములందును వానిలక్ష్యము లందును నంతర్భూతములు కాఁదగిన వై యుండుటచే మఱల వాని కిట నుదాహరణ ములు వేఱుగఁ జూపఁబడవయ్యె.

స్వర్ణకారుఁడు కుందనపుఁబని చేసి మాణిక్యములను బంగార ములోఁ బొదిగి యపూర్వాలంకారముల నొనరించునట్లు, రామరాజ భూషణుఁడును నలంకారాంతరములను శ్లేషతో జోడించి యమూల్య ములు నపూర్వములు నగునలంకారములను జిత్రించుచుండును. సామా న్యముగా నేయలంకారము నైనను శ్లేషతో జోడించిచెప్ప వలనుపడి యుండుటయు నట్టియెడల నాయలంకారమునకు సహజ మగుశోభకన్న శ్లేషానుగ్రహమున నత్యద్భుత మగుశోభ లభించుటయు సుప్రసిద్ధము. ఇంత యేల ?

"అస్య(శ్లేషస్య)చాలంకారాంతరవివిక్తవిషయతాయా అసంభ వా ద్వివక్షమానే ష్వలంకారాంతరే ష్వపవాదత్వేన తదాబాధకతయా తత్ప్రతిభోత్పత్తిహేతుత్వ"మని(సాహి.ద.పరి. 10)యిట్లుగ నేదేని యిత రాలంకార మున్నపు డచట శ్లేషాలంకార ముండితీరు ననికొంద అభి ప్రాయపడునంతటి ప్రాచుర్య మలంకారలక్ష్యములందు దీనికిఁ గలదు.

వేయేల? పయివతమును ఖండించుచు సాహిత్యదర్పణకారుఁ డలంకారరాజమగు నుపమాలంకారము శ్లేష లేక యుండనేర దనియుఁ బూర్ణోపమాలంకార మున్నచోట నెల్ల శ్లేషోపమల కంగాంగీభావసంక రము వెలయుచుండు ననియు నంగీకరించియున్నాఁడు—

"సకలేత్యాదౌచ (సకలకలం పుర మేతత్ జాతం సంప్రతి సుధాంశు బింబ మివ) నోపమా ప్రతిభోత్పత్తిహేతుశ్లేషః; పూర్ణోపమాయా నిర్విషయత్వాపత్తేః. 'కమల మివ ముఖం మనోజ్ఞ మేత' దిత్యాద్యస్తిపూర్ణోపమావిషయ ఇతి చేన్న; యది సకలేత్యాదౌ శబ్దశ్లేషతయా నోపమా తత్కృమపరాద్ధం మనోజ్ఞ మిత్యాదావర్థశ్లేషే ణేతి...కించాత్ర శ్లేషసైవ్యవసామ్యనిర్వాహకతా. శ్లేషబంధతః ప్రథమంసామ్యస్యా సంభవా దిత్యుపమాయా ఏవాంగిత్వేన వ్యపదేశో జ్యాయా"

అని యిట్లు (సాహి. ద. పరి. 10) సిద్ధాంతీకరించియున్నాఁడు.

పయిరీతి నొక్కయుపమాలంకారమేగాక యనేకాలంకారములు శ్లేషానుగ్రహము లేక నిర్వహింపఁబడనేర వనుటకు సందేహములేదు. కావున నట్లు శ్లేషతో జోడించి యలంకారములను జిత్రించు నభి రుచియు, నందు నిరుపమానమగుశక్తియు నేర్పును గలరామరాజభూష ణునియలంకారము లమూల్యములు నద్వితీయములై యుండు ననుట యతిశయోక్తి కానేరదు. పైయంశ మీవఱ కుదాహరింపఁబడిన రామ

రాజభూషణునిపద్యములనుబట్టియే విశదపడఁగలదు. అట్లయిననను నిచట నీతనిగ్రంథత్రయము నుండియు నొక్కొక్కపద్యమును దీసి యుదాహరించుచున్నాను.

"సీ. బహుతరాళీభ్రాంతి బయలు వ్రాకకయున్నఁ, గువలయద్వేషంబు గోరకున్న
పీటితమ్ముల విరిపోటు సేయకయున్న, దోషాభిభూతుఁ డై తొలఁగకున్న
జగతి నందఱికిను బగలొనర్పకయున్న, వారుణీసక్తిని బాఱికున్న
ద్విజరాజపరిభవోద్వృత్తి చేకొనకున్న, సరసుల నింకింపఁ జాలకున్న
తే. సాటి యగువిశ్వవినుతశశ్వత్ప్రతాప, వై భవధ్వస్తదుర్వారవైరివీరుఁ
డైన యొబయనరసింహు నమితభువన, భవనభృతతేజమున కబ్జబాంధవుండు"

(నరస. 5. 161.)

సీ. గిరికన్యమేన నేకీభవించినఁ గాని, తియ్యవిల్తుని నిరోధింపరాదు
సింధుజ నెద నుంచి సిరుల మించినఁ గాని, మిహిరాంకుఁగనుసన్న మెలఁపరాదు
శుభవాణి యభిముఖస్ఫురణఁజూపినఁ గాని, పఱచుటంచలఁ గ్రిందుపఱుపరాదు
పద్మిని గరముఖప్రౌఢిఁ దేల్చినఁ గాని, ఛల ముమ్మరము వారింపరాదు
తే. నేర్పున నటించు నృపతి యీనెలఁతఁ దలఁచి
తలఁచి సగ మగు సాత్వికోదయదశాను
భావములఁ జెందు నున్నద ప్రసవబాణ
బాణమగ్నతఁ గాంచుఁ దాపము వహించు. (వసు. 3-94)
కా. శ్రీవైదేహసుతక.....మాకెప్పుడుక. (హ. న. అన-1.)

రామరాజభూషణునికవిత్వము ధ్వనిప్రచురమయియుండుననియు నలంకారాలంకృతమయి యలరారుచుండు ననిగను నింతవఱకు వ్రాసియే యున్నాను. ఆవిషయమును విశదీకరించుట కయి యిచ్చటఁ బయి నుదాహరించిన పద్యములలోఁ బ్రస్తుత మగు హరిశ్చంద్రనలోపాఖ్యాన పద్యమునందలి యాతనినైపుణిని నానేర్పు కొలఁదిఁ గొంతవఱకుఁ జూపుచున్నాఁడను.

పయి నుదాహరించిన "శ్రీవైదేహ..."అనుపద్యమునందుఁ బ్రాకరణికశ్లేషాలంకారానుప్రాణిత మగుతుల్యయోగితాలంకారము వెలయుచున్నది. ఇందు వైదేహసుతనువలెనే భార్గవజయశ్లోకసైత మబ్జభృచ్చాపలీలావాప్తిచే వరించె ననియు జనకసుత యెట్లు శ్రీరామునకుఁ గుణలవత్త్వామూల్యమాంగల్యదీక్షావాల మగుపరిగ్రహ మయ్యెనో

యట్లో భార్గవజయలక్ష్మియుఁ గుశలవత్త్వామూల్యమాంగల్యదీక్షావాలం
బగుపరిగ్రహమయ్యెననియు ని ట్లుపమానధ్వనులు స్ఫురించుచున్నవి.
మఱియు జనకసుతానిష్ట మగుకుశలవత్త్వామూల్యమాంగల్యదీక్షావాల
పరిగ్రహత్వమునకును, భార్గవ జయలక్ష్మినిష్ఠకుశలవత్త్వామూల్య
మాంగల్య దీక్షావాల పరిగ్రహత్వమునకును భేదము గల్గియున్నను నభే
దము శబ్దసామ్యముచే నిర్వహింపఁబడినందున నతిశయోక్తియు స్ఫురించు
చున్నయది. ఇంతియకాక భార్గవజయలక్ష్మీత్వరూపశబ్దసామ్యము స్ఫురించు
భార్గవియగులక్ష్మికన్న జనకసుత యభిన్నయగుటచే శ్రీరామచంద్రుని
యనుకూలనాయకత్వము నిర్బాధ మనువిషయము పైన్లేషానుగ్రహాము
ననే ధ్వనిత మగుచున్నది. అట్లో శ్రీరామచంద్రునకు జనకసుతేతరభార్య
భార్గవజయలక్ష్మియే యని స్ఫురించుచుండుటచేఁ బరిసంఖ్యాలంకారము
సయితము ధ్వనితమగుచున్నది.సపత్నులుసయితము పరస్పరస్నేహాముతోఁ
దన్ను సేవించునట్లు చేయఁగల్గిననేర్పు శ్రీరామునకు నర్పింపఁబడుట చే నాయ
నయం దనన్యదేవతాసాధారణ మగు సర్వశక్తిత్వమును దన్మూలమునఁ
బరాత్పరత్వమును ధ్వనితము లగుచున్నవి. మఱియు నట్లు సపత్నులన్యోన్యస్నేహాముతో నుండునట్లు చేసికొనఁగల్గిన సర్వశక్తుఁడే ద్వ్యర్థి
కావ్యమునందలి యర్థద్వయము నవిరుద్ధముగ జోడించు సామర్థ్యమును
బ్రసాదింపఁగలవాఁడని తలఁచి కవి యట్టిశ్రీరాముఁడు తనకు శుభశ్రీ
లిచ్చుఁగాక యని గ్రంథాదిని జేయఁదగిన యాశీర్వాదరూప మంగళా
చరణమును జేసె ననియు, నట్టి నిపుణుఁడే కృతిద్వయమును జోడించిన
యీద్వ్యర్థికృతికిఁ బతి కాఁదగినవాఁడనియు నిట్లనేకాభిప్రాయములు
ధ్వనితము లగుచున్నవి. ఇతియకాక నలుఁడు దమయంతిని గలిపురుష
జయలక్ష్మిని బరిగ్రహించి యత్యుత్కృష్టుఁడై యొసంగిన నలకథాపర్యవ
సానవిషయమును, హరిశ్చంద్రుఁడు చంద్రమతిని విశ్వామిత్ర జయలక్ష్మిని
బరిగ్రహించి యత్యుత్కృష్టుఁడై యొసంగిన హరిశ్చంద్రకథాపర్యవసాన
విషయమును బయికృత్యాదిపదద్వయముచే సూచింపఁబడుచున్నందునఁ గవి
యొక్క గంభీరాశయము వెల్లడి యగుచున్నది.

నిపుణముగాఁ బరికించినచో నిట్టియలంకారపరంపరలును ధ్వని
నిచయంబులును నీతనికవిత్వమందు మిక్కిలి ప్రచురములై యగపడు
చుండును.పిమర్శించువాని శక్తికొలఁది సీమహాకవితలోని నైపుణ్యము

వెలువడుచునే యుండు నని చెప్పుట యతిశయోక్తి కానేరదు. పయిరీతి పద్యము లీతని గ్రంథమున ననేకములు గలవు; గాని వానినెల్లఁబయిరీతిని విమర్శించిచూపినచో గ్రంథవిస్తర మగు నని యుదాహరింపలేదు.

పయినుదాహరించిన శబ్దార్థాలంకారరచనానైపుణియు శ్లేషకవి తాపాటవమును మున్నగుస్వభావము లీతనికి ముఖ్యముగా శ్రీహర్షమహా కవిరచించిన సంస్కృతభాషామయ మగునైషధకావ్యపుఁబఠనపాఠనా దులచే నలవడిన వని తోఁచుచున్నది. కావుననే నైషధకావ్యపద్ధతుల ననుసరించు స్వభావమొకటి యీతని కలఁపడినది. ఇట్టిస్వభావము నరస భూపాలీయరచనాకాలమునకే యీతని కంకురించి యంతకంతకు నతి శయించినది. వసుచరిత్రమున నైషధానుసృతి యత్యధికముగా వెలయు చున్నదనియు, నందుఁ గొన్నియెడల శ్రీనాథుఁ డాంధ్రీకరింపక విడిచి కొనినకల్పనములు సైతము సంగ్రహింపఁబడెననియు నారచించిన వసుచరిత్రవిమర్శనమున మిక్కిలి విపులముగాఁ జూపియున్నాను (వసు. విమ. 23-35. మున్నగు పే. చూ.) తుద కట్టి నైషధములోనికథపట్టునె గ్రహించి హరిశ్చంద్రనలోపాఖ్యానములలోని నలకథలోఁ బూర్వభాగ మునంతను దనివి దీఱ నడిపించియున్నాఁడు. ఆసందర్భములోనినైషధ మార్గములను ద్వ్యర్థికావ్యమే యయినను నిందు సాధ్యమయినంత వఱకు ననుసరించి సంగ్రహించుచువచ్చెను. అట్టివానిలోఁ గొన్ని యీ వఱ కుదాహరింపఁబడిన యష్టాదశవర్ణనాప్రసంగము మున్నగుసందర్భ ములలోఁ జూపియున్నాను. (పు. 130-132_135-136;) అట్లయినను మఱికొన్ని నైషధానుసృతులీకవి గ్రంథత్రయమునుండియు దీసిచూపు చున్నాను.

శ్లో. వృథార్పయంతీ మపథే పదంత్వాం, మరుల్లలత్పల్లవపాణికంపైః
ఆలీవపశ్యప్రతిషేధతీయం, కపోతహుంకారగిరా వనాళిః. (నైష. 3-14.)

చ. భవదరిభూమిపాలకులపాలిక చెంచెత కాత దురశల్
వివరముగావచింప వనవీథి దయామతిఁ బల్కనీనియ
ట్లవిరళమందమారుతచలాచలచారుపలాశహస్తముల్
తవిలి విదిర్చు శౌర్యగుణధామ నృసింహనృపాలశేఖరా!. (నర. 5-79)

శ్లో. అపి ద్వినజిహ్వావహారపాఠషే, ముఖానుషక్తాయతవల్గువల్గయా
ఈపేయివాంసంభ్యప్రతిమల్లతాం రయ, స్తయే జితస్యప్రసభంగరుత్తతః.
(నైష. 1-83)

మ. వరవల్గావిభవంబు దప్తభుజగవ్రాతంబు గా సింగిణుల్
గురుపక్షద్వితయంబుగాఁగ నరసత్క్షోణీశ్వరారూఢమా
తురగోత్తంసము నిందిరాహృదయనాథుం దాల్చు ప్రత్యక్షబం
ధురపక్షీంద్రునిలీలఁ జూచు నహితస్తోమంబుభీమంబుగాఁ. (నరస. 5. 208)

నైషధములో నాయికానాయకపరస్పరదృష్టివర్ణనములు 7, 8, సర్గలయారంభమునం దతిమనోహరముగాఁ జేయఁబడినవి. ఆట్టివర్ణన ములచాయలు నరసభూపాలీయమునం దనేకము లగపడుచున్నవి. (నర 2-21, 37, 75, 36, 97; 3-39. ప.) వసుచరిత్రమునందును వానియను సృతులుగలవు. (చూ. వసు. వి. 71 పు.) వసుచరిత్రమునఁ గల నైషధ ములోని యితరకల్పనముల యనుస్మృతులునైతము నేరుకచించి వసుచ రిత్ర విమర్శనమున విపులముగా నుదాహరింపఁబడియున్నందున (వసు. వి. 23. పు.) నిట మఱల నుదాహరింపలేదు.

హరిశ్చంద్రనలోపాఖ్యానమునందుఁ:—

శ్లో. ఆచీకరచ్చారు హయేనయా భ్రమా, న్నిజాతపత్రస్థితలక్ష్మలేనలఃఁ,
మరుత్పథమద్యాపినతానుకృతే,వితత్యవాత్యామయచక్రచంక్రమాన్.(నైష 1-73.)
"క. పలువగ ... ... దనరఁ." (హరి. న. 1-18)

ఈపద్యమున "మహాబలచిత్రప్రౌఢి"అనుదానికి సుడిగాలులవంటి ప్రౌఢితోనసువిశేషార్థము గ్రహించినచో మూలమునకు సరిపడును. వ్యాఖ్యాత యట్లుచేయకుండుటకుఁ గారణము తెలియకున్నది.

శ్లో. ఫలేన మూలేనచవారిభూరుహాం, మునేరివేత్థంమమయస్యవృత్తయఃఁ.(నైష. 1-133)
"చ. వసరుహా ... ... ధనము లొనర్చుఁ,..." (హ. న. 2-31)

ఉపమానవస్తువులు తపమొనరించి యుపమేయభూతము లగు నాయికానయనరూపజన్మాంతర మెత్తి తమతోఁటిజన్మమునంబలి కొఱం తలను బాయుచున్న వని యిట్లు వర్ణించుటయు నైషధానుస్మృతియే యని తోఁచుచున్నది.

"శ్లో. శ్రుతపుణ్యాసర స్సరి త్కథం న సమాధిత్సుపితాఖిలక్షపం,
జలజం గతి మేతు మంజుళాం దమయంతీపదనామ్ని జన్మని"(నైష. 2-10)
మ. అరవిందప్రకరం ... ... పురావాసనఁ (హ. న. 4. 53)
చ. అనటులజన్మమెత్తి ... ... (హ. న. 4-51)
శ్లో. విదర్భసుభ్రూస్తనతుంగతాప్తయే, ఘటా ని వాపశ్య దలం తపస్యతిఃఁ,
ఫలాని ధూమస్యధయానధోముఖాఁ సదాడిమేదోవదధూపినిద్రుమేఁ.(నైష 1-83)

మ. ఆలినీలాలక కంపె ... ... (వసు. 3-143.)
"శా. నానామౌనవిధాన ... ... (వసు. 2-47.)
"క. అభు లై కింశుకశిఖిలో౯ జెలఁగుచు, ము న్నెంతతపముఁజేసెనో చెలి వే
నలి నరసింహునియురమునఁ, జెలువగుచెంగల్వదండచేరువఁ గల్గెఁ"(నర-3-86)
"సీ. ఒంటిగా మదిరాము ... ... " (నర. 2-129.)

చెక్కిటఁ జెయ్యిచేర్చుట.

శ్లో. ఇతి స్ఫుటం తద్వచసస్తయాదరాత్ సురస్పృహోవిడంబనాదపి,
కరాంకసుప్తైకకపోలకర్ణయా శ్రుతం చ తద్భాషిత మశ్రుతంచ తత్ (నైష. 9.60.)
"గీ. అని నృపాలుండుపలుకవాస్తాంకసుప్త కోమలైకకపోలయైయామృగాక్షి"
(శృం. నై. 4. 79.)
"సీ. చెలువక్రొమ్మించుఱేఁ జెక్కిటద్దంబొయ్యఁ, బాణిపల్లవశయ్యఁ బవ్వళించె"
(శృం. నై 2-113)
"సీ.సుకరాజ్ఞమైత్రీవినోభమానములైన,వదనకాంతులువింతవగలుదెలుప(హ.న.2.61)
"క. సతిచెక్కిటఁ జెయిసేర్పఁగ, నతులకరాంగుళులు సాంజనాస్రయుతములై
రతిపతిబాసట మించిన, శితపంచశరమ్ము లనఁగఁ జెలఁగు నృసింహా" (నరస.3-92)
"మ. అరవిందంబు విలాసమందిరము నీహారాంకుఁడేకోదరుం
డరయం గోత్రవిరోధమేటికి ననర్హాంబంచు నూహించి యి
ర్వురఁ బొందించు పయోధికన్యక్రియఁ జేర్చుం గేలు గండస్థలిం
దరుణీరత్నము చింతచేత నరసేంద్రా! సాంద్రతేజోనిధీ!" (నర. 3-128)

అని యిట్లు నైషధరీతి నలంకరించియున్నాఁడు.

హరిశ్చంద్రనలోపాఖ్యానమునందలి పంచనళీవర్ణనాసందర్భము సయితము నైషధానుసృతినె వెల్లడించుచున్నది.

ఈసందర్భమునందు సంస్కృతభారతమునందువలె నాంధ్రభారతమున స్వయంవరసభలో రాజులు వర్ణింపఁబడి ననియైనఁ జెప్పఁబడలేదు. దమయంతి స్వయంవరసభకు వచ్చి పంచనళినిఁ జూచి నలు నేర్పరింపఁ జాలక ఖిన్నయై దేవతలను నుతింపఁగా వారు కరుణించి తమదేవతాచిహ్నముల నామెకుఁ గనుపఱుపఁగా నామె నలుని గ్రహించి యాతని వరించినట్లు భారతమున నున్నది.

శ్రీహర్షకవి యీసందర్భమున స్వయంవరాగతరాజులను సరస్వతి వర్ణించినదని కల్పించి మిక్కిలి మనోహరముగా వర్ణించియున్నాఁడు. ఆసందర్భములోనియారీతి నద్వితీయవర్ణనముచేయుట మనుజమాత్రునకు

దుష్కర మనియు నది సరస్వత్యాదేశమున నట్లు వెలువడిన దనియుఁ గవి యుద్దేశించినట్లు ధ్వనించుచున్నది. అట్టి యపూర్వవర్ణనములలోని పంచనైషధీవర్ణనరీతి యిక్రిందను జూపుచున్నాను.

సంస్కృతనైషధమునఁ బంచనైషధీసందర్భము పదుమూఁడవ సర్గమందంతటను బదునాల్గవసర్గమున మొదటియిరువది రెండుశ్లోకముల వఱకును వర్ణింపఁబడినది. గ్రంథవిస్తరభీతిచే వాని నన్నింటిని నిటు నుదా హరింపక వాని యభిప్రాయములోని సారమునుమాత్ర ముదాహరించు చున్నాను.

దమయంతి నలునే వరియించెద ననునిశ్చయముతో నున్నదని విని యింద్రాగ్నివరుణులు నలుగురును స్వయంవరసభయందు నలునిరూప ముతో వచ్చి నలునియొద్దనే కూరుచుండిరి. సరస్వతి వారిని వర్ణించిచెప్పు టలో నింద్రుని వర్ణించునపు డింద్రనలపరముగ నర్థద్వయ ముండు నట్లును, నక్లేయితరదేవతలను వర్ణించునప్పుడును దత్తద్దేవతాపరముగాను నలపరముగాను నర్థద్వయముండునట్లును నొక్కొకదేవతను నాలుగేసిశ్లోక ములతో వర్ణించెను. నలుని వర్ణించిన నాలుగుశ్లోకములందును నలపర మగునర్థ మొకటియు నేకైకదేవతాపర మగునర్థ మొకటియు వెలయు చున్నది. దమయంతి నలుని గ్రహింపలేక దేవతలను బ్రార్థించి వారి ప్ర సాదమునఁ దెలివొంది నలుని వేఱుపఱచుట కవకాశము గల్గియున్న సర స్వతీవాక్యములను విమర్శింపఁ గల్గి నలుని దేవతలనుండి వేఱుపఱచి గ్రహించెను. సరస్వతి వర్ణించినవానిలో నలవర్ణనమందును దేవతావర్ణన మందును బ్రతిశ్లోకమునను నటఁడు వర్ణింపఁబడియుండఁగా, నలవర్ణనా పద్యచతుష్టయములో నొక్కొకశ్లోకమున నొక్కొకదేవతమాత్రమే శ్లేషమూలమున వర్ణింపఁబడుటచే నలుఁడొకా డితఁ డని గ్రహించుట కవకాశ మున్నదిగదా! నలుఁడు లోకపాలాంశసంభూతుఁడు గాన దేవతా వర్ణనపద్యము లన్నిటియందును నలపరార్థాంతర ముండుటయు నలవర్ణ పద్యములలో నేదో యొకదేవతవర్ణనము శ్లేషమూలమున వెలయు చుండుటయు స్వారస్యముగనే యుండునుగదా? దేవతాప్రార్థనానంతర మున నిట్టివిమర్శనమే దమయంతి చేసి నలుని గ్రహించినట్లును, నట్లు గ్రహించినవిషయమును నక్కాలమున దేవతాప్రసాదమున నగపడఁ

జొచ్చిన భూస్పృశ్నాభావాదిదేవతాచిహ్నములచే దృఢపఱిచికొను సట్టును శ్రీహర్షకవి విశదీకరించి యున్నాఁడు.

"శ్లో. ప్రసాద మాసాద్య సురైః కృతం సా సస్తార సారస్వతసూక్తిసృష్టేః,
దేవా హి నాన్యద్వితరన్తి కిన్తు ప్రసద్యతేసాధుధియం వదన్తే.(నైష.14-8)
శ్లో. శేషం నలం ప్రత్యమరేణ గాధా యా యా సమర్థా ఖలు యేన యేన,
తాం తాం తదన్యేనసహాలగంతీం తదా విశేషం ప్రతి సందధే సా.(నైష.14.9)
శ్లో.ఏకైకవృత్తేః ప్రతిలోకపాలం పతివ్రతా త్వం జగృహుర్దిశాం యాః,
వేదస్తు గాధా మిళితా స్రదా సా వాగ్ఘ ఇవైకస్యనలస్య వశ్యాః. (నైష.14.10)
శ్లో. నిశ్చిత్య శేషం త మసౌ నరేశం ప్రమోద మేదస్వితరాం తరాభూత్,
దేవ్యా గిరా భావితభంగిరాఖ్యచిత్తేన చింతార్ణవయాదశేదమ్. (నైష.14-11)
శ్లో.త్యాగం నరేంద్రాదిచతుష్టయస్య కిమభ్యనంద త్కీర్తిమనూచితస్య,
కిం ప్రేరయామాస నలేచతస్మాం కానూత్తిరస్యామమకః ప్రమోహః (నైష.14-15)
శ్లో.పరస్య దారాఖలు మన్యమానై రస్పృశ్యమానా మమరైర్ధరిత్రీమ్,
భక్త్యైవ భర్తుశ్చరణౌ దధానాం నలస్య తత్కాల మపశ్యదేషా. (నైష.14-16)
శ్లో.సురేషు నాపశ్య దవైక్షదన్యో న్మేష ముర్వీభృతి సమ్ముఖే సా. (నైష. 14-1.)
శ్లో.సురేషు మాలామమలామపశ్యన్న లేతు బాలా మలినీ భవంతీమ్...(నైష.14-20.)
శ్లో.చిహ్నైరమీభి ర్నలసంవిదస్యా స్సంవాద మాప ప్రథమోపజాతా,
సాలక్షణవ్యక్తిభిరేవ దేవ ప్రసాద మాసాధిత మప్యబోధి. (నైష.24-22.)

నైషధసందర్భము నాంధ్రీకరించుటలో శ్రీనాథుని శృంగార నైషధమునం దిట్టిచాతుర్య మగపడదు; కాని సంస్కృతనైషధరీతినే శృంగారనైషధమునందును గవి యింద్రాదిదేవతల నొక్కొక్కపద్య ముతో వర్ణించి వానియందుఁ దత్తద్దేవతాపరముగాను నలపరముగాను నర్థద్వయ ముండునట్లు వర్ణించెను. (శృం. నై. 5-166, 167, 168, 169) నలుని వర్ణించునపు డొక పద్యమును మూఁడుపమానవాక్యములను రచించియున్నాఁడు. (శృం. నై. 5. 173).

తే.గీ. "*నళిన నేత్ర ప్రత్యర్థి దానవహితాహి, తాత్మ చేష్టాగరిష్ఠత నరసి చూడ
నితఁడు జీమూతవాహనుఁ డింత నిక్క, మింపు పొంపిరివోవ వీక్షింపు మితని.
(శృం. నై. 5-172)

శ్లో.*అత్యాజిలబ్ధివిజయప్రసవ స్త్వయా కింవిజ్ఞాయ తే రుచిపదం నమహీమహేంద్రః,
ప్రత్యర్థిదానవశతాహితచేష్టయాసౌ జీమూతవాహనధియం న కరోతి కస్య.

"వ. మఱియు నితండు హుతవహుండునుం బోలె బహువిగాఢ మఘవదధ్వ రాజ్యాభిషేకవికస్వర తేజోవిరాజితుండు నీశానమూ ర్తిభేదంబును, దండధరుండునుం బోలెఁ బరప్రాణాపహారిణీదానసమర్థ శక్తి సంపన్నుండును, సంజ్ఞానందకుండును,వరు ణుండునుం బోలెఁ బ్రతికూలవాతప్రచారచటులవాహినీ సహస్రసంసేవితుండును బ్రచే తనుండును నితనిం గనుంగొను మిప్పారుషపంచకంబునందు నీకుం గన్నిచ్చకువచ్చు నతని వరియింపుము. (శృం. నై. 5. 173.)

సంస్కృతనైషధమునందువలె నలవర్ణనము శుద్ధ మగుప్రకృత శ్లేషతో లోకపాలనలపరార్థద్వయము గల్గునట్లు చెప్పక శ్రీనాథకవి పయిరీతి నుపమానవాక్యములను నిల్పుట నిపుణముగా నుండలేదు.

"తద్భిన్నత్వే సతి తద్గతభూయో ధర్మవత్త్వ"మ్మను లక్షణము చొప్పున నుపమానము భేదసూచక మయియుండఁగా దమయంతి కెట్లు సందేహము గల్గె నని కవి తలంచెనో!

"వెలయఁగఁ బంచనైషధి విభేదము నేర్పఱుపంగలేక." (శృం. నై. 5. 176.) అని యెట్లు చెప్పెనో తెలియకున్నది.

మఱియు శ్రీనాథుఁడు, సరస్వతీశ్లేషవాక్యవిమర్శన శక్తి దమయం తికి దేవతాప్రసాదమునఁ గల్గె ననియే చెప్పలేదు. దేవతాలక్షణము లగు ధరణీస్పృష్టభావాదులు దేవతలు నలుగురయందుమాత్రము గనుపట్టుటం జేసి దేవతాప్రసాద మక్కఱలేకయే నలుని స్వయముగనే గ్రహించె నని చెప్పియున్నాఁడు. మీఁదుమిక్కిలి దేవతలు మదనార్త లయి

శ్లో. యే నామునా బహువిగాఢసురేశ్వరాధ్వ రాజ్యాభిషేకవికసన్మహసా బభూవే,
ఆవర్జనం త మనుతే నను సాధు నామ గ్రాహం మయానల ముదీరిత మేవ మత్ర.

శ్లో. య చ్చండిమారణవిధిర్వ్యసనం చ తత్వం
బుధ్వాళయాశ్రిత మముష్య చ దక్షిణత్వమ్,
సైషా నలే సహజరాగభరా దముష్మి
న్నాత్తాన మర్పయితు మర్హసి ధర్తరాజే.

శ్లో. కింతే తథా మతి రముష్య యథాశయ స్యా
త్త్వత్ప్రాణిపీడనవినిర్మితయే న పాళిః,
కా న్నానవా నవతి నో భువనం చరిష్ణు
ర్నాసా వముత్ర నరతా భవ తీతి యుక్తమ్, (నైష. 13-27, 28, 29, 30)

అని యిట్లు నలవరనము శుద్ధశ్లేషగుంభితముగ జేయఁబడియున్నది.

యుండుటచే వా రిప్పట్టున వంచకులయి సహాయపడ రని నైతము దమయంతి పల్క-నట్లుచెప్పి యున్నాఁడు.

తే. గీ. విబుధవరు లేనిఁ బ్రణమిల్లి వేఁడికొందు నలుని; వా రేల యిత్తురు నాకు నలుని,
మదనశోషణబాణసంపాతపీతఘనకృపాసింధుగహ్వారాకారమతులు (శృం.నై.5-179)

క. మంచకమధ్యస్థితమ, ద్వ్యంచకపంచకమునందు వరుసమెయిఁ బరీ
క్షించెద నే నొక్కింతుక, పంచజనసుపర్వలక్ష్యపర్వశ్రేణిఁ. (శృం. నై.5-180.)

"వ. అనుచు నేవురం గలయంగనుంగొని యందు." (5-181.)

మ. ధరణిం బొందనికోమలాంఘ్రికమలద్వంద్వంబులుం ఘర్మశీ
కరయుక్తంబులు గాని ఫాలములు వక్షోజోణులం బక్షకే
సరము ల్గందనిపూవుదండలు నిమేషవ్యాఖ్య గైకోని దృ
క్పరసీజంబులు నల్వురందుఁ గనియెం గాంతాలలామం బొగిఁ.(శృ.నై.5-182)

అని యిట్లు దమయంతి దేవతలను ధిక్కరించి స్వయముగనే నలుని గ్రహించె నని చెప్పి మఱల దేవతలకుఁ గోపముపోవునట్లు వారినిఁ బ్రార్థించి కన్నులు తుడిచినట్లు చెప్పియున్నాఁడు—

"వ. కని యైదవవాఁడు నిషధరా జగుట యెఱింగి దేవతాప్రసాదంబులేక యే కార్యంబును ఫలింప నేరదు...అనుచు దివిజసభాజనంబునకుం బ్రారంభించి...తత్ప్ర సాదలబ్ధం బై నబుద్ధివై భవంబున నమర్త్యవిలక్షణంబు లగు...చిహ్నంబులను సంజేహాం బువాసి." (శృం. నై. 5-183.)

అని యిట్లు శ్రీనాథుఁడు మూలవిలక్షణముగా నాంధ్రీకరించి యున్నాఁడు. దేవతలఁ బ్రార్థించి వారిప్రసాదమున బుద్ధివైశద్యము నందకముండే నలునిగ్రహించినదమయంతికి దేవతాప్రసాదమున నావఱకున్నజ్ఞానమేకల్గెనని చెప్పటలో నేమిస్వారస్యమున్నదో తెలియకున్నది.

రామరాజభూషణుఁడన్ననో శ్రీనాథునివలెఁ గాక సంస్కృత నైషధమందుపలెనే హరిశ్చంద్రనలోపాఖ్యానమునందును మిక్కిలి ప్రౌఢిమతోఁ బంచనలిని వర్ణించియున్నాఁడు.

సీ. ఎన్న నేరికిఁ ... ... సంభ్రమింప. (హ. న. 2-111.)
గీ. అపుడ ... ... మాత్ఁ బొడమ. (హ. న. 2-12.)
చ. అమరవర ... ... దద్వశంబుగాఁ. (హ. న. 2-113.)

శ్లేషప్రతిబంధ మగుటచే నిందు సంస్కృత నైషధమందువలె విపులముగా వర్ణింపఁజాలకున్నను బయిసీసపద్యము లందు రామరాజ

భూషణుఁడు శ్రీహర్షునివలెనే యతిప్రౌఢముగఁ బంచనైషధిని వర్ణించి యున్నాఁడు. పయిసీసపద్యమునందు నలపరముగను నైషైకదేవతాపరముగను నర్థద్వయ ముండునట్లుగ నొకొక్కవాక్యమున నొకొక్కదేవతను వర్ణించెను. నలవర్ణనవాక్యమున దేవతాచతుష్టయపరముగను నలపరముగను నర్థపంచక ముండునట్లు సంఘటించెను. ఈయైకవవాక్య రీతి సంస్కృతనైషధరీతికన్నను బ్రౌఢముగను గూఢముగను వెలయు చున్నది. ఇట్లయిదర్థములతో నలకథాపరార్థమును సంఘటించియు హరిశ్చంద్రకథాపర మైనయర్థమునుసైతము లోపము లేకుండ నిర్వహించెను. ఈసమయమున దమయంతి ఇట్టిశ్లేషగుంభితవాక్యముల వల్ల మొదట నలుని గ్రహింపలేక దేవతలను బ్రార్థించి వారిదయచే బుద్ధివికాసము నొంది సరస్వతీవాక్యముల విమర్శింపఁ గల్గి నలుని గ్రహించి దేవతాకటాక్షమున నపుడు దేవతలయందును నలునియం దును గనఁబడిన దేవతామనుష్యలక్షణభేదములచే మొదటఁ గల్గిన నల విషయకజ్ఞానమును దృఢపఱచికొని నలుని వరించె ననియిట్లు సంస్కృత నైషధరీతిగనే యిందును గవి నిర్వహించి తనశ్లేషకవితాపాటవమును జూపియున్నాఁడు.

పయినుదాహరించిన తేటగీతిలో "అనంతభూస్పర్శనవిచార మాత్మఁ బొడమ" అనుదానికి, సరస్వతీవాక్యములలోని న లేంద్రాది పరార్థవిమర్శనము (అనంతభూ=అంతము సంభవము లేనిదగు సరస్వతి యొక్క; స్పర్శన=నలేంద్రాదులస్పృశించు వాక్యములయందలి, విచా రము=అర్థవిమర్శనము, ఆత్మ = మనస్సునందు, పొడమఁ=అంకురిం పఁగా.) మనసులో నంకురింపఁగా ననియర్థముచేసి తరువాతిచంపక మాలికలోని "అమరవరక్షమావరవరాంచితవృత్తుల వింగడించి" అను దానికి దేవతామనుష్యలక్షణములచే వేఱుపఱచికొని, యని యర్థము చేయవలసియున్నది. ద్వ్యర్థికావ్య మగుటంజేసి యిందు దుర్ఘట మగు విమర్శన ప్రకారము సంస్కృతనైషధమునందుపలె వివరింపఁబడదయ్యె. హరిశ్చంద్రనలోపాఖ్యాన వాఖ్యాతపైస్థలములందుఁ బయిరీతి నర్థముచేయ కుండుట శృంగారనైషధమాత్రమసనజన్య మగుప్రమాద మని తోఁచు చున్నది. "అనగతభూస్పర్శసవిచారము" అనుదానికాశభూమిపాదస్పర్శన విషయక మగుసుప్రసిద్ధవిషయముయొక్క విచారమని వ్యాఖ్యాత యర్థము

చేసియున్నాఁడు. దేవతాప్రసాదమువలన నిట్టివిమర్శనము మాత్రమె కలిగి యందువలన దేవతామనుష్యలక్షణములనుబట్టి నలుని గ్రహించె నని చెప్పుటయందు మాత్రమె కవి కుద్దేశమున్నయెడల దేవతలను నలుని వర్ణించిన పయిసీసపద్యమునందు దేవతావర్ణనవాక్యములందు దేవతా నలపరార్థద్వయమును శ్లేషించియుండునా? మఱియు నలవర్ణనవాక్యము నందు దేవతాచతుష్టయపరముగను నలపరముగను నర్థము లభించునట్లు నిర్వహించియుండునా ? దేవతలును నలునిరూపముతోనే వచ్చియుండఁగా దమయంతి దేవతలను బ్రార్థించి తత్ప్రసాదమునఁ గనఁబడిన దేవతా మనుష్యలక్షణములనుబట్టి నలుని నేర్పఱించె ననిమాత్రమె చెప్పినం జాలునుగదా! అట్టిసితిలో సంస్కృతనైషధరీతిని నలుని వేఱుపఱుచుట కనువుపడునట్లుగ శ్లేషార్థములను నిర్వహించుటకేమిఫలము ? కావున నిప్పట్టున వ్యాఖ్యాతచేసినయర్థమును విడుచుకొని నేను బయినుదాహరించినరీతినే యర్థమును గ్రహింపవలయును. అట్టియెడఁ బయినుదాహరించిన చంపకములో "అమరవరక్షమావరవరాంచితవృత్తుల" అను వ్యాఖ్యాత గ్రహించినపాఠమును విడిచి "అమరవరక్షమావరవరాంచితవృత్తుల" అనుపాఠమును గ్రహింపవలసియున్నది. అట్లు గ్రహించినను హరిశ్చంద్రకథాపద్ధతిని భంగము లేదు. (అమరవరక్షమావరవరాంచితవృత్తులక్ = దేవబ్రాహ్మణమాన్యములను; వింగడించి=వేఱుపఱిచి, అని యర్థముచేయునగును.)

"శ్లో. అముష్యవిద్యారసనాగ్రనర్తకీక్రియావ నీతాంగగుణేనవిస్తరమ్." (నైష. 1.5.

అనుశ్లోకములోని భాగమునే హరిశ్చంద్రనలోపాఖ్యానమున నొకచోట—

"సీ. ... ... తనరస, జ్ఞామృతపాకవిద్యానిధూతి,
తే.గీ. కంగగుణజాత పరిణామ మనువుపఱిచి." (హ. న. 1-15.)

అని యిట్లు వ్రాసియున్నాఁడు. ఇట్టివాడుక లింకను సందం దరుదుగఁ గలవుగాని విస్తృతిని నుదాహరింపలేదు.

"సంగీతకళారహస్యనిధి' యనుతనబిరుదమునకు సరిగా నీత నికి సంగీతమర్యాదాభూషితపద్యము లను స్వకృతగ్రంథములలో నుప యోగించుయుటయు నొకస్వభావ మైయున్నది.

నరసభూపాలీయమునందు, 1-4; 3-113, 115, 130, 138; 5-18; పద్యములం జూచునది. వసుచరిత్రమునందు 1-3; 104, 105, 130; 2, 14, 15, 16, 17, 30, 81, 82; 3-33, 34 పద్యములం దిలకించునది.

హరిశ్చంద్రనలోపాఖ్యానమందు 1-32, 63; 2-68, 76 పద్యములం జూచునది.

"సీ. పొలుపొంద నల ... " హ. న. 2-68. (చూ. 136. పు.)

స్వకృత గ్రంథత్రయమునందును బూర్వపూర్వ గ్రంథముల లోని కల్పనముల సుత్తరోత్తర గ్రంథములందుఁ జమత్కరించిచెప్పుటయు నీతని లోకస్వభావ మని చెప్పవచ్చును. ఈవిషయము నారచించిన వసు చరిత్రవిమర్శమునందు విపులముగాఁ జూపియే యున్నాను. (వసు. విమ. 54, 55, 65, 71 పు.చూ.) వసుచరిత్రమునందుఁ దరుద్దోహదకల్పములు (వసు. 1-153, 159, 3-143, 147-) విశేషముగా నున్నవి. వానికి వన్నె పెట్టి హరిశ్చంద్రనలోపాఖ్యానమునందును రెండుపద్యములు- (3-36; 2-8.) రచింపఁబడెను. (చూ. 139-పు.)

అల్లె దొండ (పండు) దినిన థారణాశక్తి చెడు ననువిషయము నాధారముగాఁ జేసికొని చెప్పెనవసుచరిత్రము నలంకరించి హరిశ్చంద్ర నలోపాఖ్యానమునన్నొకపద్యమునుజెప్పియున్నాఁడు.(చూ.4.ప్రక.56పు.)

క. లలన నృసింహునికొఁగిట, నలసియొ పవళ్లెల నిద్రనందెడి నెలఁతల్

నెలపొందినరేముద్దులు, గులికి పవళ్నిద్రవోవుకుముదిని పోలెన్. (నర. 3-90.)

చ. తుముదిని వేగునంతకు ... ... సరసాళివర్గముల్.(హ. న. 4-28.)

ఇతరకవులు వర్ణించినవర్ణములకు మెఱుఁగుపెట్టఁ బద్యము లను రచించుటయు నీతనికి స్వభావమే యయియున్నది. ఈవిషయము నారచించినవసుచరిత్రవిమర్శనమునందలి రెండవప్రకరణమున విపుల ముగా సుదాహరింపఁబడియున్నది. (చూ. వసు. విమ. 20-39.)

సీ. అచటివిప్రులు మెచ్చ రఖిలవిద్యాప్రౌఢి ముది మదిదప్పిన మొదటివేల్పు
నచటిరాజులు బంటు నంపి భార్గవు నైన బింకానఁ బిలిపింతు రంకమునకు
నచటిమేటికిరాటు లలకౌధిపతి నైన మును సంచిమొద లిచ్చి మనుప దక్షు
లచటినాలవజాతి హలముఖాంతవిభూతి నాదిభిక్షువుభైక్ష మైన మాన్పు
తే. గీ. నచటివెలయాండ్రు రంభాదు లైన నొరయఁ
గాసెకొంగున వారించి గడుపఁ గలరు

నాట్యరేఖాకళాధురంధరనిరూఢి
నచటఁ బుట్టినచిగురుకొ మ్మైనఁ జేవ. (మను. 1-50)

పీ. ప్రాఁతమాటలె కొని ... ... రచిరరుచుల. (హ. న. 1-7.)

మ. పరిఘుం దత్పురకామినీజనము లంభఃకేళి సల్పంగఁ ద
ద్గురువక్షోరుహలిప్తసంకుమదకస్తూరీ మిళచ్చందనా
గురుపంకంబుల సౌరభంబులఁ జుమీ కుంభీనసావాస ని
ర్జరకల్లోలిని కందు భోగపతి నాఁ జన్నంజ్ఞ గర్జిఁ దగఁ. (ఆము. 2-6)

చ. అలఘుతదీయఖేయముల ... ... జిల్వపెందొరల్. (హ. న. 1-10)

"మ. ఇనుఁ డస్తాద్రికిఁ బోవఁ గొల్లగొని నేఁ జేతేరఁ దద్దీప్తి నం
జనసంబంధజబాంధవంబున రతిశ్రాంతాంగనానేత్రకో
ణనికాయంబున డాఁచి తద్దవళిమం దాఁబోసెనో చొప్పుమా
ర్పవనఁ వెల్వెలఁ బాఱె దీపకళికావ్రాతంబు శాతోదరీ!" మను. 3-54

చ. లలితరసోపభోగదశలఁ ... ... నయ్యెడఁ. (హ. న. 4-26.)

శృంగారనైషధమునందును (7-198) శృంగారశాకుంతలమునందును (3-72) మనుచరిత్రమునందును (3-55.) వసుచరిత్రమునందును (4-126)గోడికూఁత వర్ణింపఁబడియున్నది. హరిశ్చంద్రనలోపాఖ్యానము నందు సయిత మావిషయమున నొకపద్యము రచింపఁబడెను. (హ. న. 4-25) ఇంకను నితరవిషయములందును ననేకము లగుననుస్మృతులుగలవు. కానివానినెల్ల నుదాహరించిన గ్రంథవిస్తర మగునని యింతటితో విరమించుచున్నాను.

ఊ. వీనులవిందు చేసెడు నవీనమృణాళమృదూక్తి, శ్లేషస
మ్మానితరీత్యలంకృతి, చమత్కృతిమత్పదచిత్రవృత్తిఁ, దో
డ్తో నరుదెంచువ్యంగ్యములతో నలరారెడు సైజకౌంతిఁ, దాఁ
బూనక తూర్చురామనృపభూషణుఁ నైపుణ మెన్న శక్యమే?

ఇట్లు, సుజనవిధేయుఁడు,

విజయనగరము. } వఝ్ఝల చినసీతారామస్వామిశాస్త్రి.
14-1-1918. } విజయనగరసంస్కృతకళాశాలాంధ్రప్రధానోపాధ్యాయుఁడు.



శ్రీగణేశాయ నమః.

హరిశ్చంద్రనలోపాఖ్యానము

(ద్వ్యర్థి కావ్యము.)

అవతారిక

శా. శ్రీవైదేహసుతక భృగూద్వహజయశ్రీ నబ్జభృచ్చాపలీ
లావాప్తిక వరియించి సత్కుశలవత్త్వామూల్యమాంగల్యదీ
క్షావాలం బగు నాపరిగ్రహయుగం బన్యోన్యహార్దంబునక
సేవింపం దగురామచంద్రుఁడు శుభశ్రీ లిచ్చు మా కెప్పుడుక. 1

వ్యాఖ్యాతృకృతస్తుతి.

శా. శ్రీమద్రామపదారవిందయుగళీభృంగాయితస్వాంతు భ
క్తామేయాభిమతార్థదాయకదయైకాయత్తనేత్రాంతు సు
త్రామాదిత్రిదశప్రియంకరభుజాధామాతికాంతుక బుధ
స్తోమస్తుత్యయశోనిధాంతు హనుమంతుక భక్తిఁ గీర్తించెదక.

సీ. శ్రీహనూమద్వరశ్రీలబ్ధసుకవిత్వ
చతురుండ లక్షణసారసంగ్ర
హం బొనరించి యువ్యుత్పత్తిఁ బ్రఖ్యాతుఁ
డగు చిత్రకవి పెద్దనార్యసుతుఁడ
విష్ణుచిత్తీయాది వివిధకావ్యార్థముల్
దెలిసి వక్కాణించు ధీరనుతుఁడ

---

1. నిధాంతు.

గండికోటాఖ్యదుర్గస్థలాధ్యక్షుఁడై
పృథివి[1]మంతున కెక్కు పెమ్మసాని
గీ. చిన్నతిమ్మక్షమాపాలశేఖరుండు
గారవింపంగ బహుమానగౌరవముగ
మనినధన్యుండ సభ్యసన్మతగుణైక
గరిమ వెలయు ననంతాఖ్యకవివరుండ.
క. ముఖ్యంబై భూస్థలి భూ
రిఖ్యాతిం గాంచి తగు హరిశ్చంద్రనలో
పాఖ్యానకావ్యమునకుఁ
వ్యాఖ్యాన మొనర్తు విబుధవర్యులు పొగడఁ.

టీక. శ్రీవైదేహసుతఁ=లక్ష్మీస్వరూపిణియైనసీతను, భృగూద్వహజయశ్రీఁ=పరశురామజయలక్ష్మిని, అబ్జభృచ్చాప - అబ్జ=శంఖము, చంద్రుఁడు. *('అబ్జో శంఖ శశాంకా చ' అని యమరము.) భృత్ = (శంఖమును) భరించునట్టి విష్ణువుయొక్కయు, (చంద్రుని) భరించునట్టి శివునియొక్క యు, చాప = ధనుస్సులయొక్క, లీలావాప్తిఁ= విలాసమునఁ బొందుటచేత, పరియించి=ఉంకువ సరిగాఁ జేసి (వరించి యనుట), సత్కుశలవత్త్వమూల్యమాంగల్యదీక్షావాలము-సత్ = శ్రేష్ఠమైన, కుశలవత్త్వ=కుశలవులు గలుగుటచేతను, కుశలము గలుగుటచేతను, అమూల్యమైన, మాంగల్యదీక్షకుఁ= వివాహదీక్షకు, ఆవాలంబు=ఆటపట్టైన, ఆపరిగ్రహయుగంబు = ఆభార్యాయుగ్మము, *('పత్నీ పరిజనాదానమూలకాపాఃపరిగ్రహాఃఅని యమరము.)అనోన్యహార్దంబునఁ= పరస్పరస్నేహముచేత, (సత్కుశలవత్త్వము సమానముగ నున్నందున వా రిద్దఱు ననోన్య మైత్రిగలిగి) సేవింపఁగా, తగు రామచంద్రుఁడు, మాకుఁ, ఎప్పుడును, శుభశ్రీలు = శుభసంపదలు, ఇచ్చునుగాక యని యాశీర్వాదరూప మంగళము.

సీ. నిఖిలలోకానందనీయస్థిరోదూ్భతిఁ
బొలుచు ననాదృతాంభోజపాణి
యంభోధిమథనాసహాయశౌర్యవరాప్తిఁ
జాల మించుననాప్తసంఖ్యశీల
పంకదూరకృపీటభవనివేశప్రౌఢిఁ
బరఁగు నప్రతిపన్నభంగధామ
యతిలాలితాక్షీణసుతసంపదఁ దనర్చు
నకళంకిసహజకళాధివసతి

---

1. వంతుకునెక్కు.

గీ. సుదతులు నుతింప నభినవసురుచిరమణీ
యెనయకుండ నిజాధీశహృదయపీఠి
వెలయుసీతాభిధాననవీనలక్ష్మి
నిశ్చలైశ్వర్యములు గరుణించుఁ గాత. 2

టీక. నిఖిల...ద్భూతిక్ - నిఖిల = సమస్తములైన, లోక = లోకములచే, ఆనంద నీయ = సంతోషింపఁదగిన, స్థిరా = భూమియందు, ఉద్భూతి = పుట్టుకచేత, పొలుచు... పాణి-పొలుచు = ప్రకాశించు, అనాదృత = ఆదరింపఁబడని, అంభోజ = కమలములుగల, పాణి = హస్తములుగలదియగు, (ఇది సీతాపరమైనయర్థము. ఈపద్యమునందు శబ్దార్థశక్తుల చేత సీతాఖ్యనూతనలక్ష్మియందు ఆధిక్యమును, లక్ష్మియందు నైచ్యమును ప్రతిపాదింపఁబడినది.) నిఖిల...ద్భూతి-నిఖిలలోక = సమస్తలోకములచే, ఆనందనీయస్థిరోద్భూతిక్ = సంతోషింపఁదగిన స్థిరమగుసంపదలేమిచే, పొలుచు... పాణి-పొలుచు = పొలసియున్న, అ+నాదృత = మిక్కిలియాదరింపఁబడిన, అంభోజ = కమలములుగల, పాణి = హస్తములుగలవి. అంభోజముల నిరసింపలేని హస్తములుగలదనుట)(ఇది లక్ష్మీపరమైన యర్థము.) అంభోధి...ఎరాప్తిక్ - అంభోధి = సముద్రముయొక్క, మథన = భేదించుటయందు, (సేతుబంధనమం దనుట) అసహాయశౌర్య = అసహాయశూరుఁడైన, వర = భర్తయొక్క, (రామునియొక్క) ఆప్తిక్ = పొందుటచేత, చాల = మిక్కిలి, మించు...శీల-మించు = ప్రకాశించు, అనాప్త = పొందఁబడని, సంఖ్య = సంఖ్యగల, శీల = ఆచారము గలది(అసంఖ్యానశీలముగలదియనుట.) (సీ.ప). అంభోధి...పరాప్తిక్ - అంభోధిమథన = సముద్రమథనమందు, అసహాయ = మిక్కిలి సహాయులుగల, శౌర్య = పరాక్రమముగల, వర = భర్తయొక్క (విష్ణువుయొక్క), ఆప్తిక్ = ప్రాప్తిచేత, చాల, మించు, అ+నాప్త = పొందఁబడిన, సంఖ్య = సంఖ్యగల, శీల = ఆచారముగలది(అనఁగా: పరిమితమైన శీలముగలదనుట)(ల.ప). పంక...పౌష్ఠిక్ - పంకదూర = పాపరహితమైన, కృపీటభవ = అగ్నియందలి, నివేశ = ప్రవేశించుటయొక్క, ప్రౌఢి = అతిశయముచేత, పరఁగు...ధామ- పరఁగు = ఒప్పుచున్న, అప్రతిపన్న = పొందఁబడని, భంగ = భంగముగల, ధామ = స్థానముగలది. (సీ. ప). పంకపౌష్ఠిక్ - పంక = పంకము (పాపము-బురద). దూర = (కొంచెము) దూరమందుఁగల, (ఇచ్చటదూరస్థితత్వ మనివక్షితము.) కృపీటభవ = పద్మమునందు, నివేశ = ఉండుటయొక్క, పౌష్ఠి = అతిశయముచేత, (పంకసహిత మగు పద్మమునందు నివసించుటచేత ననుట.) పరఁగు, ఆ, ప్రతిపన్న = పొందఁబడిన, భంగ = భంగములు (భంగపాటు-తరంగములు) గలది (సముద్రమై,) ధామ = (తేజము) స్థానముగాఁగలది. (భంగము (తరంగము - భంగపాటు) నొందిన సముద్రము నిలయముగాఁగలది-భంగమునొందిన తేజముగలది) యతి...సగపదక్ - యతి= వాల్మీకి)మునిచేత, లాలిత = లాలింపఁబడిన, అక్షీణ = చెడని, సుతసంపదక్ =

పుత్రసంపదచేత, తనర్చు...ఏసతి-తనర్చు = ప్రకాశించు, అకళంకి = దోషము లేని, సహజ = స్వాభావికములైన, కళా=కళలకు, అధివసతి = స్థానమైనది. నిష్కళంకకళాధారురా అనుట) (సీ.ప). అతి...సంపదక్-అతి = అతిశయమగు, లాలిత= లాలింపఁబడిన, అక్షీణ = మిక్కిలిక్షీణించు, సుత=కుమారులయొక్క, సంపదక్= సంపదచేత, తివర్చు, అకళంకి...వసతి = అకళంకియగు తోడఁబుట్టిన చంద్రుఁడు గలది. ఈయర్థమునందు "అక్కళంకి" యని ద్విత్వములేమివిచార్యము. అనఁగా: తనతోఁబుట్టువు దోషయుక్తురాలనుట) సుదతులు=స్త్రీలు, నుతింపక్ = స్తోత్రము సేయఁగా, అభి...రమణి...అభినవ = క్రొత్తయైన, సురుచి = మంచికాంతిగల, రమణి=స్త్రీ, ఎనయకుండక్=పొందకుండ (అనఁగా: వనితాంతరమును బొందకుండ ననుట)నిజా ... పీఠి = తనభర్తయొక్క హృదయపీఠమునందు, వెలయు = ప్రకాశించు, (సీ.ప). అభి...మణి = అభినవ = క్రొత్తదైన, సురుచిర = మిక్కిలిప్రకాశించు, మణి = (కాస్తుభ) మణి, ఎనకుండక్, నిజాధీశహృదయపీఠి = తనభర్తయొక్క ఱొమ్మనుపీఠమందు, వెలయు, సీతాభిధాన=సీత యనుపేరుగల, నవీనలక్ష్మి = క్రొత్తలక్ష్మి, నిశ్చలైశ్వర్యములు = చలనములేని సంపదలు, కరుణించుఁగాత = దయ సేయును గాత! (ఇందు—లోకానందనీయముగాని యస్థిరోద్భూతి గలదగుట చేతను, కమలముల నివసింపఁజాలని హస్తములు గలదగుటచేతను, అంభోధిమథనము నందు నసహాయశౌర్యుఁడైన భర్త గలదగుటచేతను, పరిమితశీలము గలదగుటచేతను, పంకసహితమగు పద్మము నివాసముగాఁ గలదగుటచేతను, నష్టతేజస్సుగలదగుటచేతను, కళంకియగు తోబుట్టువు గలదగుటచేతను, ఱొమ్మునందలి మణి ప్రకాశింపకుండునట్లు ఱొమ్ముపై నెక్కినదగుటచేతను పూర్వలక్ష్మికి నైచ్యము వర్ణింపఁబడినది.)

ఉ. అంచితరాజ్యరక్ష కఖిలావనపావనరామపాదుకల్
గాంచినమేటి గావున నకంటకకోమలతాయుతాత్మని
శ్చంచలభావనాసరణి సారెఁ జరింపఁగ నమ్మహాత్ము సం
ధించి తదాత్మతన్ దగుసుధీనిరతున్ భరతున్ భజించెదన్. 8

టీక. అం...రక్షకు - అంచిత = ఒప్పుచుండెడు, రాజ్యరక్షకున్ = రాజ్యపరిపాలనముకొఱకు, అఖిల...పాదుకల్-అఖిల = సమస్తమును, అవన = రక్షించుట చేత, పావన = పరిశుద్ధుఁడైన, రామ = రామునియొక్క, పాదుకల్ = పావకోళ్లను, కాంచినమేటి గావున, అకంటక...సరణి - అకంటక = కామక్రోధాదిరహితమై, కోమలతా = మార్దవముతో, యుత = కూడిన, ఆత్మ = హృదయమందు, నిశ్చంచలమైన, భావనాసరణిన్=ధ్యానమార్గమున, సారెన్ = పలుమఱు, చరింపఁగన్ = సంచరించునట్లు, అమ్మహాత్మునిన్=ఆరామచంద్రుని, సంధించి=పొందించి, తదాత్మతన్ = ఆరామునివలె మునిరూపమును ధరించుటచేత, తగు, సుధీనిరతున్ = ఉచితజ్ఞుఁడైన, భరతుని, భజించెదను. (ఉచితజ్ఞుఁడనుటచే— భరతుఁడరణ్యమునకుఁ బోవు

రాముని పాదుకలు దాఁ దీసికొనియుఁ గాన నారాముని ముండ్లులేక మెత్తనైనమార్గ
మున నడిపించె ననియుఁ దన్నిరంతరధ్యానముచేత భృమరకీటన్యాయముగా సారూ
ప్యము వహించె ననియు ధ్వని.)

మ. నిజనిద్రాలసతావిగాన మెడలక్ నిర్నిద్రతావృత్తిఁ బూ
ని జగత్ప్రాణహృతిప్రవాద ముడుగక్ విశ్వావనోత్సాహియై
యజరారాతివిభూతికిక్ [1]వనవిహారాధార మై పొల్చు సూ
రిజనప్రస్తుతశేషభావనిరతుక్ శ్రీలక్ష్మణుక్ గొల్చెదక్. 4

టీక. నిజ...గానము-నిజ=స్వకీయమైన, నిద్రాలసతా=నిద్రాలస్యముచేతనైన, విగానము=నింద, ఎడలక్=పోవునట్లుగ, నిర్నిద్రతావృత్తిక్=నిద్రలేకపోవువర్తన
మును, పూని, జగ...దము - జగత్ప్రాణ=జగజ్జనప్రాణములయొక్కయు, వాయువు
యొక్కయు,హృతి = హరణముచేసైన, ప్రవాదము=అపవాదము, ఉడుగక్=పోవు
నట్లు, విశ్వా...యై=ప్రపంచరక్షణమందు సంతోషముగలవాఁడై, అజరారాతివిభూతి
కిక్=రాక్షససంహారకుఁడైనరామునకు,వనవిహారాధారమై=అరణ్యవాసమునం దాధా
రభూతుఁడై (జలవిహారమునందాధారభూతుఁడై), పొల్చు, నూరి...నిరతుక్-నూరి
జన = పండితులచే, ప్రస్తుత=స్తోత్రముచేయఁబడిన, శేషభావ=అదిశేషభావమునందు,
భృత్యభావమునందు, నిరతుక్=ఆసక్తుఁడైన,శ్రీలక్ష్మణుక్=సంపద్యుక్తుఁడైన లక్ష్మణుని,
కొలిచెదను. (మున్నుండినగుణములయందు నిద్రాజగత్ప్రాణహారణగుణములు విడిచి
దై త్యాంతకునకు వనవిహారాధార మగుటనువిడువని సభ్యసన్నుతశేషాంశము గలవాఁ
డనుట. భృత్యభావనిరతుఁడైనవాఁడు జాగరూకత గలిగి యపవాదము రాకయుండ
రక్షణతత్పరుండై తనయేలినవాని విహారమున కాధారమై యొప్పు నని ధ్వని.)

మ. లవణోదాత్తశరప్రకర్ష హృతి లీలాధీరనారాచలా
ఘవ మాత్తశ్రితరామభద్రపదరక్షాలక్ష్మ్యయుం గాప్తకా
రవనిర్భర్త్సితమేఘనాదతయుఁ బోరం బూని త్రైలోక్యసం
స్తవనీయాగ్రభవత్రయీచరితుఁడౌ శత్రుఘ్నుఁ బ్రార్థించెదక్. 5

టీక. లవణో...లాఘవము-లవణ=లవణాసురునియొక్క, ఉదాత్త=ఉదాత్త
మైన, శరప్రకర్ష=బాణప్రకర్షయొక్క, హృతిలీలా=హరణక్రియయందు,*('లీలా
విలాసక్రియయోఃఅనియ.) ధీర=సమర్థమైన, నారాచలాఘవము=బాణలాఘవమును,
(లవణోద=లవణసముద్రముయొక్క, ఆత్త=పొందఁబడిన, శరప్రకర్ష = ఉదకాధి
క్యముయొక్క, హరణక్రియయందు సమర్థమైన బాణలాఘవ మని రామునిగుణమును)

---

1. వర.

ఆత్మ...లక్ష్మియుఁ-ఆత్మ = తనచేత, శ్రీత=పొందఁబడిన, రామభద్రపద = రాము రాజ్యముయొక్క, రక్షాలక్ష్మియును (ఆత్మశ్రీత=తనచేత సేవింపఁబడిన, రామభద్రుని యొక్క, పదరక్షాలక్ష్మియుఁ=పాదుకాలక్ష్మియును, అని భరతునిగుణమును;) కార్ముకారవ...నాదతయుఁ - కార్ముకారవముచేత, నిర్భర్త్సిత=నిరసింపఁబడిన, మేఘనాదతయు = మేఘధ్వనియును, (కార్ముకధ్వనిచేత నిరసింపఁబడిన, మేఘనాదతయు = ఇంద్రజిత్తు గలుగుటను, అని లక్ష్మణునిగుణమును,) పోరక, పూని, త్రైలోక్య...చరితుఁడు-త్రైలోక్య = ముల్లోకములయందు, సంస్తవనీయ = స్తోత్రము చేయఁదగినవారియందు, అగ్రభవ = శ్రేష్ఠుఁడైన, త్రయీచరితుఁడు=(అవజ్ఞాసుర శరప్రకర్షహృతి లీలాధీరనారాచలాఘవాది) మూఁడుగుణములను పూనిన చర్యగలవాఁడు, త్రైలోక్యసంస్తవనీయ = ముల్లోకములయందలి జనులచేత స్తోత్రముచేయఁదగిన, అగ్రభవత్రయీ = ముగురన్నలయొక్క (రామ, భరత, లక్ష్మణులయొక్క) చరితుఁడు=చర్యగలవాఁడు, ఔ=అగు, శత్రుఘ్నుని ప్రార్థనచేసెదను.

సీ. రామభక్తునకు భారమె ఘోరపంకాబ్ధి
తరణపాటవ మన శరధి దాఁటి
రామభక్తున కరుదా మృత్యునిరసనం
బన మహాచ్ఛాయాగ్రహంబుఁ జీరి
రామకింకరున కబ్రమె రమాసాన్నిధ్య
మన విదేహాధీశతనయఁ గాంచి
రామైకమతికిఁ జిత్రమె పాశవిగళనో
పాయం బన నజాస్త్రబంధ మెడలి

గీ. రామపరతంత్రునకు దుర్భరంబె విలయ
వహ్ని యన వాలశిఖిశిఖావ్యాప్తి నోర్చి
యరిపురం బేర్చినయజేయు నప్రమేయు
నాంజనేయు మునిధ్యేయు నభినుతింతు. 6

సీ. కవినివేశితకృపాకలితుఁడౌ నితని భా
రతి కవిప్రతతికిఁ బ్రాపు గాదె?
ప్రతినవచ్ఛందోనిబద్ధుఁడౌ నితని భా
వ్యము బహుచ్ఛందోమయంబు గాదె?
వీణాయతిసహాయవృత్తియౌ నితని భా
షితము వీణాయతియుతముగాదె?

చతురాననప్రీతిశాలియా నితని స
త్కృతి చతురానన యుతముగాదె?
గీ. యని మునులు మెచ్చ నసురశాసనపదాంక
మహితదివ్యసరస్వతి మహికిఁ దెచ్చి
జనుల కెల్లను సుగతిఁ జూపినయనంత
సుగుణసాగరుఁ బ్రాచేతసుని భజింతు? 7

టీక. కవి...కలితుఁడు-కవి = క్రౌంచపక్షీయనెడి కపీశ్వరునియందు, నివేశిత = ఉంపఁబడిన, కృపా=దయచేత, కలితుఁడు=ఒప్పువాఁడు, ఔ=అగు, ఇతని = ఈ వాల్మీకియొక్క, భారతి=సరస్వతి, కవిప్రతికీక=కవిసమూహమునకు, ప్రాపుగాదె?= ఆశ్రయము కాదా? (ఆశ్రయమే యనుట). ప్రతినవచ్ఛందోనిబద్ధుఁడు - ప్రతినవ మైన, ఛందః = వేదము లనియెడి ఉక్తానుక్తాది ఛందస్సులయందు, బద్ధుఁడు = ఆసక్తుఁడు, ఔ = అగు, ఇతని (వాల్మీకి) యొక్క, కావ్యము, బహుఛందోమయంబు గాద = ఛందోరూపము కాదా? (ఛందోరూపమే యనుట!). వీణాయతి=నారదుఁ డనియెడి వీణానియతిగల వైణికునియొక్క, సహాయవృత్తి = సహాయముగలవాఁడు, ఔ=అగు ఇతని (వాల్మీకి) యొక్క భాషితము, వీణా...తము-వీణా = వీణ్రుందలి, యతి=గోపుచ్ఛాదియతులచేత, యుతము కాదే = బద్ధము కాదా! (బద్ధమే యనుట.) చతు...శాలి-చతురానన = బ్రహ్మయనెడి కుశలముఖునియొక్క, ప్రీతిచేత, శాలి= ఒప్పెడునట్టివాఁడు, ఔ = అగు, ఇతని (వాల్మీకి)యొక్క, సత్కృతి, చతు ... తము-చతుర = చతురులయొక్క, ఆనన=ముఖములయందు, యుతము కాదె = కూడు కొనినదికాదా! (కూడినదె యనుట. అనఁగా: చతురులైనవారందఱుఁ జదువుదు రనుట;) అని మునులు మెచ్చఁగా, అసురశాసన...సరస్వత-అసురశాసనపద = విష్ణు పాదమనియెడి దేవలోకమునకు, అంక = చిహ్నమును, మహితమునైన, దివ్యసర స్వతిక = దేవనదియనెడి గీర్వాణభాషను, మహికిక=భూమికి, తెచ్చి, జనుల కెల్లను, సుగతి = మోక్షమును, మంచిమార్గమును, చూపిన, అనంతసుగుణసాగరు = అనంత సుగుణి యగు భగీరథుఁడైన, గుణసముద్రుఁడైన, ప్రాచేతసుని = వాల్మీకిమహాముని ని, భజింతును. (సాగరుఁడు = సగరవంశమువాఁడు.)

మ. అనఘశ్రీరఘురామనామజపవర్ణాపూర్ణవల్మీకజా
ననజాతప్రథమావతారకవితానాకేశకల్లోలినీ
ఘనకుల్యాయితకల్యవాగమృతరాకాచంద్రులం గీర్తిసా
ధనినిస్తంద్రుల సత్కవీంద్రులను మేధాసాంద్రులఁ గొల్చెదఁ. 8

---

1. హితము.

మ. అతిమాత్రస్ఫురితార్థవైభవము నౌదార్యాదినానాగుణా
యతిశక్తిత్రితయైకధుర్యతయు లే కాత్మైకదేశాప్తిగ
ర్వితుఁ డూహింపక తా నహీనపదభేదాంకముల్ పూనినం
బ్రతిరోధింపఁ దరంబె ధీరునకు దృగ్రాగంబు [1]సంధించినన్. 9

టీక. అతిమాత్రస్ఫురితమగు నర్థవైభవమును, ఔదార్యాది...ధుర్యతయు-ఔదార్యాదులైన, నానాగుణ=(ప్రసాద సమతామాధుర్య సౌకుమార్యార్థవ్యక్తి శ్లేషకాంతిసమాధు)లను కావ్యగుణములయొక్క, ఆయతియును, శక్తిత్రితయ=(అభిధా లక్షణా వ్యంజన లను) మూఁడు శబ్దశక్తులయొక్క, ఏకధుర్యతయు = దురంధరత్వమును, లేక, ఆత్మైక...గర్వితుఁడు-ఆత్మ=స్వకీయమైన, ఏకదేశ (మైనిరూపించిన యర్థవైభవాదిగుణములలో) నొకయంశముయొక్క, ఆప్తిక=పొందుటచేత, గర్వితుఁడు (అనఁగా దుష్కవి యనుట.) అహీన ... అంకముల్ - అహీన=అవిశేషపువుభంగి* ('ఇన నూన్యే ప్రభే' అని అమ) పదభేదాంక=శబ్దధురంధరుఁడైనవానియొక్క, అంకముల = బిరుదులు పూనిన మాత్రమున నే, ధీరునకున్=విద్వాంసునకు, దృగ్రాగంబుసంధించినన్ = కన్ను లెఱ్ఱఁజేసిన, (కోపమువచ్చిన ననుట.) ప్రతిరోధింపన్ = ఎదిరించుటకు, తరంబె = సాధ్యమా! (అనఁగా: సాధ్యము గానేర దని పూర్వమున కన్వయము. ఇందలిధ్వని:—అర్థవైభవము = ద్రవ్యవైభవమును, దాతృత్వము వెందలగు నానాగుణములయొక్క అయతియును, శక్తి...తయు = ప్రభుమంత్రోత్సాహశక్తులయొక్క, ధురంధరత్వమును, లేక, ఆత్మైక ... తుఁడు - ఆత్మ = తనయొక్క, ఏకదేశ=ఒకప్రదేశముయొక్క, ఆప్తిచేత, గర్వితుఁడు (గర్వించినరాజు), తాను, అహీనపదభేదాంక = అనేక రాజ్యధురంధరునియొక్క (సార్వభౌమునియొక్క యనుట), అంకముల్ = బిరుదులు, పూనినంతనే, ధీరునకు = ధైర్యవంతుఁడైనరాజునకు, దృగ్రాగంబు సంధించినన్ = కోపముచేత నేత్రము లెఱ్ఱఁగాఁగా, ప్రతిరోధింపన్ తరంబెఁ? అని యన్వయము)

వ. అని యివ్విధంబున నిష్టదేవతాస్మరణమంగళసమాచరణంబును సుకవి
చరణపరిచరణంబును సుకవితృణీకరణంబును గావించి యేను పురా
తన పుణ్యశ్లోకచక్రవర్తిచంద్రహరిశ్చంద్రనలకథాయుగయుగపదను
సంధానబంధురరసానుబంధం బగు చిత్రప్రబంధంబు నిర్మింపం
బూని యున్నసమయంబున నొక్కనాఁడు మదీయస్వప్నంబున. 10

సీ. అధ్యయనాధ్యాపారాభిజ్ఞుఁ డగువాఁడఁ
గరగతబహుశాస్త్రగరిమవాఁడ

---

1. సంధిల్లినన్.

బ్రాధపలాశదండాధ్యాకనమువాఁడఁ
బరమసూర్యాచార్యభ_క్తివాఁడ
విశ్రుతాగమవ_ర్తి వినుతిఁ గాంచినవాఁడఁ
బలపదక్షనిరోధపటిమవాఁడఁ
గుశగురుగుణయోగవిశదాత్మఁ డగువాఁడఁ
బావనాన్వయరూఢిఁ బరఁగువాఁడఁ
గీ. బ్రతినవబ్రహ్మచర్యా_ప్తి భవ్యతరత
పోబలంబునఁ గడు బిఱువోనిగోఁచి
వాఁడ ననుచు నిజానుభావంబుఁ దెలిపి
పలికె వాత్సల్యమున వటుప్రవరుఁ డొకఁడు. 11

టీక. అధ్యయనాబ్ధిపారాభిజ్ఞుఁ డగువాఁడఁ = వేదాబ్ధిపారమును దెలిసిన వాఁడను; కరగతబహుశాస్త్రగరిమవాఁడఁ = హస్తగతమైన యనేకశాస్త్రగౌరవము కలవాఁడను; ప్రౌఢ...వాఁడఁ = ప్రౌఢమైన మోదుగుదండమురొక్క పరిప్రాప్తి గలవాఁడను; పరమ...వాఁడఁ = మిగుల విద్వాంసులైన యాచార్యులయందు భక్తి గలవాఁడను; విశ్రుత...వాఁడఁ - విశ్రుత = ప్రసిద్ధులైన, ఆగమవర్తి = వేదప్రవర్త కులచేత, వినుతిఁ గాంచినవాఁడను; బలవ...వాఁడ - బలిఎదక్షి = బలవంతము లైనయింద్రియములయొక్క, నిరోధమందలి నేర్పుగలవాఁడను; కుశ...వాఁడ -కుశ = దర్భలచేనైన, గురు = గొప్పదయిన, గుణ = రజ్జువుయొక్క, (మురిడియొక్క యనుట.) యోగముచేత నిర్మలమైన మనస్సుగలవాఁడను; పావనా...వాఁడఁ - పవిత్రమైన, అన్వయరూఢిఁ = వంశవిఖ్యాతిచేత, పరఁగువాఁడను; ప్రతినవబ్రహ్మచర్యాప్తి = నూతనబ్రహ్మచర్యవ్రతమునొయొక్క పొందుటచేత, భవ్యతర=శ్రేష్ఠమైనతపోబలముచేత, కడుఁబీఱువోని గోఁచివాఁడ = మిక్కిలి వెలితికొనివాఁడను, అనుచు నిజానుభావంబుఁ = తనప్రభావమును,

క. శ్రీరామభూషణ! వచ
శ్శ్రీరసపోషణ! భళీ! హరిశ్చంద్రనల
క్ష్మీరమణచరితయుగకా
వ్యారంభముఁ బూని తనుపమాద్భుతశ_క్తిఁ. 12

మ. చను దుస్స్పర్శకళంకపంకము హరిశ్చంద్రప్రశంసఁ దొలం
గు నలశ్లాఘఁ గలిప్రపీడనము దత్తోణీశయుగ్మ్యక్ష
ర్తన మత్యంతఫలప్రదం బగుట చిత్రం బే భవత్పుణ్యవా
సన నేతాదృశకావ్యరాజిరచనోత్సాహంబు గల్గెఁ మదిన్. 13

సీ. సుతులఁ బెక్కండ్ర శాశ్వతరామనామధ
న్యులఁ జేసి పిలుచుభాగ్యోదయంబు
రచితాగ్రహారంబు రామచంద్రపురాంక
పూతం బొనర్చినపుణ్యరేఖ
నవదివ్యభవనంబు సవరించి శ్రీరామ
విభుఁ బ్రతిష్ఠించినవిపులమహిమ
రామసరోనామరమణీయముగఁ దటా
కము వినిర్మించినఘనయశంబు

గీ. సఫలత వహించు నీహరిశ్చంద్రనలక
థాయుగ[1]నిబంధచిత్రబంధప్రబంధ
మంకిత మొనర్పు రఘుభర్త కఖిలకర్త
కురుతరాభీప్సితము లెల్ల నొడవు నీకు. 14

మ. అని యంతర్హితుఁ డైన మేలుకని యత్యంతాద్భుతశ్రీ మనో
వనజాతంబునఁ గందళింపఁ బులకవ్రాతంబు మేనఁ జనిం
ప నసాధారణ హర్ష బాష్పకణసంభారంబు నేత్రద్వయం
బున దీపింపఁ దదీయదివ్యవచనంబుల్ భక్తి నూహించుచున్. 15

సీ. అధ్యయనాభిపారాభిజ్ఞుఁ డగువాఁడు
కరగతబహుశాస్త్రగరిమవాఁడు
పౌఢపలాశదండాజినమువాఁడు
పరమసూర్యాచార్యభక్తివాఁడు
విశ్రుతాగమవర్తి వినుతిఁ గాంచినవాఁడు
బలవదక్షినిరోధపటిమవాఁడు
కుశగురుగుణయోగ విశదాత్ముఁడగువాఁడు
పావనాన్వయరూఢిఁ బరఁగువాఁడు

గీ. ప్రతినవబ్రహ్మచర్యాప్తి భవ్యతరత
పోబలంబునఁ గడుబీఱువోనిగోఁచి
వాఁడు నలయంజనానందవర్ధనుండె
కాక యొరులకు నిట్టివై ఖరులు గలవె? 16

---

1. నిబంధబంధచిత్ర ప్రబంధ.

టీక. అధ్వయన...వాఁడు- అధ్వయన = మార్గము నతిక్రమించిన (శ్రీవ కడ్డమైనయనఁట.) అబ్ధిపార = సముద్రమునొక్క యావలిదరిని, అభిజ్ఞుఁడగు వాఁడు = ఎఱిఁగినవాఁడు, కర...వాఁడు- కర = హస్తములచేత, గత = పొందఁబడిన, బహుళమైన, శాస్త్ర = శస్త్రసంబంధమైన, గరిమ = గొప్పతనము కలవాఁడు, ప్రౌఢ...వాఁడు- ప్రౌఢమైన, పలాశదండ = రాక్షసదండనమునొక్క, ఆఢ్యకనమువాఁడు = పరిప్రాప్తిగలవాఁడు; పరమ...వాఁడు - పరమశ్రేష్ఠుఁడైన, సూర్యాచార్య = ఆచార్యుఁడైనసూర్యునియందు, (సూర్యుఁడను నాచార్యునందు) భక్తిగలవాఁడు; విశ్రుతాగమ...వాఁడు-విశ్రుతులైన, అగమపర్తి = వసచరులచేత, వినుతిఁ గాంచినవాఁడు; బల...వాఁడు-బలవంతుఁడైన, అక్ష = అక్షౌసురునియొక్క, నిరోధమునందు సామర్థ్యముగలవాఁడు; కుశ ...వాఁడు- కుశగురు = రామునియొక్క గుణములయొక్క, యోగ = ధ్యానముచేత ("యోగస్సన్న్యాసోపాయధ్యానసంగతి యుక్తిషు"అనియు.) నిర్మలమానసుఁడగువాఁడు; పావ...వాఁడు-పావన = పవన (గాలి) సంబంధమైన, అన్వయరూఢి = వంశప్రసిద్ధిచేత, పరఁగువాఁడు; ప్రతి... బలంబునక్ - ప్రతినవబ్రహ్మ = నూతనబ్రహ్మయొక్క, చర్య= చరిత్రమునొక్క, ఆప్తి=ప్రాప్తికొఱకైన, భవ్యతరతపోబలంబునఁ గడు బీఱువోనిగోఁచివాఁడు; అంజనా దేవియొక్క యానందమును వృద్ధినొందించు నాయాంజనేయుఁడు కొకపోయిన నితరుల కిట్టివైఖరులు గలవాఁ (అనఁగా లేవనుట.)

తే. తాదృశకవిత్వనిధిలాభధన్యుఁ జేసి
నన్నుఁ బ్రోచినయంజనానందనునకుఁ
[1]దగవె కాదె? తదర్హాముద్రాహితోప
దేశభాగం బని నుతించి కౌశలమున. 17

టీక. తాదృశ=అటువంటి (మహనీయమైన), కవిత్వ...ధన్యుక్-కవిత్వనిధి= కవితయను నిధియొక్క, లాభముచేత, ధన్యుక్=కృతార్థుని, చేసి, నన్నుఁబ్రోచిన-అంజ నానందనునకుక్=ఆంజనేయునకు (అంజనముచేత సంతోషపఱచువానికి), తదర్హా భావంబు-తదర్హా = అకవిత్వార్హమైన (అనిక్షేపార్హమైన), ముద్రా = అంకనము (గుఱి)యొక్క, హితోపదేశభారము యుక్తమేకదా (అనఁగాఁ దగును.) అని నుతించి కౌశలమునక్ = కుశలతతోడక్ (అని పైపద్యముతోనన్వయము.)

చ. తదుదితపద్ధతిక్ గృతికి దాశరథిం బతిఁ జేసి తత్ప్రియా
విదితచరిత్రవైభవము విశ్రుతసన్ముని పావనాననా

---

1. దగునే కాదె...భావంబని.

భ్యుదితనరస్వతీవినుతియోగ్యమనోహితళక్తియైన త
[1]త్పదయుగభక్తి నొక్కయురుతం బచరింప నుతింతు నెంతయున్.

టీక. తదుదితపద్ధతిక=ఆయజూంజనేయునిచేత జెప్పబడిన మార్గమున(అనగా: శ్రీరామునికి గృతియిమ్మని స్వప్నమున జెప్పినతీరున ననుట.), దాశరథిక=రామని, పతిక=కృతినాథునిగా; త్రయీవిదిత=వేదప్రసిద్ధమైన.

సీ. అజభవప్రీతిగా నఖిలమంగళమహా
విర్భూతిఁ గాంచిన విష్ణుమూర్తి
విమలస్మృతిసుధోదయముగాఁ జతుర్వ్యక్తి
విభవంబుఁ బూనిన వేదమూర్తి
భువనచైతన్యసంభవముగా [2]నిశిచరీ
ఘాతియైన శుభప్రకాశమూర్తి
గురుసత్క్రియాఫలస్ఫురణగా నతులధా
ర్మికరూఢి వెలసిన సుకృతమూర్తి
గీ. పతికృతాభీలశాపమూర్ఛితమునిప్రి
యాపునర్జీవనమొనర్చు నమృతమూర్తి
శ్రీరఘూత్తముఁ డతనిచారిత్ర మరిది
పుట్టఁబుట్టువులకుఁ గాక పొగడఁ దరమె. 19

టీక. శ్రీరఘూత్తముఁడు, అజభవ=దశరథు,కి, ప్రీతిగా, అఖిలమంగళమైన, మహావిర్భూతిక=పుట్టువును, గాంచిన, విష్ణుమూర్తి=విష్ణువైనవాఁడు(బ్రహ్మరుద్రులకుఁ బ్రియముగ నఖిలమంగళమహావిభూతిఁ గాంచుటచేత విష్ణుమూర్తి యని) విమలస్మృతి సుధయొక్క యుదయము గలుగునటుల,చతుర్వ్యక్తివిభవంబుక=గామలత్క్షణభరళత్రి ఘ్నరూపవైభవమును, పూనిన, వేదమూర్తి=వేదస్వరూపుఁడైనవాఁడు, (స్మృతుల యొక్క యుదయము గలుగునటులఁ జతుర్వ్యక్తి విభవమును పూనుటచేత వేదమూర్తి యని, భువనచైతన్యముయొక్క సంభవముగలుగునట్లుగ, నిశిచరీఘాతియైన=తాటకా సంహారియైన, శుభప్రకాశమూర్తి=పరంజ్యోతిస్వరూపుఁడైనవాఁడు, (ప్రపంచమున కుఁ జైతన్యము గలుగునటులఁ జీకటిని సంహరించుటచేత శుభప్రకాశమూర్తి, అనఁగా సూర్యమూర్తియని) నిశిచరీఘాతి = అవిద్యా(జారిణీ) ఘాతియగుటచే, శుభప్రకాశ

---

1. త్పదయుగభక్తియే యురుతపం బచరింప నుతింతు నెంతయున"

2. వ్యంగ్యార్థమునకు లింగవ్యత్యయము లేమిని జీకటికి "నిశిచరీ" అని స్త్రీలింగ ప్రయోగము. ఆని,ప్రాలి,పు భాండాగారము సం 13-2-4లోఁ మాఖ్యకయుంగుఁగలదు,

మూర్తి జ్ఞానమూర్తియనియు, ('నిశాచరీ పాంసులాయాం' అనివిశ్వప్రు). గురు, స్ఫుర ణగా-గురు = గురువైన విశ్వామిత్రునియొక్క, సత్క్రియాఫల = యజ్ఞక్రియా ఫలమునయొక్క, స్ఫురణ గలుగునటుల, అతులధార్మికనిరూఢి = తులలేని విలుకాని యొక్క రూఢిచేత, సుకృతమూర్తి=సుకృతస్వరూపియైనవాఁడు. (గురుసత్క్రియా ఫలస్ఫురణ గలుగునట్లు నూనృతవంతులైన ధార్మికులయందలి రూఢి వెలయుటచే సుకృతమూర్తి యని) మునిప్రియా=అహల్యయొక్క పునర్జీవనమొనర్చు, అమృత మూర్తి=అమృతస్వరూపి యైనవాఁడు. (పునర్జీవమొనర్చుటచేత నమృతమూర్తి యని) పుట్టఁబుట్టువులు (వాల్మీకమహాముని శ్రేష్ఠుఁడని) అట్టివానిచారిత్ర మితరులకుఁ బొగడ శక్యముగా దని యున్నయము, ఇందలి రెండవయర్థము ధ్వని.

ఉ. బంగరుగట్టు బిట్టదర ఫాలవిలోచనచాపయష్టి ము
ష్టిం గొని చిల్వఁజేఁ డులుక శింజిని గూర్చి రఘూద్వహుండు త
ద్భంగవిహారముల్ సలుప భర్గునిమూళి కడుఁ బ్రమించె ను
త్తుంగవతంసరత్నరుచిధోరణి సారెకు సంచలింపఁగన్. 20

టీక. రఘూద్వహుఁడు, (కర్త) ఫాలవిలోచనచాపయష్టి = శివచాపదండ మును, బంగరుగట్టు=మేరువు, బిట్టదరన్=మిక్కిలి చలించునట్లు (మేరువు, శివధనుస్సు గనుక), ముష్టింగొని, చిల్వఁజేఁడు=ఆదిశేషుఁడు, ఉలుకన్=భయపడునట్లు (ఆది శేషుఁడు ఆవింటికి వల్లెత్రాడుగనుక), శింజినిఁ గూర్చి = ఆల్లెనాకొక్కెట్టి, తదభంగ విహారముల్ = ఆధనుర్భంగవిహారములను, సలుపన్, భర్గునిమూళి = ఈశ్వరునిశిరస్సు, ఉత్తుంగ...ధోరణి-ఉత్తుంగ = ఉన్నతమైన, వతంసరత్న=శిరోరత్నము (చంద్రుని) యొక్క, రుచిధోరణి=కాంతిపుంజము, సారెకున్ సంచలింపఁగన్ = బెళుకునట్లుగ, కడున్, భ్రమించెను. (ఆశ్చర్యముచేత ననుట.) శ్లేష:—భర్గునిమూళి = ఆకాశమును, ఆందలి వతంసరత్నము=సూర్యుఁడు. (రాముఁడు శివునిధనుస్సును విఱువఁగా సూర్య బింబముతోడ నాకాశమును వణఁకె ననిభావము.)

మ. హరికోదండవిఖండనప్రబలగర్వాఖర్వసంచారుఁడై
యరవిందాస్త్రీఁడు సల్పు నంబుజసపర్యంబోలి యత్యంత రా
గరసోద్భాసితభూసుతాలలితవీక్షాపాళి [1]పైఁ గ్రాలఁగా
సిరులన్ మించె రఘూద్వహుండు జయలక్ష్మీపూర్వసంశ్లేషుఁడై. 21

శా. ఆదిన్ బౌద్ధపరస్పరోచ్ఛ్రియపరీక్షారబ్ధ మీఫాలదృ
క్కోదండం బురశక్తిఁ ద్రుంచె హరి కాకుత్థ్సాన్వయుండై యితం
డే దైవం బని కల్పకప్రసవవృష్టిం బూజఁ గావించి రిం
ద్రాదుల్ భూమిసుతావివాహమహలీలారాము రాము న్వేసన్. 22

1. పై వ్రాలఁగా.

మ. క్షితిభృద్వర్గశిరోనిరర్గళగళత్కీలాలధారాపరి
ప్లుతిచే నాఅక మించు భార్గవభుజాభూరిప్రతాపాఖ్యచి
త్రతరాగ్నిక హరిచాపచారుశరసంధానంబుచే నార్చి యం
చితదివ్యాంబుదమూర్తి రాముఁ డడరించెఁ రాజవంశంబులఁ. 23

టీక. అంచితదివ్యాంబుదమూర్తి = దివ్యమేఘమూర్తియైన, (దివ్యమైన మేఘ స్వరూపముయొక్క అభిరామముగల దేకేంద్రుఁడైన) రాముఁడు, (కర్త.) క్షితి... ప్లుతిచేక-క్షితిభృద్వర్గ=రాజసమూహముయొక్క(పర్వతసమూహముయొక్క),శిర= శిరస్సులవలన (శిఖరములవలన), నిరర్గళముగా, గళత్ = స్రవించుచున్న, ప్రవ హించుచున్న) కీలాలధారా = రక్తధారలయొక్క (ఉదకధారలయొక్క), పరి ప్లుతిచేక =తడియుటచేత,ఆఅక=చల్లాఱక,మించెడు, భార్గవ...అగ్నిక-భార్గవ=పరశు రామునియొక్క(భృగువంశాధారుఁడైన చ్యవనునియొక్క), భుజాభూరి ప్రతాపాఖ్య= అధికమైన బాహుబల ప్రతాపమునిండి, చిత్రతరాగ్నిక=చిత్రమైనఅగ్నిని,(దావా గ్నిని), హరి...సంధానంబుచేక; హరిచాప=విష్ణుచాపమందు, (ఇంద్రధనుస్సునందు), చారు=ఒప్పునట్టి, శర=బాణముయొక్క, (ఉదకముయొక్క) సంధానంబుచేక = కూర్చుటచేతి, (వర్షముచేత ననుట) ఆర్చి, రాజవంశంబులక-రాజ = రాజులయొక్క, వంశ = వంశములనెడు వెదుళ్లను, అడరించెక = వృద్ధిబొందించెను.

సీ. వసుధ గాంచన[1]సౌధ విసరకైతవమున
నాంతరవసురాసు లప్పగించె
రత్నగర్భ యపారరత్నతోరణ[2]నిభం
బున గర్భమణులెల్ల మ్రోల నునిచె
గంధవతి పటీరకర్పూరధూప[3]రూ
పమున సుగంధసంపదలు నించె
విశ్వధాత్రి విలోకివిధినారీనర
చ్ఛలన దాసీదాససమితి సీనె

గీ. హరికి సిరి నిచ్చె జలతత్వమను నసూయ
రఘుపతికిఁ గూఁతు నిచ్చిన ప్రథమతత్వ
మేకలిమిఁ గూర్చు దని వేల్పు లెన్న నెనసె
నతివతో రాఘవుఁ డలంకృతాత్మపురము. 24

---

1. మంచ. 2. మిషం. 3. ధూమమున

టీక. భూదేవి వసుధ=బంగారును ధరించినది. (కావున నయోధ్యాపుర కాంచన సౌధములనియెడు నెపమునఁ దనలోని కనకపురాసులను అప్పగించెను.) రత్నగర్భ= రత్నములు గర్భమందు గలది; (కావున నప్పట్టణమందలి రత్నతోరణము లనియెడు నెపమునఁ దనగర్భములోనిమణుల నొసఁగునిచెను.) గంధవతి=వాసనగలది. (కావున నాపురమునందలి గంధకర్పూరాదివాసన లనియెడుమిషచేత సువాసనాతిశయముల నొసఁగెను.) విశ్వధాత్రి=ప్రపంచమునకుఁ దల్లి. (కావునఁ జూచుచుండెడు స్త్రీ పురుషులనియెడు నెపమున దాసదాసీసంఘముల నొసఁగెను. వసుధ, రత్నగర్భ, గంధవతి, విశ్వధాత్రి. ఇవి భూమికి హేత్వర్థగర్భ విశేషణములు. నిభశబ్దము వ్యాజ వాచకము. ('నిభోవ్యాజసదృక్షయోః'అని విశ్వనిఘంటువు. శ్రీమహావిష్ణువునకు జలతత్వము (సముద్రుఁడు) లక్ష్మినిచ్చె ననుచమత్కారముచేత రామునకు నయోధ్యయందలి సౌధాదిసంపదలతోఁ దనకూఁతుఁగగు సీత నిచ్చిన ప్రథమతత్వము (భూమి) యింక నేసంపద నొసఁగదు? అని దేవతలు ప్రశంసింపఁగా శ్రీరాముఁడు సీతతోడ నలంకరింపఁబడిన తనపట్టణమును (అయోధ్యను) పొందెను. (అలంకృతాత్మపురము - అలంకరింపఁబడిన, ఆత్మపురమును = స్వకీయదేహమును అని ధ్వని.)

తే. ఆత్మ జనకుఁ డాశాంతరసావలంబ
మునకు శాంతరసావలంబనకుఁ బనుచు
నెడల నేకగుణస్ఫూర్తి నెడల కుండె
రాముఁ డాకారవిక్రియారహితుఁ డెందు. 25

టీక. ఆత్మజనకుఁడు=తనతండ్రి యగు దశరథుఁడు, ఆశాంత...లంబమునకుఁ; ఆశా=దిక్కులె, అంత=కడలుగాఁగలుగు, రసా=భూమియొక్క, అవలంబము-కుఁ=ఆశ్రయమునకు(పట్టాభిషేకమునకు), శాంతరసావలంబనకుఁ-శాంతరస=శాంతరసము యొక్క, అవలంబనకుఁ=ఆశ్రయమునకు (మునివృత్తికి). పనుచు నెడల, ఏకగుణ స్ఫూర్తి=ఏకగుణప్రకాశమును, ఎడలక యుండెను. ఎంగును రాముఁడు, ఆకార విక్రియారహితుఁడు=తనూవికారము లేనివాఁడు, (ఆశాంతరసావలంబన మనుపదమున 'ఆ' యను వర్ణము లేకపోయిన, శాంతరసావలంబన మగును. కావున శాంతరసావలంబుఁ డగువానికి నేకగుణస్ఫూర్తి సహజమే యని కవిచమత్కృతి)

చ. గురుతరచుగ్గనైభవము గుబ్బల నుంచి యవక్రచక్రియై
ఖరిఁ గటిమ డలీగరిమఁ గైకొని యక్షయహేమరాశివి
స్ఫురణఁ దనుప్రకాశములఁ బూని విదేహతనూజపేర న
ప్పురమపవిత్రు వెన్కొనియెఁ బార్థివలక్ష్మి దృఢానురాగయై. 26

మ. దనుజధ్వంసికిఁ దోడునీడ యయి తత్కాంతారసంచారసా
ధనమై యూరటపట్టునై వెలయుచుఁ దచ్ఛత్రపాదూశుభా
సనభావోన్నతి దప్పకుండ నడపెఁ సౌమిత్రి నిద్రైత్రా
వినుతాత్యద్భుతశేషభావమహిమావిర్భావభవ్యాత్ముఁ డై. 27

టీక. నిర్నిద్రతా...భవ్యాత్ముఁడై - నిర్నిద్రతా = నిద్రారహితుఁడగుటచేత, వినుతమైన, ఆత్యద్భుతమైన శేషభావమహిమయొక్క, ఆవిర్భావ=ప్రకటనచేత, భవ్యమైన ఆత్మగలవాఁడై. (నిద్రవిడచి ఆత్యద్భుతమైన శేషభావమును ప్రకటించుచుఁ దాను మున్ను స్వామికి ఛత్రపాదుకాపీఠరూపమైయుండినరీతిని దప్పక నడచెననుట.) కాంతారసంచారసాధనమై=వాయువుయొక్క సారమయిన సంచారమే తనకు సాధనమై ('ఆర' శబ్దమునకు వాచస్పత్యమున ఆర=శీఘ్రతాదిగుణవతి అనియు, శబ్దకల్పద్రుమమున, ఆర=శీఘ్రగే అనియు నున్నది.) (ఇందలిధ్వని. భృత్యభావమహితాత్ముఁడైనవాఁడు జాగరూకుఁడై యేలినవానికి ఛాయానువర్తియై వెంటఁ దిరిగి యూరట పట్టై యుండుట సహజమే యని తోఁచుచున్నది.)

చ. అనఘమునిక్రియాసఫలతాచరణంబు తదంతరాయఖం
డనము నొనర్ప రాముఁడు వనస్థితి కేఁగినఁ దత్పరిచార మా
ఘనునకు బాల్యసిద్ధ మని కైకొనియెఁ మునివృత్తిఁ గైకయీ
తనయుఁడు వర్ణశూన్యగతి దా నవనిఁ వనిఁగాఁ దలంచుచుఁ. 28

టీక. వర్ణశూన్యగతిఁ - వర్ణ = బ్రాహ్మణాదిచతుర్వర్ణములయొక్క, శూన్యగతిఁ =లేకపోవుటచేత, అవనిఁ = భూమిని, వనిఁగాఁ = వనముఁగాను, తలంచుచుఁ, (మున్ని యడవిలో నుండును గనుక ప్రజలు లేనిభూమి వడవిగఁ దలఁచియనుట.) ఇందలిశబ్దచమత్కారము:—వర్ణశూన్యగతిఁ=అక్షరశూన్యమైన గతిచేత, అవనిఁ=అవనిశబ్దమును, వనిఁగాఁ=వనశబ్దముగా, కైకయీతనయుఁడు=భరతుఁడు, (మునివృత్తిని కైకొనియె నని యన్వయము. రాముఁడు పిన్ననాఁటనుండి మునిసత్క్రియలు విఘ్నములు గలుగకుండ నీడేర్చువాఁడు గావునఁ దానును మునియై యుండిన మేలని భరతుఁడు మునియయ్యె నని తాత్పర్యము. అవనిశబ్దమున నాది 'అ' వర్ణముపోయిన నది వని యయ్యె నని చమత్కృతి.)

ఉ. ఆవననుధ్యఖేలనము లాయనఘుద్విజరాడనంతసే
వావిభవంబు లాయచలవైరిభవాదిశరణ్యలీల లా

శ్రీవసుధోద్భవాదరవిశేషములు న్నుద మండఁ జేసె ర
క్షోవిమతుఁ దలంప నవి క్రొత్తలె యామహిమాంబురాశికిఁ. 29

టీక. ఆవనమధ్య = ఆయారణ్యమధ్యమంద , ఖేలనములు, ఆయనఘు...విభవం బు-ఆయనఘుస్వీజరాట్ =ఆపాపరహితులైనయగస్త్యాది మహామునులయొక్క, అనంత సేవావిభవంబులు=అధికమైన సేవావైభవములు; ఆఆచల...లీలలు-ఆఆచలవైరిభవ = కాకాసురుఁడు, ఆది = మొదలైనవారలకు, శరణ్యలీలలు, ఆశ్రీ...విశేషములు-శ్రీయుక్తమైన, వసుధోద్భవా=సీతయొక్క, ఆదరవిశేషములు; రక్షోవిమతుఁ = రాముని, ఆవిక్రొత్తలె=నూతనములే? (అనఁగా నూతనములు కావనుట. ఆ దెట్టు లన:) ఆవనమధ్య ఖేలనములు=ఆయుదకమధ్యమందలి క్రీడలు, ఆయనఘు...విభవంబులు, ఆ అనఘు=పాపరహితులైన, ద్విజరాట్ = గరుడునియొక్కయు, అనంత = శేషుని యొక్కయు, సేవావైభవములు, ఆయచల...లీలలు-ఆ, అచలవైరి=ఇంద్రుఁడు, భవ= ఈశ్వరుఁడు, ఆది=మొదలుగాఁగలవారియొక్క, శరణ్యలీలలు, ఆశ్రీ...విశేషములు-శ్రీ=లక్ష్మీదేవియొక్కయు, వసుధా=భూదేవియొక్కయు, ఉద్భవములైన ఆదరవిశేష ములు (ఉద్భవాదరవిశేషములు; ఉద్భవ = ఉన్నతప్రభవులైన వారియొక్కయు, ఆదరవిశేషములు,) ఆమహిమాంబురాశికిఁ = ఆమహిమాసముద్రుఁడైన రామునకుఁ దలంప నవి క్రొత్తవా? (అనఁగా: ప్రాచీనము లనుట.)

మ. విశదఖ్యాతి రఘూద్వహుండు విశిఖావిచ్ఛిన్నవహ్నిజ్వ
ర్దశదేవారిసహస్రఘోరశలభవ్రాతంబు [2]గూలఁ ఖర
త్రిశిరోదూషణకంఠనాళములు ఛేదించెఁ సగం బయ్యెఁ బో
దశకంఠోద్భటరాజ్యలక్ష్మి యని సుత్రామాదు లూహింపఁగఁ. 30

తా. దశకంఠునియొక్కయుద్భటరాజ్యలక్ష్మి సగ మాయెనని చెప్పఁగా ఖర(1) త్రిశిరో(3) దూషణ(1) కంఠనాళముల (1+3+1=5) ఛేదింపఁగా దశకంఠ ములయం బైదుకంఠములు పోయి యైదు నిల్చె నని చమత్కరింపఁబడినది!

చ. మెకములజాడ లేమియును మెచ్చక మించువిదేహకన్యచూ
డ్కికినరుదై మెఱుంగుఁ దులకించు నొకానొకమాయ[3]జింకఁగొం
కిక వెనుకొన్నదాశరథికౌశల ముత్కటకూటశంబరా
ధికపద[4]పదక్రమణధీరుఁడు గా కొరుఁ డెన్నఁ నేర్చునే? 31

---

1. విమతుల్ఖజింప. 2 దూలఁ చింక. 3. తాళపత్రప్రతుల యండ్లగడల నిట్లే యున్నది. 4. పరిక్రమణ.

టీక. మొకములజా-డ...నరుడై యనుటచే నాసీతాదేవిచూడ్కులు మృగముల నిరసించు సొబగుగల వని తోఁచుచున్నది. ఊత్కటమైన, కూటశంబర=మాయామృగ ముయొక్క, అధికమైన, పదవీ = మార్గమందలి, పదక్రమణ = పాదవిక్షేపముచేత (తిరుగుటచేత నని.) ధీరుఁడు=ధైర్యవంతుఁ డైనవిభుఁడు (అనఁగాఁ గపటంపు మెఱుఁకు వేసమును ధరించిన యీశ్వరుఁడు;మాయామృగము మెంటనంటిన రాముని నేర్పు మాయా మృగము మెంటనంటిన యీశ్వరుఁడే యొన్ని నేర్చునుగాని యితరులఁచేఁ గాదేర దనుట.)

మ. వరసతీకీర్తినటీక మహానటముఖవ్యాఖ్యాతచారిత్రుఁ డౌ
భరతజ్యేష్ఠుఁడు చిత్రవైఖరి నటింపం జేసె సుగ్రీవరా
గరసోత్కర్షనితాంతగీతగతి యోగ్యప్రౌఢి దీపింప దు
ష్కరభావాస్పదతాళభేదరచనోచ్చాయంబు సంధించుచుక్. 32

టీక. సతీకీర్తినటీక = కీర్తిపుత్రను, మహా...చారిత్రుఁడు-మహానట=శివుఁ డనునట్టువకానియొక్క,ముఖముచేత వ్యాఖ్యాతమైన, చారిత్రుఁడు=చర్యగలవాఁడు, ఔ, భరతజ్యేష్ఠుఁడు=రామఁ డనెడు భరతాస్త్రజ్ఞశ్రేష్ఠుఁడు, సుగ్రీవ...ప్రౌఢి-సుగ్రీవ=సుగ్రీవుఁ డనెడు మంచికంఠము గలవానియొక్క, రాగరసోత్కర్ష =అనురాగ రసాధిక్య మనెడు నాటాదిరాగములయొక్క రసాతిశయముచేత, నితాంతమైన, గీతగతి=సోత్రగతి యనెడు గానమార్గముయొక్క, యోగ్యప్రౌఢి, దుష్కర...చ్చాయంబు-దుష్కరభావాస్పదమైన, తాళ = సప్తతాళవృక్షములయొక్క, భేద= భేదనమనెడు దుష్కరభావాస్పదములైన, తాళభేదములయొక్క రచనోచ్చాయం బును సంధించుమ నటింపఁజేసె నని కీర్తినటి కస్వయము. (కీర్తిఁ బ్రకటించె ననుట.)

మ. క్షితికన్యాహృదయేశుఁ డేసె జయలక్ష్మీపూజనాంభోజగుం
భితమాల్యాయితపంక్తికంధరముఖాభిప్రోతవాలప్రక
ల్పితవిస్తీర్ణరణార్ణవాలి భువనాభీలప్రతాపోపరం
జితదేవాలి కపాలిపాదయుగరాజీవాలి వాలిం బడక్. 33

టీక. జయలక్ష్మీ...వాళి-జయలక్ష్మీ=జయలక్ష్మియొక్క, పూజనా=పూజకొఱకు, అంభోజగుంభితమాల్యాయిత = కమలమాలాయితమైన, పంక్తికంధరునియొక్క, ముఖాభిప్రోత=ముఖములచేతఁ గూర్పఁబడిన, వాలప్రకల్పితమైన, విస్తీర్ణరణార్ణవము యొక్క, ఆళి=సేతువుగలవాఁడు. "ఆళిః పఙ్క్తౌ చ సంఖ్యాయాం సేతౌ చ పరికీర్తితా" అనివిశ్వము.

శా. ఆకాకుత్థ్సుఁడు ధర్మకోశలపరుండై వాలికిన్మున్నుగా
నాకీశాంచితరాజ్యసంఘటనధన్యత్వంబుఁ బొలించి తా

నాకీశాంచితరాజ్యసంఘటనధన్యత్వంబుఁ బాలించె నా
ళీకాప్తప్రియసూతికిఁ బ్రబలకౌలీనంబు లీనంబుగఁ. 34

టీక. అకాకుత్థ్సుఁడు=రాముఁడు, ధర్మకోశలపరుండై-ధర్మకోశల=వింటియందలి నేర్పునందు, ధనుఃకౌశలము నెడ న్యాయకౌశలమునందు, పరుఁడై=తత్పరుఁడై, తాను, వాలికిఁ=వాలియనువానికి, మున్నుగా=మొదట, నాకీశాం...ధన్యత్వంబు-నాకీశ=ఇంద్రునియొక్క(కి), అంచితమైనరాజ్యముయొక్క, సంఘటనముచేత, ధన్యత్వంబు, పాలించి, నాళీకాప్తప్రియసూతికిఁ = సుగ్రీవునకు, ప్రబలకౌలీనంబు = ప్రబలమైన లోకాపవాదము ('స్యాత్కౌలీనం లోకవాదే' అని యమ.)లీనంబుగఁ=లీనమునట్లుగా, ఆ కీశాంచిత...ధన్యత్వంబుఁ-కీశాంచితరాజ్య = వానరరాజ్యముయొక్క, సంఘటనముచేత ధన్యత్వమును, పాలించెను. విరోధాలంకారము.

రాముఁడు ధర్మతత్పరుఁడై తనకపవాదము రాకుండ నన్నదమ్ములకిద్దఱికి నాకీశరాజ్యమును సమముగా నిచ్చె ననుట. నాకీశరాజ్యము సుగ్రీవునకును నిచ్చె ననుటచే విరోధాలంకారము. తాను ఆకీశాంచితరాజ్యసంఘటనచేత ధన్యత్వమును పాలించె ననుటచే విరోధపరిహారము.

సీ. దళముఁ దప్పింతుమే కులధరాధరకోటి
రహిఁ బయల్పఱతుమే గహనరాజి
నాక్రమింతుమె దినేశాంకప్రదేశంబుఁ
దఱలింతుమే జ్వాలతారకములఁ
దివిరి శాసింతుమే భువనజంతుశ్రేణి
ధూళిఁబుత్తుమె వియత్పాళి నెల్ల
సంతరింపుదుమె కాలాంతకప్రియవృత్తిఁ
గప్పికొందుమె దిశ ల్గలయఁ గూర్చి
గీ. కడలి యన నెంత దశకంఠకటక మెంత
యనుచు హరివీరు లాత్మయహరిదధీశ్వ
రాంశకఖ్యాతి నలఘువాక్యములఁ దెల్ప
రాముఁ డంభోధిభయదసంరంభుఁ డయ్యె. 35

టీ. సుగమమే. ఇచట వానరులు తమదిక్పాలకాంశలు తెలియునట్లు వీరాలాపంబుల నాడిరి.

---

1. లీలతి...డంభోధిమథన సంరంభంబు.

మ. ఖరదోర్దండలచండశౌర్యశిఖి నాఖండల్యఖండప్రతా
పరవిక్రమ్రింగి గణింప కుప్పకడలిక్ బ్రాశించే గాకుత్థ్సుదో
శ్శరరాజం బిక నెంత గ్రోలునో పిపాసాస్ఫూర్తి 1పెంపై మహా
శరవాహిన్యధినాథకోటి నని యెంచెక్ సాగి రింద్రాదికుల్. 36

టీక. కాకుత్థ్సుదోశ్శరరాజము=రామబాణము, ఖరాసురునియొక్క దోర్దండల చండశౌర్యశిఖిక్ = బాహుప్రతాపాగ్నిని, అఖండ...రవిక్ - అఖండలి = వాలియొక్క, అఖండ=అతిశయమైన, ప్రతాపరవిని, మ్రింగి, గణింపక=లెక్కసేయక, అవణసముద్రమును, ప్రాశించెక్ = పానముచేసెను. మహాశరవాహిన్యధినాథకోటి = రాక్షససేనానాయకకోటు లనెడు, మహాశర = అధికబలముగల, వాహిన్యధినాథ కోటిక్ = సముద్రకోటిని.

శా. త్రావెక్ సింధువరైకదేశవిషమాత్రం బుర్వి రామాంకవ
ర్ణావాసం బగుపావకాంబకముఖం బాశ్చర్యమే యంచుఁ దా
దావెక్ సింధుసమస్తఘోరవిషపూరం బెల్ల రామాంకవ
ర్ణావాసం బగుపావకాంబకముఖం బాదిత్యు లాహా! యనక్. 37

టీక. సింధు...మాత్రంబు - సింధువర = సముద్రములయొక్క, ఏకదేశవిష మాత్రంబు, (కొలకూటవిషము ననుట,) రామాంకవర్ణావాసంబు—రామాంక=రామనామమునయొక్క, వర్ణ=అక్షరములకు, ఆవాసమైన, పావకాంబక = చిచ్చుకన్నుగల శివునియొక్క, ముఖము=ఆననము, ఆశ్చర్యమో యని, సింధు...పూరంబెల్ల - సింధు=సముద్రునియొక్క, సమస్తఘోరవిషపూరంబెల్ల=ఉదకప్రవాహమునంతయును, (విషమునని యుయు;) రామాంకవర్ణావాసంబగు=రామనామాక్షరనివాసమైన, పావ...ముఖంబు-పావకాంబక=ఆగ్నేయాస్త్రమునుయొక్క, ముఖము=అగ్రము, త్రావెనని చున్వయము.

మ. వనధిక్షోభవిభూతి నంతరచరవ్రాతంబు పైఁ బేలెనో
తనకన్యామణియున్కఁ దెల్ప నలగోత్రాదేవి చేసాఁచెనో
దనుజధ్వంసనలీలఁ బూనుహరికిక్ దల్పాహి తోడయ్యెనో
యనఁ గాకుత్థ్సుఁడు గ్జెలి జన్యజయచర్యాహేతువుక్ సేతువుక్. 38

మ. కలనం 2బ్రోద్భటపక్తికంత3ముఖరేఖల్ పుట్టఁ బుట్టక్ శరా
కలనక్ 4దున్ముచు రాఘవుండు రణరంగక్రీడఁ గావించె నీ
ఖలు నొక్కమ్మునఁ గూల్పలేఁడె! బహుతత్కర్మోపభోగాప్తికిక్
బలుజన్మంబులఁగూల్చెఁగాక యనుచుక్ బ్రహ్మేము లూహింపఁగాక.

---

1. పైపై. 2. బ్రోద్ధత. 3. శిరముల్ఖండింప. 4. మించుచు.

మ. హరికిఁ స్వాస్థ్యము గల్గె వహ్నికిని బ్రాజ్యస్ఫూర్తి[1]యొప్పెన్ని శా
కరమార్తాండుల కాత్మమండలసమగ్రప్రోఢి సంధిల్లఁ దె
మ్మెర కామోదమునఁ బూనఁ గల్గెఁ ద్రిజగన్మిత్రుండు కాకుత్స్థుఁడు
గ్రహణక్షోణి సబంధువర్గముగ లంకానాథునిఁ గూల్చినన్. 40

టీక. హరికిఁ = ఇంద్రునికి, స్వాస్థ్యము = నిలుకడ, స్వర్గమందుండుటయును, అగ్నికి, ప్రాజ్యస్ఫూర్తి=ప్రచురస్ఫూర్తి ప్రకృష్టమైన, ఆజ్యస్ఫూర్తియును, నికాకర దివాకరులకు, ఆత్మమండల=నిజబింబములయొక్క, నిజరాష్ట్రీములయొక్కయు; తెమ్మెరకు, ఆమోదము=సంతోషము, పరిమళము ('ఆమోదో గంధహర్షయోః'అనివిశ్వము.)

చ. వెలయ విశుద్ధమార్గశుచివృత్తికి నీసతి పావనాంగకం
బులు భజియించెనో నిఖిలపోషణశీతల నీతలోదరి
న్వలగొని యాశ్రయాశత సనన్నుతి కెక్కెనో వహ్ని యంచు వే
ల్పులు వొగడఁగ ఖరారి శిఖిపూత నిలాసుతఁ గాంచెఁ గ్రమ్మఱన్.

చ. పరమదయ న్విభీషణునిఁ బట్టముఁ [2]గట్టి ఖరారి చంద్రభా
స్కరరఘురామసత్కథలు గల్గినయంతకు నేలు డైత్యరా
ట్పుర మనేఁ దద్రఘుప్రవర[3]పుణ్యచరిత్ర సహోక్తికల్పను
స్థిరత ఘటిల్లె మాకని శశిగ్రహనాథులు మిన్నుముట్టఁగన్. 42

ఉ. దీపితధర్మగౌరవపతిస్థిరయోజన నిష్కళంకలం
కాపురలక్ష్మి హర్షమునఁ గానుక యిచ్చిన దివ్యపుష్పకం
బాపరమాత్మఁ డెక్కి నిఖిలాప్తులతోఁ నబలాకరాజనం
ప్రాపితరాజరాజపదమధ్య కయోధ్యకు వచ్చెఁ జెచ్చెరన్. 43

శా. శ్రీమన్మంత్రకళాగరిష్ఠులు మునిశ్రేష్ఠుల్ గుణాభిరాము నా
రాము నభట్టము గట్టి రుర్వీపయిఁ దద్రమ్యోత్తమాంగాగ్రసీ
మామానోన్నతిఁ బర్వి విష్ణుపదజాంభఃపూర మంభోదప
థ్యామధ్యస్థిత దేవవర్గ మనుబింబాప్తిఁ విగాహింపఁగాఁ. 44

సీ. వర రత్నకవితభూవలయ మొప్పించు వై
ఖరి మణిచ్ఛత్రంబు భరతుఁ డూనఁ
దమముఖాంశుగతాగతమరాళయుగళంబు
చొప్పునఁ గవలువీఁచోపు లొలయ

---

1. రాచ్చెఁ; యబ్బెఁ. 2. నట్టె. 3. పుణ్యుఁడు ఎల్కొను దివ్యకల్ప.

విలసితాత్మనిధానములు మాటికొనురీతి
ననిలసూనుఁడు కేల నంఘ్రి[1]లొత్త
వలచక్రి రాలచ్చి వగ వామభాగపు
తాబింబ మితరాంగదమునఁ దోఁప
సుతరువునీడఁ బుష్పకాంతరవితర్దిఁ
గనకపీఠాధిరూఢుఁ డై మనుతు నేన
జగము లని తెల్పుకరణి విజ్ఞానము ద్ర
నడరుగుణధాము రఘురాము నభినుతింతు. 45

షష్ట్యంతములు.

క. ఏతాదృశ బహుమహిమ, ఖ్యాతాసమనమరవిధికిఁ గరుణాంబుధికిఁ
శీతాగమజాతాసమ,ధీతాగమసదృశనిరవధియశోనిధికిఁ. 46

టీక. శీతాగమజాత=పార్వతిచేత, సమధీత = అధ్యయనముచేయఁబడిన, ఆగమ సదృశమై, నిరవధి = అమితమైన, యశః = కీర్తికి, నిధి యైనవానికి.

క. లోకఖరాలోకఖరా, లోకకరాళాహవావిలోలాకృతికిఁ
కాకాయిత పాకాహిత, పాకాహిత హరణభరణ భావోన్నతికిఁ.

టీక. లోక...ఆకృతికిఁ- లోక = లోకములకు, ఖర=తీక్ష్ణమైన,ఆలోక=తేజ ముగల, ఖర=ఖరాసురునియొక్క, ఆలోక=చూపులకు, కరాళ=భయదమైన,ఆహవ= యుద్ధమునందు, అవిలోల = చలింపని, ఆకృతికిఁ = ఆకారముగలవానికి; కాకా... ఉన్నతికిఁ- కాకాయిత = కాకమువలె నాచరించుచున్న, పాకాహిత = ఇంద్రుని యొక్క, పాక = కుమారునియందు, (కాకాసురునియందనుట) ('పోతః పాకో2 ర్భకోడింభః' అనియము.) ఆహిత = ఉపఁబడిన హరణభరణముల యందలి భావము యొక్క ఉన్నతిగలవానికి (హరణభరణశక్తిగలవాని కనుట).

క. శిక్షితకబంధునకు దుర్లక్షశరక్షుభితసాగరకబంధునకుఁ
దక్షసుతాధ్యక్షనుతా, త్ర్యక్షరతాక్షపితవినమదకబంధునకుఁ. 48

టీక. శిక్షితకబంధునకుఁ=కబంధుఁ డనురాక్షసుని శిక్షించినవానికి,దుర్లక్ష...న కబంధునకుఁ-దుర్లక్ష= చూడశక్యముగాని, శర మనుచేత,క్షుభిత=క్షోభింపఁజేయఁబడిన, సాగరకబంధునకుఁ = సముద్రోదకము గలవానికి,దక్ష...కబంధునకుఁ;దక్షసుతా

---

1. అలము.

ధ్యక్ష = శివునిచేత నుతమైన, అతర్క్యక్షరతా = ద్వ్యక్షరత్వముచేత, (రామనామము గలుగుటచేతననుట.) క్షపిత =ఆణపఁబడిన,వినమత్ = వినమ్రులయొక్క,అక=పాపముల యొక్క, బంధనకృత్ = బంధములు గలవానికి.

క. గోత్రాజన విత్రాసన, సత్రాశనవైరి వీరసంహరణునకున్
ధాత్రీవరపుత్రికర, మైత్రికరచరణునకు క్షమాభరణునకున్. 49

టీక. గోత్రా...సంహరణునకున్-గోత్రా=భూమియందలి, జన=జనులను,విత్రాసన=భయపెట్టుచున్న, సత్రాశనవైరివీర=రాక్షసవీరులయొక్క, సంహరణునకున్ = సంహారముగలవానికి; ధాత్రీ...చరణునకున్ - ధాత్రీవరపుత్రీ =సీతాజీవియొక్క, కర=హస్తములతోడ, మైత్రీకర=స్నేహము సేయుచున్న, చరణునకున్ = చరణములు గలవానికి.

క. హుంకారికుంభకర్ణా, హంకారిమనోభయంకరాంకునకు సురా
తంకాకరలంకావర, శంకాకరవాలిజిద్భుజవిటంకునకున్. 50

టీక. హుంకారి...అంకునకున్, హుంకారి=హుంకారముచేయుచున్న, కుంభకర్ణునియొక్క,అహంకారముతోఁగూడిన, మనస్సునకు,భయంకరమైన, అంకునకున్= యుద్ధముగలవానికి;('అంకో నాటకచిహ్నదేసంఖ్యాయాం యుధి భూషణే'అని నానా). సురా...విటంకునకున్ - సురలయొక్క, ఆతంక = తాపములకు, ('రుక్తాపశంకా స్వాతంక'అని యమ.) ఆకరమైన, అంకావర = రావణునికి, శంకాకరుఁడైన, వాలిని, జిత్ =జయించిన, భుజవిటంకునకున్=భుజప్రదేశము గలవానికి.

క. చిద్రాజిత ముద్రాయుత, భద్రాయతవక్షునకు నభంగరణకళా
విద్రావణ విద్రావణ, రౌద్రారుణవీక్షునకును రణదక్షునకున్. 51

టీక. చిద్రాజిత... నక్షునకున్- చిత్ = జ్ఞానముయొక్క, రాజితమైన,ముద్ర తోడ-యుత = కూడినదియు,భద్రాయతము నైనవక్షము గలవానికి; అభంగ...వీక్షున కున్- అభంగరణకళను, విత్ = తెలిసిన, రావణాసురునియొక్క, విద్రావణ =పాఱఁ దోలుటయందు, రౌద్రమై, అరుణమైన, వీక్షునకున్ =దృష్టిగలవానికి.

క. శ్యామలతాకోమలతా, ధామలతాంతాస్త్ర శతశతస్ఫురితతనూ
ధామున కభిరామున కవి, రామగుణారామునకునురఘురామునకున్.

టీక. శ్యామ...ధామునకున్-శ్యామలతా=శ్యామలత్వమునకును, కోమలతా= సుకుమార్యమునకును, ధామ=స్థానమైన, లతాంతాస్త్ర=కోటిమన్మథులలితిని, స్ఫురితమైన, తనుధామునకున్ = శరీరకాంతిగలవానికి,

కృతికర్తృవిషయము.

సీ. వనధిలంఘనకృపావర్ధితోభయకవి
తాకళారత్నరత్నాకరుండ
సకలకర్ణాటరాజ్యౌధురంధరరామ
విభుదత్తశుభచిహ్నవిభవయుతుఁడ,
వసుచరిత్రాదికావ్యప్రీతబహునృప
ప్రాపితానేకరత్నప్లవుండ
శాశ్వతశ్రీవేంకటేశ్వరానుగ్రహ
నిరుపాధికైశ్వర్యనిత్యయశుఁడ

గీ. శ్రీకరమహాప్రబంధాంకసింగరాజ
తిమ్మరాజప్రియతనూజ ధీరసూర
పాత్మజుఁడ రామనృపభూషణాఖ్యసుకవి
నంకిత మొనర్తు నీకావ్య మనఘభక్తి. 53

వ. ఇవ్విధంబున నభీష్టవరప్రదాననిస్తంద్రుం డగుశ్రీరామచంద్రున కంకి
తంబుగాఁ జేయం బూనినహరిశ్చంద్రనలోపాఖ్యానం బనుమహాప్ర
బంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన. 54

---

1 యత్నరత్నాప్లవుండ.

హరిశ్చంద్రనలోపాఖ్యానము

ప్రథమాశ్వాసము

కథాప్రారంభము

ఉ. పాండుసుతాగ్రజుండు పరిపాండురకీర్తి యఖండశార్ఙ్గకో
దండదయానువర్తి యులదైవ్రతవనంబున నుండి యప్రమే
యుండు మృకండుమూనితనయుం డరుదేరఁగ నమ్మహర్షిమా
ర్తాండునిఁ బూజ సేసి కరతామరసంబులు మోడ్చి యిట్లనున్. 1

ఉ. ఎన్నఁడు మాకుఁ గ్రమ్మఱి సమీహితరాజ్యసుఖంబుగల్గు మా
యున్నతెఱంగున న్నృపకులోద్భవు లెవ్వరు మున్ను గానలఁ
ఖిన్నత నుండి వెండియు నకిల్బిషసౌఖ్యముఁగాంచి రోగుణా
భ్యున్నత దెల్పవే యనఁ దపోధనచంద్రుఁడు వల్కెఁ సత్కృపన్. 2

శా. కౌంతేయాగ్రజ! యింతచింత మదిలోఁ గావింపఁగా నేల మీ
సంతాపంబు లడంచు నాహరి హరిశ్చంద్రుండు మున్నింతకున్
వంత న్గుందఁడె వైరసేనియు విపద్వారాశిలోఁ గ్రుంకఁడే
సంతుష్టాత్ములు గారె వారు పిదప న్సంప్రాప్తసామ్రాజ్యులై. 3

క. అన విని యాయిరువురకథ
లును దెలుపుము నాకు నఖిలలోకజ్ఞ! యనన్
మునిరాజు భానుసమధా
మునిరాజుం జూచి మోదము మది నొందఁగలన్. 4

ఉ. వారిచరిత్రము ల్భువనవర్ణ్యము లైనవి వేఱె పేరొకా-న
న్నారె పపార్చనాసమయపంగతి తప్పెడుఁ గాన నిప్పు డో
భూరివివేక! యానృపులపుణ్యకథ ల్పదశ కి నొండుగాఁ
గూరిచి తెల్పెద న్దెలిసికో మ్మని నేర్పు దలిర్ప ని ట్లనున్. 5

పురవర్ణనము.

తే. అలరు మణివప్ర విజిత హేమా ద్రినిషధ
నగరమవతంసమఖిలభూనగరములకు
లలితజయ[1]సంపదలఁ బొల్చునిలు పయోధ్య
లఘుగభీరాంబుపరిఖాకలాప మగుచు. 6

టీక. హరిశ్చంద్రోపాఖ్యానమునకు. మణి ... రము - మణీమయమైన, వప్ర = కోటచేత, విజిత = జయింపబడిన, హేమాద్రి నిషధనగరములయొక్క, రము = లక్ష్మి గలది; అఖిలభూనగరములకు, వతంసము = శిరోభూషణము. (శ్రేష్ఠమైనదనుట.) లలిత జయసంపదలచేతఁ బొల్చు, నిలుపు = నిలుకడ; (జయసంపదలకు మనికిపట్టునుట) లఘు మైన గభీరాంబువులుగల, పరిఖా = అగడ్తయే, కలాపము = భూషణముగాఁ గలది, అగుచు, అయోధ్య యలరు నని యన్వయము. ఇందు స్త్రీలింగమైన యయోధ్యాశబ్దము నకుఁ బుంలింగవిశేషణమువలె లఘుగభీరాంబుపరిఖాకలాప మన్నందుకు లక్షణము.

'గీ. చెలువపేరుగానిస్త్రీలింగములకు, విశేషణములుగా రచించుపదము
లొక్కరూప యుక్తి నుభయలింగతఁ జెల్లు, నుల్కయున్నయుల్క యున్న మనఁగ.'
(కవిచింతామణి.)

నలోపాఖ్యానమునకు. మణివప్రవిజిత మైన హేమాద్రి గలది; అఖిలభూనగర ములకు, అవతంసము; లలితజయసంపదలఁ బొల్చు, ఇలు = ఇల్లు, పయో...కలాపము- పయోధి = సముద్రమువలె, అలఘులై, గభీరములైనయంబువులుగల, పరిఖ, భూషణ ముగాఁ గలది; అగుచు నిషధనగరము, అలరును. ఇందు "ఇలు" అనుప్రథమాంత శబ్దముమీఁది పకారము వకారము గాక నిలిచినందుకు లక్షణము—

గీ. సంధి గూర్పంగఁ బ్రథమాంతశబ్దవితతి, పైఁ గచటతపలకు వికల్పంబు సెల్లుఁ
గాకసంబోధనావ్యయకర్మధారయంబుల నచేతనంబుల నబ్జనాభ!. (కవిసంజీవని).

ప్రయోగము:— "వారణనగరిపురమతల్లినాఁ దనర్చి" (రాఘవపాండవీయము.)

సీ. ప్రాతమాటలె కాని బహువాగ్వ్యవహృతి లేని
యజుఁ గెల్తు రచ్చటి యవనిసురులు
వరధర్మ మెడలి జీవముఁ గాచుకొన్న భా
ర్గవుమెచ్చ రచ్చటి రాజమణులు
నవతఁ బూనిన నిధానముల కుబ్బుకుబేరుఁ
బాటింప రచటి కిరాటవర్య్య

---

1. సంపదలు నిల్చు.

లొక్క- యే ర్వఅపే దా నొకహాలికుఁడె యంచు
ముసలి నెంచరు శూద్రముఖ్యు లచట
గీ. గజము లచ్చట వెలిజాతికరటిఁ గినియు
వాజు లచ్చట నుచ్చైశ్శ్రవము నదల్చుఁ.
దెగడు నచ్చటినగకోటి త్రిదశతరుల
నచటి1రుచిరాంగు లడరింతు రచిరరుచుల. 7

టీక. రెంటికినిసమము. ప్రాఁతమాటలె=వేదములే కొని, బహువాగ్వ్యవహృతి=బహువాణీవిహారము, లేని, అజుని, మెచ్చరు (అనఁగా నజుఁడు మును పలవాటువడిన మాటలెకొని పలుమాట లాడనేరఁ డనియు), వరధర్మ మెడలి=విల్లువిడిచి, జీవనమును గాచుకొనిరాను. (అనఁగా ధర్మముఁ దప్పి ప్రాణముఁగాపాడుకొనె ననియు;)నవశఁ బూనిన=నవసంఖ్యాకత్వమునుంబూనిన, నిధానములు(అనఁగాఁ గృశించనినిధుల కుబ్బ వాఁడనియు); ఒక్క- యేఱు=ఒకనదిని, పఱపెక=ప్రవహింపఁ జేసెను. (అనఁగా నొక్క-మడకఁ బఱపెను. తా నొకహాలికుఁడా? యనియు, నజాదులయందు నైచ్యము తోఁచుచున్నది. వెలిజాతికరటి యనఁగా నీచజాతి గజ మనియు; ఉచ్చైశ్శ్రవ మనఁగా బొడవైనచెవులు గల దనియు; త్రిదశతరు అనఁగా మూఁడుపది పరిమాణముగాఁ గల వృక్షము లనియు; అచిరరుచు లనఁగా జిరకొంతి లేని వనియు, నైరావతాదులయందు నైచ్యము. త్రిదశతరు అనునపుడు వ్యంగ్యార్థమున "సంఖ్యయా2-వ్యయాసన్నాదూరాధిఽసంఖ్యాఃసంఖ్యేయే" అను శబ్దమాత్రమువలన సమాసము.)

ఉ. ఆపురిమించుటోవరుల నాడుమొలంతలగాన మాధురిం
బ్రాపితజీవ లయ్యును దదగ్రమణిప్రతిమల్ నిమేషము
ద్రాపలితాది2వైకృతముఁ దాల్పవు ప్రాంతపరిభ్రమక్రియా
మాపతిబింబనిర్గళ దమందసుధాగసధారఁ దోఁగుటన్. 8

మ. పురివజ్రోపరివప్రశృంగవివరంబు ల్దూఱి యత్నంబుతో
నరుణాంశుం డిరుసంజల న్నియతయాతాయాతముల్ సల్పుచోఁ
బరిఘ్నాధికజర్జరుం డయికదా భావింపఁ డవ్వేళల
ద్దొరయన్ మోహితదుర్నిరీక్ష్య3రుచి సందోహంబు దేహంబునన్.

చ. అలఘుతదీయఖేయముల నాడెడు నన్నులగుబ్బచన్నులన్
గులికినయేణనాభి నవకుంకుమసంకుమదాంకపంక సం

---

1. రుచిరాంగులు హానింతు, 2. వైకృతులు...పాంత, 3. బుతి.

కలితవిలేపము ల్గరఁగి గమ్మని కమ్మనితావు లీనఁ ద
జ్జలములఁ దేలి భోగు లనఁ జాలిరి చెల్వపుఁజిల్వపెందొరల్. 10

ఉ. ఆటవెలందు లందు మణిహార్మ్యతటంబుల పై నటింపఁగా
హాటకరత్ననూత్నవలయంబులు బొటి యధోగతాభ్రసం
ఘాటముఁ జేర్చుఁ దత్పదయుగంబున వ్రాలి విలాసలాస్యముల్
సూటి గ్రహింపఁ బూని మఱి సోఁకముఁ గ్రమ్మఱఁ బింఛులోయనన్.

మ. శరదభ్రాతము సౌధఖేలదబలాజాలాలి నీలాలకా
ధరితం బై సితఁ గుంది తత్పదవిఁ జెందం గోరి కాలాగరూ
తరధూపాకృతిఁ జేరి బెట్టిదపుఁగాకఁ దేటి తత్కుంతలా
దరణీయస్థితి మీఱి విష్ణుపదముఁ దాఁటుఁ[1]వృథామోదతన్. 12

క. వెలయుఁ బురిందపనాతప,విలయం బొనరించి సాలవేలాద్రిబహి
ర్వలయంబునని[2]లయంబై, కలయంబర్వినతమంబుగతిఁ బూఁదోఁటల్.

వ. ఆపురంబున కధీశ్వరుండు. 14

(పైపద్యంబులకు రెండర్థములు సమాసము.)

తే. భువనసంత్రాణకీర్తితో బుధగణేయ
సత్కళారాజితో హరిశ్చంద్ర యనుచు
దేవతావర్గములు వినుతింప నలస
మాఖ్యఁ దగు సార్వభౌమైకముఖ్యుఁ డలరు. 15

టీక. హరి. భువనసంత్రాణకీర్తతఃభువనసంరక్షణకీర్తివలన,బుధగణేయ,సత్కళారాజితఃకళారాజీవలన, హరిః, చంద్రః, అనుచు దేవతావర్గములు నుతింపఁగా, అలసమాఖ్యఁ=అహరిశ్చంద్రుఁడను పేరుచేత, తగు=తగిన,సార్వభౌమైకముఖ్యుఁడు, అలరుఁ=ఒప్పును, (ఈహరిశ్చంద్రనామము దేవత లీతనిని గీర్వాణభాషచే నుతిసేయుటచేఁ గలిగిన దని కవి ప్రౌఢోక్తిచేఁ గల్పించెను. కీర్తితః, రాజితః, అనుసీశబ్దములు తసిల్ ప్రత్యయాంతనామములు. "పంచమ్యాస్తసిల్" అనివ్యాక. భువన...కీర్తితః,బుధ... రాజితః అను సీరెండువాక్యములతో హరిః, చంద్రః, అను సీరెండుశబ్దములకుఁ గ్రమాన్వయము హరిశ్చంద్రయనునపుడు విసర్గలు లోపించినందుకుఁ బ్రయోగము—

క. "ఇంప వవి నమ్మవే! ప్రథ,మాం పిబతే షహ్న యనెడి మా టవుఁగాదే."

(ఆముక్తమాల్యద.)

---

1. దృథా 2. నలయంబై.

నల. ఇందును నలుని దేవతలు సంస్కృతభాషచే నుతించినట్లు చెప్పుచున్నాఁడు. భువనసంత్రాణముచేత, కీర్తితః=కీర్తింపఁబడిన, హరిః=విష్ణువు, సత్కళచేత, రాజితః=విరాజితుఁడైన, చంద్రః = చంద్రుఁడు, అనుచు దేవతావర్గములు నుతింప, నలసమాఖ్యఁ=నలుఁడను పేరుతో, తగునట్టి, సార్వభౌమైకముఖ్యుఁడు,అలరుఁ, నలచరిత్ర పరముగ నే మతీయు నన్వయభేదముచేత స్ఫురించునర్థము:—సంత్రాణ, కీర్తితో = కీర్తితోడను, కళా, రాజితో = పంక్తితోడను, హరిః చంద్రః అనుచు వినుతింప, నలసమాఖ్యుఁదను సార్వభౌమైకముఖ్యుఁడు దనరు ననియన్వయము. "హరిః,చంద్రః" అని హరిత్వ చంద్రత్వములు నలునియం దారోపించి దేవతలు నుతిసేయుఁగా నలుఁడు రత్నకీర్తితోను, కళతోను, హరివలెను చంద్రునివలెను ప్రకాశించె ననుట.)

సీ. అతఁడు విశ్రుతబలుండై చక్రవర్తుల
యందాదివినుతుఁడై యతనులక్ష్మి
నలరి యాత్మత్రిశక్తుల సమయవినిద్ర
శాత్రవోత్కరము త్రిశంకునంద
నవతంస మగుచు దిగ్వ్యవతిసంతతికిని
జయశోభరమలీనసాంద్రగంధ
సారసదుచి గాఁగ సవరించుతనరస
జ్ఞామృతపాకవిద్యానిరూఢి

గీ. కంగగుణజాతపరిణాహ మనువుపటిచి
యరిదికల నైనను దన కల్లాడనిబలు
వీఁక ధార్మికతిలకుఁ డై వెలయఁ జేసె
ధర సుధామధురాత్ముఁ డౌధన్యకులము. 16

టీక. హరి, అతఁడు=ఆహరిశ్చంద్రుఁడు, చక్రవర్తులయందు, ఆదినుతుఁడై=మొదలనుతింపఁబడువాఁడై, అతనులక్ష్మిన్=ఆధికసంపదలచేత, (అతనులక్ష్మిని, అను ద్వితీయా విభక్తికపదంబునకుఁ దృతీయావిభక్త్యర్థము చెప్పుటకు లక్షణము:—క. వినుతద్వితీయసప్తమికిని, మూఁడవదగు విభక్తికిని నెడగానౌ.) ఆత్మత్రిశక్తుల=తనప్రభుమంత్రోత్సాహశక్తులను,వినిద్రశాత్రవోత్కరము, సమయ=సమసిపోవఁగా, త్రిశంకునందనవతంసమగుచు, దిగ్వ్యవతిసంతతికిని, నిజమైనయశోభరము, ఆలీన=స్ఫుటమైన, సాంద్రమైన,గంధసార=చందనమునొక్క, సద్రుచిగాఁగ,సవరించునట్టి,తనయొక్క, రసజ్ఞ=రసమునెఱిఁగినవారలకు, అమృతపాకమైన, విద్యానిరూఢికి, అంగగుణ=అధీతిబోధాచరణ ప్రచారము అనునంగగుణములయొక్క, జాత = సమూహమునొక్క, పరిణాహమును, అనువుపటిచి, అరిదికలనైన=అరుదగుకలయంనైనను,తనయొక్క;కల్లా

డని=దబ్బఱలాడనియట్టి, బలువీఁకచేత, ధార్మికతిలకుఁడై, ధర్మాత్ములలో శ్రేష్ఠుఁడై, సుధామధురాత్ముఁడౌ, సు=లెస్సైన, ధామ=కాంతులయొక్క, ధురా=భారముగల, ఆత్ముఁడౌ=దేహముగలవాఁడైన, ధన్యకులము=ధన్యుని (అనఁగా:'సూర్యుని)యొక్క, కులమును, ధరయందు వెలయుఁజేసె ననియన్వయము.

నల. అరఁడు=అనలుఁడు, చక్రవర్తులయందును, ఆడివి=అస్వర్గమునందును, సుతుఁడై. అతను=మన్మథునియొక్క, లక్ష్మిక = లక్ష్మివంటి లక్ష్మిచేత, ఆత్మ = తనయొక్క, త్రిశక్తుల = ప్రభుమంత్రోత్సాహశక్తులచేత, సమయవినిద్రులైనశత్రువులయొక్క, ఉత్కరము=సమూహము, త్రిశంకుక = త్రిశంకుని (యండను). అందక=చెందఁగా, (శత్రువులు త్రిశంకునివలెనే యిహపరదూరు లైపోవఁగా నని ఫలితార్థము.) దిగ్వ్యతిసంతతికిని అవతంస మగుచు, జయశోభ = జయాతిశయము, రమణీన=సంపదల సాపాదింపఁగా (తనకీర్తిఁగా ననుట) సాంద్రమైన, గంధసార=పరిమళసారముచేత, సత్=బాగైన, రుచిరాఁగ = చవిగల్గునట్లు, సవరించు = ఆభ్యసముచేసిన, తన...నిధూషికి; తినయొక్క, రసజ్ఞ=నాల్కకు, అమృత = అమృతమువంటిదయిన, పాకవిద్యానిధూషికి, అంగగుణజాతపరిణాహము-అంగగుణ = ఉల్బణాల్బణాదిగుణములవలన, జాత=పుట్టిన, పరిణాహము=విశాలత్వమును, అనువుపఱచి, తనకు, అరిదికలనైనను=విచిత్రయుద్ధమైనను, ఆల్లాడనిబలువీఁక=చలించనిపరాక్రమముచేత, ధార్మికతిలకుఁడై=విలుకాండ్రలో శ్రేష్ఠుఁడై, సుధ మధురాత్ముఁడౌ-సుధ=అమృతముచేత, మధుర=మనోహరమైన, ఆత్ముఁడౌ = దేహముగలవాఁడైన, ధన్య = ధన్యుని(పవఁగాఁజాలు నియొక్క)కులమున, ధరయందు వెలయఁజేసె ననియన్వయము.

తే. శ్రీ నెసఁగె సత్యకీర్తిప్రధానకలిత
సకలదిగ్జయకల్యాణశాలివీర
సేనతనయావతంసుఁ డాక్షితివిభుండు
వర్ధితాత్మీయసన్మిత్రవంశ్యుఁ డగుచు. 17

టీ. హరి. సత్యకీర్తిచేను, ప్రధాన=ముఖ్యత్వముచేత, కలిత = కూర్పఁబడిన, సకలదిగ్జయకల్యాణములచేత. శాలి=ఒప్పెడువాఁడు; వీరసేన = తనయావతంసుఁడు, ఆక్షితివిభుండు=నలుఁడు, వర్ధిత...వంశ్యుఁడు-వర్ధితమైన, ఆత్మీ

య=తనసంబంధు లగు, సన్మిత్ర=తారకామిత్రుఁడైన చంద్రునియొక్క, వంశ్యుఁడు=వంశమునం దుదయించినరాజులు గలవాఁడు; ('భం నక్షత్రం తారకా సత్' అని హలాయుధనిఘంటువు.) శ్రీ వెసంగె నని యన్వయము.

క. పలువగతురగములమహా
బలచిత్రప్రౌఢిఁ దోలి బహుచక్రశ్రీ
వెలయ మహీవిభుఁ డడరుఁ
బలియుఁడు తనగొడుగునీడఁ బటిపుచుఁదనరఁ. 18

టీక. హరి. పలువగతురగములఁ-పలు = అధికమైన, పగతుర = పగవారల యొక్క, గములఁ = సమూహములను, మహాప్రౌఢిఁ-మహాబల = అధికమైన సేన యొక్క, చిత్రప్రౌఢిచేత, తోలి (పాఱఁదోలి యనుట) బహుచక్రశ్రీ = బహురాజ్య లక్ష్మిని, తనగొడుగునీడఁ = తనచత్రచ్ఛాయను, పటిపుచుఁ అనుహీవిభుఁడు = అహరిశ్చంద్రుండు, అడరుననియన్వయము, (రాజ్యమునిరుపద్రవముగఁ బాలించె ననుట.) 'పలువగతుర యనుకర్మధారయంబునఁ బలుశబ్దముమోఁది పకారము వకారమైనందుకు లక్షణము:—

"గీ సంధిఁ గూర్వంగఁ బ్రథమాంతశబ్దవితతి, పైఁ గచటతపలకు వికల్పంబు సెల్లుఁ
గావుసంబోధనావ్యయకర్మధార, యుంబుల నచేతనంబుల నబ్జనాభ !

(కవిచింతామణి)

కర్మధారయములందుఁ గచటతపలు గసడదవలుగ మాఱినందులకుఁ బూర్వకవి ప్రయోగములు:—

"చ. తెగి మన కగ్గమై యరుగుదెంచినవాఁ డితఁ డల్లి యింక నొం
డుగడకుఁ బోవకుండఁగఁ గడుఁ జెసఁ డగ్గఱి యేఁ గపాలముఁ
బగులుతునో గదా హతి ... ... (భా. కర్ణ.)

"చ. హృదములలోఁ బొగడ్తఁ గనినట్టిది యిందును బడ్డవారికిఁ
బ్రదుకులె యుంచుఁ దప్పదు పురాకృత మెవ్వరి కైన నంచుఁ గొం
తదడవు గందె నే నపుడు తద్ధ్వజముఖ్యునిఁ జూచి యొయ్యనఁ
... ... (కళాపూర్ణోదయము.)

పైపద్యములలోని 'యొండుగడ' 'కొంతదడవు' అనుకర్మధారయంబులవలెనే యిందలి 'పలుపగతు'రను గ్రహించునది.

నల. పలువగతురగముల = పెక్కువిధము (జాతు) లైనగుఱ్ఱములను, మహా... ప్రౌఢిఁ-మహాబల=వాయువుయొక్క, చిత్ర=విచిత్రమైన, ప్రౌఢిచేత, తోలి (అనఁగా వాయువేగమునఁ దోలి యనుట) బహుచక్రశ్రీ=విస్తారమైన మండలాకార లక్ష్మి, వెలయ, తనగొడుగునీడఁ బటిపుచుఁ, మహీవిభుఁడు=నలుఁడు, అడరును:

తే. అతనిసౌందర్యవర్ణనోద్యతజనాళి
నిత్యపరిపూర్ణకాంతి నిర్ణిద్రచంద్ర
మతిముదిత యై భజించుఁ దన్మానసాను
రూపసముచితసేవాతిరూఢి మెఱయ. 19

టీక. హరి. సౌందర్య...జనాళి - (ఆహరిశ్చంద్రునియొక్క) సౌందర్య వర్ణన మందు, ఉద్యత = ఉద్యుక్తమైన, జనాళి=జనసమూహముగలదియు, నిత్యపరిపూర్ణ కాంతినిర్ణిద్ర, చంద్రమతి, ముదితయై=ప్రియురాలై, త...నిరూఢి-తత్ =ఆహరిశ్చంద్రునియొక్క, మానసమునకు, అనురూప=అనుగుణమై, సముచిత మైన, సేవానిరూఢి మెఱయు నతనిభజించు నని యన్వయము.

నల. సౌందర్య...జనాళి; (ఆనలునియొక్క) సౌందర్య వర్ణనమందు, ఉద్యత= ఉద్యుక్తమైన, జనాళి=జనపంక్తి; ఇదిక ర్త. నిత్యపరిపూర్ణ కాంతినిర్ణిద్రచంద్రుఁడను, మతి=బుద్ధిచేత, ముదితయై = సంతోషమునొందినదై, త...నిరూఢి - తత్ = ఆనలుని యొక్క, మానసమునకు, సముచిత=అనుగుణమైన, సేవానిరూఢిచేత, నతనిని భజించు నని యన్వయము.

వ. ఇట్లశేషభూభువనరక్షాదీక్షితుం డై వెలయుచుండ. 20

క. క్షితిభర్తకుమారుఁడు లో
హితుఁ డన విలసిల్లఁ జేర్చి హృదయంబున సం
తతముదమునను జనాదర
మతిసాంద్రముగా బహుశ్రుతానందితుఁ డై. 21

టీక. హరి. క్షితిభర్తకుమారుఁడు=హరిశ్చంద్రపుత్త్రుఁడు, లోహితుఁడనఁగా, సంతతముదమునను = నిరంతర సంతోషముచేతను, జనాదరము = ప్రజలయందలి యాదరణమును, అతిసాంద్రముగా, బహుశ్రుతానందితుఁడై - బహుశ్రుత= పెద్దలచేత, ఆనందితుఁడై, విలసిల్లి నని యన్వయము.

నల. క్షితిభర్తకు= నలునకు, మారుఁడు, క ర్త. లోహితుఁడన; లో = లోపల, హితుఁడన=ఆప్తుఁడన, సంతతము, దముననుజను=దమయంతిని, బహుశ్రుత =మిక్కిలి వినుటచేత, ఆనందితుఁడై = సంజాతానందముగలవాఁడై, విలసిల్లి నని యన్వయము. (దమయంతిని నలుఁడు మిక్కిలివినుటే తనకు సాధనమయ్యె నని మన్మథుఁడు సంతోషించె నని ఫలితార్థము).

చ. అలసగుణాభిరాముఁ డఁచఁ డాత్మజవైఖరి యిట్లు రాగ మిం
పలరఁగఁ జేయ భీమతనయాధికసంగరసత్వరాచలా

చలహృదయప్రచారుఁ డయి సారసవాసకృదంచితద్విజో
క్తులు వెలయఁగ మహాదరముతోఁ బరచింతఁ దొఱఁగి యున్నెడన్.

టీక. హరి. అలఘుగుణాభిరాముఁడు, అతఁడు=ఆ హరిశ్చంద్రుఁడు, ఆత్మజ వైఖరి=కుమారునియొక్క వైఖరి, రాగము=అనురక్తిని, ఇంపలరఁగఁజేయఁగా, భీమతఁగ=భయంకరుడగుటచేత, అయా...ప్రచారుఁడయి-అయ=శుభావహావిధులయందు, అధిక సంగర=అధికప్రతిజ్ఞ కలదైన, సత్వర=త్వరతోఁగూడిన, అచలాచలహృదయ=నిశ్చల హృదయముయొక్క, ప్రచారముగలవాఁడై; సార...ఉక్తులు-సార=శ్రేష్ఠములైన, సవ=యజ్ఞములయందు, అనుకృత్=మాటిమాటికిని, అంచితములైన ద్విజోక్తులు, వెలయఁగ, పరచింత=శత్రుచింత, తొఱఁగి (భీమతచేత) విడిచి, ఉన్నెడఁగ=ఉన్నసమయమున.

నల. అతఁడు=అనలుఁడు, ఆత్మజవైఖరి=మన్మథునియొక్క వైఖరి, రాగము=అనురాగమును, ఇం పలరఁగఁజేయఁగా, భీమ...ప్రచారుఁడై-భీమతనయ=దమయంతియొక్క, అధికమైన, సంగ=కూటమియందలి, రస=ప్రీతియొక్క, త్వర=వేగముచేత, చలాచల-చలించుచున్న, హృదయప్రచారముగలవాఁడై, సారస...ఉక్తులు-సారస=సరస్సంబంధమైన, వాస=ఉనికి, కృత్=చేయుచున్న, అంచితములైన, ద్విజ=(హంసాది) పక్షులయొక్క, ఉక్తులు, వెలయఁగా, మహాదరముతో=మహాభయముతో, పరచింత=ఇతరచింతను, తొఱఁగి=విడిచి, ఉన్నెడఁగ=(విరహిరాలు) యుండుతఱి ననుట.

సీ. పరిపాటితారాతిబలశతకోటిభీ
ముఁడు జిష్ణుఁ డఖిలప్రమోదహేతు
గురుసుధర్మాధ్యాసికుండినమండల
శ్రీ మించుసరసచింతామణి మహి
తోత్తుంగపీఠిపై నొకనాఁడు [1]సమధికో
ష్ణాహంబుతో శుచిధర్మపుణ్య
జనరసేశమహాబలనిధికులపతిన
ర్వజ్ఞులు వరుసఁ గొల్వఁ గొలువుండి (?)

గీ. తనమహితకార్యవరయుక్తిఁ దలఁపుఁ దెలుపఁ
జాలుమునుల నిరీక్షించి జగతి నేమ
హోత్తుఁ డప్రతిమానసత్యస్వరూప
వైభవాఢ్యుండు వివరింపవలయు ననుఁడు. 23

టీక. హరి. పరి...భీముఁడు-పరిపాటిత=ఖండింపఁబడిన, అరాతియైన, బల=బలాసురుఁడుగల, శతకోటి=వజ్రాయుధముచేత, భీముఁడు=భయంకరుఁడు, జిష్ణుఁడు,

---

1. సమూచితో.

హరి. న.—ర్

కర్త. అఖిల...ఆధ్యాసికుండు - అఖిలప్రమోదహేతువైన, గురు=బృహస్పతిగల, సుధర్మ=దేవసభయందు,ఆధ్యాసికుండు=స్థితిగలవాఁడు,ఇనమండలశ్రీ=సూర్యమండల శోభచేత, మించు, సరసచింతామణులచేత, మహితమైన, ఉత్తుంగపీఠిపై=ఉన్నతాసనముమీఁద, శుచి...సర్వజ్ఞులు=అగ్ని,యము, నైఋతి, వరుణ, వాయు,కుబేర,రుద్రులు, వరుసఁగొల్వ, కొలువుండి, తనదు...యుక్తిక-తనదు=తనయొక్క, హితకార్యముల యొక్క, వర = శ్రేష్ఠమైన, యుక్తిక = యోజనయందు, తలఁపును, తెలుపఁజాలు మునులను, నిరీక్షించి, అప్రతి...ఆధ్యుఁడు-అప్రతిమాన=సాటిలేని,సత్యస్వరూప=సత్యము యొక్క స్వరూపమైన, వైభవముచేత, ఆధ్యుఁడు.

నల. పరి...కోటి-పరిపాటిత = ప్రక్కలుగాఁ జేయఁబడిన, అరాతిబలము యొక్క, శతకోటి=నూఱుకోట్లుగలవాఁడు, భీముఁడు,కర్త. జిష్ణుఁడు=జయశీలుఁడు, అఖిల...ధ్యాసి-అఖిల = సమస్తమైనవారియొక్క, ప్రమోదమునకు, హేతువై, గురువైన, సుధర్మ=మంచిధర్మమందు, ఆధ్యాసి=ఆసీనుఁడు, (ధర్మాధిష్ఠిత). కుండిన మండలశ్రీక=కుండినరాజ్యలక్ష్మిచేత; మించు, సరసచింతామణి = సరసులకు వేల్పు మానికమువంటివాఁడు,ఒకనాఁడు,మహితోత్తుంగపీఠిపైక,సమధికోత్సాహంబుతోక, శుచి...సర్వజ్ఞులు; శుచిధర్మ=పవిత్రధర్మముచేత, పుణ్యులైన,జనులు, రసేశ=భూప తులు, కులపతి=వంశాధిపతులు, సర్వజ్ఞులు, వరుసక = క్రమముగా, కొలువఁగా, తనదుహితకుక=తనకుమారితకు,ఆర్యవరయుక్తిక-ఆర్య=యోగ్యుఁడైన,వర=ప్రియుని యొక్క, యుక్తిక=యోజనయందు, తలఁపు దెలుపఁజాలు = ఆలోచనసెప్పఁదగు, మునులను, నిరీక్షించి, జగతిని = ప్రపంచమున, అప్రతి...వైభవాధ్యుఁడు-అప్రతి మాన=సాటిలేని, సత్య=నిజమైన, స్వరూప=స్వరూపసౌందర్యముయొక్క, వైభవము చేత, ఆధ్యుఁడు, ఏమహాత్ముఁడు అనఁగా.

క్ష. యతు లొకకొందఱు దమలో, జతకూడితలంపనంచుసౌరకులగురు
స్థితిమనుమునిరాజినుతుల,నతులమహాస్ఫూర్తి దగబుధావనుఁబలికెన్.

టీక, హరి. అందు=ఆబుషులయందు, సౌర...స్థితిక-సౌర = సూరసంబంధ మైన కులమునకు(సూర్యవంశమున కనుట.) ('సూరసూర్యార్యమాదిత్య'యని యమ.) గురుస్థితి=గురుఁడైనస్థితిచేత, మనుమునిరాజు =మనుచుండెడుమునిశ్రేష్ఠుఁడు (వసిష్ఠుఁ డనుట), ఇనుతులక-ఇను=సూర్యునియొక్క, తులక = సామ్యముచేత, అతులమహా స్ఫూర్తి=సరిలేనితేజస్ఫూర్తి, తగక=ఒప్పఁగా, బుధావనుక=ఇంద్రుని.

నల. అందుక=ఆమునులయందు, సౌరకులగురుస్థితిక-సౌర=సూరసంబంధమైన, కులమునకు, గురు=గురువైన బృహస్పతియొక్క, స్థితిక=స్థితివంటిస్థితిచేత, మనుమునిరాజి=ఒప్పుచుండెడిమునిపంక్తి,నుతులక=సన్నుతులచేత,అతులోత్సవస్ఫూర్తి,('మహా

న్తూత్సవతేజసోఃʼ అని యు.) తగ=తగునట్లుగా, బుధాపనుక = బుధరక్షకుఁడైన భీముఁగూర్చి పలికె నని యన్వయము.

సీ. వినుమాదరమునపవిత్రసద్గోత్రయె
వ్వఁడు మనువంశపావనుఁ డనంగ
నడరునెవ్వనికీర్తి యధరితామృతవార్ధి
చంద్రమతీశుండు సాంద్రభూతి
శౌర్యవై శ్వానరజ్వాలావలీఢారి
నలుఁ డతం డలరు నాబలియునందుఁ
గలుగునాసత్య రేఖాగుణోత్కర్ష మే
నరనాథునందు నెన్నఁడును గాన

గీ. మనుచుఁ దద్గురుసన్నిధి నభినుతింప
నాసమితిమీఱు చపుడ దమానుభవమ
నోంబుజంబున నొనరి యత్యంతశక్తి
గాధితనయర్షి యతనుఁడా గ్రహముఁ బూని. 25

టీక. హరి. పవి...గోత్ర-పవి = వజ్రాయుధముచేత, త్రసత్ = భయపడుచున్న, గోత్ర=పర్వతములుగలవాఁడా! ఎవ్వఁడు మనువంశపావనుఁ డనఁగా నడరును, ఎవ్వనియశము అధరితామృతవార్ధి గలది, చంద్రమతీశుఁడు, సాంద్రభూతి=సాంద్రమైన సంపదగలవాఁడు, శౌర్య...నలుఁడు - శౌర్యవైశ్వానరజ్వాలచేత, అవలీఢ=ఆస్వాదింపఁబడిన(దహింపఁబడిన),అరి=శత్రువు లనెడు, తృణములుగలవాఁడు. (ʻతృణోఽంబుజే నలం నాతు రాజ్ఞి నాశే తు నస్త్రియాంʼ అని విశ్వ.) అతఁడు = ఆహరిశ్చంద్రుఁడు, అడరుక, ఆబలియునందుక,కలిగియుండు, అసత్యరేఖాగుణోత్కర్షము, ఏనరనాథునందుక, ఎన్నఁడును, కాన మనుచుక, తద్గురుసన్నిధిక-తత్ = యింద్రునియొక్క, గురు=అధికమైన, సన్నిధిని, అభినుతింప, ఆసమితిక = ఆసభను, మీఱుచుక అపుడు, అదమ...అంబుజంబునక - అదమ = అగ్రహాముయొక్క, అనుభవముగఁ, మనోంబుజంబుచేత, అత్యంతశక్తి, అతనుఁడు, గాధితనయర్షి=విశ్వామిత్రుఁ, కర్త. 27-వ పద్యమందలి క్రియతో నన్వయము.

నల. పవిత్రసద్గోత్ర-పవిత్ర=పవిత్రమైన, సద్గోత్ర=సద్వంశముకలవాఁడా! వినుము; ఎవ్వఁడు, వంశపావనుఁ డనంగక, మనుక = వర్ధిల్లును, ఎవ్వనికీర్తి = యశస్సు, ఆధ...చంద్రము-అధరిత = నిరస్తమైన, అమృతవార్ధిచంద్రము=సుధాబ్ధిచంద్రులు గలది, సాంద్రభూతిచేత, అతీశుఁడు = ఈశ్వరునతిక్రమించినవాఁడు, శౌర్య...అరి-శౌర్యవైశ్వానరజ్వాల=ప్రతాపాగ్నిజ్వాలలచేత, అవలీఢ = ఆస్వాదిత

పఁబడిన, అరి=శత్రువులుగలవాఁడు;(శత్రువులనుజయించినవాఁడు) నలుఁడు,ఆతండు, అలరుక, నాసత్య...ఉత్కర్ష ము-నాసత్య = అశ్వినీదేవతలవంటి, రేఖాగుణోత్కర్ష ము=సౌందర్యగుణాతిశయము. తద్గురుసన్నిధిక - తద్గురు = ఆ (దమయంతీ) జనకుని యొక్క, సన్నిధిక=సాన్నిధ్యమందు, అభినుతింపక, ఆసక=ఆశచేత, మితిమీఱి చుక=మట్టుననిలువక, అపుడ = అప్పుడే, దమా...అంబుజంబున - దమానుభవ = దమయంతియొక్క, మనోంబుజంబునక=మనఃకమలమున, ఒనరి=ఒప్పి, అత్యంత... బుషి-గాధిత = కొంచెముచేయఁబడిన, నయ=తపోబలముగల, బుషి=బుషులుగల, అతనుఁడు = మన్మథుఁడు, కర్త. 27-వ పద్యమందలిక్రియతో నన్వయము.

సీ. తఱిలక యబ్జారిధరునిపైఁ బొదంబు
సంఘటించిన ద్విజస్వామియుండ
మున్నవనీఛదంబులనెల్ల నడఁచి క్రమ్మ
మఱి నించునానాగమనిధి యుండఁ
బటుమహారంభేశభావంబుఁ గని యక్ష
పదరూఢి నెఱపు గీర్వాణుఁ డుండ
జగతినాదిత్యభూశాసనునపరావ
తార మా సుమనోవతంసుఁ డుండ

గీ. నర్మవిలసిత నృష్టిచే నలినభవుఁ జె
నకిన యే నుండఁ దానొక్కనరునిఁ బ్రమద
బుద్ధి నెట్లు సత్యస్వరూపుఁ డనియెన్ను
టని యెుదవ రౌద్రగతి దీపితాత్మఁ డగుచు. 26

టీక. హరి. అబ్జారిధరునిపైక=శంఖచక్రధారి యైన విష్ణువుమీఁద, పాదంబు, సంఘటించిన, ద్విజస్వామి యుండక, (విష్ణువును గాలితోఁ దన్నిన భృగుమహర్షి యుండఁగా ననుట) మున్న, అవనీఛదంబులక-అవని=భూమికి, ఛదంబులక=వస్త్రము లైన సముద్రములను, ఎల్లక, అడఁచి.క్రమ్మఱిక, నించు=నిండించునట్టి, నానాగ మనిధి=నానా వేదములకు నిధి, యుండక, (సముద్రముల నాపోశనముగఁ గ్రోలి మఱల నిండించిన యగస్త్యుఁ డుండఁగా ననుట.)పటు...భావంబుక-పటు=సమర్థమైన, మహారంభ=మహోద్యోగముగల, ఈశ్వరునియొక్కభావమును, కని=చూచి, అక్షిపద రూఢిక - అక్ష=నేత్రముతోఁ గూడుకొనిన, పదరూఢిక=పాదముయొక్కరూఢిని, నెఱపు, గీర్వాణుఁ డుండక, (శివునకంటికొలఁ గన్నుఁ జూపిన గౌతముఁ డుండఁగా ననుట.) జగతిక,ఆదిత్య...అవతారము, ఔ, ఆదిత్యభూ=యమును, శాసను=శాసించిన

రుద్రునియొక్క, అపరావతారమైన, సుమనోవతంసుఁడు=బుషిశ్రేష్ఠుఁడు, ఉండఁగా, (రుద్రాంశయందు జన్మించిన దుర్వాసుఁడుండఁగా ననుట) నర్మవిలసితసృష్టిచేఁ=లీలావిలసితమైనసృష్టిచేత, నలినభవుఁ=బ్రహ్మదేవుని, చెనకినయేను=ఎదిరించిన నేను, ఉండఁగా,(బ్రహ్మసృష్టికిఁ బ్రతిసృష్టిచేసిన తా నుండఁగా(విశ్వామిత్రుఁడుండఁగా ననుట.) తాను,ప్రమదబుద్ధిఁ = ప్రకృష్ట మదయుక్తమైన బుద్ధిగలవానిని, ఒకనరుని = ఒక మనుష్యమాత్రుని సత్యస్వరూపుఁడని యెన్నుట, ఎట్లు ? అని రౌద్రగతి, ఒదవఁగా.

నల. అబ్జారిధరునిపైఁ=శివునిపైని, పాదంబుఁ=చరణమును, సంఘటించిన ద్విజస్వామి=నక్షత్రాధిపతియైన చంద్రుఁడు, ఉండఁ, (శివున కవతంసమైన చంద్రుఁడుండఁగా ననుట.) మున్న=మును పే, వనీరుహదంబులఁ=వనపత్రములను, ఎల్ల నడఁచి క్రమ్మఱి నించు నానాగమనిధి=నానావృక్షనిధానము, ఉండఁ, (పండుటాకుల డుల్చి వృక్షములఁ బిగురొత్తఁజేయు వసంతుఁడుండఁగా ననుట.) రంభేశభావంబుఁ=రంభానాయకత్వమును, కని, యక్షపద=అలకాపురమునందు, రూఢిఁ=ప్రసిద్ధిని, నెఱపు గీర్వాణుఁడు, ఉండఁ, (రంభానాయకుఁడై ప్రసిద్ధిఁగాంచిన నలకూబరుఁడుండఁగా ననుట.) ఆదిత్యభూశాసను = దేవేంద్రునియొక్క, అపరావతారమా, సుమనోవతంసుఁడు=దేవతాశ్రేష్ఠుఁడు,ఉండఁ, (ఇంద్రపుత్రుఁడైన జయంతుఁడుండఁగాననుట.) నలిఁ, మిక్కిలి, అభవుఁ=ఈశ్వరుని, చెనకినయేను, ఉండఁ, (ఈశ్వరునంతివాని నెదురొక్కినతాను మున్నథుఁడుండఁగా ననుట); ఒక్కనరునిఁ = ఒకమనుష్యమాత్రుని, ప్రమద=దమయంతి, ఎట్లు సత్యస్వరూపుఁడని యెన్నుట = చక్కనివాఁడని తలఁచు నెట్లు? అనియో, (ఇట్లనియూహించియో యనుట.) దవరౌద్రగతిఁ-దవ= దవానలమభంగిని, రౌద్రగతిఁ=ఆగ్రహముచేత, దీపితాత్ముఁడు, అగుచు.

మ. భయదం బై యతిరోహితాబ్జముకుళప్రోద్యత్ప్రభా
చయ మొప్పఁ శ్వసనం బుపాత్తశమనాశం బై మహోవహ్నికీ
ర్ణయవృత్తిఁ దదళీకసంఘటనసంధాసూ్నర్తిఁ దాల్చె న్వేసఁ. 27

టీక. మా రి. అతిరోహి...చయము-అతిరోహిత=మిక్కిలి యొత్తైన, అబ్జముకుళ ములభంగి, ప్రోద్ధమైన, అంబు=నేత్రములయొక్క, ఉద్యత్ప్రభాచయము; శ్వసనంబు = విశ్వాసము, ఉపాత్తశమనాశంబై - ఉపాత్త=పొందఁబడిన, శము=శాంతియొక్క, నాశంబై=నాశముగలదై, మృధర = ఈశ్వరునియొక్క, అఖండోద్ధతులు, త...సూ్నర్తిఁ-తత్=ఆహరిశ్చంద్రునియొక్క, అలీకసంఘటన=అనృతసంఘటనము నందు, సంధాసూ్నర్తిఁ, తాల్చెను=వహించె నని 25-వ పద్యమందలి 'గాధితనయర్షి', యనుకర్తృతో నన్వయము.

నల. అతి...చయము - అతిరోహిత = తిరోహితములు గాని, (అమోఘము అనుట.) అబ్జమూకుళము లనియెడు, ప్రోద్యాంబక = ప్రోద్యాస్త్రములయొక్క, ఉద్యత్ప్రభాచయము = పైకివ్యాపించుచుండెడు కాంతిపుంజము, శ్వసనంబు = వాయువు, ఉపాత్తశమనాశంబై - ఉపాత్త = పొందబడిన, శమనాశంబై = దక్షిణదిక్కుగలదై, మహోవహ్నికి = (తన) ప్రతాపాగ్నికి, మృగధరాఖండోద్ధతుల్ = చంద్రునియొక్క అతిశయమైనగర్వములు, తదళీక...న్యూన్తిక్-తత్ = ఆదమయంతియొక్క; అళీక = అప్రియమును,('అళీకం త్వప్రియే ఽవృతే అని యమ.) సంఘటన = కూర్చుటయందు, సంధానూన్తిక = ప్రతిజ్ఞానూన్తిని, తాల్చి నని 2వ-వపద్యమందలి 'యతనుఁ'డను కర్తతో నన్వయము.

తే. ఈకరణి నక్షమత్వసమాకులితహృ
దధ్వగాధిప్రభవమునిజాగ్రహంబు
దగ్రముగననిమిషపాళియల్క మించి
కలికిశుభదృశ్యతరుణిమగండు పూనె. 28

టీక. వారి. అక్షమత్వ...అగ్రహంబు-అక్షమత్వ = ఓమలేకుండుటచేత, సమాకులితమైన, హృదధ్వ = మనోమార్గముగల, గాధిప్రభవమునిజ = విశ్వామిత్రునియందు, పుట్టిన, అగ్రహము, (అనగా ఉదగ్రముగ), అనిమిషపాళి = దేవేంద్రుడు, అల్క = భయపడునటుల, కలికి = కలహమునకు, ('కలిసంస్ఫోటసంయుగాః' అని య.) శుభ...మగండు-శుభ = శుభార్థము, దృశ్య = చూడదగిన, తరుణీ = అరుంధతియొక్క, మగండు, (వసిష్ఠుడనుట) పూనెను.

నల. అక్ష...ప్రభవము-అక్షమత్వసమాకులితమైన, హృత్ = హృదయముగల, అధ్వగ = పాంథులయొక్క, ఆధి = మనోవ్యథకు, ప్రభవము = హేతువైనది. ('స్యాజ్జన్మ హేతుః ప్రభవః' అని య.) నిజాగ్రహంబు, అనిమిషపాళి = మీనధ్వజుడు. కర్త. ('సురమత్స్యావనిమిషా' 'పాళిః కేతు ర్ధ్వజోలింగం' అని య.) కలికి...తరుణిమక్ - కలికి = దమయంతియొక్క, శుభమై, దృశ్య = చూడదగిన, తరుణిమ = తారుణ్యముచేత, గండుపూసెక్ = విజృంభించెను. (మన్మథుడు దమయంతియొక్క వయస్సును సాధనముగ జేసికొని విజృంభించె ననుట.)

సీ. పూని యి ట్లనురాగము గెరల్పఁ గలనైన
మఱచి యైనను నలమానవపతి
యన్నపలుకు దప్ప కలరుఁబోఁడిమితోడ
1రాత్త యై యాత్మశోచ్యత నెనసినఁ

---

1. రాప్తయై.

బలుమాట లేల భూపతిసతి నైనఁ బొ
యును ధృతి నోర్చునాత్మోద్భవాభి
తాప మింతయ కాని తఱలక యుండు నే
మిటఁ బూన్కి- యిదియసంఘటిత మైన
గీ. యంజికయ శేషసుమనోవనాగ్రిదేశ
ముఖరభూరిద్విజావళిమ్రోల నెట్టు
గా నిలువనేర్తు నాత్మయోగంబుఁ దొఱఁగి
చనుదుఁ గా కని తాల్చె సూత్రప్రతిజ్ఞ. 29

టీక. హరి. పూని (కలహామునకుఁబూని యని) ఇట్లనుక, రాగము=మాత్సర్యము, కెరల్పక=హెచ్చరింపఁగా, ('రాగోఽనురక్తా మాత్సర్యే' అని విశ్వ.) ఆలమానవపతి=ఆహరిశ్చంద్రుఁడు, కలనైనను, మఱచియైనను, ఆత్మ=తనహృదయము, దర=భయముచేత, ఆత్తయై=పొందఁబడినదై, శోచ్యతనొసిన=దుఃఖమునొందినను, అన్న పలుకు=ఆడినమాట, తప్పక (పోఁడిమితో నలరు నని యన్వయము.) పలుమాటలేల?, భూపతి=హరిశ్చంద్రుఁడు, సతినైనను, పాయును=విడుచును; ఆత్మోద్భవాభితాపము=పుత్త్రశోకమును, (ధృతినోర్చు నని యన్వయము.) ఏమిటను, పూన్కిక=సత్యమందలి పూనికను, తఱలక యుండును. ఇది=ఈపూన్కి అసంఘటితమైనచో, అశేష...మ్రోలక-అశేషమైన, (ఇదిద్విజవిశేషణము.) సుమనోవన=దేవతారక్షకునియొక్క (ఇంద్రుని యొక్క యనుట.) అగ్రదేశమందు, ముఖర=మ్రోఁగుచున్న, భూరిద్విజావళియొక్క, మ్రోలక, ఎట్లుగా=ఏతీరున, నిలువనేర్తుక=నిలువఁగలుగుదును?, ఆత్మయోగంబుక=తన(నాయొక్క) యోగమును, (తొఱఁగి), చనుదుక, కాక యని సూత్రప్రతిజ్ఞక (తాల్చెను.)

నల. అనురాగము, కెరల్పక, కలనైనక, మఱచియైనను, నలమానవపతి, అన్న పలుకు=అనియాడిమాటను, తప్పక, అలరుఁబోఁడి=దమయంతి, కర్త.మిన్+ఓదరాత్తయై-మితోదర=అణుమధ్యలచేత (చెలులచేత), ఆత్తయై=పొందఁబడినదై, (తెలియఁబడినదై యనుట.) ఆత్మశరీరము, శోచ్యతక = శోచనీయమాటక, ఎనసినక, (దేహకార్శ్య మును జూచి చెలులు వ్యథనొందఁగా ననుట.) ఇటనుండి దమయంతి చెప్పెడిమాట:— పలుమాటలు, ఏల? భూపతిసతిని=నలునిభార్యను; ఐనయెడక, ధృతి=ధైర్యముచేత, ఓర్చెదు, ఆత్మోద్భవాభితాపము=మదనతాపము, పాయును, ఏమిటక, పూన్కిక, తఱలక యుండును (ఎందుచేతను మదనతాపము వదలకయుండు ననుట). ఇదియ = ఈమదన తాపమే, సంఘటితమైన=నిలిచియుండెనా, అంజక=భయపడక, అశేష...మ్రోఁక-అశేష=సకలవిధములైన, సుమన:=పువ్వులుగల, వనాగ్రదేశమందు, ముఖర=మ్రోయు

చున్న ;భూరి=అధికమైన,ద్విజావళి=కోకిలాదిపక్షిసమూహమునొక్క,మ్రోలక=సమీపమున, నెట్టుగా=దృఢముగా, నిలువనేర్తును. ఇది తెగువమాట. ఆత్మయోగంబు; ఆత్మ=శరీరమునొక్క, యోగంబుక=సంగతిని, తొఱఁగి=విడిచి చనుదుఁగాక ! (అనఁగా మృతినొందు ననుట) అని యాత్మ ప్రజ్ఞను. తాల్చెను.

చ. హరిహయుఁడంత దక్షిణదిశాలయవాయువనాధిరాట్కళా
ధరముఖమిత్రవర్గసహితంబుగ సారెకు సంభ్రమించి స
త్వరతశతారసాధనము వైచినఁ దత్సభయాకులత్వమ
చ్చెరువుగఁ బూని యప్రమదశీర్ణమహాయతి యయ్యె 1నెంతయున్.

టీక. హరి. హరిహయుఁడు=ఇంద్రుఁడు, దక్షిణ...సహితంబుగక-దక్షిణదిశాలయ=యముఁడు, వాయువు, వనాధిరాట్=వరుణుఁడు, కళాధర = రుద్రుఁడు, ముఖ=మొదలుగాఁగల, మిత్రవర్గసహితంబుగక=మిత్రవర్గముతోఁగూడ, సంభ్రమించి=చలించి, శతారసాధనము=శతకోటిసాధనమును (వజ్రాయుధము), వైచినక=జాఱవిడువఁగా, తత్సభ=ఆయింద్రునిసభ, ఆకులత్వముక, పూని, అప్రమద=సంతోషాభావముచేత, శీర్ణ=యథాయథలైన, మహాయతి=మహామానులుగలది, ఆయ్యెను; నల. హరిహయుఁడు=మన్మథుఁడు, దక్షిణదిశాలయ...సహితంబుగక-దక్షిణదిశాలయవాయు=దక్షిణవాయువు-(మలయమారుతము), వనాధిరాట్=వసంతుఁడు, కళాధర=చంద్రుఁడును, ముఖ=మొదలుగాఁగల, మిత్రవర్గసహితముగా, సంభ్రమించి = విజృంభించి, శతారసాధనము-శత=నూఱైన, ఆర=ఆంచులుగల, సాధనము=శతపత్ర సాధనము (కమలము); తత్సభయాకులత్వము-తత్=ఆసాధనమువలనకైన, సభయ = భయముతోఁగూడిన, ఆకులత్వము, ఆ ప్రమద=ఆదమయంతి, శీర్ణ...యతి-శీర్ణమైన, మహాయతి=అధికమైన ఉత్తరకోలముగలది,ఆయ్యెను.(ఉత్తరః కోల ఆయతిః అని యమ.)

వ. తదనంతరంబ. 31

వసంతర్తువర్ణనము.

సీ. చైత్రికుండై రాగసామగ్రి నెఱపిత
పస్స్థంత మయి ఫలప్రాప్తి నడరి
మధుపై నవామోదమహిమఁ దారొక్కని కాల
గురువై యశేషాధ్వగులఁ గలంచి
సుమనఃప్రసూతి నై శుకలీలఁ దనరి మా
ధవుఁడై పలాశభేదన మొనర్చి

---

1. నయ్యెడక.

యామని యై భూజనైకదుర్గతిఁ బాపి
సురభి యై హరిహాయస్ఫురణ [1]మెలఁగి
గీ. సారసవనప్రయోక్త యై సకలవిప్ర
వరశుభప్రదనానాసవముల నెసఁగి
యవని నలరె వసంత మత్యంతమధుర
పంచమస్వరపూర్ణ తాభవ్య మగుచు. 86

టీక. రెంటికిని సమము: ఈపద్యమునఁ జమత్కారముగాఁ జైత్రికాది వసంతవాచక శబ్దములచేత నే వసంతునియం దన్యత్వారోపణ చేసి సమర్థించినాఁడు. వసంతము, కర్త. చైత్రికుండై = చిత్రకారుఁడై, రాగసామగ్రీ-రాగ=అనురాగ మనెడువర్ణములయొక్క, సామగ్రిని, నెఱపి, తపస్యాంతమై-తపస్యా=తపశ్చర్యయొక్క; అంతమై=తుదయై; (తపస్య అనఁగా ఫాల్గునమాసము. ('స్యాత్తపస్యః ఫాల్గునికః' అని య.) ఇది వసంతవాచకము. ఫలప్రాప్తిక - ఫల=ఫలములనెడు నిష్టఫలములయొక్క, ప్రాప్తిచేత, అడరి, మధువై=మద్యమై, నవామోదమహిమక - నవ=నూతనమైన, ఆమోద=పరిమళ మనెడు సంతోషముయొక్క, మహిమచేత, తారొక్కని, కొలగురువై=సూర్యుఁడై, అశేషాధ్వగులక=అశేషవిగ్రహులనెడుత్రోవరులను, కలంచి, సుమనఃప్రసూతియై=విద్యుత్పుత్రుఁడై, శుకలీలక=శుకములయొక్కలీల లనెడు శుకునియొక్కలీలలచేత, తనరి, మాధవుఁడై=విష్ణువై, పలాశభేదనముక=మోదుగులయొక్క వికసన మనెడు రాక్షస సంహారమును, ఒనర్చి, ఆమనియై=ఆమని కొలమై, (ఆమని=సమృద్ధి); భూజనైకదుర్గతిక-భూజ=వృక్షములయొక్క, నైక=అధికమైన, దుర్గతి=దైన్యమనెడు, భూజన=భూజనుల యొక్క, ఏకదుర్గతిక=కేవలదారిద్ర్యమును, పాపి, సురభియై=కామధేనువై, హరి హాయస్ఫురణక-హరిహాయ=మన్మథుఁడనెడు నింద్రునియొక్క స్ఫురణతో, మెలఁగి, సారసవనప్రయోక్తయై=సారమైన, సవన=సవనత్రయముయొక్క, ప్రయోక్తయై, సకల ...ఆసవములక, సకలమైన, విప్రవర=పక్షిశ్రేష్ఠులనెడు బ్రాహ్మణోత్తములకు శుభప్రదమైన నానావిధములైన, ఆసవములక=మకరందము లనెడు, నానాసవము లక=యజ్ఞములచేతను, నెసఁగి, (సారసవనప్రయోక్తయనఁగా పద్మవనములను వికసింపఁ జేయువాఁడనుట, ఇదియును వసంతవాచకము.) అత్యంత ...భవ్యము - అత్యంతము మధురమైన, పంచమస్వర=కోకిలధ్వనియొక్క ('షడ్జంమయూరో వదతి పికఃకూజతి పంచమమ్; అని య.) పూర్ణతచేత భవ్య మగుచు, అలరె నని యన్వయము. వసంత రాగము పంచమస్వరపూర్ణమై యలరు నని స్ఫురించుచున్నది.

---

1. మెసఁగి.

భారి, న. -6

మ. నవశక్రోపలనీల ! నీలముఖసేనాసంభ్రమాభీల ! భీ
లవముగ్వాలివిఫాల ! ఫాలనయనాలంఘ్యాంబకోత్తాల ! తా
లవిభేదాకులఖేల ! ఖేలశరలోలస్థూలకుతీ్కల ! కీ
లవదుద్యద్రుచిజాల ! జాలపదలీలామార్గకృద్భంగదా ! 87

టీక. భీ...ఫాల; భీలవ=భయలేశమును, ముక్=విడిచిన,వాలిని,విఫాల=భేదించి నవాఁడా, ఫాల...కోత్తాల -ఫాలనయన=లలాటలోచనునకు, ఆలంఘ్యమైన,అంబక=బాణముచేత, ఉత్తాల=అధికుఁడైనవాఁడా! తాల...ఖేల-తాలవిభేద=సప్తతాలవిభేదనముచేత, ఆకులమైన, ఖ=ఆకాశమును, ఇల=భూమియును గలవాఁడా! ఖేల...కుతీ్కల-ఖేలశర=లీలాబాణముచేత, (ఖేలశబ్దము, ఖేలతి అనుధాతువుమీఁదఁ బచాద్యజంతము.) లోల=చలించిన,స్థూలకుతీ్కల=గొప్పపర్వతముగలవాఁడా! ('కుతీ్కలో భూధరోగిరిః' అని వైజ.) కీల...జాల-కీలవత్ = అగ్నివలె, ఉద్యత్ = ప్రకాశించుచున్న, రుచిజాలముగలవాఁడా ! జాల...భంగదా - జాలపద=హంసలకు, లీలామార్గమును, కృత్ =చేసినవానికి (పరశురాముని కి,) భంగదా! = భంగమునిచ్చినవాఁడా! ("హంసో మరాళోసీలాతుశ్చక్రపక్షస్సితచ్ఛదః, మానసౌకాః పరిప్లావి శ్చక్రాంగోజాలపాదకాః" అని రత్నకోశము)

క. పవనాత్మకృతకవనా !, కవనాభ్యవహారిభావుకమనోభవనా !
భవనారీతతనవనా !, నవనామామృతవికాసినతనీపవనా ! 88

టీక. పవ...కవనా!-పవనాత్మజ=ఆంజనేయునిచేత, కృత=చేయఁబడిన, కవనా=స్తోత్రముగలవాఁడా! కవ...భవనా! - క=వాయువు, వన=ఉదకము, అభ్యవహారి=ఆహారముగాఁగల వారియొక్క, (మునులయొక్క యనుట.) భావుక=భవ్యమైన, మనః=మనస్సు, భవనా=ఇల్లుగాఁగలవాఁడా! భవ...నవనా!-భవనారి=పార్వతిచేత, తత=విస్తృతమైన, నవనా!=నుతిగలవాఁడా!, నవ...వనా! - నవనామామృతముచేత, వికాసి=వికసించెడు నట్టలసెడు, నీపవనా! = కడిమిచెట్లుగలవాఁడా!

ఉత్సాహ. సవనరోధిబహువిరోధిజయనిరాధితాకృత
స్తవనగాధితనయబోధితనయసాధితాఖిలో
త్సవ ! సురాధిపాత్మ వేధిశరబలాధికాప్తబాం
ధవయుతాధిగతపయోధిదశశిరోధిపాతనా !. 89

గద్యము. ఇది శ్రీమద్రామచంద్ర చరణారవింద వందన పవననందన ప్రసాదసమాసాదిత సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్య సర్వంకష

చతుర్విధకవితానిర్వాహకసాహిత్యరసపోషణ రామరాజభూషణ ప్రణీతం బైన హరిశ్చంద్రనలోపాఖ్యానం బను మహాప్రబంధంబు నందుఁ బ్రథమాశ్వాసము.


టీక. సవన...ఉత్సవ-సవనరోధి=యజ్ఞనిరోధకులగు, బహువిరోధులయొక్క, జయమువలన, నిరాధిత=మనోవ్యథలేకుండుటచేత, కృత=చేయఁబడిన, స్తవన=స్తుతిగల, గాధితనయ=విశ్వామిత్రునిచేత, బోధిత మైన, నయ=నీతిచేత, సాధిత=సాధింపఁబడిన, అఖిలోత్సవములుగలవాఁడా!, సురా...పాతనా! - సురాధిపునియొక్క, ఆత్మను, వేధి=వ్యధపెట్టుచున్న, శరబలముచేత, ఆధికుఁడును, ఇష్టబంధువులతో, యుతముగా, ఆధిగత=పొందఁబడిన, పయోధి=సముద్రముగలవాఁడును సైన, దశశిరోధి = రావణుని యొక్క, పాతనా!=పతనము గలవాఁడా!

గద్యము. ఇది శ్రీహనుమద్వరప్రసాదలబ్ధసారస్వతీపాత్ర భారద్వాజగోత్రపవిత్ర చిత్రకవిపెద్దిరాజతనూజ పురాతనాధునాతనకఠినప్రబంధార్థబోధన సమర్థమాన సాంబోజసుధీజనవిధేయానంతయనామధేయవిరచితంబైన "హరిశ్చంద్రనలోపాఖ్యానప్రకాశిక" యను వాఖ్యానంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

హరిశ్చంద్రనలోపాఖ్యానము

ద్వితీయాశ్వాసము



ఓజిత విమతానుజ !
ప్రాజోజితదనుజ ! మనుజభావశ్రితనా
రాయణ ! త్రిజగద్భరణప
రాయణ ! రణరంగభీమ ! రఘుకులరామా ! 1

వ. అవధరింపుము. మృకండునందనుండు పాండునందనున కిట్లనియె. 2

ఉ. పంచమశుద్ధి గల్గునెడ భావిఫలోదయధన్య వైలతా
చంచలలోచనా ప్రసవసంపద పెంపు వహింపఁగా విజృం
భించు తదీయలక్ష్మీ దెలిపెన్సకలాగమపారగద్విజా
భ్యంచితపక్షపాతకలితాతివినూతనజాతపత్రముల్. 3

టీక. పంచమశుద్ధి=పంచమస్వరశుద్ధి యనెడు పంచమరాశిశుద్ధి, కలుగునెడ, భావి...ధన్యలు - భావి=కోఁగల, ఫలోదయ=ఫలోదయ మనెడు శుభఫలోదయము చేత, ధన్యలు, ఐ, లతాచంచలలోచనల్=తీయ లనెడుస్త్రీలు, ప్రసనసంపద=పుష్ప సంపత్తియనెడు పుత్రసంపదయొక్క, ("ప్రసవః పుష్పఫలయోర్జననానుజ్ఞయోస్సుతే" అని నానా.) తదీయలక్ష్మి=అప్రసవసంబంధమైన లక్ష్మిని, సకలా...పుత్రముల్-సకలాగమ = సకలవృత్తములయందు, పార=పారంగతములైన, ద్విజ=పక్షుల యొక్క, అభ్యంచిత = మిక్కిలి యొప్పుచుండెడు, పక్షపాత=పక్ష ప్రసరణముచేత, కలిత=కదలింపఁబడిన, అతివినూతనజాతపత్రముల్=చిగురుటాకు లనెడు, సకలాగమ పార=సకలశాస్త్ర ప్రవీణులైన, ద్విజ=విప్రులచేత, అభ్యంచితమైన పక్షపాతము గలుగునటుల, కలిత=వ్రాయఁబడిన, అతివినూతజాతపత్రముల్=మిక్కిలి క్రొత్తవైన జాతకములు,తదీయలక్ష్మిని దెలిపె ననియన్వయము.(ప్రకృతాప్రకృతశ్లేషాలంకారము.)

ఉ. పూని మహావనీవలయపోషణభార మపారవిక్రమ
శ్రీనిధి మాధవుం డవతరించిన నేయెడ జాతిసంకరం

బూనక పూర్ణకామమయియొప్పెడి జగంబు సదాసవానుసం
ధానపరాయణద్విజగణంబుల కబ్బె నభీప్సితార్థముల్. 4

టీక. మహావనీవలయ పోషణభారమును పూని, అపార...నిధి - అపారమైన, వి=పక్షులయొక్క, శ్రమశ్రీ=సంచారసంపదకు నిధియైన, మాధవుండు=వసంతుడు, ఆవతరించినక=పుట్టగా, ఏయొడక=ఎచ్చోటను, జాతిసంకరంబు-జాతి=జాజులయొక్క, సంకరంబును,ఊనక,జగము, పూర్ణకామము=పరిపూర్ణుడైన మన్మథుడు కలది, అయి, ఒప్పెను,సదా...గణంబునకుఁ, సత్ = మేలైన,ఆసవ=మకరందము యొక్క,అనుసంధానమందు,పరాయణ=ఆసక్తములైన,ద్విజగణంబునకుఁ=తుమ్మెదలసమూహములకు, అభీప్సితార్థములు, అబ్బెనని యన్వయము. ద్విజశబ్దమునకుఁ దుమ్మెద యని యర్థము సెప్పుటకుఁ బ్రయోగము:—

తే. ద్విజతఁ గాంచియు మధుసేవ విసువలేక, జాతిఁ బాసినతేంట్ల నిస్వనముఁ గూడు
కొనుటనో యనఁ గోకిలస్వనము చెలఁగెఁ, దనకు మతిఁ బంచమత్వంబు దప్పకుండ.
(ఆముక్తమాల్యద).

ఇందప్రకృతార్థము, మహా...భారము-మహావనీవలయ = అధికమైనభూవలయ
ము యొక్క, పోషణభారమును, పూని, అపార...నిధి-అపారమైన, విక్రమశ్రీ=పరాక్రమసంపదకు, నిధియైన; మాధవుఁడు=విష్ణువు, జాతిసంకరము=వర్ణసంకరము,ఊనక=వహింపక,పూర్ణకామము=పరిపూర్ణమనోరథముగలిడియై, సదా...గణంబులకు- సదా=ఎల్లప్పుడు,సవానుసంధాన=యజ్ఞసంధానములయందు పరాయణులైన, ద్విజగణంబులకుఁ=బ్రాహ్మణసమూహములకు, అభీప్సితార్థములు, అబ్బె నని యన్వయము.

మ. తనమిత్రుండు మహావనప్రియబలాధారుండు విశ్వాతిమో
హనవల్లీవలయైకజాలకకరుం డై రా మృగవ్యాప్తి నే
చినప్రాచినపుళిందమౌళి దనకుం జే దోడు గాఁ బూనెఁ బ
చ్చనివిల్ శంబరవైరి యధ్వగమృగేక్షాభ్రమాపాదియై. 5

టీక. తనమిత్రుఁడు,మహా...ధారుండు-మహావనప్రియబల=కోకిలబలగమునకు, ఆధారుఁ డైన వసంతుఁడు, విశ్వాతి...కరుండు-విశ్వ=సమస్తములైన, అతిమోహనములైన, వల్లీవలయములయందు, ఏక=ముఖ్యముగ, జాలకకరుండు=మొగ్గలను జేయువాఁడు, అయిరాఁగా,మృగవ్యాప్తిక=మృగమును గలిగియుండుటచేత,ఏచిన...మౌళి-ఏచిన=అతిశయించినప్రాచీన, పుళింద = ప్రాఁతబోయవాఁడైనరుద్రునికి, మౌళి = కిరీటమైన చంద్రుఁడు, తనకుచేదోడు గాఁగా,శంబరవైరి=మన్మథుఁడు,అధ్వగ...సపాది-అధ్వగమృగేక్షా=పాంథస్త్రీలకు (విరహిణులకు), విభ్రమ=మనోవిభ్రాంతిని, ఆపాది=సంపా

దించుచున్నవాఁడు, అయి, పచ్చనివిల్లుపూనెను. విశేషార్థము. తనమిత్రుఁడు=తనబం
ధువు, మహా...ధారుండు, మహావనప్రియబల=కిరాతబలమునకు, ఆధారుండు, విశ్వ...
కరుండు-వి=పక్షులును, శ్వ=శునకములును, అతిమోహనములైన, వల్లీవలయనులును, ఏక=
ముఖ్యములైన, జాలక=వలలును, కరుండు=చేతియందుఁ గలవాఁడు, ఐ=అయి, మృగ
వ్యాప్తిక-మృగవ్య=వేఁటయొక్క, ఆప్తిక=ప్రాప్తిచేత, ప్రాచీనపులిందమాళి=పురా
తనకిరాతశ్రేష్ఠుఁడు, చేదోడుగాను, పచ్చనివిల్లు=పచ్చనియాకులు గట్టిన విల్లనుట.
శంబరవైరి=కిరాతుఁడు, కర్త, ఆధ్వగ...మాపాది-ఆధ్వగ=మార్గమునవచ్చిన, మృగము
యొక్క, పీఠా=చూపులకు, విభ్రమాపాది=భ్రాంతిని పుట్టించెడువాఁడు, ఐ, పచ్చనివిల్లు,
పూనెను.

సీ. సరసధారావికాసప్రసవంబులై
యెసఁగుమావుల నెన్నియేని మనిచి
ప్రకటగంధాంధపుష్పంధయావృతము లై
యలరుపున్నాగకోటుల నమర్చి
చక్రచంక్రమణవాచాలలీలఁ జెలంగు
పటుపత్త్రరథపరంపరలఁ గూర్చి
చండాంశునూతనమండలాగ్రస్ఫూర్తిఁ
దనరారుదళములఁ దఱచు పెనచి

గీ. చిత్రపత్రముఖోజ్జ్వలశ్రీలఁ దగున
పారశరజాదముల నించి పరమమైత్రి
నెఱపునామనిపడవాలు నేర్పుకలిమి
జగముల జయించెఁ బ్రద్యుమ్నచక్రవర్తి. 6

టీక. సరస...ప్రసవంబులు-సరసధారావికాస = రసధారలయొక్కవికాసము
తోఁగూడుకొనిన, ప్రసవంబులు=పూవులు గలవనెడు, సరసమైన, ధారా=పంచదారల
యొక్క, వికాసముయొక్క, ప్రసవంబులఁ=ఉత్పత్తిగలవి, ఐ=అయి, ఎసఁగు=తనరారు,
మావులక=మావిళ్లనెడు గుత్తములను, ప్రకట...వృతములు-ప్రకటమైన, గంధ=వాస
న యనెడు, ప్ర=అతిశయమైన, కటగంధముచేత (మదోదకముచేత), అంధమునైన,
పుష్పంధయ=తుమ్మెదలచేత, ఆవృతములు ఐ, అలరెడు, పున్నాగకోటులక-పున్నాగ=
పొన్నలనెడు నేనుఁగులయొక్క, కోటులను, చక్ర...లీలక - చక్రచంక్రమణ=
చక్రాకారమైన (గుండ్రమైనసంచార మనియెడు చక్రసంచారములయొక్క, వాచాల=
రొదచేయుచుండెడు, లీలచేత, చెలంగెడు, పటుపత్త్రరథపరంపరలక-పటు=సమర్థము
లైన, పత్త్రరథ=పక్షులనెడు ('పతత్పత్త్రరథాండజాः'అని యు.) పటుపత్త్ర=దృఢవాహ

నములుగల ('యుగ్యంపత్త్రంచధోరణమ్' అని యు.)రథములయొక్క, పరంపరలన్ = సమూహములను, చండాంశు...స్ఫూర్తిన్-చండాంశు = సూర్యునియొక్క, నూతనమైన, మండలాగ్రమువంటి,స్ఫూర్తి=ప్రకాశమనియొడు,చండాంశు=ప్రచండకాంతులచేత, నూతనములైన, మండలాగ్ర=ఖడ్గములయొక్క స్ఫూర్తిచేత, తనరారెడు,దళములన్=ఆకు లనెడు సేనలను, చిత్ర...శ్రీలన్-చిత్రములైన, పత్త్రముఖ=ఱేకుల కొనల (దళాగ్రముల) యొక్క, ఉజ్జ్వలశ్రీలు=ప్రకాశమానములైన కాంతు లనియొడు, చిత్రములైన ప్రముఖ=అక్కలకొనలయొక్క, ఉజ్జ్వలశ్రీలచేత, తగు=ఒప్పెడు అపారశరజాతముల్-అపారములైన, శరజాతముల్ = పద్మములనెడు బాణ సమూహములను, నించి=నిండించి, ఆమని...కలిమి-ఆమనిపడవాలు = వసంతమనెడు దళవాయియొక్క, నేర్పుకలిమిన్=సామర్థ్యసంపదచేత, ప్రద్యుమ్నచక్రవర్తి జగములజయించెను.

మ. అలరంజేసి నితాంతనూతనలతాంగాశ్లేషము ల్సల్పు ని
శ్చలలీల న్మధుపాంగనాసమితికిన్ సంధించుఁ దామ్రాక్షి యా
కలకంఠిం [1]బలికించు నేర్పన భుజంగగ్రామధామైకసం
కలనాభ్యాసవిలాసపాటవమునన్ గంధానిలాంకూరముల్. 7

టీక. గంధానిలాంకూరముల్ =సువాసితములైనపిల్లవాయువులు,భుజంగ...పాటవమునన్-భుజంగగ్రామధామ=మలయపర్వతమందలి, ఏక=ముఖ్యమైన, సంకలన=విహారముయొక్క, అభ్యాసమునందలి, విలాసపాటవమునన్ = విలాససామర్థ్యముచేత, అలరంజేసి, నితాంత...శ్లేషముల్-నితాంతనూతన=మిగులఁగ్రొత్తలైన, లతాంగ=లతావయవములయొక్క, ఆశ్లేషమును, సల్పు, మధుపాంగనాసమితికిన్=ఆఁడుతుమ్మెదల గుంపునకు,నిశ్చలలీలను, సంధించున్=కూర్చును, తామ్రాక్షి=రక్తదృష్టిగలది,ఔ=అగు, కలకంఠిన్=కోయిలను, నేర్పనన్ పలికించును. ఇటనఁగా, భుజంగ...పాటవమునన్-భుజంగగ్రామ = విటసమూహముయొక్క, ధామ=గృహములయందు, ఏకసంకలన = కేవలసంచారముయొక్క, అభ్యాస=విలాసపాటవముచేత, అలరంజేసి=సంతోషపెట్టి, నూతన...శ్లేషముల్-నూతనమైన, లతాంగా=స్త్రీయొక్క, ('అంగగాత్రకంఠేభ్య స్త్రివ్యతే' అను సూత్రముచేత వికల్పమున లతాంగయనియు రూపము.) ఆశ్లేషములు సలుపును. మధుపాంగనాసమితికిన్-మధుప=మద్యపానముఁజేసిన,అంగనాసమితికిన్, నిశ్చలత సంధించును తామ్రాక్షి=కోపముచే నెఱ్ఱనైనకన్నులు గలస్త్రీని, పలికించును. (ఇట గంధానిలాంకూరములయందుఁ బ్రగల్భనాయకత్వము స్ఫురించుచున్నది.)

సీ. అతిముక్తపంక్తికి నతులితామోదమ్ము
దీకామృతాశ్లేషవృత్తి గలిగ

1. పలికించు.

శుకముఖద్విజరాజి కకలంకవిలసన
శ్యామావిహారకౌశలము గలిగె
గురువిభవాశోకకోటికి నభినవ
ప్రమదాళిరాగ్నైభవము గలిగె
బరమహంసోత్తమప్రతతి కప్రతిమాన
పద్మినీరసనిగుంభనము గలిగె
గీ. నఖిలభువనైకమోహాకుండైనమాధ
వునకు నీవనవాసిరంజన మయత్న
కార్యవేశంబు సుమ్మంచుఁ గమ్మగాడ్పు
గడిమి మ్రోయించెఁ గలకంఠకంఠఘంట. 8

టీక. అతిముక్తపంక్తికి = నెమ్మిచెట్లయొక్క సమూహమునకు, ('రథద్రుతి ముక్తకః' అని య.) అతులితా...వృతి-అతులితమైన, ఆమోద = పరిమళముగల, మృద్వీకా=ద్రాక్షాలతలయొక్క ('మృద్వీకాగోస్తనీద్రాక్షా' అని య.) అమితాశ్లేష వృత్తి=అతిశయాలింగన వ్యాపారము, కలిగెను. శుక...రాజికి-శుకముఖ = చిలుకలు మొదలైన, ద్విజరాజికిక్ = పక్షిసమూహమునకు, అకలంక...కౌశలము-అకలంకవిలస న=నిర్మలముగఁ బ్రకాశించుచుండెను, శ్యామా=ప్రేంకణపుఁ జెట్లయందలి, 'శ్యామాతు మహిళాస్వ్యయా' అని య.) గురు...కోటికిక్-గురువైభవ=అధికవైభవముగల, అశోక కోటికిక్=అశోకవృక్షసమూహమునకు, అభి...వైభవము-అభినవమును ప్రమద=మిగుల మదించినవియు నైన, అళి=తుమ్మెదలయొక్క, రాగవైభవము=గానవిభవము, పరమ... ప్రతతికిక్-పరమ=శ్రేష్ఠములైన, హంసోత్తమ=హంసశ్రేష్ఠములయొక్క, ప్రతతికిక్ = సమూహమునకు, అప్రతిమాన...నిగుంభనము-అప్రతిమాన = ఈడులేని, పద్మినీ= తామర తీఁగెలయుంపలి, రసగుంభనము = రుచిగుంభనమును, అఖిలభువనైకమోహా కుండు=సకలలోకములను మోహింపఁజేయువాఁడు, ఐన, మాధవునకుక్ =వసంతునకు, వనవాసిరంజనము-ఈవనమునందు, వాసి = వాసముచేయుచుండెడు పక్షివృక్షలతాదుల యొక్క, రంజనము=రంజింపఁజేయుట, అయత్నకార్యవేశము=యత్నములేకయే చేయ నగు స్వల్పకార్యము, అని, కలకంఠ కంఠ ఘంట = కోకిలకంఠమునెడుఘంటను, కమ్మ గాడ్పు, కర్త, మ్రోయించెను. (సకలలోకములను మోహింపఁజేయు వసంతునకు వృక్షాదివనవాసిరంజనము తృణప్రాయ మనుట.)

ఇందలి విశేషార్థము. అతిముక్తపంక్తికిక్ =విరక్తులసమూహమునకు, అతులితా ...వృత్తి-అతులితమైన, ఆమోద=సంతోషముగల, మృద్వీ=సుకుమారస్త్రీలయొక్క, (కామితమయిన,) ఆశ్లేషవృత్తి గలిగె, శుకముఖద్విరాజికి=శుకుఁడు మొదలగు బ్రాహ్మణ సంఘమునకు, అకలంక...కౌశలము. అకలంకమైన, విలసన=విలాసముగల, శ్యామా=

యువతులతోడి ('శ్యామాషోడశవర్షాస్త్రీవృత్తాకారిబానిశా'... అని నానా.)గురు విభవాశోక కోటికి గురువిభవులైన, అశోక=శోకరహితులయొక్క, కోటికి, (అనగా; మునులకు,)అభి...వైభవము-అభినవ=నూతనములైన, ప్రమదా=స్త్రీలయొక్క, అళి=సంఘమందలి, రాగవైభవమును=అనురాగవైభవమును;పరమహంసోత్తమప్రతతికిన్=పరమహంసశ్రేష్ఠులకు, అప్రతిమాన...నిగుంభనము-అప్రతిమానములైన, పద్మినీ=పద్మినీజాతిస్త్రీలయందలి, రసనిగుంభవమును, వసంతునకు=మాధవునకు, అనుర్క్తినిగుంభనమును, వనవాసిరంజనము=మునులయొక్కరంజనము, అయత్నకార్యలేశంబు (నిఖిల లోకములను మోహపఱుచువానికి మునులను మోహింపఁజేయుఁ బెం యనుట.) మాధవునకున్=విష్ణువునకు, వనవాసులరంజనము లేశమాత్రమని ధ్వని.

చ. చిగురుమెఱుంగుసంజలును జిక్కనిక్రొన్ననచుక్కగుంపు లిం
పగుపువ్వురెమ్మ క్రొన్నెలలు నచ్చపుఁబుప్పొడి చిన్నివెన్నెల
ల్గగనతలంబు గప్ప నఖిలక్షణదాభ్యుదయంబు లయ్యు నే
వగఁ బగ లూనెనో సురభివైభవముల్ పథికాంగనాళికిన్. 9

టీక. సురభివైభవముల్ = వసంతవిభవములు, అఖిలక్షణదాభ్యుదయంబులు - అఖిల=ఎల్లవారికిని, క్షణ=ఉత్సవమును, ('క్షణఉద్ధగ్గోషహఉద్ధపత్సవః'అని యమ.) ద= ఇచ్చునట్టి, ఆభ్యుదయము లనెడు, అఖిలక్షణద=నిఖిలరాత్రులయొక్క, ఆభ్యుదయం బులు=శుభోదయములు, అయ్యును, ఏవగన్=ఏతీరున, పగలు=విరోధము లనెడు నహమ్మును. ఊనెనో=ఆవంచించెనో, పథికాంగనాళికిన్=విరహిణీస్త్రీలకు, (వసంత వైభవ మందఱకు మంచిదయ్యును భాంథస్త్రీలపైఁ బగవహించిన దయ్యె ననుట.)

ఉ. ఆతఱి నమ్మహోత్పలహితాన్వయరాజవరుం డుదాత్తభా
వాతిశయప్రకాశితదమానుభవాప్తిఁ దనర్చె నాత్మవి
ద్యోతితనవ్యపాండురగుణోన్నతిఁ జంద్రఘనావలేపవి
ఖ్యాతి నడంచుచున్ గుశలుఁ డై యజనప్రథితానురాగతన్. 10

టీక. హరి. ఆతఱిన్ = అట్టివసంతసమయమున, అమ్మహోత్పలహితాన్వయరాజ వరుండు=సూర్యవంశరాజశ్రేష్ఠుఁడగు ('అరవిందం మహోత్పలం'అని యమ.) హరిశ్చం ద్రుఁడు, ఉదాత్త...భవాప్తిన్-ఉదాత్తభావమునందు, అతిశయప్రకాశిత=మిగులఁ బ్రకాశితమైన, దమ=ఇంద్రియనిగ్రహముయొక్క, అనుభవముయొక్క, ప్రాప్తిచేత, ఆత్మ...ఉన్నతిన్-ఆత్మ=తనయొక్క;విద్యోతిత=ప్రకాశితమై,నవ్య=నుతింపఁదగిన, పాండురగుణోన్నతిన్=పరిశుద్ధగుణాతిశయముచేత, చంద్ర...విఖ్యాతిన్; చంద్ర=

చంద్రునియొక్క, ఘనావలేప=అతిగర్వముయొక్క, విఖ్యాతిని, యజన...రాగతక్-యజన=యాగముచేయుటయందు, ప్రథిత=ప్రఖ్యాతమైన, అనురాగతక్ = ప్రేమగలవాడగుటచేత, కుశలుడై = దర్భలనుధరించినవాడై, (కుశాక్లాతిగృహ్ణాతీతి = కుశలః అని సమాసము.) తనర్చెను, అని యన్వయము.

నల. అతఱిక్, అమ్మహోత్పలహితాన్వయరాజవరుండు=చంద్రవంశరాజశ్రేష్ఠుడైన నలుడు, ఉదాత్త...ఆప్తిక్-ఉదాత్తమైన, భావ=హృదయమునందు, అతిశయముగ బ్రకాశితమైన, దమానుభవ=దమయంతియొక్క, ఆప్తిక్ =, ప్రాప్తిచేత, ఆత్మ...ఉన్నతిక్-ఆత్మ=దేహమందు, విద్యోతిత=ప్రకాశితమైన, నవ్య=నూతనమైన, పాండురగుణ=పాండిమగుణముయొక్క, ఉన్నతిని, చంద్ర...విఖ్యాతి-చంద్ర = కర్పూరముయొక్క, ఘన = దట్టమైన, అవలేప = పూతయొక్క, విఖ్యాతిక్ =ప్రకటనచేత, అడంచుచుక్ = మఱుగుపఱచుచును, ఆజనప్రథితానురాగతక్ - ఆజనప్రథిత=జనప్రఖ్యాతముగాని, అనురాగముచేత (దమయంతియందలి తన యతిశయానురాగమున్యుల కెఱుకపడనీయనివాడై యనుట), తనర్చెను.

తే. అట్టియెడ వేడి మిగుల మర్యాద మీఱ
గలఁచి కూర్తు నానాళీకముల ననుచు స
రస్వతీధరు నిర్మితిప్రౌఢశక్తి
మార్కొనినమేటి గదియ నమ్మనుజవిభుఁడు. 11

టీక. హరి అట్టియెడక, మిగులమర్యాదమీఱక=అమితముగా, వేడి = అడిగి, నానాళీకములక్; నానా=అనేకములైన, అళీకములక్=అబద్ధములను, కూర్తుక్(అనఁగా దబ్బఱలాడింతు ననుట.) సరస్వతీధరు=బ్రహ్మను, నిర్మితిప్రౌఢశక్తి-నిర్మితి=సృష్టియందలి, ప్రౌఢమైన శక్తిచేత, మార్కొనినమేటి(అనఁగా: విశ్వామిత్రుఁడు), కదియఁగా అమ్మనుజ విభుఁడు=హరిశ్చంద్రుఁడు, కర్త. పై పద్యమునందలి క్రియతో నన్వయము.

నల. అట్టియెడక=విరహియై యుండు సమయమున వేఁడి=వేఁడిమి, మిగులఁగా, మర్యాదమీఱక=మితిమీఱునట్లు, కలఁచి=కలఁతనొందఁజేసి, నానాళీకములక=నానాబాణములను ('నాళీకం పద్మమంభోజే బ్జే నాళీకశ్శరశల్యయోః' అని విశ్వ.) కూర్తు ననుచుక, సరస్వతీధరుక=ఈశ్వరుని ('రోధోవక్రాసరస్వతీ,' అని హలా.) నిర్మితిప్రౌఢశక్తిక=మితిలేని సామర్థ్యముచేత, మార్కొనినమేటి; (మన్మథుఁడు.) కదియక=సమీపింపఁగా, అమ్మనుజవిభుఁడు = ఆ నలుఁడు, ఈకర్త పై పద్యమునందలి క్రియతో నన్వయించును.

సీ. ఉచితక్రియల నాస్థ నొనరించి యెడపక
యోమహాభారవియోగభరస

మగ్రనీరాకరమావలికడ సేర్వఁ
గలరె నాసరివచ్ఛఘును లనన్య
జనబుద్ధిఁ జెంది తారని వేడ్కఁ బహుతరా
గమశిఖాప్రమితివిత్తముల నంచి
తనయ సద్భూతిభీమునినుదయోదార
మానసు వేఁడెదనేననియతి

గీ. నరవరాన్వయమణికొమ్మనవసుధా
ధానమూర్తి నాసొమ్మిది యీనె కాంతు
నాయభిమతార్థ మే నొక్కనాఁటి కింక
ననుచు నాత్మమహాశ్రమం బధిగమించి. 12

టీక. హరి. ఉచితక్రియాలక=తగుపూజావిధులను, ఆస్థక=ఆసక్తితో, ఒనరించి, ఓ మహాభారవి-మహాభా=అతిశయకౌంతియందు, రవి=సూర్యుఁడవైనవాఁడా! యోగభరసమగ్ర! (ఇవి సంబుద్ధులు.) నీరాక=నీయాగమనము. రమావలికడక=సంపదలసమీపమున, చేర్వఁగా, నాసరివచ్ఛఘునులు=నాసమానులగు గొప్పవారుకలరే? (లే రనుట.) అనక=అనఁగా, యతి=విశ్వామిత్రుఁడు, కర్త. యజనబుద్ధిక=యాగకరణముందలి బుద్ధిని, చెంది (యాగము సేయ నిశ్చయించినవాఁడనై యనుట.) తారని వేడ్కక=చెడని వేడుకతో, బహు...విత్తముల-బహుళకరమైన, అగమశిఖా=పర్వతాగ్రమాయొక్క, ప్రమితి=ప్రమాణముగల, విత్తములను=ద్రవ్యములను, అంచితనయ (సంబుద్ధి.), సద్భూతిభీమునిక,దయోదారమానసుక,వేఁడెదక,ఏను=నేను, (అడుగుచున్నా నని) నరవరాన్వయమణి=రాజు, కొమ్మ = తీసికొనుము, అనక = అనఁగా, ఐసుధానిధానమూర్తి-ఐసుధా = భూమికి, నిధానమూర్తి! = నిధిస్వరూపమైన హరిశ్చంద్రుఁడా! (సంబుద్ధి). ఇది నాసొమ్మ, ఔనె, (ఇది నాయధీనమైనదే యనుట) నాయభిమతార్థము=నాద్రవ్యమును, ఒక్కనాఁటికిక, కొంతుక=కైకొందును, అనుచు, ఆత్మమహాశ్రమంబు, అధిగమించి=చేరి.

నల. ఉచితక్రియలు,అనాస్థక=ఆసక్తిలేక,అయో (ఇదిఖేదవాక్యము.) మహా...కరమా-మహాభారమైన, వియోగభర=విరహభార మనియెడు, సమగ్రనీరాకరము=పరిపూర్ణసముద్రమును, ఆవలికడ సేర్వక,(తరింపఁజేయుటకనుట,) నాసరివచ్ఛఘునులు=నాసరివారగుమహానుభావులు,అనన్యజనబుద్ధిక=ఇతరుఁడుగాఁడనుమతితో, తారు=తిమరు, ఆర్వగలరే?=ఆర్వఁగలుగుదురా? అని = ఈరీతి ననుకొని, బహు...త్తములక;బహుతర=ఘనమైన,అగమశిఖా=వేదాంతముయొక్క,ప్రమితి=యాథార్థ్యజ్ఞానమును, విత్తములక=మిక్కిలి తెలిసినవారిని, (వివేకవంతులైనవిప్రులనుట).

('విద్ల లాభే', అను ధాతువునకు 'క్విప్' ప్రత్యయాంతమైన 'విత్' శబ్దమునకు 'తమ' ప్రత్యయము రాగా విత్తమశబ్దమైనది.) అంచి=పంపి, సదూహ్యతిక, ఉదయోదారమానసుని, భీముని, తనయను, కేడెదను.(పెద్దల నంపి భీమతనయ నడిగించెద ననుట) నియతిక = భాగ్యముచేత, (భాగ్యంస్త్రీనియతిర్విధిః, అని య.) నరవరాన్వయమణి, కొమ్మ, నవసుధానిధానమూర్తి = నూతనచంద్రునియొక్క మూర్తివంటిమూర్తి గలది, (చంద్ర రేఖవంటి దనుట.) ఇది, నాసొమ్ము, ఔనె = అగునా, ఇక నొక్కఁడానాఁటికి, అభినుతార్థమును, కొంతు నే! పొందఁగలనే! (ఇవి కొకువులు.) ఆత్మక = మనస్సునందు, మహాశ్రమంబుక = అధికాయాసమును, అధిగమించి.

శా. భావం బేవగఁ దద్వశీకృతిదృఢోపాయంబుగా నాతతే
.ర్వ్యావిద్యోతితసంగరాగ్రహత విశ్వామిత్రుఁ డత్యంతశూ
న్యావాసంబులు గా నొనర్చె మతిసృష్టానేకచిత్రక్రియా
ప్రావీణ్యోజ్జ్వలజంతుసంతతులఁ దత్ప్రాసాదదేశంబులక. 13

టీక. హరి. భావంబు=మనస్సు, ఏవగక = ఏరీతినైనను, త...ఉపాయంబు-తద్వశీకృతిక=ఆహరిశ్చంద్ర వశీకరణమందు,దృఢమైన,ఉపాయము గలది, కొక = కొఁగా, ఆతత...గ్రహత-ఆతతేర్ష్యచేత, విద్యోతిత = ప్రకాశింపఁజేయఁబడిన, సంగర=ప్రతిజ్ఞవలనైన, (వసిష్ఠునితోఁజేసిన ప్రతిజ్ఞవలన ననుట.) ('ప్రతిజ్ఞాజీ సంవిదాపత్సంగరః' అని య.) ఆగ్రహత=ఆగ్రహముగలవాఁడగుటచేత, మతి... సంతతులక-మతి=బుద్ధిచేత, సృష్టములై, అనేకచిత్రక్రియా=అనేకాద్భుతకార్యముల యొక్క, ప్రావీణ్యముచేత, ఉజ్జ్వలములైన, జంతుసంతతులక = పశుపక్షిసంఘముల చేత, తత్ప్రాసాదదేశంబులక; తత్ = ఆహరిశ్చంద్రునియొక్క, ప్ర=ప్రకృష్టము లైన, ఆసాద=చెడని, దేశములను, విశ్వామిత్రుఁడు, అత్యంతశూన్యావాసములుగా నొనర్చెను.

నల. భావంబు, ఏవగక=ఏతీరునసైనను,త...ఉపాయంబు-తత్=ఆదమయంతి యొక్క, వశీకృతిక=వశీకరణమందు, దృఢ=స్థిరమైన, ఉపాయముగలది, కొక = కొఁగా=ఆ, తత...ఆమిత్రుఁడు-తతేర్ష్యా = విస్తారమైనయీరసముచేత, సంగరాగ్ర హమందు, హత=హింసింపఁబడిన, విశ్వ=నిఖిలమైన, అమిత్రుండు = శత్రువులుగల యానలుఁడు, అత్యంతశూన్యావాసంబులుగాక-అతి=మిక్కిలి, అంతరహిత=కడలేని, ఆవాసంబులుగాక = గృహములు గలవానినిగా, సృపా...సంతతులక - సృష్ట= సృజింపఁబడిన, ఆనేకములైన, చిత్రక్రియా = చిత్తరువుపనులయొక్క, ప్రావీణ్యము చేత, ఉజ్జ్వలములైన, జంతు=ప్రతిమారూప జంతువులయొక్క, సంతతులక=సంఘ ములుగల, తత్ప్రాసాదదేశంబులక-తత్ = అదయంతికొఱకైన, ప్రాసాదదేశంబు లక=మేడలను, మతిక, ఒనర్చెను. (దమయంతిని వరించుటకు దృఢోపాయచింత

గలవాఁడైయాబిడకు విహారసౌధములఁ గట్టింతు నని మనసున్న సంకల్పించె ననుట.)
[ఇక్కథకే మఱియొక యర్థము, భావము. దమయంతీస్వీకరణమందు దృఢోపాయము
గలవాఁడుకాఁగా నలుఁడు, తత్పాసాదదేశంబులక్=తథావిధములైన మేడలను,
అత్యంతశూన్యావాసంబులగాక-అత్యంతశూన్య=మిక్కిలి నాశరహితమైన, అవాసం
బులక్=స్థితిగలవానినిఁగాఁ, ఒనర్చెను, దమయంతీపాణిగ్రహణమందు దృఢమనస్కుఁ
డైన నలుఁడు తనచిత్తరువుమేడలను విహారయోగ్యములై శాశ్వతములై నిలిచినవానిని
గాఁ దలఁచె ననుట.)

తే. అపుడు నానావనీరక్షణాధికృతులు
వచ్చి కమలధరాన్వయేశ్వరుని బలికి
రెదుటఁ బ్రమదవనక్రోడవిదళితాభి
నవవిజృంభణశాలిప్రసవము [1]లునిచి. 14

టీక. వారి. అపుడు,నానా...కృతులు-అనేకులైన, అవనీరక్షణాధికృతులు=
భూరక్షణాధికారులు,వచ్చి, కమలధరాన్వయేశ్వరుని, [2]కమలధరాన్వయ=సూర్యవంశ
మునందలి, ఈశుక్=రాజునుగూర్చి,ప్రమద...ప్రసవములు-ప్రమద=ప్రకృష్టమదము
గల,వనక్రోడ=ఆడవిపందులచేత, విదళిత=కొట్టఁబడిన, అభినవవిజృంభణ=నూతనవి కా
సముగల, శాలిప్రసవములు=వరియొన్నలు, ఉనిచి.

నల. నానా...కృతులు-నానా=అనేకములైన, వనీరక్షణాధికృతులు=వనాధికా
రులు,కమల...శ్వరుని-కమలధర=కురంగధరునియొక్క,(చంద్రునియొక్క)(స్యాత్క్ష
రంగేఽపికమలః, అని య.)అన్వయముగల ఈశ్వరుని=రాజునుగూర్చి, ప్రమద...ప్ర
సవములు-ప్రమదవన=ఉద్యానవనముయొక్క, క్రోడ=ప్రదేశములయందు, విదళిత=వి క
సితములైన, అభినవవిజృంభణముచేత, శాలి=ఒప్పెడు, ప్రసవములుపుష్పములు, ఎదు
టక్ ఉనిచి, పలికిరి.

చ. నిరుపమదానకేళిమహనీయ వనీవలయంబునన్ నిరం
తరఫలసంపదల్ ద్విజవితానకృత శ్రుతియోగ్యనిర్మల
స్వరములు నర్వా కాలవిలసద్ఘనపుష్పమహావిభూతియున్
నిరతము మించు నిత్తఱి జనించువిశేషము లేమి చెప్పఁగన్. 15

టీక. వారి. నిరుపమదానకేళిమహ (సంబుద్ధి), నీయవనీవలయంబునన్=సీరాజ్య
మునందు,నిరంతరఫలములైన,సంపదలు, ద్విజ...స్వరములు-ద్విజ=బ్రాహ్మణులయొక్క,

---

1 విచ్చి. 2 కమలధరుఁడు సూర్యుఁడనుటకుఁ బ్రయోగము.
శ్లో. పద్మాసనః పద్మధరః పద్మగర్భసమద్యుతిః,
సప్తాశ్వస్సప్తరజ్జుశ్చద్విభుజ స్సాన్య ర్కనదారవిః.

వితాన=యజ్ఞములయందు (క్రతువిస్తారయో రస్త్రీవితానం త్రిషుతుచ్ఛకే,అని య.) కృత=చేయఁబడినది, శ్రుతి=వేదములయొక్క, యోగ్యములైన, నిర్మలస్వరములు, ఆర్వా...విభూతియుక్-ఆర్వాకాలములయందు, విలసత్=ఒప్పెడు, ఘనపుష్ప=వర్షము యొక్క, మహావిభూతియును, నిరతము, మించును, ఇత్తఱిజనించువిశేషములు (ఇపుడు పుట్టినయుపద్రవము అనుట.)

నల. నిరుపమదానకేళిమహనీయ! (సంబుద్ధి.) వసీవలయంబునక్, నిరంతరఫల సంపదలు, ద్విజ...స్వరములు - ద్విజవితాన=పక్షిసమూహముచేత, కృత=చేయఁబడిన శ్రుతియోగ్యములైన,నిర్మలస్వరములు, ఆర్వా...విభూతియుక్-ఆర్వాకాలములయందు, విలసత్ = ప్రకాశించుచున్న, ఘనమైన, పుష్పమహావిభూతియుక్ = పుష్పముల యొక్కకల్మియును, నిరతము = ఎల్లపుడును, మించును; ఇత్తఱి=ఈవసంతసమయమున, జనించు విశేషములు, ఏమిచెప్పఁగ, (ఏమని చెప్పుదు మనుట.)

సీ. మననీవు పాంథుల మదకలకంఠీర
వములు నానానగాంతముల బలసి
కలఁచుఁ బున్నాగంబు లలరేఁ గొమ్ముల మహో
న్నతిగలయనభీకమతుల నైన
గమియు రసాలపుంజముల సారంగసం
తానసంతతశోభమానకిరులు
1కావించు బహుకేళికాసరశ్రేణి య
చ్ఛాంబుజాతము లెల్ల నతనుకీర్తిఁ

గీ. దిరుగుఁ బటుచిత్రకాయముల్ ధీరనినద
ఘనరసోత్కర్షములు సిల్కుగము లెనసి స
మగ్రదర్పకక్రీలనామందలతల
పొలపుఁబట్టుల సురభిప్రభుక్తిఁ గాంచి. 16

టీక. హరి. పాంథులక్ = తెరువర్లను, మదకలకంఠీరవములు = మదించిన సింహములు, నానా, వగాంతములక్-పర్వతాగ్రములయందు, బలసి, మననీవు, పున్నాగంబులు=మగయేనుఁగులు, అలరుఁగొమ్ములక్=ఒప్పెడు దంతములచేత, మహోన్నతిగలయక్ అభీకమతులనైనక్=ధైర్యవంతులనైనను, కలఁచును;రసాలపుంజములక్=చెఱకుగుములను, సారంగ...కిరుల-సారంగసంతాన=ఏనుఁగుగున్నలవలె, సంతత శోభమానములై,కిరులు=పందులు,కమియుక్=కవియును, ఒహు...శ్రేణీ-బహుకేళి=అధికలీలలు

1 కావించు.

గల, కొసర=కొరెనుపోతులయొక్క, శ్రేణి=సమూహము, అచ్ఛాంబుజాతములెల్లన్=స్వచ్ఛమైననీటినంతను, అతనుకీర్తిన్=అధికమైన బురదను, (కీర్తిః ప్రసాదయశసోర్విస్తారేకర్దమేఽపి చ, అని విశ్వ.) కొవించును; పటుచిత్రకొయములు = బలిష్ఠములైన పులులు. (వ్యాఘ్రేపి చిత్రకొయోమృగద్విషః, అని నిఘంటుసారము.)-ధీర... ఉత్కర్షములు, ధీరనినదఘనసరస = మేఘధ్వనులవంటి ధీరధ్వనులయొక్క, (ఇది యుపమానోత్తర పదము.) ఉత్కర్షములు, చిలుక్=నిండుకొన, గములు=గుంపులు, ఎనసి=ఒప్పారి, సమగ్రదర్పక ఖేలన్=పరిపూర్ణమదవిలాసముతోడ, ఆమందలతలపొలపుఁ బట్టులన్ = ఆవులమందలు గల గ్రామసమీప ప్రదేశములయందు, సురభిప్రభుక్తిన్ = ఆవులభోజనమును, కొంచి తిరుగును.

నల. పాంథులన్=విరహులను, మద...రవములు-మదకలకంఠీ=మదించినయాఁడు కోయిలలయొక్క, రవములు = ధ్వనులు, నానా, నగాంతములన్ = వృక్షాగ్రముల యందు ('శైలవృక్షానగావగా'అని య.) బలసి = మొగడుకొని: మన నీవు, పున్నాగములు=పొన్నలు, అలరుఁగొమ్మలన్=పుష్పించిన శాఖలచేత, మహోన్నతి, కల=కలిగిన అనభీకమతులైన; అనభీక=అకొముకులయొక్క (క్రమఃకొమయితాభీకుఃఅని య.) మతులైనన్=బుద్ధులైనను, కలఁచున్=కలఁతనందఁజేయును, రసాలపుంజములన్=తియ్యమామిడి గుంపులను, సారంగ...శోభ - సారంగసంతాన = తుమ్మెదగుంపులయొక్క, సంతతశోభ = ఎడతెగని కాంతితోడ, మానగ = విడువక (తుమ్మెదలకాంతితోఁ గలసి యనుట.) ఇరులు=చీఁకట్లు, కమియును; బహు...జాతములు - బహు = పెక్కైన, కేళికాసరః = క్రీడాసరస్సులయొక్క, శ్రేణియొక్క, అచ్ఛాంబుజాతములు = తెల్లదామరలు; ఎల్లను, అతనుకీర్తిన్ = మన్మథుని కీర్తిని, (కొవించును;) పటుచిత్రకొయముల్ = దృఢములై చిత్రవర్ణములైన శరీరములు గలవియు, ధీరగా...ఉత్కర్షములు - ధీరనినద = గంభీరమైన ధ్వనియందు, ఘన రసోత్కర్షములు = అనూనరాగాతిశయములుగలవియునైన, (పులికోటయం గుతాన్ హాముగలవి యనుట.) నిల్కగములు=చిలుకలగుంపులు, సమగ్ర...పట్టుల-సమగ్రమైన, దర్పకఖేలన = మన్మథవిలాసముచేత, అమందములైన, లతల = తీఁగెలయొక్క, పొలపుపట్టులన్=ప్రదేశములయందు, (మన్మథోద్దీపకము లైనవాసనలుగల తీఁగె లుండెడు స్థలము అనుట) సురభిప్రభుక్తి-సురభి=మనోహరమైన, ప్రభుక్తిన్= ప్రకృష్టమైన భుక్తిని, కొంచి, తిరుగును. ఇందుఁ గొమ్మలనుటకు మొదలు కొమ్మలనుటకుఁ బూర్వప్రయోగము:—

క. "తిమ్ము ధనార్థులపట్టుం, గొమ్మువిపేకాదిసకలగుణశాలినిధా
నమ్మోదిపురారియనుఁగుం, దమ్మును బుధజనము సంతతమ్మును బొగడుఁగా"

(శ్రీనాథుని హారవిలాసము.)

తే. అనుచు విన్నప మొనరింప నవనినాథుఁ
డావిషమపత్రిహింస్రబాధాపగమన
మతిజనితసంభ్రమస్ఫూర్తి మహిమ నుపవ
నాంతసంచారసాదరస్వాంతుఁ డగుచు. 17

టీ. హరి. ఆ, విషమపత్రికఠోరబాణుఁడు, అవనినాథుఁడు=హరిశ్చంద్రుఁడు, హింస్ర...స్ఫూర్తి - హింస్ర = సింహాదిఘాతుకజంతువులయొక్క; బాధను, అపగమన = పోఁగొట్టుట యందలి, మతిజనిత=బుద్ధిచేఁబుట్టిన, సంభ్రమస్ఫూర్తిచేత, మహి=భూమిని, మనుపక్ = రక్షించుటకు, వనాంత...స్వాంతుఁడు=అరణ్యప్రదేశ సంచారమం దాసక్తమైన చిత్తము గలవాఁడు, అగుచు.

నఁ. ఈతీరున విన్నవింపఁగా, అవనినాథుఁడు = నలుఁడు; ఆ, విషము ... మహిమక్ - విషమపత్రి = మన్మథుఁ డనియెడు, హింస్ర=ఘాతుకనివల్లనైన, బాధ యొయక్క, అపగమనమతిక్=పరిహారబుద్ధియందు, జనితమైన, సంభ్రమస్ఫూర్తి=వేగిర పాటుయొక్క, మహిమచేత, ఉప...స్వాంతుఁడు-ఉపవనాంతసంచార = ఉద్యాన వనవిహారమందు, సాదర = ఆదరముతోఁ గూడుకొనిన, స్వాంతుఁడు = చిత్తము గలవాఁడు, అగుచు.

సీ. కొదమతుమ్మెదకప్పుఁ గదిమి కైకొని యొప్పు
హరినీలకోటీర మలవరించి
పికనేత్రములచాయఁ బేర్చి యొచ్చెము సేయ
నేర్చుమాణిక్యకర్ణికలు పూని
చిలుకఱెక్కలడాలుఁ జిదిమి తెమ్మనఁ జాలు
నవహరిన్మణికంకణములు దాల్చి
మగనెమ్మిపురి మించు నెగడనీక యడంచు
[1] పసిఁడినిగ్గులవింతపట్టుఁ గట్టి
గీ. సమదశంబరభేదనసాధనప్ర
కర్షహారిమహోచితాకల్పకలన
నిం పలరి లోహితవధూసమేతుఁ డగుచు
నరిగెఁ బటుశౌర్యలుబ్ధసైన్యములు గొలువ. 18

టీ. ఇందు మొదటినాల్గుచరణములు యర్థము రెంటను సమానము. సమద... కలన-సమదములైన, శంబర=మృగములయొక్క, భేదన=సంహారమునకు, సాధనమై, ప్రకర్ష =అతియముచేత, హారి=ఒప్పుచున్న, మహోచితమైన, ఆకల్పకలన=వేషకలనచేత,

1. పసని.

ఇంపలరి, మోహితవధూసమేతుఁడు=మోహితునితోడను, వధూ=భార్య యగుచంద్ర మతితోడను, సమేతుఁడు, అగుచు, పటుశౌర్యలుబ్ధసైన్యములు - పటుశౌర్య=దృఢ పరాక్రమముగల, లుబ్ధ=బోయలయొక్క, సైన్యములు కొలువ, హరిశ్చంద్రుఁడు మృగా దులు నమ్మి దగ్గఱఁజేరుటకొఱకు వాని వానివర్ణములఁ బోలిన యలంకారములను బూని వేఁటకుఁ బోయెు నని ఫలితార్థము.

నల. సమద...కలనక్ - సమదమూలైన, శంబర భేదన=మన్మథునియొక్క, సాధన= భృంగాదిసాధనములయొక్క, ప్రకర్షను, హరి=హరించుచున్న, మహోచిత మైన, ఆకల్ప కలనక్ = అలంకారకలనచేత, ఇంపలరి, లో...సమేతుఁడు-లో=హృదయమున, హిత వధూ సమేతుఁడు=ప్రియయగుదమయంతితోఁ గూడినవాఁడు, అగుచు, పటు...సైన్య ములు-పటుశౌర్యలుబ్ధ=దృఢపరాక్రమాభిలాషులైన, సైన్యములు, కొలువ, నలుఁడు మధనసాధనమూలైన భృంగాదులను నిరసించుచున్నవస్త్రభూషణములను ధరించుకొని యువ్వనమునకుఁ బోయెు ననుట.

సీ. గంతులు దక్కింతు మెంతయుఁ [1]గదియుషూో
రా రావపరవీరహారుల నైన
మద మడంతుము పోటుమగఁటిమి నెఱపు
భీకరలోలకరవాలకరుల నైన
నలమి గీపెట్టింతు [2]మలుకఁ గోఱలు నూఱి
పైవచ్చుభూదారపతుల నైనఁ
జర్మ మెత్తుదుము రోసమున మీసములు దీం
డ్రించుధీరచమూరురిపుల నైన

గీ. నధిప! మముఁ జూడు మనుచు నుదస్తశస్త
తరమహాఖేటముఖ్యసాధనబలంబు
లెదుట నుదుటునఁ బచరింప నిట్లు కతిప
యాప్తసచివసమేతుఁ డై యరిగి యచట. 19

టీక. హరి. ఘోరారావపరవీరహారులక్ - ఘోరారావ=భయంకరధ్వనులయం దు, పర=ఆసక్తములైన, వీరహారులక్=వీరసింహములను, భీకర...కరులక్-భీకరములై, లోల=కదలుచున్న, కర=తొండములఁను, వాల=పుచ్ఛములును కలిగిన, కరులక్=ఏనుఁగు లను, భూదారపతులక్=పరాశ్రేష్ఠములను; ధీర...రిపులక్ -ధీరములైన, చమూరు రిపులక్ = వ్యాఘ్రములను; ఉదస్త...బలంబులు - ఉదస్త = మీఁదికెత్తఁబడినవియు,

---

1. కొగయుఁ, 2. ములుక.

శస్తతరములు, నైన, మహాఖేట=వేఁటకు, ముఖ్యములైన, సాధన=కుంతాదిసాధనము లు, గల, బలంబులు; కతి...సమేతుఁడు-కతిపయ = కొందఱు, అస్తహితులతోడను, సచివ=మంత్రియగుసత్యకీర్తితోడను, సమేతుఁడు; (ఇందు గంతులు దక్కించుము· మదమడంతుము, గీపెట్టింతుము, చర్మ మెత్తుదుము ; అనువాక్యములు సారస్యయుక్త నిరసన వాచకములు.)

నల. ఘోరారావపరవీరహారుల-ఘోరమైన, ఆరావ=ధ్వనిగల, పరవీరహారు ల=శత్రువీరసింహులను, భీకర...కరుల, భీకరములై, లోల=చంచలములైన, కర వాలకరుల=కత్తులం జేతియందుఁ గలవారిని, భూదారపతులను = భూవరశ్రేష్ఠులను, (అనఁగా రాజశ్రేష్ఠుల ననుట.)ధీర...రిపుల-ధీరచమూ=ధైర్యవంతములైన సేనలచేత, ఊరు=అధికులైన, రిపులను = శత్రురాజులను, ఉదస్త...బలంబులు-ఉదస్త = ఎత్తఁ బడినవై, శస్తతర=మిక్కిలి ప్రశస్తములైన, మహాఖేటముఖ్య=గొప్ప కేడెములు మొదలైన, సాధన=ఆయుధములుగల, బలంబులు=సైన్యములు.

చ. క్షితిపతి గాంచె నభ్యుదితసీధుసమంజసకుంజరాజితం
బతనుఘనాచ్ఛభల్లతిలకౌఘనిశాంత మశాంతనాగభు
క్ప్రితతివికస్వరస్వరతరంగ మభంగభుజంగపుంగవా
యతన మఖర్వగర్వగవయస్థితికాంతము నవ్వనాంతముల్. 20

టీక. హరి. క్షితిపతి=హరిశ్చంద్రుఁడు, అభ్యుదిత...జితంబు - అభ్యుదితమైన, సీధు = మదముచేత, సమంజసములైన, కుంజరములచేత, ఆజితంబు = అప్రతిహతము, అతను...నిశాంతము, అతను = అధికమైన, ఘన = మేఘములవంటి, అచ్ఛభల్లతిలక = భల్లూకశ్రేష్ఠములయొక్క, ఓఘ=సమూహమునకు, నిశాంతము=నిలయము, అశాంత... రంగము, అశాంత=క్రూరములైన, నాగభుక్ప్రితతి = సింహసమూహములయొక్క, వికస్వరమైన, స్వరములగలదియును, అభంగ...ఆయతనము, అభంగములైన, భుజంగపుంగవ= పైనుఁబాములకు, ఆయతనము=ఊనికిపట్టు, అఖర్వ...కాంతముల్, అఖర్వమైన గర్వముగల, గవయ=గురుపోతులయొక్క, స్థితి=ఊనికిచేత, కాంతము=ఒప్పిదము. వనాంతమును, కాంచె నని యన్వయము.

నల. క్షితిపతి=నలుఁడు, అభ్యుదిత...జితంబు, అభ్యుదితమైన, సీధు=మకరందము చేత, సమంజస=ఒప్పుచున్న, కుంజ=పొదలచేత, రాజితంబు, అతను...నిశాంతము-అతను=మన్మథునియొక్క, ఘన=సాంద్రములైన, అచ్ఛములైన, భల్ల=బాణములుగల, (పువ్వు లనుట.)తిలక=బొట్టుగుచెట్లయొక్క, ఓఘ=సమూహమునకు, నిశాంతము, అశాంత...తరంగము-అశాంతములైన (విజృంభించినవి), నాగభుక్ప్రితతి = నెమిళ్లగుంపుల

యొక్క, వికస్వరమైన, స్వరతరంగము, కేకౌధ్వనులు కల దనుట; అభంగ ...తనము- అభంగులైన, భుజంగ పుంగవ=విట శ్రేష్ఠులకు, ఆయతనము, అఖర్వ ... కౌంతము - అఖర్వగర్వమును, గ=పొందిన, వయః=పక్షుల యొక్క, (ఖగ బాల్యాదినోర్వయుః అని యు.) స్థితిచేత, కౌంతము=మనోజ్ఞము, అవ్వనాంతమును, కౌంచె నని యన్వయము.

వ. ఇవ్విధంబున నారాజవంశపావనుండు వనంబు నిరీక్షించుచు మును
మున్న యాతాయాతసరణి గంటకశ్రేణిఁ వారించియు బొదులు పూ
రించియు నురులుతరులతాంతపాళి నెఱపియు శరయంత్రంబులు
వఱపియు సముచితప్రదేశంబుల మెలుకట్టం గట్టియుఁ దెఱలు
సమకట్టియు నాయితం బొనర్చినఁ దదధికారులఁ గటాక్షించుచు
మహాఖేటరమణరమణీయప్రచారుం డై. 21

టీక. హరి. ఆరాజవంశపావనుండు=హరిశ్చంద్రుఁడు, కంటకశ్రేణి=క్షుద్రశత్రువులను, పాదులు=గువ్వపాదులు,ఉరులు, తరు ...పాళి-తరులతలయొక్క, అంతపాళికొనయందు; శరయంత్రములు=బాణయంత్రములు; మేలుకట్లు= మేలైనకట్లు; మహా... ప్రచారుండు-మహా; ఆఖేటరమణ=మృగయాక్రీడయందు, రమణీయప్రచారుండై.

నల. ఆరాజవంశపావనుండు=ఆచంద్రవంశపావనుఁడు (నలుఁడు), కంటకశ్రేణి= ముండ్లు; ఉరులు ...పాళి-ఉరులు=రాలుచుండెడు,తరు=వృక్షములయందలి, లతాంత= పుష్పముల యొక్క, పాళి=సమూహమును; శరయంత్రంబులు=జలయంత్రములు; మహా ...ప్రచారుండు-మహా=శ్రేష్ఠమైన, ఖేటరమణ=ఇంద్రునియొక్క,(ఖే, ఆకాశే, అటంతీతిఖేటాః=దేవతలు,'తత్పురుషేకృతి బహులళ'మిత్యలుక్సమాసః, రమణీయప్రచారుఁడు=మనోహరమైన ప్రచారమువంటి ప్రచారము గలవాఁడై.

క. పరిఫుల్లకేసరావళి
హరి దంతస్ఫురితకాంతు లడర నెదిరినఁ
సరసాస్త్ర పరాయణుఁ డ
య్యురుచిరధృతిశాలి నృపతి యోర్చెం గడఁకఁ. 22

టీక. హరి. పరి...వళి పరిఫుల్ల=జుంజురింపబడిన, కేసరావళి= మెడమీఁది వెండ్రుకలసమూహముగల, హరి=సింహము; దంతస్ఫురితకాంతులు, అడరఁ, ఎదిరినఁ=ఎదురొక్కినఁగా, సరసాస్త్రపరాయణుఁడు = సరసములైనబాణములయందు దాసక్తుఁడు, అయ్యురుచిరధృతిశాలి, నృపతి=హరిశ్చంద్రుఁడు: కడఁకఁ; ఓర్చెఁ=ఓడించెను.

నల. పరి...వళి-పరిఫుల్ల=వికసించిన, కేసర=పొన్నలయొక్క ఆవళి;హరి... కాంతులు-హరిత్ =దిక్కులయొక్క,అంత=కొనలయందు, స్ఫురితములైన, కాంతులు;

సరసాస్త్రపరాయణుఁడు - సరసాస్త్ర = పుష్పాస్త్రుఁడు, పరాయణుఁడు=ఆశ్రయము గాఁ గలవాఁడయ్యెను. (మన్మథునికిఁ లోఁబడినవాఁడనుట.) ఓర్చెక=సహించెను.

క. అతనుబలంబులు వాచా
లతఁ దగ నామేటిదొర సెలసి తానలమ
న్మతి నింపెడుసారంగా
హితము న్సంపేఁగనహర్ష మేపునఁ బొదలన్. 23

టీక. హరి. అతనుబలంబులు = అధికసైన్యములు, వాచాలతఁదగ, ఆమేటి దొర = ఆహరిశ్చంద్రుఁడు, సెలసి = విజృంభించి, తాను, అలమన్ = మతినింపెడు, పైఁబడనుంకించెడు, సారంగాహితమున్ = సింహమును, సంపెక్, కనక=చూడఁగా.

నల. అతనుబలంబులు = మన్మథబలంబులు, వాచాలతక = ఆర్భాటముతో, తగక=ఒప్పగా, ఆమేటి=ఆనలుఁడు, లసితానలము = ప్రజ్వలాగ్ని, అన్మతి=అనుబుద్ధిని, నింపెడు...హితమున్-నింపెడు=నినిచెడు, సారంగాహితమున్ = తుమ్మెదలకు విరోధియైన, సంపేఁగను, ఆహర్షము=అసంతోషము, ఏపునక, పొదలన్=అతిశయింపఁగా, దొరసెక=చేరెను.

మ. బహుళస్కంధసుకేసరస్తబకదీప్రంబుల్మహాస్నిగ్ధముల్
సహసోత్కీర్ణఘనాంకురంబు లగునంచన్మత్తసారంగరా
ట్సహకారంబు లనేకలీల సమయించ న్సాగె నచ్చో మహీ
మహిళాభర్త ధృతిన్ వనప్రియకదంబధ్యానము ల్మీఱఁ గాన్. 24

టీక. హరి. బహుళ ...దీప్రంబుల్-బహుళములైన, స్కంధ=కంఠములయందు, సు=బాగైన, కేసరస్తబక=పూలకుదుములచేత, దీప్రంబులు, మహాస్నిగ్ధములు=క్రొవ్వు చేత బలిసి మిక్కిలినునుపైనవి, సహసోత్కీర్ణ...అంకురంబులు-సహసోత్కీర్ణ = శీఘ్రముగ నెగఁజిమ్మఁబడిన, ఘన=కుంగగడ్డలయొక్క, (కురువిందో మేఘనామా ముస్తా ముస్తకమస్త్రియామ్, అని యమ.) అంకురములుగలవియు అగు, అంచ...కారంబులుక్-అంచత్ =ఒప్పుచున్న,మత్తసారంగరాట్ =మదించినగజపతులకు, సహకారంబులక్ = సమానములైనవి, ఏకలీలక్ =వరాహములను, మహీమహిళాభర్త = హరిశ్చంద్రుఁడు; కర్త. వనప్రియకదంబధ్యానముల్ - వనప్రియ=కిరాతులయొక్క, కదంబ=సంఘముయొక్క, ధ్యానముల్.

నల. బహుళ...దీప్రంబుల్-బహుళములైన, స్కంధ = పెందళ్లచేతను, సుకేసర=మంచియుకరువులచేతను, స్తబక=పూగుత్తులచేతను దీప్రంబుల్ =ప్రకాశించుచున్నవి; మహాస్నిగ్ధములు = మిగులనునుపైనవి, సహ...అంకురంబులు-సహసోత్కీర్ణ=సహసోత్ప్తములైన, ఘనమైన, అంకురంబులు=చిగుళ్లుగలవియు, అంచ...కారంబులు-

అంచత్=ఒప్పుచున్న, మత్త=మదించిన, సారంగరాట్=భ్రమరరాజములుగల, సహకారంబులక=తియ్యమామిళ్లు, అనేకలీలక=అనేకములైన లీలలచేత, మహీమహిళాభర్తధృతిక=నలునియొక్క ధైర్యమును, వనప్రియకదంబధ్వానముల్-వనప్రియకదంబ=కోవిలలగుంపులయొక్క, ధ్వనములు, మీఱగ=, సమయించసాగెను.

తే. అలఘుకాంతారభూదారతిలక మొకటి
యతిశయోద్భిన్నజాలక ప్రతతి యగుచు
నడర నలపంది బలువిడి నడచె నతఁడు
ప్రకటితాత్మీయనూతనప్రదరయుక్తి. 25

టీక. హరి. అలఘు...తిలకము-అలఘు=గొప్పదియగు, కాంతారభూదారతిలకము=మేలైనయడవిపంది, అతి...ప్రతతి-అతిశయమగునట్లు, ఉద్భిన్న=త్రవ్వియఁబడిన, జాలక=వలయొక్క, ప్రతతి, అగుచు, అడరుక, (వలతెంచుకొని పోవఁగా ననుట.) అలపందిక = అవరాహమును, ప్రకటితా...యుక్తిక - ప్రకటితమైన, ఆత్మీయనూతనప్రదర=తన నూతనభాణముయొక్క, యుక్తిక=ప్రయోగముచేత, బలువిడిక, అడచెను = కొట్టెను.

నల. అలఘు...తిలకము - అలఘువైన, కాంతారభూ = వనభూమియందలి, ఉదార=ఉన్నతమైన, తిలకము=బొట్టుగుచెట్టుఒకటి, అతి...ప్రతతి-అతిశయముగా, ఉద్భిన్న=వికసించిన, జాలక=మొగ్గలయొక్క, ప్రతతి=సమూహముగలది, అగుచు, అడరక=కనుపట్టఁగా, అలపు=అలఁతను, అంది, ప్ర=అతిశయమైన, దరయుక్తిక=భంగముచేత, బలువిడినడచెను, = గ్రక్కునదాఁటెను. ప్రకటి...యుక్తి-ప్రకటితమైన, ఆత్మీయ = తన సంబంధియైన, నూతన మగు.

ఉ. మంగళదేవతాప్రభవమందిర మంచుఁ దలవంచియంబకా
సంగతిఁగూర్చుఁడయ్యె వరుసన్వనకుంభినిసీధువాసనా
రంగముసాఁరెసాఁరెనలరాజశిఖామణి తత్పరిగ్రహా
భంగసముద్భటాళిరవభంగులకుఁ మది సంభ్రమించుచుఁ. 26

టీక. హరి. మంగళ...మందిరము-మంగళదేవతా=లక్ష్మియొక్క, ప్రభవ=ఉత్పత్తికి, మందిరము, (సంపదలకు హేతువైనదనుట.) అంచుక=అనుచు, సీధువాసనారంగముక-సీధు=మదవిశేషముయొక్క, వాసనకు, రంగముక=ఉనికిపట్టైన, వనకుంభిని=అడవియేనుఁగునుగూర్చి, అలరాజశిఖామణి=శ్రీహరిశ్చంద్రుఁడు, కర్త. తత్పరి...భంగులకుక-తత్=ఆయేనుఁగుయొక్క, పరిగ్రహ=పట్టుకొనుటయందు, అభంగమగునట్లు, సమత్=రంగోషముతోఁ గూడుకొనిన, భటులయొక్క, అళి=పఙ్క్తియొక్క, రవభం

గులకున్=ఆర్భటులకు, మదిసంభ్రమించును, అంబకోసంగతిన్ = బాణప్రయోగమును, కూర్పఁడయ్యె.

నల. మంగళదేవతా ప్రభవమందిరము = మన్మథునకు విహారస్థానము, అంచు, వనకుంభిని=వనభూమియందు, సీధు...వాసనారంగము-సీధు=మకరందమునకు, వాస=ఊనికియైన, నారంగము=నారింజచెట్టునుగూర్చి, నలరాజశిఖామణీ=నలుఁడు,తత్పరి...భంగులకున్-తత్=ఆనారింజచెట్టుయొక్క, పరిగ్రహముచేత, అభంగములై, సముద్భటములైన, ఆళులయొక్క, రవభంగులకున్ = ఝంకారములకు, సంభ్రమించుచున్ = భయమునొందుచు, అంబకోసంగతి=నేత్రసంగతిని, కూర్పఁడయ్యె నని యన్వయము.

క. తలర కొకజాడ నవకం
దళితమహాబలసమృద్ధిఁ దరియించుచుఁ బ
ల్వలలక్ష్యోజ్జ్వల్యముఁ గను
పులినమ్ముల నించె లీల భూవరుఁ డచటన్. 27

టీ. హరి. నవ...సమృద్ధిన్-నవ=నూతనముగ, కందళిత = అంకురింపఁబడిన, మహాబలసమృద్ధిన్ = సత్వసమృద్ధిచేత, పల్వలలు = ఎక్కువవలలను, తరియించుచు, అక్ష్యోజ్జ్వల్యమున్ - అక్షి = నేత్రములయొక్క, ఔజ్జ్వల్యమున్ = ప్రకాశమును, కనుపులిన్ = చూచెడుపులిని, భూవరుఁడు = హరిశ్చంద్రుఁడు, కర్త. అమ్ములన్=బాణములను, వించెను = నిండించెను.

నల. భూవరుఁడు = నలుఁడు, కర్త, తలరక = చలింపక, ఒకజాడన్=ఒకప్రకారమున, నవ...సమృద్ధిన్-నవకందళిత = నూతనముగపీచుచుండెడు, మహాబల=వాయువుయొక్క, సమృద్ధిని, తరియించును, పల్వలలక్ష్యోజ్జ్వల్యమున్-పల్వల=పడియలయందు, అక్ష్య=చూడఁ దగిన, ఔజ్జ్వల్యమును, కను = కనిన, పులినమ్ములన్ = ఇసుకదిబ్బలను, లీలన్ =విలాసముచేత, ఇంచెన్ =కోరెను.

చ. ఉరుశిఖరద్రుమంబుల నవోదితబుక్కులేంద్రమండలీ
గరిమ మడంచుభూరిఫలకాండరుచుల్ గని సంస్మరించె నా
హరిహయకాంతిశాలి యసితాక్షీకఠోరపయోధరాధ్వవి
స్ఫురితతమోపసర్పణవిశోభిమహచ్ఛవిరోచనాంశువుల్. 28

టీ. హరి. ఉరిశిఖరద్రుమంబులన్ - ఉరుశిఖర = గొప్పపర్వతములయందలి, ద్రుమంబులన్=వృక్షములయందు, నవోదిత...గరిమము; నవ=నూతనములై, ఉదితములైన, బుక్కులేంద్ర = ఎలుఁగుబంటులయొక్క, మండలీ = సమూహముయొక్క,

1 రోచనాంశుల్.

గరిమనుఁ = గౌరవమును, అడంచు...రుచుల్ - అడంచునట్టి, భూరి = గొప్పవైన, ఫల=ములుకులుగల ('ఫల మిష్వగ్రే సన్యే ఫలకేఽతీపలే ధనే ఫాలే, అని నానా.) కాండ = బాణములయొక్క, రుచుల్ = రుచులను, కని, ఆహారిహాయ కాంతిశాలి = ఇంద్రునియొక్క కాంతి వంటి కాంతిగలిగినవాఁడు. (హారిశ్చంద్రుఁడు), అసితాక్షీ... రోచనాంశువుల్ - అసిత = నల్లనివియు, అక్షీకఠోరములును, పయోధరాధ్వ=ఆకాశ మందు, విస్ఫురితములైన, తమః = చీఁకట్లయొక్క, ఆపసర్పణ = అడఁచుటచేత, విశోభితములై, మహోచ్ఛ = మిగులస్వచ్ఛములైన, విరోచన=సూర్యునియొక్క, అంశు వుల్ = కిరణములను, స్మరించెను.

నల. ఊరుశిఖరద్రుమంబులక్ - ఊరు=గొప్పవైన, శిఖరద్రుమంబులక్ =వృక్షవిశేష ములయందు (తాటిచెట్లయం దనుట.) నవోదిత...గరిమము, నవమై, ఉదితమైన, బుుక్ష కులేంద్రమండలీ = చంద్రమండలమునియొక్క, గరిమను, అడంచు...రుచుల్ -అణఁ చునట్టి, భూరి = గొప్పవైన, ఫల=పండ్లయొక్క, కాండ = సమూహమునియొక్క, రుచుల్ =ఎట్టినికాంతులను, కని=చూచి, ఆహారిహాయ కాంతిశాలి=మన్మథునియొక్క కాంతివంటి కాంతిగలయానలఁదు, అసితాక్షీ...అంశువుల్ - (అసితాక్షీ=దమయంతి యొక్క, కఠోరపయోధరాధ్వ=కఠినస్తన మార్గమందు ('స్త్రీస్తనాభ్రాపయోధరా' అని యమ.) విస్ఫురితమై, ఉపసర్పణ=పరిప్రాప్తిచేత, విశోభి=ప్రకాశించుచున్న, మహోచ్ఛవి=అధికకాంతిగల, రోచన=గోరోచనమునియొక్క, అంశువుల్ =కాంతులను, స్మరించె నని యన్వయము. ఇం 'దసితాక్షీ' యనుచోఁ దెనుఁగుషష్ఠి.

"క. స్త్రీలింగ శబ్దవితతికి, నోలిక దుది దీర్ఘ ముదుప నుండును దెనుఁగై
కీది యొకొఱరళ,బ్దాళి విసర్జించి నిర్జితాసుర ! కృష్ణా!"

ఇందు స్మరణాలంకారము. లక్షణము. "సదృశానుభవా దస్యస్మృతి స్మరణ మువ్యతే."

క. ఈకరణి నతనుశరభా,లోకాద్భుతభీమభూవిలోకనరసలీ
లాకలనోత్సాహి యతం,డాకాసనమధ్య1వీథి నరుగుచు నొకచోఁ.

టీ. హరి. అతను...నోత్సాహి-అతను=గొప్పవైన, శరభములచేత, అద్భుతమై, భీను=భయంకరమైన, భూమియొక్క,విలోకన=చూచుటయందు, రసలీలాకలన=రుచి లీలయొక్కప్రాప్తిచేత, ఉత్సాహియైన, అతండు=ఆహారిశ్చంద్రుఁడు, శరభమృగము లుండుభూమిం జూచుటయం దుత్సాహముగలవాఁడై యనుట)

నల. అతను...నోత్సాహి-అతనుశర = మన్మథబాణములయొక్క, భా=కాంతి

---

1 పీము.

వంటి కాంతిగల, ఆలోక=చూపులచేత, అగ్భుతమైన, భీమభూ=దమయంతియొక్క, విలోకనన=చూచుటయందలి, లీలాకలనముచేత, ఉత్సాహితమైన, ఆతండు=అనలుఁడు...

సీ. అతిబహులహరిసంతతులు 1పాలించు ను
త్కటతటమండనాగముల నెచట
నుద్దండపుండరీకోత్కరంబులు సారె
మనుచు సారంగడింభముల నెచటఁ
బ్రచురమేచకశతపత్రశిఖావళి
వడి భుజంగులయల్క లూడుపు నెచట
ననురక్తి జేచు నూతనసారసాటోప
మొంటికాండ్రకుఁ బెంపు లొసఁగు నెచటఁ

గీ. నట్టినిరుపమామృతకమలాకరంబు
సంతతామోదితామరసవనవైభ
వాంచితము గురుచరణమహోగ్రమంబు
మానసానందముగఁ గాంచె మనుజవిభుఁడు. 30

టీ. హరి. మనుజవిభుఁడు = హరిశ్చంద్రుఁడు, ఎచట, అని...సంతతులు-అతిబహుళములైన, హరిసంతతులు = సింగపుగుమ్ములు, ఉత్కట...నాగములక్-ఉత్ = ఉన్నతములైన, కీటతట=గండస్థలములు, మండ=అలంకారముగాఁగల, (మండశబ్దము మడిభూషాయాం, అనుధాతువుయొక్కయచ్ప్రత్యయాంతము 'నందిగ్రహిపచాదిభ్యో ల్యుణిన్యచఃఁ'అనివ్యుత్పత్తిచేత) నాగములక్ = ఏనుఁగులను('మతంగజోగజోనాగఃఁ'అని యమరము) పాలించునో, ఎచట, ఉద్దండ...రంబులు-ఉద్దండములైన, పుండరీకోత్కరంబులు= పెద్దపులుల గుంపులు (వ్యాఘ్రేఽపి పుండరీకోనా, అని యమరము) సారంగడింభములక్ = లేడిపిల్లలను, సారె = మాటిమాటికి, మనుచునో, ఎచట, ప్రచుర...శిఖావళి-ప్రచురమైన, మేచక=పురికన్నులయొక్క (సమా చంద్రక మేచకా, అని యమరము) శత= అనేకములుగల, పత్ర=తోకలుగల, శిఖావళి=నెమళులమూఁక, భుజంగులయల్కలు= ఆఁడుపాములయొక్క పొలయల్కలను, ఈడుపునో, ఎచట, అనురక్తి=అనురాగము చేత, నూతనసారసాటోపము, నూతనమైన, సార=బలముచేత, సాటోపము=అట్టోప సహితమైన జేఁచు = ఈనకము, ఒంటికొండ్రకుఁ = పందులకు, పెంపులు = అభివృద్ధులు, ఒసఁగునో, అట్టి, నిరు...ఆకరంబు, అట్టి నిరుపము = ఈడులేని, అమృతకమలా=మోక్షలక్ష్మికి ('శ్రేయోనిశ్శ్రేయసామృతమ్' అని యమరము) ఆకరంబు=స్థానము;

1. లాలించు.

సంతతా...వాంచితము - సంతత = ఎల్లప్పుడు, ఆమోదిత = సంతోషపెట్టఁబడిన, అమరులుగల, సవన = యజ్ఞములయొక్క, వైభవముచేత, అంచితము = ఒప్పునది. అగు, గురు...శ్రమంబు-గురుచరణ = వసిష్ఠునియొక్క (యనుట.)మహాశ్రమంబును, మానసానందముగ, కొంచెను.

నల. మనుజవిభుఁడు = నలుఁడు, అతి...సంతతులు-అతిబహు=అసంఖ్యాక ములైన, అనూరి = అలలయొక్క, సంతతులు, ఉత్కట...నాగముల - ఉత్కట = ఎత్తైన, తట = దరులకు, మండన = అలంకారములైన, అగములక్ = వృక్షములను, ఉద్దండ...త్కరంబులు-ఉద్దండ = ఉన్నతనాళములుగల, పుండరీకోత్కరంబులు= తెల్లదామరలు, సారంగడింభములక్=కొదమ తుమ్మెదలను, ప్రచురములైన, మేచక శతపత్ర = నల్లదామరలయొక్క, శిఖా = అగ్రములయొక్క, ఆవళి, భుజంగుల యల్కలు-భుజంగుల=విటీవిటులయొక్క ('భుజంగశ్చ భుజంగా శ్చ భుజంగాః' అని ఏకశేషవృత్తి, 'పుమాఁక స్త్రియా' అని వ్యా. సూ.) ఆల్కలు = పొలయల్కలు, అనురక్తి...టోపము-అనురక్తిని, చేఁచు=పుట్టించు, నూతనములైన, సారస = హంస విశేషములయొక్క, అటోపము = సంభ్రమము, ఒంటికొండ్రకు = వియోగులకు, పెంపులు = నాశములు, (కొర్వ్యముల ననుట.) అట్టి, నిరుపమైన, అమృత=ఉదక ముగల, ('పయః కీలాలమమృతమ్' అని య.) కమలాకరంబు = కొలనిని, సంతతా... వాంచితము - సంతతము, ఆమోది = పరిమళించుచున్న, తామరవన = పద్మవనము యొక్క ('పంకేరుహం తామరసమ్' అని య.), వైభవముచేత అంచితము, (ఇది కొలనికి విశేషణము.) గురు...శ్రమంబు-గురుచరణ=అధికసంచారముచేత, మహత్ = అధికమైన, శ్రమంబు = ఆయాసము, నాశన = పోవుటుల, సానందముగ = ఆనందముతోఁగూడను, కొంచెను

చ. వనరుహకందమూలఫలవారిలవంబులె యాత్మవృత్తిసా
ధనము లొనర్చుచున్ శ్రుతిహితస్వరవైఖరు లుచ్చరించుచున్
మనుశుభదీప్తిదీప్తభువనద్విజరాజులరచ్చ లచ్చటన్
గనుఁగొని సాంద్రవిస్మయవికాసవిభాసితమానసాబ్జుఁడై. 31

టీక. హరి. వన...లవంబులు-వనరుహ = వన్యములైన, కందమూలఫలములును, వారిలవంబు, (ఈవస్తువులు) ఆత్మవృత్తిసాధనములు, ఆత్మవృత్తి = తమజీవమునకు, ('వృత్తిర్వర్తనజీవనే' అని అమ.) సాధనములు (గా), శ్రుతివైఖరులు-శ్రుతి=వేదము యొక్క, హితస్వరవైఖరులు, శుభ...రచ్చలు = శుభదీప్తిచేత దీప్తములైన, భువన= లోకములుగల, ద్విజరాజుల = బ్రాహ్మణశ్రేష్ఠులయొక్క (ఋషులయొక్కయనుట), రచ్చలు = గోష్ఠులు, ఆచ్చట, కనుఁగొని, సాంద్ర...మానసాబ్జుఁడు-సాంద్ర=అతి

శయమైన, విస్మయవికాస = ఆశ్చర్యవికాసముచేత, విభాసిత = ప్రకాశింపఁజేయఁబడిన, మానసాబ్జుఁడు = మనఃపద్మము గలవాఁడు.

నల. వన...లవంబులు-వనరుహ = తామరలు, కందమూలఫలములు, వారి లవంబులు = జలబిందువులు, శ్రుతి...వైఖరులు-శ్రుతిహిత = చెవులకింపైన, స్వరములయొక్క వైఖరులు, శుభ...రచ్చలు-శుభదీప్తచేత, దీప్త = ప్రకాశమానము లైన, భువనద్విజరాజుల = జలపక్షిపంక్తులయొక్క, రచ్చలు = కలకలధ్వనులు. ('భువనం ఖాంబు లోకేషు' అని నానా.)

సీ. పరమాత్మవాసనాప్రతిపాదకం బైన
పద్మాసనంబునఁ బరిఢవిల్లి
వలమానకమలసంవాసికుండలిపూర
కానిలంబునరోమహర్ష మొంది
సత్త్వైకభావనా సమధికానంద కం
దళమున నేత్రకోణములు మొగిచి
సంశ్రితకల్యాణసంపత్కరణదీప్త
దివ్యప్రభావాప్తిఁ దేజరిల్లి
తే. యమరు విధిహరి వర్ణనీయాతిలబ్ధి
వర్ణతాశాలి హంసాన్వవాయముఖ్య
గురుఁ బ్రచేతఃప్రకీర్ణాచ్ఛగుణమనోజ్ఞ
మూర్తి నురుకీర్తి [1]నాచక్రవర్తి గనియె. 32

టీక. హరి. పర...పాదకంబు - పరమాత్మవాసనా = పరబ్రహ్మవాసనను బ్రహ్మధ్యానము ననుట.), ప్రతిపాదకంబు = నిరూపించునది ఐన, పరిఢవిల్లి=ప్రవర్తించి, పద్మాసన లక్షణము.—కళాపూర్ణోదయము. పంచ. ఆ.

"సీ. దక్షిణపాదంబు దక్షిణాంకమునన, దక్షిణాపాదంబు దక్షిణాంక
మున నిడి యిరుగేలు వెనుకగా వీడ్వడ, నింగుడించి బొటవ్రేళ్లు దగులఁబట్టి
యూరమువైఁ జుబుకాగ్ర మొనరంగ హత్తించి, దృష్టి నాసాగ్రసుస్థితము సేసి
యునికి పద్మాసన మన నొప్పు నిందుఁ గొం, దఱు చుబుకవ్యవస్థానియమము
తే. చెప్పరొకకొంద ఱూరుసుస్థితిఁగనఁదగు,దోయి యుత్తానముగ నిడి తొడలనడుమ
నట్ల పాణులు నిలిపి నాసాగ్రదృష్టి, యగుచు మునికి పద్మాసనం బండ్రు బుధులు.

---

1 యాచక్రవర్తి.

తే. అనఘ! తుదఁజెప్పినట్టి పద్మాసనవిధి,యందుఁ జుబుకాగ్రమునుహృదయమునఁజేర్చి
రాజదంతమూలంబున రసన చేర్చి, వాయుకర్షణ మొయ్యనఁ జేయవలయు.''

వల...నిలంబున-వలమాన=చలించుచున్న, కమల=మూలాధారకమలమందు;సంవాసి=
ఉండెడు, కుండలి = కుండలిశక్తియందలి, పూరకానిలంబునక=పూరకవాయువుచేత,
రోమహర్షము=గగుర్పాటు, సత్యైక్య...కందళమున-సత్య = సత్యబ్రహ్మమునందలి,
ఐక్యభావనా=ఐక్యానుసంధానముచేత,సమధికమైన,ఆనందకందళమునక=సంతోషాతి
శయముచేత, సంశ్రిత...ప్రభావాప్తిక-సంశ్రిత=ఆశ్రితులకు, కల్యాణసంపత్ =
శుభసంపదలును, కరణ = చేయుటయందును, దీప్తమైన, దివ్యప్రభావమునొక్క.,
ఆప్తిక=కలిమిచేత,విధి...కాలి-విధిహరి=బ్రహ్మవిష్ణువులచేత, వర్ణనీయ=పొగడఁదగిన.
అతిలబ్ధవర్ణకా=అత్యంత వైచక్షణ్యముచేత, కాలి=ఒప్పువాని, హంసాన్వయముఖ్య
గురుక=సూర్యవంశమునకుఁ బ్రధానగురువైనవాని, ప్ర...మూర్తిక-ప్ర = అధిక
ముగా. చేతఃసమనస్సునందు, ప్రకీర్ణ=వ్యాప్తమైనవాని, అచ్ఛగుణ=నిర్మలగుణముల
చేత, మనోజ్ఞమూర్తియైనవాని (వసిష్ఠు ననుట.) అచక్రవర్తి = ఆహరిశ్చంద్రుఁడు,
కనియెక=చూచెను.

నల. పర...పాదకంబు-పరమ=శ్రేష్ఠమైన, ఆత్మవాసనా = స్వకీయపరిమళ
మును, ప్రతిపాదకంబు = పుట్టించునది, ఐన, పద్మాసనంబునక=తమ్మిగద్దియయందు,
వల...కొనిలంబున-వలమాన=కదలుచున్న కమలములపలన, సంవాసి=వాసించుచున్న
దియు, కుండలి=సర్పములకు,పూరక=ఉదరపూరకమునైన, అనిలంబున (మలయమారు
తముచే ననుట.)సత్యైక్య...కందళమునక-సతి=తనప్రియురాలితోడ, ఐక్య=కలయుట
యొక్క., భావనా=ధ్యానముచేత, సమధికమైన, ఆనందకందళముచేత, సంశ్రిత...
వ్యాప్తిక-సంశ్రిత=ఆశ్రయింపఁబడిన, కల్యాణసంపత్ = కాంచనసంపదలుగల,
(''కల్యాణ మర్జునం భూరి'' అని య.) కరణ=దేహముయొక్క., ('కరణంసాధకతమ
క్షేత్రంగా తేంద్రియేష్వపి' అని య.)దీప్త=ప్రకాశమానమైన, దివ్యప్రభయొక్క.,
ఆవాప్తిక=ప్రాప్తిచేత, విధిహరి=బ్రహ్మావాహనమైనది, వర్ణ...కాలి-వర్ణనీయమై,అతి
లబ్ధ=పొందఁబడినది, వర్ణకా=వన్నెగలుగుటచేత,కాలి=ఒప్పునట్టిది. ప్రచేతః=వరుణుని
యొక్క., ప్రకీర్ణ=వింజామరముభంగి, ('చామరంతు ప్రకీర్ణకమ్' అని య.)అచ్ఛగుణః=
స్వచ్ఛగుణముచేత (చల్లందనముచే ననుట.) మనోజ్ఞమైన, మూర్తిక=శరీరముగలది,
అగు హంసాన్వయముఖ్యగురు = హంసవంశశ్రేష్ఠమును, అచక్రవర్తి=ఆనలుఁడు,

గీ. కాంచి యడఁకువతో మహీకాంతతిలకుఁ
డాత్మజప్రమదాన్వితుఁ డగుచు నవన
తాంగుఁ డై విస్మయప్రకంపాదరములు
గొమరు మిగులఁ గరాబ్జము ల్గూర్చి పట్టె. 33

టీక. హరి. మహీకాంతతిలకుఁడు = హరిశ్చంద్రుఁడు, ఆత్మజప్రమదాన్వితుఁడు-ఆత్మజ=కుమారుఁడగు లోహితునితోడను, ప్రమదా=భార్యయగు చంద్రమతితోడను, అన్వితుఁడు, అగుచు, కరాబ్జములర్చిపట్టెను = నమస్కరించె ననుట.

నల. మహీకాంతతిలకుఁడు = నలుఁడు, ఆత్మజప్రమదాన్వితుఁడు-ఆత్మ = మనస్సునందు, జ=పుట్టిన, ప్రమద = సంతోషముతోడ, అన్వితుఁడు=కూడుకొనినవాఁడు, అగుచు, అవనతాంగుఁడై=పొంచికొనియున్నవాఁడై, కరాబ్జములు = హస్తకమలములు, కూర్చి=(హంసయందుఁ) గూర్చి పట్టెను.

వ. అప్పు డప్రతిమానమనుజాలాపరాజితవృత్తి యగు నప్పతంగకుల గురు శిఖామణి కన్నులు దెఱచి కనుంగొని పక్షిపాతప్రకాశం బొనరించి యతికరుణోక్తుల నిట్లనియె. 34

టీక. హరి. అప్పుడు, అప్రతిమాన...వృత్తి-అప్రతిమాన=ఈడులేని, మను=మంత్రములయొక్క, జాల = సమూహమునయొక్క, అపరాజిత=అప్రతిహతమైన, వృత్తి=ఆవృత్తిగలవాఁడు, అగు, అప్పతంగకులగురుశిఖామణి = అనూర్యవంశగురుశ్రేష్ఠుఁడు, (అనఁగా ఏనిష్ఠుఁడు). ('పతంగో పక్షిసూర్యా చ' అని యమ.) పక్షిపాతప్రకాశంబు=పక్షీకరణము, ఒనరించి, అతికరుణోక్తులన్, అతికరుణ=మిగులదయతోఁగూడుకొనిన, ఉక్తులన్=వాక్యములతో.

నల. అప్రతి...వృత్తి-అప్రతిమానములైన, మనుజాలాప = మానుషవాక్కులచేత, రాజితమైన, వృత్తి=వర్తనముగలది, అగు, అప్పతంగకులగురుశిఖామణి = ఆపక్షికులశ్రేష్ఠమైనహంసము, పక్షిపాతప్రకాశం బొనర్చి = తెక్కలువిదిర్చికొని, అతికరుణోక్తులన్=అత్యంతదీనాలాపములతో.

సీ. చలితసత్త్వజరతిసతతాంధ్యజనని మ
దాయత్తమానసజాయమాన
రాగైకనిధి హితప్రతతి విశ్లేషరు
జాభరావేదిని సంభృతాతి
నవ్యసంహనన సంతతినితాంతాఖేట
వృత్తి నీయట్టిలోకోత్తరునకుఁ
దగునె యీయాయదయకృత్యంబు నీచిత్తంబు
నన్నిడు మయ్య! యో నరవరేణ్య!
గీ. పుడమి ననుభూతకారుణ్యబుద్ధి మెఱయఁ
బ్రోవవేని తద్ధాత్రీప్రజావనమున

కకట! గతి యొండు గలదె? నిత్యశుచిభాను
కులన్నృపాలచరిత్రము ల్దలఁపవలదె? 35

టీక. హరి. ఓనరవరేణ్య = ఓహరిశ్చంద్రమహారాజా ! నితాంతా ...వృ త్తి- ని తాంతమైన, ఆఖేటవృ త్తి= వేఁట, ఇదిక త్త. చలిత ...రతి-చలితమైన, సత్వజ=జంతువుల యందుఁబుట్టిన,రతి=ప్రేమగలది,సతతాంధ్యజనని-సతత=ఎల్లపుడు, అంధ్య=అంధతకు, జనని(కారణమైన దనుట , మదా...నిధి-మద=మదమునకు, అయ త్త=అధీనమైన, మా నసమునందు;జాయమాన=పుట్టెడు, రాగ=మాత్సర్యమునకు, ఏకనిధి=ముఖ్యస్థానమైన ది, హిత ...దిని- హితప్రతతి=ఇష్టులసమూహము యొక్క, విశ్లేష=వియోగము చేసైన, రుజాభర=తాపాతిశయమును, ఆవేదిని=సంపాదించునది, సంభృ...సంతతి - సంభృత= భరింపఁబడినది, అతినవ్యులైన, సంహనన=హింసాకర్మముల యొక్క, సంతతి=పరంపర గలది. ఈయదయకృత్యమును, నీచిత్తమున విడువుము. అయ్యయో! ఇది భేదవాక్యము. అను...బుద్ధి-అనుభూత=కారుణ్యముగల, బుద్ధి, మెలియక = కలయునట్లు, తద్ధాత్రీ ప్రజావనమునకుక=అధూప్రజల యొక్క సంరక్షణమునకు, గతి = దిక్కు, ఒండు= ఇతరము, కలదె ? (అనఁగా లే దనుట.) నిత్య...చరిత్రముల్ - నిత్యశుచి=నిత్యపవిత్ర ములైన, భానుకులనృపాలచరిత్రముల్ =సూర్యవంశపురాజుల చరితలు, తలఁపవలదో ?

నల. ఓనరవరేణ్య! ఓనలమహారాజా! జనని, చలితమైన,సత్వ=బలముగలది, జర తి=ముదుసలి, (ఈశబ్దమునకు—'జీర్యతేరత్నైన్' అను వ్యా. నూ. ఆధారము.)సతతాం ధ్య=పెనుచీఁకు, జాయ=భార్య, మదాయత్తమానస-మత్ =నాయందు, అయత్త=అధీ నమైన, మానసముగలది, మాన...నిధి-మానరాగ=అభిమానానురాగములకు, ఏకనిధి= ముఖ్యమైననిధానము. హితప్రతతి=ఇష్టజనసమూహము, విశ్లేష...వేదిని-విశ్లేష=నా యొడబాటువల్లనైన, రుజాభర=పీడాభరమును, ఆవేదిని=ఎఱుఁగనియది, సంతతి=సం తానము (పిల్లలనుట.)సం...సంహనన-సంభృత=భరింపఁబడిన, అతినవ్య=మిక్కిలిశీఁత మైన, సంహనన=అవయవములుగలది, ('గాత్రం వపుస్సంహననం' అని య.) నితాంతా ఖేటవృత్తి-నితాంత=మిక్కిలి, ఆఖేటవృత్తి=ఖేచరవృత్తిలేనిది, (ఎగురుటకు శక్తిలేని దనుట.) ఓయయ్యా, యీయదయకృత్యమును, నీచిత్తమున విడువుము. నన్ను=నన్ను, భూతకారుణ్యబుద్ధితోడ, ప్రోవవేని=రక్షింపకపోయితివా, త...వనమునకు - తత్ =అ, ధాత్రి=తల్లియొక్కయు, ("ఏసుమత్యా మామలక్యా ముషమాతరి మాతరి, ధాత్ర్యాం చ ధారయిత్ర్యాం చ ధాత్రీశబ్ద ఉదాహృతః" అని లింగాభట్టీయము.) ప్రజా=సంతా నముయొక్కయు, ("ప్రజా స్యాత్సంతతౌ జనే" అని య.) ఆవనమునకుక=రక్షణము నకు, నిత్య...చరిత్రముల్ -నిత్యములైన, శుచిభానుకుల=చంద్రవంశమునందలి, నృపా ల=రాజుల యొక్క, చరిత్రములు. (ఇం దఖేటవృత్తి యనుపదమును పశ్చాంతరమున సం

బుద్ధిగను నన్వయింపఁదగును.అఖేటవృత్తి=అనవద్యమైన వర్తనముగలవాఁడా! 'పూయ కుత్సితావద్య ఖేటగర్హ్యాణకాస్సమాః' అని యు.) ఇక్కడివి శ్రీనాథుని పద్యమునందలి యర్థము నించుమించుగ నిందుఁ బొందుపఱచియున్నాఁడు.

సీ. "తల్లి మదేకపుత్త్రిక పెద్ద కన్నులుఁ, గాన విప్పఁడు మూఁడుగాళ్లముసలి
యిల్లాలు కడుసాధ్వి యేమియు నెఱుఁగదు, పరమపాతివ్రత్యభవ్యచరిత
వెనుకముందఱ లేదు నెవ్వరైనచుట్టంబు, లేవడి యింతేని జీవనంబు
కానకకన్నసంతానంబు శిశువులు, జీవనస్థితి కేన తావలంబు

తే. కృప దలంపఁగదయ్య! యో నృపవరేణ్య!
యభయ మీవయ్య! యో తుహినాంశువంశ!
కావఁగదవయ్య! యర్థార్థికల్పశాఖి!
నిగ్రహింపకు మయ్య! యో నిషధరాజ!" (శృం. నై.)

ఇతర గ్రంథములయందును నిట్లె యున్నది.—

మ. "ఇది నాతల్లి శతాబ్దవృద్ధ ఇది నాయిల్లా లన స్మృద్ధ య
ల్లది నాకూఁతురు కోడ లల్లయది వాఁ డాత్మోద్భవుం డిందు న
మ్మది నుండం దగె నిట్టిపట్టున లసన్మార్గప్రచారంబులన్
బొందఁజేయుము పూతనామహిమ నుదూర్భరిప్రతాపోదయా!"

సీ. "సంతతాశ్రిత జనాశయు నన్ను రక్షింపు, ధూధరక్షోపాయ తూపధేయ!
మన్నింపుమీ నీడమహితవాసుని నన్నుఁ దతసదోరాధికాదరవిధేయ!
కృపఁ జూడవే మానసేష్టవర్తను నన్నుఁ, బటుయశోదానందభాగధేయ!
సైరింపవే నన్ను సర్వదాఖేటుని, నరకాంతనవనీయ నామధేయ!

తే. గురుమనీషఁ బితామహు గురుతఁ గన్న
నీకు మావంటివారెల్ల నిసువు లగుట
వేగ మను మని దీవించి విడువవయ్య!
నఖిలజనశివతాతీత! నిషధనేత!"

క. అని శకలితఖలసంవి, త్ఖని విశ్వామిత్రుఁ డవగతనయమదుక్తుల్
వినుమయ్య శమధనాగ్రణి, వనగతుల న్వేఁట లాడవల దెప్పాటన్.

టీక. హరి. అనిశ...ఖని-అనిశము, కలిత=పొందఁబడిన, ఖలసంవిత్=దుష్ట ప్రతిజ్ఞకు ('సంవిదాగూః ప్రతిజ్ఞానం' అని యు.) ఖని = ఆకరమైనవాఁడు, ('ఖనిః స్త్రియామాకరస్యాత్ 'అని యు. మఱవనిదుష్ప్రతిజ్ఞ గలవాఁడనుట.) విశ్వామిత్రుఁడు, అవగతనయ మదుక్తుల్-అవగత = పొందఁబడిన, నయ = నీతిగల,మదుక్తుల్ = నా

మాటలు, వినుము. అయ్యశమ...గతులక్ - ఆ. ఆశమధనాగ్రణీ=శాంతుఁడుగాని విశ్వామిత్రునియొక్క, వన = ఆశ్రమమునందలి, గతులక్ = మార్గములయందు, (సంచారములచేతననియు; "గతిస్తుగమనేమార్గ" అని రత్నమాల. "ఇకోహ్రస్వాఽజ్యోగాలవస్య" అను వ్యా. సూ. చేత "ఆశమధనాగ్రణి" యని హ్రస్వమైనది.)

నల. అని= యుద్ధమునందు, శక...విశ్వామిత్రుఁడవు. శకలిత=ఖండములుగాఁ జేయఁబడిన, ఖలసంవిత్తని = నీచజ్ఞానాకరులైన, విశ్వ + అమిత్రుఁడవు = సమస్త శత్రువులు గలవాఁడవు. (యుద్ధమున శత్రుసంహారకుఁడవనుట.) అవగతనయ ! = నీతియుక్తుడా ! శమధనాగ్రణి = శాంతిమంతులలోశ్రేష్ఠుఁడా! మదుక్తుల్, వినుమయ్య, వనగతులక్ = ఉదకమందు గమనము గలవానిని (జలపక్షుల ననుట).

క. అనుటయుఁ దదాక్యంబులు
విని కరుణావీచిధౌతవిమలాత్ముఁ డతం
డనుపఁ బ్రియాతనయాప్తిక్
దనరి సమాయూఢసమ్మదసమున్నతి యై. 37

టీక. హరి. తదాక్యంబులు=ఆవసిష్ఠుఁడు, అనుపక్, ప్రియాతనయాప్తిక్ - ప్రియాతనయ = చంద్రమతీలోపి తులయొక్క, ఆప్తిక్ = కూడుటచేత, 'సమాయూఢ సమ్మదసమున్నతియై' అని పైపద్యముతోనన్వయము.

నల. తదాక్యంబులు - తత్ = అహింసయొక్క, వాక్యంబులు, కరుణావీచిధౌత విమలాత్ముఁడు - కరుణావీచి = దయారంగములచేత, ధౌత = కడుగఁబడిన, విమల = నిర్మలమైన, ఆత్ముఁడు, (అనఁగా : సదయ హృదయుఁడనుట), అతఁడు= నలుఁడు, అనుపక్ = (విడిచి) పంపఁగా.

సీ. హితమాచరించె నీయతిధన్యుఁ డనుచు నా
హంసాన్వయాగ్రణి యచటనచటఁ
జెదరిన తసమూఁక సేర నొయ్యొయ్యన
మఱలి వచ్చిన వనమహితనవప
ర్థవాగధికసామగ్రిఁ దెల్పుచుఁ బ్రియ
మారంగఁ గన్గొని యట్టిజనత
యురుసత్త్వభయ మెల్ల నుడిపితి వీయుప
క్రియకు మా చే మొనర్చెదము దమ్ముఁ
గీ. గలుగఁ జేసితి వైనసత్కులజ నీకు
మారగురుదేవసుషమాసమష్టికిఁ దమ

యంతి యనఁదగు శుభకీ ర్తికాంత దొరయఁ
జేయు దేవర రాజ్యంబు సిరి ఫలింప. 38

టీ. హరి. ఈయతిధన్యుఁడు = వసిష్ఠమునిని, హంసాన్వయాగ్రణి = సూర్య వంశశ్రేష్ఠుఁడగు హరిశ్చంద్రుఁడు, మఱలివచ్చినన్ = తిరిగిరాఁగా, వన...సామగ్రిన్ - వనమందు, సుహిత = శ్రేష్ఠములైన, నవ = నూతనములైన, పదార్థనులయొక్క, వాగధిక = వాగగోచరమైన, సామగ్రిన్ = సమగ్రతను, తెల్పుచు, (వన్యవస్తువులఁ గానుక లిచ్చి తెలుపుచు ననుట.) అట...విజనత=అటవికజనసమూహము, (కర్త.) వినసత్కులజనీ - వన = ఇన (సూర్య) సంబంధమైన, సత్కులమందు, జనీ = పుట్టువుగల యోహరిశ్చంద్రమహారాజా! ఊరుసత్వభయము - ఊరు = అనేకమైన, భయము, ఊడిపితివి = పోఁగొట్టితివి, ఈయుపక్రియకున్ = ఈయుపకారమునకు, మాఱు = బదులు, ఏమి + ఒనర్చెదము, తమ్ముఁగలుగఁజేసితివి. తమ్ము (మమ్ము) బ్రతికించితి వనుట. (ఇట, 'నే వొనర్చెద' మను కాకు స్వరమునుఁదీ దకారము వికల్పముగఁ 'దమ్ముగలుగు' అని దకారమయ్యెను. ఇందుకు లక్షణము. (గీ. 'సందిగూర్పంగ...యబ్జనాభ !' కవిచింతామణి.) కుమార...సమిష్టికి, కుమారగురు=ఈశ్వరునియొక్క, దేహసుషమాసమిష్టికిన్=శరీరకాంతి పుంజమునకు, దమయంతి = దమింపఁ జేయునది, (శివునిదేహకాంతిని తిరస్కరించునది యనుట. హేతుమణ్ణింతమైన దముధాతువునకు శతృ ప్రత్యయమును జేసి విధింపఁగా, దమయంతి యను రూపము.) అనఁదగు, వరకీర్తి కాంత, దొరయునట్లు, దేవర = దేవరవారు, రాజ్యంబుసిరి = రాజ్యలక్ష్మి, ఫలింప = ఫలించునట్లు, చేయుమని పూర్వమున కన్వయము.

నల. హితము. ఆచరించెను. ఈ అతిధన్యుఁడు, అనుచున్, ఆహంసాన్వయగ్రామణి = ఆహంసశ్రేష్ఠము, అచట నచట=అక్కడక్కడ, చెదరిన మూఁక=పాతిపోయిన తన బలఁగము, ఓయ్యోయ్యన=తిన్నతిన్నఁగా, చేరన్, మఱలివచ్చి=తిరిగివచ్చి, నవన...సామగ్రిన్ - నవన=మతిచేత, మహితములై, నవ=మనోహరములైన, పదములును, అగ్గములును, గల వాక్=వాక్యములయొక్క, అధికసామగ్రిఁదెలుపుచు (పదరచనయు నర్థపుష్టియు గలవాక్యములచేత మతి నేయుచు ననుట.) అట = అక్కడ, విజనత = జనములేమిని, (ఏకాంత మగుట కనుఁగొని యనుట. విజనత యనునది యచేతనద్వితీయ.) ఊరుసత్వ = అధికమైన సత్వగుణముగల యో నలమహారాజా!, భయము, ఎల్లన్, ఊడిపితివి.ఈయుపక్రియకు, మాఱు, ఏమి, ఒనర్చెదన్. ముదమ్ము = సంతోషమును, కలుగఁజేసితివి. వినను, సత్కులజ! సంబుద్ధి మారగురు దేవాసుషమాసమిష్టికిన్-మార=మన్మథునియొక్క,గురు=అధిక, మైన, దేహ=శరీరము యొక్క, సుషమాసమష్టికిన్=కాంతిపుంజమునగల నీకు, వరకీర్తిన్, దమయంతి యనఁ

దగుకాంతఁ దొరయఁ జేయుదు, (అనఁగా దమయంతిని భార్యఁగా గూర్తు ననుట.)
ఏ = నేను, వరరాజ్యంబుసిరి = రాజ్యలక్ష్మి, ఫలింపఁగా ననుట.

మ. అని పల్కఁ దదభీష్టయోజనశుభవ్యాహారసోత్సాహుఁడై
యనవద్యోచితవృత్తిఁ దత్సవిధదేశావాసులం బంచి తా
నును నేకాంతమనోవినోదకలనానూనప్రదేశాప్తిఁ గాం
చి నరేంద్రాగ్రణి యాత్మకౌతుకరసశ్రీ మించఁగా నత్తఱిన్. 39

టీక. హరి. అనిపల్కఁగ, తదభీ...సోత్సాహుఁడై-తత్ = ఆయాటవికజనము యొక్క, అభీష్టయోజనముచేత, శుభమైన, వ్యాహార=పలుకులచేత, ('వ్యాహార ఉక్తి గ్లపితం భాషితం వచనం వచః' అని యమ.) సోత్సాహుఁడై, తత్సవిధదేశావాసులఁ=ఆ సమీప ప్రదేశవాసులగు జనులను, పంచి, తానును, ఏకాంత...ప్రదేశాప్తిఁ-కాంచి, (ఒక ప్రదేశమున నిల్చినవాఁడై యనుట.) నరేంద్రాగ్రణి=రాజశ్రేష్ఠుఁడగు హరిశ్చంద్రుఁడు; ఆత్మకౌతుకరసశ్రీఁ - ఆత్మ=స్వకీయమైన, కౌతుకరసశ్రీ=సంతోషసంపదచేత, మించఁగా.

వల. అని పల్కఁగా, తదభీష్ట...సోత్సాహుఁడై - తత్ = ఆయంచయొక్క, అభీష్ట=కోరికయొక్క, యోజన=సమకూర్చుటయందు, శుభవ్యాహార=మంగళకరమైన పలుకులచేత, సోత్సాహుఁడై=ఉత్సాహముతోఁగూడినవాఁడై, అనవద్యోచితవృత్తిఁ, అనవద్య=శ్రేష్ఠమై, ఉచితమైన, వృత్తిచేత, తత్సవిధదేశావాసులఁ = అదండనుండు వారిని, నరేంద్రాగ్రణి = నలుఁడు, కర్త. ఈపదమునకుఁ బైపద్యములోని పలికెను క్రియతోనన్వయము. ఏకాంత...ప్తిఁ-ఏకాంతమై, మనోవినోదకలనా=మనస్సునకు వినోదముకూర్చుటయందు, అనూన=అధికమైన, ప్రదేశముయొక్క, ఆప్తిఁ=ప్రాప్తిని, కాంచి, ఆత్మ = మనస్సు, కౌతుకరసశ్రీఁ - కౌతుక = వివాహకంకణమందలి, ('కౌతుకం చాభిలాషేస్యాదుత్సవే నర్మహర్షయోః,వివాహమాత్రగీతాది భోగకాలేష్వపిస్మృతమ్' ఇతి విశ్వః.) రసశ్రీఁ = రుచిసంపదచేత, మించఁగాఁ, దమయంతీ వివాహప్రేమచేతఁ దన హృదయము మించఁగా ననుట.

సీ. కురువిందములచంద మిరవందఁ గలయంద
ములమించు మొగమునఁ దళుకు లొలుకఁ
బగడాలు దగ డీలుపడఁ గ్రాలు జగడాలు
గల యంఘ్రులు మెఱుంగుగముల నీనఁ
గనకంపు రుచి పెంపుఁ గడనుంపు బలితంపుఁ
బక్షకాంతి వనాంతపదవిఁ బొదువ

ఘనహీర మణివార మనువారము నవార
ణ జయించు మేనివిన్నాణ మమరఁ

గీ. దనరు మానసప్రియము చిత్రద్యుతులకు
రంగముం దపోజ్వలితసారసహితార్చి
కౌశికసమాఖ్యుఁడు నయముగా శయమున
నెంతయు నొనర్చి లాలించి యిట్లు పలికె. 40

టీ. హరి. కురువిందములు = మాణిక్యవిశేషములు, పగడాలు = ప్రవాళములు, డీలుపడక = డిల్లపడునట్లు, క్రాలు = ఒప్పునట్టి, జగడాలు = విశేషకాంతి, కడనుంపు = కడపటనుంచు (అనఁగా దూరముచేయు, తిరస్కరించు అనుట) పటుకాంతి = పార్శ్వభాగముయొక్కకాంతి, హీరమణివారము = వజ్రములయొక్కసమూహము, మానసప్రియము = మనోహరమైనది, చిత్ర...రంగము - చిత్రవర్ణములుగల లేడిని, తపో...తార్చి - తపఃతపస్సుచేత, జ్వలితమై, సార = బలముతో, సహితమైన, అర్చి = తేజస్సుగలిగిన, కౌశికసమాఖ్యుఁడు = విశ్వామిత్రుఁడు. నయ...యమున - నయము = నీతిని విడిచిన, (నీతిరహితమైన) ఆశయమున = మనస్సుతో, ఒనర్చి = చేసి, (అనఁగా సృజించి). లాలించి యిట్లు పలికెను.

న. పటుకాంతి = తెల్లకాంతి, మానసప్రియము = అంచ, చిత్రద్యుతులకు, రంగము = స్థానమైనది. (ఇది యంచకు విశేషణము) తపో...ర్చి - తపఃగ్రీష్మర్తువునందు ('ఉష్ణఊష్మాగమస్తపఃʼ అమ.) ఉజ్వలితుఁడైన, సారసహిత = సూర్యునియొక్క, అర్చి = తేజస్సును బోలిన తేజముగలవాఁడు, కౌశికసమాఖ్యుఁడు = ఇంద్రునియొక్క కీర్తివంటి కీర్తిగలవాఁడు, ఇవి పూర్వపద్యమునందలి నరేంద్రాగ్రణి యనుకర్తకు విశేషణములు. ('కౌశికోనకులేవ్యాశగ్రావాగుగ్గులు శక్రయోఃʼ విశ్వః. 'యశః కీర్తిస్సమాఖ్యాచʼ అమ.) నయముగా, శయమున = చేతితో, ('పంచకాఖశ్మయుఃపాణిఃʼ అమ.)

ఉ. ఓవరజాతరూపకమలోత్తరశేఖర! నీమయూఖరే
ఖావిభవంబు నీకమధికశ్రుతిగోచరదీర్ఘదృష్టియున్
నీవదనప్రదీపితవినిర్మలవర్ణము లెట్టివారలన్
గైవన మాచరించుఁ ద్రిజగంబుల నెయ్యవి నీకసాధ్యముల్. 41

టీ. హరి. ఓ, వర...శేఖర! వరజాతరూప = శుద్ధసువర్ణరూపమునైన, ('చామీకరంజాతరూపంʼ అమ.) కమలోత్తర = శ్రేష్ఠమునైన మృగములయందు, ('స్యాత్కురంగేఽపి కమలంʼ అమ.) శేఖర = శ్రేష్ఠమైనదానా! నీ, సమ...దృష్టియున - సమధికమైన, శ్రుతిగోచర = చెవుల కగపడుచుండెడు, (కర్ణపర్యంతము వ్యాపించియుండు.)

దీర్ఘ దృష్టియుక్త=నిడుదలగుకన్నులును, నీ, వదన...వర్ణములు-వదన = ముఖమందు, ప్రదీపిత = ప్రకాశమానములై, వినిర్మలములైన, వర్ణములు = వన్నెలు, మృగము స్వర్ణమయమై గనుక, రేఖావిభవ మనఁగా నోరగంటిపైని రేఖలును, దీర్ఘదృష్టి యన, నా రేఖలం బరిశీలించి చూచుటయును, వినిర్మలవర్ణము అనఁగా వన్నెలనియును, ఎట్టి వారినైన వశగతులఁ జేయు ననియును, మాల్లోకములయందు బంగరునకును దుస్సాధ్యవస్తువులు లేవనియు సువర్ణగుణము లిట ధ్వనితములు.

నల. ఓ వర...శేఖర-వర=శ్రేష్ఠమైన, జాతరూపకమల = బంగారుతమ్మివంటి, ఉత్తర=ఉన్నతమైన, శేఖర=శిఖకలదానా ! లేక, (వర=కుంకుమము, జాతరూప = బంగారు, కమలోత్తర=కుసుమపుష్ప, వీనివంటి, శేఖర=జొట్టుకలదానా ! ('వరం బాష్పీకపీత శే, అథ కమలోత్తరమ్, స్యాత్కుసుంభం వహ్నిశిఖమ్' అమ.)అనియును నర్థాంతరము. నీసమ...దృష్టియుక్త - సమధికమైన శ్రుతిగోచర = వేదగోచరమైన, దీర్ఘదృష్టియుక్త=దీర్ఘజ్ఞానమును, ('దృష్టిర్జ్ఞానేఽక్షిదర్శనే' అమ.) నీవదన...వర్ణ ములు-నీవదన=నీవాక్యములయందలి, ప్రదీపితములైన, వినిర్మలవర్ణములు=నిర్మలాక్షర ములు, వదనశబ్దము. వదవ్యక్తాయాంవాచి, అనుధాతువుయొక్క ల్యుడంతము.)

గీ. కాన శంబరమథనాస్త్రకలితలీల
దనరు తద్రాజముఖ్యవతంసమునకు
మనసుతమి రేఁచి మన్మహావనమునఁ గలయఁ
జేయు మని పంప నదియునుఁ జేరఁబోయి. 42

టీక. హరి. కాన=అడవియందు,శం...లీలన-శంబర=మృగములయొక్క, ('మృగదానవబౌద్ధేషు శంబర శ్శంబరీ వృషా' నానా.) మథన=సంహారముగల,అస్త్ర కలితలీలన=వేఁటచేత, తనరునట్టి, తద్రాజముఖ్యవతంసమునకు, ఆరాజశ్రేష్ఠశిరోమణి యగు హరిశ్చంద్రునకు, మన్మహావనమున = నాతపోవనమును.

నల. కాన=కావున, శం...లీలన-శంబరమథనాస్త్ర = మన్మథబాణములవలె, కలితమైన, లీలన = విలాసముతోడ, తనరునట్టి, తద్రా...మునకున-తత్ =ఆ, రాజ ముఖి=చంద్రముఖులకు, అవతంసమునకున=శిరోభూషణమైనదానికి (అనఁగా దమ యంతి కనుట.) మన్మహావనము-మత్ =నాయొక్క, మహా, అవనమున=రక్షణమును.

సీ. ఒకచోట గతిదూరితోరుద్వారదనారు
లొకచో సముత్పాటితోగ్రఖడ్గ
లొకచోట నుద్ధృతాధికపుండరీకంబు
లొకచో సుశిక్షితాత్యుచ్చవాజి

లొకచోట సన్నద్ధయూథనాథాగ్రణు
లొకచో నచలభావయు క్తరథ్రు
లొకచోట విశిఖాగ్రవికచచామరపంక్తు
లొకచో బ్రభిన్నమృగోత్కరములు
గీ. దనర నరయుచు నతిలోహిత ప్రకాశ
కాననం1బు సువర్ణ రేఖాని తాంత
లలితకాంతి చక్రాంగంబులతలమిన్న
కుండినై కాద్భుతశ్రీలు దండి మెఱయ. 43

టీక. హరి. గతి... నాయలు-గతి=గమనమునకు, దూరిత=దూరముగాఁ జేయఁబడిన, ఊరుఁతొడలుగల, (తొడలు వితీగిన వనుట.) ద్విరదన = గజములయొక్క, ('రదనాదశనాదంతారదా' అమ.) అరులు = శత్రువులు. (అనఁగా: సింహములు.) సము...ఖడ్గులు-సముత్పాటిత=భేదింపఁబడిన, ఉగ్రఖడ్గులు=క్రూరములైన ఖడ్గమృగములు, ('గండకః ఖడ్గఖడ్గినౌ' అమ.) ఉద్ధృతాధికపుండరీకంబులు,ఉద్ధృత=హరింపఁబడిన, అధికపుండరీకంబులు=అధికములైన పెద్దపులులు, ('వ్యాఘ్రేఽపి పుండరీకోనా' అమ.) నుశి...వాజులు-సుశిక్షిత = చక్కఁగ దండింపఁబడిన, ఆత్యుచ్చవాజులు = మిగుల నున్నతము అగు పక్షులు, ('నగౌకోవాజివికిరవివిష్కిరపత్త్రిణః' అమ.) సన్నద్ధ...గ్రణులు-సన్నద్ధ = కట్టఁబడిన, యూథనాథాగ్రణులు = గజశ్రేష్ఠములు, ('యూథనాథస్తు యూథపః' అమ.) అచ...రథులు-అచలభావ=నిశ్చలత్వముతోడ, యుక్త=కూడుకొనిన, తరథులు=సివంగులు, ('తరక్షుస్తుమ్బగాదనః' అమ.) విశిఖా... పంక్తులు-విశిఖాగ్ర=బాణాగ్రములచేత, వి=పోయిన,కచ=వెండ్రుకలుగల, చామర=చమరీమృగములయొక్క, పంక్తులు, ('చమరశ్చామరోపిచ' శబ్దభేది.) ప్రభిన్న... రములు, ప్రభిన్న=వ్రక్కలింపఁబడిన, మృగోత్కరములు, తనరక, అతి... కాననం బు-అతి=అతిశయమైన, లోహిత=నెత్తురుయొక్క, ('రుధిరేసృగ్లోహితాస్ర' అమ.) ప్రకాశముగల, కాననంబు = అరణ్యమును, అరయుచు నని యున్వయము. సువర్ణ... చక్రాంగంబు - సువర్ణరేఖలయొక్క, నితాంత...మిక్కిలి-లలిత = మనోహరమైన, కాంతిచక్ర=కాంతిపుంజముగల, అంగంబు=అవయవముగలది, (అనఁగా: విశ్వామిత్ర సృష్టమాయామృగము.) ఇది కర్త. లతలక = తీఁగలయందు, మిన్నకుండి = అడఁగియుండి, నైకాద్భుతశ్రీలు, నైక=అనేకములైన, అద్భుతశ్రీలు.

నల. గతి...నారులు-గతి=నడకచేత,దూరిత=తిరస్కరింపఁబడిన, ఊరు=గొప్పనైన, ద్విరద=ఏనుఁగులుగల, నారులు=స్త్రీలు, సము...ఖడ్గులు-సముత్పాటిత=దూయఁ

---

1. కాననంబాసువర్ణ.

బడిన, ఉగ్రములైన, ఖడ్గులు=కత్తులుగలవారు. (విచ్చుకత్తులబంట్లనుట.) ఉద్ధృతాధిక పుండరీకంబులు-ఉద్ధృత = ఎత్తఁబడిన, అధికపుండరీకంబులు=గొప్పతెల్లగొడుగులు, ('పుండరీకం సితాంభోజే సితచ్ఛత్రే ఽపి భేషజే' విశ్వ.)సుశి...వాజి-సుశిక్షిత=లెస్సగా శిక్షింపఁబడిన, అత్యుచ్చవాజులు=మిగులనెత్తైన గుఱ్ఱములు, ('వాజివాహార్వగంధర్వ' అని య.) సన్నద్ధయూథనాథాగ్రణులు, సన్నద్ధులైన, యూథనాథాగ్రణులు = సేనాధిపతులు, అచల...రక్షులు-అచలభావ = నిశ్చలహృదయముతోడ, యుక్త=కూడుకొనిన, రక్షులు=పురరక్షకులు, విశిఖాగ్రవికచచామరపంక్తులు, విశిఖా=వీథులయొక్క, ('రథ్యాప్రతోళిర్విశిఖా' అమ.) అగ్రములయందు, వికచములైన,చామర=జల్లులయొక్క, పంక్తులు, ప్రభి...రములు-ప్రభిన్న=మదించిన, మృగ=అడవియందు సంచరించెడు సేనుఁగులయొక్క, ('భద్రోమందో మృగశ్చేతి విజ్ఞేయా స్త్రివిధా గతాఃi' వైజ.) ఊర్కరములు=సమూహములు, అతి...నంబు-అతిలోహిత = మిగులనెఱ్ఱనైన. ప్రకాశక=ప్రకాశించుచుండెడు,అననంబు=ముఖముగల,సువర్ణకాంతిగల, చక్రాంగంబులతలమిన్న = అంచనలమిన్న, ('చంక్రాంగామోనసౌకసఃi'అమ.) కుండినైకాద్భుతశ్రీలు, కుండిన=కుండినపట్టణమునయొక్క, ఏక = ముఖ్యమైన, అద్భుతమైన. శ్రీలు=సంపదలు.

వ. సముచితక్రమంబున నిరీక్షించుచు నమ్మహారాజభీమునితనయపదవిం గదిసె నప్పు డయ్యత్యంతసత్యవైభవవాసవసతియు నసాధారణ విస్మయరసాధారమనోవీథియు నై జాతరూపవిభ్రమవిభ్రాజితంబును జగన్నుతాలోకలక్ష్మివిరాజితంబును జనపాలతనయోపలాలనభాజనంబును జలజభవవిచిత్రగతినిర్మాణచాతురీసముత్తేజనంబును నగు నాతిర్యగ్వ్రతంసంబుఁ గిట్టి పట్ట సమకట్టుటయును. 44

టీక. వారి. అమ్మహారాజభీముక=ఆరాజభీకరుఁడైన హరిశ్చంద్రుని, ఇతనయపదవిక - ఇత=పొందఁబడిన, నయపదవిక = నీతిమార్గముగలవానిని, రాజభీమునికి విశేషణము. కదిసెక=సమీపించెను. అత్యం...వసతి-అత్యంతసత్యవైభవముయొక్క, వాస=నిలుకడకు, ఐసతి=స్థానమైనవాఁడు (హరిశ్చంద్రుఁడనుట.) అసా...విధియు, అసాధారణమైన, విస్మయరస=ఆశ్చర్యరసమునకు, ఆధారమైన, మనోవీథిగలవాఁడు. (అత్యాశ్చర్యయుక్తుఁడైనవాఁడనుట.)జాత...తంబును-జాతరూప=బంగారుయొక్క, విభ్రమ=విలాసముచేత,విభ్రాజితంబు=ను ప్రకాశించునదియు,జగ...తంబును-జగన్నుతమైన, ఆలోకలక్ష్మి=దృక్సంపదచేత,విరాజితంబును, జన...జనంబును-జనపాలతనయ=రాజకుమారులయొక్క,ఉపలాలనకు, భాజనంబును = యోగ్యమును, జలజ...త్తేజనంబును-జలజభవ=బ్రహ్మకు, విచిత్ర=ఆశ్చర్యమైన, గతి=తీరుగల, నిర్మాణ=సృష్టించుటయందలి, చాతురీ=నేర్పుచేత, సమత్తేజనంబును=ప్రకాశించునదియును,(బ్రహ్మతనచే

సృజింపఁబడకయే యొప్పారు దానిసౌందర్యమున కాశ్చర్యపడునట్లు ప్రకాశించు నది యనుట.) అగు, అతిర్యగ్వ్రతంసంబుక = అమృగమును, గిట్టి పట్టి సమకట్టుట యను = పట్టుకొనఁ బ్రయత్నింపఁగా.

నల. అమ్మహా...పదవిక-మహారాజైన భీమునియొక్క, తనయ = కూమరిత యగు దమయంతియొక్క, పదవిక = స్థానమును, కదిసెక = ప్రకాశించెను. అయ్య... సతియా-ఆ, అత్యంతము, సత్యమైన, వైభవమున, వాసవసతియా = శచీదేవియు, శచీ దేవియొక్క వైభవమువంటి వైభవముగల యాదమయంతి యనుట. జగ...తంబును - జగన్నుతమైన, ఆలోకలక్ష్మి=తోజోలక్ష్మిచేత, ('ఆలోకాదర్శనోద్యోతౌ'అమ.) విరాజితంబును, జన...జనంబును-జనపాలతనయా = రాజకుమారికలయొక్క, ఉపలాలనకు, భాజనంబును = యోగ్యంబును, ('భాజనం యోగ్యపాత్రయోః' విశ్వ.), జలజ...జనంబును-జలజభవునకు విచిత్రమైన, గతి=గమనమునొక్క, నిర్మాణచాతురిచేత, సముత్తేజనంబును=ప్రకాశమానమును, వాహనముగాన గమనముచేత బ్రహ్మకు నాశ్చర్యము కలిగించునది యనుట. తిర్యగ్వ్రతంసంబుక = హంస ననుట.

చ. కలయఁగ నిచ్చు నిచ్చి వెడగబ్బున గొబ్బున దాఁటు దాఁటి య
వ్వలఁ బొడకట్టుఁ గట్టి వలవంతలఁ జెంతల నిల్చు నిల్చి యా
నల వెడ రేఁచు రేఁచి పలుజాడల నీడల వ్రాలు వ్రాలి మిం
చుల వెదచల్లుఁ జల్లి తమిచూపులఁ దీపులు వెట్టు బెట్టుగన్. 45

టీ. రెండర్థములకు సమానము. సుగమము.

చ. ఎలమి మదిన్గలంచి యలయించి కరంబు లయించి యిట్లు శో
తలతరపాటలీవకుళదాడిమకౌశికకాననావనీ
వలయము సేరఁ దెచ్చె నది వంచనఁ దెచ్చు నెటెంగి యాసుదృ
క్తిలకము వెంట వచ్చు నతిధీరహితాళి మరల్చి సన్నలన్. 46

టీ. హరి. శీతల...వలయము, ... కౌశికకాననావనీవలయము = విశ్వామిత్ర శ్రమప్రదేశము. ఆసుదృక్తిలకము=ఆసుజ్ఞానశ్రేష్ఠుఁడగు హరిశ్చంద్రుఁడు, అతి ... ళాళి-అతిధీర=మిగులధైర్యవంతులైన, హితులయొక్క, ఆళి=సమూహమును, అది= అమాయామృగము.

నల. శీతల...వలయము - శీతలతర = మిక్కిలిచల్లనైన, పాటలీ = కలిగొట్టు చెట్లును, ('పాటలిః పాటలా మోఘా' అమ.) వకుళ = అపొగడచెట్లును, ('అథ కేసరే, వకుళో' అమ.) దాడిమములును, కౌశిక = గుగ్గులు చెట్లును గల, ('కౌశికో గుగ్గులుః పురః' అమ.) కాననావనీవలయము = అరణ్యభూమండలము,

ఆసుగృ్హ్ణక్తికలకను = ఆస్త్రీరత్నము, (అనఁగా దమయంతి) అతిధీరహితార్థక-అతి+ధీరహిత=మిక్కి లేవిలేని, ఆఱిక = చెలికత్తెయును, అది = ఆయంచ,

గీ. కినిసి పాణినాళీకంబు సొనువుటయును
నంతలోఁ బడ కదియు మోహ ప్రకటన
మాని త న్ననిచినయతిమానతుంగ
తరు నెనసి తోన గ్రహణగోచరతఁ దొఱఁగె. 47

టీ. హరి. పాణినాళీకంబుక-పాణి = పాణియుందలి, నాళీకంబుక = బాణమును, ('నాళీకంత్వబ్జేక్షీబంశకేపుమాక' నానా.) అంతలోక పడక, ఆదియు = ఆ మృగమును, మోహప్రకటన=మూర్ఛాప్రకటనమును, మాని = వదలి, తన్ను, అనిచిన = పంపిన, యతి = ఋషియగు, మానతుంగతరు-మాన = అభిమానముచేత, తుంగతరుక = మహోన్నతుఁడగు విశ్వామిత్రుని, ఎనసి = చేరి, గ్రహణగోచరత-గ్రహణ = దృష్టిగ్రహణమునకు, గోచరత=గోచరించుట, తొఱఁగెక. (కొనరాక పోయె ననుట.)

నల. పాణినాళీకంబు=హస్తకమలమును,అంత,లోఁబడక=లోఁగాక అదియుక= ఆహంసయు, మోహ...మానితక-మోహ=మోహమునొయొక్క, ప్రకటన = ప్రకటించుటయందు, మానితక=చిత్తోన్నత్యము గలదగుటచేత, ('మానశ్చిత్తసమున్నతిః' అమ.) (దమయంతి కొసఁ బుట్టించునదియై యనుట.)నని...తరుక-ననిచిన=పూఁచిన, అతిమాన = ఉన్నతమైన, తుంగతరుక = పొన్నచెట్టును, ('పున్నాగే పురుషస్తుంగః' అమ.) ఎనసి = ఎక్కి, గ్రహణగోచరతక - గ్రహణ = పట్టుకొనుటకు, గోచరతక = గోచరమాటను, తొఱఁగెను.

సీ. అవనీపతివరప్రియాత్మజసంసక్తి
నాచిత్రవర్ణతిర్యక్పికాండ
ము నఖండగతుల ని ట్లనుసరించుచు వచ్చి
యలసి చల్లనియొక నెలవుఁ జేరి
యచటఁ గౌశికకాననాగ్రమహావని
యనిభృతఫలదళాహారకృద్ధి
జాతిసుస్వరవాక్యచాతురి విని యుల్కి
చనకు మచ్చటి కంచుఁ జాటుగురుని
గీ. దేశకథనాళిఁ గడచె నెంతేని యాత్మ
వెరవు దక్కి విశ్వామిత్రవిహృతికాన

నాంతసారంగశాఖసంహతికిఁ దగులు
వడితి నడియాస నని కడు నడలుచుండె. 48

టీ. హరి. అవనీపతి = హరిశ్చంద్రుఁడు, వర...సక్తిక-వరప్రియ = కడుఁ బ్రియురాలగు చంద్రమతియొక్కయు, ఆత్మజ = కుమారుఁడగు లోహితుని యొక్కయు, సంసక్తిక = సంగతిచేత, (చంద్రమతీ లోహితులతోననుట.) ఆచిత్ర వర్ణతిర్యక్పృ)కొండముక=ఆ+చిత్రవర్ణములు గల మృగశ్రేష్ఠమును, కౌశిక...వని-కౌశిక=విశ్వామిత్రునియొక్క, కానన=వనముయొక్క, అగ్రమహావని = శ్రేష్ఠమైన యాశ్రమభూమి, అని, భృత...చాతురి-భృత=భరింపఁబడిన, (నియతమై యనుట.) ఫలదళాహార = ఫలములను దళములను తెచ్చుటను, కృత్ = చేయుచున్న, ద్విజ = బ్రాహ్మణునియొక్క, అతిసుస్వరవాక్యచాతురిచేత, విని, (విశ్వామిత్రునికి ఫలములను పత్రములను నియతముగఁదెచ్చెడు బ్రాహ్మణునివలన విని యనుట.) ఊర్కి = భయము నొంది, ఇటనుండి హరిశ్చంద్రవాక్యము. గురు...నాళిక-గురు = గురువైన వసిష్ఠుని యొక్క, నిదేశకథన = ఉపదేశవాక్యములయొక్క, ఆళిక=సమూహమును, ఆత్మ, కడచెను. (గురువాక్యోల్లంఘనముఁ జేసె ననుట.) విశ్వా...కాననాంత = విశ్వామిత్రునియొక్క విహారవనాంతరమందలి, సారంగశాఖ=లేడిపిల్లలయొక్క, ('భృంగే కురంగే మాతంగే సారంగ శ్శబళే త్రిషు' నానా.) సంహతికిక=సంహారమునకు.

నల. అవ...త్మజ-అవనీపతివర = రాజశ్రేష్ఠుఁడగు భీమునియొక్క, ప్రియాత్మజ=ప్రియపుత్రియగు దమయంతి, అచిత్రవర్ణతిర్యక్పృ)కొండముక = హంసను, కౌశిక...వని-కౌశికకానన=నందనవనముతీరున, అగ్ర=శ్రేష్ఠమైన, మహావని = వనమందు, అనిభృత...చాతురి-అనిభృత=నిశ్చలములుగానివై (విజృంభించినవైయనుట), ఫలదళాహారమున, కృత్ = చేయుచున్న, ద్విజ = శుకాదిపక్షులయొక్క, ('దంతవిప్రాండజాద్విజాఃi' అమ.) అతిసుస్వరవాక్యచాతురిక = మిగుల మధురమైన వాక్యముల చమత్కారము, ఊర్కి = భయమునొంది, (ఇటనుండి దమయంతి యనుమాట). గురు...నాళి-గురు=ఆధికమైన, నిదేశకథన=ఆజ్ఞాకథనముగల ('నిదేశశ్శాసనంసమఃi' అమ.) ఆళిక = చెలికత్తెను, ఆత్మ=హృదయము, కడచెను, (చెలికత్తియమాట వినక వచ్చితిననుట. విశ్వా...సంహతికి-విశ్వ = సమస్తము, అమిత్ర = శత్రువులైన, విహృతికాననాంత = అరణ్యమందలి సంచారముగల, సారంగ = కొదమ తుమ్మెదల యొక్క, సంహతికిక = సంఘమునకు, తగులుపడితిక = చిక్కుపడితిని.

వ. అప్పు డసమానమానవవచనధర్మకర్మఠత్వంబున. 49

టీ. హరి. అస...త్వంబున-అసమాన=అసమానమైన, మానవ = మనుసంబంధమైన, వచనధర్మమునందలి కర్మఠత్వంబున, (మనునీతి మార్గమున ననుట.)

నల. అస...త్వంబున=సమానరహితమైన, మానవ...వచన=మనుష్యాలాప మం దలి,ధర్మకర్మతత్వంబున=స్వభావాసక్తిచేత, ("ధర్మఃపుణ్యే యమే న్యాయేస్వభా వాచారయోఃక్రతౌ, ఉపమాయా మహింసాయాం చాపేపోపనివద్యతే." నానా.)

చ. చపలత మాన్పి యిట్లనుఁ బొసంగఁ బతంగకులప్రధాన మో
నృపజ ! యధీర ! యేమిటికి నీ విటుఁ ద్రిమ్మరఁగా నతిప్రకా
శపదవినున్న గాధిపతిసంతతిలో వగనించునీకు నే
నెపమునఁ జిక్కఁ బట్టుకొను నీతలపోఁతలు మాను మెంతయున్.50

టీక. హరి. పతంగకులప్రధానము = సూర్యవంశపుమంత్రి, (సత్యకీర్తి యనుట.) ("పతంగశ్శాలిభేదేఽర్కే బిడాలేశలభే ఖగే, ప్రధానం పరమాత్మాది ర్మంత్రిప్రకృతి రుత్తమః" నానా.) ఓనృప ! జయధీర ! ఇవి సంబోధనలు. అతిప్రకాశపదవిన్=జ్ఞానమార్గముచేత, ఉన్న=ఉండెడు, గాధిపతిసంతతి = విశ్వా మిత్రుఁడు, నీవిటుఁ ద్రిమ్మరఁగాన్=నీవీతిరున సంచరింపఁగా, మోవఁగనించునీకేమిటి కని పెన్క కన్వయము. ఏనెపమునన్ = ఏసాకుచేత, చిక్కఁబట్టుకొనున్=(నిన్ను) జిక్కఁబట్టుకొనును, (కారణమేమియంటే దనుట.) నీతలపోఁతలు = నీవిచారములు, మానుము = విడువుము.

నల. పతంగకులప్రధానము = పక్షికులశ్రేష్ఠము (అనఁగా హంసము.) కర్త. నృపజ, ఆధీర; ఇవి దమయంతీసంబోధనములు. ఆధీరలక్షణము:—

తే. "తప్పుగల భర్తమ్రోల సోత్ప్రాసగతిఁ, గేరడము లాడుసతి మధ్యధీర సాశ్రు
వచనపరుష యధీర సభాష్పకుటిల, హారివచన ధీరాధీర యనఁగఁ జెలఁగు."

(నరసభూపాలీయము.)

అతి...సంతతిలో-అతి=అత్యంతము, ప్రకాశపద=సూర్యుని,వినుత్=ఒరయు చున్న, నగాధిపతి=వృక్షశ్రేష్ఠముల యొక్క సంతతిలో, 'ఏమిటికి నీవిటు ద్రిమ్మరఁగా నని పూర్వమున కన్వయము. వగనించునీకు=వ్యధనొందెడు నీకు, ఏనెపమునన్=ఏవ్యా జమునను,చిక్కను,పట్టుకొనునీతలపోఁతలు=పట్టుకొందుననునీయాలోచనలు,మానుము.

సీ. అలఘుగతిప్రౌఢి నాత్మభూహారిముఖ్యు
లౌ నన విఖ్యాతి నతిశయిల్లి
తపనీయరుచిదివ్యతటినీకమలమూల
వృత్తిచేఁ దేజోభివృద్ధిఁ గాంచి
నానాజగన్మనోజ్ఞానాదివిద్యాధు
రంధరత్వంబునఁ బ్రణుతిఁ జెంది

యశ్రాంతకలుషభావానభిజ్ఞమహాగ
భీరమానసభూతిఁ బెంపుఁ బూని

గీ. తనరువా రమోఘనయశోధన హితోక్తి
పటిమనేమించి నెయ్యంబుఁ బ్రభులయెడ నొ
నర్పుదురు మహిఁ మనలగుణంబు లరసి
కరము ముద మందుదురు చిరగౌరవమున. 51

టీక. హరి. అలఘుగతిప్రౌఢిక = శ్రేష్ఠమైన జ్ఞానప్రౌఢిచేత, ('గతిర్జ్ఞానార్థనాశాయాం జ్ఞానేయాత్రాభ్యుపాయయోఃఁ' విశ్వ.) ఆత్మభూహరిముఖ్యులు = బ్రహ్మేంద్రాదులు. ('హరిర్వాతార్కచంద్రేంద్ర యమోపేంద్రమరీచిషు' నానా.) తప... వృత్తిచేక-తపనీయ=సూర్యసంబంధమైన (ఇట తపనశబ్దమునకంటె 'వానామధేయస్య వృద్ధసంజ్ఞా' అని వృద్ధసంజ్ఞ విధించి 'వృద్ధాచ్ఛఃఁ' అని ఛప్రత్యయము విధింపఁగాఁ 'దపనీయ' యనిరూపము.) రుచి = కిరణములును, దివ్య=వాయువును, ('దివ్'శబ్దము కంటె 'ద్యుప్రాగపాగుదక్ప్రతీచోయత్' అనుసూత్రముచే భావార్థమున యత్ప్రత్యయము విధింపఁగా 'దివ్య' అనురూపము. ఇటఁ బ్రకరణవశమున వాయువాచకము. ''ఆకాశాద్వాయుఃఁ'' అని శ్రుతి.) తటినీకమల = నదీజలమును, మూల=కందమూలములును, వీనియొక్క, వృత్తిచే = జీవనముచేత, మునులకు సూర్యకిరణము లాహార మనుటకు మనుచరిత్రమున—

ఉ. ఓసిపురాత్తురాల! గృహ మొల్లక సర్వసుఖంబులు న్నిరా
యాసమునం దొఱంగి మిహిరాంశుమరుచ్ఛదనీరస
గ్రాసమె దేహధారకముగా గుహల న్దప మాచరించుఁ జూ
మ్తీసరణిం జరించి నగ నేమిఫలం బొగఁగూడెఁ జెప్పుమా.''

నానా...ధరత్వంబునక-నానా=అనేకములైన, జగన్మనోజ్ఞ=జగన్మనోహరములైన, అనాదివిద్యా = వేదవిద్యలయొక్క, ధురంధరత్వంబునక = భారవాహిత్వముచేత, అశ్రాంత...భూతిక-అశ్రాంత=ఎల్లపుడును, కలుషభావమును, అనభిజ్ఞ=ఎఱుంగని, మహాగభీర=అత్యంతగభీరమైన, మానసభూతిక = మనస్సంపదచేత, తనరు = ఒప్పువారు (మును అనుట.), అమోఘయశోధన ! రాజునకు సంబోధనము. హితోక్తి పటిమనే=హితవచనపాటవముచేతనే, ఘనర్పుదురు = చేయుదురు, మహిక, మనల గుణంబులు=మనయొక్కగుణములు, అరసి, కరము=మిక్కిలి, ముదమందుదురు.

నల. అలఘుగతిప్రౌఢిక-శ్రేష్ఠమైన గమనప్రౌఢిచేత, ఆత్మ...ముఖ్యులు-ఆత్మభూ=బ్రహ్మయొక్క, హరిముఖ్యులు=వాహనశ్రేష్ఠములు (అనఁగాఃఁ హంసలు)('హరిర్య

మారాఖ్యాగ్నింద్రు' నానా.) (ఇట 'ళ్వచి దమవాతోఽపి డుఙ్ స్యాత్' అను నాంధ్రశబ్దచింతామణి మూత్రముచేత దివ్యవాచకమునకు మాఱుగా వారిముఖ్యులు అని మహాద్వాచకమైనది. ప్రయోగము.—

గీ. "అట్లు పురుషోత్తముం డైనయతనివలన, ముక్తిఁ గాంచినయాద్విజముఖ్యుఁ డెలమి
డెందమునకును వాక్కున కందరాని, యధికతర మైనయానంద మనుభవించె."
(శృ. వైభ.)

తప...వృత్తిచేక-తపనీయరుచి = బంగారువన్నెగల, దివ్యతటినీకమల = మందాకినీ కమలములయొక్క, మూల=వేళ్లయొక్క (తూఁడులయొక్కయనుట), వృత్తిచేక=జీవనముచేత, నానా...ధరిత్వంబునక - నానాజగత్ = నానాప్రపంచములయొక్క, మనః=మనస్సులను, జ్ఞాన=తెలియుట, ఆది=మొదలగు, విద్యలయొక్క, ధురంధరత్వముచేత, మానసభూతిక=మానస సరోవరముయొక్క, భూతిక=పుట్టువుచేత, తనరు వారము, ఓఘనయశోధన, ఇది దమయంతీసంబోధనము. వాక్తోక్తిపటిమక, ఏక=నేను, మించి, యొనర్పుదు. ఉరు...గుణంబులు-ఉరుమహిమ=గొప్పమాహాత్మ్యముగల, నలగుణంబులు=నలునియొక్కగుణములు, ఆరసి, ముదమందుదును, రుచిరగౌరవమునక=గుణములయందలి గౌరవముచేత ననుట.

గీ. కానఁబ్రథితాత్మభూకరణానుసృష్టి
లీలఁ దగునమ్మహాత్ముని కేల సుగుణ
గరిమఁ గాంచునీకలయికఁ గలుగఁజేయు
చింత దవ్వు వచ్చితి శుభస్థితి భజింపు. 52

టీ. వారి, కాన=కాఁబట్టి, ప్ర...లీలక-ప్రథిత = ప్రసిద్ధమైన, ఆత్మభూకరణ=బ్రహ్మసృష్టియొక్క, అనుసృష్టిలీలక=ప్రతిసృష్టిలీలచేత, నీకు, అలయిక=శ్రమమును, కలుగఁజేయుచింత, అమ్మహాత్ముని కేల యని యన్వయము. దవ్వు = దూరము, వచ్చితి = వచ్చినాఁడవు.

నల. కాన = అటుగావున, ఆత్మ...లీలక-ఆత్మభూకరణ = మన్మథశరీరముయొక్క, ('కరణం సాధకతమ క్షేత్రగాత్రేంద్రియేష్వపి' అమ.) అనుసృష్టిలీలక=అనుగతసృష్టియొక్క లీలచేత, (మన్మథునిఁబోలినవాఁడనుట.) అమ్మహాత్ముని కేలక=అమ్మహాత్ముని నలునియొక్క యనుట. కేలక=చేతియందు, నీకలయిక=నీసంపర్కము, (నలునకు హస్తగతముగా ననుట.) కలుగఁజేయు, చింతక=తలంపుచే,

చ. అన విని డెంద మూరడిల నయ్యెడ నించుకసేపు కన్ను మో
డ్పునెఱపి తాఁ గలం గని యపూర్వతరస్థితిఁ దత్సమాగమున్

మనమున సంస్మరించుచు సమగ్రము లై పులక ప్రకంపముల్
దనరఁగ నిట్లు పల్కు వసుధాపతిజాతమహాద్భుతంబుగన్. 53

టీ. హరి. కన్నుమోడ్పునెఱిపి=నిద్రించి, తాన్ = తాను, కలన్ = స్వప్నమును, కని = కాంచి, తత్ప్రసంగముల్ = ఆస్వప్నవృత్తాంతములు, వసుధాపతి= హరిశ్చంద్రుఁడు, జాతమహాద్భుతంబుగన్ = అత్యాశ్చర్యమునొందిన వాఁడై యనుట.

నల. కనుమోడ్పు నెఱిపి = సంతోషపారవశ్యమునఁ గన్నులరమొగిచి, కలం గని = కలఁతనొందని, అపూర్వతరమైన, స్థితిచేత, తత్ప్రసంగముల్ =ఆనలునిగుఱిం చిన ప్రసంగములు, వసుధాపతిజాత=రాజపుత్రి (యనఁగా దమయంతి.)

చ. జనవినుతప్రభాకలిత చంద్రమతీ! తలఁబట్టి మోహాముల్
పెనఁగొనఁ జేసి పాదహతి బెట్టుమెయిన్ ద్విజరాజు రేసి కై
కొన నిఖిలక్షమాభరము క్రూరవిషాదపయోధిఁ గ్రుంకఁ గం
టిని గలయంగ నామసము నెవ్వగఁ బొయఁగఁజేయు మీ వనన్.

టీ. హరి. జనవినుతప్రభాకలిత! చంద్రమతీ! సంబోధనలు. తలఁబట్టి =తల నుపట్టుకొని,పాద...మెయిన్-పాదహతిన్ = కాలితన్ను యొక్క, బెట్టుమెయిన్ = తీవ్రతచేత, మోహాముల్ = మూర్ఛలు, పెనఁగొనఁ జేసి యని యన్వయము. ద్విజ రాజు = బ్రాహ్మణశ్రేష్ఠుఁడు, నిఖిలక్షమాభరమున్ = సమస్తరాజ్యభారమును, కై కొనన్ =తీసికొనఁగా, క్రూరవిషాదపయోధిన్, మనము=మనమందలము, క్రుంకన్ = మునిఁగినట్లుగా, కలను, కంటిని, అంగనా! ఇదియు చంద్రమతికి సంబుద్ధి.

నల. జన...మతీ-జనులచేత, వినుత = పొగడఁ దగిన, ప్రభా=కాంతితో, కలిత = చేయఁబడిన, (కలిః కామధేనుః) చంద్రుఁడను, మతీ = బుద్ధిగలదానా (చంద్రునియొక్క కాంతివంటి కాంతిగలదానా!) హంసకు సంబుద్ధి. తలఁబట్టి = తలకెక్కి, మోహాములు, పెనఁగొనియుండుటచేత, ద్విజరాజు = చంద్రుఁడు, రేసి = విజృంభించి, పాద...మెయిన్-పాదహతిన్ = కిరణములచేసైన తాడనమునొయొక్క, బెట్టుమెయిన్=తీవ్రతచేత, (పెన్నిలల వేఁడిమిచేత ననుట) నిఖిలమైన, క్షమా భరమున్ = తాల్మిని ('క్షితిక్షాంత్యోః క్షమా' అమ. కైకొనన్ = తీసికొనఁగా, స్థైర్యమును పోఁగొట్టఁగా ననుట. క్రూరవిషాదపయోధిన్ = భయంకరమైన దుఃఖ సముద్రమునందు, కలయంగన్ = లెస్సఁగా, క్రుంకఁగంటిని = మునిఁగితి, నా మనము నెవ్వగన్ = నామనస్సునందలిచింతను.

క. లలితగుణశాలి నలభూ
తలవల్లభు బిగియఁ బొదివి తరలనియాత్మన్

దలకొనుతద్గతి యేర్పడఁ
బలికెఁ గలహంసగమన బంధురమైత్రిఁ. 55

టీ. హరి. కలహంసగమన=చంద్రమతి. కర్త. అలితగుణశాలిక్=మనోజ్ఞములైన గుణములుగల వానిని, అలభూతలవల్లభుక్ = ఆహరిశ్చంద్రుని, తరలనియాత్మలక్ = చలింపనిహృదయముతోడ, బిగియఁబొదివి = కాఁగిలించి, స్థైర్యవతియై యనుట. తలకొనుతద్గతి-తలకొను = స్ఫురించుచున్న, తద్గతి = అస్వప్నగోచరుఁడైన బ్రాహ్మణుని వైఖరి, ఏర్పడక = తెలియునట్లు, పలికెను (కలను తేటపఱచె ననుట).

నల. అలితగుణశాలియగు, నలభూతలవల్లభుక్ = నలమహారాజును, బిగియక్, పొదివి=పొదవుకొని, తరలనియాత్మచేత, తలకొనుతద్గతిక్=ఒప్పెడునాదమయంతిరీతి, ఏర్పడక = విశదపడఁగా, (దమయంతిహృదయము నలునియందు గట్టిగా నిలుచుట తనకుఁ దేటపడఁగా ననుట.) గమనబంధురమైత్రిక్ - గమన = నలునిఁగూర్చిపోవుట యందు, బంధురమైన, మైత్రితో, కలహంస=రాయంచ. కర్త. పలికె నని యన్వయము. కలహంస యనుటకుఁ బ్రయోగము:—

క. "దమయంతికి నలునకు సం,గమకారణదూత యైనకలహంస మనో
జ్ఞమనుష్యవాక్యముల నా, దమయంతికి హర్ష మెసఁగ తా ని ట్లనియెన్."
(భార. ఆర.)

సీ. నీసురూపౌదార్యవాసనదేవతా
రామాభిరామతాప్రహసనంబు
నీనల్లపనలక్ష్మినిత్యనాళీకక
ళావరగౌరవాలంబనంబు
నీబుజుక్రమమఖండితరాజహంసాతి
ధీరప్రచారితాదేశికంబు
నీవిశ్వనుతనయనావధిశ్రీసుమ
నోమార్గణమరుద్ధవీమతల్లి
గీ. యిట్టి నీ కేల యులుకు ధాత్రీంద్రమణికిఁ
దెలియఁ జెప్పెద నిపుడ నీకలయవస్థ
కాంత! శుభకరపీడనాత్యంతచింత
నైనయావంతయావంత యేనివలదు. 58

టీక. హరి. (ఓ కాంత! శుభకర! ఇవిహరిశ్చంద్రునికి సంబుద్ధులు.) నీసురూ... సున- నీ=నీయొక్క, సురూప=మనోజ్ఞమైన, ('ప్రాప్తరూపసురూపాభిరూపాలుధమనో

జ్ఞయో:' అని య.) ఔదార్యవాసన=దాతృత్వవాసన, దేవ...హాసనంబు - దేవతా+ ఆరామ=నందనవనముయొక్క (కల్పవృక్షపరిపూరితమైనవన మనుట) అభిరామతా = మనోజ్ఞతను, ప్రహాసనంబు=హసించునది, ఈవియందుఁ గల్పవృక్షములనుమించినవాఁ డనుట.) నీస...లక్ష్మి-నీ=నీయొక్క, వల్లపనలక్ష్మి=వాక్యసంపద,నిత్య...నంబు-నిత్య= స్థిరమైన,నాళీకకళా=సత్యకళయొక్క, ('ఆళీక మనృతం న భవతీతి నాళీకమ్' సత్యమనుట) ('ఆళీకంత్వప్రియే2నృతే' అని య.) వరగౌరవమునకు, ఆలంబనంబు, నీబుజా క్రమము = నీచక్కనినడవడిక, ('బుజావదిహ్నా ప్రగుణో' అని య.) అఖం...కంబు - అఖండితమైన, రాజహంస = రాజశ్రేష్ఠులయొక్క, అతిధీరమైన, ప్రచారిత = నడవడికను, ఆదేశికంబు=నిర్దేశించునది నీవిశ్వ...శ్రీ-నీయొక్క, విశ్వనుతమైన, నయ=నీతిచేత, నావధి=నిరవధికమైన, శ్రీ = సంపద, న్యాయార్జితసంపదయనుట, సుమ...తల్లి-సుమనఃపండితులకును,మార్గణ=యాచకులకును, ('మార్గణో యాచకేశరే' అని య.) మరుద్గవీమతల్లి = కామధేనువు; (ఇట 'మరుద్గో' శబ్దమునకు 'గోరతద్ధితలుకి' అను సూత్రములచే 'టచ్' ప్రత్యయములను, 'ఙీప్'ను విధింపఁగా 'మరుద్గవీ' యను రూపమువచ్చినది.) ధాత్రీంద్రమణికిక=భూలోకచింతామణికి, నీకు ఊలుకు, ఏల యని యన్వయము. ఇక్కడ నీకలయవస్థను=నీస్వప్నావస్థను, తెలియఁజెప్పెదను; పీడనాత్యంతచింతక = దుస్స్వప్నపీడవలని అధికచింతచేత, ఐనట్టి, ఆవంత = ఆక్షేదము, ఆవంతయేని==లేశమాత్రను వల దని యన్వయము.

నల. నీసు...వాసన-నీయొక్క,సుధాసౌందర్య=సౌందర్యాతిశయముయొక్క, వాసన = సంస్కారము, దేవ...ప్రహాసనంబు - దేవతారామ = దివ్యస్త్రీలయొక్క, అభిరామతా =ఒప్పిదమును, ప్రహాసనంబు = నవ్వునది. (తిరస్కరించునది యనుట.) నీస...లక్ష్మి-నీయొక్క, సత్ =లెస్సైన, లపనలక్ష్మి=ముఖసంపద; ('ఆననం లపనం ముఖమ్' అని య.) నిత్య...నంబు-నిత్యమైన, నాళీక=కమలముయొక్కయు, కళావర = చంద్రునియొక్కయు గౌరవమువంటి గౌరవమునకు, ఆలంబనంబు = ఆధారము, నీ... క్రమము=నీయొక్క, బుజాక్రమము=మనోహరమైన నడక, ('శక్త్యాం చరణవిక్షేపే పరిపాట్యా మపి క్రమః' నానా.) అఖం...దేశికంబు, అఖండితమైన, రాజహంసలయొక్క, అతిధీర=గంభీరమైన, ప్రచారితా=నడకకు, దేశికంబు=గురువును, నీవిశ్వ...శ్రీ-నీయొక్క, విశ్వనుతమైన, నయనాధిశ్రీ = నయనాంతలక్ష్మి, (కడగంటిచూపులయొక్క సొబగనుట.) సుమనో...మతల్లి- సుమనో+మార్గణ+మరుత్ = పుష్పములు, బాణములుగాఁగల దేవునియొక్క, అనఁగా మన్మథునియొక్క, గవీ=బాణములియందు, మతల్లి=శ్రేష్ఠమైనది ('గౌ: క్రతౌవృషభే చంద్రే వాగ్భూభిద్ధేనుషు స్త్రియామ్, ద్యౌస్తుర్ష్మదృగ్బాణస్వర్గవజ్రాంబులోమసు' నానా) ఇట్టి నీకు, ఊలుకు=భయము.

ఏలి?ధాత్రీంద్రమణికిక = రాజశ్రేష్ఠుఁడైననలునకు, నీకలయువస్థక=నీకుకలిగిన యువస్థను, తెలియక, చెప్పెదను. శుభ ...చింతక-శుభమైన కరపీడన = పాణిగ్రహణము దలి, ('తథా పరిణ యోద్వాహోపయామాఃపాణిపీడనమ్' అని యు.) అత్యంతమైన, చింతక=చింతచేత, బినట్టి, ఆవంత=ఆవిచారము, ఆఁంతయేని=ఇంచుకయును, వలదు.

గీ. సమధికప్రభా నీకలసద్ద్విజేంద్రుఁ
డతఁ డభంగురతేజోభరాపవారి
తారికౌశికసంజ్ఞుండు చేరి నిన్నుఁ
గైకొను సమస్తసామ్రాజ్యగరిమ ననుచు. 57

టీ. హరి. సమధికప్రభా! (ఇది హరిశ్చంద్రునికి సంబుద్ధి) నీకలసద్ద్విజేంద్రుఁడు=నీస్వప్నమందలి బ్రాహ్మణశ్రేష్ఠుఁడు, అభంగుర...తారి-అభంగురమైన, తేజోతిశయము చేత, అపవారితలైన, అరి=శత్రువులుగలవాఁడు, కౌశికసంజ్ఞుండు=విశ్వామిత్రుఁడు.

నల. సము...ద్విజేంద్రుఁడు-సమధికమైన, ప్రభాసీక=కాంతిపుంజమునందు, ఆసత్=ప్రకాశించెడు, ద్విజేంద్రుఁడు = చంద్రుఁడు, అతఁడు = అనలుఁడు, అభంగుర...సంజ్ఞుఁడు, అభంగుర తేజోభరాపనారితములైన, అరి=శత్రువులనెడు, కౌశిక సంజ్ఞుఁడు = గుడ్లగూబలుగలవాఁడు. ('అథ కౌశికఃగుగ్గు లూలూక నకుల మునిశ్రాహితుండికాఃనానా.)

చ. పలుమఱుఁ దెల్పి తోనె నిజభావము సమ్మతిలంగఁ జేయు నా
నెలఁతుకధీరవాక్యముల నిర్ణయ మాత్మహృదంతరంబునఁ
నిలుపుచు హంసవంశమణి నేర్పున నచ్చటువాసి కాంచెఁ దా
నలసవిధాప్తి నయ్యెడ ననాహతమానస సంభ్రమస్థితిఁ. 58

టీక. హరి. హంసవంశమణి = సూర్యవంశశ్రేష్ఠుఁడైన హరిశ్చంద్రుఁడు ('హంసస్త్వన్రే ఖగే విష్ణౌ యతౌ నిర్లేపభూభుజి, జీవే౨ర్కే౨శ్వే శ్వేతపృషేస్యాన్త్రపరమాత్మనోఃనానా.) అచ్చటువాసి = ఆస్థలమున దలిలి, అలన విధాప్తిక=ఆలసతం బొందుటను, కాంచెను. (ఆలసుఁడై యుండె ననుట.) అయ్యాడఁ, అనాహతమానస సంభ్రమస్థితితో నని.

నల. పలుమఱుఁ, తెల్పి, హంసవంశమణి = హంస, తాఁ=తాను, నలస విధాప్తిఁ = నలసమీపప్రాప్తిని, ('సదేశాభ్యాశసవిధసమీప్యాదసవేశవత్' అమ.) కాంచెను. అయ్యాడఁ, అనాహతమానససంభ్రమస్థితిఁ, అ+నాహత = అడ్డులేని, మనస్సంభ్రమము యొక్క, స్థితిఁ; అని ముందటి పద్యముతో నన్వయము.

క. అలతిర్యగన్వయాగ్రణి
వలన నశేషంబుఁ దెలిసి వారక యతి మం
జులగతి వీడ్కొని రాజిలు
బలవద్రాగానువృత్తి భజియించి వెసన్. 59

టీక. హరి. అలతిర్యగన్వయాగ్రణివలనన్=ఆమృగమువలన, యతి = విశ్వామిత్రుఁడు, మంజులగతిన్=మంచి నడవడిని, వీడ్కొని = విడిచి, రాజి...వృత్తిన్ - రాజిల్లుచుండు, బలవద్రాగానువృత్తి=అధికమైన మాత్సర్యానువర్తనమును, ('రాగోఽనురాగేమాత్సర్యే' అమ.) భజియించి = చెంది.

నల. అలతిర్యగన్వయాగ్రణివలనన్=ఆ హంసముచేత, అశేషంబున్, తెలిసి, అతిమంజులగతిన్=సత్క్రియముచేత, వీడ్కొని = అనిచి, రాజు = నలుఁడు, కర్త. ముందటి పద్యములో నిల్పెనను క్రియతో నన్వయించును. ఇలు = ఇల్లు, బలవద్రాగానువృత్తిన్ - బలవత్ = అధికమైన, రాగానువృత్తిన్=దమయంతి యందలి యనురాగముచేత, భజియించి = ప్రవేశించి, ఇల్లుఁ జేరి యనుట.

గీ. భావమునసురజ్యేష్ఠసభాజనద్వి
జాద్భుతప్రదసమయవాక్యములు నిల్పె
నయమహిమ నపు తన్మహాశయనిపీడ
నప్రయతనాతివాంఛితోన్నతి వహించి. 60

టీక. హరి. సుర...వాక్యములు-సురజ్యేష్ఠ = ఇంద్రునియొక్క, సభాజనులైన, ద్విజులకు, అద్భుతప్రదములైన, సమయవాక్యములు=ప్రతిజ్ఞావచనములు ('సమయుఃకౌలసిద్ధాంత ప్రతిజ్ఞాశపథేషుచ' నానా.) నిల్పెనయన్ (నిల్పు+ఎనయున్) = నిల్చియుండఁగా, మహిమచేత, అపుడు తన్మ...న్నతిన్-తత్ = ఆహరిశ్చంద్రునియొక్క, మహత్ = అధికమైన, మహాశయనిపీడన = హృదయపీడనమునొక్క, ప్రయతన = ప్రయత్నమందలి, అతివాంఛితమునొక్క, ఉన్నతిని, వహించి.

నల. భావమునన్=మనస్సున, సుర...వాక్యములన్-సురజ్యేష్ఠ=బ్రహ్మయొక్క, భాజన==ఆనందముగల ('ఆనందనసభాజనే' అమ.) ద్విజ=హంసమునొక్క, అద్భుతప్రదములైన, సమయ (సమ్యక్+అయ.) = సమ్యక్ప్రభావములైన, ('అయశ్శుభావహోవిధిః' అమ.) వాక్యములతో, నిల్పెన్, (మనస్సున నిల్పె ననుట.) ఇటనుండి దమయంతీవిరహావర్ణనము. నయమహిమన్, అపుడు=ఆసమయమున, తన్మ...యత-తత్ =ఆనలునియొక్క, శయనిపీడన=పాణిగ్రహణమందు,('పంచశాఖ శ్శయఃపాణిఃఉపయామాఃపాణిపీడనమ్' అమ.) ప్రయత = నియతయైనది; ('యతౌతుబంధనియతా' అమ.) నాతి=దమయంతి, ఇది కర్త. వాంఛితోన్నతిని, వహించి.

సీ. సుకరాబ్జమైత్రివిశోభమానము లైన
వదనకాంతులు వింతవగలు దెలుపఁ
1తళుకుఁగ్రేగఁటిచూపుల కోపులకుఁ గువ
లయము నలప్రాయ మయితనర్ప
సుకుమారబాహువల్లికలు మృణాళనా
ళమతల్లికాభరణములు గాఁగ
ముక్తాస్రగురుకుచంబులు నిర్మలరుచిరీప
రీతగోత్రగిరీశరీతి నెనయ

గీ. నలరు పులకండమొలుకు చిల్కులపలుకుల
కళుకులసమానభావసంగతి వహించి
తనరు మాతంగకుంభసుస్తనుల జోడు
దటియఁ జాల దురాగతత్వమునఁ జేసి. 61

టీక. హరి. సు...మానములు-సు = లెస్సైన, కర = కిరణములుగల, అబ్జ = చంద్రునితోడి, మైత్రి=చెలిమిచేత, విశోభమానములు = మిగులఁబ్రకాశించునవి, ఐన, వదనకాంతులు వింత వగలను, తెలుపఁగా = తెలియఁజేయఁగా నని యన్వయము. కువలయము=కలువ, నలప్రాయము = తృణమువంటిది. ('నలః పోటగళే రాజవిశేషే కపినాయకే.' నానా.) మృణాళ...భరణములు - మృణా...మతల్లికా = శ్రేష్ఠమైన తామరతూఁడులయొక్క, భరణములు = పోషణములుగలవి. తామరతూఁడుల నతిశయించిన వనుట. ముక్తా...చంబులు-ముక్తాస్రక్ = ముత్యాలహారములచేత, ఉరు= గొప్పవైన, కుచంబులు, నిర్మల...రీతిఁ - నిర్మలములైన, రుచిరీ = సెలయేళ్లచేత, పరీత = చుట్టుకొనఁబడిన, గోత్రగిరీశరీతిఁ = కులపర్వత శ్రేష్ఠముల తీరును, పులకండము + ఒలుకు = చక్కెర మొక్కిడు, చిల్కపల్కుల కళుకు (చిల్కపల్కుల+కళుకు)=కుళవాక్యాతిశయమును, అస...సంగతిఁ-అసమానమగు = ఒప్పుచుండెడు, భావ = శృంగారచేష్టలయొక్క, సం+గతిఁ = సమ్యగ్గతిచే, వహించి, తనరెడు, మాతంగకుంభసుస్తనులఁ=చండాలస్త్రీలను, ('మాతంగాకరిచండాలా' నానా.) జోడు దటియఁ=జోడుకూడి యుండునట్లు, దురాగతత్వమున్=దుష్టత్వము చేత, చేసి=సృజించి.

నల. సు...మానములు-సు=లెస్సైన, కరాబ్జ=హస్తకమలముతో, మైత్రి = స్నేహముచేత, విశోభమానములు, ఐన, వదనకాంతులు, వింతవగరు = వింతలైన విచారములను, తెలుపఁగా, (చింతాక్రాంతయై చెక్కుటఁ జేయిఁజేర్చికొని యున్న దనుట.) కువలయము = భూమండలము, నలప్రాయము = నలమహారాజస్వరూపము,

మృణా...భరణములు, మృణాళ...తల్లివలె, ఆభరణములు = ఆభరణముగాఁ గలవి, (శైత్యముకొఱకు తామరతూఁడు దండలను ధరించిన దనుట), ముక్తా...కుచంబులు-ముక్త=(కనులనుండి విడువఁబడి) జాఱుచున్న, అస్ర=కనీళ్లుగల ('రోదనం చాస్ర మశ్రు చ' అమ.) గురుకుచంబులు, పుల...కలుకుల - పులకండమొలుకు, చిల్క్‌ల యొక్క్‌, పలుకులవంటి పలుకులుగల, కలుకులక్ = స్త్రీలను, సమానభావసంగతిని, సమానభావ = సాదృశ్యభావముయొక్క్‌, సంగతిని, వహించి, తనరు = ఒప్పునట్టి, మాతంగకుంభ...స్తనులక్-మాతంగకుంభ = గజకుంభములతీరున, ను = బాగైన, స్తనులక్ = చన్నులు గలవారిని (కలుకులకు విశేషణము) జోడుదతియఁజాలదు = జోడుగూడ పెఱచును, రాగతత్త్వమునఁజేసి = నలునియందలి యనురాగస్థితిచేత, విరహిణిగాన చిలుకపలుకులవంటి పలుకులుగల తనచెలులతో జోడుగూడి యుండ పెఱచు నని యన్వయము.

గీ. వెలయఁ గమలోద్భవునినారి వేఁడి నీల
కంఠసతి వేఁడియు ననూనగానలాస్య
మాధురీవిభ్రమంబులు మట్టుపఱుప
నొనరి రతి [1] వలితాత్మజాత్యుచ్ఛ్రీయమున. 62

టీక. వారి. కమలోద్భవునినారిక్=సరస్వతిని, వేఁడి = ప్రార్థించి, నీలకంఠసతిక్ = పార్వతీదేవిని, వేఁడియు, అనూనగానలాస్యమాధురీవిభ్రమంబులు, మట్టుపఱుపక్=కడుమరుపఱుపఁగా (నేర్పఁగా ననుట.) వలితలు=మతంగస్త్రీలు, ఇతా... యమున-ఇత = పొందఁబడిన, ఆత్మజాతి = స్వజాతియందలి (చండాలజాతియందలి) ఉచ్ఛ్రీయమునక్ = ఔన్నత్యముచేత, ఒనరి రని యన్వయము.

నల. కమ...వేఁడి-కమలోద్భవుని = మన్మథునియొక్క్‌, నారి = అల్లెత్రాటి యొక్క్‌, వేఁడిమి, తుమ్మెదలయొక్క్‌ విజృంభణమనుట. నీలకంఠసతివేఁడియు-నీలకంఠసతి=ఆఁడు నెమఱులయొక్క్‌, వేఁడిమియును, అనూన...మంబులు-అనూనములైన గానముయొక్క్‌యును, లాస్య=నృత్యముయొక్క్‌యును, మాధురీ=మాధుర్యముయొక్క్‌, విభ్రమంబులు = విలాసంబులను, మట్టుపఱుపక్ = తగ్గింపఁగా, రతి...యమునక్-రతి=నలునియందలి రతితోడ (సంభోగాభిలాషతోడనను ట.) వలిత=కూడుకొనిన, ఆత్మహృదయమునందు, జ = పుట్టిన, అత్యుచ్ఛ్రీయమున ఒనరి యని యన్వయము.

ఉ. ఆరమణీలలామ లసితాత్మ సముద్భవహేతిదీపితా
కార నిబంధబంధురతఁ గైకొనఁ దాల్చు వెలందిముత్తెపుం

---

1. పఁత.

బేరులు నీలహారములపెంపు వహించు మహాద్వితీయ శృం
గార రసైకబీజ మతిగౌరవదాన ధురంధరంబు లై. 63

టీక. హరి. ఆరమణీలలామలు, అసి...బంధురతక్-అసిత=నల్లనైన, ఆత్మసము
ద్భవ = మన్మథునియొక్క, హేతి = ఖడ్గమువలె, దీపిత=దీప్తములైన, ఆకారముల
యొక్క, నిబంధ=సంబంధముయొక్క, బంధురతక్=గౌరమును, కైకొనక=పుచ్చు
కొనునట్లు, తాల్చు...బేరులు-తాల్చు = ధరియించిన, వెలందిమూత్తెపుంబేరులు =
నిర్మలములైన మూత్తెపుదండలు, నీలహారముల పెంపుక = నీలంపుసరములయొప్పును,
మహా...రంబులు-మహత్, అద్వితీయ=ఈడులేని, శృంగార రసైకబీజ = శృంగార
రసముయొక్క ముఖ్య బీజములనియెడు, మతి = బుద్ధియొక్క, గౌరవమును, దాన =
ఇచ్చుటయందు, ధురంధరంబులు, ఐ, (నీలహారముల పెంపును) వహించు నని
యన్వయము.

శృంగారరసము నలు పనుటకు రసాభరణమున
"సీ. శృంగార ముత్పలాంచితము విష్ణుఁడు రాజు
తెలుపు హాస్యము గణాధిపుఁడు భర్త" యని యున్నది.

నల, ఆరమణీలలామ=ఆస్త్రీరత్నమైన దమయంతి, అసితా...బంధురతక్-
అసిత=ప్రకాశమానమైన, ఆత్మసముద్భవహేతి = మన్మథాగ్ని జ్వాలలచేత, దీపిత =
తప్తమైన, ఆకారముయొక్క, నిబంధబంధురతక్, కైకొనక, తాల్చు=ధరించిన...
తకుఁగల భాగము పైయర్థము తీరునటే యన్వయించునది.

క. అత్తఱి ననుభావము చిగు
రొత్తఁగ నానవ్యవిప్రయోగిని రూఢిక్
చిత్తమునఁ బొదలు బెడిదపుఁ
దత్తరమునఁ జెంత నున్న తరుణులఁ బలికెక్. 64

టీక. హరి. ఆనవ్యవిప్రయోగి=ఆనూతన బ్రహ్మర్షి, ఆనఁగా విశ్వామిత్రుఁడు,
తక్కినది సమము.

నల. అన...గిని-ఆ, నవ్య=నుతింపఁదగినను, విప్రయోగిని = విరహాతురయగు
దమయంతి. తక్కినది సమము.

ఉ. మీశుకశారికామృదుసమీరణదూషణభూషణంబులున్
మీశిశిరప్రయోగమహనీయచమత్కరణప్రబంధముల్
మీశఫరధ్వజావహనలీలలు చాలు జగద్వశీక్రియా
శాశలశిక్షకున్ ధరణికాంతుని మన్వశుఁ జేయుఁ డెంతయున్. 65

టీక. హరి. మీశుక...ణంబులుక్-మీయొక్క, శుకశారికలయొక్క, మృదువు లైన, సమ=లెస్సనైన, ఈరణ = వాక్యనులయొక్క, దూషణ = నిందగల, భాషణం బులుక=మాటలను, (కీరశారికలధ్వనులఁ ద్రిరస్కరించువాక్యము లనుట.) మీశిశిర... బంధనుల్-మీయొక్క, శిశిర=శీతలమైన, ప్రయోగముచేత, మహనీయమునులైన, చమ త్కరణ=చమత్కారముగల, ప్రబంధనుల్=పిణ్ణెయుందలి ఏలాదిగీత ప్రబంధములును, మీ...లీలలు-మీయొక్క, శఫరధ్వజ=మన్మథుని, ఆవహింపఁజేసెడు, లీలలు=విలాస ములును, (మన్మథోద్దీపకములగు విలాసము లనుట.) జగ...శిక్షకుక్ - జగత్ = జగజ్జనులయొక్క, వశీక్రియా=వశీకరణమందలి, కౌశలమునొయొక్క, శిక్షకు చాలును= సమర్థములగును, సమస్త జనులను వశవర్తులఁజేసికొనఁ జాలినవనుట. ధరణీకాంతు నిక=హరిశ్చంద్రుని, మద్వశుక = నాకు లోఁబడినవానిని (గా), చేయుఁడు.

నల. మీశు...ణంబులుక్-మీయొక్క, శుకములయొక్కయు, శారికా=గోర వంకలయొక్కయు, మృదుసమీరణ=మలయమారుతమునొయొక్కయు, దూషణభాషణం బును, ఉపాలంభవాక్యము లనుట; మీశి...బంధముల్-మీయొక్క, శిశిరప్రయోగ= శీతలవస్తుప్రయోగమునందలి, మహనీయములైన చమత్కరణ ప్రబంధములును, శైత్యో పచారములనుట, శఫరధ్వజావహనలీలలు=మన్మథపూజావిధానములును, చాలుక్= వలదు. జగద్వశీ...శిక్షకుక్-జగత్ = జగత్తునొయొక్క, వశీక్రియా=వశీకరణమందు, కౌశలశిక్షకుఁ డైనవానిని, ధరణీకాంతుని=నలుని, మద్వశుక, చేయుఁడు.

గీ. అలయ దూరస్థితు నృపాలు నసమబుద్ధిఁ
దవిలి తగనికోర్కులు గోరి తివిరిమొగ్గ
గసికలకుఁ జాల నగ్గ మై యెసఁగ నతని
యుక్తి సాధింపుఁ డని పంప నువిద లరిగి. 66

టీక. హరి. అల=ఆ, అదూరస్థితిక=సమీపముననుండు, నృపాలుక=హరి శ్చంద్రుని, అసమబుద్ధిక=విషమబుద్ధిగలవానిని, తవిలి=తగులుకొని, తగనికోర్కులు కోరి, తివిరి=పూని, మొగ్గగసికలకు (మదనబాణముల కనుట.) అగ్గమై = లోఁబడి, ఎసఁగక=ఒప్పినట్లు, అతనియుక్తి=ఆతనిపొందును (సంభోగమునను.) సాధింపుఁడు.

నల. దూరస్థితుక్, నృపాలుక=నలుని, అసమబుద్ధిక=విషమబుద్ధిచేత, (వి షమముసేక యనుట.) తవిలి = అభిలషించి, విరిమొగ్గగసికలకుక = పూమొలుకులకు, అగ్గమై=లోనై, అలయక = అలఁతఁజెందుటకు, తగనికోర్కులుకోరితిని. అతని = అనలుని, యుక్తిక = మాయుపాయముచేత, సాధింపుఁడు.

క. ధృతిఁ దద్గురునయనిధిఁ గని
నుతిపరసురభీ ! మహితమనోజ్ఞ ! యయోధ్యాం

చితధామ ! కీ ర్తివిభవా
న్విత ! విను మాకన్నిపా టని యథార్హగతిక్. 67

టీక. హరి. తద్దురునగు నిధిక్, తత్ =ఆ, గరు=అధికమైన, నయ=నీతికి,నిధిక్ = స్థానమైన హరిశ్చంద్రుని, కని=చూచి, నుతిపరనుర భీ!=స్తోత్రము చేయువారలకుఁ గామధేను వైనవాఁడా! (కామధేనువువలె నిష్టార్థప్రదుఁడనుట.) మహితమనోజ్ఞ != పూజ్యులకు, మనోహరుఁడ వైనవాఁడా ! అయోధ్యాంచితధామ ! అయోధ్యపురి, అంచితమైన, ధామ=వాసస్థానముగాఁ గలవాఁడా! కీర్తివిభవాన్విత=యశోవైభవము తోఁ గూడుకొనినవాఁడా ! ఈనాల్గుపదములును హరిశ్చంద్రునికి సంబోధనలు. మాక న్నిపాట=మానూతనగీతమును, వినుము=ఆకర్ణింపుము. అని యథార్హగతిక్=తగిన తీరున.

నల. అయసిధిక్=భాగ్యనిధానమగు, తగ్గురుక్ = ఆదమయంతితండ్రిని, కని= చూచి, నుతిపరనుర!=స్తోత్రమం దాసక్తులైనదేవతలు గలవాఁడా! భీను!=భీముఁ డను వాఁడా!, హితమనోజ్ఞ=హితులకు మనోహరుఁడైన వాఁడా!,అయోధ్యాచింతధామ ! అయోధ్య (యోద్ధుమశక్యా) = యుద్ధముచేయ శక్యముగాని, అంచితమైన, ధామ= ప్రతాపముగలవాఁడా!, కీర్తివిభవాన్విత ! ఈయైదును భీమునికి సంబోధనలు. కన్ని పాటు = దమయంతియువస్థ, వినుమా ! అని యథార్హగతిక్.

సి. పొలుపొంద నలగుణంబులపై శ్రుతు ల్మూర్చి
సారెఁ దన్మేళప్రకార మరసి
యుచితరాగవ్యాప్తి నొనరించి యుజ్జ్వల
స్థాయిసంచారి సాంద్రత భజించి
శీతలాలంకారజాతము ల్సవరించి
నిరుపమ స్వరకంప గరిమ నెఱపి
ప్రకటిత పంచమ వికృతకాకల్యంత
రములచే నలఘుమూర్ఛనలు వూని.
గీ. క్రమమునఁ దదంకరూపకగ్రహవిచిత్ర
విరచనంబుల మెచ్చులు విస్తరించి
వాజ్మనోదూరగతిఁ గాంచు వల్లకీని
నాదదశ లెల్ల వినిపించి రాదరమున. 68

టీ. హరి. పొలుపొందక=ఒప్పగునట్లు, అలగుణంబులపైక్=ఆతంత్రులమీఁద, శ్రుతుల్, మూర్చి,తన్మేళప్రకారము-తల్=శ్రుతులయొక్క, మేళప్రకారము, ఉచి... వ్యాప్తిక్-ఉచిత=సముచితమైన, రాగ=నాటాదిరాగముల యొక్క, వ్యాప్తిని,

ఒనరించి=చేసి, ఉజ్జ్వ...సాంద్రత-ఉజ్జ్వలమైన, స్థాయి=స్థాయిభావములయొక్క యు, సంచారి=సంచారిభావములయొక్కయు, సాంద్రత, భజించి, శీత...ములన్-శీతలమైన, అలంకారజాతములన్=ధ్రువాద్యలంకారములయొక్క సమూహాములు, నిరు...గరిమ-నిరుపమైన, స్వరకంపముయొక్క, గరిమ, మెఱుపి, ప్రక...ములచేన్-ప్రకటితమైన, పంచమస్వరము కలిగి, వికృతములైన, కాకల్యంతరములచే=నిషాదాది స్వరాంతరములచేత, అలఘువులైన, మూర్ఛనలు=షడ్జాదిగ్రామమూర్ఛనలు, తదంక...విరచనంబులన్-తత్=ఆహరిశ్చంద్రునియొక్క, అంక=బిరుదులను, రూపక = నిరూపించెడువానియొక్క, (హరిశ్చంద్రుని బిరుదు ప్రబంధములయొక్క యనుట.) గ్రహ=అతీతానాగత సమరూపములైన తాళగ్రహములయొక్కయు, విచిత్ర=మార్గభేదరూపమైన విచిత్ర రీతులయొక్కయు, విరచనంబులను, మెచ్చులు, విస్తరించి, వల్లకీనినాదదశలు, వల్లకీ = వీణయొక్క, నినాద=రవముయొక్క, దశలు=భేదములు, వినిపించిరి. ఇట గ్రంథవిస్తరభీతిచే విడువఁబడినది. సంగీతలక్షణంబుల, "సంగీతరత్నాకరంబునం" జూడఁదగినది.

నల. పొలుపొందన్, నలగుణంబులనైన్, శ్రుతుల్ = చెవులు, మార్చి=చేర్చి, (నలుని గుణములను విని యనుట.) తన్నేళ ప్రకారము=ఆనలునిసంగమ ప్రకారము, ఉచిత... వ్యాప్తిన్-ఉచితమైన, రాగ=అనురాగముయొక్క, వ్యాప్తిని, ఉజ్జ్వల...సాంద్రత-ఉజ్జ్వలములైన, స్థాయి=రత్యాదిస్థాయీభావములయొక్కయు, సంచారి=నిర్వేదాదులైన సంచారి భావములయొక్కయు, సాంద్రతన్ = మేదురత్వమును, భజించి=పొంది, శీత...ములన్-శీతలములైన, అలంకారజాతములన్ = చందనాద్యలంకారసామగ్రులను, నవరించి=అలంకరించుకొని, నిరు...గరిమ-నిరుపమ=జోడులేని, స్వరమునందు, కంపగరిమ=గాఢద్యాతిశయమును, ప్రక...ములచే-ప్రకటితమైన, పంచమ (స్వరముగల) వి=(కోయిలలుమున్నగు) పక్షులచేత, కృత = చేయఁబడిన, కాకల్యంతరములచేన్ = అవ్యక్తమధురమైన ధ్వనిభేదములచేత, అలఘుమూర్ఛనలు=పెనుసొమ్ములు, తదంక... రచనంబుల-తత్=ఆనలునియొక్క, అంక=గుఱుతులుగల, రూపక=స్వరూపముయొక్క, గ్రహ=గ్రహణములచేత, వి=విశేషమైన, (మేలైన యనుట.) చిత్ర=చిత్తరువుయొక్క, విరచనములయందు, మెచ్చులు, విస్తరించి=విస్తరిల్లఁజేసి, వాఙ్మనోదూర=అవాఙ్మానస గోచరమైన, గతిన్=రీతిని, కొంచు...దశలు-కొంచు=పొందిన, వల్లకీనినాద=వీణా ధ్వనివంటివాణిగల దమయంతియొక్క, దశలు = అవస్థలు, ఎల్లన్ = అన్నియును, ఆదరమునన్, వినిపించిరి=విన్నవించిరి (తెలియఁజెప్పిరనుట.)

క. నరపతియుఁ దన్మహోచిత
వరసముదిత రాగవైభవంబులకు మదిన్

కర మలరి దివ్యవసనా
భరణాద్యభిమతము లొసఁగి పడఁతుల ననిచెఁ. 69

టీక. హరి. నరపతియుఁక=హరిశ్చంద్రుఁడును, తన్న...వైభవంబునకు-తత్=అ, మహోచితములై, వర=శ్రేష్ఠములై, సముదిత=ఆభ్యుదితములైన, రాగములయొక్క-, వైభవంబులకు.

నల. నరపతియుఁక=భీముఁడును, తన్న...బునకు-తత్=ఆదమయంతియొక్క-, మహోచితమైన, వర=నాయకునియందు, సముదిత=ఉదయించిన, రాగ=అనురాగము యొక్క-, వైభవంబులకు, తక్కినది రెండర్థములకు సమానము.

గీ. కౌశలమున ని ట్లనిచి నలేశబుద్ధి
నందనాదరకలనఁ బెంపొందఁ జేయు
చవనిపతి మహావైభవ వ్యంజనస్వ
యంవరణ సంభ్రమము ప్రౌఢి ననువుపఱుప. 70

టీక. హరి. అనిచినఁక=పంపఁగా, లేశబుద్ధిఁక=అల్పబుద్ధిచేత, అందు = అయి చ్చిన యాభరణములయందు, అనాదరకలన = నిర్లక్ష్యభావమును, పెంపొందఁక, చేయుచు, అవని...సంభ్రమముఁక-అవనిపతి=రాజగు హరిశ్చంద్రునియొక్క మహావైభవమునకు, వ్యంజక=చిహ్నమైన ఛత్రముయొక్క-, ('వ్యంజనం లాంఛనే శ్మశ్రు నిష్పా వాపయవే ష్వపి' అమ.) స్వయంవరణ=తాముకోరుటయందైన, సంభ్రమము, ప్రౌఢిఁక=సామర్థ్యమును, అనువుపఱుపఁక, గొడుగు నడుగుటయం దైన సంభ్రమము, తమకుఁ బ్రౌఢిం బుట్టింపఁగా ననుట.

నల. అనిచి, నలేశ...కలనఁక-నలేశ=నలమహారాజునందలి, బుద్ధిగల, నందనా=కుమారితయగు దమయంతియందలి ఆదరకలనను, అవనిపతి = భీముఁడు, మహా...సంభ్రమముఁక-మహావైభవముయొక్క-, వ్యంజన=చిహ్నములుగల, స్వయంవరణ = స్వయంవరముయొక్క-, సంభ్రమమును; అనువుపఱుపఁగా, సంభ్రమము అచేతనద్వితీయలక్షణము క. "జంగమ పదములు..." (ఆంధ్రభాషాభూషణము.)

చ. శరనిధి వేష్టితాఖిల రసావలయంబున సుప్రసిద్ధులౌ
తరుణులు రూపదర్పములు దాల్చినరాజులు గ్రుక్కతోసిన
ట్లరిగిరి జిష్ణుశౌర్యఁ డగు నన్నరపాలుని వీటికాతతి
స్ఫురదనురక్తిఁ దెల్పు పలుసొంపులతో ననిరుద్ధతోన్నతిఁ. 71

టీక. హరి. శర...యంబునఁక-శరనిధి=సముద్రముచేత, వేష్టిత=చుట్టఁబడిన, అఖిలరసావలయంబునఁక = సకల భూమండలమునఁ; సుప్రసిద్ధులు = మిక్కిలిప్రసిద్ధి

కక్కి-నతరుణులు = యువతులు; (విశ్వామిత్రునిచే సృజింపఁబడుటవలనఁ బ్రసిద్ధిఁ గాంచినవారనుట.) నరాజులు=కత్తులు, రూపదర్పములు తాల్చి, క్రుక్కి = గుచ్చి, త్రోసినట్లు=పడఁద్రోసినరీతిని, (కత్తులఁ గ్రుమ్మి పడఁద్రోసినరీతి ననుట.)అరి...పాలుని-అరిగిరి = పర్వతములవంటి శత్రులకు, జిష్ణుశౌర్యుఁడు = ఇంద్రునియొక్క శౌర్యమువంటి శౌర్యము గలవాఁడు అగు, అన్నరపాలుని=ఆహరిశ్చంద్రుని; పీటికా...రక్తిక-పీటికా=తాంబూలముచేత; తత=విస్తారమై, స్ఫురత్ = ప్రకాశింపుచున్న, అనురక్తిక= రక్తిమను, తెల్పు= తెలియఁజేసెడు, పలుసొంపులతోక=దంతసౌందర్యములతో, ఉద్ధతోన్నతిక=ఉద్ధతమైనరీతిచేత, ఆనరపాలునిగూర్చి అనిరి అని యన్వయము.

నల. తరుణులు=యువతులు ('వయస్థ స్తరుణోయువా' అము.) రూపదర్పములు తాల్చినరాజులు,క్రుక్కి త్రోసినట్లు=(ఎడము లేకుండునట్లుగా ననుట.)అరిగిరి=పోయిరి. జిష్ణుశౌర్యుఁడగు, అన్నరపాలుని=అభీమునియొక్క,పీటిక=పట్టణమునకు, (కుండిన పురికనుట.) ఆతత...రక్తిక-ఆతత=విస్తారము, స్ఫురత్ = ప్రకాశించుచుండెడు,అనురక్తిక=అనురాగమును, తెల్పు= తెలియఁజేయు, పలుసొంపులతోక=వినిధములగు సోయగములతో, అనిరుద్ధతోన్నతిక=అడ్డులేనియౌన్నత్యముతో;అరిగిరని యన్వయము.

సీ. అడర ననంతరత్నార్చు లూర్పులవెల్లిఁ
గలఁగి విభ్రాంతి మద్విలసితాప
ఘనములు రుక్పాళికాసక్తి మానవు
దేవతావకమణిదీపితాత
పత్రరాజముల సత్పోషి మన్నింపంగఁ
దగు ననంగ నితాంతతప్తహృదయ
గాఢచింతావ్యాప్తిఁ గదిసి రసాధార
ణప్రభావవిశేష నాగభర్త
గీ. లలివి నీలాలకలయందుఁ దలఁప నిట్టి
యమరసంప్రార్థనీయమహార్హ్యా విభవ
లక్షణాకలితాత్మ లౌలలన లుద్భ
వింపుదురె యంచు సారెకు వెఱఁగుపడుచు. 72

టీక. మరి. అనంతరత్నార్చులు-అనంతరత్న=సూర్యునియొక్క,అర్చులు=కాంతులు, అడరఁగా (ఎండగాయఁగా ననుట.)ఊర్పుల కెల్లిక=నిట్టూర్పుగమిచేత,కలఁగి, విభ్రాంతిక=సంచలనముచేత,మద్వి...ములు-మత్=మాయొక్క,విలసితములైన,అపఘనములు=అంగములు,('అంగంవ్రతికోఽవయవో'అము.)('ప్రత్యయోత్తరపదయోశ్చ'

అనువ్యా. సూ. చేత నస్మచ్ఛబ్దమునకు 'మత్' అను నాదేశ మేకత్వమునకే విధింపఁబడి యున్నను నిట బహుత్వమునఁ బ్రయోగింపఁబడిరి. ఇందునకుఁ బ్రయోగము:—

"మ. సకలాశాగతి నర్మకోపవిరతిశ్రాంతక్రియారంభణా
త్మకవర్గత్రయికిన్ మదుచ్చరిత శబ్దజ్ఞానమే మూల మిం
తకుఁ బోలన్ వినుఁ డంచుఁ గల్పగతిఁ జెంతన్ గొండపైపల్లెలన్
కృకవాకుల్ మొరసెన్ గృహోపరిఁ ద్రిభంగిన్ భుగ్నకంఠధ్వనిన్." (మనుచరి.)

('స్త్రీరుగ్రుజాచోప తాపరోగవ్యాధి గదామయాః,' అమ.) రుక్పాళికాసక్తిన్. రుక్=ఉపతాపముయొక్క, పాళికా=సమూహముయొక్క, సక్తిన్ = పొందుటను, మానవు=విడువవు. (ఎండసోఁకుడుచేత, శరీరములు బాధనొందుచున్న వనుట) దేవ! (ఇది సంబోధనము). తావక...రాజమున్-తావక = నీసంబంధమైన, మణిదీపిత=రత్నమండితమైన, ఆతపత్రరాజమున్=శ్రేష్ఠమైనగొడుగును, అసత్ప్రౌఢి చేత, మన్నింపందగున్, ఈయవలయు ననుట. అనంగన్ = ఇట్లుచెప్పఁగా, నితాంత...చింతావ్యాప్తిని-కదిసి = చెంది, రసా...భర్త-రసా = భూమియొక్క, ధారణ = ధరించుటయందైన, ప్రభావవిశేషమున, నాగభర్త = ఆదిశేషువైన హరిశ్చంద్రుఁడు, ఈకర్తకు ముందరిపద్యములోని 'అనిరి' ననుక్రియతో నన్వయము. లీలన్=ప్రేమతో, వినీలాలకలయందున్=స్త్రీలయందు, అమరసంప్రార్థనీయమై, మహార్హమైన, విభవలక్షణ = వైభవచిహ్నమందు (అనఁగా: మహారాజార్హమైన దనుట.) ఆకలిత=ఉంచఁబడిన, ఆత్మ=మనస్సుగలవారు, ఔ, అగు, అలనలు ఉద్భవింపుదురే, అంచున్, సారెకున్=మాటిమాటికి, వెఱఁగుపడుచున్=ఆశ్చర్యమునొందుచు—'రసాధారణప్రభావవిశేషనాగభర్త' అను విశేషణము. విశేష్యద్యోతకము. లక్షణము. 'విశేషమాత్రప్రయోగో విశేష్య ప్రతిపత్తౌ' (వామనసూత్రము.) ప్రయోగము.—

"నిధానగర్భా మివ సాగరాంబరాం శమీ మివాభ్యంతర లీల పావకామ్, నదీ మివాంతస్సలిలాం సరస్వతీం నృపస్య సత్త్వామహిషీ మమన్యత" (రఘువంశము.)

౫౮. అనంతరత్నార్చులు, అనంతములైన, రత్న = ఫణారత్నములయొక్క, అర్చులు=కాంతులు, అడరన్గా, ఊర్పుల వెల్లిన్=ఫూత్కారపరంపరలచేత, కలఁగి= కలఁగఁబాఱి, విభ్రా...ములు-విభ్రాంతిమత్=విభ్రాంతిగల (చలించుచున్న యనుట.) విలసిత=ప్రకాశించుచుండెడు ఉదకముగల, ఘనములు = మేఘములు, ('ఋక్పూర ధూర్పథామానక్షే' అను వ్యా. సూ. చేత, 'అ' ప్రత్యయము విధింపఁగా 'విలసితాప' యను నకారాంత రూపము నిష్పన్నము. రుక్పాళికాసక్తిన్. రుక్పాళికా=కాంతి పుంజముయొక్క, సక్తిన్=సంగతిచేత, మానవు...సత్ప్రౌఢిన్.- మానవు (మాను+అవు.) = ఒప్పును, ఇట 'క్వచి ద్గకారో వః' అను సాంధ్రశబ్దచింతామణిసూత్రముచే 'మానగు'అను పదములోని 'గకారము' వకారమైనది. దేవతా=సురలకు, అవక=రక్షకుఁ

డైన యింద్రునియొక్క, మణి=మణులచేత, (ఇంద్రనీలములచేతనుట.) దీపితమై న, ఆతపత్రరాజముల=గొడుగులయొక్క, సచ్ఛాయిని, మన్నింపఁగా,(ఒసఁగఁగానగుట. మేఘములు ఘూత్కారవాయువులచే, చెల్లాచెదరై ఇంద్రనీలంపుగొడుగులవలెఁ దమ పైభాగమునకురాఁగా ననుట.) తగు...వ్యాప్తిక-తగు=తగిన, అనంగ=మదనునిచేత, నితాంత=మిక్కిలితప్తములైన, హృదయములయందు, గాఢమైన (అధికమైనయనుట.) చింతయొక్క, వ్యాప్తిచేత,(దమయంతీవివాహచింతాప్రాప్తిచేతనుట.)అసా...భర్తలు-అసాధారణమైన, ప్రభావవిశేష=సామర్థ్యముచే, అధికులైన, నాగభర్తలు=వాసుకి ప్రముఖులు, అమర...తాత్మలు-అమర=దేవతలచేత, సంప్రార్థనీయ=కోరఁదగిన, మహార్హ=శ్రేష్ఠమైన, వైభవలక్షణ=వైభవలక్షణములతో, ఆకలిత=కూడుకొనిన, ఆత్మలు=దేహములుగలవారు, ఔ=అగు, (లలనలు దేవతలు కొంకింపఁదగిన సౌందర్యము గలవారనుట.) అలినీలాలకలయందుక=స్త్రీలయందు, (మానవజాతిస్త్రీలయం దనుట) ఉద్భవింపుదురె = పుట్టుదురా! అంచు, వెఱఁగుపడుచుక=ఆశ్చర్యమునొందుచు, (కదిసిరని పూర్వమున కన్వయము.)

గీ. వారిఁ గనుఁగొని యీనృపాన్వయలలామ
మీ రతిమనోజ్ఞశుభమూల మెట్టివారు
ధరణిఁ గోరరు మఱియుఁ బ్రార్థ్యంబు గలదె?
యనియె జనకోటి నుతి మీఱ నాక్షణమున. 73

టీక. వారి. వారిక = అమతంగస్త్రీలను, కనుఁగొని, ఈనృపాన్వయలలామ మక=నృపకులచిహ్నమును, అతి...మూలములను-అతిమనోజ్ఞ = మిగులమనోహరమైన, శుభమునకు మూలమును, ఐనదానిని (ఐనచత్రము ననుట) ఈరు = ఒసంగరు. (ధరణిక.)ఎట్టివారు, కోరరు = అడుగరు. మఱియుక, (గొడుగు దక్క నేవైన ననుట.) ప్రార్థనీయంబు = కోరఁదగినది, కలదె? = ఉన్నదా, (చత్రముదక్క నింక నెద్దానిసైనఁ గోరుఁ డనుట.) అనియెను.

నల. వారిక=ఆవాసుకిమున్నగువారిని, కనుఁగొని, జనకోటి=జనసమూహము, కర్త. ఈనృపాన్వయలలామము (ను), ఈరతి మనోజ్ఞశుభమూలమును, ఎట్టివారు కోరరు? (ఇట్టియొప్పులకుప్ప యగు దమయంతి నెవ్వరు కోరకుందు రనుట.) మఱియుఁ బ్రార్థ్యంబు గలదె?=ఇంతకన్నఁ గోరఁదగిన దింకొక్కటి గలదా? (అనఁగా లే దనుట.) నుతిమీఱక, అనియెక (జనకోటి యనియె నని యన్వయము.)

మ. బలవద్వైఖరిఁ దత్పురం బనసి సంబంధాభిలాషంబుతో
నలఘుశ్రీఁ బచరించి రాఁ దరుణు లయ్యత్యంతజాతిప్రశ
స్తుల నీక్షించి యథోచితప్రదమనస్కార్హత్తరాటోపలీ
లల నొప్పించె మహర్ధి యాతఁ డిల యెల్లఁ భీమునఁ డౌనా నన్న. 74

టీక. హరి. తత్పురంబు, తత్=ఆహరిశ్చంద్రునియొక్క, పురంబు=శరీరమును, ('గృహాపరిగ్రహా డేహా నగరేచ పురంపురీ' నానా.)ఎనసి=సమీపించి, సంబంధాభిలాషంబుతో=కలయికయందలి ప్రేమంబుతో,అలఘుశ్రీక, పచరించి=ప్రవర్తిల్లఁజేసి తరుణులు=(మతంగ.)స్త్రీలు, రాక, (పైఁబడ రాఁగా ననుట) అయ్యా...స్తులక-ఆ, అతి+అంతజాతి=అధికమైన కడజాతియందు(చండాలకులమునందనుట.) ప్రశస్తులక= ప్రసిద్ధిఁగాంచిన యాస్త్రీలను, యథో...లీలక-యథోచితమైన, ప్రదమున=కొట్టుటయొక్క, నూన్నవ్యత్తరాట్టోపలీలచేత, మహార్ధి=మహాభివృద్ధిగలవాఁడు, అతఁడు=ఆహరిశ్చంద్రుఁడు, భీముఁడు=భయంకరుఁడు,అను, బొబ్బొనానక, లెస్సయనఁగాననుట.

నభ. బలపద్వైఖరిక, తత్పురంబు=ఆకుండిన పట్టణమును; ఎనసి=చేరి, సంబంధాభిలాషంబుతోక=సంబంధము చేయవలయు ననుకోరికతో, తరుణులు=ప్రాయంపు రాజకుమార్తెలు, అలఘుశ్రీక, పచరించి, రాక=రాఁగా, అ+అత్యంత, జాతిప్రశస్తుల=వంశ ప్రసిద్ధులను, ఈక్షించి, యథో...లీలక-యథోచిత=(వారివారికిఁ) దగు వస్తువులను, ప్రద=ఇచ్చెడు,మన=మనస్సునొయొక్క,నూన్నవ్యత్తరాట్టోపలీలచేత,మహార్ధి, మహా=ఉత్సవమునొయొక్క, బుద్ధి=అభివృద్ధిగల, అతఁడు = భీముఁడు. ఇలనొల్లక, బొబ్బొనానక=మేలుమే లనఁగా, ఒప్పించెక=సమ్మతింపఁజేసెను. (స్వయంవరార్థమై తెంచిన రాజపుత్త్రులకు వారివారికిం దగిన వస్తుచయము నొసంగి యుపచరించెననుట.)

75

వ. అయ్యవసరంబున.

సీ. మనుజపకాండసంబంధసూత్రాహతిఁ
గరపల్లవాంగుళు ల్గంప మొంద
సముదితానంతశ్వాసనఘట్టనంబునఁ
బొణిపీణాగుణప్రతతి మొరయఁ
దళుకొత్తునతిరోహితసూక్ష్మిఁ గావివ
ట్టినయంబరంబులు దనరుచుండ
జడలు ఘనప్రభంజనకాలచరవలా
హకచంచలాకృతి ననుకరింప

గీ. నున్నిషత్పరచింతామహోర్మికలన
పర్వతావాప్తితోఁ దనపజ్జఁ జేరు
ముళ్ళయతివలమానవాజ్ముఖరవృత్తిఁ
గడఁగి యఖిలంబు నెఱిఁగింపఁ గౌశికుండు. 76

టీక. హరి. మను...హతిక-మనుజప=హరిశ్చంద్రునియొక్క కాండసంబంధ= అశ్వసంబంధమైన,('కాండోఽస్త్రీదండబాణార్వవర్గావసరవాటిషు'అమ.)సూత్రము

యొక్క=కళయొక్క, ఆహూతిక = కొట్టుటచేత, కర...భులక్-కర = హస్తముల యొక్కయు, పత్ =పాదములయొక్కయు, లవ=సూక్ష్ములైన, అంగుళుల్ =వ్రేళ్లు, సము...నంబునక్-సముదిత=పుట్టిన, అనంత=అపరిమితములైన, శ్వసన = నిట్టూర్పు వాయువుయొక్క, ఘట్టనముచేత, పాణిపీణాగుణప్రతతి = చేతులయందలి వీణా తంత్రులసమూహము, తళుకొత్తు...నూళ్ఛర్తిక-తళుకొత్తుచుండెడు, అతి = అత్యంత మైన, రోహిత=నెత్తురుయొక్క, నూళ్ఛర్తిచేత, అంబరములు=వస్త్రములు, (కట్టినపుట్టములు) ఘన...కృత్తిక-ఘన = నిబిడములై, ప్రభంజనకాల = గాలికాలమునందు, చర=చరించుచున్న, వలాహక-మేఘములయొక్క, చంచలనమైన, ఆకృతిక=ఆకారమును, ఉన్మి...కలనక-ఉన్మిషత్ =కనుపట్టినవై, పర = ఉత్కృష్టములైన, చింతా మహోర్మికల = మనోవిచారపరంపరలను, అపర్వతావాప్తితో-అపర్వత = ఉత్సవ రాహిత్యమునుయొక్క, ('పర్వగ్రంథౌపంచదశ్యాముత్సవేవిషువాదికే' నానా.) అవాప్తితో, మూల్లయతివలు, (కలహార్థము నిర్మింపఁబడిన యాచండాలస్త్రీ లనుట) అమా...వృత్తి-అమాన=మితిలేని, ('మానంప్రమాణే ప్రస్థాదా' నానా.) వాఙ్ముఖరవృత్తిచేత, ఎఱిఁగింప, కాశికుండు కర్త. (ముందటికన్వయము.)

నల. మను...హూతిక-మను=మంత్రములయొక్క,జపకాండ=జపసమూహము యొక్క,సంబంధముగల,సూత్రముయొక్క, (జపమాలికయొక్క యనుట.)ఆహూతిక= తాఁకుటచేత, సము...నంబునక్-సముదితమైన, అనంతశ్వసన = ఆకాశవాయువుల యొక్క ('అనంతంసురవర్త్మఖమ్' అమ.) ఘట్టనంబునక్ (అధికమైనసోకుఁదుచేత ననుట.) అతిరోహితమూళ్ఛర్తి-అతిరోహిత = మఱుఁగుపడని, నూళ్ఛర్తిచేత, ఘన... కృతిక్-ఘన=మేఘములయొక్క, ప్రభంజన = ప్రకృష్టమైన భంగముగల, కాల మందు, శరత్కాలమునందనుట.) చర=సంచరించుచున్న, వలాహక=మేఘమందలి, చంచలాకృతిక్ = మెఱుపుయొక్క యాకారమును, ఉన్మి...కలనక్ - ఉన్మిషత్ = ప్రకాశించుచున్న, పర=పరబ్రహ్మమునందలి, చింతామహోర్మి = ధ్యానపరంపరల యొక్కయు, పర్వత=పర్వతునియొక్కయు, అవాప్తితోక్, తనపజ్జక=తనసమీపమును, చేరుమూల్లయతి=పొందిననారదుఁడు, పల...వృత్తిక్-పలమాన = గంభీరమైన, వాఙ్ముఖరవృత్తిక్ = వాగ్ధ్వనితో, అఖిలంబుక్, (దమయంతీస్వయంవరవృత్తాంతము నంతను ననుట.) ఎఱిఁగింపక్ = తెలియఁజేయఁగా, కాశికుండు = ఇంద్రుఁడు, కర్త (ముందటి కన్వయించును.)

మ. చతురంభోధిపరీతభూభరణదీక్షం బొల్చు రాజుల్లస
ద్ధృతి యూటోపము లీననంతకులభూతిస్ఫీతనారీస్వయం
వృతిహృత్పృథ నసంఖ్యకోపవిధిఁ గావింపంగ శాంతక్షితా
త్మత నిస్స్థితివారి కబ్బుట మది న్దర్కించి రాగాంధుఁడై. 77

టీ. హరి, చతు...దీక్షక-పొల్చరాజు = ఒప్పెడుహరిశ్చంద్రుఁడు, ఉల్లసద్ధృతి=ఒప్పెడిధైర్యము, ఆటోపములు=సంభ్రమములు, ఈనక = ఓసఁగఁగా, అంత...ప్రౌఢిక-అంతకుల=కడఁజాతియందు, భూతి=పుట్టుటచేత, స్పీతత = అతిశయించుచుండెడు, నారీ=స్త్రీలయొక్క, స్వయంవృతి = తామువరించుటను, హృత్ = హరించుచున్న, ప్రౌఢిగల,అసంఖ్యకోపవిధిక, అసంఖ్య=అపరితమైన, కోపవిధిని, కావింపక, (అతికోపినిజేయఁగా ననుట.) కళాంతక్షతాత్మత-కళాంత=కళాగ్రములచేత, ('అళ్వాదేస్తాడనీకళా' అమ.) క్షత=కొట్టి గాయములు చేయఁబడిన, ఆత్మతక = శరీరములు గలవారగుటచేత, నిస్వస్థితి=వీనస్థితిని ('నిస్వస్తు గుర్విధోదీనః' అమ.) వారికి=ఆస్త్రీలకు, అబ్బుట=ప్రాప్తించుట రాగాంధుఁడై=క్రోధాంధుఁడై,(విశ్వామిత్రుఁడని యన్వయము.)

నల. చతు...దీక్షక-చతురంభోధి=నాల్గుసంద్రములచేత, పరీత=చుట్టఁబడిన, భూ=భూమియొక్క, భరణ=రక్షణముయొక్క, దీక్షయందు, పొల్చరాజుల్=ఒప్పారాజులు, అసద్ధృతి-అసత్=ప్రకాశించుచుండెడు, ధృతి=సంతోషము ('ధృతి సంతోషధైర్యయోః' విశ్వ.) ఆటోపములు=వేగిరపాటులను, ఈక = ఈయఁగా, అనంత...ప్రౌఢిక-అనంతమైన, కులభూతి=వంశసంపదచేత, స్పీతత = అధికమైన, వృద్ధినొందుచున్న యనుట.)నారీ=దమయంతియొక్క, స్వయంవృతి = స్వయంవరమందలి, హృత్ప్రౌఢిక=హృదయప్రౌఢిమచేత, అసంఖ్యకోపవిధిక-అసంఖ్యకోప = యుద్ధకోపములేకుండుటయొక్క, ('మృథ మాస్కందనంసంఖ్యమ్' అమ.) విధిని, కావింపంగక=చేయఁగా (పరస్పరము యుద్ధములులేక మైత్రికలవారై యుండఁగా ననుట.) శాంతక్షతాత్మతక-శాంతమైన, క్షత=గాయములుగల, ఆత్మతక=శరీరములు గలవారగుటచేత, నిస్వస్థితి,నిర్=నిర్గతమైన,స్వస్థితి=స్వర్గవాసము, వారికి = ఆరాజులకు, అబ్బుట = లభించుట. (దమయంతీస్వయంవరనిమిత్తమేకకార్యపరులై, యన్యోన్యకలహములు లేకయుండుటచే, రాజులు స్వర్గమునకు రావిని ఇంద్రుఁడు నారదునిచే విని యని ఫలితార్థము.) రాగాంధుఁడు వి = దమయంతియం దనురాగము గలవాఁడై.

సీ. అతిముగ్ధహరిణీ మహావ్యంజులాస్యోప
లాలనక్రీడ నొల్లమి వహించి
యశ్రాంతసేవాగతాసన్న సుమనోవి
తానంబుపై ననాదరము చూపి
ప్రతిదివసప్రవర్తిత సప్తతంతుకి
యా సమాగతులపై నరుచి నించి
భవ్యకల్పకపాదప పరిష్కృతాత్మీయ
విపినఖేలనముల వెగటుఁబూని

గీ. నూతనకళానిధికళాభిభూతిధుర్య
పార్థివాత్మభవాగ్రహప్రౌఢిఁ దలఁచి
యుల్లమునఁ గ్రాగి తదుపాశ్రితోర్వికపుడ
యరుగు చటిమాత్రనేత్రరాగాభివృద్ధి. 78

టీ. హరి. అతి...క్రీడక - అతిముగ్ధములైన, హరిణీ=లేళ్లయొక్క, ('యోషిద్వ్యాఘ్రాప్సరోభేదా స్సువర్ణప్రతిమా మృగీ, హరితాచ హరిణ్యస్స్యుః' నానా.)మహా మంజులములైన, అస్య = ముఖములయొక్క, ఉపలాలనక్రీడయందు, ఒల్లమిక్ = వెగటును, వహించి, అశ్రాంత...వితానంబుపైక్-అశ్రాంత=ఎల్లపుడు, సేవార్థము, ఆగత=వచ్చి. ఆసన్న=సమీపమునొందిన, సుమనః = పండితులయొక్క, ('సుమనాఃపండితే దేవే' అమ.) వితానంబుపైక్=సమూహముమీఁద, అనాదరము,చూపి, ప్రతి...గతులపై-ప్రతిదివస=అనుదినము, ప్రవర్తిత=నడిపింపఁబడిన, సప్తతంతుక్రియా = యజ్ఞకార్యములయొక్క ('సప్తతన్తుర్మఘుః క్రతుః' అమ.) సమ్ ఆగతులపై = సమాచరణములమీఁద, ఆరుచి, నించి,భవ్య...ఖేలనములక్-భవ్య=శుభములను, కల్పక=కల్పించుచున్న, పాదప=వృక్షములచేత, పరిష్కృత=అలంకరింపఁబడిన, ఆత్మీయ=తనసంబంధమైన, విపినఖేలనములపైక్=నలవిహారములపైని, వెగటును, పూని, నూతన...ప్రౌఢిక్, నూతనములైన, కళానిధి=కళావంతులయొక్క, (తానుసృజించిన చండాలస్త్రీలయొక్క యనుట.) కళా = సంగీతవిద్యలయొక్క, అభిభూతి = తిరస్కారమందు, ధుర్యమైన, పార్థివ=హరిశ్చంద్రునియొక్క, ఆత్మభవ=మనస్సునందుఁబుట్టిన, అగ్రహముయొక్క, ప్రౌఢిని,తలఁచి,తదుపాశ్రితోర్వికిక్,తదుపాశ్రిత=ఆహరిశ్చంద్రునిచే నాశ్రయింపఁబడిన, ఉర్వికిక్=భూమికి, (ఆహరిశ్చంద్రుఁడుండుస్థలమున కనుట.) అతి...వృద్ధి-అతిమాత్రమైన, నేత్రరాగ=నేత్రరక్తిమయొక్క, అభివృద్ధితో.

నల. అతి...క్రీడక్-అతిముగ్ధ = మిగులసొగసుకత్తెయైన, ('ముగ్ధస్సుందరమూఢయోఃశ' అమ.)హరిణీ=హరిణి యను నామముగల యప్సరసయొక్క,సువామంజు=మిక్కిలిమనోహరమైన, లాస్య=నాట్యముయొక్క, ఉపలాలనక్రీడను, సుమనోవితానంబుపైక్=దేవతాసంఘమునుమీఁద, సప్తతంతుక్రియా=యజ్ఞక్రియలయొక్క,సమాగమనములమీఁద, భవ్య...ఖేలనములక్ - భవ్యములైన, కల్పక పాదపములచేత, పరిష్కృతమైన, ఆత్మీయవిపిన=తనదగు నందనవనమందలి, ఖేలనములక్=విహారములపై, నూతన...ప్రౌఢిక-నూతనకళానిధి=నవీనచంద్రునియొక్క, కళయొక్క, అభిభూతి=తిరస్కారమందు, ధుర్యమైన, పార్థివాత్మభవా = రాజపుత్రియగు దమయంతియొక్క, గ్రహప్రౌఢిక=స్వీకరణప్రౌఢిని,తలఁచి, అతి...వృద్ధిక్=అతిమాత్రములైన, నేత్రములయొక్క, రాగ=విరహజాగరణముచేసైన రక్తిమయొక్క, అభివృద్ధిక్=అధిక్యముతో.

చ. తనరఁగఁ జిత్రభానుఁడును దండధరుండుఁ బ్రచేతసుండు నై
కనలినరోపతాపకర గాఢతరాంబక లోలవృ త్తిఁ దక్
వెనుకొని రా దపోధనులు విస్మయ మంద మహోచితప్ర చా
రు నలవసుంధరాధిపుని మ్రోలఁ గనుంగొనియెఁ రయంబునన్. 79

టీక. హరి. తనరఁగ = ఒప్పఁగా, చిత్రభానుఁడును, చిత్రమైన, భానుఁడు ను= తేజస్సుగలవాఁడును, దండధరుండుక = దండధారియును, ప్రచేతసుండును= ప్రకృ ష్టమైన చిత్తముకలవాఁడును, వి. కనలి=కోపమునొంది, నరోప...వృత్తిక-నరులకు, ఉపతాపకర=సంతాపకరమై, గాఢతరమైన, అంబక = నేత్రముల యొక్క, లోలవృ త్తిక =చంచలవర్తనముగల, తక =తన్ను ,తపోధనులు = ఋషులు, వెనుకొనిరాక = వెంబడించిరాఁగా,వి...చారుక-వి = పోయిన, స్మయ=గర్వముచేత, మంద = తగ్గిన, మహోచితమైన, ప్రచారముగల (గర్వముచే నుచితప్రచారములు విడిచి ప్రవర్తించు వాఁడుకొని,) అలవసుంధరాధిపునిక = అహరిశ్చంద్రుని, మ్రోలక, కనుఁగొనియెక (చూచె ననుట.)

నల. చిత్రభానుఁడును, అగ్నిహోత్రుఁడును,('చిత్రభాను ర్విభావసుః' అమ.) దండధరుండుక =యముఁడును, ('కాలో దండధరః' అమ.) ప్రచేతసుండును=వరుణుఁ డును. ('ప్రచేతా వరుణః పాశీ' అమ.) నైక...వృత్తిక-నైక=అధికమైన, (దీనిని వృత్తి శబ్దముతో నన్వయింపవలయును.) నలినరోప = మన్మథునియొక్క, ('పత్త్రిరోపఇషు ర్ద్వయోాః' అమ.) తాపకరములును, గాఢతరములునునైన, అంబక = బాణములచేత, ('అంబకం నేత్ర శరయోాః' అమ.)లోల=చలించుచున్న, వృత్తితో, తన్ను.(ఇంద్రుని ననుట.) వెనుకొని రాక = వెంబడించిరాఁగా,తపోధనలు=ఋషులు,విస్మయమందక = ఆశ్చర్యమునొందఁగా, మహోచితప్రచారక-మహా=స్వయంవరోత్సవమునకు, ఉచిత మైన, ప్రచారక =గమనముగల, నలవసుంధరాధిపునిక =నలమహారాజును,మ్రోలక = ఎదుట, కనుంగొనియెక, ('కాశికుఁడు' ఇంద్రుఁడు చూచె ననుట.)

క. కనుఁగొని యతఁడు మహోదర
మున మ్రొక్కి విచిత్రనాకపురకర్తృత్వా
భినుతప్రభావయుతుఁ డా
ఘనుఁ డిట్లనుఁ దన్నిరూఢి గడలుకొనంగన్. 80

టీ. హరి. కనుఁగొని. అతఁడు=అహరిశ్చంద్రుఁడు,మహోదరమునక = అధికమైన భయముతోడ,('దరో2స్త్రీశంఖభయయోాః' అమ)మ్రొక్కఁగా, విచిత్ర...యుతుఁ డు-విచిత్రమైన. నాకపుర=స్వర్గము యొక్క,కర్తృత్వ=సృష్టిచేత,అభినుత=కొనియాడఁ దగిన, ప్రభావముతోడ, యుతుఁడు=కూడుకొనినవాఁడు అగు, ఆఘనుఁడు=అవిశ్వా

మిత్రుఁడు, దూఢిగడలుకొనంగ, తన్ని = పాదప్రహారణ మొనర్చినవాఁడై, ఇట్లనుక = ఈతీరునఁబల్కెను.

నల. అతడు=అనలుఁడు, మహత్ ఆదరమూనక, మ్రొక్కఁగా, విచిత్ర... యతుఁడు-విచిత్రమైన, నాకపురక ర్తృత్వ=స్వర్గాధిపత్యముచేత, అభినుతమైన, ప్రభావముతో, యతుఁడు అగు, అఘుఁడు=ఇంద్రుఁడు తన్నుదూఢి-తత్ =అనలునియొక్క, నిదూఢి=ప్రసిద్ధి, కడలుకొనంగక, (అనలునియొక్కదూఢి తేటపడఁగా) ఇట్లనుక.

సీ. తెలిపెద మావృత్తి నిలు మెందుఁ జనియెదు
రాజాన్వవాయవర్ధన కృతాంతుఁ
డితఁడు బృహద్భానుఁ డితఁడు భువనశాసి
యితఁ డనవరతరాజితవిభూతిఁ
జెలఁగున న్దలఁపు కౌశికునిఁగా నిను వేఁడు
వాంఛ నేతెంచినవార మంద
ముగఁ గాయజవ్యధఁ బొగులకుండఁ దలపు
లీడేర్పఁగారాదె యిప్పుడు దమ

గీ. యంతికావాప్తి సాధించి యభినుతించు
వారి నొంతురె ప్రభుబుద్ధి వదలి యాత్మ
హితమృగాంబకఘటసమున్నతినమగ్ర
మతి నొనర్చితివే మది మఱుతు మెట్లు. 81

టీక. హరి. రాజాన్వవాయవర్ధన - రాజాన్వవాయ=క్షత్రియవంశమునొక్క-, వర్ధన=ఛేదనము గలవాఁడా! (రాచకొలముం జెఱుపఁబుట్టినవాఁడ వనుట), ('వర్ధనం ఛేదనే' అమ.) కృతాంతుఁడు కృత=చేయఁబడిన, అంతుఁడు = అంతముగలవాఁడు, ఇతఁడు, బృహద్భానుఁడు-బృహత్ =అధికమైన, భానుఁడు=తేజస్సుగలవాఁడు ('భానూరశ్మిదివాకరౌ' అమ.) ఇతఁడు, భువనశాసి=లోకశాసనుఁడు, ఇతఁడు, అనక, వర... భూతిక-వరతర=మిక్కిలిశ్రేష్ఠమైన, అమిత = అప్రతిహతమైన, విభూతిక = తపోవిభూతిచేత, చెలఁగు = ఒప్పారుచుండెడు, నన్ = నన్ను, కౌశికునిఁగాక = విశ్వామిత్రునిగాను, తలంపుము. వారు=ఆమతంగకన్యకలు, అమందముగక = శీఘ్రముగ, ఇప్పుడు, కాలవాచకపదము మీఁదితకారము దకార మయ్యెను, అక్షణము. "గీ. సంధి గూర్పంగ..." (కవిలోకసంజీవని.) తమయంతికావాప్తి(క)-తమయొక్క, అంతిక=సమీపమునొక్క, ఆవాప్తిని, సాధించి=గడించి, (నీదగ్గఱికి వచ్చి యనుట.) నొంతురె=నొప్పింతురాళి ఆత్మ...ఘటన-ఆత్మహిత = మనోజ్ఞమైన, మృగ = మృగమందు,

అంబక=బాణములయొక్క, ఘటన=సంఘటనము, (బాణమును వేయుట యనుట.) మున్ను=ముందు, అతి సమగ్రమతిక=మిగుల పరిపూర్ణమైనబుద్ధిచేత, (కొంకు కొసరు లేనిబుద్ధితో ననుట.) ఒనర్చితివి. ఏము=మేము, అది (నీ వామ్మగమును బాణముతో వేసినయక్రమము ననుట.) ఎట్లు మఱతుము. (మఱచుట లేదనుట.)

నల. రాజాన్వవాయవర్ధన = చంద్రవంశవర్ధనా! ఇతఁడు, కృతాంతుఁడు = యముఁడు, ఇతఁడు, బృహద్భానుఁడు అగ్ని, ('ఆశ్రయాశ్వో బృహద్భానుః' అమ.) ఇతఁడు, భువనకాసి=వరుణుఁడు, అన...భూతిక-అనవరతమును, రాజితమైన, విభూతిక=విశ్వర్యముచేత, చెలఁగు నక=ఒప్పునట్టినన్ను, కాశికునిఁగా = ఇంద్రునిఁగా, తలంపుము. అందముగా, దమయంతికావాప్తిక-దమయంతికా=దమయంతియొక్క, అవాప్తిని, సాధించి = చేకూర్చి, తలఁపు లీడేర్పఁగారాదె? అని యన్వయము. ఆత్మ...నము-ఆత్మహిత = మనసునకు నిష్టురాలైన, మృగాంబక = స్త్రీయొక్క, ('దీర్ఘాణాం హ్రస్వస్సాన్యత్' అను నాంధ్రశబ్దచింతామణిసూత్రముచేనిట 'మృగాంబక' యని యంత్య కకారమునకు హ్రస్వము వచ్చినది) ఘటనము = పొందును, ఉన్నతిక, సమగ్రమతిక=పరిపూర్ణబుద్ధితోడ, ఒనర్చితివే?=చేసితివాో?, మదిక=మనస్సునందు, ఎట్లు=ఏలాగున, మఱతుము? (మఱచుట లేదనుట)

చ. అన నతిమాత్రచిత్రనిభృతాకృతిమై విభుఁ డయ్యహార్యశా
సను బహుమన్యురూఢదివిషత్పురవైభవసంవిధాను ని
ట్లను ననఘాత్మ విశ్వహృదయజ్ఞుఁడ వీగతి నన్నుఁ బల్కఁగాఁ
జనునె జగత్త్రయీవిదితసంభ్రమభీమభవాగ్రహాగతిన్. 82

టీక. హరి. అహార్యశాసనుక-అహార్య = అనివార్యమైన, శాసనముగలవానిని, బహుమన్య(క)-బహు = అధికమైన, మన్యుక=క్రోధముకలవానిని, ('మన్యుర్దైన్యే క్రతౌక్రుధి' అమ.) రూఢ...ధానుక - రూఢ = సృజింపఁబడిన, దివిషత్పుర = స్వర్గముయొక్క, వైభవముయొక్క, సంవిధాను(క) = చేయుటగలవానిని, (స్వర్గసృష్టిగల) విశ్వామిత్రునిఁగూర్చి, ఇట్లు, అనుక, జగ...గతిక - జగత్త్రయీవిత్ = ముల్లోకవేధకమగు ('వ్యథ = తాడనే' అను ధాతువుమీఁది క్వింబంతరూపము-విత్) ఇత=పొందఁబడిన, సంభ్రమముచేత, భీమ=భయంకరమగు, భవ = ఈశ్వరునియొక్క, ఆగ్రహమువంటి యాగ్రహముయొక్క, ఆగతిచేత, పలుకఁగాక, చనునే.

నల. ఆ+అహార్యశాసను(క)=గిరిశాసనుని, ('అహార్యధరపర్వతాః' అమ.) బహుమన్య(క) = అనేక క్రతువులుగలవానిని, రూఢ...ధానుక-రూఢమైన, దివిషత్పురవైభవ = స్వర్గవిభుత్వముయొక్క, సంవిధానముగలవానిని, అనఁగా నింద్రుని

గూర్చి యనుట.) ఇట్లనుక, జగ...గతిక-జగత్త్రయీవిదిత మైన, సంభ్రమ=స్వయం వరసంభ్రమముగల, భీమభవా = దమయంతియొక్క, గ్రహ = స్వీకరణముకొఱకు, ఆగతిక = రాకగలవానిని, వన్నెక, పలుకఁగాక, చనుఁడే.

ఉ. భవదీయానుచరుండఁ దావకకృపాపాత్రుండ మీ మ్రోల ని
ట్లవ్వఁ గా దంచు నచింప నేర్తునె బుధేంద్రా! మోహి నే నోర్వఁబ్రే
ష్యవిధుల్ గావఁగఁ బొడి మీ కన నతండ స్మద్విధేయుండ నం
టివి మీపం పొనరింపు మీకు మదిఁ బొటిల్లుక మహోల్లాసముల్.

టీక. హరి. బుధేంద్రా! సంబుద్ధి, ఏక + మోహిక = నే నజ్ఞానిని, ('అవిద్యా మూర్ఛయా మోహీ' నానా.) ప్రేష్యవిధుల్, (బంటుచేయు కార్యముల నన్నట.) ఓర్వక = సహించుటకును, కావఁగక = రక్షించుటకును, పొడి=భర్తను.

నల. బుధేంద్రా=దేవేంద్రుఁడా! మోహిక+ఏక = నేను మోహముగల వాఁడను. (దమయంతియందు మోహముగలవాఁడ ననుట.) ప్రేష్యవిధుల్=దూత కృత్యములు, ('నియోజ్య కింకర ప్రేష్య' అమ.) ఓర్వక=సహించును, మీపంపు = మీయాజ్ఞ, ఈయర్థమునకుఁ బ్రయోగము. "ఉ. .....మీరలెల్ల నా పంపునఁ బోరికిం జనుఁడు....." (జై. భారతము.)

క. ధర గుర్వర్థిజనానా
దర మొప్పదు నుమ్ము ధరణిధవ! శుభకార్య
త్వర నాకన్యల సితివా
రిరుహసమాలోకనల వరింపుము వేడ్కన్.

టీక. హరి. ధరణిధవ=హరిశ్చంద్రమహారాజా! గుర్వ...దరము-గురు = గురువులయొక్క, అర్థిజనా=యాచకులయొక్కయు, అనాదరము = తిరస్కారము, శుభకార్యత్వరచేత, నాకన్యక = నాయొక్కకన్యకలను, సిత...లోకనలక-సితవారిరుహ=తెల్లదామరలతో సమానమైన, ఆలోకనలక = దృష్టిగలవారిని, ('ఆలోకాదర్శనోద్యోక్తా' అమ.) వరింపుము.

నల. గురు...దరము-గురుశ్రేష్ఠులగు, అర్థిజనులయొక్క, అనాదరము = తిరస్కారము, శుభకార్యత్వరచేత, అకన్యక = అదమయంతిని, అసిత...లోకక - ప్రకాశమానమైన, వారిరుహ = కమలములతో, సమానమైన, ఆలోకక=దృష్టిగలదానిని, అలంకరింపుము = చేకూర్పుము.

చ. అధికవిభీతి నీదుహృదయం బటుమీఁదట భీమధామదం
డధరనిరోధశంకకుఁ దడంబడు నేని మదీయశక్తిచే

నభరితచంచలాచకచకావయవద్యుతిలేఖకన్యకా
విధుమణిచంద్రశాలలఁ బ్రవేశము నీ కవలీలఁ జేసెదఁ. 85

టీక. హరి. భీము...శంకకుఁ-భీమ = భయంకరమైన, ధాము = తేజస్సుగల, దండధర=యమునియొక్క, నిరోధనమందలి, శంకకుఁ, సీదుహృదయము. తడంబడు నేని=చలించునేని, అధ...శాలలఁ-....లేఖకన్యకా = దేవతాస్త్రీలయొక్క, విధు మణిచంద్రశాలలఁ = ...యందు, ప్రవేశము, నీకు, అవలీలఁగా నొనరింతును. (స్వర్గభోగమును గల్పింతు ననుట)

నల. భీము...శంకకుఁ-భీమధామ=భీమునిగృహమందలి, ('ధామదేహేగృహే రశ్మౌ' నానా.) దండధర = ద్వారపాలకులయొక్క, నిరోధమునందలి, శంకకు, అధ...శాలలఁ-అధరిత = నిరసింపఁబడిన, చంచలా = మెఱపులయొక్క, చక చకలుగల, అవయవములయొక్క, ద్యుతిరేఖగల, 'రలయోరభేదః' అనుటచే నిట 'లేఖ'శేఖ యయ్యె. కన్యకా=దమయంతియొక్క, విధుమణి చంద్రశాలలఁ=చంద్ర కాంతపుఁ జంద్రశాలలయందు, ప్రవేశము, నీకు, అవలీలఁ, చేసెదను. (దమయంతి యంతఃపురప్రవేశ మతిసులభముగఁ గలుగఁజేసెద ననుట.)

క. అనఁ బోనీఁ డితఁ డవిలం
ఘనీయుఁ డనిదానకలితఘనతర్జనుఁ డిం
కని కౌశికశాంబరినే
ర్పునఁ దడయక యధిగతావరోధుం డగుచున్. 86

టీక. హరి. అవిలంఘనీయుఁడు, అని...ర్జనుఁడు-అనిదాన=నిష్కారణముగ, కలిత = చేయఁబడిన, ఘనతర్జనుఁడు = అధికమైననిరసనముకలవాఁడు, ఇంక, అని = అనుకొని, కౌశికశాంబరినేర్పునఁ, కౌశిక = విశ్వామిత్రుఁయొక్క, శాంబరి=మాయ యొక్క, ('స్యాన్మాయాశాంబరీ' అమ.) నేర్పుచేత, తడయక, అధిగతావరోధుండు-అధిగత=పొందఁబడిన, అవరోధుఁడు = అడ్డగింపు గలవాఁ డగు.

నల. ఇతఁడు = ఈఇంద్రుఁడు, అవిలంఘనీయుఁడు, అని, దాన...ర్జనుఁడు-దానముచేత, కలిత = చేయఁబడిన, ఘన=మేఘుమాయొక్క, తర్జనుఁడు = నిరసముగల వాఁడు, (మిక్కిలి దాతయైననలుఁ డనుట.) ఇంక...నేర్పునఁ-ఇంకని=ఇంకిపోనని, (ఆడఁగిపోవని యనుట.) కౌశికశాంబరి = ఇంద్రమాయయొక్క, నేర్పుచేత, అధి గతావరోధుండు-అధిగత = పొందఁబడిన, అవరోధుఁడు = అంతఃపురముగలవాఁడు, అగుచును.

సీ. పరమహంసాన్వయ గురుసమాశ్లేషవై
ఖరికన్న నధిక మై పరఁగు చునికి

వరసువర్ణాస్పృశ్యవర్ణభామలు భజిం
పఁగఁ బ్రౌఢిమను మనుపగటుఁదనము
నేచి కడంకతో నేచందమున నైనఁ
దనుఁ గరం బలమంగఁ దలఁచుపూన్కి
తనపూనినప్రతిజ్ఞ దక్క నింద్రాదుల
మనవి కైనను మాఱుమసలు చలము

గీ. గలిగి విలసిల్లునమ్మహాకల్పభాస్వ
దలఘుదీప్తివహాకృతిఁ గలయఁ గాంచి
యచటఁ జిత్రాభిలక్ష్యమాణాత్ముఁ డగుచు
నమ్మహీవల్లభుఁడు నిల్చె నాక్షణమున. 82

టీక. హరి. పరమ...వైఖరికన్నక-పరమ.= శ్రేష్ఠమైన, హంసాన్వయ = మార్యవంశమునకు, గురువైనవసిష్ఠునిచేత, సమాదిష్ట = ఆదేశింపఁబడిన, వైఖరికంబెను, వర...భామలు-వర=శ్రేష్ఠమైన,ను=శిస్సైన,వర్ణ=కాంతిగల,ఆస్పృశ్యవర్ణభామలు= చండాలజాతిస్త్రీలు, భజింపఁగక, (భార్యలైకొలువఁగా ననుట.) మనుము, అను=అనియొడు, ఏఁచి=అతిశయించి, తనుక = తిన్న, కరంబు = మిక్కిలి, అలమంగక = అలమట పెట్టుటకు, ఇంద్రాదులమనవికైనను = ఇంద్రుఁడు మున్నగు దేవతలు ప్రార్థన చేసినను, అమ్మహా...కృతిక-ఆ, మహాకల్ప = ప్రళయకాలమందలి, భాస్వత్ = మార్యునియొక్క, ('భాస్వద్వివస్వత్సప్తార్చి' అమ.) ఆలఘుదీప్తివంటిదీప్తిని, వహించిన, ఆకృతిగలవాని, (అత్యుగ్రుఁడైన విశ్వామిత్రుని ననుట) చిత్రా...త్ముఁడు-చిత్ర = ఆశ్చర్యముచేత, అభిలక్ష్యమాణమైన, ఆత్ముఁడు = హృదయముగలవాఁడు, అగుచు, నిల్చెను.

నల. పర...కన్నక-పరమహంసాన్వయగురు=హంసవంశశ్రేష్ఠముచేత, సమాదిష్ట=చెప్పఁబడిన, వైఖరికంబెను, ఆధికమైన; పరఁగుచు, ఈనికి, వర...భామలు-వర=శ్రేష్ఠమైన, సువర్ణ=బంగారమునకు, అస్పృశ్య=స్పృశింపనశక్యమైన, (పొందనసాధ్యమనుట.) వర్ణ=కాంతిగల, భామలు = స్త్రీలు, భజింపక=కొలువఁగా, ప్రౌఢిమను=ప్రౌఢతనముతో, మనుపగటుఁదనము-మనుచుండెడు, పగటుదనము=లావణ్యము కలిగియుండుటయును, ఏచి=పూనుకొని, తనుక=తన్న, కరంబు+అలమంగక = చెట్ట పట్టుటకు, (పెండ్లాడుట కనుట.) ఇంద్రాదులమనవికైనను, (ఇంద్రుఁడున్నగువారియొక్క ప్రార్థనమునకై నప్పటికి ననుట.) అమ్మహా...కృతిక - ఆ+మహాకల్ప = అతిశయాలంకారమైన, భాస్వత్=ప్రకాశించుచుండెడు, అలఘు = తక్కువకాని, దీప్తి=కాంతిని,వహ=వహించిన, ఆకృతిక=ఆకారముగల దమయంతిని, చిత్రాభిలక్ష్య మాణాత్ముఁడు-చిత్ర=చిత్తరువునందు, అభిలక్ష్యమాణ=చూడఁబడుచున్న,ఆత్ముఁడు=

శరీరముగలవాఁడు,('ఆత్మా యత్నధృతిస్వాస్థ్యస్వభావపరమాత్మసు, జీవబుద్ధిశరీరేషు' నానా.) (చిత్రప్రతిమలనడుమ నిలిచినవాఁడై యనుట.) అగుచు, అమ్మహీవల్లభుఁడు = ఆ నలుఁడు, నిశ్చేను.

ఉ. అచ్చెరు వీయపూర్వవిషమాంబకుఁ డీశుచిభానుసన్నిభుం
డిచ్చటి కెట్లు వచ్చె నని యెల్లరు గన్గొన రామహర్షి భా
వోచ్చతరస్థితిన్ నృపకులోదధిపూర్ణశశాంకుఁ బల్కఁ శుం
భచ్ఛతురోక్తి[1] వైఖరుల మారుతభోజనలీల మించఁగన్. 88

టీక. హరి. ఈయపూర్వ విషమాంబకుఁడు=ఈయపూర్వత్రినేత్రుఁడు, ఈ, శుచిభానుసన్నిభుండు, శుచి=అగ్నితోడను, ('శుచిరప్నిత్త' అమ.) భాను=సూర్యునితోడను, ('భానుర్వాంసస్సనాస్రాంశుః' అమ.) సన్నిభుండు=సమానుఁడు; (కన్గొనన్, రా=రాఁగాననుట.లేక, కన్గొనన్=చూడఁగా, రామహర్షి=విశ్వామిత్రుఁడుఅనియు) మహర్షి=విశ్వామిత్రుఁడు, మారుతభోజనలీల-మారుతభోజన=గాలిమేపరులగు సర్పములయొక్క., లీల, మించఁగాన్, (భయంకరమైనరీతిచే ననుట.) నృపకులోదధిపూర్ణశశాంకునిన్=ఆరాజకులవార్ధిచంద్రుఁడగు హరిశ్చంద్రునిఁ గూర్చి.

నల. ఈయపూర్వవిషమాంబకుఁడు=ఈనూతన మన్మథుఁడు, ఈశుచిభానుసన్నిభుఁడు=ఈచంద్రసమానుఁడు ('విధుస్సుధాంశుశ్శీభ్రాంశు' అమ.) ఎల్లరున్ = అందఱును, కన్గొనన్ = చూడఁగా, ఇచ్చటికి = ఈయంతఃపురమునకు, ఎట్లువచ్చెన్ = ఏతీరునవచ్చెను, అని, రాన=దమయంతి,హర్షి ...స్థితిన్-హర్షి=హర్షముగల, భావ=భావమునయొక్క, ఉచ్చతరస్థితిన్=అత్యంతౌన్నత్యముచేత, మారుతభోజనలీల-మారుత=దేవతాసంబంధమైన, భోజన=ఆహారమునయొక్క, (అనఁగా నమృతమునయొక్క,) లీల, మించఁగాన్, నృపకులోదధిపూర్ణశశాంకునిన్=ఆ నలమహారాజునుగూర్చి.

చ. ఖరకిరణాతపంబుఁ బెనుగాలియునుం జొరరాని మద్గురు
స్థిరభవనప్రదేశ మొకచీరికినిం గొన కెట్లు సొచ్చితీ
వరయ ననూనదర్పక! తదంతరసంతతరక్షణోన్ముఖో
త్తరులఁ బరాభవించిన యుదగ్రబలోద్ధతి కేమి చెప్పుదున్. 89

టీక. హరి. ఖరకిరణాతపంబున్ = సూర్యకిరణములయొక్క, వేడిమియును, పెనుగాలియు, చొరరాని, మద్గురు...దేశము-మత్ = నాయొక్క,గురు=గొప్పదియైన, స్థిరమైన,భ=కాంతిగల,వనప్రదేశమును,చీరికినింగొనక=లక్ష్యపెట్టక,ఎట్లుచొచ్చితివిశ్ అనూనదర్పక=అధికమైన దర్పముగలవాఁడా ! తదం...రులన్-తదంతర=ఆపనాంతర-

---

1. వైఖరులు...లీలఁ దెల్పగన్.

మందు, సంతతరక్షణముచేత, ఉన్మిషత్ = ప్రకాశించుచుండెడు, తరులక్ = వృక్షము అను, పరాభవించిన...ద్ధతికిక్ - పరాభవించిన=చెఱిచిన, ఉదగ్రులైన, బల=సేనల యొక్క, ('బలంసైన్యం, చక్రం చానీకమస్త్రియామ్' అమ.) ఉద్ధతికిక్=గర్వమునకు, ఏమి చెప్పుదును = ఏమందును.

నల. చోరరానివద్దురు...దేశము-వద్దురు=నాతండ్రియొక్క, స్థిరమైన, భవన ప్రదేశము, అనూనదర్పక ! (రూపమున మన్మథునికన్నఁ దక్కువకొని ఓనలుఁడా ! యనుట.) తదం...త్తరులక్ - తదంతర = అభవనాంతరమునొక్క, సంతతరక్షణ మందు, ఉన్మిషత్తరులక్=మిగుల జాగరూకులైనవారిని, పరా...ద్ధతికిక్-పరాభవించిన=అవమానపఱిచిన, ఉదగ్రబలమునొక్క, ఉద్ధతికిక, ఏమి చెప్పుదును ?

గీ. ఇట్టి నీచందములు వింత లెన్న నేల ?
సాధుసై్థ్యచ్ఛల్యహృత్సారస ! వివరింపు
భావ మిగురెత్త నీస్వరూప మతిరమ్య
యువతుల మదీయసంక్షోభముడుగుఁ గాని. 90

టీక. వారి. సాధు...త్సార-సాధు=సాధువులయొక్క, సైథ్యచ్ఛల్య=నిలుకడను, హృత్=హరించుచుండెడు, సార=బలముగలవాఁడా! చవిక్=చవిచేత, (ప్రేమతో ననుట. 'సవి' యనుపఏము నందలి 'స' కారము 'గసడదవా స్న్యోః ప్రథమామాత్రా దాత్తాస్తదోర్విసైవితే" అను నాంధ్రశబ్దచింతామణి సూత్రముచేత 'చకారమున' కాదేశము) ఈస్వరూపమతిక్ = ఈస్వరూపమునుచేతను, మతిచేతను, రమ్య=మనోహారిణులైన, యువతులక్=స్త్రీలను, (చండాలస్త్రీల ననుట.)

నల. సాధు...రస-సాధు=లెస్సయగు, సైథ్యచ్ఛల్యముగల, హృత్సారస=హృదయకమలముగలవాఁడా ! నీస్వరూపము (ను) వివరింపు (ము). అతిరమ్యయువతుల, అతిరమ్య=మిగులసొగసుగల, యువ=ప్రాయంపుబురుషుల ('వయస్థస్తరుణోయువా' అను.) తుల = సాదృశ్యముగాఁగలవాఁడా ! మన్మథాదులతో సరిపోలినవాఁడా యనుట.)

మ. నవలావణ్యవిలాసధన్యసురకన్యాపేతవృత్రారిపు
త్రవిభూతిక్ క్షణదాభిరామతరతారాఖేలదూరీకృత
చ్ఛవిసంపూర్ణవిభావరీ విటునియోజ న్బొల్చె దవ్యాజవై
భవ! యస్మత్కృతచిత్రసృష్టి దయితా ప్తత్వంబుతో నావుడున్.

టీక. వారి. అస్మ...బుతో-అస్మత్కృతమైన, చిత్రసృష్టి=విచిత్రసృజనముగల, దయితా=నాయికలయొక్క, ఆప్తిత్వంబుతోక్=ప్రాప్తితో (నేనుసృజించిన చండాలకన్యలను కూడినవాఁడవై యుంటివనుట) పొల్చెన్=విహరింపఁగలవు. అవ్యాజవైభవ(సంబుద్ధి.)

నల. నవ...విభూతిక్-నవలావణ్యముయొక్క, విలాసముచేత, ధన్యులైన, సుర కన్యలచేత, పీత=పరివృతుఁడైన, వృత్రారిపుత్ర=జయంతునియొక్క, విభూతిక్=ఐశ్వ ర్యముచేతను, (జయంతునియొక్క సౌందర్యమువంటి సౌందర్యముచేత ననుట) క్షణ దా...యోజక్-క్షణదా=రాత్రియందు, ('త్రియామాక్షణదాక్షపా' అమ.), అభిరా మతర=మిగులమనోహరములైన, తారా=నక్షత్రములతో, ఖేలత్ = క్రీడించుచున్న వాఁడై, ఊరీకృతచ్ఛవి=వంగీకృతమైన దీప్తిగల, సంపూర్ణవిభావరీవిటునియోజక్ = పూర్ణచంద్రునివలెను, ('విభావరీ తమస్వినీ స్యారజనీ యామినీతమా' అమ.) పొల్చెను= ఒప్పుచున్నాఁడవు. అవ్యాజవైభవ = నిక్కమైన విభవముగలవాఁడా! అస్త...తో-అస్తత్ =నాయొక్క, కృత=చేయఁబడిన, చిత్రసృష్టిగల, దయితా=స్త్రీలయొక్క, (ప్రతిమాదూషణులైన స్త్రీలయొక్క యనుట.) ఆప్తత్వంబుతో = సంప్రాప్తితో, (చిత్రప్రతిమలలో నిలిచినవాఁడవై యనుట. పొల్చెదని యన్వయము. ప్రతిమవలె నిశ్చేష్టుడై తన్నుఁజూచు నలునితో నిట్లు దమయంతి పలికె నని భావము.)

గీ. అధిపుఁడను లోకపతులాసనాభిరూప్య
వినుతవిస్ఫూర్తి నిను వేఁడ ననుపమితబు
ద్ధోక్తిధన్య! నీశరణంబు నొందినాఁడ
బ్రోవు నాకుల ముదితకారుణ్యమహిమ. 92

టీక. హరి. అధిపుఁడు=హరిశ్చంద్రుఁడు, అనుక్=చెప్పును, లోక...విస్ఫూ ర్తిక్-లోకప=లోకపాలకులతోడ, తులయందు, ఆసన=ఉండుటయొక్క, ఆభిరూప్య= ఒప్పిదమయొక్క, వినుతమైన, విస్ఫూర్తిని, నిన్ను, వేఁడను. (దేవతలతోఁ దులఁదూఁ గదఁగినమాహాత్మ్యము నొసంగఁ గోరువాఁడఁ గా ననుట.)అను...ధన్య-అనుపమిత= ఉపమానరహితమైన, బుద్ధోక్తి=సత్యవచనములయందు, ధన్యుఁడైనవాఁడా! (ఆమోఘ వాక్కులు గలవారలలో శ్రేష్ఠుఁడు అనఁగా బుషిశ్రేష్ఠుఁడనుట.) ('సత్యం తథ్య మృతం సమ్యక్' 'బుషయస్సత్యా వచసః' అమ.) నాకులము, ప్రోవు(ము), ఊదితకారు ణ్యమహిమ(క్)=మాతంగకన్యలసంబంధమున, నన్నుఁగులభ్రష్టునిచేయకు మని భావము.

నల. అధిపుఁడను=రాజను, లోకపతులు = దిక్పాలకులు, ఆసక్=ఆజ్ఞచేత, ఆభి రూప్య=వినుతవిస్ఫూర్తిక్, ఆభిరూప్య=సౌందర్యముయొక్క, వినుతమైన, విస్ఫూర్తి గల, నిన్ను, వేఁడుటకు, అనుపమిత=పంపఁగా, మితబుద్ధోక్తిధన్య! (ఇది దమయంతీ సంబోధనము,) నీశరణంబుక్=నీగ్రహమును, ('శరణంగృహరక్షిత్రోః' అమ.)ముదిత= ఓదమయంతీ! కారుణ్యమహిమక్), ప్రోవు(ము) అని యన్వయము.

చ. హరిపదమాక్రమించెదో హుతాశనతాపముఁ జల్లఁ జేసెదో
యరుణజుమ్రొక్కుఁ గాంచెదో జలాధిపునిం గనుసన్నఁ ద్రిప్పెదో

యరయఁగ నేమి నీమదిఁ బ్రయత్నముఁ దెల్పుము నీస్వరూపవై
ఖరిఁ గన యోగ్య లాఘనులు గాక ధర న్నరమాత్రు లర్హ్యా లే.

టీక. హరి. హరిపదము=స్వర్గము, (న న్నిట్టి నీచకృత్యమునకు లోఁజేసి నీ కేమి సాధింపఁ దలఁచితి వని ఫలితార్థము. లేదా, నన్ను నణఁచు ప్రయత్న మింద్రాదుల నణఁచు యత్నముగఁ జేయుచున్నావా యని భావము.)

నల. హరిపదము=ఇంద్రపదమును, హుతాశనతాపము = అగ్నియొక్కవిరహతాపమును, అరుణజుగ్రొక్కు = యమునియొక్కగ్రొక్కు, జలాధిపుఁ = వరుణుని, (వీరిలో నేరిని వరించెద వనుట.)

చ. అనవరసద్గుణో ఘువిశదాశయవామవివేకసన్మణీ
ఖనియనురంజితార్యనయగౌరవ నీ విబుధాన్వయాగ్రణీ
వినుతమహత్త్వ మెంత పృథివీజనమాత్రవిభూతి గాంచు నే
నన మఱి యెంత యేల యిటులాడెదు చాలు నయోగ్యయోజనల్.

టీక. హరి. అన...దాశ ! అనవర = శ్రేష్ఠమైన, సద్గుణసమూహముచేత, విశదములైన, ఆశ=దిక్కు లుగలవాఁడా! అవామ...ఖని-అవామ=అవక్రమైన, ('వామా వర్గప్రతిపాదాన్వా' అమ.) వివేకమునెడు, సన్మణికి ఖని=ఆకరమైనవాఁడా ! అనురంజిత = రంజింపఁ జేయఁబడిన, ఆర్య = పెద్దలుగల, నయగౌరవముగలవాఁడా ! విబుధాన్వయాగ్రణీ ! = బ్రహ్మవంశశ్రేష్ఠుఁడైనవాఁడా ! విశ్వామిత్రసంబోధనములు. నీ=నీయొక్క, వినుతమైన మహత్త్వము, ఎంత, పృథివీజనమాత్ర=మనుష్యమాత్రమైన, విభూతిని.

నల. అన(క)=ఇట్లని చెప్పఁగా, వరసద్గుణోఘ ! విశదాశయ-విశదమైన, ఆశయ=హృదయము, (తలంపు) కలయది ('అభిప్రాయశ్చంద ఆశయః' అమ.) వివేకసన్మణీఖనియు నగు, వామ = వనిత, (దమయంతి, కర్త.) అనుక, రంజి...గౌరవనీవి - రంజిత=సంతోషపెట్టఁబడిన, ఆర్యులుగల, నయగౌరవ=నయాతిశయమే, నీవి=మూలధనముగాఁ గలవాఁడా ! ('నీవీపరిపణోమూలధనమ్' అమ.) సంబుద్ధి. బుధా...మహత్త్వము-బుధాన్వయాగ్రణీ=దేవతలయొక్క వినుతమైన, మహత్త్వము ఎంత ?

వ. అనిన జితేంద్రియుం డిట్లనియె. 95

టీక. హరి. జితేంద్రియుండు=ఇంద్రియములను జయించిన విశ్వామిత్రుఁడు.

నల. జితేంద్రియుండు=ఇంద్రియములచేత, జయింపఁబడిన నలుఁడు.

సీ. సనకాదిమునిమోహజనకాహిరిపుగేహ
కనకాసనారోహగౌరవంబు

నవనానుగుణమందపవనానుగతనంగ
నవనాధికానందవివలనంబు
ఘనదీధితికలాపఖనదీజలఖగాప
ఘనదీపితద్వీపగతివిభూతి
యమరీభుజవిచాలిచమరీజవికచాలి
సమరీతికకచాలిచారుమహిమ
తే. నరతనువుతోనెసురవరనగరమహిత
బహుతరైశ్వర్యధుర్యులు ప్రస్తుతింపఁ
గాంచు టొప్పదె నామాట మించెనేని
నీకు నీవైభవము నిల్చుచే కడింది. 96

రెంటనుసమానము.—

టీక. సనకా...గౌరవంబు = సనకాదిమునులకు మోహాజనకమైన, అహిరిపు = వృత్రాసురునికిశత్రువైన యింద్రునియొక్క('సర్వేవృత్రాసురేఽప్యహిః' విశ్వ.), గేహా =గృహామందలి, కనకాసన = బంగారు పీఠమునొక్క, ఆరోహా = ఎక్కుటయందు, గౌరవంబును, నవనా...వలనంబు-నవనానుగుణ = స్తోత్రానురూపమైన, మందపవన = మలయమారుతమునొక్క, అనుగత=ప్రసరణముగల నందనవనమునొక్క అధికానం దముగల, వివలనంబు=విహారమును, ఘన...విభూతి-ఘనదీధితి=అధికకాంతియే,కలాప =ఆభరణముగాఁగల, ఖనదీ=మందాకినియందలి, జలఖగ = నీటిపక్షులయొక్క, ఆప ఘన=అంగములచేత దీపితములయిన, ద్వీప=నైకద్వీపములయందలి, గతి=సంచారముల యొక్క, విభూతిని, అమరీ...మహిమ-అమరీ = దేవతాస్త్రీలయొక్క భుజములమోదు గ, విచాలి = చలించుచున్న, చమరీజ=వింజామరలచేత, వికచ=వికసించిన, అలిసమరీతి క = తుమ్మెదలతోడ సమానమైనవరీతిగల, కచాలి = కొప్పులయొక్క చారుమహిమను, నరతనువుతోనె=మనుష్యులశరీరముతోడనె, సుర...ధుర్యులు-సురవరనగర = ఇంద్ర పట్టణమునందు మహితులైన,బహుతరైశ్వర్యధుర్యులు, ప్రస్తుతింపఁగా, కొంచుట, ఒ ప్పదె=తగదా? నామాట, మించెనేని = మాతీనట్లయ్యెనా, నీకు, నీవైభవము, నిల్చు చే = నిల్చుటయే, కడింది=అశక్యము.

తా. హరి. నామాటవిని యీమతంగస్త్రీలను వరించినచోశరీరముతోడనే స్వర్గ సుఖములననుభవింపఁ జేయుదు ననియు, లేనిచోడ నీ వైభవము నీకుండుట కష్ట మని యువిశ్వామిత్రుఁడు హరిశ్చంద్రునితోఁ జెప్పె ననియు.

నల. నాపలు ; కొలకించి ఇంద్రుని వరించి యీశరీరముతో నే స్వర్గభోగము అనుభవింపు మనియు, నట్లు చేయనిచో నీ కీవైభవము దక్కుట యళక్య మనియు • నలుఁడు దమయంతితో నుడివె ననియు నాశయము.

మ అనినఁ భూపతి జాతనిశ్చయముగా నమ్మేటితో నిట్టనుఁ
విను నాపూనిక నేల యూరకయ యువ్విళ్లూరఁగాఁ బల్కె నా
ఘనదేవేంద్రవిభూతి యొల్ల నజరాకారత్వ మే నొల్ల నా
కు నలప్రాయము జీవనం బితరవాగ్గుంభంబు లిం కేటికిఁ. 97

టీక. హరి. అనినఁ=ఈతీరున, భూపతి=హరిశ్చంద్రుఁడు, జాతనిశ్చయముగా, నలప్రాయము=తృణప్రాయము.

నల. భూపతిజాత=రాజపుత్రి, దమయంతియనుట, నలప్రాయము=నలస్వరూపము,

చ. అనఘ వరప్రకర్ష దమనాంకమనూత్తమసంతతిఁ సిరుల్
దనర జనించి యందు నలధర్మపరిగ్రహభావ మిచ్చగిం
చిన నను నీగతిఁ బలుకఁ జెల్లునె యీబలితంపుఁబూన్కి నే
మనమున మాన నెట్లయిన మానెదఁగాని ధరిత్రినేనియుఁ. 98

టీక. హరి. అనఘ వరప్రకర్ష!, దమనాంక-దమన = దాంతియే, అంక=చిహ్నము గాఁగలవాఁడా! (విశ్వామిత్రునికి సంబుద్ధులు) మనూత్తమసంతతిక్ - మను = వైవస్వతమనువుయొక్క, ఉత్తమసంతతిక్ = ఉత్తమకులమందు, ('సంతతి ర్గోత్రజనన' అమ.) అందుక్=ఆవంశమునందును, అలధర్మపరిగ్రహభావముక్-అల = ఆ, ధర్మపరిగ్రహ=ధర్మపత్నీపరిగ్రహణమందలి, భావము=హృదయము, ధరిత్రినేనియుక్ = భూమినైనను, మానెదఁగాని = విడిచెదనుగాని, రాజ్యమునైనను విడిచెదనుగాని, నా బలితమైనపూనికను మాన ననుట.

నల. అనఘ...సంతతిక్-అనఘమైన=వరప్రకర్ష ముగల, దమనాంక=దమనుఁడను పేరిటిబుషియొక్క, మనూత్తను = మంత్రశ్రేష్ఠులయొక్క, సంతతిక్ = సంఘమునుచేత, నలభావ...ముక్ - నలునికి, ధర్మపరిగ్రహభావముక్ = ధర్మపత్నినగుటను, ('పత్నీపరిజనాదానమూలకాపాః పరిగ్రహాః' అమ.) ధరిత్రినేనియుక్ = భూలోకము నైనను, మానెదఁగాని = విడిచెదనుగాని. (శరీరత్యాగముసేసి యీలోకమునైన విడిచెదనుగాని, నాపట్టును వదల ననుట.)

మ. అని నానాశ్రుతరంగసంకలితవాక్యావృత్తిఁ బొటింప నే
ర్పున నాతం డడది యూలకించి యధికారుణ్యోదయాలోలలో
చనుఁ డై నీతిఁ గడల్చి యాత్మసమువంచత్కార్యమాత్రాదరం
బొనరఁ మానసభూమహాగ్రహవి శేషోదగ్రుఁ డై యిట్లనున్. 99

టీక. హరి. అని. నానా...వృత్తిక్-నానా=సమస్తములైన, శ్రుత=శాస్త్ర ములనెడు, ('శ్రుతంశాస్త్రావధృతయోః.' అను.) రంగమందు, సంకలిత=సమ్యక్కలితములైన, వాక్యములయొక్క, ఆవృత్తిని, పాటింపక్=ఆచరింపఁగా, (ధర్మమఁదప్పి నడువరాదని శాస్త్రోక్తులు పలుఁకఁగా ననుట.) అధి...లోచనుఁడు-అధికమైన, ఆరుణ్య=రక్తిరక్తిమయొక్క ఉదయముచేత, ఆలోల = అంతటఁజలించుచుండెడు, లోచనములుగలవాఁడు, ఐ, మానస...దగ్రుఁడు-మానస = మనస్సునందు, భూ= పుట్టిన, మహత్=అధికమైన, అగ్రహవిశేషముచేత, ఉదగ్రుఁడు; ఐ.

నల, నానా...వృత్తిక్ - నానా = అనేకములైన, అశ్రుతరంగ=కన్నీటి పరంపరలతో, ('అశ్రునేత్రాంబు'అమ) సంకలిత = కూడిన, వాక్యములయొక్క, ఆవృత్తిని, అతండు=అనలుఁడు, అధి...లోచనుఁడు-అధికమైన, కారుణోద్యమము చేత, అలోల=నిశ్చలమైన, లోచనుఁడు=నేత్రములుగలవాఁడు, ఐ, మానస... దగ్రుఁడు-మానసభూ=మన్మథుఁడనెడు, మహత్=గొప్పదగు, గ్రహవిశేష=భూత విశేషముచేత, ఉదగ్రుఁడు, ఐ=మన్మథపరాధీనుఁడై యనుట.

చ. మతకము లేల చాలు నిఁక మాటికొనంగ నలుండ నేమహో
న్నతి నిను వేడెదన్ బహుగుణస్తవనీయధరార్పణంబుచే
నతిచరితార్థుఁ జేయు మని యప్పుడ తద్ధృతిఁ గాంచి కాంచెన
య్యతివిబుధేంద్రుఁ డింద్రకలితార్థపరిచ్యుతిచింత నాత్మలోన్. 100

టీక. హరి. కనలు=కోపము, ఉండఁగా, బహుగుణస్తవనీయ! (హరిశ్చంద్ర సంబోధనము.) ధరార్పణంబుచేక=భూమినొసంగుటచేత, అయ్యతివిబుధేంద్రుఁడు= అమునీశ్వరుఁడు, ఇంద్ర...చింతక్-ఇంద్రునితో, కలిత=చేయఁబడిన, అర్థ=ప్రయోజనముయొక్క, పరిచ్యుతి = చెడుటయందలి, చింతను (ఇంద్రునితోఁ దాఁ బలికిన యర్థమునకు హాని వచ్చె నని చింత నొందె ననుట.)

నల. మతకములు=మాయలు, మాటికొనంగక=మఱుఁగుపఱచుకొనఁగా, ఏక= చేసి, నలుండక=నలుఁడను, బహుగుణస్తవ! దమయంతీసంబోధనము. నీయధరార్పణంబుచే, తద్ధృతిక=ఆదమయంతీసంతోషమును, అయ్యతివిబుధేంద్రుఁడు=ఇంద్రు నతిక్రమించిన నలుఁడు, ఇంద్ర...చింతక్-ఇంద్రునియొక్క, కలితమైన, అర్థ = ప్రయోజనముయొక్క, ('అర్థోఽభిధేయవై వస్తుప్రయోజననివృత్తిషు.' అమ.) పరిచ్యుతి=చెడుటయందలి, చింతను, కాంచెక=పొందెను.

గీ. అపుడు తడయక యవనికాంతానుషక్తి
నిలిఁచినవలాహితాద్భుతోజ్జ్వలతరాత్మఁ

గాంచి సన్మిత్రకులమహీకాంతమణి హృ
దంతరచలాచలస్థితి నధిగమించి. 101

టీక. హరి. అవనికాంతానుషక్తిక-అవనికాంతా = భూకాంతయందలి, అనుషక్తిక=ఆసక్తిచేత, నిలిచిన...రాత్తుక=నిలిచినట్టి, వలాహిత=బలాహితునియొక్క, ('వబయోరభేదః') అద్భుతమైన, ఉజ్జ్వలతరమైన, ఆత్మగలవానిని, (విశ్వామిత్రు ననుట) సన్మిత్ర...మణి-సత్ = శ్రేష్ఠమైన, మిత్రకుల = సూర్యవంశమునందలి మహీకాంతులలో, మణి=శ్రేష్ఠుడైన హరిశ్చంద్రుడు, హృ...స్థితిక-హృదంతర మందు, చలాచల=మిక్కిలి చలించుచున్న, స్థితిని, అధిగమించి=పొంది.

నల. యవని...షక్తిక-యవనికా = తెరయొక్క, అంత=అంతరమునొయొక్క, అనుషక్తిక=సంసక్తిచేత, నిలిచి, నవలా=దమయంతి, కర్త. హితా...రాత్తుక= హితమును, అద్భుతమును, ఉజ్జ్వలతర = మిగులఁబ్రకాశమానమునుగైన, ఆత్తుక= శరీరముగలిగినవానిని, స...స్థితిక-సత్ = సత్పుత్రములకు మిత్రుఁడైన చంద్రుని యొక్క వంశమునగల, మహీకాంతిమణి=రాజశ్రేష్ఠుఁడగు నలునియొక్క, హృదంతర మునందలి, చలాచల=మిక్కిలి చలించిన, స్థితిని = నిలుకడను, అధిగమించి = తెలిసి.

చ. అనుపమవృత్తి నాత్మపరమాప్తముఖంబున మున్ను విన్నయే
పును గలలోనఁ గాంచినయపూర్వపురూపును నంతకన్న మిం
చునఁ దనరారుకట్టెదుటిచూపును బైపయి నద్భుతప్రగుం
భనము మనంబునం బెనుపఁ బల్కె ననుంగువెలందిపల్కులన్. 102

టీక. హరి. వెలందిపల్కులన్ = ప్రసన్నములైన వాక్యములతో.

నల. కలన్ = కలను, లోనన్ = లోపల, అనుంగువెలంది పల్కులన్ = ప్రియ సఖుల ద్వారా పలికె నని భావము.

సీ. పుడమి నీ వేలనియెడ మటి యున్న డే
వేల్పొక్కగతి సారె వెగడుపఱచి
తలఁపు లారసిచూడ వల దూరక యనిర
తమునీశ మజీవితంబు భవద
ధీనంబు సత్కృపాదృష్టి నాపై నింపు
మన విని యమ్మేటియతివిముక్త
దాక్షిణ్యుఁ డై కటా తలఁతురు సత్యాత్మఁ
డనుచు ననుదినంబు నధికమోహా

తే. శీలుని౯ మృషలిట్లు కౌశికునియందుఁ
దగునె సతీ౯ర్తి౯కై సమ స్తమును నోసఁగు
పుణ్యాల గణింప మఱచితి బుద్ధి ననిన
మనమునఁ జలిఁపకుండెనయ్యనఘుఁ డపుడు. 103

టీక. హరి. పుడమిక్, నీ వీలనిరొడ=నీ వేలనిస్థలము, మఱి, ఉన్న డీ=ఫలదా? అనిరత=ప్రీతిలేనివాఁడా! (వస్తుప్రీతి లేనివాఁ డనుట.) మానీశ! సంబుద్ధులు. అమ్మేటియతి, సత్యోత్తుఁడు=సత్యహృదయుఁడు, అనుచుక్, మోహశీలుఁడగు, నిక్=నిన్ను, (తలంతు రనియన్వయము) మృషలు=అబద్ధములు, కౌశికునియందుక్=విశ్వామిత్రునివిషయమున, తగునె = యుక్తమా! (విశ్వామిత్రుఁడ నగునాతోడఁ బొంకఁ దగునా) మఱచితి=మఱచితిని. అనినక్ = చెప్పఁగా,అయ్యనఘుఁడు = అమహాత్తుఁడగుహరిశ్చంద్రుఁడు, అపుడు. ముందటి పద్యముతో నన్వయము.

నల. పుడమిక్=భూమియందు, నీవు, ఏలనిరొడక = ఏలుకొననివో (నన్ను నీవు వివాహ మాడనివో ననుట.) వేఱొక్కగతి, ఉన్నదా? ఓగకయ, నిరతముక్=ఎల్లపుడును, ఈశ! సంబుద్ధి. అమ్మేటి = ఆనలుఁడు, అతివిముక్తచాపిణ్యుఁడై, అధికమోహశీలునిక్, నన=నన్ను, సత్యోత్తుఁడు = సతియందుమనసున్నగలవాఁడు, స్త్రీణబుద్ధిగలవాఁడనుట. అనుచు, తలఁతు రని పై పద్యముతో నన్వయము. కౌశికునియందుక్=ఇంద్రునియందు, మఱచితిక్=మఱచిపోయితిని, అని, నమననున = నమ్రతతో, చలింపకుండెను = చింతిచేఁ దలవంచుకొని యుండె ననుట.

గీ. సమధిక ప్రభావగణితచంద్రమతిజ
గన్ను తాకృతికలహంసగమనలీల
నరుగుదెంచి వసుంధరావరపురంద
రాత్మజోత్సాహ మెనఁగ ని ట్లనియె నెలమి. 104

టీక. హరి. సమధిక...గణిత-సమధిక మైన, ప్రభావముచేత, గణిత=ఎన్నుకోఁబడినదియు, జగన్ను తాకృతి, కలహంసగమనయు నగుచంద్రమతి,కర్త.వసుంధరా... త్సాహము-వసుంధరావరపురందర=హరిశ్చంద్రునియొక్క, ఆత్మయందు, జ = పుట్టిన, ఉత్సాహము, ఎసఁగక్=అతిశయింపఁగా, ఎలమిక్. ఇట్లనియెను.

నల. సమ...చంద్రము-సమధిక మైన, ప్రభ=కాంతిచేత, అవగణిత=నిరసింపఁబడిన, చంద్రము=చంద్రుఁడుగలదియును, అతిజగన్ను తాకృతియును, నగు కలహంస, ఇది కర్త. వసుంధరా...త్సాహము - వసుంధరావరపురందర = రాజేంద్రునియొక్క, ఆత్మజ = కోమార్తెయగు దమయంతియొక్క, ఉత్సాహము.

చ. తెలుపనె మన్నుగా త్రిజగతీనుతసత్యవతంస సద్గుణో
జ్జ్వల భవదీయదివ్యనుతిశాలిని తాంతశుభాంగలక్ష్మి కీ
యలసుఁడు యోగ్యుఁ డత్యధికమహాసుకృతోన్నతి కిమ్ము చాలునీ
కలఁక యనంతవిఘ్నములకల్మి తిరం బని యెన్న నేటికిక. 105

టీక. హరి. త్రిజ...తంస-త్రిజగతీనుతమైన, సత్యము, వతంస = భూషణము గా గలవాఁడా! సద్గుణోజ్జ్వల!=మంచిగుణములచేత నొప్పినవాఁడా! భవ...లక్ష్మికి-భవదీయ=నీసంబంధమైనదియు, దివ్య=దేవతలయొక్క, నుతి = స్తోత్రముచేత, శాలి = ఒప్పెడిదియు, నితాంతశుభ=మిక్కిలిశోభనకరములైన, అంగలక్ష్మికి = రాజ్యలక్ష్మికి, యోగ్యుఁడు, అత్య...న్నతికిక - అత్యధు మై, అధిక మైన, సుకృతోన్నత్యముకొఱకు, ఇమ్ము = దానముచేయము, అనంతవిఘ్నములకల్మి = అసేకవిఘ్నములతోఁ గూడిన సంపద, తిరంబని = స్థిరంబని, సుకృతోన్నతికనుచోఁ జతుర్థికిషష్ఠి. లక్షణము.— "క. నెలకొనితఱుచుఁ జతుర్థికి, నలవడఁగాషష్ఠివచ్చునహిపతిశయనా!" (కవి చింతామణి) 'అనంతవిఘ్నములకల్మి'. అంతర్గతబహువ్రీహి.

నల. త్రిజ...తంస - త్రిజగతీనుతలైన, సతీ = పతివ్రతలయంగు, అవతంస = శ్రేష్ఠమైనదానా!, సద్గుణోజ్జ్వల, దమయంతీసంబోధనములు. భవ...లక్ష్మికి, (నీయు వయవసౌందర్యసంపదకనుట.) మహా...తికి, ఇమ్ము = ఊనికిపట్టు, అనంతవిఘ్నముల కల్మి = పెక్కువిఘ్నములుకలుగుట, తిరంబు, అని. ఇందులకుఁ బెక్కువిఘ్నములు కలిగె నని చింత వల దనుట.)

క. వనజభవునాజ్ఞ యవిలం
ఘనీయ మీక సంశయింపఁగా వలదు సుమీ!
యని తెలిపి మఱియు హితమతిఁ
దనుఁ గనుఁగొని యలరు ధరణిధవుతో ననియెన్. 106

హరి. సుగమము.

టీక. నల. వనజభవునాజ్ఞ = బ్రహ్మకట్టడ, బ్రహ్మవాహన మైనయాహంసము తాను బ్రహ్మనుగూర్చి "నలుని కెవ్వఁ డె ప్రేయసి కోఁగల" దని యడుగఁగా నా బ్రహ్మ "దమయంతి" యని చెప్పి నటులు దమయంతితో నీహంసము చెప్పె నని నైషధగాథ. అది యిట ననుసంధింపఁబడినది. ఆకారణమున నే యిట వనజభవునాజ్ఞ యని చెప్పఁబడియె.

ఉ. మెఱు నీగుణార్జవసమృద్ధియు శుద్ధియు వేల్పు లాత్తలో
నిత్తఱిఁ జింత మానుముదవిూహితపూర్తి ఘటిల్లఁ జేసి లో

కో త్తరకీ ర్తి రామనుమహోన్నతిఁ జెందు [1]మనంబులోన నా
ను త్తలమింతయుఁ బొరయ కుత్సుకుఁ డయ్యెనృపాలుఁ డెంతయున్,

టీక. హరి. దమీహితపూ ర్తి క-దమి=విశ్వామిత్రునియొక్క, ఈహితి=ఇష్టార్థ
ముయొక్క ('ఇచ్ఛా కాంక్షా స్పృ హేహా తృట్' అమ.) పూ ర్తి = పరిపూ ర్తిని,
లోకో త్తరకీ ర్తి = లోకాతిశయమైనయశస్సు; రామ = రాఁగా, మన=మనుమ,
మహోన్నతిక, మనుమహోన్నతిక=మనువుయొక్క, మహోన్నతివంటిమహోన్నతి
ననియు నన్వయింప నగు.

నల. ముదము = హర్షము, ఈహితపూ ర్తిచేత, లోకో త్తరకీ ర్తి, సంబుద్ధి.
రామను = దమయఁతిని.

వ. ఆయెడ నాఖండలాదిలోకపాలకు లమ్మధ్యమలోకపాలు నఖిలలోక
స్తుత్యప్రతిజ్ఞాసంవిధానంబుఁ జూడఁ దోడన నేతెంచి తదీయధై ర్యం
బును దదేకాయ త్తచి త్త యగునమ్మ త్తకాశినియుచిత[2]రచితవచనా
చాతుర్యంబును గాంచి యమందానందకందళతరంగి తాంతరంగు
లై సంప్రా ప్తసౌమనస్యసర్వసర్వంసహాధీశ్వరసహితంబుగా మహో
జ్జ్వలఘనమార్గంబు •నలంకరించి యననుకరణీయకరణానుభావన
లతానిబంధనబంధురాత్మ కత్వంబునఁ గల్యాణకల్పితవిమానంబులఁ
బ్రకాశించి రనంతరంబ నిరంతరోత్సాహంబున నతిశుద్ధాంతస్థితి
నై యనంతవైభవప్రతిపాదనోచితవేషంబున నచ్చక్రవ ర్తియు
నచ్చటి వియచ్చరుల కచ్చెరువుగా విలసిల్ల నాశుభప్రదేశం బపార
చారు చటులవాచాప్రపంచితవాచాలితం బయ్యె నప్పుడు,

టీక. హరి. సంప్రాప్తమైన, సౌమనస్య = దేవత్వముగల, సర్వసర్వంసహా
ధీశ్వర = సకలరాజులతో, (రణనివాతులై దేవత్వము నొంది స్వర్గసుఖంబుల ననుభవించు రాజులతో ననుట) సహితంబుగా, మహో...మార్గంబుక-మహోజ్జ్వల=
మిక్కిలి ప్రకాశమైన, ఘనమార్గంబుక=ఆకాశంబును, అనను...త్వంబునక-అనను
కరణీయ=అనుకరింపఁగూడని, కరణ = ఇంద్రియములయొక్క-, అనుభావనము నెడు,
లతా=తీఁగలయొక్క, నిబంధనముచేత, బంధురమైన, ఆత్మ కత్వంబున=మనముగల్గుట
చేత, (ఏకాగ్రచిత్తులై యనుట.) కల్యాణ...విమానంబులక = కాంచనరచిత
విమానంబులయందు, అతిశుద్ధాంతస్థి నులై అతిశుద్ధ=మిగులఁబరిశుద్ధమైన, అంతస్థి తిలయి=
అంతరంగస్థితిగలవాఁడై, అనంత...వేషంబునక - అనంతమైన, వైభవ = రాజ్య

1 మనక మనంబులో, 2 వచనరచనా.

వైభవముయొక్క, ప్రతిపాద=దానమునకు, ('విశ్రాణనం వితరణం స్వర్ధనం ప్రతిపాదనమ్' అమ.) ఉచితమైన, వేషముచేత, అచక్రవర్తియుక్=అహరిశ్చంద్రుడును. నల. సంప్రా...తంబుగా(క)-సంప్రాప్త=పొందబడిన, సౌమనస్య=సౌహార్దముగల, సర్వభర్వంసహోధ్వగసహితంబుగక = సమస్తరాజులతోగూడ, మహోజ్జ్వలఘనమార్గంబు (క) మహా=స్వాయుంవరోత్సనముచేత, ఉజ్జ్వలమైన, ఘనమైన, మార్గంబుక=రాజమార్గమును, అవను...త్వంబునక - అనన్యకరణీయ = అనుకరింప శక్యంబుగాని, కరణ=శరీరముయొక్క, అనుభావ = రూపాతిశయముగల, నలతా = నలభావముయొక్క, నిబంధ=సంబంధముచేత, బంధుర=రమ్యమైన ('మరాశేబంధురః పుంసి త్రిషుస్యాన్న ద్రుర్యమ్యయోః' నానా.) అత్మకత్వంబునక = దేహములుగల వారలగుటచేత, కల్యాణకల్పిత విమానంబులక - కల్యాణకల్పిత = శుభకల్పితములైన, విమానంబులయందు, అతిశుద్ధాంతస్థితి-అతి+శుద్ధాంతస్థితి=అంతఃపురస్థితి నతిక్రమించినవాడై, ('శుద్ధాంతశ్చాన్తరోధశ్చ'అమ). అంతఃపురమునుండి వెడలినవాడైయనుట. అనంత.....వేషంబున = అనంతవైభవప్రతిపాదనకు, ఉచితమైన, వేషంబున, అచక్రవర్తియు = అనలుడును.

సీ. వరదానధూర్వహాస్వాంతోన్నతివరాట
కద్వీపిసీనాథకాంచికాంతుఁ
డగణితప్రోత్సాహ మిగురొత్తఁ దన కన్య
వారిజాసనరేఖ వఱలుగురుని
యతిఁ బావనాభిషేకార్ద్రకౌశేయర
త్నవిభూషణాదులఁ దనరఁ జేసి
వాహినీగణములవారిసన్నాహంబు
బెరయ నచ్చటికి రప్పించుటయును

తే. [1]నృపతిసద్గుణములచేఁ బ్రహృష్టహృదయ
వనజ యై నిర్మలాంబరవాణి వచ్చి
యురగసురసిద్ధసాధ్యకింపురుషయక్ష
రాక్షసాదులఁ బేరొక్కొ ని క్రమముతోడ. 109

టీక. వారి వర...కాంతుఁడు-వర=శ్రేష్ఠమైన దానమునుయొక్క, ధూర్వహ=భారవాహకమైన, స్వాంతోన్నతి=చిత్తోన్నత్యమందు, వరాటకత్=గర్వపరిచుచున్న ('స్థూలరజ్జౌ బీజకోశవరాటే చ వరాటకం' నానా.) ద్వీపినీనాథ = సముద్రుడు, కాంచి=మొలనూలుగాఁగలభూమి, కాంతుఁడు = కాంతగాఁగలహరిశ్చంద్రుఁడు, భూకాంతుఁడనుట (ద్వీపినీనాథకాంచీశబ్దము అబ్ధిమేఖలాశబ్దమువలె భూవాచకము.) తనకుఁ, అగణితప్రోత్సాహము, ఇగురొత్తఁ=పుట్టఁగా, అన్యవారి

---

1. వన్నృపతీసద్గుణములఁ బ్రసన్నహృదయ.

జాసనరేఖక్ = రెండవబ్రహ్మయొక్కవైఖరిచేత, వలలు గురుని = ఒప్పిదముగురుఁడైన, యతిక్ = విశ్వామిత్రుని, పావ...దులక్ = పావనమైన అభిషేకముచేత, అర్హా = యోగ్యములైన, కాశేయ = పట్టువస్త్రములు, రత్నవిభూషణాదులక్ = మణిమయాభరణములు మున్నగువానిచేతను, వాహినీ గణములవారి (క్) = నదులయొక్కయుదకమును, రప్పించుటయును, నిర్మలాంబరవాణి = పరిశుద్ధమైనయాకాశవాణి, ఇచ్చి (అచ్చటి కేతెంచియనుట), పేరొక్కని = పిలిచి.

నల. వర...న్నతి(గలవాఁడు) వరాటక...కాంతుఁడు = వరాటకదేశభూపతియగు భీముఁడు, తనకన్యక్ = తనకూఁతురగు దమయంతిని, వారిజాసనరేఖక్ - వారిజాసన = చంద్రునియొక్క, ('వారిజాని అస్యతీతి వారిజాసనః [అసుక్షేపణే']) రేఖవంటిరేఖచేత, వలలు గరునియతిక్ = ఒప్పినధికభాగ్యవతి యగుదానిని, వాహినీ...వాంబు = వాహినీగణములవారియొక్క, (సేనయొక్కయనుట) సన్నాహము = ప్రయత్నము, బెరయక్ = కలుగఁగా, నిర్మలాంబర = ధౌతవస్త్రపరిధానయైన, వాణి = సరస్వతి, వచ్చి, పేరొక్కని = ఉగ్గడించి.

సీ. సారోద్ధృతారిమహారాష్ట్రీఁడీతఁడు
జ్జ్వలజయశ్రీశాలివత్సుఁడీతఁడు
భృతవందిమాగధుం డీతఁడు కళాభిజ్ఞు
మాళికర్ణాటసమాఖ్యుఁడీతఁడు
బహుగుణమణిసింధుపతి యితం డభివర్ధి
తార్యసత్కవికరహాటకప్ర
కాండుఁ డీతఁడు దిజ్ముఖప్రసాధనభుజా
విక్రాంతికాశ్మీరవిభుఁ డీతండు
తే. పరనృపతిదత్తయువతిచామరసమీర
వలనసౌభాగ్యహారికుంతలకలాపుఁ
డీతఁ డని యనివారితఖ్యాతి మెఱయు
సకలభూపాలకులవరు సన్నుతించి. 100

టీక. సారో...రాష్ట్రీఁడు-సార = బలముచేత, ఉద్ధృత = పెల్లగింపఁబడిన, అరిమహారాష్ట్రీండు = శత్రుమహారాజ్యంబులుగలవాఁడు, ఉజ్జ్వలజయశ్రీశాలియైన, వత్సుఁడు = ఒప్పుగలవాఁడు, ('ఉరోపత్సంచపక్షిశ్చ' అమ.) భృత...గంధుండు-భృత = భరింపఁబడిన, వందిమాగధులుగలవాఁడు, కళా...మాఖ్యుఁడు-కళాభిజ్ఞ = విద్యానైపుణ్యముగలవారలలో, మాళి = శ్రేష్ఠులైనవారలయొక్క, కర్ణ = చెవులయందు, అట = సంచరించుచున్న, సమాఖ్యుఁడు = కీర్తిగలవాఁడు, ('యశఃకీర్తిస్సమాఖ్యాచ' అమ.) బహుగుణమణిసింధుపతి-బహు = అనేకములైన, గుణము అని

1, శాలి.

యొడుమణులకు, సింధుపతి=సముద్రుఁడు, అభి...కొందుఁడు-అభివర్ధిత = వృద్ధినొందింపఁబడిన, ఆర్యులయిన, సత్కవులయొక్క, కర=హస్తమునందలి, హాటకప్రకొండుఁడు = సువర్ణసంఘముగలవాఁడు, దిజ్ముఖ...విభుఁడు-దిజ్ముఖములకు, ప్రసాధన = అలంకారమైన, భుజావిక్రాంతి = భుజవిక్రమమును, కాశ్మీరవిభుఁడు = కుంకుమ ప్రభగలవాఁడు, పర...కలాపుఁడు = సౌభాగ్యముచేత, హారి = మనోహరమైన, కుంతల = ముంగురులయొక్క, కలాపుఁడు = సంఘముకలవాఁడు, ఇతఁడు, అని, సకలభూపాలకులవరు (క్) = హరిశ్చంద్రుని, సన్నుతించి.

నల, ఈతఁడు=ఈరాజు, సారోద్ధృతారి-సార=బలముచేత,ఉద్ధృత=హరింపఁబడిన, అరి=శత్రువులుగల, మహారాష్ట్రుఁడు=మహారాష్ట్రదేశాధీశుఁడు, ఇతఁడు=ఈరాజు, ఉజ్జ్వలజయశ్రీకాలి, ఉజ్జ్వల=ప్రకాశమానమైన, జయసంపదచేత, కాలి = ఒప్పుచుండెడు, ఏతన్నఁడు=ఏతన్నదేశాధీశ్వరుఁడు, ఇతఁడు, భృతివంది-భృత=భరింపఁబడిన, వంది=పాఠకులుగల, మాగధుండు=మగధదేశపురాజు, ఇతఁడు, కళాభిజ్ఞమౌళి=కళానిపుణులయందుశ్రేష్ఠుఁడగు ('ప్రవీణోనిపుణోఽభిజ్ఞః' అమ.) కర్ణాటసమాఖ్యుఁడు=కర్ణాటరాజు, ఇతండు=ఈరాజు, బహుగుణమణియైన, సింధుపతి=సింధుదేశాధీశుఁడు,ఈతఁడు,అభివర్ధితార్యసత్కవి-అభివర్ధిత=వృద్ధినొందింపఁబడిన, ఆర్యులును, సత్కవులునుగల, కరహాటకప్రకొండుఁడు=కరహాటకదేశపురాజు, ('మతల్లికొమవర్చికొప్రకొండమద్భుతల్లజొ, ప్రశస్తవాచకొన్యమూని' అమ.) ఇతఁడు, దిజ్ము...విభుఁడు = దిజ్ముఖములకు, ప్రసాధన = అలంకారమైన, భుజావిక్రాంతి = బాహువిక్రమముగల, కాశ్మీరవిభుఁడు = కాశ్మీరదేశాధీశుఁడు, ఈతఁడు, పరనృపతి...కలాపుఁడు-పరనృపతి=శత్రురాజులచేత, దత్త = (కొనుకగా) నొసఁగఁబడిన, యువతి=స్త్రీలయొక్క (స్త్రీలచేతవీవఁబడుచున్నవనుట), చామర = వింజామరములయొక్క, సమీరవలనముచేనైన, సౌభాగ్యముచేత, హారి=ఒప్పుచుండెడు, కుంతలకలాపుఁడు=కుంతలదేశాధీశుఁడు, వరుసక్ = క్రమముగా.

సీ. ఎన్న నేరికిఁ దరంబే గురుసంగర
విజయైకనిధు లయి వెలయునీన
లవసుమతీశ్వరులయరీణగుణమణు
లనుచు సారెకుఁ దదీయంబు లైన
నానావిపక్షిఖండనధుర్యచాతుర్య
ములు మరునిస్త్రతాస్ఫురణములు మ
హార్యమతనయభావానుభావంబులు
భువనసంభరణవైభవములును బ్ర

గీ. కామఘనసత్కరణధామతామహత్త్వ
విలసనంబులు నొక్కటఁ దెలియఁ బలికెఁ
గౌశికానుగగీర్వాణగణము మదికి
సంభ్రమసమాకులత్వంబు సంభవింప. 111

టీక. హరి. గురు...నిధులు = గురువగు వసిష్ఠునియొక్క, సంగర = ప్రతిజ్ఞయొక్క, ('ప్రతిజ్ఞాసంవిదాపత్సుసంగరః' అమ.) విజయమునకు, ఏకనిధులు, అయి= కలిగి, వెలయు...శ్వర - వెలయు = వెలసిన, (వసిష్ఠుఁడుచేసిన ప్రతిజ్ఞ నీడేర్పఁగల యనుట.) ఈ, నల=తృణప్రాయమైన-వసుమతీ=భూమికి, (నలవ=అనల్పమయిన, సుమతి= బుద్ధిగల), ఈశ్వరు=ప్రభువుయొక్క, ('ఈశ్వరః పతిరీశితా' అమ.) రాజ్యమును తృణప్రాయముగాఁ దలంచి. (భూదానము సంగఁ దలఁచిన హరిశ్చంద్రునియొక్క యనుట.) అయ...మణులు-అయ=నాశమువలన, రీణ=జారిన, (అయవిరహితము అనుట) ('స్యన్నం రీణంస్రుతంస్నుతమ్' అమ.) గుణమణులకా, ఎన్నఁగా, ఏరికిఁగా=ఎవరికైనను, తరంబె = సాధ్యమా, అనుచు, నానా...ర్యములు-నానావిపక్ష ఖండన = సమస్తశత్రుఖండనమందు, ధుర్యమై, చాతుర్యములు=నైపుణ్యములు, మరు...రణములు-మరుత్ = దేవతలయొక్క, మిత్రతా = మైత్రియొక్క, స్ఫురణములు, మహా...భావంబులు-మహాత్ ఆర్య=సత్పురుషులకు, మత=సమ్మతమైన, నయభావ=నీతిభావముయొక్క, అనుభావంబులు=అతిశయములు, భువన...ములును-భువనసంభరణ=లోకరక్షణముయొక్క, వైభవములు, ప్ర కామ...విలసనంబులు=ప్రవృత్తమైన, కామ = కోరికలయొక్క, ఘనసత్కరణ=అధికసత్కారమునకు, ధామతా=నిలయమౌట, మహత్త్వవిలసనములు, కౌశికా...మదికిఁగా-కౌశిక=విశ్వామిత్రునకు, అనుగ=సహచరులైన, గీర్వాణ=మునులయొక్క, గణము=సమూహముయొక్క, మదికిఁగా=మనస్సునకు, "గురుసంగరవిజయైకనిధులయి" యనుచో "అయి"యనుపదమునకు 'కలుగు'అను నర్థమునకుఁ బ్రయోగము లు.—సీ. "అప్సరోని కురుంబ మాటలు పాటలు, నయి వినోదింపంగ నమరగణము..." (శాంతి. భార.)

శా. "ప్రాతర్వేళల నట్టివట్ట సొగసై పాటిల్లెఁ గుంభోంభనో
ద్భూతాంబుధ్వనివాద్యమై మరుదధఃపుంజీభవత్పాటల
వ్రాతామ్రేడితసిక్తభూసురభిశారామంబుకుల్యాబహు
స్రోతస్పంధుల నంధుయంత్రనతికృత్పోద్గీతగేయాఘముల్." (ఆముక్తమాల్యద.)

నల. ఇట నింద్రాదులగు నల్గురుదేవతలు నలరూపముల వహించియున్నారు. కావున, "నానా..." అది నాల్గువాక్యములయందు నలపరముగను, వానిలో

1 వెలయఁ.

నొక్కొక్కవాక్యము క్రమముగ నింద్ర, అగ్ని, యము, వరుణుల పేరటను నర్థము స్ఫురించునటులను, 'ప్రకామ...' వాక్యముచేత, పైనలాదు లైదుగురిగుణములు స్ఫురించునట్లును జెప్పఁబడియున్నది. ఏగురు = విదుగురు (నలరూపధారులైన దేవతలు నలుగురు, వలఁ డొక్కఁడు.)సంగర విజయనిధులు = యుద్ధములయందు జయశీలురు, ఆయి, పెలయు...మణులు-పెలయు = ఒప్పుచుండెడు, నలవసుమతీశ్వరుల = నలమహారాజుల యొక్క, అరీణములైన గుణమణులు, ఎన్నఁ = గణించుటకు, ఏరికిఁ = ఎవరికి, తరంబు = సాధ్యము, అనుచు, తదీయంబులు.

1. ఐన నానా...ర్యములు - (నల) నానావిపక్ష = సకలశత్రువులయొక్క, ఖండనమందు, ధుర్యమైనచాతుర్యములు. (ఇంద్ర) నానా = సమస్తములైన, అవి = పర్వతములయొక్క, ('అవయశ్శైలమేపార్క' అమ.) పక్ష = రెక్కలయొక్క, ఖండనమందు, ధుర్యములైన చాతుర్యములు.

2. మరున్మిత్రతాస్ఫురణములు-(నల) మరుత్ = దేవతలయొక్క, మిత్రతా = మైత్రియొక్క, స్ఫురణములు, (అగ్ని) మరుత్ = వాయువుయొక్క, మిత్రతా = సఖ్యము యొక్కస్ఫురణములు, ('మరుతో పవనామరో' అమ.)

3. మహోర్యమతనయభావానుభావంబులు - (నల) మహత్ = శ్రేష్ఠమైన, ఆర్య = పెద్దలకు, మత = సమ్మతమైన, నయభావముయొక్క, అనుభావంబులు, (యము.) మహా, అర్యమ = సూర్యునియొక్క, తనయభావముయొక్క, అనుభావంబులు = ప్రభావములు.

4. భువసనంభరణవైభవములు - (నల) భువనసంభరణ = లోకసంభరణము యొక్క, వైభవములు, (వరుణ) భువన = ఉదకముయొక్క, సంభరణవైభవములు.

5. ప్రకామఘనసత్కరణధామతామహత్త్వవిలసనంబులు - (నల) ప్ర = ప్రకృష్టమైన, కామ = మన్మథునియొక్క, ఘన = అధికమైన, సత్ = యోగ్యమైన, కరణ ధామతా = దేహకాంతివంటి కాంతిగలుగుటయొక్క, మహత్త్వవిలసనంబులు. ప్రకామఘన = అనేకములయిన, కరణధామతా = నేత్రములుగల్గుటయొక్క, మహత్త్వవిలసనములు = నేత్రము తైజసేంద్రియము అనియు నన్వయింపనగును.

(ఇంద్ర.) ప్రకామ = మిక్కిలి, ఘన = అమితములైన, సత్ = శోభిల్లిన, కరణ = ఇంద్రియములయొక్క (నేత్రేంద్రియ సహస్రముయొక్క యనుట.) ('కరణం సాధకతమ నేత్ర గాత్రేంద్రియేష్వపి' అమ.) ధామతా = నిలయమాటయొక్క, మహత్త్వవిలసనంబులు.

(అగ్ని) ప్రకామఘన = మిక్కిలిఘనమైన, సత్కరణ = యజ్ఞాదిసత్కార్యములయొక్క, ధామతా = ఆధారమాటయొక్క, మహత్త్వవిలసనములు.

(యము) ప్రకామ = మిక్కిలి, ఘన = మేఘమువలె, సత్ = శోభిల్లిన, కరణ = శరీరముయొక్క, ధామతా = తేజస్సుగలుగుటయొక్క, మహత్త్వవిలసనములు.

(వరు.) ప్ర కౌమ=మిక్కి లి, ఘన=మేఘముల యొక్క, సత్క రణ=స కౌ క్ర మముగల, ధామ తా=గృహములుగలుగుట యొక్క, మహా త్త్వవిలసనములు, (సముద్ర ము గృహముగాఁగలుగుట యనుట.) ఒక్క టు=ఒక్క సారే, (ఏక వాక్యమున నే యనుట.) కౌ శి...మదీ-కౌ శి క=ఇంద్రునికి, అనుగ = సహచరులైన, గీర్వాణ = దేవతల యొక్క (అగ్ని యమవరుణుల యొక్క యనుట), గణము యొక్క, మదీ క్ష = మనస్సునకు, సంభవింపఁ, తెలియఁబలికె నని యన్వయము.

గీ. అవు డవరనిశ్చయంబుతో నవనిజాని
మణిజనాకులవినుతిసంపదలు దగ భ
జించి సుమనఃప్ర సాదసంసిద్ధిచే న
నంతభూస్పర్శనవిచార మాత్మ బొడమ. 112

టీక. హరి. అపుడ, వరనిశ్చ యంబుతో క్ష-వర=శ్రేష్ఠమైన, నిశ్చ యంబుతో డ, అవనిజానిమణి=రాజశ్రేష్ఠుఁడగు హరిశ్చంద్రుఁడు, జనా...సంపదల=జనుల యొక్క, ఆకులముతోఁగూడుకొనిన, వినుతిసంపదలు, సుమనఃప్ర సాదసిద్ధిచే క్ష-సుమనః = మంచిమనస్సు యొక్క, ప్ర సాదసిద్ధిచేత, అనంత...విచారము-అనంత = అపరిమిత మైన, భూస్పర్శన = భూదానము నందలి, విచారము ('స్పర్శనం స్పృష్టిదానయోః' యాదవ ని.)

నఖ. అపుడు, అవ నిశ్చయంబుతో క్ష = వరనిశ్చయాభావముతో (వరుని నిశ్చ యింపఁజాలక యనుట) అవనిజానిమణిజ = రాజేంద్రపుత్రియగు దమయంతి, సాకులక్ష = దేవతలను, భజించి, సుమనఃసిద్ధిచే క్ష-సుమనః = దేవతల యొక్క, ప్ర సాదసంసిద్ధిచేత, అనం...చారము-అనంత=ఆకసమునందలి, భూ=భూమియందలి, స్పర్శనవిచారము=స్పృశించుట యొక్క విచారము, (సంచారవిచారమనుట.) దేవతల యొక్క గగనస్పర్శనమును, నలుని యొక్క భూస్పర్శనమును ననుట, ఆత్మ క్ష = మనస్సునందు, పొడమక్ష = పుట్టఁగా.

చ. అమరవరక్షమామరవ రాంచితవృత్తులు వింగడించి నే
ర్పమరఁగ నాసురూపవిను తాఖిలసద్గుణపా త్ర తానిధిక్ష
విమలసుగంధమాల్యవిని వేశవిభూషితుఁ జేసి యాత్మ భూ
సమధిక రాజ్యవైభవ మొసంగె నశేషముఁ దద్వశంబుగక్ష. 113

టీక. హరి. అమర...వృత్తులు-అమరవర=దేవతల యొక్క యు, క్షమామరవర=భూసురవరుల యొక్క యు, అంచితములైన, వృత్తులు = మాన్యవృత్తులు (దేవబ్రాహ్మణ భూములను), వింగడించి = వేఱుపఱచి, ఆ సు...నిధిక్ష, ఆ సుహూప = బుధుల చేత ('ప్రాప్తరూపసుహూపాభి ధూపా బుధమనోజ్ఞ యోః' అమ.), వినుతమైన, ఆఖిలసద్గుణ ములకు, పాత్ర తా=పవిత్ర తకును, నిధియైనవిశ్వామిత్రుని, విమల...విభూషితుక్ష=

విమలములైన, సుగంధమాల్యములయొక్క, వినివేశ=సమర్పణముచేత, విభూషితుఁ=అలంకరింపఁబడినవానిగాఁ జేసి, ఆత్మ...వైభవము-ఆత్మ=తనయొక్క, భూ=భూమియొక్క, సమధిక రాజ్యవైభవము, అశేషము=సమస్తము, తద్వ్యళంబుగఁ=ఆవిశ్వామిత్రుని యధీనముగా, ఒసంగెను.

నల. ఆమ...వృత్తులు-అమరవర = దేవతలయొక్కయు, క్షమామరవర= భూదేవేంద్రుఁడగు నలునియొక్కయు, ఆంచిత మైన, వృత్తులు=వ్యాపారములు,(భూగగన సంచారము లనుట) అనుహూప= ఆ సౌందర్యవతియగు దమయంతి, ఇది కర్త. వినుఁ...నిధిఁ-నిధిఁ=నిధియైన నలుని, విమల...భూషితుఁ=విమలమైన సుగంధముగల, మాల్య=పుష్పమాలికలయొక్క, వినివేశ=అర్పణముచేత, విభూషితుఁ=అలంకరింపఁబడిన వానినిగాఁ జేసి, ఆత్మభూనమధిక రాజ్యవైభవము-ఆత్మభూ=మన్మథుని యొక్క, సమధిక రాజ్యవైభవమును = సామ్రాజ్యవిభవమును.

సీ. రంభాదిహరిణనేత్రలు మెలపాడిరి
పాడిరి కిన్నరాబ్జాతముఖులు
హరిదధీశ్వరులు నెయ్యమున మన్నించిరి
నించిరి విరివాన నిఖిలసురులు
ధరణిపాలకులు చిత్రములపెం పూనిరి
పూనిరి చారణుల్ భూరినుతులు
సమదవిశ్వామిత్రజనులు భ్రమించిరి
మించిరి వేడ్కతో మిత్రవంశ్యు

తే. లవు డసమమార్గణమహిలాభాత్మకప్రి
యాధికస్పర్శనకృతార్థుఁడై నృపాల
మణియును ననంతరారచ్యమానవినుత
పాత్రశుభకర్మసంయూఢిఁ బరిఢవిల్లె. 114

టీక. హరి. విశ్వామిత్రజనులు, (విశ్వామిత్రునియొక్క జను అనుట.) మిత్ర వంశ్యులు = సూర్యవంశీయులు, అసమ...కృతార్థుఁడు-అసమ = సరిలేని, మార్గణ = యాచకుఁడైన విశ్వామిత్రునియొక్క ("మార్గణో యాచకార్థినౌ" అమ.), మహీలాభాత్మక=భూలాభరూపమై, ప్రియమైన, అధికస్పర్శన = అధికదానముచేత, కృతార్థుఁడు, వి, అనంత...సంయూఢిక్-అనంత = భూమియందు, "నిడుపులుడుపఁ దెనుఁగగు..." రారచ్యమాన = మిక్కిలిరచింపఁబడిన, వినుతిపాత్రమైన, శుభకర్మ = భూదానరూపశుభకర్మముచే నైన, సంయూఢిక్ = ప్రసిద్ధిచేత, పరిఢవిల్లెక్ = భూమియందుఁ బ్రకాశించె నని యన్వయము.

వల. సమద...జనులు-సమద = మదయుక్తులైన, విశ్వ=సమస్తులైన, అమిత్ర జనులు = శత్రుజనులు, మిత్రవంశ్యులు = మిత్రులును వంశీయులును (బంధువులు అనుట), అసమ...ర్థుఁడు-అసమమార్గణ=మన్మథునియొక్క, మహిళా=భార్యయైన రతీదేవితోడ, ఆభ=సమానమైన, ఆత్మక = దేహముగల, ప్రియా=ప్రియురాలైన దమయంతియొక్క, అధికమైన, స్పర్శన=స్పర్శనముచేత, కృతార్థుఁడు, ఐ, నృపాల మణీయను=నలుఁడును, అనంత...సంమార్జిక-అనంతర = తర్వాత, ఆరచ్యమాన = చేయఁబడినదై, వినుతిపాత్ర మైన, శుభకర్మ = వివాహముయొక్క, సంరూఢిచేత, పరిఢవిల్లెక = ప్రకాశించెను.

ఆశ్వాసాంతము

మ. మునిసంభావన ! భావనర్తితసమిన్మోదాత్మయోధావళీ
పునరుజ్జీవన ! జీవనాల్పకణికాభూతాతిమాత్రప్రభీ
తనదీపావన ! పావనస్వపదముద్రాధన్యసద్భక్తనూ
తనవాక్సేవన ! సేవనప్రవణసుత్రామాదివైమానికా ! 115

టీక. మునిసంభావన, భావ...రుజ్జీవన=భావమునందు, నర్తిత=నర్తింపఁజేయఁబడిన, సమిత్ = యుద్ధముయొక్క, మోద = సంతోషముగల, ఆత్మయోధావళీ = స్వకీయసైన్యముయొక్క, (వానరసమూహముయొక్క యనుట.) పునరుజ్జీవన = మరల బ్రదికింపఁగలవాఁడా ! జీవ...పావన - జీవన = ఉదకమునొక్క, అల్పకణికా భూత = సూక్ష్మకణముగాఁజేయఁబడిన, అతిమాత్ర=మిక్కిలి, ప్రభీత = భయమునొందిన, సదీప=సముద్రునియొక్క, అవన=రక్షణముగలవాఁడా ! పావన...క్సేవన-పావనమైన, స్వపదముద్రా = స్వనామాంకముచేత, ధన్యమైన సద్భక్తులయొక్క, నూతనమైన, వాక్సేవన=వచనసందర్భముగలవాఁడా ! ('సేవనంసీవనంన్యాతిః' అమ.) సేవన...మానికా=సేవాప్రవణులైన, సుత్రామాదివైమానికా=ఇంద్రుఁడు మొదలగు దేవతలుగలవాఁడా !

క. త్రిభువనహితమహితకుల
ప్రభవ ! భవర్యాభినవవిభావిభవ ! భవా
న్యభిమతచారిత్రసుధా
నుభవ! భవారిస్వనామనుతినిరతభవా ! 116

టీక. త్రిభువనహిత = మూర్యునియొక్క, మహితమైనకులమునందు, ప్రభవ=పుట్టవుగలవాఁడా, భవ...విభవ-భ=నక్షత్రములలో, వర్య=శ్రేష్ఠుఁడైన చంద్రునియొక్క, అభినవమైన, విభావిభవ=వైభవమువంటి వైభవముగలవాఁడా ! భవా...భవ! భవానీ=పార్వతీదేవికి, అభిమతమైన, చారిత్రమనియెడు సుధయొక్క, అనుభవముగల

వాఁడా! భవా...భవా-భవ=జన్మములకు, అరి=విరోధియైన, స్వనామ=స్వకీయ నామములొక్క, స్తుతి=స్తోత్రమునందు, నిరత=ఆసక్తుడైన, భవా=శివుఁడుగలవాఁడా!

నర్కటవృత్తము. యతిహితసత్యరూప! యవితాయ! జయాభరణా!
కృతినుత! సత్యరోష! కవిగేయ! దయాభరణా!
భృతిరత! సప్రతాప! సగభీరప్రియాచరణా!
ధృతియుత [1]తీవ్రచాప! నయాదరణా! 117

గద్యము. ఇదిశ్రీమద్రామచంద్రచరణారవిందవందన పవననందన ప్రసాద సమాసాదిత సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్య సర్వంకషచతుర్విధ కవితానిర్వాహకసాహిత్యరసపోషణ రామరాజభూషణప్రణీతం బైన హరిశ్చంద్రనలోపాఖ్యానం బను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

టీక. యతిహితమై = సత్యమైనరూపము గలవాఁడా! అవితాయ-అవిత = రక్షింపఁబడిన, ఆయ=మేలుఁగలుగఁజేసెడు క్రియగలవాఁడా! జయాభరణా! కృతినుత! సత్యరోష - సత్య=నిక్కమైన, రోష = బాణముగలవాఁడా! దయాభరణా! భృతిరత-భృతి=రక్షణమందు, రత = ప్రేమగలవాఁడా! ధృతియుత - ధృతి=సంతోషముతో, యుత=కూడుకొనినవాఁడా!

ఈవృత్తమునకే కోకిలకాక మను నామాంతరముకలదు. లక్షణము:—

కొలిచెద నాదిదేవుపదకోకనదంబులు నేఁ
దొలఁచెదఁ దొంటిబాముఁడఁ గుదుర్పడు పాపములం
దలఁచెద నామధేయ మతితత్పరత న్నభజా
వలఁదగు నర్కటంబునకు భర్గవిరామములక్.

(అప్పకవీయము. అ. ర.)

గద్యము. ఇది శ్రీవానుమద్వరప్రసాదలబ్ధసారస్వతీపాత్ర భారద్వాజగోత్రపవిత్ర చిత్రకవిపెద్దిరాజతనూజపురాతనాధునాతన కథిన ప్రబంధార్థబోధన సమర్థమాన సాంభోజసుధీజనవిధేయానంతయనామధేయ విరచితంబైన "హరిశ్చంద్రనలో పాఖ్యానప్రకాశిక" యను వ్యాఖ్యానంబునందు ద్వితీయాశ్వాసము.


---

1 టిప్ప.

శ్రీరస్తు

హరిశ్చంద్రనలోపాఖ్యానము

తృతీయాశ్వాసము



శ్రీమానితమారుతినుత
సామానితరస్వవృత్తసంశ్రవణమునీం
ద్రా ముద్రముద్రసావహా
ధీముద్రా రామభద్ర దీప్తిసముద్రా. 1

టీక. శ్రీమా...ముద్రా-శ్రీమానితుఁడైన, మారుతి=హనుమంతునిచేత, నుత=కొనియాడఁబడిన, సామ=సామవేదమునన్న, అనితర=ఇతరము కాని, స్వవృత్త = నిజచరిత్రమునియొక్క, సంశ్రవణముగల, మునీంద్రులకు, అముద్ర = నిర్నిరోధమైన, ముద్రస (ముత్ +రస)=సంతోషరసమును, ఆవహింపఁజేయుచున్న, ధీముద్రా = జ్ఞాన సముద్రగలవాఁడా! రామభద్ర! దీప్తిసముద్రా!

వ. అవధరింపుము మృకండునందనుండు పాండునందనున కిట్లనియె. 1

సీ. అప్పుడు కౌశికుఁ డర్కసంతతిశుచి
యప్పతి యాగసాంగాగమోప
పాదనాధికధర్మపాకసంసిద్ధివి
శ్వేక్షుమాభువనవిశ్రాణనముల
నింపొందఁగ ననుగ్రహించి యాఘనుశంక
రశిఖామణికులేశుఁ బ్రస్తుతించి
యాభూరిధృతినిమధాచలేంద్రమనోర
విందసంశుద్ధికి వెఱఁగుపడుచు

గీ. వెనఁ దిరోధాన మొందిన నసమతన్మ
హాచరితవైభవవిలోకనాతివేల
కుతుకసంప్రాప్తకుతలనాకతలసుతల
తలనివాసులు చని రాత్మధామములకు. 3

టీక. హరి. కౌశికుఁడు=విశ్వామిత్రుఁడు, కర్త. అర్క=సంతతిశుచి-అర్క=సంతతి=సూర్యకులమందు, శుచి=పవిత్రుఁడు, అప్పతి = ఆహరిశ్చంద్రుఁడు, యాగ... విశ్రాణనములక్-యాగ = యజ్ఞమనెడి, సాంగ = అంగములతోఁగూడుకొనిన, ఆగమములయొక్క, ఉపపాదనముచేత, అధికమైన, ధర్మముయొక్క, పాకసంసిద్ధియు, విశ్వ=సమస్తమైన, క్షమాభువన=భూలోకములయొక్క, విశ్రాణనములక్ = ఈఁగి-ఈపైరింటిచేత, ఇంపొందక్ = ఒప్పఁగా, (తనయజ్ఞము భూదానము ఫలించెనని సంతసమందుచుండఁగా ననుట) అనుగ్రహించి, (కౌశికుఁడనుగ్రహించి యనుట) శంకరశిఖామణికులేశుక్-శంఖరశిఖామణి=సూర్యునియొక్క, కులమునందలి, ఈశుక్ = ప్రభువైన, అఘనుక్ =అమహాత్ముఁడైన హరిశ్చంద్రుని, ప్రస్తుతించి = కొనియాడి, అధూరి...శుద్ధికి(క్) - అ, భూరిధృతి=అధికస్థైర్యమందు, నిషధాచలేంద్ర=నిషధపర్వతరాజమైన హరిశ్చంద్రునియొక్క, మనోరవింద=చిత్తపరోజమునియొక్క, సంశుద్ధికి(క్)=పరిశుద్ధ్యమునకు, వెఱఁగుపడుచు=ఆశ్చెరుపందుచు, వెసక్=శీఘ్రమున, తిరోధానము=మఱుఁగుపాటు, ఒందఁగా, (కౌశికుఁడాశ్రమమునకుఁ బోఁగాననుట.) అసమ...నివాసులు-అసమ=సమానరహితమైన, తత్=ఆహరిశ్చంద్రునియొక్క, మహాచరిత=మహాచారిత్రముయొక్క, వైభవముయొక్క, విలోకన=చూచుటయందు, అతివేల=పెల్లైన, కుతుక=సంతోషముచేత, సంప్రాప్త=వచ్చిన, కుతల, నాకతల, నుతల, తలనివాసులు (ఈలోకములయందుండెడి వారనుట.) ఆత్మధామములకుక్=స్వకీయభవనములకు, చనిరి.

నల. కౌశికుఁడు=ఇంద్రుఁడు, అర్క=సంతతి = సూర్యపుత్రుఁడైన యముఁడు, శుచి=అగ్నిహోత్రుఁడు, అప్పతి = వరుణుఁడు (వీరు నల్వురును వరుసఁగా) యాగ... విశ్రాణనములక్-యాగమునకు, సాంగ=మూర్తిసహితముగ, ఆగమ = వచ్చుటను, ఉపపాదన=ఉపపాడించుటను, అధికధర్మమును, పాకసంసిద్ధి = పచనసంసిద్ధియును, విశ్వక్షమా=సకలభువనములయందును, భువన=ఉదకమును, విశ్రాణనములక్=ఇచ్చుటలచేత, ఇంపొందఁగాక్, అనుగ్రహించి, (ఇంద్రుఁడు సాక్షాత్కారముతో యజ్ఞములకేతెంచెదననియు, యముఁడు, ధర్మము గలుగుఁగాక యనియు, అగ్ని, పాకశుద్ధి గలుగుననియును, వరుణుఁడు, వలసినయొడల నుదకము గలుగుఁగాక యనియు, వరములనొసఁగిరని యభిప్రాయము.) శంకరశిఖామణికులేశుక్-శంకర = ఈశ్వరునకు, శిఖామణి=తలమానికమైన, చంద్రునియొక్క, కులమునందలి, ఈశుక్ = ప్రభువైన, అఘనుక్ = అమహాత్ముఁడగునలుని, ఆ, భూరి...సంశుద్ధికిక్ - ఆ, భూరిధృతి = అధికస్థైర్యవంతుఁడైన, నిషధాచలేంద్ర = వలునియొక్క, మనోరవిందసంశుద్ధికిక్= చిత్తశుద్ధికి, అసమతన్మహా...వాసులు - అసమమైన, తన్మహా = ఆస్థాయంపరోత్సవమందు, ఆచరితమైన, వైభవమునియొక్క, విలోకనా...నివాసులు.

గీ. మనుజపతియును నాగాశ్వమణిసువర్ణ
పూర్ణసామ్రాజ్యదానవిస్ఫురణ ననుప
మామ రమణీజయశ్రీసమన్వితుఁ డయి
యాత్మపురిఁ జెంది సుఖలీల నలరె నంత. 4

టీక. హరి. మనుజపతియును=హరిశ్చంద్రుఁడును, నాగాశ్వ...విస్ఫురణక - నాగాశ్వమణిసువర్ణపూర్ణమైన, సామ్రాజ్యముయొక్క, దానవిస్ఫురణక = ఇచ్చుట చేత, అనుప...న్వితుఁడు-అనుపము = ఈడులేని, అమరమణి = చింతామణియొక్క, జయశ్రీ = జయలక్ష్మితోడను, సమన్వితుఁడు, అయి, అంత.

నల. మనుజపతియును = నలుఁడును, మామగారు, అనుపక = పంపఁగా, రమణీ...తుఁడు - రమణీ=దమయంతితోడను, జయశ్రీ = జయలక్ష్మితోడను, సమన్వితుఁడు. అయి,

మ. నరదేవోత్తము లుండ దేవపతు లుండక దివ్యదర్వీకరే
శ్వరు లుండక ధరలో నితండు జగతీసంస్తుత్యసత్యాధిరా
జ్యరమోత్కర్షముఁ గాంచు నెట్టనుచు విశ్వామిత్రుఁ డుగ్రుండుని
ర్ఝరదుర్వారతరుండు నై కలిమహాసంరంభము ల్మీఱఁగ. 5

టీక. హరి. నరదేవోత్తములు=రాజశ్రేష్ఠులు, దివ్యదర్వీకరేశ్వరులు=శ్రేష్ఠులైన నాగాధిపతులు, జగతీ...త్కర్షముక - జగతీసంస్తుత్యమైన, సత్యాధిరాజ్యరమ = సత్యసామ్రాజ్యలక్ష్మియొక్క ఉత్కర్షమును- "విశ్వామిత్రుఁడు, కర్త ('అనఘాంగ నైక...' అనుపద్యములోని, చొచ్చెను. ఆక్రమించెను" అనుక్రియతో నన్వయము.) కలిమహాసంరంభములు-కలి = కలనామందలి ('కలహే2స్త్రయయుగేకలిః' నానా.) మహాసంరంభములు=అధికకోటోపములు, మీఱఁగ = అతిశయింపఁగా.

నల. జగతీ...త్కర్షముక -జగతీసంస్తుత్యమైన, సతీ=దమయంతియొక్క, అధిరాజ్యరమా=అధిపతిత్వసంపదయొక్క, ఉత్కర్షముక=అతిశయమును, విశ్వామిత్రుఁడు-విశ్వ=ప్రపంచమునకు, అమిత్రుఁడు = శత్రుఁడు, కలి = కలిపురుషుఁడు, కర్త. (దీనికి "అనఘాంగనైక...అనుక్రియలతో నన్వయము.) నిర్ఝరదుర్వారతరుండుక, నిర్ఝర=దేవతలకు, దుర్వారతరుఁడు=నివారింప మిక్కిలి శక్యముగానివాఁడును, ఐ (కలిపురుషుఁడు స్వయంవరమునకు వచ్చుచుండగా, స్వయంవరమున కేతెంచి మఱచిపోవుచుండు నింద్రాదు లెదు రేతెంచు నాతనిం గాంచి దమయంతి నలుని వరించెను. నీవును మఱచిపో నగునని చెప్పినను తా మఱలక వలుని వేధింపఁబోయె నని ఫలితార్థము.)

క. కామవిమోహామర్ష
హామదమాపోగ్రజాగ్రదనుయాయిజన

స్తోమంబు గొలువ లక్ష్మీ
ధామంబగు తత్పురంబు జతియం జనుచుఁ. 6

టీక. హరి. కామ...స్తోమంబు - కామ...మదరూపులైన, ఉగ్రజాగ్రదను యాయి జనులయొక్క స్తోమంబు.

నఁ. కామ...స్తోమంబు - కామమును, విమోహము, అమర్షము, మహామదము, ఘృణియను, కోపముచేత, ఉగ్ర=భయంకరములును, జాగ్రత్ = జాగరూకములైన, అనుయాయిజన = భృత్యజనములయొక్క, స్తోమంబు = సమూహము.

సీ. ఒకచోట మఖవాటహుతహవ్యగంధంబు
లొకచాయ ననపాయహోమవహ్ని
లొకయిక్క భృతదిక్కటకసామగానంబు
లొకమూల శుభమూలసుకృతగాధ
లొకచెంత నిగమాంతయుక్తిసంతతిచింత
లొకసీమ సురధామయోగ్యసేవ
లొకవంక సకలంకయోగివర్యసపర్య
లొకదండ నఘదండనోచితవిధు

గీ. లరసి యీదృశధర్మసంభరణధరణి
కాంతనిగ్రహ మెట్లు కావింతు ననుచు
దీపితాత్మానుకంపుఁడై ద్వాపరాప్తి
కలితుఁడై నిజసమయవాక్యములు తలఁచి. 7

టీక. హరి. మఖవాట...గంధంబులు-మఖవాట=యాగశాలలయందు, హుత=హోమముచేయఁబడిన, హవ్య=ఆజ్యాదిహవిస్సులయొక్క, గంధంబు=వాసనలు, ఒకయిక్క=ఒకచోట, భృత...గానంబులు-భృత=నిండింపఁబడిన, దిక్కటక=దిఙ్మధ్యప్రదేశమునగల, సామగానంబులు, నిగమాంత = వేదాంతమునందలి, యుక్తిసంతతియొక్క, చింతలు, సురధామ...సేవలు-సురధామ=స్వర్గమునకు, యోగ్యమైన సేవలు, ఆరసి=చూచి, ఈదృశ...నిగ్రహము-ఈదృశ=ఇట్టి, ధర్మసంభరణ=ధర్మసంభరితుఁడైన, ధరణికాంత=రాజగుహరిశ్చంద్రునియొక్క,నిగ్రహము, దీపితాత్మానుకంపుఁడు-దీపిత=ప్రకాశమానమైన, ఆత్మ=తనయొక్క, అనుకంపుఁడు = దయగలవాఁడు, ఐ, ద్వాపరాప్తికలితుఁడు, ద్వాపరాప్తి=సంశయావాప్తితోడ,('సందేహద్వాపరౌచాథ' అమ.) కలితుఁడు=కూడినవాఁడు, ఐ, నిజ...ములక్-నిజ = స్వకీయములైన, సమయవాక్యములను ప్రతిజ్ఞానములను (సమయాశ్శపథాచారకాలసిద్ధాంతసంవిదః' అమ.)

నఁ. ...ద్వాపరాప్తికలితుఁడు=ద్వాపరపురుషునితోఁగూడినవాఁడనుట,ఐ,నిజ

...ములు-నిజ=స్వకీయమైన, సమయ=ప్రవేశసమయములయొక్క, వాక్యములు, (పురుషుఁడనాచారవంతుఁడయినవేళఁగలి ప్రవేశించు నపెడి) వచనములు.

సీ. అనఘాంగనైకరాజ్యశ్రీమదాత్త
మైననిజస్వాంత మధిగమించు
నతఁడు దోడ్తోనఁ బూర్వార్థసంగ్రహాకృత
వము ఘటించినఁ దదపేక్షమతదుర్వ్య
సనమగ్నుఁ డగు నైన సాధింతు ననుచు నే
కాంతవిద్వాపరవ్యాప్తవంచ
నావృతసకలాత్ముఁ డై చొచ్చె నృపధామ
మవ్వేళఁ బ్రమదాశ్రితాత్ముఁ డవని

గీ. విభుఁడు వేవేగసమయార్హావిధి సలుపుచుఁ
బూని కన్నీటఁ దనపదాంభోజయుగళిఁ
గడుగ మిన్నంది తావేగకలిత హృదయుఁ
డగచుఁ దత్పార్శ్వాగ్రణి నాక్రమించె. 8

టీక. హరి. అనఘాం...శ్రీ-అనఘ=నిర్దుష్టములైన, అంగ=స్వామ్యమాత్యాది సప్తరాజ్యాంగములచేత, నైక = అనేకమైన, (ఎక్కువైన) రాజ్య=శ్రీరాజ్యలక్ష్మి, మదాయత్తము=నాస్వాధీనము, ఐనక, నిజస్వాంతము, నిజ=స్వకీయమైన, స్వ = ధనముయొక్క('స్వోజ్ఞాతా వాత్మనిస్వం త్రిష్వాత్మీయేస్వేఽస్త్రీయాంధసే' అను.) అతఁడు, అవారిశ్చంద్రుఁడు, తోడ్తోన=వెంటనే, పూర్వా...ఏము-పూర్వార్థ = యాగమునకై మున్నీనొడంబడినద్రవ్యముయొక్క, సంగ్రహమునందలి, కైతవమునక = కపటమును, ఘటించినక, తదపేక్షమతక-తత్ =అద్రవ్యసంగ్రహమందు, అపేక్షమతక = సామర్థ్యములేమిచేత, దుర్వ్యసనమగ్నుఁడు, అగుక, ఐన=అట్టులైనచో,ఏకాంత... లాత్ముఁడు-ఏకాంత=మిక్కిలి,వి=పోయిన, ద్వాపర=సంశయముగలుగునట్లు,వ్యాప్త= పొందఁబడిన, వంచనచేత,ఆవృతమైన, సకలాత్ముఁడు=సమస్తేంద్రియములుగలవాఁడు, వి, సంశయరహితముగ మనోవాక్కాయకర్మములయందుపంచనగలవాఁడై,ప్రమదాశ్రితాత్ముఁడు-ప్రమదమునచేత, ఆశ్రితమైన, ఆత్మకలవాఁడు,అవనివిభుఁడు=హరిశ్చంద్రుఁడు, సమయార్హావిధిక-సమయార్హా=కాలోచితమైన, విధి (క)=పూజావిధిని,కన్నీటక = ఆనందబాష్పములచే (పదాంభోజయుగళిక=పాదకమలద్వంద్వమును, కడుగఁగా, (ఆనందాశ్రువులు పాదములు గడియ నభిషేకింపఁగా ననుట.) ఈయర్థము ప్రమదాశ్రితాత్ముఁడను విశేషణముచేతఁ దోఁచుచున్నయది.) మిన్నంది=పెరిగి, తావేక = తానను, వేగ = కోపవేగములో, కలితహృదయుఁడు=కూడుకొనిన మనసుగలవాఁడు

నల. అన...యత్తము-అనఘుడైన, అంగనా=దమయంతిచేతను, ఏక=ముఖ్యమైన, రాజ్యశ్రీ=రాజ్యలక్ష్మిచేతను, మదాయత్తము = మదమునకధీనము, ఐన, నిజస్వాంతము=స్వకీయచిత్తమును, అధి...నతఁడు-అధిగమించు = పొందిన, అతఁడు = అనలుఁడు, తోడ్తోక=వెంటనే, అపూ...కైతవము-అపూర్వార్థసంగ్రహముగల, కైతపము=జూదము, ఘటించి=సమకూర్చఁగా, తదఙ్ఞ...మగ్నుఁడు-తత్=అ, అక్షమత=జూదమునెడ, దుర్వ్యసనమందు, మగ్నుఁడు = మునిఁగినవాఁడు, అగును, ఐన (క)=దుర్వ్యసనమగ్నుఁడైనచో, ఏకాంత...లాఙ్ఞుఁడు-ఏకాంతవిత్=రహస్యజ్ఞుఁడైన, ద్వాపరపురుషునిచేత, ఆవృత=ఆవరింపఁబడిన, సకలాఙ్ఞుఁడు = సకలమైన పాచికలుగలవాఁడు, ఐ ('ఆథాక్ష మింద్రియే, నాద్యాతాంగే కర్షచక్రే వ్యవహారే కలిద్రుహే' అను. ద్వాపరునితో నేకాంతమున 'నీవు పాచికలయందుఁ బ్రవేశించియుండు మని చెప్పినవాఁడై యనుట.) అవ్యేళక=నృపశ్రేష్ఠమును, చొచ్చెక, ప్రమదాశ్రితాత్మఁడు, ప్రమదా=దమయంతిచేత, ఆశ్రిత=పొందఁబడిన, అత్మఁడు=దేహమునుగలవాఁడు, (దమయంతీ సంసర్గముగలవాఁడనుట.) అవనివిభుఁడు=నలుఁడు, వే=శీఘ్రముగ, వేఁగక=తెల్లవాఱఁగా, సమయార్హా విధి=కాలోచితకృత్యము సలుపుచు, పూనికక=ప్రయత్నముతో, నీటక=ఉదకమున, కడుగమిక=కడుగకుంటచేత, నందితా...హృదయుఁడు-నందిత = సంతుష్టమైన, అవేగ=త్వరతోడ, కలిత=కూడిన, హృదయుఁడు=మనస్సుగలవాఁడు, అగుచు.

వ. ఇట్లుక్రమించిన యాకలితత్వవిముఖవిచారుండై యసూయోచ్ఛ్రాయంబు వడిం బెడఁబాప బహువిధాష్టాపదకళాపాళిగ్రహదురాగ్రహుండగు నతండు చండవాక్ఖాండిత్యసమసముద్ధృతోద్దండపాణిపుష్కరాంకుం డమ్మేటిపుడమి యేనిం జూచి. 9

టీక. వారి. నయా...విచారుండు-నయాకలితత్వ = నయకలనయందు, విముఖమైన, విచారముకలవాఁడు, ఐ, అసూయోచ్ఛ్రాయంబు = ఈర్ష్యాధిక్యము, వడిక, పెడఁబాపక = పోఁకపింపఁగా, బహు...గ్రహుండు-బహువిధములైన, అష్టాపదకళాప=సువర్ణభూషణములయొక్క, ('శరభే నాపోమ్ని కారిఫలకేఽష్టాపదోస్త్రియామ్' నానా.) ఆళి=సమూహముయొక్క, గ్రహ=స్వీకరణమందు, దురాగ్రహముగలవాఁడు, అగు, అతండు=ఆవిశ్వామిత్రుఁడు, (రాజ్యహీనుఁడవగు నీకాభరణంబు లేల? తెమ్మని యాగ్రహము నొందినవాఁడైన విశ్వామిత్రుఁడనుట.) చండ...కుండు-చండ=కోపశీలమైన, వాక్ఖాండిత్యమునకు, సమమగునట్లు, సమూద్ధృత=ఎత్తఁబడినదై, ఉద్దండ=ఉన్నతదండముగల, పాణిపుష్కర=హస్తకమలమును, అంకుండు = గుర్తుగాఁగలవాఁడు, అమ్మేటి పుడమి యేనిక=ఆరాజశ్రేష్ఠుఁడగు హరిశ్చంద్రుని, చూచి.

నల. ఇట్లు, ఆక్రమించినయాకలి=ఆక్రమించినట్టి యాకలిపురుషుఁడు, తత్త్వ విముఖ విచారుండు, ఐ, అమాయోచ్ఛ్రాయంబు=అమాయాతిశయమును, వడిం బెడ కేఁపక=అమాయ పుట్టింపఁగా ననుట;బహువిధా...గ్రహుండు—బహువిధములైన, అష్టాపద=జూదపుఁబలకయొక్క, కళా = విద్యలయొక్క, పాళి = చిహ్నమనెడు, గ్రహ=భూతమువల్ల దురాగ్రహముగలవాఁడు, అగునతండు, (అగువాఁడనుట) చండ...పాణి-చండవాక్పాండితిచేత, అసమమగునట్లు, సముద్ధృతమైన, ఉద్దండ పాణిగలవాఁడు; (చేయిదాటి జూదమునకు బిట్టుగాఁ బిలుచుచున్నవాఁడనుట.) పుష్కరాంకుండు=పుష్కరుఁడను పేరుగలవాఁడు, అమ్మేటిపుడమి యేనిక=ఆనలుని.

గీ. కైతవప్రౌఢి బెడిదంబుగాఁగఁ బన్ని
దములయెడ నించుకయుఁ గించుదనముఁ బూన
కురుధనము లెల్ల నామ్రోల నునిచి క్రీడ
సలుపుము నృపాలకా నల శాంతి ననిన. 10

టీక. హరి. కైతవప్రౌఢి కపటప్రౌఢి (కపటోఽస్త్రీవ్యాజదంభోపధయచ్చ ద్మకైతవే, అమ.) పన్ని=ఏర్పాటుచేసియనుట, దములయెడక=మునులయెడ, ఊరు ధనములు, కానలక=అరణ్యములయందు.

నల. కైతవప్రౌఢి = ద్యూతప్రౌఢి (ద్యూనోస్త్రీయామతుఽల్లీకైతవంపణఇత్యపి' అని అమ.) పన్నిదములయెడక = పందెములవిషయమున, క్రీడా = ద్యూతక్రీడను, నృపాలకా, నల, ఇవిసంబుద్ధులు.

ఉ. ఆక్షణదావివర్ధనకరాన్వయుఁడట్టిద కాక యంచు స
త్యక్షయశోభమానవచనాకలనాపణితాత్మభూతి నై
శిక్షితవాజిరత్నరథసింధురకోటులతో నొసంగె వి
శ్వక్షితివైభవం బతనిశక్తిఁ బరాభవముద్రఁ గాంచుచున్. 11

టీక. హరి. ఆక్ష...న్వయుఁడు—ఆ, క్షణదావివర్ధనకర = నిశావిభేదనకరుఁ డైన సూర్యునియొక్క, అన్వయుఁడు = వంశముగలవాఁడు (హరిశ్చంద్రుఁడనుట) ('వర్ధనంఛేదనే' అ.) సత్య...భూతి-సత్యమునకు, క్షయ=నివాసమై, ('నివాసశ్శరణం క్షయః' అ.) శోభమాన=ప్రకాశించుచున్న, వచనములయొక్క, ఆకలనా=నిలుపుట చేత, పణిత=సన్నుతమైన, ('ఈడితశస్తణాయితపనాయితప్రణుతపణితపనితాని' అమ.) ఆత్మభూతి=స్వకీయజన్మము గలవాఁడు, ఐ=అయి.

నల. ఆక్ష...న్వయుఁడు-ఆ, క్షణదావివర్ధనకర = నిశాభివృద్ధికరునియొక్క, (చంద్రునియొక్క యనుట.) అన్వయుఁడు = వంశముకలవాఁడు (నలుఁడనుట.) సత్య...భూతి-సతీ=దమయంతియొక్క, ఆక్షయ=ఆధిక్యములు, శోభమానములునైన

వచనములయందలి, అకలఙ్కా=అనాదరముచేత; పణిత=పణముగఁజేయఁబడిన ('కైతవం పణఇత్యపి'అ.) ఆత్మభూతి=నిజైశ్వర్యముగలవాఁడు, ఐ, దమయంతి చెప్పినను వినక తన సకలైశ్వర్యములను పందెముగ నొడ్డినవాఁడై యనుట.

క. పతి కపు డధీతనయసం
హితులుఁ బురోహితులు నీతిహితకార్యసమా
హితులుఁ దగ విన్నవించిరి
మతి నప్రతికారఘోరమానసహితులై. 12

టీ. రెంటను సమానము.

గీ. జనవర హృతారి వీరసేనుని నసంఖ్య
సవనవిఖ్యాతి హరిముఖశ్లాఘనీయ
సత్రి శంకుసమాఖ్యుని జనకుని మఱి
పించి ప్రోచితి విన్నాళ్లు ప్రేమ మమ్ము. 13

టీక. హరి. జనవర! సంబోధనము. హృతా...సేనుని-హృత=హరింపఁబడిన, అరివీర=శత్రువీరులయొక్క, సేనుని=సైన్యములుగలవానిని; అసంఖ్య...ఖ్యాతిక - అసంఖ్యసవన = అనేకయజ్ఞములవల్లనైన, విఖ్యాతిక=ప్రసిద్ధిగలవానిని, హరి... సమాఖ్యుని-హరిముఖ=ఇంద్రాదులకు శ్లాఘనీయుఁడైన, సత్=శ్రేష్ఠుఁడైన, త్రిశంకు సమాఖ్యుని=త్రిశంకువను పేరుగలవానిని, జనకుని, తండ్రియైన త్రిశంకుని ననుట.)

నల. జనవర! హృతారి! సంబుద్ధులు-అసంఖ్య...ఖ్యాతిక-అసంఖ్య=లెక్కలేని, సవన=యాగములవల్లనైన, విఖ్యాతిక=ఖ్యాతిగలవానిని, హరి...సతిక-హరిముఖ=ఇంద్రాదులకు, శ్లాఘనీయ = స్తోత్రార్హుఁడైన, సత్రిక= అధ్వర్యియైనవానిని, ('సత్రమాచ్ఛాదనేయజ్ఞే' అ.) శంకుసమాఖ్యుని, శం=సుఖమునకు, కు=భూమియైన, (సుఖాధారమైన యనుట.) సమాఖ్యుని=కీర్తిగలవానిని, ('శమవ్యయంచ సౌఖ్యార్థే' నానా.) జనకుని, వీరసేనుని (తండ్రియైన వీరసేను ననుట.) 'హరి...సమాఖ్యుని' అనుచో మఱియొక యర్థము. హరి...నీయమైన, సత్=లెస్సైన, త్రిశంకు=అగ్నిత్రయమువల్లనైన, ('శంకుస్సంకీర్ణవివరే పలాశేఽగ్నౌచకీలకే' ధనంజయనిఘంటువు) సమాఖ్యుని, (పెక్కుజన్నములాచరించి యాహవనీయాది యగ్నిత్రయమును లెస్సగ వడుపువాఁడనుట.)

ఉ. ఇప్పుడు విశ్వభారమును నే లని నేల' నిజాప్తకోటితో
నొప్పున నేసె దన్యునకు నూరక నూఱక త్రావువానికే
యొప్పెడుచాలు నీగొడవ కోపము కోపము సైఁచి చూడుమా
తప్పు విభుత్వహానికిఁ గతంబె మతంబె మహీజనాళికిన్. 14

టీక. రెంటను సమానము.

ఏలని, ఏల+అని, నేల=భూమిని, అన్యునకుక్, ఊరక, నూఱిక, ప్రాపు వానికి, ఈగొడవకు = ఈయాపదకు, ఓపను = ఓర్వను, కోపను. పైచి, మతంబె= చిమ్మతమా!

సీ. అనఘమానస నీపదాంబుజంబుల ప్రాలు
రాజహంసల కొండుప్రాపుగలదె?
ధీరకుంజర! నీకరారోహణంబున
వెలయుకుంభిని కొండు వెరవు గలదె?
నరసచంద్ర! భవత్ప్రసన్నకళావాప్తి
దగుబుధాళికి నొండుదండ గలదె?
సుగుణసాగర! భవత్సుహితజీవన లైన
వాహినులకు నొండువలను గలదె?
గీ. కని కరం బొప్పదుర్దశల్ గనికరంబు
నెరప విది యేల? మహి యేల కరిగితేని
యధిప! నీయాన నీయాన మనుసరింతు
మతులపతిహితగతు లాత్మమతుల నునిచి. 15

టీక. రెంటను సమానము.

అనఘమానస = పాపరహితమైన మనస్సుగలవాఁడా! నీపదాంబుజంబుల= నీపాదకమలములయందు, ప్రాలురాజహంసలకు=ప్రాచీనయట్టిరాజశ్రేష్ఠులకు, ప్రాపు = ఆశ్రయము. (అనఘమానస=శ్రేష్ఠమైనమానససరోవరమా! నీపదాంబుజంబులక్-నీయొక్క, పదాంబుజంబులక్=స్థానమైన యుదకములయందలి కమలములయందు, ప్రాలు రాజహంసలకు=ప్రాలెడు రాయంచల కనుట.)

ధీరకుంజర! ధైర్యమున గజమునుబోలినవాఁడా! నీకరారోహణంబునక్ = నీ భుజారోహణముచేత, వెలయుకుంభినికి=ఒప్పెడుభూమికి, వెరవు=ఉపాయము, (ధీర కుంజర! ధీరమైనకుంజరమా! నీయొక్క, తుండము నాశ్రయించుటచేత, వెలయు కుంభినికి=ఒప్పెడు నాఁడేనుంగున కనుట.)

నరసచంద్ర! = నరశ్రేష్ఠుఁడా! భవత్ప్రసన్నకళావాప్తిక్, భవత్ = నీ యొక్క, ప్రసన్నమైనకళయొక్క, అవాప్తిచేత, తగుబుధాళికిక్=తగిన విద్వత్సమూహమునకు, దండ=ప్రాపు. (నరశ్రేష్ఠుఁడవైన చంద్రుఁడా! భవత్ప్ర...ప్తిక్=నీయొక్క ప్రసన్నములైన, కళలయొక్క, ప్రాప్తిచేత, తగుబుధాళికిక్=ఒప్పెడు దేవతాసమూహమున కనుట.)

సుగుణసాగర=సద్గుణసముద్రుఁడా! భవత్సహితజీవనలు - భవత్ = నీయందు, సంహితములైన, జీవనలు=జీవనములుగలవి, వివ వాహినులకు=సేనలకు, వలను=దిక్కు, (సుగుణసాగర! సుగుణవంతుఁడవైన సముద్రుఁడా! భవత్సహితజీవనులు - భవత్ = నీయందు, సుహితములైన, జీవనలు=ఉదకములుగలవి ఐన వాహినులకు=నదులకనుట.) ఆప్తదుర్దశల్ =ఆప్తులయొక్కదుర్దశలను కని=చూచి,కరంబు=మిక్కిలి,కనికరంబుక్ = దయను, నెరపవు=నింపపు, నీయానముక్ =నీవుపోవుటను, అనుసరింతుమా (నిన్ను వెంబడించివత్తు మనుట.), అతుల పతిహితగతులు -అతుల=సమానరహితములైన, పతిహిత= భర్తృహితములైన, గతులు=రీతులు.

గీ. సకలనుత నూతనాక్షమాలికలో గుప్త
మనుజపాళులో దేవసంప్రార్థనములఁ
బూనునెత్తమ్ములో రాజ్యభూరిభరము
లీల నదాపాశవృత్తుల కేల సెవుమ. 16

టీక. హరి. సకలనుత! (సంబుద్ధి.) నూతనాక్షమాలికలో - నూతనములైన, అక్ష మాలికలో=జపమాలికలో, గుప్త...ళులో-గుప్త = గూఢములైన ('గూఢరక్షితయో ర్గుప్త'నానా.), మను=మంత్రములయొక్క, జపాళులో=జపపంక్తులలో, దేవసంప్రార్థన ములక్ =దేవతారాధనములయందు, పూనునెత్తమ్ములో = పూనినకమలములో, రాజ్య భూరిభరములు, సదాపాశవృత్తులకు-సదా=నిరంతరము, అప=పోయిన,ఆశ=తృష్ణగల, వృత్తులకు=వర్తనము గలవారలకు (ఋషుల కనుట.)

నల. సకలనుత! నూతనాక్షమాలికలో-నూతనములైన, అక్ష=పాచికలయొక్క, మాలికలో,గుప్తమనుజ=రక్షింపఁబడినమనుజులుగలవాఁడా! సంబుద్ధిపాళులో=సారెల పోఁతలో, దేవ! సంప్రార్థనములక్ = కోరికలను, పూనునెత్తమ్ములో = పందెములో, రాజ్యభూరిభరములు సదాపాశవృత్తులకు - సదా,పాశ=పాసికలయొక్క, వృత్తులకు= వర్తనముగలవారికి. (జూదగాండ్ర కనుట.) ('దేవకాః పాశకాశ్చతే' అమ.)

చ. అన జిననాథుఁ డిట్లను మదాప్తులు మీరు మదిక్ మదీయశా
సనము బహూకరింపుఁ డతిసత్యనయాక్షపణైకవృత్తి నే
ననుపమరాజ్యసంపదల కాశ యొనర్తునె నాకు నిచ్చువ
చ్చినహితు లేని నీతని భజింపుఁ డనం జని రార్తి నందఱున్. 17

టీక. హరి. అతి...వృత్తిక్-అతిసత్యనయములయొక్క, అక్షపణ=చెడకుండుట చేత, ఏక=ముఖ్యమైన, వృత్తిగలవాఁడను, నేక్ = నేను.

నల. అతి...వృత్తిక్ - అతి=అత్యంతమైన, సత్యనయములగల, అక్షపణ=అక్ష వ్యవహారమందు (జూదపుఁబందెమనుట),ఏక = ముఖమైన, వృత్తిక్ =వర్తనగలవాఁడను.

క. చన నానయవిదుదారగు
రునిశాంతస్థితికిఁ దగ నరుగుఁ డని యనిపెఁ
మనమున వాత్సల్యము పొం
గ నబలగతి ననుగమించుగాదిలిప్రజలఁ. 18

టీక. హరి. అన...స్థితికిఁ-ఆ, నయవిత్ =నయజ్ఞులలోను, ఉదార = దాతల లోను, గురుని = అధికుఁడైన హరిశ్చంద్రునియొక్క, శాంతమైన, స్థితికిఁ, తగునట్లు, అబల=చంద్రమతి, అనుగమించుగాదిలిప్రజలఁ-అనుగమించు=వెంబడించెడు, గాదిలి ప్రజలను=కూరిమిబిడ్డలను, అనిపెన్.

నల. అనయవిదుదార, ఆ, నయవిదు=నీతివిచక్షణుఁడైన నలునియొక్క, దార= భార్యయైనదమయంతి, గురునిశాంతస్థితిని - గురు=తండ్రియైనభీమునియొక్క, నిశాంత= ఇంటియందలి, స్థితికి=ఉండుటకు, అబలగతిఁ-అబల = బలరహితమైన, గతిఁ=గమ నముచేత, అనుగమించు = వెంటవచ్చు, గాదిలిప్రజలఁ = అచ్చంగుగుబ్బిబిడ్డలను, (కూఁతురుకొడుకు ననుట.) అనుగుఁడు=పొండు, అని అనిపెను.

గీ. అప్పు డాయతిధూర్తహృతాత్మవిభవుఁ
డై నృపతి ప్రేయసీలోహితాంఘ్రికమల
సంచరణఖేదవిహ్వలస్వాంతుఁ డగుచుఁ
బ్రతిభయకఠోరకాంతారపదవి నరుగ. 19

టీక. హరి. ఆయతి...భవుఁడు-ఆ, యతి ధూర్త = వంచకుఁడైన ఋషిచేత, (విశ్వామిత్రునిచేత), ('ధూర్తస్తువంచకః' అ.) హృత=అపహరింపఁబడిన, విభవుఁడు= రాజ్యవైభవముగలవాఁడు, ఐ, నృపతి=హరిశ్చంద్రుఁడు, ప్రేయసీ...స్వాంతుఁడు-ప్రే యసీ=చంద్రమతియొక్కయు, లోహితునియొక్కయు, అంఘ్రికమల=అడుగుఁదమ్ములయొక్క, సంచరణ = నడచుటయందలి, ఖేదమునలన, విహ్వల = స్వాధీనముకొని, స్వాంతుఁడు=మనస్సుకలవాఁడు, అగుచు.

నల. ఆయతి...విభవుఁడు - ఆ, అతి = అత్యంతము, ధూర్త = బూదగాఁడైన పుష్కరునిచేత ('ధూర్తోఽక్షదేవికితవో' అ.)హృతమైన,ఆత్మవిభవుఁడు = నిజవైభవము గలవాఁడు, ఐ, నృపతి = నలుఁడు, ప్రేయసీ...స్వాంతుఁడు- ప్రేయసీ = దమయంతి యొక్క, లోహిత=ఎఱ్ఱనైన, అంఘ్రికమలములయొక్క సంచరణఖేదముచేత, విహ్వల మైన స్వాంతముగలవాఁడు, అగుచు.

సీ. ప్రచ్ఛాయవనవనస్పతులు నీలపు మెఱుం
గుల నింపు జగజంపుగొడుగు లయ్యె

నవలతాగలదతాంతములు పౌర
సీమంతినులు చల్లు సేస లయ్యె
తరురాజఖగకూజితము వేత్రధరసమూ
హోరుసాహోరుతివ్యూహ మయ్యె
వాతాభిహిత వేణుజాతారవము వంశ
గీతాదిశుభవాద్యరీతి యయ్యె
గీ. గంధవహాకందళీమందకంపమాన
మృదులదళకాంతకాంతారకదళికాండ
మండలము లగ్రవలమానమానసీయ
బహువిజయవైజయంతికాపంక్తు లయ్యె. 20

టీక. రెంటను సమానము.

ప్రచ్ఛాయవనవనస్పతులు = మిక్కిలి నీడగల వనమందలివృక్షములు, జగజంపుగొడుగులు = మనోహరమైన మొత్తెపుజాలరులతోఁగూడిన గొడుగులు, నవ...తములు - నవలతా = లేఁదీఁగెలవలన, గలత్ = రాలుచున్న, అతాంతలతాంతములు = వాఁడిపోవనిపూలు, పౌరసీమంతినులు=పట్టణస్త్రీలు, సేసలు=మంగళాక్షతలు, తరు...తము - తరురాజ=వృక్షశ్రేష్ఠములయందలి,ఖగ=పక్షులయొక్క, కూజితము, వేత్ర...వ్యూహము - వేత్రధరసమూహ = కట్టికలసమూహముయొక్క, ఊరు = అధికమైన, సాహోరుతి=సాహోధ్వనులయొక్క, వ్యూహము=సమూహము, వాతా...రవము - వాత=వాయువుయొక్క, అభిహత = తాఁకిడుచేత, వేణు = బొంగుపెదుళ్లయందు, జాత = పుట్టిన, ఆరవము = ధ్వని, వంశ...రీతి - వంశగీత = వేణుగానము, ఆది = మొదలుగాఁగల, శుభవాద్యరీతి = మంగళవాద్యరీతి, గంధవహా...మండలములు - గంధవహాకందళీ = మొలక వాయువుచేత, మందముగ, కంపమాన=కదలుచుండెడు, మృదులదళ=మొత్తనియాకులచేత, కాంత = మనోహరమైన, కాంతారకదళికాండ మండలములు = అడవియందలి యరఁటిచెట్ల సమూహములు, అగ్ర...పంక్తులు - అగ్ర=ఎదుట, వలమాన=చలించుచుండెడు, మాననీయ = పూజనీయములైన, బహువిజయవైజయంతికాపంక్తులు=అనేకములైన జయధ్వజములయొక్క సమూహములు.

క. సమయజ్ఞాలదశేనాయా
ధిమతాధికశోచ్యవృత్తికతనం దనగా
త్రముల నుదయించునై
వశ్యము సైఁచగఁజాలఁడయ్యె నవసిపుఁడచటన్. 21

టీక. హరి. సమయ...కతి-సమయ = (అఁకటి) సమయమందు, జ్వలత్ = ప్రజ్వలించుచున్న, అశనాయా = అఁకటిని, ('అశనాయా బుభుక్షా క్షుత్' అ.) క్షమత=ఓర్చుకొనుటచేత, అధికమైన, శోచ్యవృత్తికతినక్ = శోచనీయవర్తనముగలుగుటచేత, నందనగాత్రముల్క = అవయవములయందు, వైవశ్యము = వివశత.

నల. సమయ...కతినక్ - సమయజ్వలదశనాయు, అక్షమత = సహింపకుండుటచేత, అధికమైన, శోచ్యవృత్తియొక్క, కతినక్ = హేతువుచేత, తనగాత్రములక్ = తనయవయవములయందు, అవనిపుఁడు = రాజు.

ఉ. ఆతతి నాతుషారకిరణాన్వయమ్రోల విచిత్రసృష్టివి
ఖ్యాతిసమేతనూతనమహాద్విజసంతతి దా నభూత పూ
ర్వాతతభూరివిగ్రహసమగ్రతఁ జూపుచు నిల్చె దీప్తిసం
ఘాత మనంతరత్నరుచిగౌరవలంఘనజాంఘికంబుగన్. 22

టీక. హరి. ఆ...మ్రోలక్ - ఆ, అతుషారకిరణ = సూర్యునియొక్క (ఆర్ష ప్రశ్లేషము) అన్వయమా = వంశములగల హరిశ్చంద్రునియొక్క, మ్రోలక్ = ఎదుట, విచిత్ర...సంతతి - విచిత్రసృష్టియొక్క, విఖ్యాతితో, సమేత = కూడుకొనిన, నూతనమైన, గొప్పబ్రాహ్మణులనుగలవాఁడు, (విశ్వామిత్రుఁడనుట) దాన...సమగ్రతక్ - దానభూతి = దానలబ్ధమైన, ('లబ్ధం ప్రాప్తం విన్నం భావిత మానాదితం చ భూతం చ' అ.), పూర్వాతతి భూరి = పూర్వాధిక ద్రవ్యముయొక్క, వి = విశేషమైన, గ్రహ = స్వీకరణముయొక్క సమగ్రతను, (లేక, విగ్రహ = కలహాముయొక్క, సమగ్రతను) చూపుచు మున్ను యాగార్థముధారవోసిన ద్రవ్యమును దీసికొనఁగలవాఁడై యనుట. దీప్తిసంఘాతము = కాంతిపుంజము, అనంతి...బుగక్ - అనంతరత్న = సూర్యునియొక్క, రుచి = కాంతియొక్క, గౌరవముయొక్క, లంఘనమందు, జాంఘికంబుగక్ = వేగముగలదానినిగా, సూర్యకాంతిఁ దిరస్కరించునట్లుగా ననుట.

నల. ఆతుషార...మ్రోలక్ - ఆ, తుషారకిరణాన్వయ = చంద్రవంశపురాజయిన నలునియొక్క, మ్రోలక్ = ముందట, విచిత్ర...సంతతి - విచిత్ర...సమేతమయి, నూతనమైన, మహాద్విజసంతతి = పక్షిసంతానము, తాను, అభూతి...సమగ్రతక్ - అభూతిపూర్వ = వింతలైన, ఆతత = విస్తృతమైన, భూరి = అధికమైన, విగ్రహ = దేహములయొక్క ('విగ్రహస్సమూహే దేహే' నానా.) సమగ్రతక్, చూపుచు, దీప్తిసంఘాతము, అనంతరత్న = అమితములైన రత్నములయొక్క.

సీ. అటు నిల్వ నాశిఖి హంసాసమూంబక
హరిముఖాధికదీప్తి నడరువాని
నరసియేతద్ద్విజతరసాతిశయసేవ
నమున నిల్చుదు జీవనంబు లని వి

భుండు దండ మొనర్పఁ బూని మేకోక పా
టునకు లోఁబడఁ జేయ మునుకొని యవి
కలితకోపమునఁ దత్కౌశేయము గ్రహించి
యతిరభసమున మిన్నంది పలికె
గీ. మునుహరింపమి నీయంద యునిచినట్టి
యధికవిత్త మీపట్టున యజ్ఞపరమ
నీషఁ గొనవచ్చితిమి ధాత్రి నీకు ననుపఁ
జనునె మాసొమ్ము నరయ నక్షముల మేము. 23

టి. హరి. ఆశిఖి...దీప్తి-ఆ, శిఖి=అగ్ని, వాంస = సూర్యుఁడు, అసమాంబక = రుద్రుఁడు, హరి=యముఁడు, ముఖ = మొదలైనవారియొక్క, అధికదీప్తిచేత, అడరువానిక (మహోగ్రుఁడైనవానిననుట.) అరసి,ఏత...నమున-ఏతద్ద్విజతర=ఈబ్రాహ్మణశ్రేష్ఠునియొక్క, సాతిశయ=అతిశయసహితమైన, సేవనమున=సేవచేత, విభుండు=హరిశ్చంద్రుఁడు,దండమొనర్పక=నమస్కరింపగా,మేకోకపాటునకుక=అవస్థకు, లోఁబడఁజేయక=లోఁజేయుటకొఱకు, మునుకొని, అవికలితకోపమునక=వికలముగాని కోపముతో, తత్కౌశేయము = ఆహరిశ్చంద్రునియొక్క వస్త్రమును, గ్రహించి=పట్టుకొని, యతి=విశ్వామిత్రుఁడు, ఈపట్టునక = ఈసమయమున, యజ్ఞపరమనీషక=యజ్ఞమందలి యుత్కృష్టబుద్ధిచేత, ఏము=మేము, అక్షములము = కన్ను లేనివారము, కాంతులమూకొ మనుట.

నల. ఆశిఖి...దీప్తి-ఆ, శిఖి=నెమళ్లు, హంసములు, అసమాంబకహరి=చిలుకలు, ముఖ=మొదలుగాఁగలవానియొక్క, అధికదీప్తిక=అధికమైన కాంతివంటికాంతిచేత, అడరువానిక=ఒప్పెడునాపక్షులను, అరసి=మాచి, ఏత...వనమున-ఏతద్ద్విజతరస=ఈపక్షులమాంసముయొక్క ('పిశితం తరసంమాంసమ్' ఆ.) అతిశయ సేవనమున=అత్యంతభక్షణముచేత, దండమొనర్పక=చంపుటకనుట పూని, మేకోకపాటునకుక-మే=శరీరమునందలి, కోక=వస్త్రముయొక్క, పాటునకుక=వేయుటకు, లోఁబడఁజేయక, అవి=ఆపక్షులు, తత్కౌశేయముక = ఆవస్త్రమును, గ్రహించి=పట్టుకొని, మిన్నంది, పైకెగసి యనుట. అధికవిత్తము=అధిక్రద్రవ్యమైనది. (మిక్కిలి వెలగలది యనుట) ఈపట్టు=ఈపట్టుపుట్టము, నయజ్ఞ=నీతిమంతుఁడవైన యోనలుఁడా!, పరమనీషక=శత్రుబుద్ధిచేత, అక్షనూలము=పాసికలము, ఏము, (మేము పాచికల మనుట.)

చ. అన విని తీచ్చపాటు సకలాంగములం 1గడలేనిదైన్య మా
ననమున మన్యువేగము మనంబునఁ గ్రమ్మఁగ నమ్మహీశుఁ డి
ట్లను నఖిలార్థయుక్త నఖిలావనియుక్ గయికొంటి రింక సా
ధనమును గాన మానఁ దగదా పగదాయతనంబు లింతటన్. 24

---

1 బ్రతి. 2 సం.

టీక. రెంటను సమానము.

గీ. అనిన నాయమితన్యాయ్యఘనమృదూక్తి
వినకయవిరాగశీలత్వమునఁ బయిపయి
నెగయ నప్పుడు గని వానితెగువకు జగ
తీతలాధీశుఁ డత్యంతభీతుఁ డగుచు. 25

టీ. హరి. అయమి=అవిశ్వామిత్రుఁడు, తన్యా...క్తిక-తత్ = అహరిశ్చం
ద్రునియొక్క, న్యాయమునుండిపోలఁగని, ఘనమైన మృదూక్తిని, అవిరాగశీలత్వ
మునక, అవిరాగ=విరక్తిరహితమైన, శీలత్వమునక=స్వభావముగలవాఁడగుటచేత,
జగతీతలాధీశుఁడు = హరిశ్చంద్రుఁడు.

నల. ఆ, అమిత...దూక్తిక-అమితమైన, న్యాయ్యఘనమృదూక్తిని, వినక,
అవి=ఆపత్తులు, రాగశీలత్వమునక=మోత్సర్గశీలములగుటచేత, వానితెగువకుక = ఆ
పత్తులయొక్క సాహసమునకు, జగతీతలాధీశుఁడు = నలుఁడు.

సీ. ప్రబలమానీశనిర్దయవృత్తిఁదొడరు నీ
యరంబు హరియింప నగునె నాకు
విశ్వాసన్నుతసత్యవిఖ్యాతినెలకప్పుఁ
దీర్చి పెంపొందు మదీయవంశ
వృద్ధులగతిఁగాంతు వెసననన్లకా
కనుచునావరనియమానుకూల
మానసాధ్వులమిన్న మహనీయభక్తిన
క్షత్రకులసితప్రకాశుఁబ్రాణ
గీ. సదృశునీక్షించి తత్కాలసముచితస్వ
కపటసంధానమొకకొంత గలుగఁజేసి
యోవిబుధవర్య నచ్ఛాత్రయొక్కయుచిత
కార్య మెఱిఁగింతు విను మని గరిమఁ బలికె. 26

టీక. హరి. ప్రబలమానీశ! సంబుద్ధి. నీయర్థంబుక=నీద్రవ్యమును,విశ్వాసన్నుత
విఖ్యాతిక=ప్రపంచమందు కొనియాడఁదగిన ప్రశస్తిచేత, మాటఁదప్పక నెలకు,
అప్పుదీర్చి=ఋణమును దొల్లించి, మదీయ...గతిక-మదీయవంశ=నావంశమునందలి, వృ
ద్ధులయొక్క, గతిక=ప్రాప్తిని, కొంతును, ఆవర...మిన్న-ఆ, వర=శ్రేష్ఠమైన, నియ
మమునకు, అనుకూలమైన, మానసాధ్వుల = మనోమార్గముగలవారలలో, మిన్న =
శ్రేష్ఠుఁడు, (ఋషిశ్రేష్ఠుఁడనుట.) కర్త. మహనీయభక్తిగలవాని, నక్షత్రకుని,తత్కాల

...నంధానము-తక్కా-అసముచిత మైన, స్వ=స్వకీయమైన, కపటసంధానము, ఓవిబుధ వర్య సచ్ఛాత్ర! ఇవి సంబోధనములు.

నల. ప్రబ...వృత్తిక-ప్రబలమైన, ఈశనిర్దయవృత్తిక-ఈశ = ఈశ్వరుని యొక్క, నిర్దయవృత్తిక=నిర్దాక్షిణ్యవృత్తిచేత, తొడరునీయర్థంబు-తొడరు = ప్రాప్తమైన, ఈయర్థంబు=ఈకార్యము, ఆపద యనుట. విశ్వ...ఖ్యాతిక-విశ్వసన్నుతమైన, సత్యమైన, విఖ్యాతిక=కీర్తిచే, నెలకప్పిక, చంద్రకళంకమును, తీర్చి=పోగొట్టి, పెంపొందు...గతిక-పెంపొందు=ఒప్పునట్టి, మదీయవంశవృద్ధులయొక్క, గతిక=నడవడిని, కొంతును.(మా పెద్దలవలెనే కీర్తిని సంపాదించెద వనుట)ఆవర...మిన్న-ఆ, వర=పెనిమిటియొక్క, నియమమునకు, అనుకూలమైన, మోన=చిత్తమునున్న తిగలది, సాధ్వులమిన్న = పతివ్రతారత్నమైన దమయంతి, కర్త. ఆక్షత్రకులసితప్రకాశక-ఆ, క్షత్రియకులమునకు, సితప్రకాశక = చంద్రుడును, ప్రాణసముడైన నలుని, తత్తా-ల...ధానము-తత్తా-లసముచిత=ఆవేళకుదగిన, స్వక=స్వకీయమైన, పట=వస్త్రమునొయొక్క, సంధానము, ఒకకొంతకలుగజేసి, (తాను గట్టుకొనినవస్త్రమును గొంత గట్టుకోనిచ్చి యనుట.) ఓవిబుధవర్యసచ్ఛాత్ర!=ఓదేవతాశిష్యుడా! ఇంద్రాగులకు విధేయుడనుట.

గీ. ఎడప కేతద్గతి భజించి యడవిఁ దిరుగు
టొప్పునే వగ మనయర్థ మొదవుదనుక
మద్గురుహితాభిదర్శనమహితయాత్ర
కుశలము వహింపు మత్యంతవిశదబుద్ధి. 27

టీ. హరి. ఏతద్గతిక-ఏతత్ = ఈహరిశ్చంద్రునియొక్క, గతిక, గమనమును, (భజించి పెంటఁదిరిగి యనుట.) ఏవగక = ఏవిధమునన్నైన, మద్గురు...యాత్రక-మత్ = నాయందలి, గురుహిత=అధికవిశ్వాసమును, అభిదర్శన=చూపుటయందు,మహిత మైన, యాత్రచేతను, కుశలమును వహింపుము.

నల. ఏతద్గతిక=ఈయవస్థను, అడవిక=అరణ్యమందు, వగక=దుఃఖముతో, తిరుగుట, ఒప్పునే=తగునా? మనయర్థము = మనకార్యము, ఆగుదనుకక=అనుపర్యంతము,మద్గు...యాత్రక-మద్గురు = నాతండ్రియైన భీమునియొక్క, హితమైన, అభిదర్శన=సందర్శనమందు, మహిత=శ్రేష్ఠమైన, యాత్రచేత, కుశలము, వహింపుము.

క. మనదేశంబున్ నెట్టిన
ధనము వరుసఁ దత్ప్రియాప్తదత్తము నస్మ
ద్ధనమె యవ్వఁగానఁ దదుపా
ర్జనకలనాసహానబుద్ధి సంధింపు మనఁ. 28

టీ. హరి. తదుపార్జనకలనాసహనబుద్ధిక-తత్ = ఆద్రవ్యముయొక్క, ఉపార్జనమునందలి, కలనయొక్క, ఆసహనబుద్ధిని.

నల. మనదేశంబునక = మనరాజ్యంబునందు, ఎత్తినధనమువరుసక = కలిగిన ద్రవ్యమువలెనే, తత్పి)...దత్తముక-తత్ =ఆ, ప్రియాప్తుఁడైనభీమునిచేత,దత్తము= ఒసంగఁబడినదియు, (మాతండ్రియైనభీముఁ డిచ్చిన ద్రవ్యమనుట) ఆస్పద్ధనమే=మన పదార్థమే, అవ్వక=అగును, కొనక=కొఁబట్టి, తదుపార్జన...బుద్ధిక-తత్ =ఆధనము యొక్క, ఉపార్జన కలనయొక్క, సహనబుద్ధిక=సహించెడుబుద్ధిని.

క. ఆయమ నుత్తమ దమహిత
ధీయుక్తిం బలుకు వసుమతీతలనాథుం
డాయర్థ మెల్ల నీయది
యే యగు నే నదిగణింతునే కల నైనన్. 29

టీ. హరి. ఆయమ...యుక్తిక-ఆ, యమ=యోగముచేత, నుత్త = పరిప్లుత మైన, ('నుత్తనున్నాస్తనిష్ప్యూత' అ.) మదముగల, మహితమైన, ధీ = బుద్ధియొక్క, యుక్తిక=కూడికగలవానినిఁగూర్చి, (విశ్వామిత్రునిఁగూర్చి యనుట).

నల. ఉత్తమురాలగు, ఆయమక = అదమయంతినిగూర్చి, దమ...యుక్తిక-దమహిత=దాంతిహితమైన, ధీయుక్తిచేత, వసుమతీతలనాథుండు=నలుఁడు, నీయదియే అగును.

సీ. చిలికినచో నెల్ల సిరి వెలయించునీ
యవనీశుదరహాస మమృతనిధియొ
మించినచో నెల్ల మించుఁ గామితవృష్టి
నీధన్యచూపు ధారాధరంబొ
ఆడినచో నెల్ల నర్థసంపద లెచ్చు
నీకళానిధివాక్కు నాకనిధియొ
ననిచినచో నెల్ల నినుచు సత్ఫలము లీ
నరనాథుకరము సంతానతరువొ
గీ. యనుచు మూర్ధాభిషిక్తులు వినుతిసేయ
ధరణి నేలిననేఁబోయి దైన్యవృత్తి
నొక్కయాప్తునిఁబ్రార్థింప నుచిత మగునె?
నగరె "దొరతిరిపం" బని నగరజనులు. 30

టీ. రెండిటను సమానము.

చిలికినచో నెల్లక = ప్రసరించినచో నంతటను, సిరి = సంపదను, నెలయించును = ప్రకాశింపఁజేయును. ఈయవనీశుదరహాసము = ఈరాజుయొక్క చిఱునగవు, అమృత నిధియొ = పాలకడలియో.

చిలికినచో (మథించినయొడల ననుట.) సిరిని = లక్ష్మిని, నెలయించు నని సముద్ర గుణము సూచితము. ఇట్లె తక్కిన మూఁడుపాదములయందును నెలుంగువది.

మ. అజితప్రక్రియ నెల్లకాలమున నన్యాధీనతం బొల్చుస
ద్ద్విజలేఖాశ్రయవన్మహావనులఁ గావింతుం బ్రచారంబు వి
శ్వజను లెచ్చ హితంబుఁ గాంతు ననితద్వశ్యాత్మజాయాసదా
ప్తిజడీభూతమనస్కుఁడై నిఖిలధాత్రీవల్లభుం డయ్యెడన్. 31

టీ. హరి. అనన్యాధీనతన్ = అన్యులకులోఁబడకుండుటచేత, పొల్చు...వనులన్-పొల్చు = ఒప్పుచుండెడు, సద్ద్విజ = శ్రేష్ఠులైన బ్రాహ్మణులయొక్కయు, లేఖ = దేవతలయొక్కయు, ఆశ్రయవత్ = ఆశ్రయముగల, మహాన్ + అవనులన్ = భూములయందు, తద్వ...మనస్కుఁడు-తత్, ఆ, వశ్యాత్మజ = మునికుమారునికి, (నక్షత్రకుని కనుట.) ('తపస్వితాపసోదాంతోబుషిస్సశ్యనచావళీ'.) ప్రయోగము.—('దైవఘటనావళంబున నోవళీంద్ర' పాండురంగమహాత్మ్యము.) ఆయాసద = శ్రమనొసంగునట్లు, ఆప్తిచేత, జడీభూతమనస్కుఁడు = మందీభూతమైన మానసము గలవాఁడు, ఐ, నిఖిలధాత్రీవల్లభుండు = హరిశ్చంద్రుఁడు.

నల. పొల్పుసద్ద్విజ...వనులన్-పొల్పుచుండెడు, సత్ = లెస్సైన, ద్విజలేఖ = పక్షిపంక్తియొక్క, ఆశ్రయవత్ = ఆశ్రయముగల, మహావనులన్ = కొండవులయందు, తద్వ...మనస్కుఁడు-తత్ = ఆ, వశ్య = స్వాధీనురాలైన, ఆత్మజాయా = స్వభార్యయొక్క, సదాప్తి = నిరంతరప్రాప్తిచేత, జడీభూతమనస్కుఁడు, ఐ, నిఖి...భుండు = నలుఁడు.

క. క్షితిరాజ్యా మెల్లఁ బుష్కర
గతకమలము గాఁగఁ జనియె ఘనతరధృతి నై
యతికపటాగమకలికో
పతాపజననానుగతినిబంధన మెసఁగన్. 32

టీ. హరి. పుష్కరగతకమలముగాఁగన్ - పుష్కర = ఏనుఁగుతొండపుఁగొనయందు, ('పుష్కరం కరితుండాగ్రం' అ.) గత = తగుమైన, కమలము గాఁగన్ = పద్మముకాఁగా, యతి...బంధనము-యతి = విశ్వామిత్రునియొక్క, కపటమనియెడు, ఆగమ = వృక్షమునకు, కలికా = మొగ్గయైన ('కోరకజాలకకలికాశాట్టలమకుళానితుల్యాని' హాలాయుధము.) ఉపతాప = సంతాపముగల, జనులయొక్క, నానుగతి = వెంటరాకుండుటయొక్క, నిబంధనము. (విశ్వామిత్రునికపటజనితవ్యధచేత జనులు వెంటరాక నిల్వఁగా నని భావము.)

నల. క్షితిరాజ్యము, ఎల్లన్ = అంతయును, పుష్కరగతికమలమూ-పుష్కరుని చేత, గత = పొందఁబడిన, కమలము = లక్ష్మికలదికొఁగా, (రాజ్యలక్ష్మి పుష్కరునిచేఁ బడఁగా ననుట.) అతి...బంధనము-అతి=అత్యంతమైన, కపటాగమ=కపటపు రాకడ గల, కలిపురుషునియొక్క, కోపతాపమునొక్క, జనన=పుట్టువుగల, (కోపతాప హేతువైన యనుట.) అనుగతి = అనుగమించుటయొక్క, నిబంధనము, కోపతాప ములఁ బుట్టించుచుఁ గలిపురుషుఁడు తనపెంటఁబడఁగా ననుట.

వ. అప్పుడప్పుడమిజేఁదు పేరడవికడల నడచునెడల నెడనెడ సదానగ జ్యోజ్జ్వలగండపాళికాసమారోపితనఖముఖవిలాసంబునం బరిజ్వలత పావకికలాపారుణవిలోచనవికాసంబువం బొరసి నిజాభ్యంచితపం చాననత్వంబుపొసంగ నెసంగునవియును, ప్రతిదివసదారితానేకదావ వద్విరదరుధిరోత్తేపపాండిత్యంబున నకాండసంధాసహస్రంబులు సం పాదించుచు నేకదానవద్విరదశిక్షణంబునకు సంధ్యాప్రతీక్షణంబు వాటించుకుహానాహారిం గహాకహానినాదంబులం బ్రహాపించునవి యును నచలేంద్రకుక్షివినిర్గతంబు లై తదుత్సంగతలవిహరణంబులం బెచ్చువెరిఁగి తదీయకటకజంతుసంతానంబుల శాసించుచుఁబటుకరటి భ్రమపాటితపయోధరపయోధారలం బట్టాభిషేకంబుఁ గావించు నవియునై రాజిల్లు మృగరాజాధిరాజంబులవలనను గాఢతరగర్జితఘు నాఘునత్వంబుఁదాల్చిన తమయెదుటంజటులగర్జిత ఘునాఘునంబులం బచరించు టెట్లని యత్యంతిదంతఘట్టనాటోపక్రోపానుషంగంబున శృం గభంగంబు లాచరించుటయుఁ బ్రచండకరపీడనంబులం గండమండ లంబులం జదిపియుఁ బరుషతరచరణసంతాడనంబువ దంతంబుల రా ల్చియుఁ దక్షిణప్రతి [1]ధ్వానదశంబుల గిరిశృంగంబుల నాక్రోశింపం జేయునవియును ననంతకుంభినీసంభరణవిజృంభణంబులు కావున నొక్క కుంభిని భరియింపఁబోయి దెస లెనసిన దివ్యదంతావళంబుల నవహేడనంబు లొనర్చు మెండునఁదొండంబులెత్తి వమధువులుఁజిమ్ము నవియును నధికతరమధుపకోటిసంస్పర్శనాక్షమత్వంబునం గొలం కులకెలంకులకుం డిగ్గి విమలతాస్పదంబులగు తదంబువులం బ్రతి చ్ఛాయ వీక్షించి పరద్విరదంబు[2]ల నిరదంబు లనురదంబులఁ గ్రుమ్మి కలయించి సమయించుచుఁ దదాధారతాపరాధనివాసకాసారోద

---

1 ధ్వానాదేశంబుల. 2 లని దరంబు లగుదరంబులఁ.

రాంత్రనాళంబులు పెకలించుకరణిఁ గమలినీమృణాలంబులు దిగిచి
కరేణుశుద్ధాంతంబులకు నిచ్చి మచ్చికలు సూపునవియు నై చెలు
వారు వారణంబులవలనను నతిధీరవీరపుంగవాస్ఫోటనకరవాలచాల
నోల్లాసనంబులం గఱకుమీసంబులు దీటుచుఁ దఱచువన్నియలు నెఱ
పుచుం దమచిఱుతదనంబు చిత్రంబుగా మెలంగునవియును ననవరత
శంబరాంతకవ్యాపారపారీణంబులు గావునఁ బైనంటియాడిన త త్త
న్మృగనాభిరక్తంబుల చాటీక లనం దుఱింగలించునంగశ్యామిక
లసంఖ్యాతగోఘృతపాతిక రేఖాంకంబులం దలఁపింప నింపు మెఱయు
నవియును నాకంతనాళకీలాలకలితంబులును నవ్యపాయనిద్రాముద్రి
తముఖంబులు నగుచు నాత్మీయపుండరీకత్వంబు సార్థంబుగా వహిం
చునవియును నై రహీయించు బహుపిఠశార్దూలంబుల వలనను
నంతికగతజంతుచేష్టాసమధికక్రోధసంజ్వలనంబునఁ గరంగి వెడలునెడ
లేనిక్రొవ్వులభంగి నంగీకరింపుచుఁ బొంగు 1చొంగ లభంగురదం
ష్ట్రావిటంకసంకలితాస్యకుహారంబులం దొఱంగ నతికర్కశదశనదం
దహ్యమాన విధుశకలసుధాకిరణ దంతురితవదనవిధుంతు దాడంబరం
బుల విడంబించునవియును నిర్వర్తితకందమూలవృత్తులై నిర్గళ
నిజవర్గసహాసంచరణంబు లుజ్జగించి నిశ్చలతిరులకడలం బీటవెట్టి
నిరంతరప్రాజ్యయోగంబున నితాంతవిరక్తభావంబు భజియించుచు
నిఖిలాగమమర్మభేత్తలై నిరతిశయపాపర్థికరపాశబంధంబులు తృణీక
రించునవియును గఠినతరఖనిత్రసదృశపోత్రంబుల ధాత్రీసమాకర్ష
ణంబు సమకూర్చుచుఁ డత్పిదశంబులం బర్యస్తముస్తాస్తం బనిర్విశే
షంబుగా నతిస్థూలసాలమూలంబుల నతివిపులోపలంబుల నగలించు
తఱిం బొడము బెడంగు కోఱల మిడుంగురులపేర నప్రతిమప్రతాప
బీజంబులు వెదవెట్టునవియును నై పరిక్రీడించువనక్రోడంబులవలనను
బహుళప్రవర్ధితబుభుక్షసేనాగణసంగ్రహణబలంబున నతిప్రబలంబు
లై బుభుక్షేశ్వరు నొడిసిపటి గెలుపుపండెంబు లాడునిరులమన్నీల
లీలం బొండురస్వేయముఖాకర్షణజాగ్రత్కరాగ్రంబు లై ఘుమఘు
మనినాదవినోదంబులు సలుపునవియును నికుంజపుంజాభ్యంతరలీననిజ
స్త్రీసమాసాదసాంద్రవనక్రీడాయమానమానసంబులు గావుననతి

1 బొంగులనభంగురదం.

వేలనీలనిచోళనిచుళితావయవంబు లగుభాతినాభీలహాలాహాల జ్వ్యా
ళకాళిమకరాళంబు లై కెరలుసవియును శతానందనందనాన్వయ
సముద్భవంబు లయ్యునుఁ దాము భుజంగీధామంబు లధిగమిం
చుచుఁ దదధరమధురసోన్మాదంబునఁ జొక్కుచు మన్మథపరాయణ
త్వంబు నొందినకతంబునం దలవంపులు పూనునవియు నై యుల్ల
సిల్లు నచ్ఛభల్లంబులవలనను సకలప్రాణినిర్వాపణధురీణత్వంబునకు
మెచ్చి నిర్భరుండై తమసాహిణియగు సమవర్తి దంష్ట్రాకోటిల్యంబు
శృంగంబులయందును నుద్దండదండచండిమంబు చరణంబులయందును
బ్రతిష్ఠింప నతినిష్ఠురంబు లై యమునవియును కాలకంఠకంఠ
కాకోలకబళనకరకాంతికఠినకాయంబులఁ గాళికానిరసనంబుఁ గల్పిం
చుచుం గాసరాసురదుష్కృతికాలుష్యంబు గడుగునవియును శరధి
మగ్నశైలశాతంబునకు నోపక శాతత్వవిఖ్యాతిం బూనిన శతకోటి
సిగ్గువడ శైవలినీశ్వరశరణాగతశిలోచ్చయంబుల శంబరంబులతోడన
శతధాశకలితంబులు గావింతమ యని కార్యాలోచనకుం జేరినకరణి
శశ్వన్నీలితకోణంబు లైన శేరవిషాణంబులుపూని యొనరునవియును
నై వెలయు లులాయంబులవలనను నశ్రాంతసరభసశేరభసంఘుంబుల
వలనను నాయతావయవగవయవర్గంబులవలనను నాఖండలభిదురో
ద్దండతుండగండభేరుండంబులవలనను నఖండితశౌండీర్యగండకంబుల
వలనను నారణ్యచరహృదయశల్యశల్యంబులవలనను జిత్తంబున ని
యత్త లేనియుత్తలంబునం దత్తఱించు మత్తకాశిని నుదాత్తనిజ
భుజావలంబనప్రధానంబునం దెర్చుచుండె నయ్యవసరంబున. 32

టీ. రెంటను సమానము.

సదాన...విలాసంబునక్-సదాన = మదోదకముతోఁగూడుకొనిన (మదించిన) గజములయొక్క, ఊర్జ్వలములైన, గండపాళికా=గండస్థలములయందు, సమారోపిత= ఉంపఁబడిన, నఖముఖములయొక్క, విలాసంబునక్=విలాసమునిమిత్తము, సదా...విలా సంబునక్-సదా=నిరంతరమును, నగజా=పార్వతియొక్క, ఊర్జ్వలములైన, గండ పాళికా=కపోలదేశములయందు, సమారోపితములైన, నఖముఖ = కొనగోళ్లయొక్క, విలాసముచేతను.

పరిజ్వలిత...వికోసంబునక్-పరిజ్వలిత=మండుచుండెడు, పావకకలాప=అగ్ని పుంజమునందు, అరుణ=ఎఱ్ఱనైన, విలోచన=నేత్రములయొక్క, వికోసంబునక్=వికోస

మనియెడు, పరి...వికాసంబునక్-పరిజ్వలితములైన, పావకి కలాపాయణవిలోచన=అగ్నిచంద్రసూర్య నేత్రములయొక్క, వికాసముచేతను, నిజా...నత్వంబు-నిజ=స్వకీయమైన, అభ్యంచిత=మిక్కిలియొప్పుచుండెడు, పంచాననత్వంబు=సింహత్వమునెడు,నిజాభ్యంచితమైన, పంచాననత్వంబు=శివత్వము, పాసంగక్, ఎసంగునదియును = తనరునదియున.

ప్రతిదివస...పాండిత్యంబునక్-ప్రతిదివసమున, దారిత=చీల్చబడిన, అనేకములైన, దానవత్=మదవంతములైన, ద్విరద=ఏనుగులయొక్క,రుధిర=నెత్తుటియొక్క, ఉత్తప్తోప = ఎగజల్లుటయందలి, పాండిత్యముచేత, ఆకొండ...స్రంబులు-ఆకొండ సంధ్యా=అకాలసంధ్యలయొక్క, సవాస్రంబులు, సంపాదించుచు=చేకూర్చుచు,ఏక... ణంబునకు-ఏక=ఒకటియై, దానవత్=మదవంతమైన, ద్విరద=ఏనుగనెడు,ఏక=ఒక్క గైన, దానవద్విరద = రాక్షసశ్రేష్ఠునియొక్క, శితిణంబునకు, సంధ్యాప్రతీక్షణంబు వాటించు కుహనానాహరిక్=సంజనెదురుచూచు కపటనారాయణుని, (నరసింహామూర్తి ననుట) కవాకవానినాదంబులక్=కవాకవాయను ధ్వనులతో, ప్రవాసించునదియును.

అచలేంద్ర...తంబులు-అచలేంద్రకుక్షి = పర్వతగుహయనెడు, అచలేంద్రకుక్షి=రాజగర్భమునుండి, వినిర్గతంబులు = బయలువెడలినవి, ఐ, తదు...బులక్-తదుత్సంగతల = ఆపర్వతోత్సంగప్రదేశమనెడు, తదుత్సంగతల - తత్=ఆరాజాయొక్క, ఉత్సంగతల=తొడయందలి, విహారణంబులక్=విహారములచేత, పెచ్చుపెరిగి=అతిశయించి, తదీయ...నంబులక్-తదీయ=ఆపర్వతసంబంధమైన, కటక = నితంబప్రదేశమందలి, ('కటకో2స్త్రీనితంబో2ద్రేః' అ.) జంతుసంతానంబులనియెడు, తదీ... బులక్-తదీయ=ఆరాజాయొక్క, కటక = పట్టణమునందలి, జంతుసంతానంబులక్ = ప్రజలను, శాసించుచు = శిక్షించుచు, పటు...ధారలక్-పటు = సమర్థములైన, కరటి=యేనుగులనియెడు, భ్రమచేత, పాటిత=విదారింపబడిన, పయోధర = మేఘములయొక్క, పయోధారలచేత, మృగరాజాధిరాజంబులపలనను = సింహాశ్రేష్ఠముల వలనను,

గాఢతర...త్వంబుక్-గాఢతరమైన, గర్జితములగల, ఘనాఘనత్వంబుక్=మేఘభములగుటను, ('శక్రఘాతుకమత్తేభవర్షకొబ్దాఘనాఘనాః' అ.) చటుల...నంబులక్ - చటులములైన, గర్జితములుగల, ఘనాఘనంబులక్ = మేఘము లనెడు ఏనుగులను, అత్యంత...షంగంబునక్ - అత్యంత, దంతఘట్టన=దంతఘట్టనమనెడు, పలుగొఱుకుటయొక్క, ఆటోపములగల, కోపానుషంగంబునక్ = కోపముతోగూడుకొనుటచేత, శృంగభంగంబులు, శృంగ = శిఖరము లనెడుశిరస్సులయొక్క, ('శృంగంప్రభుత్వేశిఖరే.....శృంగస్యాన్యత్కూర్చశీర్షకే.....'విశ్వః,) భంగంబులు=విఱుచుటలు, ఆచరించుటయు, ప్రచండ...నంబులక్-ప్రచండకరపీడనములచేత (కర=పన్ను, లొండము), గండమండలంబులక్=గండశిలలనెడు కపోల

ప్రదేశములను, చదిపియు, దంతంబులక్=పొదరిండ్లనెడుపండ్లను, (దంతోనికుంజే దశనే దంతాస్సానునికథ్యతే' విశ్వః.) అనంత...ఫణంబులు-అనంతములైన, కుంభినీ=పిడియేనుఁగుయొక్క, సంభగణంబునందు, విజృంభితంబులు, కావునక్, ఒక్కకుంభినిక్=ఒక్క పిడియేనుఁగును(ఒక్కభూమి ననుట). భరియింపఁబోయి, దెసలెనసిన=దెసపడిన...దివ్యదంతావళంబు లొక్కకుంభిని (భూమిని) భరియింపఁబోయి, దెసలు (దిక్కులు) చేసినవనుట. అధిక...త్వంబునక్-అధికతరమైన, మధుప=తుమ్మెద లనెడు మద్యపాయులయొక్క, కోటి=సంఘములయొక్క, సంస్పర్శన=స్పృశించుట యొక్క, అక్షీమత్వంబున.

అతిధీర...నంబులక్-అతిధీరములై, వీరత్వముగల, పుంగవ = వృషభముల యొక్క, ఆస్ఫోటనమును, కర=చేసెడు, వాలచాలనోల్లాసనములనెడు, అతిధీరులైన, వీరశ్రేష్ఠులయొక్క, ఆస్ఫోటనముగల, కరవాల=ఖడ్గములయొక్క, చాలనోల్లాసనంబులచేత, తఱుచువన్నియలనెడు, వన్నియలు = సొగసులు, తమచిఱుతనంబు-తమయొక్క, (చిఱుత పులులగుట.) చిఱుతదనమనెడు భాష్యము. (చిఱుతదనమునఁ బుట్టినగుణములు ప్రకటించుచుఁ జిత్రముగా విహరించునట్టి వనుట.) అనవరత... పారీణంబులు-అనవరత=ఎల్లపుడు, శంబర=మృగములకు, అంతక=నాశమైన, వ్యాపారము అనెడు,...శంబరాంతక వ్యాపారపారీణములు = మన్మథవ్యాపారములయొక్క పారీణములు, కావున, తత్తన్మృగనాభి...చాటికలు-తత్తన్మృగములయొక్క, నాభిరక్తంబులనెడు మృగనాభిరక్తంబులయొక్క, చాటికలు = రేఖలు, అన(క్), అంగశ్యామికలు = పొడలు, ఆకంఠ...తంబులు, ఆకంఠనాళ = కంఠనాళపర్యంతమైన, కీలాల = నెత్తురనెడునుదకముచేత, కలితంబులు, అవ్య...ముఖంబులక్-అవ్యపాయ నిద్ర=ఎడతెగనినిద్రయనెడు, అవి=నూర్యునియొక్క, అపాయ=విశ్లేషమువల్లనైన, నిద్ర=ముకుళనముచేత, ముద్రితములైన ముఖంబులుగలవి అగుచు, ఆత్మీయపుండరీకత్వంబు, ఆత్మీయమైన, పుండరీకత్వంబు=వ్యాప్తుత్వమనెడు సితాబ్జత్వము.

నిర్వర్తితకందమూలవృత్తులు-నిర్వర్తితమైన, కందమూలములయొక్క,వృత్తులు=వర్తనమనెడు జీవనముగలవి, ఐ, నిరర్గళ...చరణంబులు-...నిజవర్గమనెడు, నిజ=నిజమైన, వర్గ=బంధువర్గముతోడ...నిశ్చలతరులకడలక్-నిశ్చలమైన, తరుల = వృక్షములనెడు, నిశ్చలతరుల = మిక్కిలినిశ్చలులైనవారియొక్క, కడను, నిరంతర...గంబున(క్)-నిరంతరమును, ప్రకృష్టమైన, అజ్యముయొక్క, యోగముచేత, నితాంత... భావంబు(క్)-నితాంతమై, వి=పోయిన, రక్తభావముగలుగుట యనెడు విరక్తభావమును, నిఖిలాగ...భేత్తలు-నిఖిల=సమస్తమైన, అగమ = వృక్షములయొక్క, ('పలాశీద్రుద్రుమాగమాఃʼ అ.) మర్మమనెడు, నిఖలాగమ = సమస్తశాస్త్రములయొక్క, మర్మమును, భేత్తలు=భేదించునవి,ఐ-నిరతిశయ...బంధంబులు, పాపర్థికరులయొక్క,

పాశబంధములనెడు, పాపర్ధికర=పాపవృద్ధికరములైన, పాశబంధంబులు (భవపాశ బంధంబులనుట)-కఠిన...పోత్రంబులక్ - కఠినతరములైన, ఖనిత్ర సదృశ=గుద్దలితో సమానమైన, పోత్రంబులక్=ముఖాగ్రములనెడు, హలాగ్రంబులచేత, ('ముఖాగ్రే క్రోడహలయోశ్ పోత్రం' అ.) ధాత్రీసమాకర్షణంబు=భూమియొక్క. దున్నుటను.

బహుళ...బలంబులక్, బహుళపక్షమందు, ప్రవర్ధితమైన, ఋక్ష సేనాగణ= నక్షత్ర సేనాసమూహ మనెడు బహుళప్రవర్ధితమైన భల్లూక సేనాగణముయొక్క, సంగ్రహణబలముచేత నే, ఋక్షేశ్వరుక్ = చంద్రుడనెడు భల్లుకేశ్వరుని, ('నక్ష త్రమృక్షంభల్లూకే' నానా.) శతా...ద్భవంబులు - శతానందనందన=బ్రహ్మపుత్త్రుని యొక్క (జాంబవంతునియొక్క). అన్వయమందు, సముద్భవంబులు అయ్యెను, భుజంగీధామంబులు=పుట్ట లనెడు విటీగృహంబులను-తదధర...దంబున-తత్ =ఆపుట్ట అయొక్క, అధర=అధోభాగములయందలి, మధురస=తేనెయనెడు, తత్ =ఆభుజంగీ జనముయొక్క, అధరమధురసమునైన,ఉన్మాదంబునక్, మన్మథపరాయణత్వంబుక్-మన్మథ=వెలగపండ్లయందలి, ('దధిత్థగ్రాహీ మన్మథాశ' అ.) పరాయణత్వంబు=ఆసక్తి యనెడు, మన్మథపరాయణత్వంబు = మదనపరాయణత్వమును.

కాళికానిగసవంబుక్-కాళికా = మేఘజాల మనెడు 'కాళికాదేవియొక్క, ('మేఘ జాలేఽపికాళికా' అ.) కాసరా...కాలుష్యంబుక్-కాసరాసుర=మహిషా సురునివలన గలిగిన, దుష్కృతికాలుష్యమును.

సీ. కట్టెండతాకునఁ గమలదే యీవేళ
నెఱులు ఘనంబులై నెఱయకున్నఁ
గడలేనిదప్పిఁ గీడ్పడదె యీయతివ యా
స్యము సుధామూర్తియై యడరకున్న
సురగాలితిరువుల సురుఁగడే యీతన్వి
యచలంబులై చన్నులమరకున్నఁ
[1]గార్గిసెగలకుఁ గందదే యీబాల
మేలిమిగ్రొ మేను మించకున్న
గీ. ననుచు వనచక్రచంక్రమాయాసమును న
దాసముజ్జ్వలసహజసౌందర్య[2]రసవి
కాసమును వన్యజీవతల్ గాంచి పొగడ
నధిపు కైదండ నరిగె వేదండగమన. 34

---

1 గరఁగియు సెగలకు. 2 సద్వి, కాసము నరణ్యజీవతల్.

టీ. రెండిటిని సమానము.

ఇందు 'మేలిమి' యనఁ గడాని (అపరంజి.)

ఉ. కమ్మనిపువ్వుఁ[1]దేనియలఁ గాఁక లడంచుఁ బ్రవాళతాళవృం
తమ్ముల నేదఁ దేర్చు విరితావులఁ జల్వలు గ్రుమ్మరించుఁ బూ
దుమ్ములఁ బూజ నల్పు వ్రతతుల్ వరమంజులతాధిరాజ్యమో
గమ్మునఁ బొల్చు నాసుగుణకల్పకవల్లి వనిం జరింపఁగన్. 35

టీ. రెండిటిని సమానము. వ్రతతుల్ = తీఁగెలు ("వల్లీతు వ్రతతిర్లతా" అ.) వర...యోగమునన్, వర=శ్రేష్ఠమైన, మంజులతా=మంజులత్వమునెడు, అధిరాజ్యము యొక్క, యోగమ్మునన్=కూడిక చేత.

సీ. బాలిక బడలి కెంగేల నూఁదిన మావి
తావి పూరెమ్మ కైదండ యొసఁగుఁ
బల్లవాధరి త్రొక్కువడి యంఘ్రి సోఁకింపఁ
గంకేళి యలరుచెంగావిఁ బొదువు
శుకవాణి యలసి యుస్సు రన వావిలి యొండ
చాటుఁ గాఁగఁ బరాగశాటి యెత్తుఁ
దెఱవ బెగ్గిలి చూడఁ దిలకంబు భృంగరుం
కారోక్తి నీడకుఁ జేరఁ బిలుచు
గీ. నతివ యత్యంత వివశ యై యలమఁ గ్రోవి
తేటతేనియ తెలినీటఁ దెలివి దెచ్చు
నకట! యప్పటి చెలిఁ జూడ నతికఠోర
తరులకైన రసోద్భేదకరము గాదె. 36

టీక. రెండింటను సమానము.

ఇందు వృక్షములు బడలికదేర దీనమున కుపచారంబులుచేసిన వనుటచే దోహద కృత్యములు స్ఫురించుచున్నవి. అతికఠోరతరులకైన=మిగుల గఠినులకైనను, కఠోరము గు వృక్షములకైనను.

శా. కట్టెండకఁ వదనంబు వాడ నడుగు ల్గందక గురుల్ వీడఁ జి
ట్టట్టల్ రాయఁగఁ బేదకౌ నులియఁ గన్నీ రుబ్బ ఘుర్ఘాంబువుల్

---

1 దేనియలఁ నొఁక...వృంతమ్ములు...తావులు చల్వ...లుపూజ...

టీక. వర...యోగమ్మునన్, వరమైన, మంజులములైన, అతలయొక్క, అధిరాజ్య=అధిరాజత్వముయొక్క, యోగమ్మునన్.

మెట్టక నట్టడవిం జరించుసతి నాలోకించు భూజానికిక్
బుట్టక బట్టఁగరానిశోకము హృదంభోజంబునం దయ్యెడఁ. 37

టీక. రెంటను సమాసము.

చ. వెనుకొనివచ్చు బాలయతి విహ్వలతా వివశీకృతాకృతిఁ
గనుఁగొని రాజమౌళి నవగాఢవిషాదవిలోలదృష్టి ని
ట్లను రమణీయధైర్య తృష నాఁకటఁ జిక్కితివే సహింప నీ
వనగతిఖేదముం జనుము వావిరి నీకడ వారి నారయఁ. 38

టీక. హరి. వెను...యతి-వెనుకొనివచ్చెడు, బాలయతి=నక్షత్రకుఁడు, కర్త. విహ్వ...కృతిఁ-విహ్వలతా=తొట్రుపాటుచేత, వివశీకృతమైన, ఆకృతిఁ=ఆకారముతో, రాజమౌళిఁ=రాజును (హరిశ్చంద్రుననుట), అవగాఢ...దృష్టిఁ-అవగాఢమైన, విషాద=దుఃఖముచేత, విలోలమైన, దృష్టిన్=, రమణీయధైర్య! సంబుద్ధి. తృషఁ=దప్పిచేతను, ఆఁకటఁ=ఆఁకటిచేతను, వే=వేగము, చిక్కితి వని పూర్వమున కన్వయము. ఈవనగతిఖేదముఁ=ఈవనసంచారదుఃఖమును; సంపీపఁ=ఓర్వఁజాలను, వావిరిఁ, ఈకడఁ=ఈప్రదేశమునందు, వారిఁ=ఈదళమును, ('ఆపస్త్రీ భూమ్ని వార్వారి' అని అమ.) ఆరయఁ=వెదకుటకు చనుము.

నల. వెను...కృతిఁ-వెనుకొనివచ్చెడు, బాలా=దమయంతియొక్క, అతివిహ్వలతచేత, వివశీకృతమైన, ఆకృతిఁ, రాజమౌళి (నలుఁడనఁట) కర్త, నవ...దృష్టిఁ-నవ=నూతనమైన, గాఢవిషాదముచేత, విలోలమైన, దృష్టిన్ రమణీ! ఆధైర్య! సంబుద్ధులు. తృషఁ, ఆఁకటఁ, చిక్కితివి ఏ(ఁ)=నేను, నీవనగతిఖేదముఁ=నీయొక్క వనసంచారదుఃఖమును, సహింపఁజాల నని యన్వయము, నీకడవాఁ=నీప్రక్కవారిని (పుట్టింటి వారి ననుట.)

చ. అని హృదయేశుఁ బల్కసతి యాఁకటఁ గుందిన నంబువాంఛఁ జెం
దినను విచారచారునియతిఁ వగపొందిననాథు నేలిక్కో
జనుఁ గులకాంత ధర్మమిది సత్యము గాన నుపేక్షచేఁ గనుం
గొనవల దింక నన్ననిన గోత్రవరుండు దయార్ద్రచిత్తుఁడై. 39

టీక. హరి. సతి=చంద్రమతి, విచారచారుని(ఁ)-విచారమును, చారుని(ఁ)=పొందినవానిని, వగపు+ఒందిన+అనాథుని (ఁ)=దుఃఖమునొందిన యనదయగు వానిని *'చేసిన+అట్టి = చేసినట్టి' అను మొదలగుచోటులంగువలె అకారసంధి,) యతిఁ=మునిని (నక్షత్రకు ననుట.) ఇది, కులకాంతధర్మము, కులకాంత = గృహపతియొక్క, ధర్మము, (కులంగృహేచ. ఆ. శే.) ఇంకఁ, అన్ననఁ=ఈతీరునఁ జెప్పఁగా, ఇనగోత్రవరుండు = సూర్యవంశాధిపతి.

నల. విచార...యతిక-విచారచారుడైన, నియతిక=నియమముచేత, పగపొం దిన(క) వ్యధఁజెందినపుడు, నాథుక=పెనిమిటిని, ఇది (ఇట్లు నాథు నేలికొనుట) కుల కాంతధర్మము కులస్త్రీలయొక్కధర్మము. (కులకాంత లాపత్సమయములయందు, దమ యాఁకలిదప్పులను విచారించుకొనక పెనిమిటిని రక్షింపవలయును గాని విడిచి పోరా దనుట.) నన్ను, అనిన(క) గోత్రవరుండు, (గాం భూమిం త్రాయత ఇతి, గోత్రాః = భూపాలాః.) గోత్రవరుం డనఁగా=భూపాలశ్రేష్ఠుఁడు.

సీ. కొమ్మ పల్కుపు డీయకొని వనస్థలములా
రయుచు నొక్కెడ వినీతియుగశేషుఁ
డు శోగ్రతాశాలి కుశికోదితుం డను
పదమితేతరహృతి ప్రవణమాయ
నందు దోషాచారి యన్యమార్గము సూప
నతఁడు దద్వంచనాయత్తుఁ డగుచు
ఫలమూలజలములు గల వని వేతాళ
వటసాలముఖ్యైకవసతిఁ జేరి
గీ. సరవి నావరవర్ణిని జలము లానఁ
జేసి పాకసమేతరాజీవగంధి
తో రుచిరశైత్యయుతవారిపూర మాని
యావటము మీఁదు నెలవున నధివసింప. 40

టీక. హారి. వనస్థలములు=బిలప్రదేశములు, ('జీవనంభువనం వనమ్' అ.) వినీతి ...శేషుఁడు, వినీతియుక్=నీతియుక్తమైన, అశేషుఁడు=సమస్తముగలవాఁడు, శోగ్ర తాశాలి-శోగ్రతచేత, శాలి=ఒప్పెడువాఁడు, కుశికోదితుఁడు=కౌశికుఁడు, అనుపక= పంపఁగా, దమి...మాయక, దమిత=మునిభావముచేత, ఇతరవ్యాతి = ఇతరసంహారణ మందు, ప్రవణ=తగిలిన, మాయను, అందుదోషాచారి = పొందెడు (దంతఘాతుఁడను) రాక్షసుఁడు, అన్యమార్గము=తప్పుత్రోవను, చూపఁగా, అతఁడు = అహరిశ్చంద్రుఁడు, కలవు=ఉన్నవి,అని వేతాళ...వసతిక-వేతాళ=భేతాళునియొక్క ('వబయోరభేదః' అనుటచేనిట, 'బ' కు 'వ') వటసాలముఖ్య = వటతరుశ్రేష్ఠముచేత, ఏక=ముఖ్యమైన, వసతిన్=ఉనికిపట్టును, ఆవరవర్ణిని=శ్రేష్ఠుఁడైనబ్రహ్మచారిని (నక్షత్రకుననుట) ('వర్ణి నోబ్రహ్మచారిణః' అ.), పాక...గంధితో-పాక=పిన్నవానితోడ, సమేతయైన, రాజీవ గంధితో=చంద్రమతితో, ఆవటముమీఁదు నెలవున = ఆవటవృక్షము మించుతావున.

నల. వనస్థలములు=అటవులు, వినీతి=పోయిననీతిగలవాఁడు, యుగశేషుఁడు= కలిపురుషుఁడు; కుశికోదితుఁడు-కుశిక=తాండ్రచెట్టునందు, ("కుశికస్సాన్యనౌ తైల

శేషేమజ్జాతివృత్తయోఃఁ.''విశ్వ) అను...మాయక్;అనుపద=ప్రతిపదమందును, మితేతర=అమితమైన, హృతిక్=హరణమందు, ప్రవీణమైన, మాయను, అందుదోషాచారిఅందిన, దోషాచారి=దోషాచారముగలవాఁడు, అన్యమార్గము=తప్పుత్రోవ,అతఁడు=ఆనలుఁడు...వని=ఆరణ్యమును, వే=వేగమే, తాళ...వసతిక్-తాళవటపాలములచేత, ముఖ్యమైన, ఏకవసతిక్=ఏకస్థలమును, ఆవరవర్ణినిక్ = దమయంతిని, పాకసమేత... పూరము-పాకసమేత=వికస్వరములైన, రాజీవ=పద్మములయొక్క, గంధితి=సంజాతగంధముగలవై, ఊరుచిరశైత్యయుతమైన, వారిపూరమును, ఆవటము మొదలైనచోట్ల (ననుట) ఆవటశబ్దమునకుఁ బూర్వ ప్రయోగము.—

''గీ. వలయుసంపదలంద నావటమువట్టు..... (భాగ. చ. స్క-ం.)

శా.భూమీమండలమండనాయితయశోభూరిప్రభావుక్ విధు
శ్రీమద్వంశమునం జనించిన ధరిత్రీకాంతునిం గాంతతో
నీమాయానిధి కాసిఁ బెట్టఁ దగునే యిట్లంచు రాగోజ్జ్వలుం
డై మిత్రుండు దదీక్షణాక్షిమతమై సంభోధి గ్రుంకెన్వెసన్. 41

టీక. హరి. విధు...శమునక్-విధు=చంద్రునియొక్క, శ్రీమంతమైన, వంశమునందు, ఈమాయానిధి=ఈకవి, కడమపైయట్లు,

నల. విధుశ్రీక్=చంద్రునిపలె, మద్వంశమునక్=నావంశమునందు, ఈమాయానిధి=ఈవిశ్వామిత్రుఁడు, రాగోజ్జ్వలుఁడు, రాగ = (సంధ్యా)రాగమనెడు రాగము (కోపము)చేత, ఉజ్జ్వలుండు, ఐ, మిత్రుండు = సూర్యుఁడనెడు మిత్రుఁడు (స్నేహితుఁడు) తదీ...మైక్-తత్ = ఆగాసియొక్క, ఈక్షణ = చూచుటయందు, అక్షిమతమైక్=క్షిమతలేకుండుటచేత.

క. ఆతఱినలవిరచితశ
య్యాతలమునఁ బవ్వళించె నతివ యభినవో
ద్భూతశ్రమకణికావి
ద్యోతితమాణవకభూషితోన్నతకుచయై. 42

టీక. హరి. ఆతఱి, నల...తలమునక్ - నల = తృణములచేత, ('తృణేఽంబుజేనలంనామ'అ.) విరచితమైన, శయ్యాతలమునక్ = పాన్పునందు, అతివ=చంద్రముతి, అభి...కుచ-అభినవోద్భూతములైన, శ్రమకణికా=స్వేదబిందువులచేత, విద్యోతిత = ప్రకాశితములై, మాణవక = పిన్నవానిచేత, ('బాల స్తు స్యా న్నాణవకః' అ.) భూషితములై, ఉన్నతములైన, కుచములుగలది, ఐ, పవ్వళించె నని యన్వయము. లోహిత కుమారు నక్కడఁ జేర్చికొని పవ్వళించె ననుట.

నల. నల...తలమునక-నలునిచేత, విరచితమైన, శయ్యాతలమున, ఆతివ=దమయంతి, అభి...కుచ-అభినవోద్భూతశ్రమకణికలనెడు, విద్యోతితమైన, మాణవక = ఏఁబదినాలుగు ముత్యములుగల హారవిశేషముచేత, ('అర్థహారో మాణవకః' అ.)

గీ. తడయ కాద్విజరాజసంతతియు నిదుర
వోవఁగా నల్క- యున్నిద్రభావయు క్తి
నమరె నాపతిత్రాణసమయ మెట్టేఁగి
భయదబవళింతుదుర్దాంతపదవి నంత. 43

టీక. హరి. ఆద్విజరాజసంతతియు = ఆనక్షత్రకుఁడు, నిదురవోవఁగా = నిద్రింపఁగా, అల్క-=అలికినవాఁడై, ఆపతి=ఆహరిశ్చంద్రుఁడు, తత్రాణసమయము, తత్=వారియొక్క, త్రాణసమయము, ఇందుఁ బ్రథమాంశమైన పతిశబ్దముమొదలి తకారము దకారముగాక యున్నది,

నల. ఆద్విజరాజసంతతి=ఆచంద్రవంశము గలవాఁడు (నలుఁడనుట.) నిదుర పోవఁగా, అల్క-=భయపడి, ఉన్నిద్రభావయు క్తిక, ఉన్నిద్రభావ=మేలుకొనుట యొక్క, యు క్తిక = యోగముచేత, ఆపతిత్రాణసమయము, ఆపతిత = ఆపన్నుల యొక్క, త్రాణ=రక్షణము యొక్క, సమయము, ఎట్టేఁగి. ప్రయోగములు:—

"విముఖితసముదాటోపారి పం క్తిరథుఁడు", "గృహమేధి తద్విశేష మహిమ",
"కెలయు నఖిలభువనములలోన వారణనగరి పురమతల్లి నాఁ దనర్చి." (రాఘవపాండ)

సీ. ఆదిత్యమండలాపాయచండిమశాలి
భుజగదానవపరిస్ఫురితకేళి
నిఖిలవర్ణగ్రాసనిర్విశంకవిహారి
తారకాత్యంతవిస్తారకారి
ఉగ్రకంఠాగ్రసముద్భటశ్వేళాధి
కాభీలవృత్తి పుంజీభవత్స
మస్తదిశాపాలి మాయాబలాసమ
వేతాళకాభిఖ్య వెలయుమేటి
గీ. ఘోరతమము భూతకోటిప్రకృతిదుర్వి
గాహతానితాంతగాఢబలము
నధిగ[1]మించి మించి యవు డవనీచక్ర
మెల్లఁ దాన యగుచు నేఁపుఁ జూపె. 44

---

1. మించియప్పు డఖిలావనీచక్ర.

టీక. హరి. ఆదిత్య... ళాలి-ఆదిత్యమండల=దేవసమూహములయొక్క,('ఆదిత్యో రవిగీర్వాణో'' 'మండలంనద్వయోః కుష్ఠే పుష్పనూర్యకభేకయోః, బింబేద్వాదశ రాజ్ఞోఘని కురుయంబే'... నానా.) అపాయమందలి, చండిమ = చండతచేత, ళాలి = ఒప్పెడువాఁడు, భుజగ... కేళి-భుజమునందలి గదయొక్క, నవమై పరిస్ఫురితమైన కేళిగలవాఁడు, నిఖిల...విహారి - నిఖిలమైన, వర్ణ = బ్రాహ్మణాది వర్ణములయొక్క, గ్రాస=గ్రసించుటయందు నిర్విశంకవిహారియైనవాఁడు, తారకో...కారి-తారక = కనుగ్రుడ్లయొక్క, ('తారకోద్రైత్యనావికో; కనీనికాయాంభేదాయాం' నానా.) అత్యంతవిస్తారమును, కారి=చేసెడువాఁడు, ఉగ్ర...పాళి-ఉగ్రమును, కంఠాగ్ర సముద్భటమైన, ళ్వేళా = సింహనాదముయొక్క, ('దంష్ట్రోష్ఠవాద్యే ళ్వేళాస్త్రీ పుంసికర్ణమలేవిషే' అమరశేషము) అధికమైన, అభీలవృత్తిచేత, పుంజీభవత్ = గుంపులుగూడుచుండెడు, సమస్తదిశాప = సకలదిక్పతులయొక్క, ళి = పంక్తిగల వాఁడు, మాయా...భిఖ్యక-మాయాబలముచేత, అసమ=సరిలేని, వేతాళక = బేతాళుఁడసెడు, 'వబయోరభేదః' అభిఖ్యక = పేరుచేత, వెలయుమేటికర్త. ఘోరతమము= మిక్కిలి భయంకరమైనది, భూత...బలముక, భూతకోటి = పిశాచకోటియొక్క, ప్రకృతి=స్వభావముచేత, దుర్విగాహా = చొరశక్యముగానిదగుటచేత, నితాంత గాఢ=మిక్కిలిగాఢమైన, బలము(క)సేనను, అధిగమించి = కూర్చుకొని, వనీచక్ర మెల్లక = అరణ్యప్రదేశమంతయు.

నల. ఆదిత్య... కేళి-ఆదిత్యమండల = సూర్యమండలముయొక్క, ఆపాయ= ఆస్తమయమువల్లనైన, చండిమక=తీవ్రతచేత, ళాలి=ఒప్పెడు, భుజగముల యొక్కయు, దానవులయొక్కయు, పరిస్ఫురితమైన కేళిగలది, నిఖిల...విహారి-నిఖిలములైన, వర్ణ= నీలపీతాదిపర్ణములయొక్క, గ్రాస=కబళనమందు, నిర్విశంకమైన విహారియైనది, తార... కారితారక=నక్షత్రములయొక్క, అత్యంతవిస్తారమును, కారి=చేసెడిది, ఉగ్ర... పాళి-ఉగ్ర=శివునియొక్క, ('శూద్రాయాంక్షేత్రజశ్చండో చోగో ఘోరత్వయం త్రిషు' నానా.) కంఠాగ్రమందు, సముద్భటమైన, ళ్వేళ=విషముయొక్క, అధికా భీలమైనవృత్తివంటివృత్తిచేతను, (గాఢనైల్యముచేత ననుట.) పుంజీభవత్=ఏకీభవించు చున్న (కుప్పలౌచున్న యనుట.) సమస్తమైన, దిశాపాళి = దిక్పతీశములుగలది. మాయా...భిఖ్య=మాయయనెడు, అబలా=వనితయొక్క, సమేతమైన, (ముదుపఁ బడిన దనుట.) అలక=పెండ్లుకలయొక్క, అభిఖ్య = శోభవంటి శోభచేత, (మాయా కాంతయొక్క కొప్పువలె ననుట.) ఘోరతమము=ఘోరమైన, చీకటి, భూత... బలముక-భూతములయొక్క, ప్ర=ప్రకృష్టమైన, కృతి=చేష్టలచేత, దుర్విగాహా తా= విగాహింప శక్యముగానిదౌటచేత, నితాంత=గాఢమైన, బలమును, ఆవనీచక్ర మెల్ల.

ఉ. అప్పుడు రాజు శైత్యసముద్గకరోద్గతమండలాగ్రఁ డై
ముప్పిరిగ్రమ్ము నయ్యిరులమూఁకల మేటిరహిక హరింపఁగాఁ

గప్పెడి దిశాముఖంబున నఖండితనూతనరక్త దీధితుల్
దప్పెడి ననల్పకౌశికమదప్రతిపాదితచేష్ట లగతటన్. 45

టీక. హరి. అప్పుడు, రాజా=హరిశ్చంద్రుడు. శైత్య...గ్రుడు-శైత్య=వాడిచేత, సముదగ్రమైన, కరముచేత, ఉద్దగత=ఎత్తబడిన, మండలాగ్రుడు = బింబాగ్రముగలవాడు, ఐ, అయ్యీరులమూకల మేటిక=బేతాళుని, నూతనరక్త దీధితుల్, నూతనమైన రక్త=నెత్తురుయొక్క, ఓధితుల్, కప్పెడి(క)అనల్ప...చేష్టలు - అనల్పములైన, కౌశిక = విశ్వామిత్రునియొక్క, మదప్రతిపాదిత = మదసంపాదితములైన, చేష్టలు, తప్పెడి.

నల, రాజు = చంద్రుడు, ("ప్రభౌభూమిపతౌరాజాక్షత్రియేరజనీపతౌ" రభసుఁ) శైత్య...గ్రుడు-శైత్య=చల్లదనముచేత, సముదగ్రమైన, కర=కిరణములుగల, ఉద్దగత=ఉదితమైన, మండలాగ్రుడు=బింబాగ్రముగలవాడు, ఐ, అయ్యీరుల మూకల(క)=ఆచీకటిగములను, నూతనరక్తదీధితుల్-నూతనమైన, రక్తదీధితుల్ = అరుణకాంతులు, అనల్ప...చేష్టలు - అనల్పములైన, కౌశిక = గూబలయొక్క, ("మహేంద్రగుగ్గులూలూక వ్యాళగ్రాహిషుకౌశికాఃఁ" అ.) మదప్రతిపాదితచేష్టలు, తప్పెడి.

సీ. విదళితకువలయోద్వేలనూతనరస
ధారల సారంగతతులు దేల
సకలశిలోచ్చయస్తబకితాంబువిశేష
విలసనంబున సింధుజలము లుబ్బఁ
దరుణతటిత్ప్రభాధరసితాంతప్రసం
గతి భుజంగశ్రేణి[1]కదలకుండ
గాఢముక్తాసంఖ్యకరకాశనిరసన
స్ఫూర్తి బొంథుల డెందములు దలంకఁ
గీ. గౌశికాశాంతిమాయాబ్ధికలితవృద్ధి
కంబు ఘనరాజుమండలి గలయ నింప
మెఱసి తామేటివెన్నెలమి న్నయించెఁ
బ్రకటగతి వాన జననాతిభయద మగుచు. 46

టీక. హరి. విదళిత...ధారలక-విదళిత=వ్రిక్కలింపఁబడిన, కువలయ=భూవలయములుగల, ఉద్వేల=అధికమైన, నూతనరసధారలక=నూతన జలధారలయందు.—("శృంగారముఖ్యమధురాదిసువర్ణకేతోనిర్వ్యాసరాగగరళద్రవపారదేషు, ఆస్వాదనధ్వనిసుధాంబురసాఖ్యధాతుష్వష్టోరసోఽధరసనా ధరణీ రసా స్యాత్" నానా). సారంగతతులు=చాతకసమూహములు ('సారంగశ్చాతకేభృంగే'విశ్వఃఁ) సకల...విస

1 కదలుచుండ.

నంబునక్-సకలమైన, శిలోచ్చయ=పర్వతములందు, స్తబకిత=నిబిడములైన, (అధికములైనవనుట.) అంబువిశేషములయొక్క, విలసనముచేత, సింధుజలములు = సముద్రోదకములు, తరుణ...సంగతి(న్) తరుణములైన,తటిత్స్త్రీభా=మెఱుపులయొక్కకాంతులు, అధర=అధోభాగములయందు, నితాంత=ఎడతెగని, ప్రసంగతిక్ = ప్రసరణముచేత, భుజంగశ్రేణి=సర్పపంక్తి, గాఢ...మూర్ఛ్నక్-గాఢమనుమూర్ఛిల్లు, ముక్త=విడువఁబడిన, అసంఖ్య=అమితములైన, కరక=వడగండ్లయొక్కయు, ఆశని=పిడుగులయొక్కయు, రసనమూర్ఛ్నక్=ధ్వన్యాధిక్యతచేత, పాంథులడెందములు= తెరువర్లమనస్సులు, కాశి... కంబు-కాశిక=విశ్వామిత్రునియొక్క, అశాంతి = శాంతిరహితమైన, మాయయుఁబడు, అబ్ధి=సముద్రముయొక్క, కలితమైన, వృద్ధికంబు=వృద్ధిగల యుదకము గలది; ఘన రాజమండలి=మేఘశ్రేష్ఠములయొక్క, సమూహము, కలయ, నింప(క్), వర్షింపఁగా తామేటికన్నక్=కూర్మముయొక్క, వీఁపును, ఎలమిక్=వికాసమును, నయించెక్= పొందించెను. ద్వికర్తకము. వాన. కర్త. జవనాతిభయదము-జవన = వేగములచేత, (వాన కూర్మము వెన్నుంటఁ గురిసె ననుట.)

నళ. విదళిత...ధారలక్-విదళిత=వికసితములైన, కువలయ=కలువలయొక్క, ఉద్వేలములైన, నూతనరసధారలక్=నూతనమకరందధారలచేత. సారంగతతులు = తుమ్మెదగుంపులు. సకల...నంబునక్-సకలశిలా (కలాభిస్సహావర్తతఇతి సకలః = చంద్రః, తన్యశిలాః) చంద్రకాంతమణులయొక్క, ఉచ్చయ=సమూహములయందు, స్తబకిత=నిబిడమైన, అంబువిశేషవిలసనముచేత, సింధుజలములు, ఉబ్బక్. తరుణ... సంగతి(క్)-తరుణ=ప్రాయపురాంభ్రైన,తటిత్స్త్రీభా=స్త్రీలయొక్క, అధర=పెదవులయొక్క, నితాంతప్రసంగతిచేత, (చుంబనముచేసెనుట), భుజంగశ్రేణీ = విటసమూహము ("భుజంగౌవిటపన్నగౌ" నానా). గాఢ...మూర్ఛ్నక్-గాఢమైన, ముక్తా= ముత్తెములతో, సంఖ్యకర=కలహముచేయునదియు, కాశ=తెల్లుయొక్క, నిరసనము గలదియునైన, మూర్ఛ్నక్=శుభ్రీమూర్ఛ్నచేత. కాశికా...కంబు-కాశికాశ=ఇంద్రదిశయొక్క (తూర్పుయొక్కయనుట). అంతిమ=అంతమును, అయ = పొందిన, అబ్ధియొక్క. కలితమైన, వృద్ధికంబు = అభివృద్ధికలది; ఘనరాజమండలి = ఘనమైన చంద్రమండలము, తా=తాను, మేటియగువెన్నెలలయొక్క, మిన్న=నిగ్గు, ఇనిక్ర్త. ఇంచెక్=ఒప్పెను; వానజవనాతిభయదము - వానజ = వనజసంబంధమైన, వనము లకు, అతిభయదము; అగుచు.

గీ. అపుడు ఘనవనపతన భిన్నాంగి యైన
వనిత దురవస్థ [1]నాత్యంతమును గణించి
సంతతదురంత చింతానిశాత శల్య
శకలితనిజాంతరంగుఁ డై జనవిభుండు. 47

---

1 నాద్యంత.

టీక. హరి. ఘన...న్నాంగి-ఘనవన=మేఘోదకముయొక్క, పతన = పడుట చేత, ఖిన్నాంగి, ఐన, వనిత=చంద్రమతియొక్క.

నల. ఘన...న్నాంగి-ఘనవన=గొప్పయడవులయందలి, పతన = గమనముచేత, ఖిన్నాంగి, ఐన, వనిత=దమయంతియొక్క.

సీ. కచభృంగములు పరాగసమన్వితము లయ్యె
నేత్రమీనంబులు నీటఁ దేలెఁ
దళుకు లేఁజెక్కుటద్దము లూరుపులఁ గంది
నానానేందుఁడు నైల్య మావహించె
నధరబింబఫలంబు నవసి బీటలువాఱెఁ
గరనాళములు కంటకములు పూనెఁ
బొదాంబుజములు జంబొలసంగతిఁ గాంచె
గాత్రహేమశలాక కాఁకఁ 1జెందె

గీ. నీలతాంగికిఁ గటకటా యిదటు వాసి
యనఘశుభజనకస్థాన మందినపుడు
గాని వెడఁబాయ దీ తనుగాని యనుచుఁ
దలపఁ దుస్సహా మయ్యెఁ దద్దర్శనంబు. 48

టీక. హరి. కచభృంగములు, పరాగసమన్వితములు=ధూళితోఁగూడుకొనినవి, అయ్యాక, అనుటచే, భృంగములు పరాగసమన్వితము లౌట సహజమే యని స్ఫురించుచున్నది. అంతట నిశ్లే యోజించునది. అనఘశుభజనకస్థానము=అనఘమైన శుభములకు జనకమైనస్థానమును.

నల. అనఘమైన, శుభమైన, జనకస్థానము=(దమయంతియొక్క,) తండ్రి యగు భీమునిగృహమును.

క. ఆవేళనరిగె నాకుల, జీవాతువు వేగఁ దద్రుచిరరుచిరేఖ
బోవిడిచి యపరగిరికట, కావనికంగీకృతాంబరాంతుం డగుచున్.

టీక. హరి. నాకులజీవాతువు = దేవతలకు జీవాతు వైనవాఁడు, చంద్రుఁడనుట.("జీవాతుర్జీవనౌషధమ్" అ.) వేగన్ = తెల్లవాఱఁగా, తత్...రేఖన్-తత్ = ఆ, రుచిరమైన, రుచిరేఖన్ = కాంతిరేఖను,అపర...వనికిన్-అపరగిరి=అస్తపర్వతము యొక్క, కటకావనికిన్ = నితంబప్రదేశమునకు, అంగీకృ...తుండు-అంగీకృతమైన, అంబరాంతుండు=గగనాంతముగలవాఁడు ('అంబరం వ్యోమ్ని వాససి' నానా.)

---

1 జిక్క.

నలి. ఆకులజీవాతువు = ఆవంశ జీవనౌషధమైననలుఁడు, తద్రుచిరరుచిరేఖక్ - తత్ =ఆ, రుచిరమైన, రుచిరేఖక్=రుచిరేఖగలదాని, (దమయంతి ననుట.) అపర... వనికిక్-అపర=ఇతరమైన, గిరియొక్క, కటకావనికిక్=నితంబప్రదేశమునకు, ("కటకో2స్త్రీనితంబోద్రేశ" అ.) అంగీ...రాంతుండు-అంగీకృత=స్వీకరింపఁబడిన, అంబరాంతుండు = కోకకొంగు గలవాఁడు, అగుచుక్. (దమయంతిచీరలో సగము చించి తీసికొన్నవాఁడై యనుట.)

మ. అవు డభ్రాంతసమాపతత్కపిశతం బౌవాసనిర్యత్నగం
బపయాతాఖిలబుక్కకోటి దళితోద్యత్పుండరీకంబు నై
విపులార్చిర్విభవంబు మించ దివిఁ బర్వే గౌశికాజ్ఞాసనై
కపరిభ్రాజితుఁ డై విభావసుఁ డతిక్రాంతాగమాంతాకృతిక్. 50

టీక. హరి. అభ్రాంత...శతంబు-అభ్రాంత=చలింపనివై, సమాపతత్ = పడుచున్న, కపిశతంబు=మర్కట శతకముగలది, అపయాతాఖిలబుక్కకోటి-అపయాత = పాఱిపోవునట్టి, అఖిలమైన, బుక్కకోటి=ఎలుఁగులుగలది, దళితోద్యత్పుండరీకంబుక్-దళిత=సంహరింపఁబడిన, ఉద్యత్పుండరీకంబు=బెబ్బులులు గలదియు, నై,('వ్యాఘ్రేఽపి పుండరీకో నా' అ.) విపులార్చిర్విభవంబు = విపులజ్వాలాతిశయము, కౌ...భ్రాజితుఁడు-కౌశిక=విశ్వామిత్రునియొక్క, ఆజ్ఞాసన=ఆజ్ఞచేత, ఏక = కేవలము, పరిభ్రాజితుఁడు, ఐ,విభావసుఁడు=అగ్నిహోత్రుఁడు, ('సూర్యవహ్నౌ విభావసూ'అ.) అతి... క్రాంతాకృతిక్-అతిక్రమింపఁబడిన, అగమాంత=వృక్షాగ్రములుగల,ఆకృతిక్=ఆకారముచేత.

నలి. అభ్రాం...తంబు-అభ్రాంత=ఆకాశాంతమందు, సమాపతత్ =ప్రసరించుచున్న, కపిశతంబు = పింగవర్ణభావంబుగలది, అప...కోటి-అపయాత = పోమొత్తఁబడిన, అఖిలమైన, బుక్కకోటి=నక్షత్రసమూహముగలది, దళితోద్యత్పుండరీకంబు-దళిత=వికసింపఁబడిన, పుండరీకంబు=పద్మములుగలది, విపులార్చిర్విభవంబు, ఘనతేజోవిభవమూ, మించక్=అతిశయింపఁగా, కౌశికా...భ్రాజితుఁడు-కౌశికాజ్ఞా = ఇంద్రదిశయందలి,'ఆసనస్థితిచేత,ఏకపరిభ్రాజితుఁడు,విభావసుఁడు=సూర్యుఁడు, అతి...కృతిక్-అతిక్రాంత=అతిక్రమించఁబడిన, అగమాంత=ఉదయపర్వతాగ్రములుగల, ఆకృతిచేత.

చ. మనుజవరాధిరాజకులమానవతీమణి యప్పు డాస్థలం
బనలసమన్వితం బగుట యారసి హారసికాగ్రగణ్య హా
యనుపమపుణ్య నీకు విపినావని మద్భరణప్రయాసముల్
గనక యడంగి పోవలసెఁ గా విధి చేఁతకు నేమి నేయుదున్. 51

టీక. హరి. అనలసమన్వితంబగుట = అగ్నిసమేతమగుట, కనక = పొందక, అడంగి = నశించి.

నల. అనలసమన్వితంబగుట = నలసమన్వితకొనఁదగుట, కనక = పొందక, అడంగి=డాఁగి.

చ. అని జవరాలు వెండియుఁ బ్రియవ్యసనాకులబుద్ధిఁ బల్కు నే
యనువున నైన నీ.కగు నపాయముఁ బొయుదు గాని కానలో
నను దిగనాడి పోవుటకు నాథ తలంకకుమీ మదీయజీ
వన మతిఘోరతాపభరవహ్నికి నాహుతిఁగా నొసంగెదన్. 52

టి. హరి. అతి...వహ్నికిక-అతిఘోరమైన, తాపభర=తాపాతిశయముగల, వహ్నికిక.

నల. అతి...వహ్నికిక-అతిఘోరమైన, తాపభర=వియోగతాపభరమనెడు, వహ్నికిక = (ఎట్లయిన నిన్ను నీవు రక్షించుకొనఁగలవు గాన నన్ను దిగవిడుచుటకు సంకోచింపక చను మని పతి నుద్దేశించి పలికె నని భావము).

క. పదివేలజన్మములకున్, బదిలంబుగ నాకు నీవి పతివి సుమీ యో
హృదయేశయనుచు నతని,న్మదినునిచితదాశ్రయాశమార్గోన్ముఖివై.

టి. హరి. తదా...ఖి-తత్ = ఆ, ఆశ్రయాశ = అగ్నియొక్క మార్గమునకు, ఉన్ముఖి, ఐ.

నల. తదా...ఖి-తత్ = ఆనలుఁడు, ఆశ్రయముగాఁగల, ఆశ = కాంక్షచేత, మార్గ = పదకొటను, (''మార్గోమాసేమృగమదేఽన్వేషణేపథిసోమ్యభే'' నానా.) ఉన్ముఖి, ఐ.

ఉ. 'ఆపగలార దివ్యలతలార వనస్పతులార లోకసం
తాపమడంచు నోషధివితానములార మృగంబులార నా
నాపతగంబులార నరనాథుని మార్గము సూపిప్రోవరే
యాపదఁ బొపికావరె' యటంచు సమాహితశోకపాకయై. 54

టి. హరి. నరనాథుని=హరిశ్చంద్రుని, సమా...పాక-సమాహిత = పొందఁబడిన, శోక=దుఃఖముగల, పాక=విన్నవాఁడుగలది, ఐ, లోహితుఁడుగలదైయనుట.

నల. నరనాథునిమార్గముక్=నలునియొక్క మార్గమును, సమా...పాక-సమాహితమైన, శోకపాకముగలది, ఐ.

సీ. చనిచని బహువిషఘనసమున్నితధూమ
భీమమై రోజానాభీలగంధ
వాహసమున్నిళద్వ్యాలోలజిహ్వాల
తాపటుజ్వలనంబుఁ దటియఁ బోయి
పరమతేజోధన్య వరదయనల ప్రోవు
మేఁ బతివ్రతనైతి నేని యనుచుఁ

బొరిఁబొరిఁ దన్ముఖంబునఁజొరఁగం బాఱు
వెలఁదిప లాఁలించి విపినచారి
గీ. పవనసఖుఁడు రయమ్మున బాలికాద
శానివారణశాలి యై మానసమునఁ
బ్రేమఁ బూని తదీయశోభితచరిత్ర
నియతిచేఁ గేవలము భస్మ మయి యడంగె. 55

టీక. హరి బహువిష...భీమము-బహుళమైన, విష=జలముగల, ఘన=మేఘము వలె, సమున్నితమైన, ధూమముచేత, భీమము, ఐ, రోజు...జ్వలనంబుక్-రోజెడు, ఆభీల గంధవాహ=భయంకరములైన వాయువులతో, సమున్మిళత్=కూడినవై, వ్యాలోలము లైన, జిహ్వాలతా=జ్వాలామాలికలచేత, పటు = సమర్థమైన, జ్వలనంబుక్ = అగ్నిని, తతీయక్, బోయి, వరద, అనల, సంబుద్ధులు. తన్ముఖంబునక్=ఆయగ్నిముఖమునందు, విపినచారిపవనసఖుఁడు, విపిన=అరణ్యమును, చారి=భక్షించుచుండెడు, ('చరభక్షణే' అని ధాతువు.) పవనసఖుఁడు=అగ్ని, తదీయశోభితచరిత్ర నియతిచేక్ - తదీయ = ఆ చంద్రమతీసంబంధమైన, శోభితచరిత్ర నియతిచేత, భస్మమై, అడంగెక్, (భస్మమాత్ర మాచిక్కి చల్లారెననుట).

నల. బహు...భీమము-బహువిష=అధికమైనవిషమువల్ల, ఘనమగునట్లు, సమున్ని తమైన, ధూమముచేత, భీమము, ఐ, రోజు నా...వాహసముక్-రోజుచున్న, అభీలమై, గంధ=గర్వముగల, వాహసముక్=సర్పమును, ('అజగరకళయూర్వావాహసఇత్యభి' అ.) మిళ...జ్వలనంబుక్-మిళత్=కలియుచున్న వై,ద్వి=రెండైన, ఆలోలజిహ్వాలతా=చల జ్జిహ్వాలతికయొక్క, పటుజ్వలనంబుక్=పటుదీప్తిగలదానిని, ఇదివాహసమునకు విశేష ణము. పరమతేజోధన్య, వరదయ,నల, ఇవిసంబోధనములు. తన్ముఖంబునక్=ఆసర్పముఖ మునందు,విపినచారి=కిరాతుఁడు, రయముక్=వేగముచేత, పవనసఖుఁడు=వాయుసమా నుఁడు. (ఇది కిరాతునకి విశేషణము.) బాలికాదశానివారణశాలి-బాలికా=దమయంతి యొక్క, దశా=అవస్థయొక్క, నివారణముచేత, శాలియై, (దమయంతియవస్థను నివారిం చినవాఁడైయనుట) ప్రేమఁబూని, (అయమను మోహించి యనుట.) తదీయ = అదమ యంతీసంబంధమైన, శోభితచరిత్రనియతిచే, పాతివ్రత్యనియతిచేతననుట. కేవలము, భస్మము,ఐ, అడంగెను. ఇట 'వాహ...వ్యాలోల' యనుచోఁ బ్రాదియతి. లక్షణము—

"గీ. ధాత్రిఁబ్రాసిద్ధయోగమాత్రంబుగల్గిన, నుభయమును రచింపనొనరు యతికి
సాతిరిక్తభక్తిశక్రసేవితకమ,లాలయాధివాసలక్ష్యమిదియొ?"(కవిచింతామణి.)

ప్రయోగము:—

"క. కేమరుమనగుర్వశ్వ, శ్థామలకిఘోరవీరతరభాణకదం
బామితవర్షము.....(కి)" (రాఘవపాండవీయము.)

చ. అనుపమదివ్యదుందుభిరవార్భటి గర్జ వియచ్చరాంగనా
ఘనతరలాస్యకౌశలము కాఱుమెఱుంగులయాట చారణా
భినుతిశిఖావళస్వనము పెంపును గాఁ గురిసెఁ లతాంగిపై
ననిమిషరాట్ప్రకల్పితము లైన మహాఘనపుష్పవర్షముల్. 56

టీక. (రెండిటను సమానము.) ఘనపుష్పవర్షముల్ = ఘనమైనపుష్పవర్ష మనెడు, ఘనపుష్ప=ఉదకముయొక్క, వర్షములు. ఇది శ్లిష్టరూపకము.

గీ. ఇట్లు సాధ్వీలలామ ప్రాజ్ఞేశ్వరప్ర
పత్తివారితసకలవిపత్తి యగుచుఁ
[1]దరలి శుచిముఖవినుతుల వరదముల నై
దురొక్కనియెఁ బుణ్యావర్తనోద్భూతమహిమ. 57

టీక. హరి. శుచిముఖవినుతుల-శుచి=అగ్నియొక్క, ముఖ=అగ్రమందు, వినుతుల(కి) = వినుతిగలవారిని, (అగ్నిహోత్రుని స్తోత్రముచేయుచున్నవారి ననుట.) వరదములకి = పెనిమిటిని, ఋషిని, (అనఁగా నక్షత్రకు ననుట.)

నల. శుచిముఖవినుతులకి-శుచిముఖ (శుచి రగ్నిర్ముఖం యేషాంతే శుచిముఖాఃదేవాఃఅగ్నిహోత్రుఁడు ముఖముగాఁగలవారు దేవతలు)=దేవతలచేత, వినుతులకి = నుతిచేయఁబడినవారిని, వరదములకి=శ్రేష్ఠులైన మునులను.

చ. అతులదీప్తి నప్పుడు తదగ్రమునం దగుమానిరాజిత
ద్ద్రుతకనకప్రభం గని గురుప్రియవాగుపదేశకౌశలా
న్వితహృదయాబ్జపీథి యయి నెయ్యము దోఁపఁగ నిట్లు పల్కనే
కతమున నిట్టి బెట్టిదపుఁగానఁ జరించెద వేలసన్నతీ. 58

టీక. హరి. మాని = నక్షత్రకుఁడు, రాజిత...ప్రభకి-రాజితమై, ద్రుత=కరఁగిన, కనకముయొక్క ప్రభవంటి ప్రభగలదానిని, చంద్రమతిననుట (మాని రాజు=నక్షత్రకుఁడు, ఇత...ప్రభకి-ఇత=పొందఁబడిన, ద్రుతకనకముయొక్క,) గురు...పీథి-గురు=విశ్వామిత్రునకు, ప్రియమైన, వాకి=భేదవాక్కులయొక్క, ఉపదేశకౌశలముతో, అన్వితమైన, హృదయాబ్జపీథిగలవాఁడు,అయి, (చంద్రమతి నెడఁ బాప విశ్వామిత్రుఁడుపదేశించిన మాటలు స్మరించుకొని యనుట.) ఏకతమునకి = ఏకాంతమందు (పల్కనని యన్వయము.) ఏల=ఎందులకు, సన్నతీ! (చంద్రమతీ సంబోధనము)

నల. తదగ్రమునకి=ఆదమయంతిముందఱ, మానిరాజి, తద్ద్రుతకనకప్రభకి-తత్=ఆ, ద్రుత=కరఁగిన, కనకముయొక్క, ప్రభకి = కాంతివంటికాంతిగల దమయంతిని, గురు....పీథి-గురు=అధికమైన, ప్రియవాక్కులయొక్క, ఉపదేశమునందలి,

---

1 ఏఱులి.

కాశలముతో, అన్వితమైన, హృదయాబ్జపీథిగలది, అయి, ఏకతమునక = ఏహేతువు చేత, లసన్మతీ! (దమయంతీ సంబోధనము.)

క. చింతింపవచ్చునే నీ
కాంతునినిర్దయత నిన్నుఁ గని కనికర మా
వంతయును లేక దావా
భ్యంతరమున విడిచె నకట! యతిసాహసి యై. 59

టీక. హరి. దావాభ్యంతరమునక = కార్చిచ్చులో ('దావోదవఘతిఖ్యాతౌ దావాగ్నివనయో రపి' విశ్వ).

నల. దావాభ్యంతరమునక = అడవిలో ('దవదావౌవనారణ్యవహ్ని' అమ.)

సీ. అయినఁ [1]గాని మ్మలయకు గోల వై దేశి
కజనభావంబునఁ గలుగుకార్య
మరసితి మతిధన్య వి నీవ పత్యాప్తి
నడరి యెప్పటియట్లు యవని నెల్ల
నేలుదు గాన యీయడ రేది చను మంచుఁ
దడయక భేదతత్పరతఁ బలుక
విని చాలు పదివేలు విభుని వీక్షింపఁ గ
ల్గుటయె సామ్రాజ్యంబుఁ గొనుట మాకు
గీ. గానఁ దన్మార్గము ఘంటిపఁగా ననుగ్ర
హంబు గావింపుఁ డన హృదయాంబుజమున
కెలఁది మెచ్చి యంతర్వృత్తిఁ గడకు
నరిగె నమ్మునిసంతతి యాక్షణమున. 60

టీక. హరి. గోలవు, ఐ, దేశికజనభావంబునక - దేశకజన = విశ్వామిత్రునియొక్క, భావంబున = హృదయమునందు, అరసితి(క) = తెలిసినాఁడను, మతిధన్యవు, ఐ, నీవు, అపత్యాప్తిక = కుమారప్రాప్తిచేత, ('అపత్యంతోకంతయోస్సమే' అ.) అడరి, భేదతత్పరతక = భేదోపాయతాత్పర్యముచేత, అంత...వృత్తిక - అంతః = లోపలి, హిత వృత్తిచేత, అమ్మునిసంతతి = ఆనక్షత్రకుఁడు.

నల. గోల, సంబుద్ధి. వైదేశికజనభావంబునక = పారదేశికజనునిరీతిని, (అరయకు మని పూర్వమున కన్వయము. ఇట 'రలలక భేదము.) కలుగుకార్యము = కాఁగలకార్యము, అరసితిమి = (దివ్యజ్ఞానమున) నెఱింగితిమనుట, నీవ = నీవే, పత్యాప్తిక = భర్తృప్రాప్తి

---

1 గానిమ్మ నీవడలకు గోలవై, దేశికజనభావదీర్ఘదృష్టి.

చేత, ఈర్ష్యాడరు=ఈర్ష్యాధను, ఏది=పాపి, ఏలుదుగాని యని పూర్వమున కన్వయము. అభేదతత్పరతచేత, అంతర్ధానవృత్తిక=అంతర్ధానవ్యాపారముచేత, కడకు, నరిగెక, (దమయంతికి హితోపదేశము చేసి మును అంతర్ధానము నొంది రనుట.)

క. ఆనరపతి దేవేరియుఁ, దాను న్నగసరణిఁ జనుచుఁ దగ నొక్కెడ గ్రం
బై నడచునధ్వనీనజ,నానీకముఁ గాంచి యెచటి కరిగెద రనినఁ. 61

టీక. హరి. ఆనరపతి=ఆహరిశ్చంద్రుఁడు, దేవేరియుఁ, దానుఁ,

నల. ఆనరపతిదేవేరియు=ఆనలునిభార్యయగుదమయంతి, అధ్వనీనజనానీకముఁ-అధ్వనీనజన=తెరువరులయొక్క,- ('అధ్వనీనోధ్వగోఽధ్వన్యః పాంథఃపథికఇత్యపి'అ).

శా. వారీచెంతట రాజశేఖరుఁడు విశ్వక్షౌభృతిస్ఫారకే
యూరభ్రాజిసుబాహుఁ డున్నెలవనూన్యస్థిరామోదధా
మారామద్రుమమంజరీమధురుచీప్రౌఢోర్మికాశీతలం
బౌరమ్యస్థలరాజ మొందెదము నిర్వ్యాజప్రయాణంబునఁ. 62

టీక. హరి. వారు, రాజశేఖరుఁడు = చంద్రావతంసుఁడగుశివుఁడు, విశ్వ... బాహుఁడు-విశ్వక్షౌభృత్తులచేత, స్ఫారమైన, కేయూరములచేత (కేపాంగదములచేత ననుట.) భ్రాజి=ప్రకాశించుచుండెడు, సుబాహువులుగలవాఁడు, ఉన్నెలవు, అనన్యా...ర్మి-మధురుచీప్రౌఢోర్ములుగలది, కాశీతలంబు=కాశీస్థలము.

నల. వారు=ఆతెరువరులు,కర్తృముందటిపద్యములోని యనుటయు ననుక్రియతోనన్వయించుచున్నది. రాజశేఖరుఁడు=రాజశ్రేష్ఠుఁడు, విశ్వ...భ్రాజి = విశ్వక్షౌభృతియనెడు, స్ఫారకేయూరములచేత, భ్రాజి=ప్రకాశించువాఁడు, సుబాహుఁడను రాజు, ఉన్నెలవు, అనూన...శీతలంబు-ఊర్మికా = తరంగములచేత, శీతలంబు = చల్లనైనది, ఆ, రమ్యస్థలరాజము-ఆరమ్యమైన స్థలరాజమను సుబాహునిపట్టణము.

చ. అనుటయు నప్పురోత్తమము నందినఁ గల్గు మదీయవాంఛితం
బనువుపడంగ నొక్కగతి యంచుఁ దదధ్వగపాళి వెంటనే
మ్మన మలరార నమ్మననమాత్రనిరస్తమహోఘనారితో
జని కనియెన్ వినిర్మలరసాధరసారము వారిపూరముఁ. 63

టీక. హరి. తదధ్వగపాళి వెంట(క్)-తత్ =ఆ, అధ్వగపాళి వెంటక = తెరువరి మూక వెంబడిని, మనన...రి - మననమాత్ర=స్మరణమాత్రముచే, నిరస్త=నిరసింపఁబడిన, మహోఘనులైన,అరి=శత్రువులుగలవాఁడు (హరిశ్చంద్రుఁడనుట.)తోఁక= తోడనే, చని, వినిర్మల...సారము(క్)-వినిర్మల=స్వచ్ఛమైన, రసాధర=పర్వతము వలన, (హిమవంతమువలన ననుట.) సారముక = స్రవణముకలదానిని, వారిపూరముఁ = గంగావారిపూరము ననుట.

నల. తద...వెంటక-తదధ్వగ=ఆతెరువరులను, పాలి=పాలించువానియొక్క,

వెంటఁ = వెంబడిని, మనన...మహౌఘ-మననమాత్రముచేత, నిరస్తమైన,మహౌఘ= మహాపాపములుగలది, నారి = దమయంతి, తోఁజని = తోడఁ జనిపోయి, వినిర్మల... సారము(న్)-వినిర్మలమైన, రసాధరమునుండి, స్రవణముగలదాని, వారిపూరమున్= సెలయేటియుదకము ననుట.

సీ. అలఘుగిరీశ శీర్షాటనవ్యక్తనై
ర్మల్యధార హంసమణులు దేల
గాలవశాండిల్యకౌశికాదిపరార్థ్య
తరు లక్షవటయుక్తి దరుల నెసఁగఁ
బ్రబలపాతకబంధభవభంగగతి నుర్వి
హరినివాసతలంబు ననుగమింప
దీప్తాహిమకరజాతివిభిన్నసలిలౌఘ
మజహదభ్రోపగూహనముఁ దెలుప
గీ. నొనరునన్నదిఁ గ్రుంకి యచ్ఛోదకంబు
లానియమితనయపతివ్రతానుగతుఁడు
సుగుణమణిసార్థవాహుండు శుచిసమాఖ్యుఁ
డచట నొకరమ్యతలమున నధివసించె. 64

టీక. హరి. అలఘు...ధారలన్-అలఘువైన, గిరీశ=ఈశ్వరునియొక్క, శీర్ష= శిరస్సునందు, అటన=సంచరించుటచేత, వ్యక్త=ముఖ్యమైన, నైర్మల్యముగల, ధారలన్= ధారలయందు, హంసమణులు=పరమహంసలు, తేలన్=స్నానముచేయఁగా, గాల... తరులు-గాలవుఁడు, శాండిల్యుఁడు, కౌశికుఁడు మొదలుగాఁగల, పరార్థ్యతరులు=శ్రేష్ఠులు, ('పరార్థ్యాగ్ర ప్రాగ్ర హర ప్రాగ్ర్యాగ్ర్యాగ్రీయ మగ్రియమ్' అ) అక్షవటయుక్తిన్-అక్షవట=రుద్రాక్షమాలికలయొక్క, 'వట'శబ్దము మాలికాపరమగుటకుఁ బ్రయోగము.-

"పుస్తకజపవటహస్తే! వరదాభయచిహ్నచారుబాహులతే!
కర్పూరామలదేహే! వాగీశ్వరి! శోధయాశుమమచేతః."

యుక్తిన్=యోగముచేత, ప్రబల...గతిన్-ప్రబలమైన, పాతకబంధ=పాపబంధము గల, భవ=పుట్టువులయొక్క, భంగగతిన్=నాశగతిచేత, ఉర్వి, హరినివాసతలంబున్= విష్ణువాసస్థలమును, అనుగమింపన్, దీప్తా...లౌఘము-దీప్తమైన, అహిమకరజా= యమునానదితోడ, అతివిభిన్న = కూడిన, సలిలౌఘము, యమి...గతుఁడు-యమి= నక్షత్రకునిచేత, తనయ = కుమారుఁడైన లోహితునిచేత, పతివ్రతా=చంద్రమతి చేతను, అనుగతుఁడు, సుగుణ...వాహుండు-సుగుణమణులయొక్క, సార్థ=సమూహ మును, వాహుండు=వహించినవాఁడు, శుచిసమాఖ్యుఁడు-శుచి=శుభ్రమైన, సమా ఖ్యుఁడు=కీర్తిగలవాఁడు, ('శుక్లశుభ్రశుచిశ్వేతాః' 'యశఃకీర్తిస్సమాఖ్యాచ' అ.) హరిశ్చంద్రుఁ డనుట.

నల. అలఘు...ధారలక్-అలఘులైన, గిరీశశిగ్ధ=పర్వతాగ్రమందు, ఆటన=చరించుటచేత, (ప్రవహించుటచేతనుట.)వ్యక్తమైన, సైన్ధవ్య=స్వచ్ఛతగల, ధారలయందు, గాలవ...తరులు-గాలవ=లొగ్గుగుచెట్లు, కాండిల్య=మాశేడుచెట్లు, కాశిక=గుగ్గులపుచెట్లు, ఆది=మొదలుగాగల, పరాగ్ధ్య=శ్రేష్ఠములైన, తరులు=వృక్షములు, అక్షివట యూక్తిక-అక్ష=తాడిచెట్లయొక్క,వట=మఱ్ఱిచెట్లయొక్కయు, యూక్తిక=యోగము చేత, (లేక, తరులక్ష యనగా అక్షసంఖ్యాకమైన తరువు అనియుగా జెప్పనగును.) దరులక్=తీరములయందు, ప్రబల...గతిక్-ప్రబలమైన, పాత = దుముకుటగల, కబంధ=ఉదకమువలన, భవ = పుట్టిన, భంగ = పగులుటయొక్క, గతిచేత, ఊర్వి, హరినివాసతలంబుక్=నాగలోకమును('శుక్లాహికపిభేకేషు హరిర్నాకపిశేత్రిషు'అ.) దీప్తా...సవికాశుషుక్-దీప్తములైన, అహి = సర్పములయొక్క, మకర = మొసళ్ల యొక్క, జాతులచేత, విభిన్న=భేదింపబడిన, సలిలౌఘము = ఉదకసమూహము, అజహా...హవముక్-అజహాత్=విడువని, అభ్ర = ఆకాశముయొక్క, ఉపగూహన ముక్=ఆలింగనము, అమిత...గతుడు-అమితమైన, నయ=నీతిగల, పతివ్రతా=దమయంతిచేత, అనుగతుడు=అనుసరింపబడినవాడు, సార్థ...డు-సార్థ=పథికసంఘమును, వాహుడు=వహించినవాడు, శుచిసమాఖ్యుడు=శుచియను పేరుగలవాడు, అచట=ఆనెలయేటితీరమున, ఒకరమ్యస్థలమున, అధివసించెను.

ఆశ్వాసాంతము.

శా. ప్రక్షుణ్ణక్షణదాచరప్రవరశుంభద్రోప! భద్రోపలం
భక్షేమంకరదృక్సుధాశమితధీమత్తాప! మత్తాపగా
ధ్యక్షక్షోభకళాధురంధరశరాసారోప! సారోపకా
రాక్షౌరాతినితాంతలాలనవినీతాలాప! తాలాపహా! 65

టీక. ప్రక్షుణ్ణ...ద్రోప-ప్రక్షుణ్ణ=చూర్ణముచేయబడిన, క్షణదాచరప్రవర= నిశాచరేంద్రులుగలవై, శుంభత్=ఒప్పుచున్న, రోప=బాణములకలవాడా! భద్రోప ...మత్తాప-భద్ర=శుభములయొక్క, ఉపలంభ=సంప్రాప్తిగలవై, క్షేమంకరమైన దృక్=చూపులనెడు, సుధచేత, శమితమైన, ధీమత్=బుద్ధిమంతులయొక్క,తాప=పరితాపముగలవాడా! మత్తాపగా...సారోప-మత్త=మదించిన, ఆపగాధ్యక్ష=సముద్రునియొక్క, క్షోభ=కలచుటయందలి, కళా=కౌశలముచేత, ధురంధరమైన, శరాసన=వింటియొక్క, ఆరోప=ఎక్కుపెట్టుటగలవాడా! సారోప...లాప-సారమైన, ఉపకారముగల, ఆక్షౌరాతి=హనుమంతునియొక్క, నితాంత=లాలనమందు, వినీత= వినయయుక్తములైన, ఆలాప=వాక్కులుగలవాడా! తాలాపహా-తాల=సప్తతాలములను, అపహా=హరించినవాడా!

క. ప్రధనపరిభూతపార
శ్వాధిక! ధరారథిక కథికవర్ణిత! భువన

ప్రథితనయాకర ! జలధి
ప్రథితనయాకరవిమర్దపణదోర్విభవా ! 66

టీక. ప్రథన...శ్వధిక-ప్రథన=యుద్ధమునంగు, పరిభూత=పరిభవింపఁబడిన, పారశ్వధిక=పరశురాముఁడుగలవాఁడా ! ధరా...వర్ణిత-ధరారథిక = శివుఁడనెడు, రథికునిచేత, వర్ణితుఁడైనవాఁడా ! భువన...కర-భువనప్రథిత = లోకప్రసిద్ధమైన, నయ=నీతికి, ఆకరమైనవాఁడా ! జల...ర్విభావా-జలధి = సముద్రము, ప్రథి=నేమిగాఁగలభూమియొక్క, ('జలధిః ప్రథి శ్నేమి ర్యస్యాస్సా=జలధిప్రథిర్భూమిః' 'నేమిస్త్రీపాన్య త్పృథిఃపుమాన్' అ.) తనయా = కుమారియొక్క, (సీతయొక్కయనుట.)కరవిమర్ద=పాణిగ్రహణమునకు,పణ=ఉంకువయైన, దోర్విభవముగలవాఁడా!

పృథ్వీ. స్మరాసనశరాసనక్షపణసారదోర్బంధురా !
ఖరాదిమనరాదిమస్తవనికామమహాసింధురా !
పురాహితపురాహితప్రదరభూషితాశాంబరా !
పరాజితపరాజితప్రబలభార్గవాడంబరా ! 67

గద్యము. ఇదిశ్రీమద్రామచంద్రచరణారవిందవందన పవననందన ప్రసాద సమాసాదిత సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్య సర్వంకషచతుర్విధ కవితానిర్వాహకసాహిత్యరసపోషణ రామరాజభూషణప్రణీతంబైన హరిశ్చంద్రనలోపాఖ్యానం బను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.


టీక. స్మరా...బంధురా-స్మరాసన = శివునియొక్క, శరాసన=వింటియొక్క, క్షపణ=విఱుచుటయందు, సార=బలముగల, దోః=(దీర్ఘ)బాహువులచేత, బంధురా=మనోహరుఁడవైనవాఁడా! ఖరా...సింధురా-ఖరా=ఖరాసురుఁడు, ఆదిమ=మొదలుగాఁగల, నరాది=రాక్షసులయొక్క, మస్త=శిరస్సులనెడు, వనికా=వనములకు,మహాసింధురా=మహామదేభమైనవాఁడా! పురాహిత...శాంబరా-పురా=ముందుగా, అహిత పుర=శత్రుదేహములయందు, అహిత=ప్రయుక్తములైన, ప్రదర = బాణములచేత, భూషితమైన, ఆశా=దిక్కులు, అంబరా=ఆకాశమును గలవాఁడా ! పరాజిత... బంబరా-పరాజిత=నిరసింపఁబడిన, పరులచేత, అజిరమైన, ప్రబలమైన, భార్గవాడంబరము గలవాఁడా!

వ్యాఖ్యాతృ గద్యము. ఇది శ్రీహనూమద్వరప్రసాదలబ్ధసారస్వతపాత్ర భారద్వాజ గోత్రపవిత్రచిత్రకవిపెద్దిరాజతనూజ పురాతనాధునాతనకవిన ప్రబంధార్థబోధన సమగ్రమానసాంభోజబుధజనవిధేయానంతయనామధేయవిరచితం బైన హరిశ్చంద్రనలోపాఖ్యానప్రకాశిక యను వ్యాఖ్యానంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీరస్తు

హరిశ్చంద్రనలోపాఖ్యానము

చతుర్థాశ్వాసము



రామచంద్ర! రావణ
వారణ[1]దారుణమృగేంద్ర! వందీకృతవా
ణీరమణశివమహేంద్ర! ధ
రారంజనసుగుణసాంద్ర! రణనిస్తంద్రా! 1

టీక. సులభము.

వ. అవధరింపుము మృకండునందనుండు పాండునందనున కిట్లనియె. 2

టీక. సుగమము.

మ. జనియించెఁ బహుపద్మినీరుచులతో సంధించె సాహస్రకాం
చనగౌరద్యుతులఁ వహించె వివిధాశావ్యాప్తి నత్యంతరా
గనిరూఢిఁ దుది[2]ముట్టి వెన్కఁ నపరాగప్రక్రమం [3]బూన మే
లనఁ జూపట్టఁ గషాయితాంబరయుతుండై భాస్కరుం డయ్యెడఁ.

టీక. రెంటనుసము.

పహుపద్మినీరుచులతోఁ-బహు=అధికములైన, పద్మినీ=పద్మలతలయందలి, రుచులతోఁ=వికాసములతోడ, సాహస్ర...ద్యుతులఁ-సాహస్ర=సహస్రసంఖ్యాకమైన, కాంచనమువలె, గౌర=ఎఱ్ఱనైన, ద్యుతులఁ, వివిధాశావ్యాప్తిఁ - వివిధములైన, ఆశా=దిక్కులయందు, వ్యాప్తిఁ=వ్యాపించుటను, అత్యంతరాగనిరూఢిఁ-అత్యంతమైన, రాగ=రక్తిమయొక్క, నిరూఢిచేత, అపరాగప్రక్రమంబు-అపరాగ=పశ్చిమగిరియందు, ప్రక్రమంబు=నిలుచుటను, కషా...యితాంబరయుతుండు-కషాయిత=ఎఱ్ఱగాఁ జేయఁబడిన, అంబర=ఆకాశముతోడ, యుతుండు, ఐ, భాస్కరుండు=సూర్యుఁడు. ఇందలి యప్రకృతార్థము. (ధ్వన్యర్థము.) భాస్కరుండు=భాస్కరుఁడను నొకా

---

1 ధారణ, 2 ముట్టి, 3 బూని.

నొకపురుషుఁడు, బహు...లతో=అనేకములైన, పద్మినీజాతిస్త్రీలయందలి, రుచు లతో=ఆసక్తులతో, సాహస్ర...ద్యుతులక్-సాహస్ర = సహస్రసంఖ్యాకలైన, కాంచనగౌరద్యుతులక=స్త్రీలను, వివి...వ్యాప్తిక-వివిధములైన, ఆశా=కోరికల యొక్క, వ్యాప్తిని, అత్యంత...నిరూఢిక-అత్యంతమైన, రాగ = అనురాగము యొక్క, నిరూఢిక, అప...ముంబు-అప=అపగతమైన, రాగ=అనురాగముయొక్క, ప్రక్రమంబు=విరక్తిక్రమంబనుట. కషాయితాంబరయుతుండు = కావికోకలతోడ, యుతుండు=కూడుకొనినవాఁడు, ఐ (సన్యసించినవాఁడై యనుట).

చ. పులుఁగులుసాలుగట్టుకొనిపోదొడఁగెఁ ముడిఁగెఁ బయోజముల్
దొలినుడిమానికంపుగని దోరగిలెఁ నొగిలెఁ రథాంగముల్.
జిలిబిలిమ్రోల నల్దెసలఁ జేకొనియెఁ జనియెఁ మరీచికల్
గలువలవింతనవ్వుమొలకల్ దొరసెఁ విరిసెఁ బ్రకాశముల్. 4

టీక. సుగమము. రెండర్థములను సమము.

చ. తనపయి రాజు రా వెసఁ బతంగుఁడు గాలవశార్తి నేగుచో
మునుకొని కప్పుమూఁక వెనుముట్ట మహోనిధిపత్ని గావునఁ
జన కెడ లేచి తా మఱలి చాయ మహోన్నతిఁ జూపఁ జూచి ది
గ్గనఁ దుద గట్టు లెక్కినఁ దదంశుబలం బడఁగెఁ విలక్షితఁ. 5

టీక. రెంటను సమానము.

రాజు=చంద్రుఁడనెడురాజు, కప్పుమూఁక = చీఁకటిగుమి యను నల్లప్రజలు, మహోనిధిపత్ని-మహోనిధి=సూర్యుఁడనెడు ప్రతాపనిధియొక్క, పత్ని = వీరపత్ని యనుట. కావున, మహోన్నతిఁ=ధైర్యమునునాధిక్యమును, తదంశుబలంబు-తత్ = ఆసూర్యునియొక్క, అంశు=కిరణములనెడు, బలంబు=సేన, విలక్షితఁ=అతివిస్మయ యుక్తమైన లజ్జచేత, ('విలక్షోవిస్మయాన్వితే' అ.) విలక్షుబ్దమునఁతిలజ్జాపంతుఁడని చెప్పుటకు మురారి వ్యాఖ్యానమున— ("ఆత్మనశ్చరితేసమ్యక్ జ్ఞాతేఽన్యైర్యస్యజా యతే,అపత్రపాఽతి మహతీసవిలక్ష ఇతి స్మృతః."నిఘంటుసారము.)అనియున్నది.

స్రగ్ధ. పరగోత్రవిభ్రమాస్పదమిత్రవిక్షేపి
వారుణీశోణాక్షివలన మనఁగ
శమితద్విజోన్మేషసమయభిల్లనిపాతి
తపతంగకీలాలధార యనఁగ
శరధిసంవేశసాదరకమలాప్తలో
కావనన్యస్తచక్రార్చి యనఁగ
నూష్మాంతతరళతాయుతహంసమండలో
చ్చాటన చంచలాకోటి యనఁగ

గీ. నంబునిధి తోయదృశ్యాత్మబింబజనిత
పరతురగభావనాలోలభానురథ్య
ఖురవిధూతాస్తగిరికక్షోద మనఁగ
సంజకెంజాయ తారకాసరణిఁ బొదివె. 6

టీక. రెంటను సమానము.

పర...వలనము-పరగోత్ర=ఆస్తాద్రియందలి, విభ్రమమునెడు, పర=అన్యస్త్రీయొక్క, గోత్రవిభ్రమ=నామస్ఖలనమునకు, ('గోత్రంతునామ్నిచ'ఆ.) ఆస్పదమైన, మిత్ర=సూర్యుఁడనెడు ప్రాణసఖుని, విక్షేపి=ఆక్షేపించుచున్న, వారుణీ = పశ్చిమదిశ యొక్క.

శమిత...ధార - శమిత = శమింపఁజేయఁబడిన, ద్విజోన్మేష = పక్షివిజృంభణ మనెడుబ్రాహ్మణోన్మేషముగల, సమయ=సాయంసమయమునెడు, భిల్ల=కిరాతునిచేత,నిపాతిత=పడఁగొట్టఁబడిన, పతంగ=సూర్యుఁడనెడు పక్షియొక్క, కీలాలధార=రక్తధార.

శరధి...చర్చి-శరధిసంవేశమందు, సాదరుఁడైన, కమలాప్త=సూర్యుఁడనెడు విష్ణువుచేత, లోకాపన = లోకసంరక్షణముకొఱకు, న్యస్త = ఉంపఁబడిన, చక్రము యొక్క, ఆర్చి=జ్వాల.

ఊష్మాంత...కోటి-ఊష్మాంత = వర్షాకాలమునందు, తరళతా = చాంచల్యము తోడ, యుత=కూడిన, హంసమండల=సూర్యమండలమనెడు హంససంఘమునొయొక్క, ఉచ్చాటనముగల, చంచలా = మెఱుపులయొక్క, కడమనులభము. (ఇందుఁ బరస్త్రీయొక్క గోత్ర మనుచోఁ బరాశబ్దమునకుఁ బుంవద్భావమువచ్చి ఆకారాంతమైనది. ఇందుకు— 'సర్వనామ్నోవృత్తి మాత్రే పుంవద్భావః' అని వ్యా. వృత్తి).

సీ. పతి చన్నదిక్కు తప్పక చూచి యఱచుఁ గాం
తుని మాటి తే లని దూఱుకరణి
మగఁ డున్నతొంటితామరఁ జేరు సదృశరే
ఖాన్మేషమున నడలార్చుకరణిఁ
గాంతము క్తబిసముఁ గబియ [1] గామదిమెచ్చు
నాస్యముద్రామృతం బంచు కరణి
సైకతాంకితనాథచరణ మక్కునఁ జేర్చు
ననఘురక్తోయంత్ర మునుచుకరణి

గీ. నబ్జబాంధవుఁ డరుగుచో నాప్తబుద్ధి
నాత్మవసుజాల మునిచిన నంతరంగ

---

1. గాముడు మెచ్చు.

సరణి నిది దా లెచ్చెనో యనఁ బరితపించుఁ
గవవదలి సంజ నొక్క జిక్కవ వెలంది. 7

టీక. సుగమము. రెంటికిని సమానము.

చ. అరయ రజోరుణావరణ యయ్యెఁ బ్రియుం బగలెల్లఁగూడి త
త్కరజసమృద్ధిమీఱి నది దా నతిరాగిణియంచుఁ గల్వ లో
నరయఁగ యోజితాధరదళాంచలయై ముఖముద్ర గాంచి తా
మరకొమరాలు మాఱె వళిమండలిపేరిటి కప్పు లన్నియున్. 8

టీక. రజోరుణావరణ-రజః=పుప్పొడిచేత, అరుణ=ఎఱ్ఱనైన, ఆవరణ = ఆవరణ ప్రదేశముగలది, అయ్యె, (చెఱఁగుమాసినదై యుండినదనుట.) తత్కరజసమృద్ధి-తత్ =ఆప్రియునియొక్క, కరములవలన, జ=పుట్టిన, సమృద్ధి, అతిరాగిణి = అత్యంత రక్తిమగలది (అత్యంతానురాగముగల దనుట.) యోజి...చల-యోజిత=కూర్పఁబడిన, అధర=అధోభాగమునందలి, దళాంచలములనెడు, యోజితమైన, అధరదళాంచల=ఓష్ఠ దళాంచలముగలది,ని, ముఖముద్రక్ = అగ్రముకుళనమనెడు నోరుమూసికొనుటను, తామరకొమరాలు=తామరయనుజవ్వని, వళి...కప్పులు-వళిమండలిపేరిటి = వళిసంఘ వ్యాజముగల, కప్పులు=దంతక్షతములు, ఇందు దంతక్షతములు నలుఫుగఁజెప్పినందుకుఁ బ్రయోగము.—

శ్లో. "కిమియుం కాళిమాబాలే! పక్వబింబాధశోభవ,
పీత్వాధరామృతం శేషే, వల్లభోముద్రికాందదౌ." మతీయుఁ:—

చ. పవడమువోఁదఁ గస్తురి యిభస్ఫుటకుంభమువోఁద నంకుశ
ప్రవితతకేళ లొప్పెసఁగ భావజనూత్నశరక్షతంబు లీ
యువతికి భూషణస్ఫురణ నొప్పుచు నున్నది చూడరమ్ము మా
ధ్రువపురనాథుమన్ననఁ బ్రరూఢత నొందినచిన్ని అన్నియున్. (రసాభరణము.)

మ. దివికిం ధాత్రికిఁ గాలకారకుఁడు జ్యోతిర్దీపరూపానురూ
పవిభూషానికురుంబకంబు రచియింపం బూని యంభోజబాం
ధవజాంబూనదసారముం జరమసంధ్యావహ్నిచేఁ గాఁచి య
ర్ణవతోయంబున నద్దె నిర్మల పొగ తోరం బై పయిం బర్వఁగన్. 9

టీక. కంటను సమము. సుగమము.

సీ. అంబరాంబుధిశాయి యరుణచక్రము వైవ
నుదధి వెల్వాడు దైత్యయూథ మనఁగ
సకలతార్థ్వదర్శకుఁ డంగగతి వాప
విశ్వంబు నలమునవిద్య యనఁగ

సమయసిద్ధుఁ డశేషజగదీక్షణముఁ గప్పఁ
బొడము రోదసి ముంచుకడలి యనఁగ
దినసింధుమథనసందీప్తమై యంధక
హరునిఁ గానమిఁ బొంగుగరళ మనఁగ
గీ. జండికాప్రాణనాథుఁ డఖండసాంధ్య
తాండవోద్దండదండపాదమునఁ బాఁచ
జగతిపై నంట వ్రాలిన గగన మనఁగ
దళముకొనియె దురంతసంతమసరాశి. 10

టీక. సకలతత్వార్థదర్శకుఁడు=సూర్యుఁడనెడుజ్ఞానోపదేశకుఁడు, అంగకతిక=అవయవరూపకిరణములయొక్క, ప్రసరణమనెడుశరీరగతిని, పాపక్=ఎడఁబాపఁగా, అశేషజగదీక్షణము = సూర్యుఁడనెడు సమస్తజగజ్జనులయొక్కదృష్టిని, కప్పక్, కనుకట్టుఁగట్టుగా ననుట. అంధకహరుని = తమోహరుఁడనెడు శివుని ('అసుకేథస్త్రిషుధ్వాంతే' నానా.)

సీ. వల్లవీరతిఁ జేలి వనమాలి యిచ్చిన
గగనధాత్రీసమాక్రమణశక్తి
మునివధూరతిఁ జొక్కి ముక్కంటి గూర్చిన
యఖిలలోకోపసంహరణపటిమ
గౌతమీరతిఁ బొంగి కౌశికుఁ డిడిన ది
క్ఫాళితదీశ గోపనవిభూతి
గురుసతీరతి నుబ్బి కుముదబాంధవుఁ డొసం
గిన మహాచిహ్న లక్ష్మీసమృద్ధి
గీ. యాత్మబిరుదాంకనములుగా నమరునట్టి
దివ్యపరమోపకారిఁ గీర్తింపనేర్చు
వారె మాదృశజను లంచు జారతతులు
పొగడఁ జోకటి జగమెల్లఁ బొదివికొనియె. 11

టీక. సుగమము.

చ. అపరపయోధిఁ బ్రొద్దుగడియారము గ్రుంక ద్విజాళి వ్రాయ న
చ్చపు పెలసంజతోఁపుతెర చా పెడలం దనరెం దమోభరం
బపుడు నుదంచితేందువదనాభ్రరమాకబరాభఁ బొల్చె నం
దపరిమితోడుపంక్తి సమయాధిపుఁ డుంచిన సేసఁబ్రా లనఁగ. 12

టీక. సుబోధము.

సీ. ఇనుఁ బాసి తమ మొందువినులచ్చిమై సంజ
చెలి నించుకపురంపుఁబలుకు లనఁగఁ
బతిరాక కిరులధూపము[1]నించి నింగికొ
ప్పున నిశాసతి దాల్చు నన లనంగ
గాఢాంధకారసాగర ముబ్బి దివిముట్టఁ
దవిలిన శు క్తిబృందము లనంగ
నంబరాబ్ధిఁ దమిస్రయము నారుఱముఁగూడ
నెదురెక్కు- బేడినకొదమ లనఁగఁ

గీ. గాలగురుఁడు హరిద్బాలికలకుసంత
మసమషీలు ప్తవరవర్ణమహితగగన
ఫలకమున వ్రాసిన లతాంతబాణబిరుద
పద్యరేఖిక లన నుడుప్రతతు లలరె. 13

టీ. ఇనక్ = సూర్యుఁడనెడుప్రియుని, తమము = చీకటియనెడుగ్లానిని, సంత...ఫలకమునక్-సంతమసమనెడు, మషీ=మసిచేత, లు ప్త=[2]కొట్టఁబడిన, వర=కుంకుమవంటి, వర్ణ=వన్నెయనెడు (సంధ్యావర్ణమనుట.), వర=శ్రేష్ఠములైన, వర్ణ=అక్షరములుగల, మహితమైన, గగనమనెడు, ఫలకమునక్=పలకయందు.

గీ. అపరదిశ యిర్ల్లచూపుల నభ్రతిలక
శాఖినుడుసూనములు నింప శక్రదిశయు
పొడుపుమలపొన్నపై నెలపువ్వు గొలక
నెలకొన నొకింత నగియె నాఁ దెలుపు దోఁచె. 14

టీక. సుగమము. గొలక=(పూల) గుత్తి.

సీ. సితదంతిమదదంతురతమిస్రపంకాస్తిఁ
దనరుతొల్లైస కమ్మిదాఁక డిగియె
విమలాంశువాలుకావితతిఁ దత్సంక మిం
కఁగ నవ్వల సగంబు గానఁ బడియె
మోలఁ దారకశిలాజాలకీలన[3]సమ
న్వితనభోవీథి నచ్చెఱుపడియె

---

1 నించికొప్పున నలినికాసతి. 2 గట్టనచేయఁబడు. 3. సమున్వితనభోవీథి నచ్చెరువుపడియె (పూర్వముద్రణము); సమంచితనభోవీథి నచ్చెరువుపడియె; సమన్వితనభోవీథి నచ్చెఱుకపడియె; సమన్వితనభోవీథి నంచెఱుకపడియె (వ్రాతప్రతులు).

వరపాతపీడితాధ్వగజాతరుధిరప
రంపరఁ దోరంపుఁగెంపుఁ గనియె
గీ. భళిర భువనజయాభంగచలదనంగ
మంగళశతాంగఘటితరథాంగ మనఁగ
రేక గ్రై సగ మై బింబ మై కరంబి
తారుణచ్ఛాయఁ బొల్చె నేణాంకమూ ర్తి. 15

టీక. సుగమము.

చ. కళలకు నిమ్ము సొమ్ము సెకకంటికి మింటికిఁ జెన్ను వెన్ను తో
య్యలిసయిదోడు కూడు దివిజాళికి హేళికి జంట తుంటవిల్
గలదొలవిందుపొందు విరిగల్వకుఁ జల్వకు నిక్క రిక్కరో
వెలఁదుల సీవి బావి రుచివీచికిఁ బ్రాచికివచ్చెఁ జెచ్చెరఁ. 16

టీక. సులభము.

శా. ప్రాలేయాంశుఁడు ప్రాగ్వధూఘుసృణతా స్రుచ్ఛాయ సద్యోమిళ
ద్దిగ్వ్యాలక్ష్మారభసోపగూహబహుచాతుర్యంబుచే డించి త
త్కాళీసంకలితాంకుఁ డై నిజకర క్రీడాగతిం గప్పెఁ దా
రాలోకంబుల నించె నిగ్గుకపురం బాశాచకోరాక్షులఁ. 17

టీక. తారాలోకంబులఁ-తారా = చుక్కలయొక్క, ఆలోకంబుల(ఁ)= తేజస్సులనెడుచూపులను, ఆశాచకోరాక్షులఁ-ఆశా=దిక్కులయొక్క, చకోరములను, అక్షులఁ = నేత్రములయందు (ఇటఁ జంద్రునియందు భూ ర్తనాయకత్వము స్ఫురించు చున్నది).

చ. చనియె మహూ ర్తమాత్రమున శక్రదిశాకృతరాగ మేఁగె న
య్యనుపమతారకారుచియు నంజక లో నుడురాట్కరోపరం
జనములు గంటి నేన యని సారెఁ గుముద్వతి నవ్వఁ బర్వ్వ త
ద్ఘనకుముదా ప్తదీధితియె కౌముది నా నెగడెఁ జగంబునఁ. 18

టీక. శక్రదిశాకృతరాగము-శక్రదిశయందు, కృతమైన, రాగము = రక్తిమ (అనురాగమనుట), తారకాకారుచిఁ=తారకలయందలి తేజమును, (ప్రేమ యనుట) ఉడురాట్కరోపరంజనములు-ఉడురాట్ = చంద్రునియొక్క, కర = కిరణముల యొక్క-, ఉపరంజనములు, (హస్తోపలాలనము లనుట.) తద్ఘన...దీధితియొ-తత్ = కుముద్వతియొక్క-, ఘన = అధికమైన, కుముద=కలువలచేత, ఆ ప్త=పొందఁబడిన, దీధితియొ=కాంతియే, కౌముది, నాఁ=అనఁగా, నెగడెఁ. (కుముదసంబంధమైనదీధితి కౌముదిగానయ్యెననుటఁగుముదాప్తునిదీధితి కౌముది యగునేకదాయని తోఁచుచున్నది.)

మ. అలఘుశ్రీయుతగాత్రుఁ బుత్రుఁ గని దుగ్ధాంబోధి యుద్యన్నిర
ర్గళవీచీభుజపాళి నెత్తి యెగురం గా వైచి ముద్దాడఁ ద
త్కులకాంతామణి గంగయుం బొదివి కోర్కుల్మీఱ నుప్పొంగ నా
నలరె న్వెన్నెల తన్నుదశ్రు లన నీహారంబు లొల్కెన్ వెసన్. 19

టీక. సుగమము.

ఉ. వెన్నెలపాలవెల్లి యలవెన్నునిఁ బూనిన తెల్లదీవి శీ
వి న్నెలకందుతో నడరె వేమఱుఁ దద్రుచిఁ జిక్కి సద్గుణం
బెన్నికఁ గాంచె మించుగనియెం గరబృందములందు నచ్ఛతా
సన్నత దివ్యమేఘములజాడ హిమామృతవృష్టి నించుచున్. 20

టీక. సులభము.

సీ. వలిజక్కవకె కాదు వడి నడల్ సనమి యం
ఘీయరత సైన్యారిణీసమితి కెల్ల
నెలచట్టునకె కాదు నెఱి జల్లు మనుట పాం
థమితోదరీమానసముల కెల్లఁ
బుప్పాస్త్రునకె కాదు పోటు సంధిల్లుట
కలశసాగరతరంగముల కెల్లఁ
దరుణరాజి కె కాదు దగుననున్ను లెడలమి
యమితభోజన చకోరముల కెల్లఁ
గీ. గగనభాగంబునకె కాదు కప్పుసడలు
టతుల రతిలోల బాలాంగలతల కెల్ల
ననుచు సఖిలజనంబులు నభినుతింప
నిండు వెన్నెల తెలినిగ్గు నిట్టివొడిచె. 21

టీక. ఆడలు=దుఃఖము, నడలు=చరించుట, నెలచట్టు = చంద్రకాంతపు టాయి, నెఱిజల్లు=నీటిచాలు, మనుట=అభివృద్ధియగుట, జల్లుమనుట = దిగులగుట, పోటుసంధిల్లుట = పోటెత్తుట, అన్నులు=స్త్రీలు, అన్నులు=మత్తిల్లుటలు, కప్పు=అచ్ఛాదనము.

క. ఆ రేయి వార లందఱు
భూరిగణోజ్జ్వలగభీరపుష్కరతటినీ
తీరగతాపారలతా
గారవితానములనుండి కనుమోడ్పుతఱిన్. 22

టీక. వారి. భూరి...వితానములక్-భూరి=అనేకములైన, గుణ=పవిత్రత్వాది గుణములచేత, ఉజ్జ్వలమై, గభీరమైన, పుష్కరతటినీ=నాకనదియొక్క.

నల. భూరి...వితానములక్-భూరిగుణ=నైర్మల్యాదిగుణములచేత, ఉజ్జ్వలమై, గభీరమయిన, పుష్కర=ఉదకముగల, తటినీ=నదియొక్క.

సీ. అతిశంబరదరేఖ నగకోటి నొరసి యె
కువగాననలరాశి గురిసికొనుచు
ఘనరాగపద్మినీగణముఁ జెంది తదీయ
సరసపుష్కరముద్ర లరసికొనుచుఁ
బరగంధవారణప్రౌఢిమించు మహాసి
తాభ్రము ల్వీరియంగ నలమికొనుచు
నఖిలజీవనభంగదాత్మఖేలనములఁ
గువలయావలనంబు గూర్చికొనుచు
గీ. ననిమిషేశ్వరహ్రాదినీఘనరసైక
బంధురసితోర్మికాప్రకంపనము లతిమ
దాంధసారంగములు చచ్చి యచట వారి
బహుతరశ్రమసంస్తిఁ బొఁదుఁ ద్రోలె. 23

టీక. వారి. అతిశంబరదరేఖక్-అతి=అతిక్రాంతమైన, శంబరద = జలదముల యొక్క, ('నీరక్షీరాంబుశంబరమ్' అ.) రేఖక = పంక్తిగలదాని, ('శ్రేణీరేఖాస్తు రాజయః'అ.) అభ్రంకష మైనదనుట. అగకోటి = వృక్షములసమూహమును, ననల రాశిక=పుష్పరాశిని, కురిసికొనుచు, ఘన...గణముక-ఘనమైన, రాగ=రక్తిమగల, పద్మినీ=పద్మలతలయొక్క, గణమును, చెంది, తదీయ...ముద్రలు-తదీయ=ఆపద్మలతా సంబంధమైన, సరస=మకరందసహితములైన, పుష్కర=పద్మములయొక్క, ముద్రలు= ముకుళనమును, పర...ప్రౌఢిక-పరగంధ-ఇతరగంధములయొక్క, వారణ=నివారణ యందలి, ప్రౌఢిచేత, మించునట్టి, మహాసితాభ్రములో = కర్పూరపుటనఁటిచెట్లను, అఖిల...ఖేలనములక-అఖిలమైన, జీవన=ఉదకములకు, భంగ=కర్షణను, ద= ఇచ్చు చుండెడు, అత్మఖేలనములక, కువలయావలనంబుక-కువలయములయొక్క, అవల నంబుక=ఈషచ్చలనమును, అనిమి...ప్రకంపనములు-అనిమిషేశ్వరహ్రాదినీ = గంగా నదియొక్క, ఘనరస=ఉదకమందలి, ఏక=ముఖ్యములైన, బంధురములైన, సితో ర్మికా=శుభ్రతరంగములయందలి, ప్రకంపనములు=వాయువులు, ('వాయూప్రకంపన మహాబలాఃఅ. కే.) అతిమదాంధసారంగములు - అతిమదాంధములైన, సారంగ ములు=తుమ్మెదలుగలవి, (వాయువునకు విశేషణము.) వారబహు...సక్తిక-వారి= ఐరావతాదిదంతులయొక్క, బహుతర మైన, శ్రమ = బడలికయొక్క, సంసక్తిని,

ఇందుఁ గర్పూరవాచకమైన సితాభ్రిశబ్దమును గర్పూరతరువాచకముగఁ జెప్పఁబడు టకుఁ బ్రయోగము.—

"ఘనసార కానవే ఘనసారశోభిత, బంధూక కానవే బంధుమిత్ర."
(10. స్క్రం. భాగ.)

నఁ. అతిశంబరదరేఖక్-అతిశంబ=వజ్రాయుధము నతిక్రమించిన, ('శతకోటి స్వర్వరుశ్శంబ' అ.) రదరేఖక్=దంతరేఖచేత, అగకోటిక్-అగ=పర్వతములయొక్క, కోటిక్=అంచును, అనలరాశిక్=అగ్నిరాశిని, ఘన...గణముక్-ఘనమైన, రాగ=అనురాగముగల, పద్మినీ=ఆఁడేనఁగులయొక్క ('ఇభస్తంబేరమఃపద్మినీ'అ.) గణమును, చెంది, తదీయ...ముద్రలు-తదీయ=ఆకరేణుసంబంధమైన, సరసములైన, పుష్కర=తుండాగ్రములయొక్క, ముద్రలు, పర...ప్రౌఢి(క్)-పరగంధవారణ=ఇతరమదగజములయొక్క, ప్రౌఢివంటిప్రౌఢిచేత, మించుమహాసితాభ్రిముల్-మహత్ అసితాభ్రిముల్=నీలమేఘములను, అఖిల...ఖేలనములక్-అఖిలమైనవారియొక్క,జీవనములకు, భంగమును, ద=ఇచ్చెడు, ఆత్మఖేలనములచేత, కువలయావలనంబుక్-కువలయ=భూవలయముయొక్క, అవలనంబుక్=చలనమును, అనిమిషేశ్వర...కంపనములు-అనిమిషేశ్వర=ఇంద్రునియొక్క, హ్రాదినీ=ఐజ్రాయుధముయొక్క. ('హ్రాదినీవజ్రమస్త్రీ' అ.) ఘనమైన, రస=ధ్వనులకు, ఏకబంధు = కేవలబంధువులైన, రసిత = బృంహితధ్వనుల యొక్క, ఊర్మి కా=పరంపరలచేత, ప్రకంపనములు = కంపింపఁజేయునట్టివి. అతి... రంగములు-అతిమదాంధములైన, సారంగములు=ఏనఁగులు, వారిక్=ఆ తెరువరులను, బహుసక్తిక్-బహుతర=అతివేగముయొక్క,శ్రమ=పరిశ్రమముయొక్క,సంసక్తిచేత.

ఉ. దీపితతారమౌక్తికతతిక్ గగనాపథవాటిఁ బొపి కా
లాపణికుండు వేగ విపులాచ్ఛకరండమునందు నించి రా
జాపగమం బెటింగి బలహారిదెసక్ నెలకొల్పె నాఁగఁ బ్రా
గ్దీపవతీసితాబ్జ మగు వేఁగురుఁజుక్క వెలింగె నయ్యెడక్. 24

టీక. రాజాపగమంబు-రాజ=చంద్రుఁడనెడు ప్రభువుయొక్క, అపగమంబు=పోవుటను, బలహారిదెసక్-బలహారి=ఇంద్రుఁడనెడు బలశాలియొక్క, దెసక్=దిక్కునందు, (అచ్ఛకరండము=గాజుబుడ్డి).

మ. తరణిం దత్సమయప్రతీక్షణవినిద్రప్రౌఢి మెప్పించి త
ద్వరలబ్ధారుణదీప్తి మాళిఁ గొని తత్త్రిలోక్యరక్షాత్రయీ
పరిణామత్రిగుణత్వవైభవము దోఁపక్ సారెఁ గీర్తించువై
ఖరిమ్రోసెక్ జరణాయుధంబులు త్రిరేఖాభుగ్నకంఠార్భటిక్. 25

టీక. సుగమము.

చ. లలితరసోపభోగదశలక్ రహి వీడ్కొని జర్జరాకృతిక్
దెలతెల్ల నై వడంకు కులదీప మపాకృతరశ్మిబంధముక్
గళితశిఖాప్రకాండమును గాఁ గని తత్తపనీయ కాంతియుక్
దలఁగి విరాగియై సవితృధామము సేరఁ గడంగె నయ్యెడన్. 26

టీక. రెంటనుసమానము.

లలిత...దశలక్-లలితమైన, రస=చమురుయొక్క ("శృంగారాదౌ కషాయా దౌ ఘృతాదౌ చలితే జలే. నిర్యాసే పారదే రాగే వీర్యే చ రస ఇష్యతే" ధనంజయ నిఘంటువు.) ఉపభోగ=అనుభవించుటగల (చమురును బీల్చియనుట), దశలక్=వత్తులను, రహి, వీడ్కొని=విడిచి, కులదీపము=గృహమందలిదీపము ('కులంగృహేచ' అ. శే), అపా...బంధముక్-అపాకృత=పోఁగొట్టఁబడిన, రశ్మిబంధముక్ = తేజోబంధముగలదియు, గళితశిఖాప్రకాండమును-గళితమైన, శిఖాప్రకాండమును = శ్రేష్ఠమైన జ్వాలకలదియు, కొక=కొఁగా, కని = చూచి, తత్తపనీయ కాంతియుక్-తత్ = ఆదీపమందలి, తపనీయ - సూర్యసంబంధమైన, కాంతియును, విరాగ = విశేషమైన రక్తిమగలది, వి, సవితృధామముక్=సూర్యతేజమును.

ఇందలి యప్రకృతార్థము.

లలిత...దశలక్-లలిత=రసములయొక్క, ఉపభోగ = అనుభవమందలి, దశలక్=అవస్థలను, (విషయరసావస్థలననుట.) రహి(క్)= తెలివిచేత, వీడ్కొని = విడిచి, కులదీపము, వంశదీపకుఁడనుట. అపా...బంధముల్క-అపాకృతమైన, రశ్మిబంధముక్=యజ్ఞోపవీతముగలవాఁడును, గళి...కొండముక్-గళితమైన, శిఖాప్రకాండమును=శిఖగలవాఁడును, కొక,జందెములను,సిగను,తీసి(సన్న్యసించినవాఁడు కొఁగాననుట.), తత్త...యుక్, తత్=ఆసన్న్యసిద్ధమైనకులదీపకునియొక్క, తపనీయకాంతియుక్=వనితయును,సవితృధాము=తండ్రియిల్లు ('జనకస్సవితా పితా'శాశ్వతము).

మ. జలజాప్తుఁడు శార్వరాహత జగత్సంధానపారీణతన్
నలువై రా సమయాధికారి విలసన్నాళీకపీఠిన్ బహి
ర్దళరత్నోపటలగ్నభృంగజతుముద్ర వాపి తత్కర్ణికా
వలయంబున్ గయిసేసె నుద్గతరజోవర్గంబు మేల్కట్టుగన్. 27

టీక. శార్వ...ణతక్-శార్వర=అంధకారమునెడుక్రూరులచేత, ('శార్వరంత్వం ధృతమసి ఘాతుకే భేద్యలింగకమ్' అ.) ఆహతమైన, జగత్తుయొక్క, సంధానమందలి, పారీణతచేత, నలువై=బ్రహ్మయై,

చ. కుముదిని వేగునంతకు నకుంఠితకమ్రక ళావిలాసి యౌ
రమణునితోఁ బెనంగి మకరందకణశ్రమవారి జాఱఁగా
విమలమృదుచ్ఛదావరణవేష్టిత మై నిదురించుచో నయు
క్తము రొద సేయు టంచు నరుగందొడఁగెఁ సరసాళివర్గముల్. 28

టీక. రెంట నొక్కరీతిగ నే.

అకుంఠిత...విలాసి-అకుంఠితములైన, క్రమ = మనోహరములైన, కళా = కళ లనెడు కోమకళయొక్క, విలాసి=విలాసముగలవాఁడు, ఔ, రమణునితో=ప్రియుఁడైనచంద్రునితో, సర...వర్గముల్-సరసమైన, ఆళివర్గముల్ =తుమ్మెదగుంపులనెడు, సరపాళి=సరసులైన సఖులయొక్క, వర్గముల్ =సమూహాములు.

శా. కామాస్త్రం బయి వేఁగునంతకు మముఁ గాఁటించె నే ట్లట్లఁ తా
నామోదం బరి తెల్వివీడి తొగ ద్రైన్యంబందెఁ దోడ్తోన నా
ధామార్థాచరణంబు రిత్త చనునే యంచుఁ రథాంగాంగనా
స్తోమంబుల్ రహిఁ గేరె నాథబుళనోద్భూతప్రమోదార్భటిఁ. 29

టీక. రెంటను సమము.

చ. అతినవపల్లవోజ్వలతరాంబర యౌ తొలుసంజ గబ్బి బో
యెతతటి వేచి వింటఁ గదియించిన వేగురుఁజూక్క యుంట ను
ద్ధతగతిఁ దద్ద్విజాధిపతిదారఁదమిం గెడపం దదండసం
హతిక్రియఁ చారక ల్సెదర నండజకోటి భ్రమించె నల్లడన్. 30

టీక. రెండర్థముల సమానము.

అతి...రాంబర-అతినవమైన, పల్లవ = చిగురుటాకువలె, ఉజ్జ్వలతరమైన, అంబర=ఆకాశమునెడు వస్త్రముగలది, ఔ =అయిన, వింటన్ = విన్న (ఆకాశము) నెడు వింటియందు, తద్వి...దారన్-తత్ =ఆ ప్రసిద్ధుఁడైన, ద్విజాధిపతి = చంద్రుఁడనెడు పక్షిశ్రేష్ఠముయొక్క, దారన్ =భార్యయగుదానిని, తమిన్ =రాత్రిని. (ఉంట=ఉండఁ.)

శా.ఆశాదైన్య దశానివారక సరాగాలోక యై మించు నా
కాశశ్రీ యిరుచక్కిఁ బూర్వచరమగాత్రాఖ్య దంతావళా
ధీశద్వంద్వము మాళిఁ బూను భువనాధిష్ఠానకుంభంబులో
నా శోభిల్లె రవీందు బింబము లొగిం దత్తద్దిశాంతంబుల్. 31

టీక. రెంటను సమానము.

ఆశా...లోక-ఆశా=దిక్కులయొక్క, దైన్యదశలను, నివారక=పోఁగొట్టునదియై, సరాగ=రక్తిమముతోఁగూడుకొనిన, ఆలోక = తేజస్సులనెడు, ఆశా...లోక-ఆశా=

కోరకఅవల్లనైన, దైన్యదశను, నివారించునదియై, సరాగ = అనురాగముతోఁగూడుకొ
నిన, ఆలోక=చూపుగలది, ఐ, మించు...చక్కి-మించుచుండెడు, ఆకాశశ్రీ =
ఆకాశలక్ష్మియొక్క, ఇరుచక్కి = రెండుపార్శ్వములను, భువ...కుంభంబులో -
భువన=లోకములనెడు ఉదకమునకు, అధిష్ఠానంబులైన,కుంభంబులు+ఓ =కలశములో.

మ. దినలక్ష్మీవసుభూషణంబులు సముజ్జ్వలప్రదోషాప్తి ధా
వనశీర్ణంబు లడంచి రంచు సడి మోవం బ్రాక్సితీచీవధూ
జనము ల్వానినదివ్యదీపములయోజం బొల్చి రక్కొందు లా
త్మనవోన్మేషనిమీలనస్థితులఁ దత్సామాన్యముం దెల్పుచున్. 32

టీక. రెంటనుసమము.

దిన...ణంబులు-దినలక్ష్మియొక్క, వసు = కిరణములనెడు బంగారముయొక్క,
భూషణములు, ప్రదోష...శీర్ణంబులు-ప్రదోష=సాయుంకాలమునెడు, నధికదోషము
గలవారియొక్క, ఆప్తి=పరిప్రాప్తివల్లనైన, ధావనముచేత, శీర్ణంబులు=జాఱినవానిని.

సీ. తోలిమిన్కచెలు లాడు తలిరాకుటయ్యెలఁ
జేర్చిన పగడంపుఁ జేరు లనఁగ
రాజు పై నెత్తిన ప్రత్యూషవిభుచంద్రి
కగుడారు పట్టుపగ్గంబు లనఁగ
బూర్వాదిశాలక్ష్మి పూను బంగరుతమ్మిఁ
దళుకొత్తునున్నిద్రదళము లనఁగ
మునుగట్టుసులు తానిమోలఁబట్టిన యింద్ర
గోపంపుఁ జెల్లి కెంగుచ్చులనఁగఁ
గు. కుక్కుటవ్యూహకాహళి ఘోషబిరుద
శాలివాసరయోధాగ్రసరసరాగ
ఫలక మాంజిష్ఠచామరప్రతతు లనఁగ
నవ్వారవిరోచు లల్లన నభముఁ బ్రాకే. 33

టీక. రెంటికిని సమము.

రాజుపైక=చంద్రుఁడనెడురాజుమీఁద, ఎత్తిన=దండెత్తిన, ఇంద్రగోపంపు
చెల్లి = ఇంద్రగోపపుఁ బట్టుగొడుగుయొక్క.

గీ. అపుడు శుచిసార్థహితవృత్తి యానరపతి
యువతియతిపాకదశ లోర్చి యొక్కగత వ

నాంతనిఖిలకంటక వారణా ర్తి నెడలి
భూరిధర్మావహసుబాహుపురము జెందె. 34

టీక. హరి. అప్పుడు, శుచి...వృత్తి-శుచి = పవిత్రులైనవారియొక్క, పార్థ= సమూహమునకు, హిత మైన,వృత్తి=వర్తనముగలవాడు, ఆనరపతి=ఆహరిశ్చంద్రుడు, యువ...దశలు-యువతి=చంద్రమతి, యతి = నక్షత్రకుడు, పాక=పిన్నవాడు (లోహితాస్యుడనుట), వీరలయొక్క, దశలు=అవస్థలు, ఓర్చి=సహించి, వనాంత... ర్తి-వనాంతమందలి, నిఖిలమైన, కంటక = వైతాళాదిక్షుద్రశత్రువులయొక్క, వారణమందలి, ఆర్తి = ఆయాసమున, కెడలి, భూరి...పురము-భూరిధర్మా= సువర్ణధనువును, (మేరువు) ఆవహ=ధరించిన, సుబాహు=మంచిబాహువులు గలవాని (శివుని)యొక్క, పురము=కాశీపురమును, చెందెను.

వల. ఆపుడు, ఆనరపతియువతి=ఆరాజపత్ని (దమయంతి యనుట), శుచి... వృత్తి-శుచియనువానియొక్క, పార్థ=వర్తకజనసమూహమునయొక్కయు, హితవృత్తి= హితాచరణముగలది (దమయంతివిశేషణము.) అతిపాకదశలు-అతిపాక = పాకము నతిక్రమించిన (ముదిరినవనుట.) దశలు=అవస్థలు, ఓర్చి, వనాంత... ర్తి-వనాంత = అడవియందలి, నిఖిల=సమస్తమైనవారికి, కంటకములైన, వారణ = ఏనుగులచేసైన, ఆర్తిని, ఎడలి, భూరి...పురము - భూరిధర్మావహ = అధికధర్మావహుడైన, సుబాహువను రాజుయొక్క, పురమును, చెందెక=చేరె ననుట.

సీ. ఏవీట శ్రీవిశాలేక్షణ సహజది
వ్యాన్నకల్పకగుణప్రాప్తి దనరు
నేవీట ననఘపద్మావాస పదపంక
జమరంద సింధుప్రచార మొనరు
నేవీట రాజభూషైక నిత్యస్ఫూర్తి
బ్రబలదోషాంధకారములు వాయు
నేవీట వరవృత్తిహీనుడౌ నతడు సు
స్థితుడై ధనేశుతోడ జెలిమి సేయు
గీ. నట్టి నగరోత్తమమున మోహనవిలాస
లాసికాన్మత్తగీతోజ్జ్వలంబు కాల
భైరవగజేంద్రముఖబలప్రావృతంబు
నై వెలయు లోకనాథాలయంబుగాంచె. 35

టీక. హరి. శ్రీవిశాలేక్షణ=అన్నపూర్ణ, సహజ...ప్రౌఢిక-సహజమైన, దివ్యాన్నమును, కల్పక=కల్పించునట్టి, గుణము యొక్క, ప్రౌఢిచేత, అనఘ...ప్రచారమా - అనఘ=పాపరహితమైన, పద్మావాస=విష్ణువు యొక్క, పదపంకజమునకు,మరంద=తేనె యైన, సింధు=గంగానది యొక్క, ప్రచారము, రాజ...మూర్ధ్నిక-రాజభూష=చంద్ర భూషణుఁడగు శివుని యొక్క, ఏక = ముఖ్యమైన, నిత్యమూర్ధ్నిచేత, ప్రబలదోషము లనెడు, అంధకారములు, వరవృత్తిహీనుఁడు+ఔనతఁడు, సద్వర్తనలేనివాఁడు, సంస్థితుఁడు=మృతినొందినవాఁడు. ('పరేతప్రేతసంస్థితా' అ.) ఐ, ధనేశుతోక=కుబేరునితోఁ, చెలిమిసేయుక, ఈశ్వరుఁడగుననుట, కాల...ప్రావృతంబుక - కాలభైరవుని యొక్క, గజేంద్రముఖ (దుంతి) విఘ్నేశ్వరుని యొక్క, బలముచేత, ప్రావృతంబును, లోకనాథాలయంబున్-లోకనాథ=విశ్వేశ్వరుని యొక్క ఆలయంబును, కాంచెను.

నల. శ్రీవిశాలేక్షణ=లక్ష్మీకాంత, సహజ...ప్రౌఢిక-సహజ=తోఁబుట్టువులైన, దివ్యాన్న=అమృతము యొక్కయు, కల్పక=కల్పవృక్షము యొక్కయు, గుణప్రౌఢివంటి గుణప్రౌఢిచేత, తనర్చుక = ఒప్పును, (చల్లఁదనము గలిగి పోరకల నోసంగు ననుట.) అనఘ...ప్రచారము-అనఘములైన, పద్మావాస=పద్మాకరములు, పద=ఱనికిపట్టుగాఁ గల పంకజములవల్లనైన, మరందసింధు = మకరందనదుల యొక్క, ప్రచారము, రాజ...మూర్ధ్నిక - రాజ=రాజుల యొక్క, భూష=సొమ్ముల యొక్క, ఏక=ముఖ్యమైన, నిత్యమూర్ధ్నిచేత, ప్రబలదోషాంధకారములు - ప్రబలమైన, దోష=రాత్రులయందలి, అంధకారములు, వరవృత్తిహీనుఁడు=దరిద్రుఁడు, ఔనతఁడు, (అగువాఁడనుట.) సంస్థితుఁడు = ఉన్నవాఁడు, ఐ, ధనేశుతోక = కుబేరునితోడ, చెలిమిసేయక, (సంపన్నుఁడగుననుట.) కాల...వృంతంబు-కాల=నల్లనైన, భైరవ=భయంకరములైన, గజేంద్ర=ఏనుఁగులు, ముఖ=మొదలైన, బల = సేనలచేత, ప్రావృతంబు, లోకనాథాలయంబుక-లోకనాథ=జననాథుని యొక్క, ('లోకస్తుభుగ్నేజనే' అ.) ఆలయంబుక, (సుభాహుని యొక్క నగరి ననుట.) కాంచెను.

గీ. కాంచి తద్దివ్యలింగమంగళవిభూతి
యచ్చెరువు మీఱఁ గొనియాడి యచట మెలఁగు
నచలితైశ్వర్యసిద్ధుల నాత్మ మెచ్చి
యుచితగతి నొక్క నెలవున నుండు వేళ. 36

టీక. హరి. తద్ది...విభూతి - తద్దివ్యలింగ = అవిశ్వేశ్వరలింగముల యొక్క, మంగళవిభూతి=శుభవైభవము, అచలితైశ్వర్యసిద్ధులక-అచలిత = నిశ్చలమైన, ఐశ్వర్యసిద్ధిగల పురుషులను.

నల. త...విభూతి- తత్ = ఆరాజగృహామందలి, దివ్యలింగ=దివ్యచిహ్నముల యొక్క, మంగళవిభూతిని, అచలితైశ్వర్యసిద్ధులక=నిశ్చలైశ్వర్యసిద్ధిగలవారిని,

మ. సతతాభ్యంచితమానగౌరవుఁడు నక్తంత్రాసదాలాపత
ర్జితుఁడుఁ బ్రత్తలవైకశూన్యుఁడు మహాచింతానతాస్యుండు నౌ
పతి హృత్పంకజభావనంబు దొరయం బల్కున్బయోజాస్య యు
ద్ధతి నిశ్వాససమీరసంజ్వలిత సంతాపాన[1]లక్లాంతయై. 37

టీక. హరి. నక్త...తర్జితుఁడుఁ-నక్తంత్రాసనియొక్క, అసత్ = దుష్టములైన, ఆలాప=మాటలచేత, తర్జితుఁడుఁ, పతి...భావనంబు-పతి = భర్తయగుహరిశ్చంద్రుని యొక్క, హృత్పంకజమందలి, భావనంబు = భావించుటను, దొరయుఁ, (హృదయ యోజనానుగుణము గాఁగా ననుట.)

నలఁ. అక్త...తర్జితుఁడుఁ-అక్త=పక్షీరూపములైనపౌసికలయొక్క, త్రాసద= భయదములైన, ఆలాప=వాక్కులచేత, తర్జితుఁడుఁ = భర్జింపఁబడినవాఁడును, పతి= నలుఁడు, హృత్పంకజభావనంబు-హృత్పంకజ = మనఃకమలమానందలి, భావనమును, దొరయఁ, (ధ్యానగోచరుఁడుకాఁగా ననుట.)

సీ. జనపాల సకలరత్నాలోల సతీ[2]ర్తి
వాసనాసంగతి వదలకుండ
మునుమున్న మేకొన్న ఘనసత్యవచన వి
త్తమునకు మితిమీఱఁ దగునె నీకు
మామకప్రేమసంబంధంబు సడలింపఁ
జను నేయెడరు ముంచికొనినఁ బ్రోవ
నగుఁ గాక నన్ను నీ వతిదుర్దశలఁ బోవు
నపుడు విల్వఁగరాదె యనుచు నాడ
గీ. నార్తియై మహాబలదళనాహతస్వ
రూపపతితనగోచ్చలతాపరిణతి
దొరయ నిల వ్రాలి యిట్లనుఁ దోనె తెలిసి
ధరణిపతి సతి నమితాస్యదైన్య మెసఁగ. 38

టీ. హరి. జనపాల ! సకలరత్నాలోల ! ఇవిసంబోధనలు-సతీ[2]ర్తి...సంగతి- సతీ[2]ర్తివాసనయొక్క, సంగతి, వదలకుండ, మునుమున్న, మేకొన్న ...మనకు - మేకొన్న=ఒప్పుకొనిన, ఘనుఁడైన, సత్యవచన=బుషియైన విశ్వామిత్రునియొక్క('బుషయస్సత్యవచసఃʼ అ.) విత్తమునకు=ధనమునకు, మితి=గడువు, మీఱఁదగునె, (తప్పనగునాయనుట.) మామ...బంధంబు- మామక=నాసంబంధమైన, ప్రేమసంబంధంబు= ప్రేమానుబంధమును, (నామోఁదిమోహమునన్నట.) సడలింపక=విడుచుటకు, చనును=

---

1 లాక్రొంత.

తగును. ఏయొడరు=ఏయాపత్తు, ముంచిరొనినక్, వచ్చినప్పటికిని ననుట. ప్రోవక్, అగుఁగాక, అతిదుర్దశలక్=అత్యంతదురవస్థలను, పోవునపుడు, (పొందునపుడనుట.) విల్వఁగా రాదె=అమ్మగొనఁగూడదా? అనుచు, ఆడక్=పలుకఁగా, మహా... పరిణతి-మహాబలదశన=బలారియగు నింద్రునియొక్క, ఆహత=ఆ ప్రతిహతమైన, స్వరు= వజ్రాయుధముచేత, ఉపపతిత=పడఁగొట్టఁబడిన, నగ=పర్వతముయొక్క, ఉచ్చలతా= సంచలనముయొక్క, పరిణతి=పరిణమింపట, దొరయక్, ధరణిపతి, (హరిశ్చంద్రుఁడనుట.) సతిక్=చంద్రమతినిఁగూర్చి, అమితాస్యదైన్యము, ఎనఁగక్.

నల, జనపాల! సకల...తీర్థ-సకలరత్నలోలమైన, సతీర్థ్యకి, వాస!= ఈనికి పట్టయినవాఁడా! సంబోధనములు. నాసంగతి=నాయొక్క, సాంగత్యము, మేకొన... త్తమునకుక్-మేకొన్న=కైకొన్న, ఘన=అధికమైన, సత్యవచన = సత్యవాక్యమును, విత్తనమునకు=ఎఱిఁగినవారిలో శ్రేష్ఠుఁడవగునీకనుట (అనఁగా: సత్యసంధుఁడు)మితి మీఱఁదగునె? = మేరమీఱనగునా? సడలింపజనునె=విడువదగునా? పోవునపుడు = పోయొడిదరుణమున, పిల్వఁగరాదె? = పిలువఁగూడదా? ఆడ=ఆస్థలమందు, మహా... పరిణతి-మహాబల=వాయువుయొక్క, దశన=విదశనమూచేత, ఆహత=చెలుపఁబడిన, స్వరూపముగలదై, పతిత=పడిన, నగ=వృక్షముయొక్క, ఉచ్చ = ఉన్నతమైన, లతా=శాఖయొక్క, ('సమేళాఖాలతేస్కంధ' అ.) పరిణతి, దొరయ, ధరణిపతిసతి= దమయంతి, నమితాస్య=వంచఁబడిన ముఖముగలది, ఇందు 'అపుడువిల్వగ'ననుచో 'అపుడు' అనుపదము కాలవాచకమైన యవ్యయముగాన సప్తమికిఁ బ్రథమ వచ్చినది. లక్షణము.—

గీ. కాలవాచకముల కడనున్న సప్తమి, ప్రథమ యగును రాత్రిపవ్వళించె
బానకాల మెంతవానికిఁబోరాదు, కేయిపోయిపగలు వ్రేతవచ్చె.(కవిచింతామణి.)

చ. వనచరభూతనిష్కరుణ వైరసముద్ధతినేని యుత్ప్రకం
పనవిష'భుక్ప్రకాండవిషపాళికనేని జగజ్జనానుభం
జనదవమండలీభరదచండశిఖాహతినేని ప్రాణముల్
సనమిగదా కఠోరగతిసైఁచెద నీదృశఘోరదుర్దశల్. 39

టీ. హరి. వన...నేని-వనచరములైన, భూత = భేతాళాదిభూతములయొక్క, ఉత్ప్ర...నేని-ఉత్ = ఉద్ధతమైన, ప్రకంపన=వాయువుగల, విషభుక్ప్రకాండ= మేఘసంఘముయొక్క, విషపాళిక నేని=ఉదకపరంపరచేతనైనను, (గాలివానచేతనైన ననుట.)జగ...హతి నేని-జగజ్జనానుభంజనమైన,దవమండలీ=దావాగ్ని పుంజముయొక్క, భర=అతిశయమును, ద=ఇచ్చుచున్న, చండశిఖా=తీవ్రజ్వాలయొక్క, హతినేని.

---

1 భృత్ర.

నల. వన...ద్ధతిక్-వనచర=కిరాతునిచేత, భూత=పొందఁబడిన ('భావితమా సాదితంచభూతంచ'అ.) నిష్కరుణ=కరుణారహితమైన, వైరసముద్ధతి నేని, విరోధాతిశయముచేతనైనను, ఉత్పా...పాళిక నేని-ఉత్పాకంపన=కంపింపఁజేసెదు, వివభుక్పా కొండ=సర్పములయొక్క, విషపాళిక నేని=విషపరంపరచేతనైనను, జగ...హతి నేని= జగజ్జనులయొక్క, అనుభంజనమగల, దవమండలీ=వనమండలీ, ఇభ=ఏనుఁగులయొక్క, రద=కొమ్ములయొక్క, చండమైన, శిఖా=అగ్రములయొక్క, హతిని=దెబ్బచేతనైనను.

క. అని వనరి నిజసమీహిత
మున కొండొక వెరవు లేమి భూపతికులపా
వనినెట్టననమ్మందగ
మనముంచివిషాదమొదవ1మసలెడునంతన్.

40

టీ. హరి. వనరి = దుఃఖించి, నిజసమీహితమునకు, (అప్పుతీర్చవలెననుకోరిక కనుట) భూపతి=హరిశ్చంద్రుఁడు, కులపావని=కులపవిత్రకురాలైన చంద్రమతిని, నెట్టనన్=గట్టిగా, అమ్మన్=అమ్మాకొనుటకు, తగన్ = లెస్సగా, మనము, ఉంచి.

నల. నిజసమీహితము హితమునకు.(నలునిఁజూడవలెనను)తనకోరికకు, భూపతి ...వనిన్-భూపతికుల=రాజగృహమును, ప=పాలించెడు వారలయొక్క, అవనిన్, (రాజగృ)హద్వారసమీపభూమియందనుట.) ఎట్టు+అనన్, (లోకులు కటకట పడు నట్లుగాననుట) అమ్మందగమన=ఆదమయంతి, క్త్వా. ముంచి=ముంచుకొని.

సీ. సార్వభౌమునిభార్య సత్య మీకమలాక్షి
కమలాక్షిఁ దులఁ బోలఁగల దటంచుఁ
గంటి మీక్షణసుధాకల్లోలమన నాతి
మననాతిగవిలాసమహిమ యనుచుఁ
బతి కెట్టు మతి జత వాయఁగా రామ
గారా మడరఁ గాంచి కాంచి యనుచు
గొంటరిధాత కీకుసుమకోమలయంగ
మలయంగ జేయ నేచల మటంచుఁ

గీ. జలదలఘునవ్యచలద ళ్గాంచలద ళ్గాతి
నిర్భరహిమాని రహి మాని నింద్యమైన
విభవకలనమ్ము కలనమ్ము వెర వటంచు
నెన్న మనుజాలి మనుజాలి యెదల రోసి.

41

---

1 మటిఁ గాదు.

టీ. రెంటను సమానము.

చ. పురముపురంధ్రిలయ్యెడ నపూర్వముగాఁ గని సన్నుతించి రా
కరివరయానఁ గంబునిభకంధరఁ గంధరవేణిఁ గంజజి
త్కరఁ గనకాంగిఁ గంతుశరకమ్రకటాక్షఁ గలేశలేశధి
క్కరకమనీయఫాలతలఁ గైతకకాంతికపోలపాలికఁ. 42

టీ రెంటను సమానము.

సీ. కలికిక్రొవ్వేద తృణగ్రాహులఁ గృపఁ జూచుఁ
గొఱరాజుఁ గైకోదు కొమ్మనుదురు
తరుణిచూపులు నెలత్రావడంబులఁ బ్రోచు
నివురుచాయల నెన్న దింతిమోవి
ముదితగుబ్బలు నీరుమోపరుల గణింప
వప్పుఁబుట్టువుఁ గాచు నతివకేలు
చెలిరోమలత పుట్టచేర్పుల మన్నించు
వాపులఁ గరుణించు వనితనాభి
గీ. సరకుసేయదు తిరుగండ్లఁ జామపిఱుఁదు
జడతరులఁ బొటిగొన వన్నెతొడలు మనుచు
మొగపిఱికిఁ గాంతప్రపదముల్ దగులఁ బోవు
జాతిమొగవిప్పుదళము లా సతినఖములు. 43

టీ. రెంటను సమము.

కలికిక్రొవ్వేద=ఆస్త్రీయొక్క కొప్పు, తృణగ్రాహులక్ = నీలములను, కృపఁ జూచుక్, అనఁగాఁ, బూరిఁగఁజాచినవారినిఁ గృపఁజూచుట యుక్తమే ననుట. కడమ యీతీరుననే గ్రహించునది.

చ. ఎనయ నుమాకుమారుని వహించినఁ బాయదు వర్ణసంకరం
బని శిఖిరాజ మింతితుఱు నై జనియించి రమాకుమారు నిం
పొనర వహించి విశ్వనుతియోగ్యత మస్ఫురితైకవర్ణభా
జన మయి కాంచె నెంతయు నజస్రఘనోజ్జ్వలకాంతిలక్ష్మియుక్. 44

టీ. రెంటను సమానము.

వర్ణసంకరము-వర్ణ=వన్నెలనెడు, జాతులయొక్క, సంకరంబు = సాంకర్యము, విశ్వ...భాజనము-విశ్వనుతియోగ్యమై, తమఃచీఁకటివలె, స్ఫురితమైన ఏకవర్ణనైల్య మనెడు ముఖ్యవర్ణమునకు, భాజనము=ఊనికిపట్టు, అయి, అజస్ర...లక్ష్మియుఁక్-అజస్ర

మును, ఘన=మేఘమునొయొక్క, ఉజ్జ్వలమైన, కాంతిలక్ష్మియనెడు, ఘన=అధికమైన కాంతి, లక్ష్మియును.

గీ. అతివచూపులు కర్ణసూచితమహాని
ధానగణనాధికశ్రీల నూనఁబోలు
నంజనస్ఫూర్తి గానిచో నలరు మెట్లు
వరమకరనీలపద్మాది నిభవములు. 45

టీక. (రెంటనుసమము) కర్ణ...శ్రీలక్-కర్ణములచేత, సూచిత=సూచింపఁబడిన, మహానిధానగణన=గొప్పనిధులయొక్క, అధికశ్రీలనెడు, మహానిధాన = మహానిక్షేపములయొక్క, గణనాధిక=గణనాతీతములైన, శ్రీలను, అంజనస్ఫూర్తిక్, అంజన=కాటుకయనెడు, అంజనమునొయొక్క స్ఫూర్తిచేత, వర...వైభవములు-వరమైన, మకర=మత్స్యములు ('మకరోమత్స్యరాడ్క్షుః' నిఘంటుసారము.) నీలపద్మ=నీలాంబుజములు, ఆది=మొదలుగాఁగలవానియొక్క, వైభవములనెడు, వరములైన, మకరనీలపద్మములు, ఆదియైన నిధులయొక్క, వైభవములు.

చ. మెలఁతముఖద్విజేంద్రుకడ మిన్కులు నేరఁగ వచ్చి యద్దముల్
నిలుచుచు నాభిముఖ్యమున నిచ్చలుఁ దక్కఁగ గొంత చాయపా
టొలయ గ్రహించియు న్మగుడ నొజ్జల కిచ్చు నొకింతయంతిక
స్థలి యెడయైన బింబరుచిశాలికి ధారణశక్తి నిల్చునే. 46

టీక. (రెండగ్గముల నొక్కటియు.)

మెలఁతముఖమనెడు, ద్విజేంద్రుకడ = చంద్రునివద్ద, మిన్కులు=నిగ్గులనెడు, విద్యలు, తక్కఁగ=అనిగ్గనెడు విద్యను, చాయపాటొలయఁగ = ప్రతిబింబ ప్రాప్తి గలుగు నట్లుగా (పరిపాటిగానినుట.) బింబరుచిశాలికి, బింబరుచి=ప్రతిబింబ కాంతియనెడు, బింబరుచి=దొండపండునందలి రుచిచేత, శాలికిఁ=ఒప్పెడువానికి.

చ. తొగరును దీవు తేటయు మృదుత్వము మించ సుధాబ్ధిలోని క్రొం
బగడపుఁబచ్చితీవనె యమర్పఁగఁబోలుఁ బయోజగర్భుఁ డీ
జగదభినంద్యరూపనిధి సన్నపువాతెఱ జన్మసిద్ధమై
తగు నమృతాప్లవం బన నితాంతనితాంత రసోజ్జ్వలంబుగన్. 47

టీక. రెంటనుసమానము.

చ. కినిసి కరీంద్రకుంభములు కేసరిఁ బైకొనునేని యభ్రమూ
తనరుచి రేఖకున్ మొగడతమ్ములు ప్రీలక సైఁచునేని యిం
దుని వెఱ దక్కఁ జక్కవ లెదుర్కొనునే నిలఁ గౌనుఁ గ్రమ్మి యీ
రెనసి మొగంబు పై కెగురు నింతిచనుంగవఁ బోల్పఁగాఁదగున్. 48

టీక. రెంటికిని సమము.

క. నిరపాయనఖరకోరక
కరపల్లవకలితబాహుకల్పలతల నీ
వరలావణ్యసుధానిధి
హరిహాయునకు నొసఁగకున్నె యభిమతఫలముల్. 49

టీక. రెంటనొక్కటిఁ.

చ. అలఘుకటీరకంతుమణిహార్మ్యతలోపరినాభిజాలిక
స్థలమున మేఖలాతపము దారసిలం బొడయెండచాలు సం
ధిలుగతి ధూమనీలమయి నీరజలోచన రోమరేఖఁ జె
న్నలరెఁ దదంతరాళ పరమాణువుఁ బోలువలగ్న మెంతయున్. 50

టీక. రెంటికి సమానము (కటీరము=మొల.)

చ. అనఁటుఁ జన్మ మెత్తి లలితాంగితోడల్ గలరశ్మయెల్లఁ గై
కొన నవి జన్మదేశములు గోల్పడి రాజనివాసవాటికిఁ
జని దివసక్రమంబున నసారము లై యపసార మొందు మా
ర్కొని మహితోరులం జడతరు లైఱుఁగు ల్మరలింపఁ గంటిమే. 51

టీక. రెండర్థములకు సమము.

చ. నలువ నవారవిందములు నాతిపదంబులుగా నొనర్చి ని
చ్చలు నవి యుజ్జ్వలోరుమదసామజరాజకరాగ్రసంగతిం
దలఁకకయుండ నందుఁ బ్రపదచ్ఛలకచ్ఛపయుగ్మకంబు డీ
కొలుపఁగఁ బోలుఁ దొంటిగజకూర్మవివాదము సంస్మరించుచున్.

టీక. రెంటికిని సమానము.

మ. అరవిందప్రకరం బపారమదధారాభంగమాతంగదు
ష్కరబాధాకులతన్ మహాతపముకాఁకల్ సైఁచి యీకాంతశ్రీ
కరపాదద్వయ మై జనించి రహిఁ దద్గంధాంఘ్రిలీలాగతుల్
హరియించెన్ భరియించెఁ దాభువనభవ్యశ్రీపురావాసనన్. 53

టీక. రెంటను సమానము.

గీ. పాదతలనహాపద్మంబుఁ బ్రపదకచ్ఛ
పంబు రేఖామకరశంఖపద్మములును
తరుణియెడ నిల్పి యజుఁ డానిధానపంచ
కంబు సూచించె నంగుళిక్రితవమున. 54

టీక. రెండనుపమానము.

క. అని యనిమిషనవనవభా
జనజనతామహితజననజననాథకులాం
గనఁ గనకనిగనిగద్యుతిఁ
గనికని యి ట్లెలమిఁ బొగడు గడు నెఱిపుతఱిక. 55

టీక. రెండికిసమము.

సీ. అటమున్న తద్భూతలాధీశు ననఘురా
జ్యశ్రీఁ గనియె నేనయాహితమతి
యాయతి వసుగుణై కావలంబనమూ ర్తి
నవసుధారుచిశిరోభవనసీమ
నెనసి మానసమున్నతి నెలర్పఁగ నితాంత
రమణీయగా త్రిఁ దద్రమణి నపుడు
గొని తెమ్మటంచు నంచిన భూరిజనవశీ
కరణాభిరతి మహాకలితదాది

గీ. విత తభూదేవతాగురువృత్తి విదిత
కాలకౌశికగో త్రప్రకాశి ధైర్య
నిధి సముచితార్థసంధాననిరుపమాన
లీల నేతెంచి నృపవంశపాలిఁ బలికె. 56

టీక. హరి. తద్భూతలాధీశుక=ఆహరిశ్చంద్రునియొక్క, అనఘుమైన, రాజ్యశ్రీని, ఏనయాహితమతి = ఏనయవిరుద్ధమైన మతిగలవాఁడు, కనియొక, (పొందెనాయనుట.) ఆయతి=అట్టి విశ్వామిత్రుఁడనుట, ఏసు...మూ ర్తి-ఏసు=అగ్నియొక్క (దేవభేదమున శేరశ్శో వనూరల్నే ధ నే వసు' అ.) గుణమువంటిగుణమునకు, ఏకావలంబనమైన, మూ ర్తిగలవాఁడు. (ఇదియతికివిశేషణము) నవ...సీమక-నవ=నూతనమైన, సుధారుచి=చం ద్రుఁడుగల, శిర=శిరస్సుగలవాని (శివుని)యొక్క, భవనసీమక=గృహమును (కాశీపురి ననుట.) ఎనసి=చెరి, నితాంత...గాత్రిక-మిగులమనోహరమైన శరీరముగల, తద్రమ ణిక=ఆచంద్రమతిని, కొనిచ=విలిచి, తెమ్మటంచుక, ఆంచిన(క),భూరి...రతి-భూరి= పదార్థముచేతనైన, జనవశీకరణమందు, అభిరతిగలవాఁడు, మహాకలి=కలిపురుషుఁడు, త దా...వృత్తి- తదాది=అదిమొదలు, విత తమైన, భూదేవతా=బ్రాహ్మణునియొక్క, గురు వృత్తిగలవాఁడు, విదిత...ప్ర కాశి-విదిత=ప్రసిద్ధమైన, కౌశికుఁడనెడు, గోత్ర= పేరుచేత. ('గోత్రంతునామ్నిచ' అ.) ధైర్యనిధి, సము...లీలక-సముచితమైన, అర్థ సంధాన=కార్యసంధానమందు, (చంద్రమతిని విక్రయమునకుఁ దీసికొను ప్రయోజన

మందు ననుట), నిరుపమానమైన, లీలచేత, నృపవంశపాలిక = రాజవంశ పాలకుఁడైన హరిశ్చంద్రునిగూర్చి, పలికెను.

నల. అనఘ...శ్రీక-అనఘమైన, రాజ్యశ్రీక=రాజ్యసంపదగలవానిని, తదూఢ తలాధీశుక=ఆనుబాహుఁడనెడు రాజును, ఏనయాహితమతి, కనియోక=కుమారునిగఁ గాంచెనో? ఆయతివ, (ఆరాజమాత యనుట.) సుగు...మూర్తి-సుగుణములకు, ఏకావలంబనమైన,మూర్తిగలది, ఇదిరాజమాతకువిశేషణము, నవ...సీమక-నవమైన, సుధారుచిగల, శిరోభవనసీమక=చంద్రశాలయందు, ఎనసి = నిలిచి, మానసమును, ఉన్నతిని, ఎలర్పక, శాంత...గాత్రిక-శాంత=బడలిన,రమణీయగాత్రముగల, తద్రమణిక=ఆదమయంతిని, కని=చూచి, కొనితెమ్మటంచుక=తోతెమ్మని, అంచిన, భూరి...కలిత-భూరి = అధికమైన, జనవశీకరణాభిరతిచేత, మహాకలిత=మిక్కిలి యొప్పెడిది. దాదికర్త. వితత...వృత్తి- వితతమైన,భూదేవతా=భూదేవియొక్క,గురు=అధికమైన, వృత్తివంటివృత్తిగలది, విదితకాల-విదిత=ఎఱుఁగఁబడిన, కాలముగలది, కాశిక...నిధి-కాశికగోత్ర=ఇంద్రాచలమునియొక్క, ప్రకాశించుచుండెడు, ధైర్యమువంటిధైర్యమునకు, నిధియైనది (ఇవన్నియు దాదికి విశేషణములు) సము...లీలక-సముచితార్థసంధాన=ఉచితకార్యసంధానమందు, నిరుపమాన=సమానములేని, లీలచేత, నృపవంశపాలిక - నృప=నలునియొక్క, వంశపాలిక=కులపాలికను, (దమయంతినిగూర్చి యనుట.)

ఉ. ఎయ్యది నీకుఁ బేరు కుల మెద్ది ప్రియోరువియోగహేతువౌ
నియ్యెడ రెయ్యెడం గలిగె నేవగ నీవగ పెల్ల మూని మే
లయ్యెడు నట్లు నేర్పు మెఱయన్ వ్యవసాయ మొనర్పరాదె యీ
శయ్య నలంగె దేల ఘనసారసఖావయవమ్ము వమ్ముగన్. 57

టీక. హరి. ప్రియో...హేతువు - ప్రియా=భార్యయొక్క, ఊరు=అధికమైన, వియోగమునకు, హేతువు, ఓ, ఈయెడరు=ఈవ్యధ, వ్యవసాయము = కృషి, ఒనర్పరాదె=చేసికొనరాదా? ఈశయ్య=ఈతీరున, నలంగెదెల=ఏలనలిగెదవు, ఘన...వమ్ము-ఘనమైన,సార=బలిమికి,సఖమైన, అవయవము=శరీరము, వమ్ముగన్=వ్యర్థమగునట్లుగా.

నల. ప్రియో...హేతువు - ప్రియునియొక్క, ఊరువియోగము, హేతువు, ఓ=అగు నట్టి, ఈయెడరు=ఈదుఃఖము, వ్యవసాయము=ఉద్యోగము, ఒనర్పరాదే = చేయరాదా? ఈశయ్య(న్)=ఈరీతిని, (భూమిమీఁదబడియనుట.) ('శయ్యారీత్యాంచ తల్పేచ' అ.)

క. [1]కనయ్యె ననఘనానా
వనితల మతిమహిమ నేలి వర్తిలుగతి యో
వనజాక్షీ నమ్ముమెరవిది
యొనరింతు హితంబు విను మదుక్తం బెల్లన్. 58

టీక. హరి. అనఘ! సంబోధనము, నానావనితలము = సమస్తభూమండలము, అతిమహిమక, ఏలి, వర్తిలుగతియో=వర్తించుమార్గమో, వనజాక్షీని, అమ్ముమెరవు, ఇది కనయ్యెడుక (అని పూర్వమున కన్వయము.) భార్య నమ్ముకొని యేమి యపద్ధరించెద వనుట.

నల. అనఘ...తల(క)-అనఘులైన, నానావనితల(క)=స్త్రీలను, మతిమహిమ చేత, ఏలి, వర్తిలుగతి, కనయ్యెడుక, ఓవనజాక్షీ, నమ్ము=విశ్వసింపుము, ఇది, మెరవు, హితంబు, ఒనరింతు.

గీ. పురుషులకు నేడ సత్యంబు ధరణిఁ దలఁప
నిన్ను మానిన విభునీతి నెన్నఁజనునె?
వలవదమ్మ వెలంది నీవగ నరేంద్ర
వృషభజనిఁ దగ భజియింపు వేయు నేల? 59

టీక. హరి. నిన్ను, మానినవిభునీతిక - మానిన=విడిచిన, విభునీతిక=రాజనీతిని, మెలందిని, అమ్మవలదు, (భార్య నమ్మవల దనుట.) ఈవగ(క) = ఈతీరున, నరేంద్రసంబుద్ధి. వృషభజని-వృషభ=వృషభములు, జనిక=కొనముగాఁగలదానిని (వ్యవసాయము ననుట.)

నల. నిన్ను, మానినవిభునీతిక=విడిచిపెట్టిన భర్తయొక్క నీతిని, ఎన్నఁజనునె? నీవగ=నీయుఃఖము, నరేంద్రవృషభజనిక=రాజమాతను, భజియింపుము.

స్రగ్ధర. అనుటయు నన్న రేంద్రాగ్రణి వామత
ద్వాక్యము ల్వీని లాటదహళ[2]చోళ
కురుకుంతలకరూశకోసలావంతిము
ఖ్యావనీకాంతకాంతావతంస
ఖచితమాణిక్యమంగళదీపికారాజి
రచితనీరాజనరాజితాంఘ్రి

---

1. కనయ్యెడనఘ. 2. భోట.

నైనదానికి నాకు నర్థమే [1]య్యావ్యవ
సాయం బని మనోంబుజమునఁ దలఁచి
గీ. యొండుగతి లేమిఁ దన్ముఖ మొయ్యఁ జూచి
యెఱుఁగు దఖిలంబుఁ బలుపల్కు లేల యిట్టి
యాపదకుఁ దోడుగ మన ననుదుసలి
[2]వెలఁదికిఁ దగిన యర్థంబు విస్తరించి. 60

టీక. వారి. అన్నకేంద్రాగ్రణి = ఆహారిశ్చంద్రుఁడు, వామతద్వాక్యముల్ - వామ=వక్రములైన, ('వామంపల్గుప్రతీపౌద్వా',అ.) తత్=ఆకౌలకాశికునియొక్క, వాక్యములు, విని, లాట...తాంఘ్రిక-లాట...ముఖ్యులైన, అవనీకాంతులయొక్క; కాంత=మనోహరములైన, అవతంస=శిరోభూషణములయందు, ఖచితమైన, మాణిక్య మంగళదీపికారాజిచేత, రచితమైన, నీరాజనముచేత, రాజితమైన, అంఘ్రిక=పాదము గలవాఁడను, ఐనదానికిక (దానమస్యాస్తీతి దానీ) దాతనైన నాకు, ఈవ్యవసా యము=ఈసేద్యము, తన్ముఖము = ఆకౌలకాశికునియొక్కముఖమును, అఖిలంబుక = సమస్తమును, ఎఱుఁగుదువు, అమ్ముదుసలి=ఆకౌలకాశికుఁడు, వెలఁదికిక=చంద్ర మతికి, తగినయర్థమ=తగినద్రవ్యమును, విస్తరించి=ఇచ్చి.

నల. అన్నకేంద్రాగ్రణి, వామ=ఆదమయంతి, తద్వాక్యములు=ఆదాదియొక్క. పలుకులు, లాట...అంఘ్రిక-లాట=ముఖ్యులైన, అవనీకాంత = రాజులయొక్క, కాంతా=స్త్రీలయొక్క, అవతంస=శిరోభూషణములయందు, ఖచిత...తాంఘ్రిక, ఈవ్యవసాయము=రాజమాత్యసేవాదూపమైన యీయుద్యోగము, తన్ముఖము=ఆదాది ముఖమును, ఎఱుఁగుదువు, అమ్ముదుసలి=ఆదాది, వెలఁదికిక = దమయంతికిని, తగు నర్థంబు=ఉచితప్రయోజనమును (సైరంధ్రీకృత్యము ననుట.)

క. కొని చనఁ గని జననుతిభా
జనధృతి భూకాంతజనని జాలిఁబడుచు మా
ననికూరిమి నమ్మ యిదే
మి నీగతి యటన్నఁ బొగిలి మృగలోచనయుక్త. 61

టీక. వారి కొనిచనక=విక్రయమునకుఁ దీసికొనిపోఁగా, జననుతిభాజన - జననుతికి, భాజన=నెలవైనది, ధృతిభూకాంత-ధృతియందు, భూకాంత=భూదేవి యైన దానిని, జననిక=తల్లిని, కని=చూచి, జాలిక=వెతచేత, పడుచు=కొట్టువాఁ డైన లోహితుఁడు, అమ్మ! సంబుద్ధి.

---

1. వ్యవసాయమని...దలచి. 2. వెలఁదికిని దగునర్థంబు.

నల. కొనిచనక=తోడుకొనిపోవఁగా, జన...ధృతి-జననుతిభాజనమైన,ధృతి గలది, ఇది రాజమాతకువిశేషణము. భూకాంతజనని=రాజమాత, జాలిఁబడుచుక=విచారపడుచు.

మ. మగనిం బాసితి మందభాగ్య ననుచుక మాయమ్మ దైవంబు నె
వ్వగకుం బాలుగఁ జేసి నిల్పు మిఁక మద్వాత్సల్య మీవంచు న
జ్జగతీశాంగన బాష్పపూరములు మించం బట్టి తారళ్యముం
దగ వారించుచు సంఘటించుచు నెదక దత్కాలయోగ్యక్షమక.

టీక. హరి. మద్వాత్సల్యముక = నాసంబంధమైన ప్రేమమును, నిల్పుము (మానుమనుట.) పట్టితారళ్యముక=కుమారునియొక్క చాంచల్యమును.

నల. ఇఁక, మద్వాత్సల్యము=నాయందలి వాత్సల్యమును, నిల్పు = ఉంపుము, బాష్పపూరములు, మించక=వృద్ధినొందఁగా, పట్టి=నిలువఁబట్టి, (ఆపుకొనియనుట.)

క. చేరువ నిలిచిన నపుడు మ
హారాజపురంధ్రిఁ జూచి యమ్ముసలి భవ
ద్దారక వరవిరహార్తి వి
చారము వారింతు నబల సైఁపు మటంచక. 63

టీక. హరి. మహారాజపురంధ్రిక=చంద్రమతిని, అమ్ముసలి = ఆవృద్ధుఁడగు కౌలకాశికుఁడు, భవ...విచారము(క)-భవత్=నీయొక్క, దారకవర = పిన్నవాని యొక్క, ('దారకపండినోగ్భకః' వైజ.)విరహ=ఎడఁబాటుచేసైన, ఆర్తిక = విచారమును, వారింతును.

నల. మహారాజపురంధ్రిక = దమయంతిని, అమ్ముసలి=అముదుసలియైన రాజమాత, అబల!-సంబోధనము, భవ...విచారము(క)-భవత్=నిన్ను, దారక = విదారించుచుండెడు, వరవిరహ=ప్రియవిరహముపల్లసైన, ఆర్తిక=విచారమును,

గీ. ప్రౌఢి నాజనపోషకరమణితోడఁ
గడు సవత్సలసద్గతిక్రమము మించఁ
గాఁ దగవు లాడి యయ్యింతి గాఢశోక
తరళదశ సనందననిశాంతమునఁ జేర్చె. 64

టీక. హరి. ఆజన...తోడక-ఆ, జనపోషకర = జనులను పోషించువారలయందు, మణి=శ్రేష్ఠుఁడైనవానితోఁడ, (హరిశ్చంద్రునితో ననుట.) సవత్సల...క్రమము-సవత్సల, (వత్సైస్సహితా స్సవత్సాః=దేఁగలతోఁగూడిన యావులయొక్క యనుట.) సద్గతిక్రమము మించఁగా, తగవులాడి=వ్యవహారములాడి, గాఢశోకతరళ

దశ(క్)=గాఢమైన శోకముచేత తరళమైన దశకలదానిని,సనందన(క్)=నందనునితోఁ గూడుకొనినదానిని,అయ్యింతిక్=ఆచంద్రమతిని, నిశాంతమునక్=ఇంటను, చేర్చెను.

నల, ఆ...తోడ-ఆ, జనపోషకునియొక్క, రమణితోడ, (దమయంతితోడ ననుట.) సవత్న...క్రమము-సవత్న=కొమారితతోడఁగూడునట్లుగా, ('వత్నశేషుటకే వత్నస్నుతాదౌతర్ణకేత్వితి', రత్నమాలా.) అసత్ = ఒప్పెడు, గతిక్రమమ్, మించఁగా, (తనకూఁతురైన సునందతోఁగూడ నుండు క్రమము మించఁగా ననుట.) తగవులాడి=తగినమాటలాడి, అయ్యింతి(క్) = ఆదమయంతిని, గాఢతరళశోకదళ, చనక్=పోవునట్లుగా, తననిశాంతమునక్=తనగృహమునందు.

ఉ. ఆతతి నాగుణోన్నతమహాద్విజరాజకులాగ్రగణ్య పా
త్నీతిలకంబు వృద్ధరమణీమణి మెచ్చ ననిందితక్రియా
జాతము లాచరించుచుఁ దుషారమహోరపి తాసితాబ్జినీ
రీతి మెయిం దినంబులు దరించుచు నుండె నిశాంతఖిన్న యై. 65

టీక. హరి. ఆగుణోన్నత=అచంద్రమతి, మహా...తిలకంబు - మహాద్విజరాజ కులాగ్రగణ్య=బ్రాహ్మణశ్రేష్ఠుఁడైన కౌలకాశికునియొక్క, పత్నీతిలకంబు=కలహా కంఠియనుభార్య, వృద్ధరమణీమణి = వృద్ధురాలు, మెచ్చ, అనిందిత...జాతములు, అనిందితములైన, క్రియా = ప్రయోజనములయొక్క, జాతములు, ఆచరించుచు, తుషార...మెయిక - తుషారమహః = చంద్రునితోడను, రహిత = ఎడఁబాపిన, అసితాబ్జినీ=నీలాబ్జినియొక్క, (కలువ) రీతి మెయిక్=రీతిచేత.

నల. ఆగుణో...తిలకంబు-ఆగుణోన్నతమైన, మహాద్విజరాజకులాగ్రగణ్య = చంద్రవంశశ్రేష్ఠుఁడైన నలునియొక్క, పత్నీతిలకంబు=దమయంతి, వృద్ధరమణీమణి= రాజమాత, మెచ్చక్.

సీ. అచ్చట నలమానవాన్వయేంద్రుండు ద
త్కరణి మహావనీధరసమున్న
తిఁ దనర్చు ప్రచురదీప్తిజ్వాలనము భూరి
సముదయం బీక్షించి చపలగతి త
దేకలగ్నాత్మకుం డై కడు ఘూషించు
వాని నాగాధిరాట్పూజను నికట
సంవాసిఁ బేర్కొని సడలింతు నీచిక్కుఁ
జను మీవసుప్రాప్తి ననుచుఁ దన్ను

గీ. నప్పుకడఁ జేర్పఁ బూనిన నాద్విజాతి
మద్భృతిఘటించి తెనయ సేమంబు నీకు
నీఁదగినయట్టి గుర్వర్థ మెద్ది యనుచుఁ
దోనె పలుజాడలఁ గరాబ్జ మూని తివియ. 66

టీక. హరి. అల...ద్రుండు-అల=ఆ, మానవమానసంబంధమైన, అన్యాయమునకు, ఇంద్రుండు = హరిశ్చంద్రుఁడనుట, తత్సరణి=ఆరీతిని, మహా...సమున్నతిక్-మహావనీధర=గొప్పపర్వతముయొక్క, సమున్నతిక్ = ఉన్నతిఐంటి యున్నతిచేత, తనర్చు=తనర్చుచుండునది (ఇది) భూరిసముదయమునకు విశేషణము ప్రచురదీప్తిచేత, జ్వలనము=ప్రకాశించునది, భూరిసముదయంబు-భూరి = ధనముయొక్క ('స్వర్ణేపి భూరిచంద్రేద్వే' అ.) సముదయంబు = రాశి, తదేకలగ్నాత్మకుండు, తత్ =ఆద్రవ్య రాశియందు, ఏకలగ్న = కేవలలగ్నమైన, ఆత్మకుండు=మనస్సుగలవాఁడు, ఐ, ఘోషించువానిక్, ఆగాధిరాట్పూనునికటసంవాసిక్, అ, గాధిరాట్పూనును = విశ్వామిత్రునియొక్క, నికటసంవాసిక్=శిష్యుని, (నత్తు త్రకుని ననుట.) పేర్కొని=పిలిచి, ఈవను ప్రాప్తిక్=ఈద్రవ్యప్రాప్తిని, తన్నుక్, అప్పుకడఁ జేర్పఁబూనిన, (తాను ఋణవిముక్తుఁడుగాఁ బూనఁగా ననుట.) ఆద్విజాతి=నత్తు త్రకుఁడు, మద్భృతి-మత్=నాయొక్క, భృతి=జీతము, ('భృతయోభర్మ వేతనమ్' అ.)ఘటించితి = ఇచ్చితివి. (నీవెంటఁదిరుగు నాజీతమునిచ్చితివనుట) నీకు, సేమంబు = క్షేమము. (ఇది యాశీర్వాదము) ఈఁదగిన యట్టిగుర్వర్థమా=ఇయ్యఁదగిన మాగురుద్రవ్యము, ఎద్ది=ఏది, అనుచు, పలుజాడలక్=బహుప్రకారములను, కరాబ్జము(క్)=అచేతిని, మూని=పట్టి, తివియ(క్)=ఈడ్వఁగా.

నల, నలమానవాన్వయేంద్రుఁడు = నలరాజా, తత్సరణి(క్) ఆమార్గమునను, మహా...న్నతిక్, మహావనీధర=అరణ్యభూమియందు, సమున్నతిక్ = ఉన్నతిచేత, తన...జ్వలనము(క్) తనర్చు,! ప్రచురదీప్తిగల, జ్వలనము(క్)=దావాగ్నిని, భూరి సముదయంబు-భూరి=అధికమైన, సముదయంబు = ఉత్పత్తిగలదానిని, ఈక్షించి, తదేకలగ్నాత్మకుండు-తత్=ఆయగ్నియందు, ఏక=కేవలము, ('ఏకేముఖ్యాన్యకేవలాఃఅ.) లగ్న=తగిలిన, ఆత్మకుండు=దేహముగలవాఁడు, ఐ, చపలగతి(క్), కడు ఘోషించువాని, నాగాధిరాట్పూనును-నాగాధిరాట్ = వానుకియొక్క, నూనుక్= అనుబాఁడైన వానిని, (కిరోంకటకు ననుట.) ('నూనుఃపుత్రేఽనుజేరవే' నానా.) నికటసంవాసిక్=సమీపమునననుండువానిని, పేర్కొని=పిలిచి,నీచికుక్కసడలింతు(క్) =పరిహరించెదను, ఈవు, అనుప్రాప్తిని = ప్రాణసంప్రాప్తిని, అప్పుకడక్ = ఈదక సమీపమున, చేర్పక్,పూనినక్, ఆద్విజాతి=సర్పము, ఎనయ, మద్భృతి=నాయొక్క

రత్నమును, ఘటించితి=చేసితివి; ఈఁదగినగుర్వర్థము=ఇయ్యఁదగిన, గుర్వర్థమూ=అధిక పదార్థము, ఎద్ది, (నీకు నేనేమిత్తుననుట) తోసె=పెంటనే, పలుఁజాడలక్ = దంత ములయొక్క జాడలచేత, కరాబ్జమూనితివియక్,(చేయిగఅవఁగా ననుట.)

చ. వెఱఁగును సంభ్రమంబుఁ బ్రభవింపఁగ నన్నరనాథచంద్రుఁ డ
త్తటి వికృతాత్ముఁ డైకెరలి తా నతిమాత్రదురాగ్రహోద్ధతిక్
గఱచినయయ్యరాళగతిఁ గన్గొని కాంచితి వీహితార్థ మి
ట్లటవిముటి నోరఁ జేదుఁ గురియందగునే యన నాతఁ డిట్లనున్. 67

టీక. హరి. వెఱఁగును=భీతియు, సంభ్రమంబు=త్వర, ప్రభవింపఁగ, వికృతాత్ముఁడైన=వికృతహృదయుఁడు, ఐ, కెరలి, దురాగ్రహోద్ధతిక్ = కోపౌద్ధత్యముచేత, కఱచినయయ్యరాళగతిక్, కఱచిన=నేర్చిన, అయ్యరాళగతిక్=ఆకుటిలగతియైన నక్షత్రకుని, కాంచితివి, ఈహితార్థము = అభీష్టద్రవ్యము, నోరన్ = నోటితో, చేదు గురియందగునే, విషపుమాట లాడవచ్చునా?

నల. వికృతాత్ముఁడైన=వికృతశరీరుఁడై (కరోకటకవిషముచేత, వైవర్ణ్యము నొందిన వాఁడై యనుట.) అయ్యరాళగతిక్=ఆసర్పమును (ఈశబ్దము జిహ్మగశబ్దమువంటిది). ఈహితార్థము=ఈప్సితార్థము, చేదు=విషము, కురియందగునె?(కఱవందగునా యనుట.)

క. సామాన్యునిఁ గాఁ దలఁపకు
మేమియుఁ గరోకటకుండ నే నీయెడ నీ
చే మద్భృతిఁ గాంచితి నిక
నామహితార్థంబు మఱతునా యెన్నైనన్. 68

టీక. హరి. కరోకటకుండను=కఱినుఁడను, ఏను, మద్భృతిని = నాజీతమును, కాంచితిని, నామహితార్థంబున్=) = నాకు, మహిత = పూజితుఁడైన వానియొక్క, (గురుతైన విశ్వామిత్రునియొక్క యనుట.) అర్థంబున్=ద్రవ్యమును.

నల. సామాన్యునిఁ గాన్, (సామాన్యసర్పమునుగా ననుట.) కరోకటకుండను=(కరోకటకుఁడను పేరు గలవాఁడ ననుట.) ఏను, మద్భృతి(న్) = నారక్షణమును, కాంచితిని, ఆమహితార్థంబున్, (ఆయుపకారము ననుట.)

చ. వగవకు నాదుసేఁతకు భవత్కలివార్తలు విన్నచో నరుల్
నగుదురు గుట్టు మేలు నరనాథ మదీయగురుద్విజాగ్రభూ
రిగరమునిల్వ రక్షియొనరించు నవశ్యము నిన్ బయల్పడన్
మిగులఁ గడంగితేని యటమీఁదట బేరొకఁ డన్ను నెంతయున్.

టీక. హరి. భవత్కలివార్తలు, భవత్ = నీయొక్క, కలివార్తలు=కలహవార్తలు, నరుల్ =ప్రజలు, మదీయ...భూరి - మదీయగురుఁడైన, ద్విజానియొక్క, అగ్రభూరి = శ్రేష్ఠమగుధనము (విషమనుటయే తెస్న), కరము = మిక్కిలి, నిల్వ(క) (అటుంచిన ననుట.) రక్ష యొనరించుక, ఆపదార్థము నిన్ను రక్షించు ననుట.

నల. భవత్కలివార్తలు- భవత్ = నీ యొక్క, కలిపురుషునివల్లనైన, వార్తలు, విన్నచో క, అరుల్ =శత్రువులు, మదీయ...గరము-మదీయ= నాయొక్క, గురు=గొప్ప యైన, ద్విజాగ్ర = దంతాగ్రములయందలి, ('దంతా విప్రాండజా ద్విజా' అ.) భూరి= అధికమైన, గరము = విషము, నిల్వ(క) = నిల్చియుండిన, రక్ష యొనరించును, (నిన్ను విషమే రక్షించు ననుట.) బయల్పడక మిగులక కడంగితే=నిజరూపమున నుండఁదలంచితివా, నన్ను క, పేరొక్కనా=తలంపుము.

గీ. నిజ మిది యనంగ శుభరూపనిధి యనుమతి
పుట్ట నను నమ్మికొమ్ము నాపట్టు నేమ
మెసఁగ వలసినయెడఁ బూని యిష్టసిద్ధి
నొందు మనసారధృతిగుణయు క్తిఁ బెనచి. 70

టీక. హరి. అనంగ, (నక్షత్రకుఁ డిట్లాడఁగా ననుట.) శుభరూపనిధి=హరిశ్చంద్రుఁడు, కర్త. అనక=పలికెను. మతిపుట్ట=బుద్ధుల పుట్టయైనవాఁడా! ననుక, అమ్మికొమ్ము=విక్రయించుకొనుము. నాపట్టు = నాపూనికియొక్క, నేమము = నియమము, ఎసఁగక...అనక=హరిశ్చంద్రుఁడు చెప్పఁగా, సారధృతితో, గుణయు క్తిక, గుణ= త్రాటియొక్క, యు క్తిక =యోగముచేత, పెనచి=కట్టి.

నల. అనంగ శుభరూపనిధి=మన్నథరూపమునకు నిధియైనది, అనుమతి=అనియెడు బుద్ధి, పుట్టక=పుట్టఁగా (మదనరూపకరణహేతువైనదను మతిచేత ననుట.)నను(క), నమ్మి=విశ్వసించి, నాపట్టు=నావస్త్రమును, కొమ్ము=పుచ్చుకొనుము, వలసినయెడక= కావలసినపుడు, పూని=ధరించి, మనసార=మనస్ఫూర్తిగా, ధృతిగుణయు క్తిక=ధృతి గుణము, పెనచి=(మనస్సునఁ) బెనచికొని, (దృఢముగా స్థైర్యమును పూని యనుట.)

క. అని హితమృదునేత్రుం డై
పెనుపరి గురుశ క్తి తిమిరభిత్సంతతి యూ
ఘనుఁడు మహిమాలగ్నకాం
తనికూఢిం గనుటఁ దలఁచి ధరణిపుఁ బలికెన్. 71

టీక. హరి. అని...నేత్రుండు-అనిహిత=ఉంపఁబడిన, మృదునేత్రుండు=మృదు దృష్టిగలవాఁడు, ఐ, (ఉగ్రదృష్టిగలవాఁడై యనుట.) పెనుపరి=కలహాములను పెంచు

వాఁడు (నక్షత్రకుఁడు), కర్త. గురుశక్తి = గురువైన విశ్వామిత్రునియొక్క శక్తిచేత, (తృతీయకు బదులుగఁ బ్రథమ.) తిమిరభిత్సంతతి - తిమిరభిత్ = సూర్యునియొక్క, సంతతి=సంతానము, బౌధునుఁడు, (అనఁగా యమునుఁడు.) మహి(ఈ)=భూమియందు, మాలవై (మాలవాఁడై యనుట.) కౌంతనిరూఢిఁ=కౌంతమైన ప్రసిద్ధిని.

వల. అని = పలికి, హితమృదుసైత్రుండు - హితుఁడైన నలునియందు, మృదుసైత్రుండు = మృదువైన వస్త్రముగలవాఁడు, ఐ, నలునియందు వస్త్రమును జేర్చినవాఁడై యనుట. ('స్యాజ్జటాంశుకయోశ్చైత్రం' అ.) పెనుపరి = పెనుచుకొనువాఁడు, (కరోకటకుఁడనుట.) గురుశక్తి = అధికమైన సామర్థ్యముగలవాఁడు, తిమి...తతి-తిమిరభిత్ = సూర్యునియొక్క, సంతతి = వంశముకలవాఁడు, బౌధునుఁడు, (అగునట్టి మహోత్తుఁడగు బుధుపర్ణుఁడనుట.) మహిమా...నిరూఢిఁ - మహిమకు, ఆలయమైన, ఏకాంతనిరూఢిఁ=అత్యంతప్రసిద్ధిని, కనుటఁ=పొందుటను, తలఁచి, (ఇది పెనుపరి యనుకర్తతో నన్వయించును.) ధరణిపుఁ=నలునిఁ గూర్చి.

సీ. అమరు సీనికటదేశమున ఘనర్తుప
ర్ణాభిఖ్యుఁడు విదారితారివీర
బాహుఁ డుద్భటభుజాబలనుతిశాలి మా
తంగరాడ్గోత్రుఁ డాతని భజించి
వనజబంధుప్రభావాహోళి మనసు స
ప్రత్యయంబుగఁ దెల్సి పరమతత్ర
హస్యాక్షితత్వసంప్రాపకవృత్తి యొ
ప్పుఁ దదీయహృదయంబు వడయు మీవు

గీ. కానిచో నెట్లు దొరకు నీ కామితాతి
మాత్రకల్యాణము లటన్న మనుజవరవ
తంసుఁ డాయహితాపవేధకవచఃప్ర
సంగసంభిన్నచిత్తుఁ డై చనుచు నెదుట. 72

టీక. మరి. ఘన...ఖ్యుఁడు-ఘనర్తు=వర్షర్తువందలి, పర్ణ=ఆకులయొక్క, అభిఖ్యుఁడు=కాంతివంటి కాంతికలవాఁడు, (నల్లనివాఁడనుట.) వీరబాహుఁడు, మాతంగరాడ్గోత్రుఁడు=చండాలవంశముగలవాఁడు, అతని = ఆవీరబాహుని, వనజబంధుప్రభావా-వనజబంధు=సూర్యునియొక్క, ప్రభావా = తేజమువంటి తేజముగలవాఁడా! ('ప్రభావోశక్తితేజసీ' నానా.) హోళి(ఈ)=ఆసక్తిచేత, మనసు, సప్రత్యయంబుగా = విశ్వాసయుక్తముగా, పరమ...వృత్తి-పరమమైన, తత్ =ఆవీరబాహువియొక్క, రహ

స్యముయొక్క, అక్షతత్వ=చెడకుండుటను, సంప్రాపక = పొందించెడు, వృత్తి = హిత వృత్తి, ఓప్పక=ఓప్పఁగా, తదీయహృదయంబు పడయుము, (అతనిమనసురాఁ దిరుగు మనుట.) కామి...ణములు, నీకామితమైన, అతిమాత్రకల్యాణములు=అధికసువర్ణము లు,మనుజవరపతంసుఁడు = హరిశ్చంద్రుఁడు, అయహి...చిత్తుఁడు-అ, అహితమైన, అపవేధక = అపగతమైన వేధగల, (అప్రతిహతమైన దనుట.) వచఃప్రసంగముచేత, సంభిన్న=ప్రక్కలింపఁబడిన, చిత్తముగలవాఁడు, ఐ.

నఁ. ఘనర్తు పర్ణాభిఖ్యుఁడు = ఘనుఁడైన ఋతుపర్ణుఁడనెడు పేరుగల రాజు, విదా...బాహుఁడు - విదారితములైన, అరివీరులయొక్క, బాహువులు గలవాఁడు, ఉద్భట...గోత్రుఁడు-ఉద్భటమైన,భుజాబల=బాహుబలముయొక్క,నుతిచేత, శాలి= ఒప్పెడి, మాతంగరాట్=దిగ్గజములు, గోత్రుఁడు=కులపర్వతములు గలవాఁడు, (భూ భారమును వహించినవాఁడనుట.)అతని(క)=ఆఋతుపర్ణుని, భజించి, వనజబంధుప్రభా (నలసంబోధనము), వాహినినను = ఆశ్వహృదయమనువిద్య, సప్రత్యయుంబుగఁ = విశ్వాసముతోఁ గూడునట్లుగ ('ప్రత్యయోఽధీనళపథజ్ఞానవిశ్వాసహేతుషు' అ.) పరమ...వృత్తి-పరమమైన, తత్=ఆఋతు పర్ణునియొక్క, రహస్యమైన,అక్ష=పాచికల యొక్క, తత్త్వ = నిశ్చితార్థమును, సంప్రాపక = పొందించెడు, వృత్తి, తదీయహృద యంబు-తదీయ = ఆయక్షసంబంధమైన, హృదయంబు, (అక్షహృదయ మను విద్య నన్నట.) నీకామి...కల్యాణములు - నీయొక్క, కామితములైన, అతిమాత్రకళ్యాణ ములు=అధికశుభములు, మనుజవరపతంసుఁడు = నలుఁడు, అయహి...చిత్తుఁడు-అ, అహి = కర్కోటకునియొక్క, తాపవేధక=తాప నివారకమైన, వచఃప్రసంగముచేత, సంభిన్న=వికసితమైన, చిత్తముగలవాఁడు, ఐ.

సీ. అంగీకృతార్ద్రాకాలాయసాలంకారు
నుత్తమగోరాజికృత్తివాసు
మధురసభాజన మానితాలఘుకృత్యుఁ
బటుయథోచితదండభరణశాలి
నతులకుంతలవరాటాదిబంధనధుర్యు
సుప్రసన్నాత్మమోది విప్రవచను
నతిరోహితోజ్జ్వలద్యుతితారకాకాంతు
సంతతోన్నతి మదస్ఖలితచరితు

గీ. సురభిదానానుసంధానపరమసమ్మ
దాగతబహు ద్విజారవవ్యాప్తభవన
తలునినకులీను నమ్మహాధర్మమూర్తిఁ
గనుఁగొనియె సంభ్రమస్ఫూర్తి గడలుకొనఁగ. 73

టీక. హరి. ఆంగీ...లంకౌరుక్-ఆంగీకృతమును, జాత్యుచితమునైన, కౌలా యసాలంకౌరుక్=ఇనుపసొమ్ములుగలవానిని, ఉత్త...వాసుక్ - ఉత్తమగోరాజము యొక్క, కృత్తి=చర్మమందు, వాసుక్=కూర్చున్నవానిని, మధు...కృత్యుక్-మధుర సభాజన=మద్యభాండమునొయొక్క, మానితా=సన్మానించుట యనెడు, లఘుకృత్యుక్= నీచకర్మముగలవానిని, పటు...కాఠిక్ - పటువై, యథోచితమైన, దండ = గుదియు యొక్క, భరణముచేత, కాలి=ఒప్పెడువానిని, అతుల...ధుర్యుక్-అతులిత మైన, కుంతల= పెండ్రుకలయందలి, వరాట=గవ్వలు, ఆది=మొదలయిన వానియొక్క, బంధనముచేత, ధుర్యుడైనవానిని సుప్ర...వదనుక్, సు=లెస్సైన, ప్రసన్న=మద్యముచేత, ఆమోది= పరివళించుచున్న, విప్రవచనుక్=అసంగతోక్తులుగలవానిని, అతి...కౌంతుక్ - అతి రోహిత=మిక్కిలియొట్టిపై, ఉజ్జ్వలద్యుతిగల, తారకా=కనుగ్రుడ్లచేత, కౌంతుక్= ఒప్పెడివానిని, సంత...చరితుక్-సంతత=ఎల్లపుడు, ఉన్నతమైన, మదముచేత, సఫ లితమైన, చరితుక్=చర్యగలవానిని, సురభి.....తలునిక్-సురభి = ఆవులయొక్క, దాన=ఖండనముయొక్క, (దానఖండనే అనుభా.) అనుసంధానమువల్లనైన, పరమ సమ్మదముచేత, ఆగత=వచ్చిన, బహుద్విజ=గృధ్రాద్యనేకపక్షులయొక్క, ఆరవముల చేత, వ్యాప్తమైన, భవనతలునిక్ = గృహ ప్రదేశముగలవానిని, అకుటీను=చుక్కల జాతుని, అమ్మహాధర్మమూర్తిక్=ఆవీరబాహుని, సంభ్రమమూర్తి=తొట్రుపాటు.

నల. అంగీ...కౌరుక్ - అంగీకృతమైన, అర్ధాకొలములయందలి, అయు = శుభావహావిధిగలుగునట్లుగా, సాలంకౌరుక్ = అలంకారసహితుడైనవానిని, ఉత్త ము...వాసుక్) = ఉత్తముడైన, గోరాజకృత్తివాసుక్ = భూనాథపరమేశ్వరుని, మధు...కృత్యుక్-మధు = మనోజ్ఞులైన, సభాజనులచేత, మానిత=సన్మానింపబడిన, అలఘుకృత్యుక్ = అలఘుప్రయోజనములుగలవానిని, పటు...కాలిక్-పటువై, యథో చితమైన, దండ = దండోపాయమునొయొక్క, భరణముచేత, కాఠిక్=ఒప్పెడువానిని, అతుల...ధుర్యుక్-అతుల=సమానరహితులైన, కుంతలుడు, వరాటుడు, ఆది = మొదలుగాగల రాజులయొక్క, బంధనముచేత, ధుర్యుడైనవానిని, సుప్ర...వచ నుక్-సుప్రసన్నులై,ఆమోది=సంతుష్టులైన విప్రులయొక్క, వచనుక్=ఆశీర్వాదవచన ములుగలవానిని, అతి...కౌంతుక్-అతిరోహిత=తిరోహితముకాని, ఉజ్జ్వలద్యుతి యందు తారకాకౌంతుక=చంద్రుడైనవానిని, సంత...చరితుక్ - సంతతోన్నతి మత్=నిరంతరోన్నతిగల, అచలితచరితుక్=దృఢచర్యగలవానిని, సురభి...తలుక్- సురభి=మనోహరమైన, దాన=షోడశమహాదానములయొక్క, అనుసంధాన = ఆచర ణమువల్లనైన, పరమసమ్మదముచేత, అగతులైన, బహుద్విజ = అనేకపక్షులయొక్క, ఆరవములచేత, వ్యాప్తమైన, భవనతలుక్=ఇల్లుగలవానిని, ఇనకులీనుక్, అమ్మహాధర్మ మూర్తిక్ = ధర్మస్వరూపుడైన యాబుతుపర్ణుని, సంభ్రమమూర్తి = సంభ్రమాతి శయము.

క. అతఁడును నాస్థానంబున, హితపరివారంబు గొలువ నిరవంది పురో
గతు [1]నక్షత్రగుణసమ,న్వితాత్మ నవ్విభునిఁజూచి యిట్లని పలికెన్.

టీక. హరి. అతఁడును = ఆవీరబాహుఁడును, ఆస్థానంబునన్ = అచ్చోటున, నక్షత్ర...తాత్మన్-నక్షత్ర=నక్షత్రకునియొక్క, గుణ=పగ్గములతోడ, సమన్విత మైన, అత్మన్=శరీరముగలవానిని, (నక్షత్రకునిచే విజీచికట్టఁబడినవాని ననుట.) అవ్విభునిన్ =ఆహరిశ్చంద్రుని.

నల. అతఁడును=ఆబుతుపర్ణుఁడును, ఆస్థానంబున(న్) = కొల్వుకూటమున, అక్షత్రి...తాత్మన్-తాండ్రచెట్టును, అక్షత్ర = పాలించెడు, గుణ=గుణముగల వానితో(కలిపురుషునితో ననుట.) సమన్వితమైన, అత్మన్=హృదయము గలవానిని, (కలిపురుషావేశముగలవానిననుట.) అవ్విభునిన్=ఆనలుని.

ఉ. ఎక్కడివాఁడ వీకరణి నేల చరించెదు దీనవృత్తి మై
నిక్కడ నన్నుఁ గొల్చి మను మింకఁ గలంక దలంక నేల నీ
యక్కఱ లెల్లఁ దీర్తు నన నాతనితోఁ నరనాథుఁ డిట్టనున్
వెక్కసమైన శోకశిఖివేఁడిమిఁ దాలిమిచే నడంచుచున్. 75

టీక. రెంటనొక్కతీఁగ.

సీ. సమధికాసమతురంగమసంతతిమనోజ్ఞ
తాసమున్నతికీర్తిభాసురుండ
నేకరసాధారతాకలితాస్తోక
పాకభేదకరోచ్ఛ్రయాకరుండ
నంగవంగాంధ్రకళింగాదివిఖ్యాత
వర్తనంబున మించువాఁడ నే వి
నీతిపరమహీన నినుఁ గొల్తు నే పొంది
యన బలుపూనిక నిల్వార విప్ర
గీ. సూతి వలసినగతి కోర్కి చొప్పడఁగ భ
జింపు మన్నింపు నన్ను నియతిస్థిరతఁ దెల్పి
మగుడఁ దగునాయన నితాంతమాననీయ
సత్యగుణమునఁ జిక్కి యాజనవిభుండు. 76

---

1 నక్షత్ర...తాత్మన్-నక్షత్రములవంటి, గుణ = (పరిశుద్ధములైన) గుణము లలో సమన్వితమైన, అత్మన్=మనస్సుగలవానిని, అనియు నొకపక్షము. (ఇది రెండు కథలకునొక్కతీరు.)

టీ. హరి. సమ...భాసురుండక్ష- సమధికమైన, అసమతురంగమసంతతి= సూర్యవంశమునొయొక్క, మనోజ్ఞతా=మంజులత్వముచేతను, సమున్నతమైన కీర్తిచేతను, భాసురుండునను, ఏక...కరుండక్ష-ఏక=అద్వితీయమైన, రసాధారతా = భూధరణము చేత, ఆకలిత=సంపాదింపఁబడిన, అస్తోకమైన, పాకభేదకర = పాకశాసనునియొక్క (ఇంద్రునియొక్క), ఉచ్ఛ్రితము=అతిశయమువంటి యతిశయమునకు, ఆకరుండను, ఏక్ష=నేను, వినీతిపరమహీన-వినీతి=నీతి లేకపోవుటచేత, పరమహీన=మిగుల నీచుఁడవైనవాఁడా? నిన్నక్ష, కొల్తునే? (నిన్ను సేవింతునా యనుట) పొంది=నిల్చి, అనక్ష= అనఁగా, విప్రకృతి=నక్షత్రకుఁడు, కోర్కి, చొప్పడఁగ, భజింపుము=పొందుము, అమ్మనన్నని=ననున్ను మ్మాకొనుమని, అతిస్థిరతచేత, తెల్పి, మగుడఁదగునా=తిరుగఁబడఁదగునా? అనక్ష=అనఁగా, ఆజనవిభుండు=ఆహరిశ్చంద్రుఁడు.

నల. సమ...భాసురుండు-సమధికమైన, అసమ = సరిలేని, తురంగమసంతతి యొయొక్క, మనోజ్ఞతా=మనస్సు తెలియుటచేత, సమున్నతమైన, కీర్తిచేత, భాసురుండు=ప్రకాశించుచున్నవాఁడు, అనేక...కరుండు-అనేకరస = షడ్రసములకు, ఆధారతా=ఆధారమగుటచేత, కలితమయి, అస్తోకమయిన, పాకవిభేద=పాకవిశేషమును, కర=చేసెడు, ఉచ్ఛ్రితమునకు, ఆకరుండు, అనంగక్ష=అనఁగా, నేక్ష = నేను, వినీతిపరమహీన-వినీతిపర=వినయపరులైన, మహీన=రాజులుగలవాఁడా! ఏపు ఒంది, అనక్ష=అనఁగా, బలుపూనిక్ష-నిల్పు-బలుమైన, పూనికకు, నిల్పు=నిలుకడయైనవాఁడు, అరవిప్రకృతి=ఆ సూర్యవంశముగలవాఁడు, (ఋతుపర్ణుఁడనుట.) మమ్మక్ష భజింపు, అన్నక్ష=అనఁగా, నియతిస్థిరతక్ష-నియతి = సేవానియతియొయొక్క, స్థిరతను, తెల్పి= తెలుపుకొని, మగుడక్ష=తిరుగ, తగు=యుక్తమైన, అయన, సత్యగుణమునక్ష, (ఆ ఋతుపర్ణుయొక్క సత్యగుణమున ననుట.)

శా. సేవింతుక్ష భవదీయమానసము రంజిల్లక్ష విపన్నార్తిము
ద్రావారాశి తరంగతారణమహోచార ప్లవా యంచుఁ జే .
తోవీథిక్ష గృపయొల్కఁ బల్కఁగఁ గృతార్థం డాతఁ డీపుణ్యస
ద్భావక్ష జేకొని వాంఛితం బొసఁగె నత్యంతానురాగంబునక్ష. 77

టీక. హరి. విప...దార-విపన్నార్తిముద్రావారాశితరంగములను, తారణ = తరింపఁజేయుటయందు, మహోదారుండవైనవాఁడా, ప్లవా=మతంగుఁడా, ఈ రెండును సంబోధనలు. ('చండాలప్లవమాతంగా' అ.) కృతార్థుండు=ప్రయోజనముగలవాఁడు, విశ్వామిత్రప్రయోజనమును చేసినవాఁడనుట.) అతఁడు = ఆవీరబాహుఁడు, వాంఛితంబు, ఒసఁగెక్ష.

నల. విప...ప్లవా-విపన్నార్తివారణితరంగమాలనా, తారణ=తరింపఁజేయుటయందు, మహోదారమైన, ప్లవ=తెప్పయైనవాఁడా! ('ఉడుపంతుప్లవఃకోలః' అ.) అతఁడు=ఆబుతుపర్ణఁడు.

మ. అవదాతాంబుజనేత్ర! నేత్రలఘువాక్య ప్రస్తర న్మోనిమా
నవతీత్రాణపవిత్ర! విత్రసదనన్యప్రాపితాశ్వాసవా
సవజాకారణమిత్ర! మిత్రకులశశ్వత్ఖ్యాతిహేతుస్వసం
భవధన్యాయితగోత్ర! గోత్రనిభశుంభత్కుంభకర్ణాంతకా! 78

టీక. అవ...నేత్ర!-అవదాతాంబుజ = తెల్లతామరపుష్పములవంటి, నేత్రములుగలవాఁడా! నేత్ర...పవిత్ర-నేత్ర=పతులయొక్క, అలఘులైన, వాక్య=శాపవాక్యముచేత, ప్రస్తరత్=పాషాణమాపమువలెనున్న, మోనిమానవతీ=అహల్యయొక్క, త్రాణ=రక్షణమంగు, పవిత్ర=యోగ్యుఁడైనవాఁడా! విత్రస...మిత్ర!-విత్రసత్ = భయపడుచున్నవాఁడయి, అనన్యప్రాపిత=అన్యులచేఁ బొందఁబడని, ఆశ్వాస=ఊరటగల, వాసవజ=కాకాసురునకు, అకారణమిత్ర=అకారణబంధువైనవాఁడా! మిత్ర...గోత్ర!-మిత్రకుల = సూర్యవంశముయొక్క, శశ్వత్ ఖ్యాతి=శాశ్వతకీర్తికి, హేతువైన, స్వసంభవ=నిజజన్మముచేత, ధన్యాయిత=పుణ్యవతియైన, గోత్ర...తకా-గోత్రనిభ=పర్వతసమూఁడై, శుంభత్ =ఒప్పుచున్న, కుంభకర్ణునకు, అంతకుఁడయినవాఁడా!

క. ఉద్ధతహరిణాశర! శర, విద్ధఖర! ఖరత్నకులవివృద్ధికర! కరా
శ్యుద్ధతిహార! హరమానస, పద్ధతిచర! చరణభజన భాగ్జనసుకరా!

టీక. ఉద్ధత...శర-ఉద్ధత = హింసింపఁబడిన, హరిణాశర = లేడిరక్కసుఁడుగలవాఁడా!, శరవిద్ధఖర - శర=బాణముచేత, విద్ధ=భేదింపఁబడిన, ఖర=ఖరాసురుఁడుగలవాఁడా, ఖరత్న...కర - ఖరత్నకుల = సూర్యవంశమునకు, వివృద్ధికర = అభివృద్ధికరుఁడైనవాఁడా!, కరా...హర - కరాశి = సముద్రముయొక్క, ఉద్ధతిని, హర=హరించినవాఁడా!, హర...చర - హర=ఈశ్వరునియొక్క, మానసపద్ధతి=మనోమార్గమునందు, చర = చరించువాఁడా!, చరణ...సుకర - చరణభజనభాగ్యులైన, జనులకు, సుకర=సులభుఁడయినవాఁడా!

మాలినీ. విముఖితభృగురామా! విశ్వరక్షోభిరామా!
సముధికభుజధామా! జానకీప్రేమధామా!

సమదదనుజభీమా ! సంస్తవాతృప్తభీమా !
దమివిహితవినామా ! తారకబ్రహ్మనామా ! 80

గద్యము. ఇది శ్రీరామచంద్ర చరణారవిందవందన పవననందన ప్రసాద సమాసాదిత సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్య సర్వంకషచతుర్విధ కవితానిర్వాహకసాహిత్యరసపోషణ రామరాజభూషణకవిప్రణీతం బైన హరిశ్చంద్రనలోపాఖ్యానం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము సంపూర్ణము.


టీక.....సంస్తవాతృప్తభీమా! - సంస్తవ = స్తోత్రముచేత, అతృప్తుఁడైన, భీమా=శివుఁడు గలవాఁడా!, దమివిహితవినామా!-దమి=ఋషులచేత, విహిత=చేయఁబడిన, వినామా=నమస్కారములు గలవాఁడా, తారకబ్రహ్మనామా! = తారకబ్రహ్మమను పేరుగలవాఁడా!

గద్యం ఇది శ్రీహనుమద్వరప్రసాదలబ్ధసారస్వతపాత్రభారద్వాజగోత్రపవిత్ర చిత్ర కవిపెద్దిరాజతనూజపురాతనాధునాతనకవిన్రబంధార్థబోధనసమర్థమానసాంభోజ బుధజనవిధేయానంతయనామధేయ విరచితంబైన హరిశ్చంద్రనలోపాఖ్యానప్ర కాశిక యను వ్యాఖ్యయందుఁ జతుర్థాశ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు

హరిశ్చంద్రనలోపాఖ్యానము

పంచమాశ్వాసము



సీతాహృదయేశ్వర ! కౌసల్యాగర్భజలధికౌస్తుభ ! విజయ
శ్రీసాంద్ర ! చంద్రధరగౌ
రీసన్నుతదివ్యనామ ! శ్రీరఘురామా ! 1

టీక. సులభము.

వ. అవధరింపుము మృకండునందనుండు పాండునందనున కిట్లనియె. 2

గీ. ఇట్లయోధ్యాధిపతి గూర్చు నీప్సితార్థ
మధిగమించి ముదంబున నాఫణీంద్ర
గరళసమధికకుటిలతాధరుఁడు తన్ను
హత్తగురుకుశచీవరోపాస్తి నెఱపె. 3

టీక. హరి. అయోధ్యాధిపతి = హరిశ్చంద్రుఁడు, కూర్చునీప్సితార్థము (క)- కూర్చు = చేకూర్చిన, ఈప్సితమైన, అర్థము (క) = ధనమును, అధిగమించి, (పుచ్చుకొని యనుట.) ఆఫణీం...ధరుఁడు- ఆ, ఫణీంద్ర=సర్పములయొక్క, గరళమునకంటె, సమధికమైన, కౌటిల్యమును, ధరుఁడు = ధరించినవాఁడు, తన్ను...పాస్తి(క) - తత్ =ఆ, మహత్ +ఆత్తగురు = తనగురువైన, కుశచీవర = దర్భవస్త్రునియొక్క (ఋషియొక్క యనుట.) ('చీరచీవరపంజరమ్' అ. శే.) ఉపాస్తి(క)=సేవను, నెఱపె(క) = ఒనరించెను. (నక్షత్రకుఁడు విశ్వామిత్రుఁ డైరి ననుట.)

నల. అయోధ్యాధిపతి=ఋతుపర్ణుఁడు, కూర్చు...ర్థము (క)-కూర్చు = ఒనర్చిన, ఆఫణీం...ధరుఁడు-ఆ, ఫణీంద్ర =కర్కోటకునియొక్క, గరళముచేత, సమధికమైన, కుటిలతను, ధరుఁడు=ధరించినవాఁడు, నలుఁడనుట. (సర్పవిషముచేత, శరీరవైవర్ణ్యము నొందినవాఁడు) తన్ను...పాస్తి(క)-తత్ =ఆ, మహత్తులయందు, గురు=అధికుఁడైన, కు+ శచీవర=భూదేవేంద్రునియొక్క, (ఋతుపర్ణుని యొక్కయనుట.) ఉపాస్తిని, నెఱపెను.

క. భూరితరశాంతి వాహకుఁ
డై రాజిలునయ్యిలాబలారి కుడిగె నా
హారజలచింత లంత ను
దారతరాదిత్యకులదయాసంపత్తిఁ. 4

టీ. హరి, భూరి....వాహకుఁడు-భూరితరమైన, శాంతిని, వాహకుఁడు=వహించినవాఁడు, ఐ, అయ్యిలాబలారికి(కి)=ఆహరిశ్చంద్రునకు, ఆహారజలచింతలు=ఆన్నోదకచింతలు, ఉదార...సంపత్తిఁ-ఉదారతరమైన, ఆదిత్యకుల=దేవతాకులమునొక్క, దయాసంపత్తిచేత, ఉడిగెను;(దైవానుగ్రహమునన్నాఁకలిదప్పుల నెఱుంగకుండెననుట.)

వ. భూరితరశాంతిచేత, వాహకుఁడై=బాహకుఁడను పేరుగలవాఁడు, ఐ, (వబయోరభేదః) అయ్యిలాబలారికి(కి)=అనలునికి, ఆహారజలచింతలు=అన్నపానీయములయందలిచింతలు, ఉదార.....సంపత్తిఁ-ఉదారతరుఁడైన, ఆదిత్యకుల=సూర్యవంశజుఁడగుబుధుపర్ణునియొక్క, దయాసంపత్తిచేత, ఆన్నోదకములుగలిగిసుఖంబుననుండెననుట.

సీ. ధరణీశుఁ డాఁకలిదప్పులెఱుంగ కీ
పగిదిఁ గొల్వగ మదిఁ బ్రమద మొంది
యయ్యవదాత మాహాకులగ్రామణి
గోపతి హాయవాటికాపు భజన
పరబహుళానూత్నతరసాదుల గణింప
కతని కొప్పించి యక్షీతమనోజ
వాతిపాతికలా త్తరీతి నానాసువీ
తుల నిరోధించి చాతురిఁ బొసంగ
గీ. సంతరింపు మటంచు నత్యంతమైత్రిఁ
దనదుముద్ర నొసంగ నంతతవశీకృ
తాక్షీతజ్ఞాతివినిహితానంతవిభవుఁ
డాతఁడు దదాజ్ఞఁ దల మోచి యరుగు చెదుట. 5

టీక. హరి. అయ్యవ...గ్రామణి-అవదాత = ఖండింపఁబడిన ('దాతందితంభిదం వృక్ణం' అ.) మాహాకుల = ధేనుకులము గలవారిలో (ఉస్రామాహాచళ్ళంగిణీ' అ.) గ్రామణి=శ్రేష్ఠుఁడు(నీచజాతివారియందు, శ్రేష్ఠుఁడు అనఁగా వీరబాహుఁడు.) గోపతి...కాపు, గోపతిహాయవాటి=రుద్ర భూమియొక్క, కాపు=పాలనము, భజన...తరసాదులక్-భజనపరులు, బహుళ=అనేకులు, అనూత్న = పూర్వులైన, తరసాదులక్=మాంసాశనులను, (తనకు తిగినవారనుట.) గణింపక, అక్షీతమనోజ!-అక్షీత = దృఢమైన, మనః = మనస్సునందు, అజ=ఈశ్వరుఁడుగలవాఁడా! (సంబుద్ధి) 'అజావిష్ణు హరచ్ఛాగాఃఅ.) వాతిపాతికలు, ఆత్తరీతిచేత, నానాసువీతుల(కి); నానా, అను =

ప్రాణములతోడ, వీతుల(క)=ఎడఁబాసినవారిని(శవములనను.) సంతత...విభవుఁడు-సంతతమును, వశీకృతములైన, అక్ష=ఇంద్రియములుగల, తజ్ జ్ఞానియందు (విశ్వామిత్ర నియం దనుట.) అతివినిహిత=ఉంపఁబడిన, అనంత=అమితమైన, విభవుఁడు=ద్రవ్యము గలవాఁడు, ('అర్థవై విభవా అపి' అ.) అతఁడు=హరిశ్చంద్రుఁడు.

నఅ. అయ్యవ...గ్రామణి-ఆ, అవదాత=పరిశుద్ధులైన, ('అవదాతస్సితేపీతేవిశుద్ధేవిదితేఽపిచ, వైజ.) మాహాకుల, (మహాకులసంభవులయం దనుట.) ఇట "మహాకులాదఇఖఇ" అనువ్యా. నూ. చేత నీమహాకులశబ్దమున భావార్థమున ఆఇ ప్రత్యయము విధింపఁబడినది. గ్రామణి=శ్రేష్ఠుఁడు, గోపతి=భూపతి (బుతుపర్ణుఁడనుట.) ('గారిలాకుంభినీతుమా'అ.) హయవాటికౌపు=అశ్వశాలాధిపత్యము, భజనపరబహుళానూత్నతరులైన, సాదులక=సాహిణులను('ఆశ్వారోహాస్తుసాదినః')గణింపక, అక్షతిమనో...వీతుల(క) అక్షతమైన, మనోజవమును, అతిపాతి=అతిక్రమించుచుండెడు, కళా=వేగకళను, ఆత్త=పొందిన, రీతిగల, నానావిధములైన, సువీతులక=ఉత్తమాశ్వములను ('ఘోటకోవీతితురగ', అ). సంతత...విభవుఁడు - సంతత=ఎల్లపుడు, వశీకృతములైన, అక్షక=పాసికలుగల, తద్ జ్ఞాతి=ఆదాయాదివానియందు (పుష్కరునియం దనుట.) వినిహిత=ఉంపఁబడిన, అనంత=భూసంబంధమైన, విభవుఁడు=వైభవము గలవాఁడు. అతఁడు=ఆనలుఁడు.

సీ. శూలశయాభీలశూరదుర్వారంబు
భూరిమాయుగతి ప్రభూషితంబు
రాజితనానాస్థిరాజిపరికరంబు
నవతరసాతినంద ద్ధ్వజింబు
ఘుననాట్యభూతాలికారవవాచాల
మధికరక్తాశ్మదీప్తాజిరంబు
ప్రాజ్యధూమనిరంతచితానలవితాన
మనవధి కార్తస్వరాభిపూర్ణ
గీ. మలఘుభూతి యగణ్యపుణ్యజనపాళి
కాసమసనంబయోధ్యద్ధైర్యాసమాన
మంత్రికృత్యాస్పద మనూనమానసాబ్జ
గుంభితాశ్చర్యఁ డై కనుంగొనుచు వచ్చి. 6

టీక. హరి. శూల...ర్వారంబు-శూల=కొట్లుశయందు, శయ=పడియుండెడు, అభీల=భయంకరులైన, శూరులచేత, (కొర్తివీరులచేతనుట.) దుర్వారమైనది, భూరి...షితంబు-భూరిమాయు=నక్కలయొక్క,('స్త్రియాంశివాభూరిమాయుఃఅ.)గతులచేత

ప్రభూషితము, రాజిత...కరంబు-రాజితమై, నానావిధములైన, అస్థిరాజి = అస్థిపరంపరలయొక్క, ('కీకసంకుల్య మస్థిచ' అ.) పరికరములుగలది, నవ...ద్విజంబు-నవతరస=పచ్చిమాంసముచేత, అతినందత్ = మిగులసంతోషించుచున్న, ద్విజంబు = పక్షులుగలది, ('దంతవిప్రాండజాద్విజాః'అ.) ఘన...వాచాలము-ఘనమైన, నాట్యము గల, భూతాళికా=భూతపంక్తియొక్క, రవముచేత, వాచాలము=గర్హితధ్వనిగలది, ('వాచాలో బహుగర్హ్యవాక్') ఆధిక...జిరంబు-ఆధికమైన, రక్తముగల, అశ్మ = పాషాణముల(వధ్యశిలల)చేత, దీప్తమైన, అజిరంబు=అంగణప్రదేశముగలది, ప్రాజ్య... వితానము-ప్రాజ్య=ప్రచురమైన, ధూమముచేత, నిరంతర=నీరంధ్రమైన, చితానల = చిత్యగ్నియొక్క, (చితాచిత్యాచితిస్త్రీనయామ్' అ.) వితానముగలది; అన... పూర్ణము-అనవధికమైన ఆర్తస్వరములచేత, అభిపూర్ణము, అలఘుభూతి, అలఘువైన, భూతి = భస్మముగలది, అగణ్య...పాళికా(క)-అగణ్యమైన, పుణ్యజనపాళికా(క)= రాక్షసపంక్తికి, (బ్రహ్మరాక్షసు లనుట.) ఆస=ఆశయైనది, మసనంబు = శ్మశానము, అయోధ్యా...స్పదము-అయోధ్యమైన, ధైర్యముచేత, అసమానులైన, మంత్రి= మంత్రగాండ్రయొక్క, కృత్యములకు, ఆస్పదమయినది.

నల, శూల...దుర్వారంబు-శూలశయ=శూలపాణివలె, ఆభీల=భయంకరులైన, శూరులచేత, దుర్వారమైనది, భూరి...భూషితంబు-భూరి = అధికమైన, మా=సంపదతో, యుక్త = కూడినవారిచేత, అతిప్రభూషితంబు, రాజిత...కరంబు-రాజితము లైన, నానా, స్థిరములైన, ఆజిపరికరంబు=యుద్ధసాధనములుగలది, నవ...ద్విజంబు-నవతరములైన, సాతి=దానముచేత, ('సాతి ర్దానావసానయోః' అ.) సీ. [నాశమాటయు సాతి నాశమునకుఁగడపల యనుటకు సీగి కలరుఁబేరు. (అంధ్ర) అమరనిఘంటువు.)] నందత్ =సంతోషించుచున్న, ద్విజంబు=బ్రాహ్మణులుగలది, ఘన...వాచాలము-ఘనమైన, నాట్యభూ=రంగస్థలమందలి, తాళికార=తాళధ్వనులచేత, వాచాలమయినది, అధిక...జిరంబు-అధికములైన, రక్తాశ్మ=కెంపులచేత, దీప్తమైన, అజిరంబు= మంగిటిప్రదేశముగలది, ప్రాజ్య...వితానము-ప్ర = ప్రకృష్టమైన, ఆజ్యధూమముచేత, నిరంత=ఎడతెగకయుండునట్లు, రచితమైన, అనలముగల, వితానము=యజ్ఞములుగలది, ('క్రతువిస్తారయో రస్త్రీ వితానం త్రిషుతుచ్ఛకే'అ.) అన...పూర్ణము-అనవధి = అపరిమితమైన, కార్తస్వర=సువర్ణముచేత, ('రుక్మంకార్తస్వరం జాంబూనదమష్టాపదోఽస్త్రియామ్'అ.) అభిపూర్ణమైన, అలఘువైన;భూతి=ఐశ్వర్యముగలది, అగణ్య...సమసనంబు-అగణ్యమైన, పుణ్యజనపాళికయొక్క, సమసనంబు=ఏకత్రావసానముగలది. ('సంక్షేపణంసమసనం' అ.) ధైర్యా...స్పదము-ధైర్యమునందు, అసమానులైన, మంత్రి=ప్రధానులకును, కృతి=కుశలురకును, ఆస్పదంబు=ఆవాసమైనది. అయోధ్య! ఇటస్త్రీలింగమైన యయోధ్యాశబ్దమునకుఁ బుంల్లింగ విశేషణముల నిచ్చినందుకు లక్షణము:—

క. చెలువపేరుగాని స్త్రీలింగములకు వి
శేషణములుగా రచించుపదము
లొక్క రూపమూని యుభయలింగత సెల్లు
నుల్క యుష్ణ యుల్క యుష్ణమనఁగ. కవిలోకచింతామణి.

క. ధృతమండలాగ్రధారా
గతిశిక్షాపాత్రవివిధగంధర్వసమా
తతవాసవాటికాసు
స్థితుఁడై జగతీతలేంద్రశేఖరుఁడచటన్. 7

టీక. హరి. ధృత...సుస్థితుఁడు-ధృతమైన, మండలాగ్ర = ఖడ్గముయొక్క, ధారా=ధారలయొక్క, గతిచేత, (కత్తివాదరతోడ్వాటుచేత ననుట.) శిక్షా=శిక్షానామాంగమునకు, ('శిక్షావ్యాకరణం ఛందోనిరుక్తం జ్యోతిషంతథా, కల్పశ్చేతి వ్యాహృతాని వేదాంగానిమనీషిభిః'.) పాత్ర=ఊనికిపట్టయి, వివిధములైన, గంధర్వ=గుఱ్ఱములు గలవానియొక్క, (వేదాశ్వనియొక్క యనుట.) సమాతతమైన, వాసవాటికా=నివాసప్రదేశమందు, సుస్థితుఁడు, ఐ, రుద్రవాటికయందు నిలిచినవాఁడై యనుట.)

నల. ధృత...సుస్థితుఁడు-ధృత=ధరింపఁబడిన, మండల=భూమండలము గలవానియొక్క, (మండలాధిపతియైన ఋతుపర్ణనియొక్క యనుట.) అగ్ర=శ్రేష్ఠములైన, ధారా=పంచధారాగతులయొక్క, శిక్షకు, పాత్రములైన, వివిధగంధర్వములు (అశ్వములుగల, సమాతతవాసముయొక్క, వాటికయందు, (అశ్ర్వవాటికయం దనుట.) సుస్థితుఁడు ఐ.

గీ. పనిగొనియెఁ గ్రౌర్యచాంచల్యభరముగర్వ
ములఁ దగినవానిఁ బరమనశ్చలన హేతు
భూతములఁ బంపు సేయకపోయిన నద
లించికొనుచు లోనైన లాలించికొనుచు. 8

టీక. హరి. క్రౌర్య...గర్వములక్-క్రౌర్యచాంచల్యములయొక్క, భరము = అతిశయముయొక్క, గర్వములచేత, తగినవానిని, ఓపెడువానిని, పర...భూతములక్ = పరమనశ్చలన హేతువైన, భూతములక్ = దయ్యములను.

నల. క్రౌర్య...గర్వములక్-క్రౌర్యచాంచల్యభరమును, మాక్ = విడిచిన, అశ్వములక్ = గుఱ్ఱములను, తగినవానిక్, పర...భూతములక్-పర=శత్రువులయొక్క, మనశ్చలనమునకు, హేతుభూతములక్ = హేతువైనవానిని, (పనిగొనియె నని యన్వయము.)

---

1 యుక్తిని,

ఉ. ఈగతి నేర్పు మీఱఁ దనయేలికకుఁ హిత మాచరించుచుఁ
సాగరమేఖలావలయశాసనుఁ డాత్మకులాంగనావిభో
గాగతశోకవారిధికి నంతము గానక యుండె శర్వరీ
జాగరణారుణాక్షి జలజద్యుతిసూచిత రాగరాశి నై. 9

టీక. రెంటను సమాసము.

క. ఆసార్వభౌముసతియుఁ
ధరాసురపతి యింటఁ దజ్జరఠమెచ్చఁబనుల్
వాసి నొనర్చుచుఁ బ్రియచిం
తాసంతాపంబుతోఁ దినంబులు గడపెన్. 10

టీక. హరి. ఆసార్వభౌముసతిముఁక = ఆచంద్రమతియు, ధరాసురపతి యింటఁక = కౌలకాశికుని యింటియందు, తజ్జరఠ = ముసలిపెండ్లము.

నల. ఆసార్వభౌముసతియు = దమయంతియు, ధరాసురపతియింటఁక = భూదేవేంద్రుఁడగు సుబాహునియింటియందు, తజ్జరఠ = ఆరాజమాత.

గీ. అపుడు భీముఁ డక్షీయప్రభావాప్తి న
క్షత్రగురుఁడు మనసు జాలి నంద
నావిభుండు నతని దేవియుఁ గడ లేని
వగలఁ దగిలి మిగుల నొగుల వగచి. 11

టీక. హరి. భీముఁడు = భయంకరుఁడు, అక్షీయప్రభావాప్తి - అక్షయమయిన, ప్రభావముయొక్క, ఆప్తి = ప్రాప్తిగలవాఁడు; నక్షత్రగురుఁడు = విశ్వామిత్రుఁడు జాలిఁక, అందఁగా, అవిభుఁడుఁక = అహరిశ్చంద్రుఁడును, ఆతనిదేవియుఁక = చంద్రమతియు, మిగులఁక నొగులఁక = నొగులంటకు, వగచి = తలఁచి, 'వగచి' యనుపదమునకుఁ 'దలఁచి' యనునర్థముఁ జెప్పినందులకుఁ బూర్వప్రయోగము—

"క. నావచనమున నపత్యముఁ
గావించును గొంతి నీకుఁ గడు నెయ్యముతోఁ
నీవగఁ జనియాయర్థము
మూఁడు మనంబునను దలఁతు సోలయకయేనుఁ". భారతము. ఆది. ఆ. 5.

నల. భీముఁడు = భీమభూపతి, అక్షయప్రభయొక్క, ఆవాప్తిచేత, నక్షత్రగురుఁడు = నక్షత్రరాజైనచంద్రుఁడు ('బృహస్పతావుపాధ్యాయే పితృరాజ్ఞోఽ పితామహే, మాతామహే మాతులేచతత్పత్నీష్వగురుస్మృతః' లింగాధట్టీయము) నందనావిభుఁడుఁక = ఆల్లుఁడను, అతనిదేవియుఁక = దమయంతియు, నొగులఁగా, వగచి = కలతపడి.

మ. అతిసౌహార్దనిధిక్ సుదేవవినుతాఖ్యాశాలికల్యాత్మకున్
ఋతి జేవో త్తమునుఁ జేరఁగాఁ బిలిచి యక్షీణాఖిలోపాయధు
ర్యతఁ గానంబడఁ జేయు మెట్లయిన సత్యాచారధన్యాగ్రస
న్నుతి మస్ముఖ్యసుతావతంసమణి ననూనప్రభావోదయా. 12

టీ. హరి. సుదేవ...శాలి(క్)-సు=లెస్సైన, దేవ=దేవతలయొక్క,(య మీంద్రుయొక్కయనుట.) వినుతమైన, ఆఖ్యా=పేరుచేత, శాలి=ఒప్పిదువానిని, కాంకాళికు ననుట.) కల్యాత్మకుక్=కలిస్వభావుని, కానక్=అడవియందు, సత్యా...మణిక్-సత్యాచార=ధన్యులయందు, అగ్రసన్నుతిమత్=అగ్రస్తుతిగల, ముఖ్యునియొక్క, (హరిశ్చంద్రునియొక్క యనుట.) సుతావతంసమణిని; (లోపాతు ననుట.) అడవియందుఁ బడఁజేయుమని పూర్వమున కన్వయము.)

నల. సుదేవ...కల్యాత్మకుక్-సుదేవుఁడను, వినుత=ప్రసిద్ధమయిన, ఆఖ్యా=పేరుచేత, శాలి = ఒప్పిదు, కల్య = మనోహరమైన, ('కల్యాసజ్జనిరామయా'అ.) ఆత్మకుక్=హృదయమునగలవానిని, ఋతిదేవోత్తముక్ = బ్రాహ్మణుని, కానంబడక్ = అగపడునట్లుగా, సత్య...సన్నుతి - సతి = పతివ్రతలయొక్క, ఆచారముచేత, ధన్యులైనవారలో, అగ్ర=మొదటిదైన, సన్నుతి=స్తుతిగలది, (ప్రతివ్రతలయందు మొదలయైన్నఁదగిన దనుట.) మస్ముఖ్య...మణిక్-మత్ = నాయొక్క, ముఖ్యసుతావతంస మణిక్ = ముఖ్యకుమారికామణిని, (దమయంతి ననుట.)

సీ. అనుచు నంచిన నాధరామరాగ్రణి వడి
నిక్కువ లరయుచు నేఁగి యొక్క-
యెడ హోమవిధిసమూహితవృత్తిఁ బూని య
నాహతగతి భూతనాథ భూతి
హారిసుబాహునియవరోధము భజించి
సుప్రీతి నంచురాచూలిఁ గని ని
తాంతసంభ్రమమునఁ దల్లి నీ విచటఁ బా
యకయుండఁ గత మేమి యకట యిష్ట

గీ. ఘటనకుశలతావహానంబు గట్టిపెట్టి
యనుచు మన్యువేగంబున నడువ నతని
నిజపితృమహాహితునిఁ జూచి నృపతిలోక
వాసవునిపట్టి మనమున వగపు పుట్టి. 13

టీక.హరి.ఆధరామరాగ్రణి=అకౌలకాశికుఁడు.ఇక్కవలు,అరయుచు,(ఉపాయములుయోచించుచుననుట.) ఒక్కయెడక=ఒక్కసమయమున,హోమవిధి...వృత్తిక-హోమవిధియందలి, సమాహితవృత్తిని, పూని, అనాహతగతిక=అప్రతిహతగతిచేత, భూతి...బాహుని-భూతనాథభూ=రుద్రభూమియొక్క, ఊతి=రక్షణముచేత,('ఊతి స్యాత్తౌచలక్షణే' రత్నమాలా.)హరి=ఒప్పెడు, సుబాహుని=లెస్సైనబాహువులుగలవానియొక్క, (రుద్రభూభరణశాలిభుజాదండుఁడగు హరిశ్చంద్రునియొక్కయనుట.) అవరోధముక=అంతఃపురస్త్రీని, (చంద్రమతి ననుట.) భజించి, (సుప్రీ....చూలిక, సుప్రీతినందు=ఇష్టమునందెడు, రాచూలిక=రాజొమరుఁడగులోహితుని, తల్లిని, ఈవు, ఇష్ట...వహానంబుక-ఇష్ట=హోమముయొక్క, ఘటనకు, కుశలతా=దర్భలతలయొక్క, అవహానంబుక=తెచ్చుటను;మన్యవేగంబునక=కోపవేగముచేత('మన్యుర్ద్వైన్యేక్రుతౌ కృధి'అ)అదువక=కొట్టఁగా, అతనిని=ఆకౌలకాశికుని, జపిత్రమహాహితుని, జపిత్ర=విశ్వామిత్రర్షి,మహాహితునిక,అత్యంతహితుఁడైనవాని, (లేక,అతని=ఆకౌలకాశికుని, నిజ...హితునిక-నిజపిత్ర=తనతండ్రియగు హరిశ్చంద్రునికిమహా, అహితుని=అత్యంతవిరోధియగువానిని,) నృపతిలోకవాసవునిపట్టి = లోహితుడు.

నల. ఆధరామరాగ్రణి = అసుదేవుఁడను విప్రుఁడు, ఇక్కవలు=నెలవులు, అరయుచుక=విచారించుచు, హోమ...వృత్తిక - హోమవిధియుందలి, సమాహిత వృత్తిక = సావధానవృత్తిని, పూని, అనాహితగతిక = అడ్డగింపులేనిగమనముచేత. భూత...రోధము(క)-భూతనాథ = సదాశివునియొక్క, భూతి = ఐశ్వర్యమువంటిదైశ్వర్యముచేత, హరి = ఒప్పెడు, సుబాహుని = సుబాహుఁడను రాజుయొక్క, అవరోధము(క)=అంతఃపురమును, భజించి = ప్రవేశించి, అందు(క)=ఆయంతఃపురమునందు, రాచూలి=దమయంతి, తల్లి! సంబుద్ధి. ఇష్ట...వహానంబుక-ఇష్ట=ప్రియునియొక్క, ఘటనమందలి, కుశలతా=కౌశలముయొక్క,వహానమును, మన్యవేగంబునక=ధైన్యవేగముచేత, అదువక = అడుగఁగా, నిజపిత్ర...హితునిక-నిజపిత్ర = తనతండ్రికి, మహాహితుఁడైనవాని, నృపతిలోకవాసవుని పట్టి = దమయంతి.

క. తనవగఁ దెలుపఁగ విని య
మ్మనుజేశ్వరభవుని జనని మానసము వినూ
తనతరకరుణార్ణవమున
మునుఁగఁగ నిట్లను నితాంతమోహాన్వితనై. 14

టీక. హరి. తనవగ=తనదుఃఖమును, అమ్మనుజేశ్వరభవునిజనని=ఆరాజకుమారుని తల్లి, (చంద్రమతియనుట.) కరుణార్ణవమునక=ధైన్యరససముద్రమున ('కరుణ స్తురసే వృత్తే కృపాయాంకరుణామతా' విశ్వము.)

వల. తనవగ=తనవిధము, అమ్మనుజేశ్వరభవునిజనని = ఆరాజపరమేశ్వరునికల్లి, కరుణార్ణవమునక్=దయాసముద్రమువంచు.

క. పుట్టక పుట్టిన ముద్దుల, పట్టీ నీ విట్టివగలపా లై పొగలక్
గట్టిడిదైవం బేమని, కట్టడ గావించె నెట్టు గనలుము నింకక్. 15

టీక. రెంటను సమము.

గీ. అవరజనని నైతి నారయ నీకు నేఁ
బట్టి సుమతి! గురునిభవనమునకుఁ
జనియెదే యటంచుఁ జాలఁ గోఁగిట నొ త్తి
ప్రబలరథుఁ గూర్చి పంపుటయును. 16

టీక. హరి. ఆవరజననిక్ = వరజననిని, కొనైతిని, (నీకుఁదల్లినిగానైతి ననుట.) సుమ...నిభ—సుమతి, గురు = బృహస్పతికి, నిభ = సమానమైనవాఁడా! ప్రబల రథుక్ = ప్రబలమైనరథమును, కూర్చి=కట్టి.

వల. ఆవరజననిక్ =పినతల్లిని, ఐతిని, సుమతి! సంబుద్ధి. గురునిభవనమునకుక్ = తండ్రియింటికి, ప్రబలరథుక్ =అధికమైన సేనారథమును, కూర్చి.

క. తన కగ్రజాతిసంభవు
లనుపమగతిఁ దోడునీడ లై రా ధృతిఁ గై
కొని చనుచు నటవి జనకా
ననము నిరీక్షించుతమి మనంబునఁ బొదలన్. 17

టీక. హరి. అగ్రజాతిసంభవులు=విప్రకుమారులు, విజనకాననము(క్)=నిర్జనారణ్యమును.

వల. అగ్రజాతిసంభవులు-అగ్ర=శ్రేష్ఠులైన, జాతిసంభవులు (యోగ్యులనుట.) జనకాననము(క్) తండ్రియొక్క, అననమును.

సీ. బలితంపుగొమ్మలఁ బ్రబలినసాలంబు
లబ్జభాంభవుమార్గ మాక్రమింప
నవయవసరససౌష్ఠవములఁ బెంపొందు
మృగవిశాలేక్షణల్ పగటు నూప
ఘనరూఢి నపహరించునుదారభూదార
సంతతు ల్కీర్తుల సందడింప
గాలదండాభము ల్గరములు నెఱపు నా
గేంద్రంబు లగకోటి యేపుమాపఁ

గీ. బృథివిఁ బొగడొందుభీమభూభృత్కటకము
గాన విరుతవాచాలదిక్తటము సేరి
యావసుమతీతలేంద్ర బాలావతంస
మచట నుచితప్రచారంబు లాచరించి. 18

టీక. హరి. బలితంపుఁ గొమ్మలక=గొప్పళాఖలచేత, ప్రబలినసాలంబులు=అతిశయించిన వృక్షములు, నవ... సౌష్ఠవములక-నవమైన, యవస=తృణమురొయొక్క, ('యవస స్తృణమర్జునమ్' అ.) రససౌష్ఠవములక=ఆస్వాదసౌష్ఠవములచేత, పెంపొందు మృగవిశాలేక్షణల్ = ఒప్పుచుండెడు మృగకాంతలు, ఘనరూఢిక- ఘన = తుంగమూస్తలరొయొక్క, రూఢిని, ఉదారభూదారసంతతుల్-ఉదార=ఉద్ధురమూలైన, భూదారసంతతుల్=వరాహసమూహములు, కీర్తుల(క)=బురదలయందు, ('కీర్తిఃప్రసాదయశసోర్విస్తారేకర్దమేపిచ' విశ్వ.) కాలదండాభముల్=యమదండసమానములు, గరములు = విషములు, నాగేంద్రంబులు=పెనుబాములు, అగకోటి=వృక్షషండములరొయొక్క, భీమ... కము-భీమ=భయంకరమైన, భూభృత్=పర్వతమురొయొక్క, కటకము=నితంబప్రదేశము గలదానిని, విరుత... క్తటము(క)-వి=పక్షులరొయొక్క, రుత = ధ్వనులచేత, వాచాలమైన, దిక్తటములుగలదానిని, కాన = అరణ్యమును, ఆవసుమతీతలేంద్ర, బాలావతంసము = అలోహితుఁడు (కటకముగాన) అనునపుడు కటకశబ్దము చేతనద్వితీయయైన ప్రథమగలది గావున దానిమోఁది 'క' కారము 'గ' కారమైనది.

నల. బలితంపుఁ గొమ్మలక = బలితములైన, బురుజులచేత, ప్రబలినట్టి, సాలంబులు=కోటలు, అవ...వములక - అవయవములరొయొక్క, సరససౌష్ఠవములచేత, మృగవిశాలేక్షణల్ =స్త్రీలు, ఘనరూఢిక = మేఘురొయొక్క రూఢిని, అప...సంతతుల్ - అపహరించునట్టి, ఉదార=దాతృత్వముగల, భూదారసంతతుల్ =రాజకుమారులు, కరములు = తుండములు, ('కరములు' ఇందులోని 'క' కారము ప్రథమమోఁదిదిగాన 'గ' కారమైనది.) ఇందులకు లక్షణము.—

"క, ప్రథమాంతవిభక్తులపైఁ, గథితములగు కచటతపలు గసడదవలగుక్
బృథివిని గజడదబలగుం, బ్రథమపుసున్నలగు నాంతపదములమోఁదక".

నాగేంద్రంబులు=గజములు, అగకోటి యేపుక=పర్వతముల గర్వమును, మాపక = అణఁపఁగా (మహోన్నతము లనుట), భీమభూభృత్కటకము=భీమభూపాలుని పట్టణమును ('కటకం వలయే నాసారాజధాననితంబయోఃని.) గానవి... క్తటము-గాన విరుత=గానధ్వనిచేత, వాచాలమైన, దిక్తటము గలదానిని, ఆవసుమతీంద్రబాలావతంసము = అదమయంతి.

క. మాన కపు డాకు లాకులు
మానసగతి యగుచు నాత్మమలినార్ధపటీ
దా నలసత్కృశలతలక్
బూని యరయు చుండె నంగముల నడ లెసఁగఁ. 19

టీక. హరి. ఆకులు, ఆకులమానసగతి = ఆకులమైన, మనోగతిగలవాఁడు, అగుచు, తాను, అలసత్కృశలతలక్ - అల=ఆ, సత్కృశలతలక్ =మంచిదర్భలతలను, పూని, అరయుచుక్ =ఆకులను పెదకుచుండెనని పూర్వపున కన్వయము.

నల. ఆకు...గతి - ఆకులాకుల = మాటిమాటికి వ్యాకులము నొందుచున్న, మానసగతిగలది అగుచు, వలసత్కృశలతలక్ =నలునియొక్క మంచి క్షేమములను.

సీ. ఆవేళ నాశుచిభావసవిత నవ
నాకరాజ్యాకల నైకధీరుఁ
డలఘుపర్ణాదగోత్రాంచితుఁ గుండలి
గణములో విఖ్యాతిఁ గనినభవ్య
తరు మహాతక్షకుఁ దగఁ బిల్చి పావన
వ్రతకుఁలోత్తమ చక్రవర్తి దార
కునికిఁ గాన నవాస ఘనదీనదశ యయ్యె
నాబాలవరుని నీ వరసికొనుచుఁ

గీ. జను మటవిఁ గాంత హితధర్మజననిఁ బాసి
నట్టి ముగ్ధుం డవాచ్యక్రియార్హుఁ డనిన
నయ్యెడ దురుత్తరోక్తి యూనతని నెఱిఁగి
వేగ రమ్మన లసమానవృత్తి మెఱయ. 20

టీక. హరి. ఆవేళక్, ఆ. శుచిభావసవిత-శుచిభావ=శుచిత్వమందు, సవిత=సూర్యుడైనవాఁడు, నవ...ధీరుఁడు - నవనాకరాజ్య=నూతనస్వర్గరాజ్యమునొక్క, ఆకలన=సృజనమందు, ఏకధీరుఁడైనవాఁడు, (విశ్వామిత్రుఁడనుట.) అలఘు...చితుక్-అలఘుఁడైన, పర్ణాద = ఋషినొక్క, (కశ్యపునినొక్క యనుట.) గోత్రముచేత, అంచితుఁడైనవాని, కుండలిగణములో=సర్పసమూహములో, విఖ్యాతి, (ఈశబ్దముచేతనద్వితీయకు వచ్చినప్రథమ.) కనినభవ్యతరుక్-కనిన=కొంచిన, భవ్యతరు(క్), మహాతక్షకుక్ = (తక్షకుఁడను సర్పమునను.) పావన...త్తమ-పావనవ్రత=పవనవ్రతసంబంధమైన కులమందు, పవనాశనులగు సర్పములనొక్క కులమునం దనుట.) ఉత్తమ = శ్రేష్ఠుఁడైనవాఁడా! సంబుద్ధి. చక్రవర్తిదారకునికిక్ = హరిశ్చంద్రనందునునికి ('డారకోనంద

సోర్భకః' ధనం.) కొంత...జననిక-కొంత=ఒప్పుచున్న, హితమైన, ధర్మముగల, జనసిక=తల్లిని, ముగ్ధుండు=సౌందర్యవంతుఁడైన లోహితుఁడు, అవాచ్యక్రియార్హుఁడు=అవాచ్యమైన క్రియకు (మరణమునకనుట), అర్హుఁడు, అనినక, దురుత్తరోక్తి-దురుత్తర = దాఁటశక్యముగాని, ఉక్తి = వాక్యములు గలవాఁడు, ఓ, అతనిక = ఆ విశ్వావిత్రుని, వే=వేగముగా, గరమ్ము=విషము.

నఅ. ఆవేళక, అశుచిభావసవిత-శుచిభావ=పరిశుద్ధ హృదయుడైన దమయంతి యొక్క-యనుట. ఇది నిడుపు లుడుపఁ దెనుఁగుషష్ఠి. సవిత=తండ్రి, (భీముఁడనుట.) నవ...ధీరుఁడు-నవన=స్తోత్రమునకు, ఆకరమైన, అది=ముగ్ధముయొక్క, ఆకలనమంగు, ఏకధీరుఁడైనవాఁడు, అలఘు...గోత్రాంచితుక-అలఘువైన, పర్ణాదుఁడనెడు, గోత్ర=పేరుచేత, అంచితుక = ఒప్పుచుండెడువానిని, కుండలిగణములోక = సోమయాజిసంఘములో, విఖ్యాతిగనిక=విఖ్యాతినిధియైనవాని, అభవ్యకు...తిక్షుకుక-అభవ్య=అశుభములనెడు, తరు=వృక్షములకు, మహాతక్షుకుక = ఛేదకుఁడైనవాని, పావనవ్రతికులోత్తమ! సంబుద్ధి. చక్రవర్తిదారకు=నలునిభార్యకు, ఉనికిఁగానను = నిలుకడనుగానను (అయమ బ్రతుకునట్లు లేదనుట.) ఆవాస=వస్త్రహీనురాలైనది, ఘనదీనదశ=అధికమైన దీనదశగలది, అయ్యోక! (ఏస్త్రార్థముతో మిక్కిలి దీనురాలైనదనుట.) అబాలవసనిక=ఆదమయంతి భర్తయగు నలుని, అటవిక = అడవియందు, హితధర్మజననిక - హితధర్మమునకు, జననిక = కారణమైనదానిని, ముగ్ధుండు=మూఢుఁడు, ('ముగ్ధసుందరమూఢయో' రితి విశ్వః.) అవాచ్యక్రియకర్హుఁడు, ఏచింపయోగ్యుఁడుగాఁడు, అనినక=ఇట్లని నీవుసెప్పఁగ, దురుత్తరోక్తి=దుష్టమైన ప్రత్యుత్తరోక్తిగలవాఁడు, ఐనయతనినిఎఱిఁగి= తెలిసికొని, వేగ, రమ్మనక = రమ్మనఁగా, అసమానవృత్తి, మెఱయక=ప్రకాశింపఁగా.

చ. అనవధికోపకారి యతఁ డారయుచుక గహనప్రదేశముల్
సని సరసర్తుపర్ణవిలసన్నగరాజిరసన్నుతంబు లై
తనరు వినూత్నపత్రసముదాయములక భరియించుచొక్కఁ డ్రో
వనిసఁగువాని నక్కుఱుచవానిఁ గ్రమంబునఁ జేరఁ బోవుచుక. 21

టీక. హరి. అన...కారి-అనవధి=మితిలేని, కోపమును కారి=చేసెడువాఁడు, అతఁడు=ఆతక్షుకుఁడు, గహనప్రదేశముల్ =కొనగట్టలమును, ఆరయుచుక = వెదకుచున, చని=పోయి, సరస...రసక-సరసమైన, ఋతువుగల, (కోయఁబర్వములైనయనుట.) పర్ణ=ఆకులచేత, విలసత్ =ఒప్పుచుండెడు, నగ=వృక్షములయొక్క, రాజి=పంక్తులుగల, రసక=భూమియందు, వినూ...యములక - వినూతనములైన, పత్ర=ఆకులయొక్క, సముదాయములక, భరించుచు=ఏహించుచు, కుఱుచవానిక=పిన్నవానిని, (లోహితు ననుట.)

నల. అనఏ...కొరి-అనవధికమగునట్టులు, ఉపకొరి = ఉపకర్తయైనవాఁడు. అతఁడు=ఆపర్ణాదుఁడు, గహనప్రదేశముల్-గహన = చొరశక్యముకాని, ('కలిలం గహనంసమే' అ.) ప్రదేశముల్=ప్రకృష్టస్థలములను, (ఆరయు ననిపూర్వముతో నన్వయము.) సరస...సన్నుతంబులు-సరసమైన, బుతుపర్ణునియొక్క, విలసన్నగర= ఒప్పైదు పట్టణముయొక్క, అజిర = ముంగిటియందు, సన్నుతంబులు, ఐ, తనరు... యనులక్-తనరుచుండెడు, వినూత్నములైన, పత్త్రి=గుఱ్ఱపుశాలయొక్క, సముదాయమును, భరించుచు=రక్షించుచు, అక్కుఱుచవానిక్ = ఆపొట్టివానిని.

క. ఆలోకించి తదుక్తవ,చోలీలన్ మర్మ మంటి సోలఁగ నవనిన్
దాలపనదుర్విషహతా,లోలాత్మునిఁజేయ ఘూర్ణిలుచు నచ్చోటన్.

టీక. హరి. తదుక్తవచోలీలన్-తత్ =ఆవిశ్వామిత్రునిచేత, ఉక్తమైన, వచోలీలన్, మర్మమంటి=ఆయమునుస్పృశించి, అవనిన్=భూమియందు, సోలఁగన్=వ్రాలునట్లుగా, తా(న్)=తాను, (తత్తుకుఁడనుట.) లపన...లాత్మునిన్-లపన = ముఖము నందలి, దుర్విషముచేత, హతమై, అలోల=నిశ్చేష్టితమైన, ఆత్ముని=దేహాముగలవానిని.

నల. తదుక్తవచోలీలన్. తత్ =ఆభీముని యొక్క, ఉక్తవచోలీలను, మర్మము, అంటి=తాఁకి, సోలఁగన్=పడునట్లుగా, నవ...లాత్మునిన్-నవ=క్రొత్తలైన, నిందా లపన=నిందావాక్యములయొక్క, దుర్విషహతా = శమింప శక్యముగాకుండుటచేత, లోలాత్మునిన్, చంచలమానసుని, చేయుఁగా.

సీ. అతఁడు మోహము గలయంగ నసనాతి
స్థిరత నిల్చుట దక్కి వరుసవిధివి
పాకసమాన క్షీఁ బలువగ నాటింప
హా యసమాన యమ్మా యటంచు
నుదిరి పడినఁ గాంచి యొగిఁ బఱతెంచి యా
చంద మంతయుఁ దద్ద్విజాతిపృథుకు
లారూఢి గురునకు నాక్షణంబునఁ దెల్ప
నాత్మ లోహితు సేగి నబల యెఱిఁగి

గీ. నానిధానంబ ననుఁ బాసి కాన నెచటి
కేఁగి [1]తింక ని న్గన్నార నెట్లు గాంతుఁ
గలికినునుమేనినిను భోగి గాసిపెట్టఁ
దగునె యని చాల మూర్ఛిలి మగుడఁ దెలిసి. 23

---

1 తిక నిన్నుఁ గన్నార.

టీక. హరి. అతఁడు=అలోహితుఁడు, మోహము = మూర్ఛ, కలయుంగక, అసన్నతిస్థిరత=సన్నతిస్థిరుఁడు కాకుండుటచేత, నిల్చుటఁదక్కి, (నిలువలేకయనుట.) వయస, విధి=దైవము, విపాకసమాసక్తిచేత, పలువగక=అధికదుఃఖమును, నాటింపక=(తెచ్చిపెట్టఁగా ననుట.) హా! అసమాన! అమ్మా (సంబోధనలు.) ఉదిరి పడినక=పడఁగా, తద్ద్విజాతిపృథుకులు=ఆవిప్రకుమారులు, గురునకుక = కాలకాశికునకు, తెల్పక, ఆత్మయందు, లోహితునీగి = లోహితునియాపదను, అబల=చంద్రమతి, కలికి...నిను(క)=కలికియైన, నిను మెయిగలనిన్ను, భోగి=సర్పము.

నల. అతఁడు=ఆనలుఁడు, మోహముగల, అంగన, వము(క) = పెనిమిటిని, సవిధి విపాకసమాసక్తిక, (దైవోపహతుఁడైనవానిననుట.) పలువఁక, నాటింపక=నాటించుట, అసమా=యశమా ? నయమ్మా=నీతియా ? (కీర్తియో? న్యాయమో ? యనుట) తద్ద్విజాతి=ఆపర్ణాదుఁడను బ్రాహ్మణుఁడు. పృథుకులారూఢి-పృథు=అధికమైన, కులారూఢిగలవాఁడు, గురునకుక=తండ్రికి, ఆత్మలో, హితునీగి, ప్రియుని చెఱుపు, అబల=దమయంతి, కలికి=కలిపురుషునకు, నిను మేనినిను = బాగైనశరీరము గలనిన్ను, భోగి(క)=భోగము గలవానిని.

క. మన మెరియఁగ వనరుచుఁ దను
గొనితెచ్చినవిప్రుఁ గాంచి గుణరత్నమహా
ఖని యార్యపుత్రు నరయం
జనవలయుఁ గృపారసంబు సంధింపు మదిక్. 24

టీక. హరి. తనుక, కొనితెచ్చిన=విలిచితెచ్చిన, విప్రుక = కాలకాశుని, గుణరత్న మహాఖని ! ఆర్య ! సంబుద్ధులు.

నల. తనుక=తన్ను, కొనితెచ్చినవిప్రుక = నోడుకొనివచ్చిన సుదేవుఁడను బ్రాహ్మణుని, గుణరత్నమహాఖని, సంబుద్ధి. ఆర్యపుత్రుని = పెనిమిటిని. (నలుఁ ననుట.) భర్తనార్యపుత్రుండనుట నాటకములయందుఁ బ్రసిద్ధము.

చ. అని నతులాచరింప హృదయంబున [1]నింతయు వంతఁ బూనక
మ్మనుచు ద్విజుండు సత్కరుణ మాని మదిక్ వడిఁ ద్రోచి యేఁగెనూ
తనతరసంభ్రమం బెసఁగఁ దత్ప్రియదాజనకో క్తిభంగిని
ట్లనియె నయోధ్యనేలువసుధాధిపుభార్యమునీడితోన్నతిక్. 25

టీక. హరి. అమ్మనుచు ద్విజుండు = ఆపోషించు బ్రాహ్మణుఁడు (కాలకాశికుండనుట), సత్కరుణ, మాని = విసర్జించి. తత్ప్రి...భంగిక-తత్ = ఆచంద్రమతియొక్క, ప్రమద=సంతోషమునకు, అజనక = హేతువుగాని, భంగిక = తీరున,

---

1 నింతయు.

ఆయోధ్యకు, ఏలు...భార్యక=ఏలెడునట్టిరాజు (హరిశ్చంద్రు ని)యొక్క, భార్యను, ముసీ...న్నతిక-ముసీడితమైన, ఉన్నతిగలదానిని, ఇట్లనియె నని పూర్వముతో నన్వయము.

నల. వంతక, పూనకు, అమ్మ అనుచు, సత్కరుణము=లెస్సయగు కరుణారస మును, మదిక=మనస్సున, ఆని=పానముచేసి, తత్పతిమ...భంగిక-తత్పతిమదా = ఆ దమయంతియొక్క, జనక=తండ్రియైన భీమునియొక్క, ఉక్తిభంగిని, భార్యముక, భా=తేజస్సునందు, ఆర్యముక = సూర్యుడైనవాని, ముసీ...న్నతిక-ఈడిత= నుతింపబడిన, ఉన్నతిగలవానిని, ఆయోధ్యక, ఏలు, వసుధాధిపుక=బుతుపర్ణుని గూర్చి, ఇట్లనియె నని యన్వయము.

గీ. ఇచటి యావశ్యకక్రియ లెల్ల మట్టు
పటిచి యోసత్యవాక్పియా! పటురయమునఁ
జను వరాటవిభూపాంతమునకుఁ దగఁద
దాత్మభూస్వయముద్వహనాప్తి కనిన. 26

టీక. హరి. ఓసత్యవాక్పియా ! సత్యవాక్ = సత్యవచనముగల హరిశ్చంద్రు నకు, ప్రియా=ప్రియురాలవైన యోచంద్రమతీ ! సంబుద్ధి. వరా...తమునకుక-వరమైన, అటవిభూ = అరణ్యములయొక్క, ఉపాంతమునకుక = సమీపమునకు, తదా...ప్తికిక-తత్ =ఆ, ఆత్మభూ=కుమారుఁడైన లోపితునియొక్క, స్వయముద్వ హనముయొక్క, ఆప్తికిక, (ఆపుత్రుని నీవు సంరక్షించుటకొఱ కనుట,) ఇట నటపీళబ్ద మికొరాంతముగఁ బ్రయోగించుటకుఁ బూర్వప్రయోగము.—

క. "అతిసత్వస్థవిరాటని, తితనగరుచిప్రచారతక నుతికెక్కక
ధృతినరసి రాముభార్యక, రతిఁగానక కొంతిభంగ రణతనలీలక.
(రాఘవపాండవీయము.)

నల. సత్యవాక్పియా = సత్యవచనమే ప్రియముగాఁగలవాఁడా ! సంబుద్ధి. వరాటవిభు=భీమునియొక్క, ఉపాంతమునకు, చనుము, తదా...ప్తికిక-తత్ = ఆభీమునియొక్క, ఆత్మభూ=కొమారితయైన దమయంతియొక్క, స్వయముద్వహన= స్వయంవరమునియొక్క, ఆప్తికి.

క. నరపతి ముదితమతిక్రదు
స్తరమోహాతమిస్ర మెనసి చంచలనయనా
వరణ మొనర్ప భరంపడి
ధరణీసురకథిత వేళఁ దప్పక చనుచోక. 27

టీక. హరి. నరపతి ముదిత=చంద్రమతి, మోహతమిస్రము = మూర్ఖాంధకారము, చంచల...రణము-చంచలములైన, నయనములయొక్క, ఆవరణము = ఆచ్ఛాదనము, ఒనర్పక, ధరణీసురకథిత వేళక = కాలకాశికుడు చెప్పిన సమయమునందు.

నల. నరపతి=ఋతుపర్ణుడు, ముదితమతిక = సంతుష్టమతిచేత, దుస్తర...స్రము-దుస్తరమైన, మోహతమిస్రము = మోహాంధకారము, చంచలనయనావరణము(క)-చంచలనయనా=దమయంతియొక్క, వరణము=వరించుటను.

చ. అతులితదూరమార్గగమనైకపరిశ్రమశాలిరథ్యసం
తతిఁ బురికొల్పుచుఁ దగ ననంతపథంబుఁ దరింపఁజేసె న
క్షతబహుదీప్తి వాహకుఁడు సారథి లీలఁ దనర్చి యాజిగ
ద్ధితురథముఁ ద్విజాతిసముదీరితవాక్కబళీకృతాశుఁ డై. 28

టీక. హరి. అతులిత...సంతతిఁ - అనంతపథంబుఁ = ఆకాశమార్గమును, అక్షతబహుదీప్తివాహకుఁడు, అక్షతమైన, బహుదీప్తిని, వాహకుఁడు=వహించినవాఁడు, సారథి=అనూరుఁడు, ఆజిగద్ధితురథము=ఆనూర్యుని రథమును, ద్విజాతి...తాశుఁడు-ద్విజ=పక్షులచేత, అతిసముదీరిత=మిక్కిలి పలుకఁబడిన, వాక్కులచేత, కబళీకృతమైన, ఆశుఁడు=దిక్కులు లంకలవాఁడు, ఐ.

నల. అనంతపథంబుఁ=అపరిమితమైన మార్గమును, అక్షత...వాహకుఁడు-అక్షతమైన, బహుదీప్తిగలవాఁడు, వాహకుఁడు=వాహకుఁడను పేరుగల నలుఁడు, (వ్యవహారభేదః) సారథిలీలఁ=సారథివలెను, ఆజిగ...రథముఁ-ఆజిగద్ధితుఁడైన ఋతుపర్ణునియొక్క రథమును, ద్విజాతి...శుఁడై-ద్విజాతి = సుదేవుఁడను బ్రాహ్మణునిచేత, సముదీరిత=చెప్పఁబడిన, వాక్కులచేత, కబళీకృతమైన, ఆశుఁడు=ఆశగలవాఁడు, ఐ, (దమయంతీ పునస్స్వయంవరవార్తచేత నిరాశ నొందినవాఁడై యున్నటి.)

గీ. అపుడు వికలాంగసారథినిపుణతావి
భావితశతాంగరయవిజృంభణమువలన
ననధిగమ్యవినిర్గళితాంశుకుఁ డయి
యినుఁడు వనరాశిమధ్యంబు నెనయుచుండె. 29

టీక. హరి. వికలాంగ...వలనఁ-వికలాంగసారథి=అనూరునియొక్క, నిపుణతచేత, విభావితమైన, శతాంగరయవిజృంభణమువలన, అనధి...శుకుఁడు-అనధిగమ్య = పొందశక్యముగాని, వినిర్గళిత = జాఱిపోయిన, అంశుకుఁడు = కిరణములుగలవాఁడు, అయి, ఇనుఁడు = సూర్యుఁడు, వనరాశిమధ్యంబుఁ=సముద్రమధ్యమును, ఎనయుచుండెఁ=పొందుచుండెను.

నల. అపుడు, వికలాంగ...విజృంభణముపలనక్-వి=విగతమైన, కళా=కళగల, అంగముగల సారథియొక్క, (నలునియొక్క యనుట) నిపుణతా = నేర్పుచేత, విభావిత=పొందింపఁబడిన, శతాంగ = రథముయొక్క, రయవిజృంభణముపలన, అనధి... శుకుఁడు-అనధిగమ్య=పొందశక్యము కానట్లు, వినిర్గళితమైన, అంశుకుఁడు = వస్త్రములుగలవాఁడు, ఐ, ఇనుఁడు = ఋతుపర్ణుఁడను రాజు, వనరాశిమధ్యంబునక్=వనసమూహమధ్యమునందు.

సీ. తారకాపథవీథిఁ దనరునాకులు హరి
దద్దైవ్రతవిభ్రాంతి నావహింప
నరుణాంశుహరణక్రియాపదాశ్రిత మైన
ఛాయనాఁ బెనుమబ్బుచాయ మెఱయఁ
బ్రతినవపల్లవభవనం బెనయుకొమ్మ
ల నిహతాశావ్యాప్తి నధిగమింప
నాత్మమూలసమాశ్రయాతలస్థితిమైత్రి
నహులు నిర్వ్యధనైకవిహృతి మెఱయ
గీ. నిజనిబిడతానిరాకులనిఖిలఘూక
పటలపటుహుంక్రియారబ్ధపథికలోక
తర్జనము మహోధ్వాంత మంతయును నలమి
కొని యొనరె భూతవాస మట్లు ద్రగరిమ. 30

టీక. హరి. ...నాకులు=దేవతలు, హరి...భ్రాంతిక్-హరిత్=దిక్కులయొక్క, అద్వైత=ఐక్యమందలి, విభ్రాంతిక్=భ్రమను ఆవహింపక్ = సంపాదింపఁగా, అరుణాంశు...శ్రిత-అరుణాంశు=సూర్యునియొక్క, హరణక్రియచేత, ఆపత్=ఆపదను, ఆశ్రిత=పొందినది, ఐన ఛాయనాక్=ఛాయాదేవియనునట్లుగా, పెనుమబ్బుచాయ = శ్యామత్వము, ప్రతి...భవనంబు(క్)-ప్రతినవ=నూతనులైన, పల్లవ=చిటులయొక్క, భవనంబు(క్)=గృహములను, జాత్యైకవచనము, కొమ్మలు=స్త్రీలు, అని...వ్యాప్తిక్-అనిహత=అప్రతిహతములైన, ఆశా=కోరికలయొక్క, వ్యాప్తిని, ఆత్మ...మైత్రిక్-ఆత్మ=తమకు, మూలసమాశ్రయ=మూలాధారమైన, అతల = పాతాళమందలి, స్థితివల్లనైన, మైత్రిచేత, (ఏకత్రావస్థాన మైత్రిచేతననుట.) అహులు=సర్పములు, నిర్వ్య...విహృతి-నిర్వ్యధ=వ్యధారహితమైన, నైకవిహృతి = అనేకవిహారములను, మహోధ్వాంతము = చీఁకటి, భూతవాసము=భూతములకు నివాసమైనది.

నల. తారకాపథవీథిక=ఆకాశవీథియందు; తనరునాకులు=ఒప్పెదుపర్ణములు, హరిత్=పచ్చదనమునుయొక్క, అద్వైత=అభేదములయొక్క, విభ్రాంతిక్, ఆవహింపక్=

సంపాదింపఁగా, (అభ్రంకషములైన యాకులుగలిగినదనుట.) అరుణాంశు...శ్రీత - అరుణాంశు = సూర్యకిరణములయొక్క, వారణక్రియచేత, పదాశ్రీత=పాదములవ్రాలినది, విన, చాయనాక=ఛాయాదేవియనఁగా, పెనుమబ్బుచాయ=పెనుమబ్బుగలనీడ, ప్రతి...భవనంబు-ప్రతినవ = నూతనమైన, పల్లవ = చిగురుటాకులయొక్క, భవనంబు=పుట్టువును, ఎనయుకొమ్మలు=...కొఱలు, ఆని...వ్యాప్తిక - అనివార=అప్రతిహతమైన, ఆకాశవ్యాప్తిక=దిగ్వ్యాప్తిని, ఆశ్ర...మైత్రిక-ఆశ్ర = తనయొక్క, మూల=వేళ్లకు, సమాశ్రయమైన, అతల=పాతాళమునందలి, స్థితివల్లనైన, మైత్రిచేత, అహులు = సర్పములు, నిర్వ్య...విహృతిక-నిర్వ్యథన=రంధ్రములయందలి, ఏకవిహృతిక) = ముఖ్యవిహారమును, మహాధ్వాంతము = మహామార్గాంతమును, భూతవాసము=తాండ్రచెట్టు-కర్ణ ('భూతావాసః కలిద్రుమః' అ.)

గీ. అందు దటియంగఁ జనుదెంచి యపుడపర్ణ
గణనఁ గనునాపరమధీరమణి విచిత్ర
గతి నిరీక్షించి ఘోరాహికలితవిక్రృతి
రాజసంతతి ధైన్య మేర్పడఁగఁ బలికె. 31

టీక. వారి. అందు=ఆచీఁకటియందు, అపర్ణగణనక, అపర్ణ=పార్వతియొక్క, గణనక=ప్రసిద్ధివంటి ప్రసిద్ధిని, కను...మణి. కను=వహించిన, ఆ, పరమధీ=ఉత్కృష్టబుద్ధిగల, రమణి=చంద్రమతి, ఘోరాహికలితవిక్రృతి), ఘోరాహిచేత,కలితమైన, విక్రృతిగలవాని, రాజసంతతి (క)=రాచపట్టియగు లోహితుని, ఇటఁ 'బరమధీ' యనుసమస్తపదమున 'ధీ' యను శబ్దము మీఁది దీర్ఘము హ్రస్వముగాక నిలిచినది. ఏకారశబ్దము లిట్లు నిలుచును. ఇందుకు లక్షణము.—

"క. స్త్రీలింగంబులనిడుపులు, వాలాయము నుడుపఁ దెనుఁగువచనములగు నం
దాలోలశ్రీధీహ్రీ, స్త్రీలనులపితములుదక్కఁ జిక్కనపెల్లన్."
(కావ్యాలంకారచూడామణి.)

నల. అందు=తాండ్రచెట్టునందు, అపుడ=అప్పుడే, పర్ణగణనక = ఆకులయొక్క లెక్కను, కను...గతిక), కను = కనిన, ఆ, పరమ = ఉత్కృష్టుఁడైన, ధీరమణి = ధీరశ్రేష్ఠుఁడగు బుతుపర్ణనియొక్క, విచిత్రగతిక) = ఆశ్చర్యగతిని, నిరీక్షించి, ఘోరా...వికృతి-ఘోరమైన, అహి = కర్కోటకసర్పముచేత, కలిత=చేయఁబడిన, వికృతిగలవాఁడు, రాజసంతతి=చంద్రవంశజుఁడగు నలుఁడు.

సీ. నరలోకనుతభావ నాపుణ్యనిధి బంధు
మందార భూజనానందన నిను

నే మనసేర్తునీయెడ నయో హా కానఁ
డు గురుండు నీవగ గగనమణికు
లాధార కాన నాగా గ్రగచ్ఛదసంఖ్య
గర మొందు[1]గతి యెట్లు గలిగె నయ్య
యిది నా కెటోంగింపవే సద్గుణా ప్తకు
తూహలవిశ్వకా లోహితాశ్వ

గీ. హృదయ మొనగూర్తు నీయందుఁ జెదరకుండ
ననుచు నిజమహావిద్యాకథనపురస్స
రముగ నమ్మానవసతి తత్పాపితాక్ష
హృత్సరణి యై యలోలత నెనసి యపుడు. 32

టీక. హరి. నరలోకనుతభావ! నాపుణ్యనిధి! బంధుమందారభూజ! నానందన! లోహితసంబోధనములు. గురుండు=తండ్రి (హరిశ్చంద్రుఁడనుట)నీవగ=నీముఖమును, కానక=అడవియందు, నాగా...గరము-నాగాగ్రగచ్ఛత్ = సర్వాగ్రేసరమయొక్క, అసంఖ్య=అధికమైన, గరము=విషము, సద్గుణా...విశ్వకా-సద్గుణములచేత, ఆప్త=పొందఁబడిన. తతూహలముగల, విశ్వకా = సమస్తమైనవారుగలవాఁడా! లోహితాశ్వ! (లోహితునకు లోహితాశ్వుఁడనుపేరు గలదు.) (సంబోధనములు.) నిజ...స్సరముగ-నిజ=స్వకీయమైన, మహా, అవిద్యాకథనముయొక్క, పురస్సరముగ (అజ్ఞానవాక్యపూర్వకముగా వనుట.) అమ్మానవసతి, అ, మానవ=మనువంశసంభవుఁడైన హరిశ్చంద్రునియొక్క, సతి=భార్యయైనచంద్రమతివి, తత్పా...రణి-తత్=ఆలోహితునియందు. ప్రాపిత=ఉంపఁబడిన, అక్ష=చక్షురింద్రియముయొక్కయు, (అథాక్ష మింద్రియే నాద్యాతాం గేకగ్ష్వచక్రే వ్యవహారే కలిద్రుమే అ.) హృత్=హృదయముయొక్క, సరణి = మార్గముగలది, వి, ఆలోలతన=నిశ్చేష్టతచేత.

నల. నర...వనా! నరలోకనుతమైన, భావనా = నిజధ్యానముగలవాఁడా! పుణ్యనిధి! బంధుమందార! భూజనానందన బుతుపర్ణని సంబోధనలు. భూజనులను, ఆనందన=సంతోషపెట్టువాఁడా! నయోహా! నయ=నీతియందు, ఊహా! =యోజనగలవాఁడా! గురుండును=బృహస్పతియు, ఈవగ=ఈవిధమున, కానక=అడవియందు, అగా...సంఖ్య-అగ=వృక్షములయొక్క, అగ్రమును గ=పొందిన, ఛద=ఆకులయొక్క, సంఖ్య=లెక్క, కరము(క)హస్తమును, ఒందుతీరు (నేర్చుమార్గమనుట.) ఎట్లు కలిగెక, అయ్య! సద్గుణాప్తకుతూహల! విశ్వ...హృదయము(క) విశ్వకాల=సమస్తకాలములయందు, ఊహితమైన, అశ్వహృదయ మనువిద్యను, నిజ...

---

1 పెట్టులు.

స్మరముగ-నిజ=తనయొక్క, మహావిద్యయొక్క, కథనముయొక్క, పురస్సరముగ, అమ్లానవసతి-ఆ, మాన=చిత్తసమున్నతికి, వసతి=నిలయుఁడైన నలుఁడు, త...రణి-తత్=ఆ ఋతుపర్ణునిచేత, ప్రాపిత=పొందఁబడిన, అక్షహృత్=అక్షహృదయ మను విద్యయొక్క, కరణి=మార్గముగలవాఁడు, ఐ, ఆలోలతక=నిశ్చలత్వముతో.

క. మగుడ ననుభావవాసన, యిగురొత్తనోకింత వెలయ నీక్షించి కడుఁ
వగఁజిక్కి వెచ్చనూర్చుచు, యుగావధివిమోహగరిమనుల్లంబడలన్.

టీక. హరి. మగుడక=మరల, అనుక = పలుకును, భావవాసన = తెలివి, వెలయఁగా, యుగా...గరిమక-యుగావధి = ప్రళయమైన, విమోహ= పుత్ర మోహముయొక్క, గరిమచేత.

నల. అనుభావవాసన=అతిశయవాసన, (మగుడ వెలయఁగా నని పూర్వముతో నన్వయము.) యుగావధి = కలిపురుషుఁడు, విమోహ = విగతమోహముయొక్క, గరిమను.

చ. అనుపమపుణ్యసాంద్రఁడగు నయ్యవనీశ్వరచంద్రఁ బాసి యి
ట్లను దినముక్ ద్వదాశ్రయసమాహితవృత్తివహించు నే భవ
త్తనుగతదారుణాహిగరదాహముఁ గాంచి విపత్పయోనిధిక్
మునిఁగితి నాపయిం గరుణ నూల్కొనఁ గాఁ గనువచ్చి చూడవే.

టీక. హరి. ఇట్లు, అనుదినముక్=నిరంతరమును, కాంచి=చూచి ;

నల. ఇట్లను(క్)=ఈతీరునఁబల్కును, దినముక్ కాంచి=పొంది.

గీ. నిన్నుఁ దలఁచినవార్త నే నిలువఁ జాల
నింక ననుచు నశాంతంబు నెనసి నంద
నవికృతిక్లేశదశఁ దత్క్షణమున వికలి
తోపలబ్ధిప్రభవధైర్యయుక్తి నడఁచి. 35

టీక. హరి. అశాంతంబుక్=శాంతాభావమును(తాలిమిలేమి), ఎనసి,నంద... దశక్, నందన = లోహితునియొక్క, వికృతివల్లనైన, క్లేశదశక్=దుఃఖావస్థను, వికయుక్తిక్, వి=విశేషముగా, కలిత=పొందఁబడిన, ఉపలబ్ధిక్=జ్ఞానమువలన, ప్రభవమైన, ధైర్యయుక్తిచేత, అడఁచి, (క్లేశదశఁ బోఁగొట్టి యనుట.)

నల. అశాంతంబుక్-అక్షు=తాండ్రచెట్టుయొక్క, అంతంబుక్=అగ్రమును, ఎనసినక్ = పొందఁగా, తన...దశక్, తనశరీరవికారమువలననైన, క్లేశదశక్ = క్లేశదశావస్థను, వికయుక్తిక్, వి=విగతమైన, కలిత = కలిపురుషుఁడు గలవాఁడనుటయొక్క, ఉపలబ్ధి = పరిప్రాప్తివలన, ప్రభవ = పుట్టిన, ధైర్యముయొక్క, యుక్తిచేత, అడఁచి=కప్పిపుచ్చి; కలిపురుషుఁడు విడువఁగా నైన ధైర్యముచేత శరీర వికృతిక్లేశముఁ గనఁబడనీయనివాఁడై యనుట.

క. అలసాధ్వీడితమతి చ
క్రలలామా క్రమణరయదురీక్షౌకృతి న
య్యాలఘుఁ దనయు న్మనస్థితి
నెలకొన నేకతమ భీమసిలయముఁ జేర్చెఁ. 36

టీక. హరి. సాధ్వీడితమతి, సాధ్వి=పతివ్రతలచేత, ఈడిత=స్తుతిచేయఁబడిన, మతిగలది, చంద్రమతి = కర్త, చక్రి...కృతిక, చక్రిలలామ = సర్వశ్రేష్ఠము యొక్క, ఆక్రమణము యొక్క, రయ=వేగముచేత, (కఱచుటచేత ననుట) దురీక్ష = చూడశక్యముగాని, ఆకృతిగలవాని, తనయుఁక = లోహితుని, మనస్థిన్నతి=చిత్తస్థైర్యము, నెలకొనఁక, ఏకతమ=రహస్యముగా, భీమనిలయమున్ = రుద్రభూమిని చేర్చెను.

నల. సాధ్వీడితమతి=సాధువులచేత ఈడితమైనమతిగలవాఁడు. నలుఁడు=కర్త, చక్రి...కృతిక-చక్రి=రథము యొక్క, లలామ = అశ్వముల యొక్క, ('ప్రధాన శృంగలాంగూల భూషాపుండ్రప్రభావనా, ధ్వజలక్ష్మీతురంగేషు లలామనవ ముస్మృతమ్'. ధనంజయము.) ఆక్ర...కృతిక-ఆక్రమణరయ = గమనవేగముచేత, దురీక్ష=చూడశక్యముగాని, లేక, కనిపింపని ఆకృతిగలవాని, అయ్యాలఘుక్ = ఆఋతుపర్ణుని, తనయున్మనస్థిన్నతి, తనయొక్క, ఉన్మనస్థిన్నతి=సంతుష్టస్థితి, ('ఉత్క ఉన్మనాఃʼ అమ.) ఏకతమ = ముఖ్యతమమైన, భీమనిలయముక్ = కుండినపురమును.

ఉ. ఆయెడ సార్వభౌమసతి యప్రతిరోధ్యనిశాంచితక్రమో
చ్ఛ్రాయసమేతపత్రరథశబ్దము వీనులఁ బర్వ నాత్మహృ
న్నాయకుఁ డైన భూవలయనాథుఁ దలంచుచు నేడ్చుచుండె
న త్యాయతపద్మినీదళగతాంబువిడంబిమనోంబుజంబునన్. 37

టీక. హరి. సార్వభౌమసతి=చంద్రమతి, అప్రతి...శబ్దము-అప్రతిరోధ్య=అడ్డగింపశక్యముగానిదై, నిశా=రాత్రియందు, అంచిత=నిర్జృంభితమయిన, క్రమ = సంచారములయొక్క, ఉచ్ఛ్రాయ=అతిశయముతో సమేతములైన, పత్త్రరథ = పక్షులయొక్క, ('పతత్పత్త్రరథాండజా' గూబలు మొదలగు పక్షులయొక్కయనుట) శబ్దము.

నల. సార్వభౌమసతి=దమయంతి, అప్రతిరో...శబ్దము, అప్రతిరోధి=ఎదురులేనిదై, అనిశాంచితమైన, క్రమోచ్ఛ్రాయ = గమనాతిశయముతోడ, సమేత = కూడిన, పత్త్ర=గుఱ్ఱములుగల, రథ=రథము యొక్క, శబ్దము, (ఋతుపర్ణుని రథధ్వని విని యారథము నలునిది కాదని యెఱింగి నలుఁ దలంచుచు దమయంతి వ్యథ నొందుచుండె ననుట.), నాత్మహృన్నాయకుఁడైన = నలుఁడు కొనట్లు.

---

1. నలునిదియఁ కాఁ బెఱింగి.

గీ. అపుడయోధ్యాధిపతియును నచటిభీమ
శాసనాధిష్ఠకర్బురస్థాపితాధి
వాసముననుండి యిచటి కెవ్వారు రారు
నేడిదెమొకో యనుచుఁ జింతించుచుండె. 38

టీక. హరి. అపుడు, అయోధ్యాధిపతియును = హరిశ్చంద్రుఁడును, అచటి... వాసమునక్-అచటి=ఆరుద్రభూమియందలి, భీము=భయంకరమైన, శాసన=ఆజ్ఞచేత, ఆదిష్ట=నిర్దేశింపఁబడిన, కర్బుర = నిశాచరులచేత, స్థాపిత = నిలుపఁబడిన, అధివాసమునక్=మంచెయందు.

నల. అయోధ్యాధిపతియును = ఋతుపర్ణుఁడును, అచటిభీము...వాసమునక్, అచటి = అకుండినపట్టణమునందలి, భీమభూపాలునియొక్క శాసనముచేత, ఆదిష్ట = చూపఁబడిన, కర్బురస్థాపిత = సువర్ణఖచితమైన, ('గాంగేయం భర్మకర్బురమ్' అ., అధివాసమునక్=గృహమునందు.

క. సముచితపరిశోధనలా
ల్యము లవ్వేళఁ రుజావిలాపవ్యక్త
క్రమకాంతాశ్రుతి నలభూ
రమణోత్తమువెఱఁదిమదికిఁ బ్రభవించుటయున్.

టీక. హరి. రుజా...శ్రుతిఁ-రుజా=పరితాపమువల్లనైన, విలాప=రోదనముచేత, వ్యక్తమైన, క్రమముఁకలుగునట్లుగ, కాంతా=ఆఁడుదానియొక్క, శ్రుతిఁ=వినుటచేత, అల...మదికి(ఁ), అల, భూరమణోత్తము=అహరిశ్చంద్రునియొక్క, వెలఁదిమదికిఁ= పరిశుద్ధమైన మనస్సునకు, శోధనలోలత్వములు ప్రభవించుటయుఁ అని పూర్వముతోఁ నన్వయము.

నల. రుజా...శ్రుతిఁ - రుజా=పీడచేత, ఆవిల=కలుషమైనవాఁడై, ('కలుషో నచ్ఛ ఆవిలః' అ.) అవ్యక్త=తెలియఁబడని, క్రమముగలవాఁడైన, కాంత = పెనిమిటియొక్క, అశ్రుతి(ఁ)=వినకుండుటచేత, నలభూరమణోత్తము వెలఁదిపుదికిఁ = దమయంతినుదికి,(పరిశోధనలౌల్యములు ప్రభవించుటయుఁ అని పూర్వమునఁ గన్వయము.

సీ. హళిఁ గాలప్రాప్తుఁడైనసంతతికిఁ ద్రో
వ ఘటింప నెవ్వారు వచ్చిరో య
టంచు నారయఁ గోరి యలసుకేశిని నను
ప మహితశీల సత్పద్ధతి నది
దొరసిన ప్రవినుతదోర్మహాస్ఫూర్తిప్ర
చ్ఛన్నాత్మమూర్తి యాచక్రవర్తి

యి ట్లను నతివ! నీ వెవ్వరిదాన వి
ట్లేల వచ్చితి వొంటి నిచటి కనిన
గీ. నవనిధవకులపాలిక యను మహోత్తు
సాంద్రగుణబంధు రాజాన్వయేంద్రు నింటఁ
దగుపను ల్దీర్చుచుండెడు దాన ధాత్రి
నినుఁడు నను నమ్మఁ జరియింతు నివ్విధమున. 40

టీక. హరి. కాలప్రాప్తుఁడు = మృతుఁడు, ఐన, సంతతికి = కుమారునికి, త్రోవ ఘటింపక = రక్షణమునొనర్పఁగా, అరయక్ కోరి, అలసుకేశునిక్ = ఆచంద్రమతిని, అను...నదిక్-అనుపమమైన=హితమైన, శీల=సద్వర్తనయందు, సత్పద్ధతినదిక్ = ఆకాశగంగయైనదానిని, దొరసి=చేరి, నర...మూర్తి-నరవినుతమైన, దోర్మహోమూర్తిక్ = బాహుశౌర్యమూర్తిగలవాఁడు, ప్రచ్ఛన్నాత్మమూర్తి=ప్రచ్ఛన్నమైన నిజస్వరూపముగలవాఁడు, ఆచక్రవర్తి=ఆహరిశ్చంద్రుఁడు, ఇట్లనుక్ = ఈరీతిఁబలుకును, అవనిధవకులపాలిక=అవనిధవ (హరిశ్చంద్రునియొక్క యనఁట.) కులపాలిక = కులస్త్రీయగు చంద్రమతి (‘కులస్త్రీకులపాలికా’ అ.) మహోత్తుక్ = హరిశ్చంద్రునిఁగూర్చి, అగునని పూర్వమున కన్వయము. సాంద్ర...యేంద్రునింటక్-సాంద్రగుణములచేత, బంధురుఁడైన, అజాన్వయేంద్రు=బ్రాహ్మణునియొక్క, ఇంటక్ = ఇంటియందు, ఇనుఁడు = భర్త, ననక్, అమ్మక్ = విక్రయింపఁగా.

నల. హార్దిక్ = ఆసక్తిచేత, కాలప్రాప్తుఁడు-కాల = స్వయంవరనిర్ణయకాలమునకు, ప్రాప్తుఁడు = వచ్చినవాఁడు, ఐనసంతతికిక్ = సూర్యసంబంధమైన వంశముగలవానికి, (ఋతుపర్ణునకనుట.) ఇందుఁ ‘కాలప్రాప్తుఁ’డను ప్రథమాంతపదమును ‘ఐన సంతతికి’ అను షష్ఠ్యంతపదమునకు విశేషణముగఁ జెప్పినందులకు లక్షణము.

“గీ. భేద్యభేదకముల భేదంబు సెల్లదు, వరవిభక్తిలింగవచనములకు
నొండుభేదకమున కుండును బ్రథమయు, జకుము రక్షకుండు శౌరి కనఁగ.

ప్రయోగము.— (కవిలోకచింతామణి.)

“మఁ వనితారత్నము తల్లమోంబకును శ్రీవత్సాంకతుల్యుండుపె
ద్దనకుం బుట్టిరి నందనుల్ విమలవిద్యాభారతీ వల్లభుల్.” (నైషధము.)

త్రోవ, ఘటింపక=నడిపించుటకు, ఆరయఁగోరి=తెలిసికొనఁదలఁచి, అలసుకేశినిక్-అల=ఆ, సు=బాగైన, కేశిని యనుపేరుగలదానిని, అనుపక్=పంపఁగా, మహితశీల=దమయంతి, కర్త. మహితశీలయగు దమయంతి యనుపఁగా నని పూర్వమున కన్వయము. సత్పద్ధతిక్=మంచిమార్గముచేతను, అది=ఆకేశిని, దొరసినక్=చేరఁగా, రవి...

మూర్ధ్నిక-రవి = సూర్యునివలె, నుతమైన, దోర్మహోమూర్ధ్ని = భుజమహోమూర్ధ్ని గలవాఁడు, ప్రచ్ఛన్నాత్మమూర్ధ్ని, ఆచక్రవర్తి, ఆవనిధవకులపాలిక-ఆవనిధవకుల = రాజగృహమును, పాలిక=పాలించునది యగు కేశిని, మహోక్తి (క)=నలుని గూర్చి, అను నని యన్వయము. సాంద్ర...నింటక-సాంద్రగుణ = మంచిగుణములకు, బంధుమైన, రాజాన్వయేంద్రుని = భీమునియొక్క, ఇంటక, ధాత్రిక = దాదిని, ఇనుఁడు=ప్రభువు, నను, నమ్మక=నమ్మునట్లు.

ఉ. మానవలోకచంద్ర విను మాన్నృపుపట్టి మదీయజీవక
ల్పానఘమూర్తి గూఢచరణాధిపనిర్దయతానివేశితా
హీనతరార్తిపాల్పడియె నీయెడఁ దత్పతితత్వ మంతయుఁ
మూససమంత్రగౌరవచమత్కృతి గల్గినఁ దెల్పవే యనఁ. 41

టీక. హరి. ఆన్నృపుపట్టి=ఆరాజకుమారుఁడు (లోహితుఁడనుట). మదీయ... మూర్తి-మదీయజీవకల్పమైన, అనఘమూర్తిగలవాఁడు; గూఢ...తరార్తిపాల, గూఢచరణాధిప=సర్పశ్రేష్ఠముయొక్క, నిర్దయచేత, నివేశితమైన, అహీనతరమైన, ఆర్తియొక్క, పాలు, పడియెను. ఈయెడఁ=ఈసమయమున, తత్పతితత్వముఁ = ఆయార్తిఁబడుటను, అంతయుఁ=పూర్ణముగ, మూసనట్లుగా, సమంత్ర...చమత్కృతి - సమంత్రగౌరవ = మంత్రగౌరవముతోఁ గూడుకొనిన, చమత్కృతి, కల్గినఁ, తెల్పవే=మేలుకొల్పవే, అనఁగా.

నల. మాన్నృపుపట్టి=మారాజుకొమార్తె, మదీయ...మూర్తి-మదీయజీవకల్ప=నాప్రాణసదృశమైన, అనఘమూర్తిగలది, గూఢ...పాత్ర-గూఢమైన, చరణ = సంచరణముగల, అధిప=విభునియొక్క, నిర్దయచేత, నివేశిత=ఉంపఁబడిన, అహీనతరార్తియొక్క, పాలు, పడియెను. నీయెడఁ=నీయందుఁ, తత్పతితత్త్వమున=ఆదమయంతీభర్తృస్థితి, మానస...చమత్కృతిఁ - మానసమందలి, మంత్రిగౌరవ = రహస్యగౌరవముయొక్క, చమత్కృతిగల్గినఁ, (ఆనలునిస్థితి మనసునఁ దెలిసియుండినచోనను. నీయెడఁలఁ దద్భర్తృత్వమున్నచోఁ దెల్పు మని యర్థాంతరము.)

శా. చండాలేశ మహోదయార్తిదినకృత్సంతానరాడ్వీరదా
సుం డామేటి నిజప్రచార మవు డాశుభ్రాంశుబింబాస్యతోఁ
బొండిత్యంబునఁ దెల్సి యిట్లను భవద్బాలాహితాపక్రియా
ఖండాపద్వినివారణైకమహిమ ల్గాంచన్న రేఁ బ్రొండనే. 42

టీక. హరి. చండా...దాసుఁడు-చండాలేశ = చండాలశ్రేష్ఠునియొక్క, మహోదయము=పుట్టువును, ఆర్త=పొందిన, దినకృత్సంతానరాట్ = యమునిఁడురాజుగాఁగల, వీరదాసుండు=వీరదాసుఁడను పేరుగలవాఁడు, ఆమేటి=ఆహరిశ్చంద్రుఁడు, భవద్బాలా...మహిమల్ - భవద్బాల = నీకుమారునియొక్క, అహి=సర్పమువల్లనైన,

తాపక్రియ=పరితాపక్రియచేత, అఖండమైన, ఆపదయొక్క, వినివారణమందు, ఏక=ముఖ్యమైన, మహిమలు, కాంచను=పొందను, వరేంద్రుండనే = విషవైద్యుడనా? ("నరేంద్రో విషవైద్యోఽపి వాక్ఫలేవ సుధాపతా" నానా.)

నల. చండాలేక...రాడ్వీరదాసుండ-చండ = తీవ్రమైన, ఇది 'మహా' చ్ఛబ్దమునకు విశేషణము) ఆవేశ=అధికమైన, (ఇది 'దయా' శబ్దమునకు విశేషణము) మహా=ప్రతాపమును, దయయును, (ఇది క్రమాలంకారము, మహోదయ = అభ్యుదయమును, ఆత్త=పొందిన, దినకృత్సంతానరాడ్వీర=సూర్యవంశముగలరాజవీరునికి, (బుతుపర్ణునియొక్క యనుట) దానుండు; ఆమేటి=అనలుడు, భవ...మహిమల్ - భవద్బాలా=మీబాలికయొక్క, హిత=పెనిమిటివల్లనైన, ఆపక్రియా = అపకారముచేత, అఖండమైన, ఆపత్=ఆపదయొక్క, వినివారణమందు, ఏకమైన, మహిమలు, నరేంద్రుండనే=రాజునా? లేక వారాహరుడనా యనియుఁ జెప్పవచ్చును.

క. ఓలేమ యేతదవనీ, పాలనసంభావితార్థపరికల్పనకుఁ
జాలిన నిలు మిట లేదా, వైళ్వమ చనుమింక మసలవల దిచ్చోటఁ.

టీక. హరి. ఏత...కల్పనకుఁ-ఏతదవనీ=ఈరుద్రభూమియొక్క, పాలన=పరిపాలనయొక్క, సంభావితమైన, అర్థ=ద్రవ్యముయొక్క, పరికల్పనకుఁ=ఇచ్చుటకు.

నల. ఏత...కల్పనకుఁ-ఏతదవనీపాలన=ఈబుతుపర్ణునియొక్క, సంభావితమైన, అర్థ=ప్రయోజనముయొక్క, పరికల్పనకు.

చ. అలఘుతరార్తవృత్తిగతనైన నృపుదేవి ప్రియోక్తిఁ గ్రమ్మఱిఁ
గులపతిఁ జేరఁబోయి యటకున్నొనివచ్చిన తత్తనూజుముం
గల నిది ధాత్రి నవ్యతరకాంతిసముజ్జ్వలరేఖఁ జిన్నిక్రొ
న్నెల నగు నీకుమారునికి నీ వనలాప్తి ఘటింపవే యనఁ. 44

టీక. హరి. అలఘుతరార్తవృత్తిని, గత=పొందినది, ఐ, కులపతిఁ = హరిశ్చంద్రుని, ఈకుమారునికి, నీవే, అనలాప్తి(ఁ)=అగ్నిసంస్కారమును, ఘటింపవే.

నల. అలఘుతరార్తవృత్తి ఁ), అలఘుతరమైన, ఆర్తవృత్తిచేత, గత=పోయినది, ఐ, నృపుదేవిప్రియోక్తిఁ=దమయంతియొక్క ప్రియవచనముచేత, కులపతిఁ=నలుని, ధాత్రి=చాది, ఈకుమారుని = ఈచిన్నికుట్టనికి, నీవ = నీవే, నలాప్తి(ఁ) = నలునియొక్క పరిస్పృష్టిని, ఘటింపవే, అనఁ.

ఉ. మారునివంటిరూపసుకుమారుఁ గుమారుఁ గుమారజైత్రునం
భోరుహపత్రనేత్రుఁ దనపుత్రునిఁ గాఁ దిలకించి యాత్మదు
ర్వారవిషాదవేదనల వ్రాలియు నాకృతిగోపనక్రియా
పారగుఁడై నృపాలకుఁ డపారకృపారసదృష్టి నిట్లనున్. 45

టీక. రెంటికి సమానము.

చ. రతిపతిమూర్తి యీసిసువు రాజసుతుం డటె గూఢభావసం
స్థితజనకాననంబుఁ గనఁజేయుటకు న్వగ లేక మానునే
మతిఁ బరికింపనేల యిది మాటికి నేఁ బరతంత్ర తాలఘు
స్థితి మనుదుర్గతిఁ గృతగతిఁ భవదిష్టము సేయ నేర్తునే. 46

టీక. హరి. గూఢభావ=గూఢమైనయభిప్రాయముగలదానా! సంబుద్ధి. (గుట్టుగల దనుట) సంస్థితజనకాననంబుక; సంస్థితజన = ప్రేతజనులయొక్క, ('పరేతప్రేత సంస్థితాః' అ.) కాననంబుక, (ప్రేతవనము ననుట) వగలేకమానునే = (గతిలేక పోవునా యనుట.)

నల. గూఢ...ననంబుక - గూఢభావ=గూఢత్వముచేత, సంస్థిత = ఉండెడు, జనక = తండ్రియొక్క, ఆననంబుక = మొగమును, కనఁజేయుటకుక, వగలేక మానునే? = (లేకపోవునాయనుట.)

గీ. ఎగ్గు వాటించు నాస్వామి యెట్లఁగానీని
వారిజాక్షి యేతద్భూమివర్తన యిది
మానవే యన్న నాసుధామధురవచన
యరుగ కనునయశీల యై యచట నిలిచి. 47

టీక. హరి. ఏతద్భూమివర్తన-ఏతద్భూమి = ఈరుద్రభూమియొక్క, వర్తన, (వర్తనరూపమున వచ్చుబడి యైఁడియనుట.) వేయన్నక = వేయిచెప్పినను, ఇది, మానక=విడువను, నాక=అనఁగా, సుధామధురవచన=చంద్రమతి.

నల. ఏతద్భూమివర్తన=ఇచట వర్తించుటను; ఇది మానవే, అన్నక=అనఁగా, అనుధామధురవచన=ఆకేశిని;

గీ. జనవిభుఁడు పాకసంస్కారసాధనముగ
ననితరప్రాప్యగతిఁ జెందునప్రయత్న
మహితశుచిజీవనావాస మంగళగుణ
మరసి యఱుతఁ దెల్సినఁ గుంది యావెలంది. 48

టీక. హరి. పాక ... ధనముగక - పాక = పిన్నవానియొక్క ('పోతఃపాకోఽర్భకోడింభః' అ.) సంస్కారమునకు, సాధనముగా, అనితరప్రాప్యగతిక - అనితరప్రాప్య=ఇతరులకుఁ దెలియఁశక్యముగాని, గతిక, (అన్యులకుఁ గానరాకుండునది యనుట.) చెందు...గుణముక - చెందు = పొందిన, అప్రయత్నముచేత, మహితమైన, శుచిజీవన=పవిత్రజీవనమునకు, ఆవాస = ఆధారమైన, మంగళగుణముక = మంగళసూత్రమును, అరసి=చూచి, అఱుతక=కంఠమందు.

నఱ. పాకసంస్కారసాధనముగఁ, పాకసంస్కార=పచనసంస్కారమునకు, సాధనముగా, అనితరప్రాప్యగతిఁ=అన్యులకుఁబొందరానిగతిని, చెందు...గుణముఁ-చెందిన, అప్రయత్నముచేత, మహితమైన, (యత్నములేక కలిగినయనుట.) శుచిజీవన = అగ్నిజలములకు, ఆవాసమైన, మంగళగుణ=శుభగుణమును, అరసి=తెలిసికొని, ఆఁతఁ=(దమయంతి) సమీపమున, తెల్పినఁ=చెప్పఁగా, ఆఁకలంది=ఆదమయంతి, కుంది.

ఉ. తప్పదు ప్రాణవల్లభుఁ డితం డని యూరసి హా నృపాల! వా
తప్పక నిత్యసత్యసుకృతంబునఁ బొల్చు పవిత్రశీల నీ
విప్పుడు దీనతం బరమహీనుని నొక్కనిఁ గొల్చి యుండఁగా
నిప్పృథివీవురంధ్రి సహాయించెనె దైవము మెచ్చవచ్చునే! 49

టీక. హరి. పరమహీనునిఁ, పరముఁడైన, చండాలుని.

నఱ. పరమహీనునిఁ, పర=ఇతరుఁడైన, మహీనునిఁ=రాజును.

క. అని వనరి వనరుహానన
కనుదమ్ములఖండబాష్పకాండాకలనఁ
దనరఁ గురువాక్యాహూ
తనిజాధిపయై యగణ్యతరదైన్యమునఁ. 50

టీక. హరి. గురు...జాధిప-గురు=అధికములైన, వాక్యములచేత, ఆహూత=పిలువఁబడిన, నిజాధిప=హరిశ్చంద్రుఁడుగలది, ఐ.

నఱ. గురు...జాధిప-గురు=జనకునియొక్క, వాక్యముచేత, ఆహూత=పిలువఁబడిన, నిజాధిప=నలుఁడుగలది, ఐ.

సీ. రావేల మదనిర్ఝరావేల సౌరభ్య
లోభలుబ్ధాళిభద్రేభఘటలు
తగవేల చూడఁ గ్రొత్తగ వేలసంఖ్యలై
పడివాగెఁ బఱతెంచు ప్రౌఢహారులు
తనరవేల జయాయతనరవేలాధర
ప్రతిమతుంగశతాంగశవశతములు
కలయ వేల భయానకలయవేలాఘనా
ఘనగర్జనగుణానకస్వనములు
గీ. మించవేల తనుప్రభల్ మించుగముల
మించవే లాస్యము లొనర్చు మెఱుఁగుఁబోండ్లఁ

---

1. నిర్ఝరా.

తరళవలయరుళంకృతు ల్ధావకాగ్ర
సరణి రాజేంద్ర ! రాజేంద్రసరణి ననుచు. 51

టీక. రెంటను సమము.

చ. అడుగుల వ్రాలి శోకకలితాకులతాచలితాత్మవీథియై
నడుకుచుఁ బ్రాణనాథ ! కరుణాభరణాభరణాంతరంగ నీ
కొడుకుతెఱంగుఁ గోమలినెగుల్ దిలకింపఁగదయ్య నేఁడు నిఁ
బొడఁగనఁగల్గెఁ జాలుఁ దలఁపు ల్జరిత్తార్థములయ్యె నెంతయున్. 52

టీక. రెండింటను సమానము.

క. అన నాజననాథాగ్రణి
మననాధికశోకశిఖల మానసమూర్తిం
గన నాచ్ఛాదించి కులాం
గన నాత్మకథావిబోధకారిణిఁ బలికెన్. 53

టీక. రెండర్థముల నొక్కతీర.

చ. * కుదురు మెఱుంగు నిబ్బరపుగుబ్బలపై నయనాంబుపూరముల్
సెదరఁగ నేల యేడ్చెదవు చెల్వ ! దురంతవిషాదవేదనా
విదళితమానసాబ్జ వయి వేమఱు నాయువు శాశ్వతంబె సం
పదలు స్థిరంబులే విధివిపాకము దాఁటదరంబె యేరికిన్. 54

టీక. రెంటను సమానము.

గీ. అఖిలదేశంబులు సదాసహాయవృత్తి
నెఱపితి విలాసవతి ! యిట్టినిన్ను నమ్మి
కనుఁగొనుట యెట్లు నిర్విశంకత దలిర్పు
నిపు డెదుట నిల్చి మాటాడు మెట్లటన్న. 55

టీక. వారిం సదాసహాయవృత్తి = నిరంతర సహాయవృత్తిని, నెఱపితి = ఒసఁగి
రించితి, ఇట్టి నిన్న = ఇటువంటినిన్ను, అమ్మి;

నల. సదా, అసహాయవృత్తి, నెఱపితివి, ఒంటరిగాఁ దిరిగితి వనుట. నమ్మి
కనుక = విశ్వాసముచేత, కొనుట = పరిగ్రహించుట, ఎట్లు ?

క. తలఁపునఁ దద్గుణరాగముఁ
గలయనిలాధిపతి నాతిఘనతరవేగం

---

* ఈపద్యము శంకరకవి వారిశ్చంద్రోపాఖ్యానమునం గలదు.

బలరఁగఁ దత్పదమున వ్రా
లి లసన్మృదులోక్తి కందళిక ని ట్టనియెన్. 56

టీక. హరి. తద్గుణరాగముక్, తత్=హరిశ్చంద్రునియొక్క, గుణములయందలి, రాగముక్, కలయక్=ప్రాపింపఁగా, ఇలాధిపతినాతి=చంద్రమతి; తత్పదమున=ఆహరిశ్చంద్రునిపాదద్వయమున, వ్రాలి=పడి, ఇందుఁ దత్పదమును ననుపదమునకు, 'స్తనాదినాందిత్వవిశిష్టాజాతిః" అను వామనసూత్రముచేత, ద్విత్వమున జాత్యైకవచనము.

నలం. తలఁపునక్, తద్గుణరాగముక్-తత్=ఆదమయంతియొక్క, గుణ=పాతివ్రత్యాదిగుణములయందలి, రాగముక్=అనురాగమును, కలయనిలాధిపతి, కలిగిన, అనిలాధిపతి=వాయుభట్టారకుఁడు, నాతి...వేగంబు-నాతిఘనతర=అతిఘనతరమును గాని, వేగంబు, (కించిద్వేగ మనుట.) అలరఁగా, తత్పదమున(క్)=ఆస్థలమందు, వ్రాలి=నిలిచి.

ఉ. మందరధీర! ధీరనుతమానస! మానసమగ్ర! యిట్లు ప
ల్కందగునే భవత్ప్రమదగౌరవహేతుపవిత్రభావని
ష్పందచరిత్రసంపదకు సాటులు గోవిధుకర్మసాటు లీ
చందమునక్ ద్వదాత్మజలజంబునఁ జింత యొనర్ప నేటికిన్. 57

టీక. హరి. భవ...సంపదకు-భవత్=నీయొక్క, చరిత్రసంపదకువిశేషణము. ప్రమదగౌరవ=సంతోషాతిశయమునకు, హేతువైన, పవిత్రతచేతను, నిష్పంద=చలింపని, చరిత్రసంపదకు.

నలం. భవత్ప్రమద...భవత్ప్రమద=నీభార్యయొక్క.

గీ. అనుచు విన్నందనమితనయాంచితోక్తి
నుడుప లలితాస్య నెనసి యయ్యురుతరస్థి
రావహనకేళి ఘణికుమారప్రయుక్త
నేత్రభవభువనాధికోన్నేషుఁ డగుచు. 58

టీక. హరి. విన్నందనము(క్), ఇత...క్తిక్-ఇత=పొందఁబడిన, నయనుచేత, అంచితమైన, ఉక్తిక్=వాక్యమునచేత, ఉడుపక్=పరిహరింపఁగా, లలితాస్యక్, (చంద్రమతిననుట.) ఎనసి, ఆ, ఆయీ, ఊరు...ఘణిక్-ఊరుతరస్థిరావహనకేళిక్=భూభరణక్రీడయందు, ('రసావిశ్వంభరాస్థిరా' అ) ఘణి=శేషుఁడైన హరిశ్చంద్రుఁడు, కుమార...న్నేషుఁడు, కుమార=లోహితకుమారునియందు, ప్రయుక్త=ప్రయోగింపఁబడిన (నింపఁబడినయనుట.) నేత్రభవ=నయానజనితమైన, భువన=ఉదకము యొక్క, ('జీవనంభువనంవనమ్.' అ) ఉన్నేషుఁడు=ఆధిక్యము గలవాఁడు, అగుచు, (భార్యాయుక్తుఁడై కన్నీరు లోహితునిమోఁదం బడునట్లు దుఃఖించె ననుట.)

నల. అనుచు, విన్నందుక=ఆకౌశమందు, ('వినువిన్ను మినుమిన్ను' ఆం. సం.) అన(క)=వాయుభట్టారకుఁడు పల్కఁగా, మిత...తోక్తిక-మితమైన యయాంచితము లైన, ఉక్తిక=వాక్కులు గలదానిని, ఉడుపలలితాస్యక, ఉడుప = చంద్రునివలె, లలితమైన, ఆస్యక=ముఖముగలదాని, (దమయంతిననుట.) ఎనసి=హూడి, అయ్యోర్యరు... కేళి-ఆ, ఊరుతరమైన, స్థిరావహన = భూభరణమందు, కేళి=కేళిగలవాఁడు (వలుఁడనుట.) ఘణి...స్నేషుఁడు-ఘణికుమార = కరోక్కటకునిచేత, ప్రయుక్త=ఈఁబడిన, నేత్ర=వస్త్రమువల్ల('స్యాజ్జటాంశుక యోర్నేత్రం'అ.) భవ=పుట్టిన, భువనాధికమైన, ఉన్నేషుఁడు=జీవప్రకాశము గలవాఁడు, అగుచు.

ఉ. భూనుతపూర్వరూపభృతిఁ బొల్చి నితాంతదురంతమానస
జ్ఞాని వహించుమానిని నసంతతి సద్విధిఁ జేర్చి యయ్యయో
ధ్యానగరాధినేత వెస నంపె యథోచితమైన వర్తనఁ
జేనియ నుంచి యబ్బురపుఁదీయఁదనంబులు సిల్కఁబల్కులఁ. 59

టీక. వారి. భూ...భృతిక-భూనుతమైన, పూర్వరూప=మునుపటి ధైర్యముచేత, పొల్చి = ప్రకాశించి, నితాంతజ్ఞాని(క), నితాంతదురంతమైన, మానసజ్ఞా(క) మనోవైకల్యమును, ('జ్ఞానిర్జిర్ణా' అ.) వహించుమానినిక=పొందిన చంద్రమతిని, అసంతతిక = కుమారరహితమైన దానిని, అయ్యయోధ్యానగరాధినేత=ఆహరిశ్చంద్రుఁడు, యథోచితమైన, ఏర్తనక, యథోచితమైన, ఏర్తనక=శ్లాఘనమున కీవలసిన కట్టఁడిపైఁడి, (వాతిపాతిక యనుట.) తేనియనిఁంచిన, (తెచ్చుటకు నియమించి యనుట.)

నల. భూ...భృతిక-భూనుతమైన, పూర్వరూప = మునుపటి యాకారము యొక్క, భృతిక=ధరించుటచేతను, పొల్చి, నితాంత...జ్ఞానిక-నితాంత=దురంత మైన, మానసజ్ఞానిక=మనోవ్యధను, వహించు మానిక=వహించు, మానిక=అభిమానియైనవానిని (నలునంతటివానిచేఁ దెలియక సేవఁ జేయించుకొంటి నని మనమున వ్యథపడెడువాని ననుట.) ఇనసంతతిక=సూర్యవంశము గలవానిని, సద్విధిక = సద్విధానముచేత, (అశ్వహృదయోపదేశవిధిచే ననుట) తేర్చి, అయ్యయోధ్యానగరాధినేతక=ఋతుపర్ణుని, యథోచితమైన వర్తనక, తేనియ(క) = తేనెను, మించి, అబ్బురపుఁదీయఁదనంబులు, చిల్కక, పల్కులక.

సీ. అపుడు ధర్మపరిగ్రహగురునియొద్దఁ ద
త్సంతతి నునిచి యధ్యక్షహృదయ
మర్మబోధసమగ్రమతి నలసన్నారి
సన మునుమున్నఁ దజ్జనపదేశు

పద మాక్రమించి తత్పాజ నొంచి కల వెల్లఁ
జూఁబగాఁ గొనినదస్యుఁడు ప్రతీప
గాధేయశాబరి సాధనాధ్యుఁడు పుష్క
రాభిఖ్యుఁ డెదిరించి యానృపాలు
గీ. నువిద లోఁబడునట్లు కైతవ మొనర్చి
తాఁ గొనిన యంతవట్టు నత్తజి నొనంగి
చనినఁ దద్వాసుమతి రాజశాసనైక
పాత్రమై చెందెఁ దద్వీరబాహువసతి. 60

టీక. హరి. ధర్మపరిగ్రహగురునియొద్దక = ధర్మసంగ్రహణాధికుఁడైన హరిశ్చంద్రునిదగ్గఱ, తత్సంతతిక = అతనికుమారుని, అధ్యక్ష...మతిక-అధ్యక్ష = విభుని యొక్క, హృదయమర్మమున, బోధ=తెలియుటచేత, సమగ్రమైన, మతిక=బుద్ధిచేత, అలసన్నారి, అ; సన్నారి=సద్వనిత, (చంద్రమతి,) చనక=పోఁగా, తజ్జ = పదముక, తజ్జనపదేశ = ఆకొశిరాజుయొక్క, పదమాక=ఇంటిని-ఆక్రమించి = ప్రవేశించి, తత్పాజక = ఆరాజపుత్రిని, ('ప్రజాస్యాత్సంతతౌజసే' అ.) దస్యుఁడు=దొంగ, ప్రతీప...నాధ్యుఁడు-ప్రతీప=ప్రతికూలుఁడైన, గాధేయ = విశ్వామిత్రునియొక్క, శాంబరియనెడు, సాధనముచేత, ఆధ్యుఁడు, పుష్కరాభిఖ్యుఁడు=పుష్కరుఁడనువాఁడు, ఎదిరించి=ఎదురుగావచ్చి, ఆనృపాలునువిద=చంద్రమతి, లోఁబడునట్లు, కైతవమొనర్చి=కపటముచేసి, తద్వసుమతి=ఆచోరద్రవ్యముగల చంద్రమతి, రాజ...పాత్రము-రాజశాసన = రాజాజ్ఞకు, ఏక = ముఖ్యమైన, పాత్రము, ఐ, తద్వీరబాహువసతి, (చెందె నని పూర్వముతో నన్వయము.)

నల. ధర్మ...యొద్దక-ధర్మపరిగ్రహ=తనధర్మపత్నియొక్క, గురునియొద్ద=తండ్రియొద్ద, (భీమునియొద్దననుట) తత్సంతతిక=ఆయనకుమారికను, అధ్యక్ష...మతి-అధి=అధిగతమైన, అక్షహృదయ=విద్యామర్మముయొక్క, బోధ=తెలియుటచేత, సమగ్రమైన, మతి=బుద్ధిగలవాఁడు, నలసన్నారి, నల=తృణమువలె, సన్న=ఛేదింపఁబడిన, అరి=శత్రువులుగలవాఁడు, (నలుఁడనుట) కర్త=చనక, (రాజ్యపరిగ్రహణార్థము పోఁగా ననుట.) తజ్జనపదేశపదము=ఆరాజుయొక్క-రాజ్యము, దస్యుఁడు = శత్రువు. ('దస్యుశ్చాత్రవశత్రవః' అ.) ప్రతీప...నాధ్యుఁడు-ప్రతీపగ = కుటిలవర్తనులకు, ఆధేయమైన, శాంబరి = మాయయనెడిసాధనముతో, ఆధ్యుండు, ఆనృపాలునువిద=దమయంతి, లోఁబడునట్లుగా, కైతవము = జూదము, ఒనర్చి, (జూదమాడి యనుట.) తద్వసుమతి, ఆభూమి, రాజశాసనైకపాత్రము, రాజశాసన=ఆరాజపరిపాలనకు, ఏకపాత్రము = యోగ్యము, ఐ, తద్వీ...సతిక-తత్ =

ఆ. వీరుఁడైన నలునియొక్క, బాహువందలి, వసతిక = ఊనికిని, చెంద నని పూర్వముతో నన్వయము.

సీ. తద్వైళ భీమగోదారసంప్రేషిత
యగుచుఁ బ్రజావృత యగుచు రాజ
ధామచౌర్యప్రథాధార సల్లపన నం
దీపిత యగుచు నాత్మీయవనిత
తనయున్కి సేరి యుక్తక్రియానుగుణవృ
త్తి వహింప నాధరాధీశమౌళి
నిజవిధానవిధూత నిరతవిశ్వామిత్ర
పరిహరణోత్సాహపటిమ మెఱసి
గీ. వరుసఁ బ్రత్యర్థిమండలస్వాస్థ్య హేతు
దానఘనతరవారిధారానితాంత
హారిహస్తసరోరుహుం డగుచుఁ బ్రీతి
నిలయజనవర్ధనప్రౌఢి నించువేళ. 61

టీక. హరి.భీమగోదారసంప్రేషిత-భీమ=భయంకరుఁడైన, గోదార=గోహింసకుఁడైన వీరబాహునిచేత, 'గాం దారయతీతి గోదారః' వ్యుత్పత్తి. 'దృ = విదారణే' ధాతువు.) సంప్రేషిత=పంపఁబడినది, అగుచు, ప్రజావృత్త = ప్రజలచేతఁ బరివేష్టింపఁబడినది, అగుచు, రాజ...దీపిత-రాజధామ=రాజగృహమందలి, చౌర్యముచేనైన, ప్రథా=ప్రసిద్ధికి, ఆధారమైన, సల్లపన=సల్లాపములచేత, సందీపిత, అగుచుఁ, ఆత్మీయవనిత=తనభార్య, యుక్త...వృత్తిఁ-యుక్తమైన, క్రియా = ఆజ్ఞాక్రియకు, (ఛేదనక్రియకనుట) అనుగుణమైన, వృత్తిని, అధరాధీశమౌళి=అవారిశ్చంద్రుఁడు, నిజ...పటిమ(ఁ), నిజ=స్వకీయమైన, విధాన = చంద్రమతీఖండనవిధానముయొక్క, విధూతమందు, నిరతుఁడైన, విశ్వామిత్రునియొక్క, పరిహరణమందలి, ఉత్సాహపటిమతో, మెఱసి=ప్రకాశించి, ప్రత్యర్థి...సరోరుహుండు-ప్రత్యర్థిమండల = శత్రుమండలమునకు, స్వాస్థ్య=స్వస్థతికి, హేతువైన, దాన=ఖండనముచేత, ఘనమైన, తరవారిధారా=ఖడ్గధారచేత, నితాంతహారి=మిక్కిలి యొప్పుచున్న, హస్తసరోరుహములుగల వాఁడు, అగుచును, ప్రీతి...ప్రౌఢిఁ-ప్రీతినిలయజన = ప్రేమాస్పదజనముయొక్క, (భార్యయొక్క యనుట.) వర్ధనప్రౌఢిఁ = ఛేదనప్రౌఢిమచేత, నించువేళ (ఁ) = నింపెడువేళయందు.

నల. భీమ...ప్రేషిత-భీమగోదార=భీమభూపాలునిచేత ('గౌఃభూమిః, దారాః యస్యసః గోదారః, భీమఇతిగోదారః=భీమగోదారః') సంప్రేషిత, అగుచు, ప్రజావృతప్రజా=బిడ్డలతోడ, ఆవృత=కూడుకొనినది, అగుచు, రాజ...దీపిత-రాజధామ =

చంద్రకాంతియొక్క, చార్యమువల్లనైన, ప్రథా = ప్రసిద్ధికి, ఆధారమై, ఘత్ = కొనసాగిన, లపన=మాఖముచేత, సందీపిత అగుచు, ఆత్మీయవనిత=తనభార్య (దమయంతి), తనయునిక్క=తానున్న తావు, చేరి, యుక్త...వృత్తి-యుక్తక్రియలకు, అనుగుణమైన, వృత్తిని, వహింపక, ఆధరాధీశమూళి=ఆనలుఁడు, నిజ...పటిమ-నిజవిధానముయొక్క, విఘాత=విఘ్నమందు, నిరతులైన, విశ్వ=సమస్తమైన, ఆమిత్రులయొక్క, పరిహారణమువల్లనైన, ఉత్సాహపటిమచేత, మెఱసి, ప్రత్యర్థి...సరోరుహుండు - ప్రత్యర్థిమండల=ప్రతియాచకసంఘముయొక్క, స్వాస్థ్య = స్వస్థతకు, హేతువైన, దానముయొక్క, ఘనతరమైన, వారిధారలచేత, నితాంతహరితమైన, హస్తసరోరుహుండు=పాణిపద్మముగలవాఁడు, అగుచుక, ప్రీతిక = ప్రేమచేత, ఇలక = భూమియందు, యజనవర్ధనప్రౌఢిక=యజ్ఞవర్ధనప్రౌఢిచేత, ఇంచువేళక=ఒప్పెడు వేళయందు.

సీ. పన మీఱు నేవేల్పుభాలసన్నుతహేతి
యురుబలమదనాశనోగ్రవృత్తి
ఘనదీప్తికర్బురాకారమై యేవేల్పు
వి లనంతశరా పి నులసిల్మి
దనరునేవేల్పునందనమహాక్రీడ చి
త్రమహిమందార కాంతత వహించు
వరసర్వమంగళావాసమై యేవేల్పు
మూర్తి నానాభోగములఁ దనర్చు

గీ. నట్టికలధౌతగిరికటకాభిరామ
సదనతరవర్తి సురలోకచక్రవర్తి
యఖిలమునినిర్జరులు గొల్వ నానృపాలు
నెదురఁ బ్రత్యక్షమై నిల్చి యిట్లు పలికె. 62

టీక. హరి. ఏవేల్పు...హేతి-ఏవేల్పుయొక్క, భాల=లలాటమందు, సన్నుత మైన, హేతి=అగ్నిజ్వాల, ఉరు...వృత్తిక-ఉరుబల=అధికబలుఁడైన, మదన=మన్మథునియొక్క, అశన=ఆహారమంగు, ఉగ్రమైన, వృత్తిచేత, ఘన...కారము-ఘనమైన, దీప్తిచేత, కర్బురాకారము=సువర్ణాకృతిగలది, ఐ, అనంతశరాప్తిక, అనంతశర=నారాయణాస్త్రముయొక్క, ఆప్తిచేత; ... నందనమహాక్రీడ; ... నందన = కుమారుని యొక్క, మహత్ క్రీడ=విహారము, చిత్రమహిమక=ఆశ్చర్యమహిమచేత, తారకాంతత(క)-తారక=తారకాసురునియొక్క, అంతత(క)=నాశముగలుగుటను, వర...వాసము-వర=శ్రేష్ఠమైన, సర్వమంగళా=పార్వతీదేవికి, ఆవాసము, ఐ, నానాభోగములక=అనేకసర్పములచేత, కలధౌత...వర్తి-కలధౌతగిరి = రజతాద్రియొక్క, కటక

మందు, అభిరామమైన సదనతర=గృహశ్రేష్ఠమందు, వర్తి = వర్తించువాఁడు, (శివుఁడనుట), అన్నపాలు సెదుర=ఆహారిశ్చంద్రు సెదుట.

నల. ఏవేల్పు...హేతి-ఏవేల్పుయొక్క, భా=తేజస్సుచేత, లసత్ = ఒప్పుచున్నట్టి, నుతమైన, హేతి = ఆయుధము, ఊరు...వృత్తిక-ఊరు = అధికమైన, బలమద = బలాసురగర్వముయొక్క, నాశమందు, ఉగ్రమైన, వృత్తిక = వర్ణనచేత, (పసమీఱు నని పూర్వముతో సన్వయము.) ఘన...కారము-ఘనదీప్తిక = మిఱుకాంతిచేత, కర్బురాకారము = చిత్రవర్ణమైనయాకృతి గలది, ఐ, అనంతశరాప్తిక-అనంత=అపరిమితమైన, శర=ఉదకముయొక్క, ఆప్తిక = ప్రాప్తిచేత, నందన=నందన మనెడు, మహత్+ఆక్రీడ=గొప్పయుద్యానవనముయొక్క, ('పుమాన్ క్రీడ ఉద్యాన' అ.) చిత్రమైన, మహీ=ప్రదేశము; మందారకాంతత(క్) = కల్పవృక్షముయొక్క ఒప్పిదములు, వర...వాసము-వరములైన, సర్వమంగళములకు, ఆవాసము, ఐ, నానాభోగములక = నానావైభవములతో, అట్టి, కలధౌత...వర్తి-కలధౌతగిరి=స్వర్ణపర్వతముయొక్క, ('కలధౌతంరౌప్యహేమ్నోః' అ.) కటక = నితంబప్రదేశమందలి, అభిరామమైన, సదవతర=గృహశ్రేష్ఠమందు, వర్తి=వర్తించువాఁడు, సురలోకచక్రవర్తి=ఇంద్రుఁడు, అన్నపాలు నెమరక = ఆనలు నెదుట.

చ. బడలితిగా నృపాల! బలుబొములపా లయి యిన్నినాళ్లు నీ
యుడుగనితాల్మికిన్ ద్రిభువనోన్నతసూనృతసూక్తికల్మికిన్
జడియని ధైర్యభూతికిని జూఱనినీతికిఁ జిత్రమైన నీ
పడఁతి పవిత్రరీతికినిఁ బల్మఱు మెచ్చితి నాత్మలోపలన్. 63

టి. రెంటను సమానము.

గీ. అనుచు నాభీమరాష్ట్రినాయకునిపట్టి
తోన తద్రాజసంతతి దురితరహిత
పరమజీవనమున మించ వర మొసంగి
యన్యసేవాదివైలక్ష్య మపనయింప. 64

టీక. హరి. ఆభీము...తోనక-ఆ, భీమరాష్ట్ర=శివరాజ్యమునకు, నాయకుని=నాయకుఁడైనవానియొక్క, (కాశిరాజుయొక్క. యనుట) పట్టితోనక = కుమారుని తోడ, తద్రాజసంతతి-తద్రాజ=హరిశ్చంద్రునియొక్క, సంతతి=సంతానము(లోహితుఁడనుట) దురిత...జీవనమునక-దురితరహితమై, పరమమైన, జీవనమునక=జీవించుటచేత, మించ(క)=మించునట్లు, వరము, ఒసంగి, అన్య...వైలక్ష్యము(క)-అన్య=ఇత

రునియొక్క, (వీరబాహునియొక్కయనుట.) సేవాదులవల్లనైన, వైలక్ష్యముక = సిగ్గును, ('ఆత్మనశ్చరితే సమ్యగ్లజ్జాతేఽన్యైర్యస్య జాయతే, అపత్రపాతిమహతీ సవిలక్ష ఇతి స్మృతః' పంచాశన్నిఘంటుసారః-విలక్షస్వభావః) ఆపనయింపక = హరింపఁగా.

నల. ఆభీమ...తోనక-ఆ, భీమరాష్ట్రనాయకుని=భీమభూపతియొక్క, పట్టి తోనక=కొమార్తెతోడ, తద్రాజసంతతి, తత్ = ఆ, రాజ = చంద్రునియొక్క, సంతతి=వంశముగలవాఁడు, (నలుఁడు) దురితరహితపరమజీవనమున-దురితరహితమైన, పరమజీవనమునక = లోకోత్కృష్ట జీవనముచేత.

క. ఒనరఁ బునఃపునరవనతు
లొనరించి నృపాలచంద్రుఁ డున్నిద్రశ్రీఁ
దనయువిదను మోదావహ
వినయానతమూర్తి నెనసి విలసితభక్తిక్. 65

టీక. హరి. నృపాలచంద్రుఁడు=హరిశ్చంద్రుఁడు, ఉన్నిద్రశ్రీక=ఉన్నిద్ర మైన ప్రకాశము గలవాని, తనయుక = లోహితుని, విద...మూర్తిక-విత్ = జ్ఞానముచేతను, అనుమోదావహమైన, వినయముచేతను, అవనతమైన, మూర్తిగల వానిని, ఎనసి.

నల. నృపాలచంద్రుఁడు = నలుఁడు, ఉన్నిద్రశ్రీక=ఉన్నిద్రమైనశోభగల దానిని, (దమయంతి ననుట.) మోదా...మూర్తిక-మోదావహమైన, వినయముచేత, ఆనత = నమ్రమైన, మూర్తిక = మూర్తిగలదానిని, ఎనసి = కూడి.

శా. ధాత్రీస్యందనవిశ్రుతాగమమహాధారాటధాటీప్రియా!
వృత్రధ్వంసవిధాయకాంబకమహోవిఖ్యాత! సత్కోదిత
స్తోత్రాపాదనపాత్ర! దివ్యభృతికృచ్ఛ్రాడామణీ! విత్రస
ద్ధోత్రోదంచితనేత్ర! నిన్ను భజియింతుక్ హ్రోదినీధారకా! 66

టీక. హరి. ధాత్రీ...ప్రియా! - ధాత్రీస్యందన=భూరథమందు, విశ్రుతము లైన, ఆగమ=వేదములనియెడు, మహాధారాట=అశ్వములయొక్క, ('ధారాటౌహాయ చాతకే' నానార్థరత్నమాలా.) ధాటీ=దాడి, ప్రియా=ప్రియముగాఁగలవాఁడా! వృత్ర...విఖ్యాత! వృత్ర = చీఁకటియొక్క, (ధ్వాంతారిదానవావృత్రాః. అ.) విధ్వంస=నాశమును, విధాయక = చేసెడు, అంబక=నేత్రములయొక్క, మహః= తేజస్సుచేత, విఖ్యాతుఁడైనవాఁడా! సూర్యచంద్రాగ్నులు నేత్రములుగాఁ గలవాఁడనుట. సత్కోదిత...పాత్ర! సత్కోదిత = వేదము లనెడు, స్తోత్రములయొక్క,

ఆపాదన=సంపాదనముగల, పాత్ర=పళ్లెరముగలవాఁడా, (బ్రహ్మకపాలము పళ్లెరముగాఁ గలవాఁడనుట,) దివ్య...మణీ! - దివ్య=దేవతలయొక్క, భృతి=రక్షణమును, కృత్=చేసెడు, చూడామణీ = శిరోరత్నముగలవాఁడా ! (చంద్రశేఖరుఁడనుట) విత్ర ... నేత్ర ! - విత్రసత్ = భయపడుచున్న, గోత్ర = గోసమూహము గల, ('గవ్యాగోత్రాగవాం' అ.) ఉదంచిత=మనోహరమైన, నేత్ర=వస్త్రముగల వాఁడా! (వ్యాఘ్రాజినధారి యనుట.) హ్రాదినీధారకా! హ్రాదినీ=నదిని, ధారకా = ధరించినవాఁడా! ('తటినీ హ్రాదినీ ధునీ'' అ.)

నల. ధాత్రీ...ప్రియా!-ధాత్రీ=భూమియందు,స్యందన=స్రవించుటచేత, విత్రస్తమైన, అగము=రాకడగల, మహీధారాట=అశ్వములయొక్క, ధాటీ = దాడి, ప్రియముగా గలవాఁడా! (మేఘవాహనుఁడనుట.) వృత్ర...విఖ్యాత-వృత్రాసురుఁడనెడు చీఁకటియొక్క,ధ్వంసమును, విధాయక=చేసెడు, అంబకమహఃబాణప్రతాపమునెడు, అవి=సూర్యునిచేత, విఖ్యాతుఁడైనవాఁడా! (వృత్రధ్వంసవిధాయక=వృత్రాసురనాశకరమైన, అంబకమహఃబాణతేజముచేత, విఖ్యాతుఁడైనవాఁడా! యనియుఁ జెప్పనొప్పు.) సత్యోక్...పాత్ర-సత్యోదిత = సత్యవాక్కులయొక్క, (ఋషులయొక్క యనుట.) స్తోత్రాపాదనమునకు, పాత్రమైనవాఁడా! దివ్యభృతికృచ్చూడామణీ! దివ్య=దేవతలకు, భృతికృచ్చూడామణీ=రక్షకశిరోమణియైనవాఁడా! విత్ర...నేత్ర-విత్రసత్=భయపడుచున్న, గోత్ర=పర్వతములుగల, ఉదంచిత నేత్రములు గలవాఁడా! హ్రాదినీధారకా!=వజ్రాయుధమును ధరించినవాఁడా! ('హ్రాదినీవజ్రమస్త్రీస్యాత్' అ.)

చ. అని యధికాంబకు న్బొగడి యంచితసత్కరుణీసుధావలో
కనమున నేదదేరి యల కౌశికుఁ డిచ్చు ననంతరాజ్యపా
లనవిభవంబు దన్మహితలాలనచాటుపురస్సరంబుగా
నెనసి నృపాలుఁ డొప్పెఁ బునరిద్ధకళాకలితేందువై ఖరిన్. 67

టీక. హరి. అధికాంబకున్=త్రిలోచనుని, అలకాశికుఁడు=అవిశ్వామిత్రుఁడు.
నల. అధికాంబకున్=సహస్రాక్షుని, కౌశికుఁడు=ఇంద్రుఁడు.

క. ఆశౌంతగజావధిపృథి
వీశాశ్వతభోగభాగ్యవిభవము లటు లు
ర్వీశునకుఁ గృప నొసంగి హ
వాశనతిలకుఁడు తిరోహితాత్మకుఁ డయ్యెన్. 68

టీక. హరి. హవాశనతిలకుఁడు - హవాశన=అగ్నిహోత్రుఁడు, తిలకుఁడు = తిలకముగాఁ కలవాఁడు, (శివుఁడనుట.)

నల. హవాశనతిలకుఁడు=దేవేంద్రుఁడు.

మ. అపుడాశాంతనిశాంతసామజసమూజాధారదోస్సారుఁ డై
విపులావల్లభుఁ డాత్మవంశనగరీవిఖ్యాతసామ్రాజ్యభ
ద్రపదశ్రీ నిరవొంది యాప్తజనచేతశ్చాతకప్రీతిదా
నపయోదానఘమూర్తి యై వెలసె భూనాథాగ్రణు ల్గొల్వఁగన్.

టీక. రెంటను సమానము.

సీ. అతనుపావక[1]దీపితాభితాపము డిందె
నక్షౌమహర్షసామగ్రిఁ జెందె
వనచూళిదురాప వప్రకంపము జాఱె
నిష్టలీలాస్ఫూర్తి లింపుమీఱె
ఖరరాజకరజాతకాతరత్వ మడంగె
గరిమఁ జెలంగి యంగములు పొంగె
మదమత్తపరభృతస్మయచయంబు శమించె
నాకల్పసద్వీథు లతిశయించె

గీ. నమరనుతవైభవుని వివేకాబ్జభవుని
భవునిఁ దేజోరవిందబాంధవునిఁ బాసి
యెట్టకేలకుఁ గ్రమ్మఱి నెనసి వసుమ
తీమహారాజ్యలక్ష్మి సుస్థిరత నిలువ. 70

టీక. రెంటను సమము.

తా. ఇందు రాజ్యలక్ష్మి యితరబాధలు లేక సుఖంబున నుండె నని చెప్పుటచే ప్రియ విరహమువల్ల నైన మదనాగ్ని తాపాధిక్యాదులు లేక యుండె నని స్ఫురించుచున్నది.

క. అని యిట్లు పొందుసుతునకు
జననుతుఁడు మృకండుసుతుఁడు చతురత నెఱిఁగిం
చిన యీవిచిత్రకృతి విను
ఘనులకు సిరు లొసఁగు మహిమకరవంశభవా! 71

---

1. పీడితా.

శా. నమ్రారామవసంత! సంతతనుతిన్యస్తాదరాహార్యజా
కమ్రస్వాంతనిశాంత! శాంతభయరింఖద్దేవమర్త్యాంతకృ
ద్ధూమ్రాక్షాదికృతాంత! తాంతభృగురా ట్దోర్దర్పతేజోమహా
తామ్రాంశుక్షణదాంత! దాంతజనసంత్రాణైకచింతామణీ! 72

టీక. నమ్రా...ఐసంత! నమ్ర=నతులనెడు, ఆరామములకు, వసంత=ఆమనియైన వాఁడా!, సంతతి...నిశాంత-సంతతనుతియందు, న్యస్త = ఉంపఁబడిన, ఆదరముగల, ఆహార్యజా=పార్వతియొక్క, కమ్ర=మనోజ్ఞమైన, స్వాంత=మనస్సు, నిశాంత = గృహముగాఁ గలవాఁడా!, శాంత...కృతాంత! - శాంతభయ = నిర్భయముతో, రింఖత్ = చరించుచున్నవారై, దేవమర్త్య = దేవమానవులయొక్క, అంత = నాశమును, కృత్ =చేసెడు, ధూమ్రాక్షాదిరాక్షసులకు, కృతాంత=అంతకుఁడైనవాఁడా!, తాంత...దాంత! - తాంత=వాడిన, భృగురాట్ = భార్గవునియొక్క, దోర్దర్ప = తేజమునెడు, మహత్ =అధికుఁడైన, తామ్రాంశు=సూర్యునికి, క్షణదాంత = ప్రాతఃకాలమైనవాఁడా, దాంతజన...మణీ - దాంతజన = ఋషిజనులయొక్క, సంత్రాణ మందు, ఏక = ముఖ్యమైన, చింతామణియైనవాఁడా!

క. కంజభవాభవచేతో
రంజన! ఖరభంజనా! నిరంజనజనజీ
వంజీవకాజవంజవ
సంజీవకచరణ నఖర చంద్రమయూఖా! 73

టీక. కంజ...రంజన-కంజభవ=బ్రహ్మయొక్కయు, అభవ=శివునియొక్కయు, చేతః=చిత్తమును, రంజన=రంజింపఁజేయువాఁడా! ఖరభంజన=ఖరాసురసంహారియైన వాఁడా!,నిరంజన...మయూఖా-నిరంజనజన=నిష్కల్మషజనులనెడు, జీవంజీవక=చకోరములయొక్క, అజవంజవ=సంసారమునకు, సంజీవక=రక్షకమైన, చరణనఖరచంద్ర మయూఖములు గలవాఁడా!

పంచచామరము.

అయాశ్రయా ధరాధరా హృతాహితా హితాన్వితా
జయావ్యయా పరాపరా యసాధ్వసాహసాహసా
నయాలయా నిరాకరా సనాతనా జనావనా
దయామయా చిరాదరా సదాప్రదా చిదాస్పదా! 74

కృతికర్తృ గద్యము.

గద్యము. ఇది శ్రీరామచంద్ర చరణారవిందవందన పవననందన ప్రసాద సమాసాదిత సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్య సర్వంకషచతుర్విధ కవితానిర్వాహకసాహిత్యరసపోషణ రామరాజభూషణకవిప్రణీతం బైన హరిశ్చంద్రనలోపాఖ్యానం బను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

వ్యాఖ్యాతృ గద్యము.

ఇది శ్రీహనుమద్వరప్రసాదలబ్ధ సారస్వతపాత్ర భారద్వాజగోత్రపవిత్ర చిత్రకవి పెద్దిరాజతనూజ పురాతనాధునాతన కఠినప్రబంధార్థబోధన సమర్థ మానసాంభోజ బుధజన విధేయానంతయనామధేయ విరచితంబైన "హరిశ్చంద్రనలోపాఖ్యాన ప్రకాశిక" యను వ్యాఖ్యయందు సర్వంబును బంచమాశ్వాసము. శ్రీ. శ్రీ. శ్రీ.

చెన్నపురి : నావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాలయందు
ముద్రితము.—1953.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎన్‌ప్లనేడ్,

పోస్టుబాక్సు 1372, చెన్నపురి. 1.

తెనుగు నిఘంటువులు

	రూ.	అ.
నానార్థనిఘంటువు, పద్యకావ్యము	0	4
శ్రీవేంకటేశాంధ్రము పద్యకావ్యము	0	6
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామ శేషము, పాంబనిఘంటువు, టీకా, అకారాద్యనుక్రమణికతో (నిఘంటు త్రయము)	1	12
డిటో కాలికోబైండు	2	0
వావిళ్లనిఘంటువు (అ-ఔ వఱకు) I సంపుటము	10	0
డిటో (క-ఘ వఱకు) II	12	0
డిటో III వ సం॥ (ట-న వఱకు)	10	0
శబ్దార్థచంద్రిక, శ్రీమహాకొళిసుబ్బారాయకృత ఆంధ్రనిఘంటువు	10	0
లఘుశబ్దార్థచంద్రిక	6	0
తెనుగుసామెతలు with English Translation by Captain Carr	Rs. 2	0
Gellettes' Telugu Dictionary (Printed in Roman letters)	7	8
Sankaranarayana's Telugu-English Dictionary శంకరనారాయణగారినిఘంటువు (తెనుగుపదములకు ఇంగ్లీషు అర్థములుగలది	12	0
Do. English-Telugu Dictionary. శంకరనారాయణగారి నిఘంటువు (ఇంగ్లీషు పదములకు తెనుఁగు అర్థములుగలది)	15	0
English-Telugu Pocket Dictionary ఇంగ్లీషు-తెనుఁగు పాకెట్టుడిక్షనరి	5	0

తెనుఁగు పద్యకావ్యములు

	రూ.	అ.
అడవిమల్లెలు	0	8
అధ్యాత్మరామాయణము	2	0
అనంతునిచందము, (ఛందోదర్పణము)	2	0
అనిరుద్ధచరిత్రము, అబ్బయామాత్య	1	0
అప్పకవీయము, క్రొత్తకూర్పు	5	0
,, శ్రీగిడుగురామమూర్తిగారివిమర్శ	0	12
అంబరీషోపాఖ్యానము, టీకా	0	8
అన్యాపదేశాలాపాలము, ద్విపద, లఘుటీక	0	12
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము 2 సంపుటములు	15	0
ఆంధ్రమహాభారతము:—పద్యకావ్యము, ఆదిపర్వము, పెద్దచ్చు	1	8
,, టీక (ప్రాతది)	8	0
ఆదిపంచకము	11	4
యుద్ధపంచకము, స్త్రీపర్వం	7	8
శాంతిసప్తకము	7	8
ఆదిసభాపర్వములు, గలసంపుటము	4	0
అరణ్యపర్వము	4	0
విరాటోద్యోగపర్వములు	4	0
భీష్మద్రోణపర్వములు	4	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	4	0
శాంతిపర్వము	4	0
అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మూసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	4	0
ఆంధ్రభారతవిమర్శనము, శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి	0	12

ఆంధ్రనామసంగ్రహము, మూలము	0	4
,, టీకతో	0	10
ఆనందరంగరాట్ఛందము	1	8
ఆంధ్రభాషాభూషణము విమర్శనము	0	6
బసవపురాణము ద్విపద	4	8
భక్తిరసశతకసం॥ I, 20 శతకములు	3	0
,, II ,,	3	0
,, III ,,	3	0
నీతిశతకసంపుటము I ,,	3	0
ఆంధ్రశ్రీమద్రామాయణము—		
శ్రీజనమంచిశేషాద్రిశర్మగారిది,		
3 సంపుటములు	15	0
డిటో 7 సంపుటములు	18	0
ఆంధ్రభాషార్ణవము	1	0
ఆంధ్రచంద్రాలోకము, సటీక	1	4
ఉత్తరరామాయణము, చక్కనిది	6	0
ఉత్తరహరివంశము	3	0
కవికంఠోక్తి	0	4
కవిజనాశ్రయము	1	0
కవిసంశయవిచ్ఛేదము, అడిదము మూరకవి	అచ్చు	
కవిరాజమనోరంజనము	1	4
కవిజనరంజనము	0	12
కళాపూర్ణోదయము, పూరన	4	0
కృష్ణదండకము	0	2
కవిత్వతత్వవిచారవిమర్శనము	1	8
కవిగజాంకుశము	0	4
చేరీదాపద్యములు	0	4
కృష్ణరాయవిజయము	0	12
కాశీఖండము, శ్రీనాథుని	3	8
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతం)	0	8
డిటో గట్టుప్రభువుకృతము	0	10

	రూ.	అ.
కుమారసంభవము, నన్నెచోడ	0	0
గయోపాఖ్యానము, రామనామాత్య	0	12
గయోపాఖ్యానము. ద్విపద (కృష్ణార్జున సంవాదము) గోపమంత్రి	0	8
గద్యపద్యసంగ్రహము, విద్వాన్ జ వే. సుబ్రహ్మణ్యశర్మగారిది	0	12
,, శ్రీగోత్రినూర్యనారాయణశాస్త్రిగారిది		
గరుడాచలము-యక్షగానము	0	4
గణికాగుణప్రవర్తనతారావళి	0	4
గీతమంజరి, శ్రీచిలకమర్తిలక్ష్మీనరసింహము	0	4
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగం	1	12
చిత్రభారతము, చరిగొండ ధర్మన	1	8
చెన్నపురీ విలాసము	0	8
ఛందోదర్పణము (అనంతుని ఛందస్సు)	2	0
జైమినీభారతము	2	8
తెనుగుసమస్యలు	0	3
దేశింగురాజుకథ (జంగంకథ)	0	8
ధనాభిరామము	0	12
ధ్రువోపాఖ్యానము, సటీక	0	12
నరసభూపాలీయము, సటీక (కావ్యాలంకార సంగ్రహము)	3	0
హరిశ్చంద్రద్విపద, గౌరనకృతము	3	0
సౌగంధికాప్రసవాపహరణము ద్విపద	3	0
శుకసప్తతి, కదిరీపతి	3	0
వేమన పద్యములు, తాత్పర్యము	7	8
రాధికాసాంత్వనము	1	8
పాండురంగమహాత్మ్యము సటీక	6	8
రాఘవపాండవీయము సటీక	4	0
పారిజాతాపహరణము సటీక	5	0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 1372, 292, ఎస్ప్లనేడ్, చెన్నపురి 1.

హరిశ్చంద్రనలోపాఖ్యానము

పద్యసూచి.

పద్యము.	పుట.	పద్యము.	పుట.
అంగీకృతార్హా	202	అతిసౌహార్దనిధిన్	214
అంచిత	4	అతులదీప్తి	165
అంచదతీయంగ	225	అతులితదూర	223
అంబరాంబుధి	174	ఆత్తఖినుభావము	91
అఖిలదేశంబులు	235	అధికవిభీతి	106
అచ్చటనలమాన	197	అధిపుఁడను	111
అచ్చెరువీయపూర్వ	109	అధ్వయనాబ్ధి	10
అజభవప్రీతిగా	12	అధ్వయనాబ్ధి	8
అజితప్రక్రియ	146	అనఁటుల జన్మమెత్తి	191
అటమున్న	192	అనఁబోసి	107
అటునిల్వ	141	అనఘ	7
అట్టియెడ	50	అనఘమానస	137
అడరననంత	96	అనఘమునిక్రియా	16
అడుగులవ్రాలి	235	అనఘవరప్రకర్ష	114
అత్రఁడు	29	అనఘాంగ	133
అతఁడు మోహము	220	అనఘనాథు	133
అతఁడును నాస్థానంబున	204	అననతిమాత్ర	105
అతని సౌందర్య	32	అనాజనాథాగ్రణి	235
అతనుపావక	244	అనవధికోపకారి	219
అతను బలంబులు	60	అనవరసన్నుతౌఘు	112
అతినవపల్లవోజ్వల	182	అనవిని	25
అతిబహుల	64	అనవినిడెందమూరడిల	83
అతిమాత్ర	8	అనవినిటిచ్చపాటు	142
అతిముక్త	47	అనిజవరాలు	163
అతిముగ్ధహారిణీ	101	అనినజితేంద్రియుం	112
అతిపచూపులు	190	అనినతులాచరింప	221
అతిశంబరద	179	అనినభూపతి	114

పద్యము.	పుట.
అనినవాయమిత	143
అనినాన్యాశ్రుత	114
అనిపల్కఁ	73
అనియంతర్హితు	10
అనియుధికాంబకు	243
అనియనిమిష	192
అనియిట్లు	244
అనియిద్ధం	8
అనివనరి	188
అనివసరి	234
అనిశకలిత	70
అనిహికమృదు	200
అనివ్యథయేతు	154
అనుచు	56
అనుచునంచిన	214
అనుచునాభీమ	241
అనుచువిన్నందన	236
అనుటయుం	71
అనుటయునన్న	194
అనుటయునప్పురో	167
అనుపమదివ్య	165
అనుపమపుణ్య	227
అనుపమవృత్తి	116
అపరదిశ	176
అపరపయోధి	175
అపుడభ్రాంత	162
అపుడయోధ్యాధిపతి	229
అపుడాశాంత	244
అపుడు	53
అపుడవర	125
అపుడుఘనవన	160
అపుడు తడయక	115
అపుడు ధర్మపరిగ్రహ	237

పద్యము.	పుట.
అపుడు భీము	213
అపుడు వికలాంగ	223
అప్పుడప్పుడమిఱే డు	147
అప్పుడప్రతిమాన	68
అప్పుడాయతి	139
అప్పుడు కౌశిక	129
అప్పుడు రాజు	158
అమరవరక్షమా	125
అప్పుడసమాన	80
అమరునీనికట	201
అపుడు శుచి	183
అయాశ్రయా	245
అయినఁగాని	166
అయ్యవసరంబున	99
అరయరజోరుణా	174
అరవిందప్రకరం	191
అలఘు	32
అలఘు	27
అలఘుకటీర	191
అలఘుకాంతార	61
అలఘుగతిప్రౌఢి	81
అలఘుగిరీశ	168
అలఘుశరార్త	232
అలఘుశ్రీయుత	178
అలతిర్యగన్వయాగ్రణి	88
అలయదూరస్థితు	92
అలరంజేసి	47
అలరు	26
అలసాధ్వీడిత	228
అవదాతాంబుజనేత్ర	206
అవధరింపుము	129
అవధరింపుము	171
అవనీపతివర	79

పద్యము.	పుట.
అవఁజనని	216
అవధరింపుము	44
అవధరింపుమ	208
ఆకాకుత్స్థుఁడు	18
ఆక్షణదావివర్ధన	135
ఆటవెలందులందు	28
ఆతఱినమ్మహోత్సల	49
ఆతఱినలవిరచిత	156
ఆతఱినాగుణోన్నత	197
ఆతఱినాతుషార	141
ఆత్మజనకుఁడా	15
ఆదిత్యమండలాపాయ	157
ఆదిబ్రాహ్మ	13
ఆనరపతి	167
ఆపగలార	163
ఆపురంబున	26
ఆపుఁమించు	27
ఆయమనుత్తమ	145
ఆయెడ సార్వభౌమసతి	223
ఆరమణీలలామ	90
ఆరేయివారలందఱు	178
ఆవనమధ్యఖేలసము	16
ఆవేళనరిగెనాకుల	161
ఆవేళనాశుచిభావ	218
ఆశాంతగజావధి	243
ఆశాద్వైన్యదశా	182
ఆసార్వభౌమసతియుం	213
ఆయెడనాఖండలాది	119
ఆలోకించి తదుక్త	220
ఇచటి యావశ్యక క్రియ	222
ఇట్టిసీచందములు	110
ఇటయోధ్యాధిపతి	208
ఇటకేషభూభువన	32

పద్యము.	పుట.
ఇట్లాక్రమించిన	134
ఇట్లు సాధ్వీలలామ	165
ఇనుఁబాసితమ మొంటు	176
ఇప్పుడు విశ్వభారము	136
ఇవ్విధంబున	24
ఇవ్విధంబున	59
ఈకరణినతనుశరభా	63
ఈకరణినక్షమత్వ	38
ఈగతిసేర్పు	213
ఉచితక్రియలనాస్థ	50
ఉద్ధతహారిణాశర	206
ఉరుశిఖరద్రుమంబుల	62
ఎక్కడివాఁడ	204
ఎగ్గువాటించు	233
ఎడపకేతద్గతి	144
ఎనయనుమాకుమారుని	189
ఎన్నఁడుమాకు	25
ఎన్నఁజేరికి	122
ఎయ్యదినీకు	193
ఎలమిమదిన్గలంచి	78
ఏతాదృశబహుమహిసు	22
ఏపీటశ్రీవిశాలేక్షణ	184
ఒకచోట	75
ఒకచోటమఖవాట	132
ఒనరఁజునఃపున	242
ఓలేమ యేతదవనీ	232
ఓవరజాతరూప	74
కంజభవాభవచేతో	245
కచభృంగములు	161
కట్టెండతాకున	152
కట్టెండవదనంబు	153
కననయ్యెననఘనానా	194
కనుఁగొని యతఁడు	103

పద్యము.	పుట.
కమ్మనిపువ్వుఁదేనియల	153
కలసంబ్రోదృట	20
కలయఁగనిచ్చు	78
కలికిక్రొవ్వేద	189
కవినిపేళిత	6
కళలకునిమ్మసొమ్ము	177
కాంచిత్తద్దివ్యలింగ	185
కాంచియడఁకువతో	67
కాన్ఁబ్రథితాత్మ	83
కానళంబరమఘనాస్త్ర	75
కామవిమోహామర్ష	131
కామాస్త్రంబయి	182
కినిసి కరీంద్రకుంభములు	190
కినిసిపాణినాళీకంబు	79
కుదురు మెఱుంగు	235
కుముదినివేగునంతకు	182
కురువిందములచంద	73
కైతవప్రౌఢి	135
కొడమతుమ్మెద	56
కొనిచనఁగని	195
కొమ్మపల్కపుడీయఁకొని	155
కౌంతేయాగ్రజ	25
కౌశలమున నిట్టనిచిన	95
క్షితికన్యా	18
క్షితిపతి	58
క్షితిభర్తకుమారుఁడు	32
క్షితిభృద్వర్గ	14
క్షితిరాజ్యమెల్ల	146
ఖరకిరణాతపంబు	109
ఖరకోర్ముండల	20
గంతులుదక్కింతు	57
గరుకరదుర్గ	15
గోత్రాజనవిత్రాసన	23

పద్యము.	పుట.
చండాలేశమహోదయా	231
చతురంభోధిపరీత	100
చననానయవిదు	139
చనిచని	163
చనియెమహూర్త	177
చనుదుస్సహర్మ	9
చపలతమాన్పి	81
చలిత సత్వజరతి	68
చింతింపవచ్చు	166
చిగురుమెఱుంగు	49
చిత్రాజితముద్రాయంత	23
చిలికినచోనెల్ల	145
చేరువ నిలిచిన	196
చైత్రికుండై	40
జనపాలసకలరక్షా	186
జనవరహృతారి	136
జనవిమతప్రభాకలిత	84
జనవిభుఁడు	233
జనియించెఁ	171
జలజాప్తుఁడు	181
తడయకాద్విజరాజ	157
తదనంతరంబ	40
తదుదితపద్ధతిఁ	11
తద్వేళభీమగోదార	239
తనకగ్రజాతిసంభవు	216
తనపయిరాజురా	172
తనమిత్రుఁడు	45
తనరగఁ జిత్రభానుఁడును	103
తనవగఁదెలుపగ	215
తప్పదుప్రాణవల్లభు	234
తరణిందత్సమయ	180
తఱిలకయబ్జారి	36
తలఁపునఁదద్గుణరాగము	235

పద్యము.	పుట.
తలఁకొకజాడనవకం	62
తాదృశకకుత్స్థ	11
తారకాపథవీథి	224
తెలిపెదమూవృత్తి	101
తెలుపనెమున్నగా	118
తొగరుముడీపుతేటయం	190
తొలిమిక్కచెలులాడు	183
త్రావెక్కసింధు	20
త్రిభువనహిత	127
దనుజధ్వంసికి	16
దళముదప్పింతు	19
దినలక్ష్మీసుభూషణా	183
దివికింధాత్రికి	174
దీపితతారమౌక్తికతతిక్	180
దీపితధర్మగౌరవ	21
ధరగుర్వర్థిజనానా	105
ధరణీశుఁడాకలి	209
ధాత్రీస్యందన	212
ధృతమండలాగ్ర	212
ధృతిఁదద్దురు	92
నమ్రారామవసంత	215
నరదేవోత్తములుండ	131
నరపతిమదితమతిక్	222
నరపతియుఁదన్మహోచిత	94
నరలోకనుతభావ	225
నలువనవారవిందములు	191
నవలావణ్యవిలాస	110
నవశక్రోపలనీల	42
నిఖిలలోకానంద	2
నిజసిద్ధాలసతా	5
నిజమిదియనంగ	200
నిన్నఁడలచినవార్త	227
నిరపాయనఖరకోరక	191

పద్యము.	పుట.
నిరుపమదానశేళి	53
నీసుమూపోదార్య	85
పంచమశుద్ధిగల్గునెడ	44
పటికప్రడధీశ	136
పఠిచన్నడిక్కు	173
పడివేలజన్మములకుక్	163
పనిగొనియె	212
పరగోత్రవిభ్రమాస్పద	172
పరముదయ	21
పరమహంసాన్వయ	107
పరమాత్మవాసగా	66
పరిపాటితారాతి	33
పరిఫుల్లకేసరాపళి	59
పలుమఱుదెల్పి	87
పలువగతురగముల	31
పవనాత్మకృతకపనా	42
పసమీఱునేవేల్పు	240
పాండుసుతాగ్రజుఁడు	25
పాదతలమహాపద్మంబు	191
పుట్టకపుట్టిన	216
పుడమినీవేలసియెడ	116
పురమపురంధ్రిలయ్యెడ	189
పురిషజ్రోపరి	27
పురుషఁకు నేడసత్యంబు	194
పులఁగులు సాలఁగట్టుకొని	172
పూనిమహావనీవలయ	44
పూనియిట్లుచరాగము	38
పొటఁపొంద	93
ప్రక్షుణ్ణక్షుణదానర	169
ప్రచ్ఛాయవనస్పతుల	139
ప్రధఁపరిభూతపార	169
ప్రబలమాసీక	143
ప్రాఁతమాటలెకాని	26

పద్యము.	పుట.
ప్రాలేయాంశుఁడు	177
ప్రాఢినాజనపోషక	196
బంగరుగట్టు	13
బడలితిగానృపాల	241
బలవద్వైఖరి	93
బలితంపుఁగొమ్మల	216
బహుళస్కంధ	60
బాలికబడలి	153
భయదంబై	37
భవదీయానుచరుండ	106
భావంబెవగఁ	52
భావమునసురజ్యేష్ఠ	88
భువనసంత్రాణ	28
భూనుతపూర్వరూప	237
భూమీమండల	136
భూరిప్రరశాంతి	209
మంగళదేవతా	61
మందరధీర	236
మగనింబాసితి	196
మగుడననుభావ	227
మక్కకములేల	115
మనదేశంబున	144
మనసీవుపాంథుల	54
మనమెరియగ	221
మనుజపకాండ	99
మనుజపతియును	131
మనుజవరాధిరాజ	262
మానకపుడాకులాకులు	218
మానవలోకచంద్ర	231
మారునివంటిరూప	232
మీశుకశారికా	91
ముఖ్యంబై	2
మునిసంభావన	127

పద్యము.	పుట.
మెకములజాడ	17
మెత్తురునీగుణార్జవ	118
మెలతమఖద్విజేంద్ర	190
యతిహితసత్క్రియాప	123
యతులోకకొందలు	34
రంభాదిహరిణక్షేత్రలు	126
రతిపతిమూర్తి	233
రామభక్తునకు	6
రావేలమనిర్భరావేల	234
లలితగుణశాలి	84
లలితరసోపభోగ	181
లవణోదాత్త	5
లోకఖరాలోక	22
వగవకు నాదునీతకు	199
వనచరభూతనిష్కరుణ	187
వనజభవుచాజ్ఞ	118
వనధిక్షోభ	20
వనధిలంఘన	24
వనరుహకందమూల	65
వరదానోధూర్వహా	120
వరరత్నకవిత	21
వరసత్కీర్తి	18
వలిజక్కవకెకాదు	178
వల్లవీరతిజేలి	175
వసుధగాంచన	14
వారిగనుఁగొని	98
వారిచరిత్రము	25
వారిచెంతట	167
విదళితకు వలయోజ్వెల	159
విసుమాదరమున	35
విముఖితభృగురామా	206
విశదఖ్యాతి	17
వెసుకొనివచ్చు	154

7.

పద్యము.	పుట.
వెన్నెలపాలవెల్లి	178
వెలయుఁగమలోదళపు	90
వెలయవిశుద్ధ	21
వెలకుఁబురిం	23
వెలుఁగును సంభ్రమంబు	199
శరదబ్రాతము	28
శరనిధివేష్టితాఖిల	95
శిక్షితకబంధుసకు	22
శూలశయాభీల	210
శ్యామలతాకోమలతా	23
శ్రీకనకగె	30
శ్రీమద్రామ	1
శ్రీమన్మంత్రకళా	21
శ్రీమానితమారుతిసుత	129
శ్రీయోజితవిమతానుజ	44
శ్రీరామచంద్ర	171
శ్రీరామభూషణ	9
శ్రీవైదేహసుతక్	1
శ్రీసీతాహృదయేశ్వర	208
శ్రీహనూమద్వర	1
సకలసుతనూతనాక్ష	138
సతతాభ్యంచిత	186
సనకాదిమునిమోహా	112

పద్యము.	పుట.
సమధికప్రభా	87
సమధికప్రభావ	117
సమధికాసమతురంగమ	204
సముచితక్రమంబున	77
సముచితపరిశోధన	229
సమయజ్వలవళనాయూ	140
సరసధారావికాస	46
సవనరోధి	42
సామాన్యనిగా	199
సారోద్ధృతాని	121
సార్వభౌమునిభార్య	188
సితదంతిమదదంతుర	176
సుకరాబ్జమైత్రి	89
సుతులఁ బెక్కుండ్రు	10
సేవింతుక్ భవదీయ	205
స్మరాసనశరాసన	170
హరికిక్ స్వాస్థ్యము	21
హరికోదండ	13
హరిపదమాక్రమించెదో	111
హరిహయుఁడంత	40
హళిఁగాలప్రాప్తుఁడై	229
హితమాచరించె	71
హుంకారికుంభకర్ణా	23

శ్రీ చిలకపాటి వేంకటరామానుజశర్మగారి గ్రంథములు.

ఈ వినోదకథాకల్పవల్లి, ఆంధ్రభోజచరిత్రము, కాళిదాసప్రకరణము నీమూఁడు గ్రంథములును బరస్పరసంబంధము గలిగియుండును గాఁబట్టి యిందొకటిఁ గొన్న వారికి తక్కిన రెండు త్యావశ్యకములు.

ఆంధ్రభోజచరిత్రము

ఇది సంస్కృతభాషయందుండు భోజచరిత్రమును శ్లోకములకు సరియయిన యాంధ్రపద్యంబులతో సంస్కృతవచనమునకు సరియయినయాంధ్రవచనములతోఁ జేర్చి రచియింపఁబడినది. కాళిదాసులతో భోజునిసభయం దుండినమహాకవులచరిత్రమును భోజకాళిదాసుల చరిత్రము నుండును. ప్రతి 1-కి రూ. 2—3—0

చమత్కారకథాకల్పలోలిని

ఇది రోచనుఁడను రాజకుమారుఁడు మందారమాల, మదనమాల, మదనసేన, వసంతసేన, మదనలేఖ, చందనలేఖలను విద్వద్రాజకన్యారత్నములను బరకీయాభావం బునఁ బరిణయ మయినశృంగారచరిత్రము. పద్యములును శ్లోకములును గలిసియుండు మనోహరవచనము వినోదకథాకల్పవల్లిపంటిది. ప్రతి 1-కి రూ. 3—0—0

శ్రీతులస్యుపాఖ్యానము

ఇది లక్ష్మీదేవి తులసి యనురాజపుత్రియై జన్మించి శంఖచూడునికిం బత్నియై నారాయణునిచేతఁ బాతివ్రత్యభంగమునుబొంది తత్పత్నియై తులసీపత్రరూపమును ధరించి భగవంతుని కేకాంతకైంకర్యప్రవణయైనచరిత్రము. ఇది తులసీదళములచే భగవత్పూజసీయువారలకెల్ల నత్యాదరణీయము. బహుసుందరమైనకథ. శ్రీబ్రహ్మవైవర్త మహాపురాణములోనిది. ప్రతి 1-కి రూ. 1—0—0

ఆంధ్రతనిష్లోకి

ఇది ద్రవిడభాషలోఁ బెరియవాచ్చాంపిళ్ళగారు రచించినతనిష్లోకికి సరిగా నాంధ్రీకరింపఁబడి మధ్యోదాహృతములగు ప్రమాణవాక్యములకర్థములతోఁ ముద్రితమై యుండును. దీనియందు శ్రీరామాయణములోఁ ముఖ్యములగుశ్లోకములకు శ్రుత్యాదిసమ్మతము లగు మహార్థము లొక్కొకపదమునకును వాక్యమునకును నలువదేఁబదివిధముల నుపన్యసింపం బడియుండు. ఈయర్థములతిమనోహరములయినవి. (అచ్చగుచున్నది)

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. 1.

BCI

RGK107B186

వివిధగ్రంథములు.

		ప్రతి	1-కి	రూ.	అ.
ఆంధ్రవచనభాగవతము					
,,	ద్వాదశస్కంధములు, శతపుటము				
	వేంకటరంగశాస్త్రికృతము, ఒకటే సంపుటము	...		9	0
,,	మూడుసంపుటములు	...		10	8
ఆంధ్రవచనభారతము					
,,	ఆదిసభాపర్వములు	...		5	0
,,	అరణ్యపర్వము	...		5	0
,,	విరాటోద్యోగపర్వములు	...		5	8
,,	భీష్మద్రోణపర్వములు	...		7	8
,,	కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...		5	8
,,	శాంతిపర్వము	...		7	8
,,	ఆనుశాసనికము మొదలు స్వర్గారోహణపర్వముపరకు	...		7	8
ఆంధ్రవచనవాల్మీకిరామాయణము					
బాలకాండము		...		2	8
అయోధ్యాకాండము		...		5	0
ఆరణ్యకాండము		...		2	8
కిష్కింధాకాండము		...		2	8
సుందరకాండము		...		3	0
యుద్ధకాండము		...		7	8
ఉత్తరకాండము		...		3	8
ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము		...		3	0
తులసీదాసురామాయణము, పద్యగము		...		12	8
శ్రీమద్భక్తవిజయము		...		12	0
ముగ్గురుమూర్తులు		...		2	8
భోజకాళిదాసకథలు,	1-వ భాగము	...		1	4
,,	11-వ ,,	...		1	4
సంస్కృతకానాటకకథలు, చదలువాడ సీతారామస్త్రిగారిది		...		2	0
,,	శ్రీబులుసు వేంకటరమణశ్యాగారిది	...		2	0
నేటికాలపుకవిత్వము, శ్రీఉమాకాంతముగారిది		...		3	0
జగత్కథ		...		6	0
ద్వాదశోపనిషత్తులు, తెనుగువచనము		...		3	0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

పోస్టుబాక్సు 1372. 292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. 1.

BC

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	RGKA107B186
పుస్తకం పేరు	హరిశ్చంద్రనలోపాఖ్యానము
తారీఖు	05 December 2024
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	424
పెద్ద సైజు పేజీలు	No
ఖాళీ పేజీలు	CI BCi
లేని పేజీలు	No
తయారు చేసినది	Vedavathi.
పేజీలు విడదీసినది	Vedavathi.
స్కాన్ చేసినది	S. Jayalakshmi
పరీక్ష చేసినది	DAVEED
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	GOOD